# సమాజశాస్త్ర విశ్లేషణ

## ఎం. ఏ. - సమాజశాస్త్రము, మొదటి సంవత్సరం - మొదటి పేపరు


రచయితలు :

**డా॥ ఆర్. విజయ కృష్ణనాయుడు**
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూరు - 515003, ఏ.పి.

**డా॥ ఎస్ భాస్కర్**
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి

అనువాదకులు :

**డా॥ వంకాయలపాటి వెంకటేశ్వర్లు**
ఫ్యాకల్టీ మెంబరు
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం
గుంటూరు

**డా॥ ఏలూరి అశోక్ కుమార్**
ఫ్యాకల్టీ మెంబరు
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం
గుంటూరు

సంపాదకులు :

**డా॥ ఆర్. విజయ కృష్ణనాయుడు**
అసోసియేట్ ప్రొఫెసర్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూరు - 515003, ఏ.పి.

ప్రధాన సంపాదకులు :

**ఆచార్య పి.హెచ్. ఉషామోహన్**
చైర్మన్, బోర్డాఫ్ స్టడీస్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూరు - 515003, ఏ.పి.



డైరెక్టర్:

**ఆచార్య వి. చంద్రశేఖర రావు**

**దూర విద్యా కేంద్రము**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్ - 522 510

Ph : 0863 - 2293299, (08645) 261023, 261024,
Cell : 98482 85518
E-mail : anucde@yahoo.com
Website : www.nagarjunauniversity.ac.in

# సమాజశాస్త్ర ఆలోచన మరియు సమాజశాస్త్ర దృక్పథాలు

## ఎం. ఏ. - సమాజశాస్త్రము, మొదటి సంవత్సరం - రెండవ పేపరు


రచయితలు :

డా॥ ఆర్. అమర్‌నాథ్‌దాస్
అసోసియేట్ ప్రొఫెసర్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూరు - 515003, ఏ.పి.

ఆచార్య పి. నటరాజన్ (రిటైర్డు)
ఎమ్.ఎస్. విశ్వవిద్యాలయం
తిరునైవేలి
తమిళనాడు

ఆచార్య డి. సెల్వరాజ్
సమాజశాస్త్ర విభాగం
అన్నామలై విశ్వవిద్యాలయం
అన్నామలై నగర్,
తమిళనాడు

అనువాదకులు :

శ్రీ కె. శింగయ్య
రిటైర్డ్ ప్రిన్సిపాల్
ఎస్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. డిగ్రీ కళాశాల
విజయవాడ

సంపాదకులు :

డా॥ ఆర్. అమర్‌నాథ్ దాస్
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వ విద్యాలయం
అనంతపూరు - 515003, ఏ.పి.

ప్రధాన సంపాదకులు :

ఆచార్య సి.హెచ్. ఉమామోహన్
చైర్మన్, బోర్డ్ ఆఫ్ స్టడీస్
సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపూరు - 515003, ఏ.పి.

సమన్వయకర్త :

ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజు
సోషియాలజీ, సోషల్‌వర్క్ మరియు ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

డైరెక్టర్ :

ఆచార్య వి. చంద్రశేఖరరావు
దూరవిద్యా కేంద్రము
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510

Ph : 0863 - 2293299, (08645) 211023, 211024, Cell : 98482 85518
E-mail : anucde@yahoo.com
Website : www.nagarjunauniversity.ac.in

# సామాజిక పరిశోధన మరియు గణాంక శాస్త్రము

## ఎం. ఏ. - సమాజశాస్త్రము, మొదటి సంవత్సరం - మూడవ పేపరు


రచయిత :

డా॥ జి.వి. రమణ
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూర్ - 515003, ఏ.పి.

అనువాదకులు :

ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజు
విజిటింగ్ ప్రొఫెసర్
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
గుంటూరు

సంపాదకులు :

డా॥ ఆర్. విజయ కృష్ణనాయుడు
అసోసియేట్ ప్రొఫెసర్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూర్ - 515003, ఏ.పి.

ప్రధాన సంపాదకులు :

ఆచార్య సి.హెచ్. ఉమామోహన్
చైర్మన్, బోర్డాఫ్ స్టడీస్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం
అనంతపూర్ - 515003, ఏ.పి.

సమన్వయకర్త :

ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజు
విజిటింగ్ ప్రొఫెసర్
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం



డైరెక్టర్ :

ఆచార్య వి. చంద్రశేఖర రావు

దూర విద్యా కేంద్రము

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
నాగార్జున నగర్ - 522 510

Ph : 0863 - 2293299, (08645) 261023, 261024,
Cell : 98482 85518
E-mail : anucde@yahoo.com
Website : www.nagarjunauniversity.ac.in

# భారతీయ సమాజము : నిర్మితి మరియు మార్పు

**ఎం. ఏ. - సమాజశాస్త్రము, మొదటి సంవత్సరం - నాల్గవ పేపరు**


*రచయిత :*

**డా. పి.ఎన్. నటరాజన్**
ప్రొఫెసర్ (రిటైర్డు)
సమాజశాస్త్ర విభాగం
భారతీదాసన్ విశ్వవిద్యాలయం, తమిళనాడు

**డా. పి. గణేష్**
అసోసియేట్ ప్రొఫెసర్
సమాజశాస్త్ర విభాగం
ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్

*అనువాదకులు :*

**డా. ఎమ్.ఎస్. పార్థసారథి**
విజిటింగ్ ప్రొఫెసర్, ఛైర్మన్, బోర్డాఫ్ స్టడీస్ సోషియాలజి
సోషియాలజి, సోషల్ వర్క్ & ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, గుంటూరు

*ప్రధాన సంపాదకులు :*

**ప్రొఫెసర్ పి.హెచ్. ఉమామోహన్**
ఛైర్మన్, బోర్డాఫ్ స్టడీస్, సమాజశాస్త్ర విభాగం
శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం, అనంతపురం - 515003, ఏ.పి

*సమన్వయకర్త :*

**ఆచార్య ఎం. లక్ష్మీపతిరాజు**, ఎం.ఏ., ఎం.యస్.డబ్ల్యు., పిహెచ్.డి.
విజిటింగ్ ప్రొఫెసర్
సోషియాలజి, సోషల్‌వర్క్ అండ్ ఐ.ఆర్.పి.ఎమ్. విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

*డైరెక్టర్ :*

**ఆచార్య వి. చంద్రశేఖర రావు**

**దూర విద్యా కేంద్రము**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510

**Ph : 0863 - 2293299, (08645) 261023, 261024,**
**Cell : 98482 85518**
**E-mail : anucde@yahoo.com**
**Website : www.nagarjunauniversity.ac.in**

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ, 2003 వ సంవత్సరంలో NAAC చే B++ (80-85) గ్రేడును సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయటానికి ఎంతో సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలలోని సుమారు 300 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిగ్రీ, పి.జి. స్థాయి విద్యాబోధనతో పాటు పరిశోధన డిగ్రీలను కూడా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం అందిస్తోంది.

ఉన్నత విద్యను అందరికి అందించాలన్న లక్ష్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, దూర విద్యా కేంద్రాన్ని స్థాపించింది. దీని ద్వారా పూర్తి స్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్య నభ్యసించలేనివారికి, ఎంతో వ్యయ భరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరికవున్న గృహిణులకు ఈ దూర విద్యావకాశం ఎంతో దోహదపడుతుంది. ఇట్టి వారందరికి తమ ముంగిట్లో విద్యను అందించే ఉద్దేశ్యంతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, 2003-04 విద్యా సంవత్సరంలో డిగ్రీస్థాయిలో బి.ఏ., బి.కాం.; పి.జి. స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్.సి., ఎం.బి.ఏ, ఎల్ఎల్.యమ్ కోర్సులను ప్రారంభించడం జరిగింది.

ఈ దూర విద్యా పద్ధతి ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు. సులభంగాను, సరళంగాను, విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసికొనేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి, రచనా వైపుణ్యంలో విశేష అనుభవంగల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించుటం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో, నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ విద్యార్థులు, ఈ పాఠ్యాంశాల బోధనలో నిష్ణాతులైన వారు ఇచ్చే సలహాలు, సూచనలు సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలను గ్రహించి మున్ముందు చేసే ప్రచురణలలో మరింత నిర్దిష్టంగా, మరింత సులువుగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, సంశయాల నివృత్తి కోసం డిగ్రీ స్థాయిలో వారాంతపు తరగతులు, పి.జి. స్థాయిలో కాంటాక్ట్ క్లాసులు ఏర్పాటు చేయుటం జరిగింది.

దూర విద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేసి, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమేగాక, చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని వాటి ద్వారా దేశ పురోగతికి దోహదపడాలని నా ఆశయం. రాబోయే సంవత్సరాలలో దూర విద్యా కేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికి అందుబాటులోకి రావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ మా ప్రయత్నానికి సహకరించిన దూర విద్యా కేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు నా అభినందనలు.

ఆచార్య వి. బాలమోహన్‌దాస్
కులపతి
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

# PAPER - I

## SOCIOLOGICAL ANALYSIS (Distance Mode)

## SYLLABUS

**Unit I : Introduction**

1. Emergence of Sociology
2. Definition, Nature and Scope of Sociology.
3. Sociology and its relationship with other Social Sciences
4. Sociology in India

**Unit II. Social Groups**

5. Social Groups - Types of Social Groups
6. Community
7. Society
8. Socialization

**Unit III. Social Structure / System**

9. Social system and Social Structure
10. Culture and its Components
11. Status and Role
12. Power and Authority

**Unit IV. Social Interaction / Social Process**

13. Associative Social Process
14. Dissociative Social Process
15. Social Control
16. Conformity and Deviance

**Unit V. Social Stratification**

17. Social Differentiation and Social Stratification
18. Class as a Dimension of Stratification
19. Caste as a Dimension of Stratification
20. Theories of Stratification

**Unit VI : Social Change**

21. Meaning, Nature and Characteristics
22. Factors of Social Change
23. Theories of Social Change
24. Social Evolution and Social Progress

**References Books :**


1. Inkles, Alex : What is Sociology
2. Koening, Samuel : Sociology an introduction to the Science of Society
3. Mac Iver & Page : Society
4. Bierstadt. Robert : Social Order
5. Nobbs, Jack : Society in Context
6. Davis, Kingsley : Human Society
7. Bottomore, T.B. : Sociology a Guide to problems introduction
8. Johnson, H.M. : An Introduction to Systematic Sociology
9. Harlambose : Themes and Perspective in Sociology

**M.A. (Previous) Degree Examination, July 2005**
**First Year, Sociology**

Paper 1 - **SOCIOLOGICAL ANALYSIS**

## Paper - I : సమాజ శాస్త్ర విశ్లేషణ

**Time : Three hours**

**Maximum : 100 marks**

Answer any FIVE questions.
All questions carry equal marks.

1. Define sociology and discuss its nature and scope.
   సమాజశాస్త్రాన్ని నిర్వచించి మరియు దాని స్వభావాన్ని, పరిధిని చర్చించుము.
2. Briefly discuss the relationship between sociology and other social sciences.
   సమాజశాస్త్రము మరియు ఇతర సాంఘికశాస్త్రాల మధ్య సంబంధాన్ని క్లుప్తంగా చర్చించుము.
3. Define social group and discuss the importance of primary groups in society.
   సాంఘిక సమూహాన్ని నిర్వచించి మరియు సమాజములో ప్రాథమిక సమూహాల ప్రాముఖ్యతను చర్చించుము.
4. Examine various theories related to socialization.
   సాంఘికీకరణమునకు సంబంధించిన వివిధ సిద్ధాంతాలను పరీక్షింపుము.
5. Evaluate the different components of social system.
   సాంఘిక వ్యవస్థ యొక్క వివిధ అంశాలను మూల్యాంకన చేయుము.
6. Define culture and discuss the significance of culture in society.
   సంస్కృతిని నిర్వచించి మరియు సమాజములో సంస్కృతి యొక్క ప్రాముఖ్యతను చర్చించుము.
7. Examine the need for formal agencies of social control in society.
   సమాజములో సాంఘిక నియంత్రణకు నియత సంస్థల యొక్క ఆవశ్యకతను పరీక్షింపుము.
8. Critically examine the nature of social stratification in India.
   భారతదేశములో సామాజిక స్తరీకరణ యొక్క స్వభావాన్ని విమర్శనాత్మకంగా పరీక్షింపుము.
9. Discuss the factors responsible for social change.
   సాంఘిక మార్పుకు దోహదము చేసే కారకాలను చర్చించుము.
10. Explain the concepts of social evolution and social progress.
    సామాజిక పరిణామము మరియు సామాజిక ప్రగతి అనే భావనలను వివరించుము.

## M.A. (Previous) Degree Examination, December 2005
## First Year, Sociology

### Paper 1 - SOCIOLOGICAL ANALYSIS

### Paper - I : సమాజ శాస్త్ర విశ్లేషణ

**Time : Three hours** **Maximum : 100 marks**

Answer any FIVE questions.
All questions carry equal marks.

1. Trace the emergence of Sociology and discuss its importance.
   సమాజ శాస్త్ర ఆవిర్భావాన్ని తెలియజేసి మరియు దాని ప్రాముఖ్యతను చర్చించుము.

2. Discuss the nature and scope of Sociology.
   సమాజ శాస్త్రము యొక్క స్వభావాన్ని మరియు పరిధిని చర్చించుము.

3. Define social group and distinguish between primary and secondary groups.
   సాంఘిక సమూహాన్ని నిర్వచించి మరియు గౌణ సమూహాల మధ్య తేడాలను తెలుపుము.

4. Discuss the different theories related to the process of socialization.
   సాంఘికీకరణ ప్రక్రియకు సంబంధించిన వివిధ సిద్ధాంతాలను చర్చించుము.

5. Define culture and discuss how culture influences human personality.
   సంస్కృతిని నిర్వచించి మరియు మానవ మూర్తిమత్వమును అది ఎలా ప్రభావితం చేస్తుందో చర్చించుము.

6. Examine the importance of informal agencies of social control.
   సాంఘిక నియంత్రణ యొక్క అనియత సంస్థల యొక్క ఆవశ్యకతను పరీక్షింపుము.

7. Describe the nature of social stratification in India.
   భారతదేశములో సామాజిక స్తరీకరణ యొక్క స్వభావాన్ని వర్ణించుము.

8. Discuss the factors responsible for social change.
   సామాజిక మార్పుకు దోహదము చేసే కారకాలను చర్చించుము.

9. Explain the components of social structure.
   సాంఘిక నిర్మితి యొక్క అంశాలను వివరించుము.

10. Discuss the concepts of social evolution and social progress.
    సామాజిక పరిణామము మరియు సామాజిక ప్రగతి అనే భావనలను చర్చించుము.

# విషయసూచిక


| | | | |
|---|---|---|---|
| పాఠం | 1. | సమాజశాస్త్ర ఆవిర్భావం | 1.1 - 1.9 |
| పాఠం | 2. | సమాజశాస్త్ర నిర్వచనం, స్వభావం, పరిధి | 2.1 - 2.8 |
| పాఠం | 3. | సమాజ శాస్త్రం - ఇతర సాంఘీక శాస్త్రాలతో సంబంధం | 3.1 - 3.7 |
| పాఠం | 4. | భారతదేశంలో సమాజ శాస్త్రం | 4.1 - 4.6 |
| పాఠం | 5. | సామాజిక సమూహాలు - రకాలు | 5.1 - 5.10 |
| పాఠం | 6. | సముదాయము | 6.1 - 6.12 |
| పాఠం | 7. | సమాజము | 7.1 - 7.9 |
| పాఠం | 8. | సాంఘికీకరణం | 8.1 - 8.11 |
| పాఠం | 9. | సామాజిక నిర్మితి - సామాజిక వ్యవస్థ | 9.1 - 9.8 |
| పాఠం | 10. | సంస్కృతి - భాగాలు | 10.1 - 10.9 |
| పాఠం | 11. | సామాజిక అంతస్తు - పాత్ర | 11.1 - 11.9 |
| పాఠం | 12. | శక్తి మరియు అధికారం | 12.1 - 12.6 |
| పాఠం | 13 | సామాజిక పరస్పర చర్య / సామాజిక ప్రక్రియ | 13.1 - 13.9 |
| పాఠం | 14 | వియోజిక సామాజిక ప్రక్రియ | 14.1 - 14.8 |
| పాఠం | 15 | సామాజిక నియంత్రణ | 15.1 - 15.8 |
| పాఠం | 16 | అనుగుణ్యత - విచలితత్వము | 16.1 - 16.10 |
| పాఠం | 17 | సామాజిక స్తరీకరణం.... | 17.1 - 17.9 |
| పాఠం | 18 | వర్గ కోణం నుండి స్థరీకరణము | 18.1 - 18.8 |
| పాఠం | 19 | సామాజిక స్తరీకరణం - కులం | 19.1 - 19.7 |
| పాఠం | 20 | సామాజిక స్తరీకరణం - సిద్ధాంతాలు | 20.1 - 20.5 |
| పాఠం | 21 | సామాజిక పరివర్తన, అర్థం, స్వభావం, లక్షణాలు | 21.1 - 21.6 |
| పాఠం | 22 | సామాజిక మార్పు - కారణాలు | 22.1 - 22.6 |

# పాఠం - 1

# సమాజ శాస్త్ర ఆవిర్భావం

విషయ సూచిక


1.0. ఉద్దేశ్యాలు

1.1 పరిచయం

1.2 సమాజశాస్త్ర అవసరాన్ని ముందుగా సూచించిన శాస్త్రజ్ఞులు

1.3 సమాజశాస్త్ర ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు

1.4 సమాజ శాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన సమాజ శాస్త్రజ్ఞులు

1.5 ముఖ్య పదాలు

1.6 చదవదగిన గ్రంథాలు

1.7 ప్రశ్నలు


## 1.0. ఉద్దేశాలు

ఎ) సమాజ శాస్త్ర ఆవిర్భావము మరియు అభివృద్ధి గురించి తెలుసుకోవటం

బి) సమాజ శాస్త్ర ఆవిర్భావములో పారిశ్రామిక విప్లవము మరియు ఫ్రెంచి విప్లవము పాత్ర ప్రాముఖ్యతను గురించి తెలుసుకోవటం

సి) సమాజశాస్త్ర ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులను పరిశీలించుట మరియు

డి) సమాజ శాస్త్ర మూలపురుషులు చేసిన సేవ మొదలగు అంశాలను గురించి తెలుసుకోవటం ఈ పాఠ్య ధ్యేయం.

## 1.1 పరిచయం :

శాస్త్రీయ బద్ధమైన పరిశీలన మరియు విశ్లేషణలను చేయుటకు మానవుడు చేసిన ప్రయత్నాల ఫలితంగా సామాజిక శాస్త్రాలు ఆవిర్భవించినాయి. శామ్యూల్ కోనిగ్ (Samuel Koenig) అనే సమాజ శాస్త్రవేత్త మొదట మానవుని దైనందిన జీవిత కార్యకలాపాలన్నింటిని గురించి వివరించే సాంఘిక శాస్త్రం ఒకటే ఉండేదని అది ఆర్థిక, రాజకీయ లేదా ముఖ్యంగా సామాజిక విషయాలను వివరించేదని చెప్పినాడు. అయితే కాలానుగుణంగా సాంఘిక శాస్త్రము వివిధ రకాల సాంఘిక శాస్త్రాలుగా విభజించబడి అవి మానవుని జీవితంలోని వివిధ ప్రత్యేక అంశాలను గురించి భిన్న కోణాలలో వివరిస్తున్నాయని, ఈ శాస్త్రాలు ముఖ్యంగా ఆర్థిక శాస్త్రము, రాజకీయ శాస్త్రము, మానవ శాస్త్రము, చరిత్ర మరియు సమాజ శాస్త్రము అని పేర్కొన్నాడు.

సమాజ శాస్త్రము సాంఘిక శాస్త్రాలన్నింటిలోనూ ఆధునికమైనది. సమాజ శాస్త్రం సుమారు రెండు దశాబ్దాలుగా ఒక ప్రత్యేక శాస్త్రముగా రూపొందించబడి అభివృద్ధిలోనికి వస్తున్నది. సమాజ శాస్త్రం 19వ శతాబ్ద మధ్య కాలంలోనే ఒక ప్రత్యేక శాస్త్రంగా రూపొందింది. అయితే మానవ సమాజాలను గురించి, సామాజిక విషయాలను గురించి పూర్వము కూడా చర్చలు వున్నాయి. మానవుల ప్రవర్తన వారి మధ్య ఏర్పడే పరస్పర సంబంధాల గురించి చాలా మంది విజ్ఞాన వేత్తలు చర్చించినారు. కానీ అవన్నియు శాస్త్రీయ ధోరణిలోలేవు. 18వ దశాబ్దము ముందుగానే సామాజిక తత్వ వేత్తలు, సిద్ధాంతకర్తలు కొందరు వ్యక్తి మరియు సమాజముపై దృష్టి సారించినారు. ప్లేటో (Plato), అరిస్టాటిల్ (Aristotle), సిసిరో (Cicero) హాబ్స్ (Hobbes), కన్ఫూసియస్ (Confucius) మాంటెస్క్యూ రచనలలోను మరియు మను మరియు

కౌటిల్యుని పురాతన భారతీయ రచనలలోను వ్యక్తి, సమాజము, చట్టం, మతం మొదలైన మానవుని సామాజిక జీవనానికి సంబంధించిన అనేక అంశాలను విశదపరిచినారు.

## 1.2. సమాజ శాస్త్ర అవసరాన్ని ముందుగా సూచించిన శాస్త్రజ్ఞులు :

శ్యామ్యూల్ కోనిగ్ (Samuel koenig ) ప్రకారం అతి ప్రాచీన కాలం నుంచి మానవుని సామాజిక జీవనాన్ని అవగాహన చేసుకునేందుకు అనేక ప్రయత్నాలు జరిగాయి. ఎంతో సాహసంగా చేసిన ఈ ప్రయత్నాలు అనేక ఆలోచనలకు దోహదం చేశాయి. అయితే ఈ అధ్యయనాలు శాస్త్ర బద్ధంగా మాత్రం ఉండేవికావు. మానవుని సామాజిక జీవనాన్ని అధ్యయనం చేయడానికి మొట్టమొదటి సారిగా గ్రీకు దేశానికి చెందిన పండితులు పూనుకున్నారు. ప్లేటో క్రీ.పూ. 427-347 మరియు అరిస్టాటిల్ (క్రీ.పూ. 384-322) తమ గ్రంథాలలో మానవుని సామాజిక ఆలోచనలను గురించి వివరించినారు. వాస్తవానికి 16వ శతాబ్దం వరకు మానవుల సామాజిక జీవితాన్ని గురించిన వాస్తవిక విషయాల అధ్యయనం జరగలేదు. 1513వ సంవత్సరంలో మాకియవెల్లీ "ప్రిన్స్" అనే గ్రంథాన్ని రచించాడు. ఈ గ్రంథంలో రాజ్యం, పరిపాలన దక్షత, రాజకీయాలు అనే విషయాలను చర్చించినాడు. సర్‌థామస్ 1515వ సం॥లో ప్రచురించిన "ఇతోపియా' ' గ్రంథంలో వెల్లడించిన భావాలు మాకియ వెల్లికి విరుద్ధంగా వున్నాయని చెప్పవచ్చును. ఈయన గ్రంథం మానవుని దైనందిన జీవిత సామాజిక సమస్యలను వివరిస్తుంది. సంపూర్ణ రాజ్యం మానవుని సామాజిక సమస్యలను పరిష్కరించి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను, సామాజిక న్యాయాన్ని కల్పిస్తుందని ఇతోపియా చిత్రీకరించింది. సహజమైన చట్టం, నియమ నిబంధనలు అమలు జరిగినప్పుడే ఈ సంపూర్ణ రాజ్యం ఏర్పడుతుందని, సామాజిక సమస్యలు ఉధృతరూపం దాలిస్తే సామాజిక వ్యవస్థ దెబ్బతింటుందని థామస్ పండితుడు పేర్కొన్నాడు. ఈయన భావాలు 'థామస్ కంపానెల్లా' (సిటీ ఆఫ్‌ది సన్) ఫ్రాన్సిస్ బేకన్ పండితుడు' (న్యూ అట్లాంటిస్) మరియు 'జేమ్స్ హారింగ్టన్' (కామన్ వెల్త్ ఆఫ్ ఓసీనియా) రచనలను ప్రభావితం చేశాయి. ఇటలీ దేశానికి చెందిన "వికో" అనే పండితుడు "ది న్యూసైన్సు" అనే గ్రంథాన్ని రచించాడు. ఫ్రాన్సు దేశానికి చెందిన "మాంటెస్క్యూ" అనే పండితుడు "ది స్పిరిట్ ఆఫ్ లాస్" అనే పుస్తకాన్ని రచించాడు. ఈ గ్రంథాలలో మానవ సమాజం కొన్ని నిర్దిష్టమైన సూత్రాలమీద ఆధారపడి పనిచేస్తుందని పేర్కొన్నారు. వీరిద్దరితోబాటు 'కండోర్‌సెట్' తన "హిస్టారికల్ స్కెచ్ ఆఫ్ ది ప్రోగ్రెస్ ఆఫ్ ది హ్యూమన్ మైండ్' రచనలో సామాజిక పరివర్తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం తరువాత సామాజిక సిద్ధాంతాలను బాగా ప్రభావితం చేసింది. 'సైంట్ సైమన్' శాస్త్రీయ బద్ధమైన దత్తాంశ సేకరణ జరిగినపుడే సామాజిక సంస్కరణలు సాధించబడతాయని పేర్కొన్నాడు. పైన పేర్కొన బడిన నలుగురు శాస్త్ర వేత్తలు రాజనీతి మరియు తత్వ శాస్త్రాల రంగాలలో ప్రధానంగా కృషి చేసినప్పటికీ సమాజ శాస్త్ర మూల పురుషులలో వీరిని కూడా పరిగణించవచ్చును.

## 1.3 సమాజ శాస్త్ర ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు :

ఫ్రాన్సు దేశ తత్వవేత్త అగస్ట్ కోమ్టే (Auguste comte) "సోషియాలజీ" (Sociology) అనే పదాన్ని నిర్మించి మానవుని సామాజిక జీవనాన్ని శాస్త్ర బద్ధంగా అధ్యయనం చేసే ఒక కొత్త శాస్త్రాన్ని రూపొందించాడు. దీనివల్లనే ఆగస్ట్ కోమ్టే సోషియాలజీకి "పితామహుడు" (Father of Sociology) అనే బిరుదును పొందాడు "సోషియాలజీ" అనే పదానికి తెలుగులో "సమాజ శాస్త్రం" అని అర్థం.

సోషియాలజీ అను పదము లాటిన్ భాషలోని 'సొసైటస్' (Socites) మరియు గ్రీకు భాషలోని 'లోగాస్' (Logos) అను రెండు పదాలను ఉద్భవిం ది. 'సొసైటస్' అనగా సమాజమని, 'లోగాస్' అనగా శాస్త్రమని, సోషియాలజీ అనగా సమాజము గురించి అధ్యయనం చేసే శాస్త్ర ని చెప్ప ను. మొట్టమొదట అగస్ట్ కామ్టే ఈ శాస్త్రానికి 'సోషల్ ఫిజిక్స్' (Social Physics) అనే పేరు పెట్టాడు. తరువాత ఈ శాస్త్రానికి సమాజ శాస్త్రం (Sociology) అని పేరు పెట్టాడు. తరువాత ఈ శాస్త్రానికి సమాజ శాస్త్రం (Sociology) అని పేరుపెట్టాడు. క్స్‌ఫర్డ్ డిక్షనరీ సమాజ శాస్త్రాన్ని సమాజాన్ని మరియు సామాజిక ప్రవర్తనను శాస్త్రీయ బద్ధంగా అధ్యయనం చేసే శాస్త్రమని నిర్వచించింది.

సమాజ శాస్త్రం యూరప్‌లో ఆవిర్భవించింది. ఆసమయంలో యూరప్‌లో సాంప్రదాయ బద్ధమైన పరిస్థితులు నెలకొనివున్నాయి. ఉత్పాదకా కార్యక్రమాలలో భూమిని ప్రధానమైన సాధనంగా పరిగణించేవారు. యూరప్‌లో 'భూస్వాములు లేదా ఫ్యూడల్స్ మరియు

భూమిలేనివారు మరియు కర్షకులు అనే రెండు వర్గాలు ప్రధానంగా వుండేవి. రాచరిక వ్యవస్థ అమలులో వుండి మత ప్రభావం అమితంగా వున్నదని చెప్పవచ్చు. సాంప్రదాయబద్ధమైన పరిస్థితులు, ఆలోచనా సరళివలన భౌతిక మరియు అభౌతిక సామాజిక పరివర్తన మందకొడిగా వుండేదని చెప్పవచ్చును.

సమాజ శాస్త్ర ఆవిర్భావానికి యూరప్‌లోని పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి విప్లవాలు నాంది. సమాజం తీవ్రమైన మార్పులకు లోనయ్యేటప్పుడు, వాటిని అవగాహన చేసుకోవటంలో గతానికి సంబంధించిన భావాలు ఏ విధంగాను ప్రయోజనకరం కావని మేధావులు భావించినపుడు సమాజాధ్యయానానికి ప్రత్యేకించిన దృక్పథంగా సమాజ శాస్త్రం ఆవిర్భవించింది.

**1.4. పారిశ్రామిక విప్లవం (Industrial Revolution) :** సమాజ శాస్త్ర ఆవిర్భావానికి పాశ్చాత్య దేశాలలో ఏర్పడ్డ పారిశ్రామిక విప్లవానికి చాలా దగ్గర సంబంధం ఉంది. పాశ్చాత్య దేశాలలో పారిశ్రామిక విప్లవం సామాజికపరమైన అనేక మార్పుల్ని తీసుకు వచ్చింది. ఇంగ్లాండ్‌లో 1760 వ ప్రాంతం లో మొదలైన పారిశ్రామిక విప్లవము మానవుని దైనందిన జీవితంలోనూ, వారి మధ్యవున్న పరస్పర సాంఘీక సంబంధాల్లోనూ విప్లవాత్మకమైన మార్పులను తీసుకు వచ్చింది. గ్రామ ప్రాంతాలనుంచి ప్రజలు తండోపతండాలుగా పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్నారు. వలసపోయిన ఈ గ్రామీణ ప్రజలు పారిశ్రామిక రంగంలో శ్రామికులుగా మారుతున్నారు. అనేక గ్రామాలు చిన్న చిన్న పట్టణాలుగానూ, పారిశ్రామిక వాడలుగానూ రూపొందుతున్నాయి. గ్రామాల నుంచి నగరాలకు వలస పోవటంవల్ల ప్రజల్లో తీవ్రమైన పోటీ ఏర్పడుతుంది. వృత్తి, ఉద్యోగాల కోసం, అంతస్థు కోసం, డబ్బు కోసం, ఆడంబరాల కోసం, ఆశ్రయం కోసం ఏర్పడుతున్న ఈ పోటీ తీవ్ర రూపాన్ని ధరిస్తోంది. సామాజిక అవసరాల కోసం, భౌతిక అవసరాలకోసం పట్టణాలలో నివశిస్తున్న ప్రజలకూ వలసవచ్చిన ప్రజలకూ తీవ్రమైన మరొక పోటీ ఏర్పడుతుంది. అయితే సాధారణ వ్యక్తి పెరుగుదలవల్ల ప్రత్యేక వర్గాలు బాధపడి, భయపడ్డాయి. పారిశ్రామిక విప్లవం యూరప్‌లో సామాజిక సమస్యలను, సంక్షోభాన్ని తీసుకు వచ్చింది. నగరాలన్నీ పరిమితికి మించిన జనాభాతో వున్నాయి. మతం కూడా ప్రజలలో ఎక్కువ ప్రభావాన్ని కోల్పోయింది. వ్యక్తులు తమ జీవితాలలోని అనూహ్యమైన మార్పును విశ్వసించటానికి, అవగాహన చేసుకోవడానికి కష్టమైంది. అంతేకాకుండా యూరోపు ప్రజలు తమ మనుగడ స్వభావాన్ని, సమాజ స్వభావాన్ని అర్థం చేసుకోలేకపోయారు. ప్రజ్ఞావంతుల మనసులలో కూడా ఒకరకమైన సంక్షోభం ఏర్పడింది. ఇటువంటి పరిస్థితులలో సమాజం అంటే ఏమిటి? సామాజిక జీవనంలో జరుగుతున్న నిరంతర మార్పుల ఆంతర్యం ఏమిటి? అన్న ప్రశ్నలకు సమాధానాలు ఐరోపా ఖండ వాసులకు అవసరమైంది. యూరోపులో వేగవంతంగా మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోవటానికి చేసిన ప్రయత్నాల ఫలితమే సమాజ శాస్త్ర ఆవిర్భావం.

**బి) ఫ్రెంచి విప్లవం : (French Revolution)** పారిశ్రామిక విప్లవం ఫ్రాన్స్‌లో సామాన్య ప్రజానీకంలో కొత్తలు ఆశలు రేకెత్తించింది. సమాజం నుండి వారు నూతన అవకాశాలను, సరికొత్త జీవితాన్ని ఆశించటం మొదలు పెట్టారు. ఆ సమయంలో ఫ్రెంచి విప్లవం ఇంకా కొంత నైరాశ్యాన్ని పెంపొందించింది. ఫ్రాన్సులో జరిగే పరిణామాలు యూరప్ మొత్తాన్ని ప్రభావితం చేశాయి. 1789 వ సంవత్సరంలో మొదలైన ఫ్రెంచి విప్లవం చరిత్రలో ఫ్రాన్సునే కాకుండా మొత్తం యూరప్‌ను ఒక మలుపు తిప్పినది. విప్లవ ఫలితంగా భూస్వామ్య వ్యవస్థ రద్దయి వ్యక్తి స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం మరియు సమానత్వం వంటి వ్యవస్థ ఫ్రాన్సు మరియు యూరప్ మొత్తాన్ని విస్తరించాయి.

ఫ్రెంచి విప్లవం సమయంలో ఫ్రాన్స్ సమాజం మూడు భూస్వామ్య సంస్థానాలుగా వుంది. అయితే ప్రతి సంస్థానం అధికారం, అంతస్తు, మర్యాద మొదలగు విషయాలలో మిగితా సంస్థానాలకు భిన్నంగా వుండేది. సంస్థానాలలో మొదటిది పౌరోహిత్యులు లేదా మతాధికారులు (Clergy). పౌరోహిత్యం చేసేవారు విలాసవంతమైన జీవితం గడుపుతూ మతపరమైన కార్యక్రమాలలో కన్నా రాజకీయ పరమైన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, త్రాగటం, జూదరికంలలో నిమగ్నమై సమయాన్ని వృధా చేసేవారు. ఉన్నత స్థాయి పౌరోహితులుకన్నా నిమ్నస్థాయి పౌరోహితులు పేదరికంలో మగ్గుతూ చిన్న చూపుకు గురయ్యేవారు. రెండవ సంస్థానమైన ప్రభు వర్గం లేదా కులీనులు (Nobles) కష్టపడి పని చేయని ప్రభు వర్గ భూస్వాములు మరియు న్యాయమూర్తులు మరియు మేజిస్ట్రేట్ ప్రభు వర్గం అను రకాలుగా విభజించబడి వుంది. మూడవ సంస్థానం కర్షకులు, వ్యాపారస్థులు, చేతిపనిచేసే కార్మికులు మరియు సామాన్య ప్రజానీకం ఎక్కువగా కష్టించి పని చేస్తూ అనేక రకాల పన్నులను కడుతూ పేదరికంలో మగ్గుతుండేవారు.

ఫ్రాన్సును రాజు పరిపాలిస్తూ సామాన్య ప్రజానీకాన్ని దుర్భర జీవితానికి గురి చేశాడు. ప్రజారంజకులు కావలసిన రాజులు ప్రజా కంటకులయ్యారు. కులీనులు, మతాధికారులు తిరుగులేని అధికారాలు చెలాయించారు. హక్కులన్నింటిని హరించి బాధ్యతలను మాత్రమే నెత్తిన రుద్దటంతో మధ్య తరగతి వర్గం, సామాన్య ప్రజానీకం కడగండ్లకు గురయ్యారు. ఈ సమయంలో 1720-1789 మధ్య కాలంలో 65 శాతం ధరలు పెరిగి ఆకాశాన్నంటినాయి. ఫ్రాన్స్ రాజులు చేసే యుద్ధాలు దేశాన్ని నాశనం చేసాయి. 1715 వ సం॥లో 16వ లూయీ చనిపోయిన సమయానికి దేశం ఆర్థిక ఇబ్బందులలో పడిపోయింది. అతని భార్య రాణిమేరి ఆంటోనిటీ విలాసవంతమైన జీవితానికి మరియు అసాధారణమైన ఖర్చుకు పెట్టినపేరు. అటువంటి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనటానికి లూయిస్ 16 సామాన్య ప్రజానీకంపై పన్నులను విధించారు. ఫలితంగా సామాన్య ప్రజానీకం విస్ఫోటనం చెంది నిరంకుశ రాజరికాన్ని మట్టు పెట్టి విజయం సాధించింది. విప్లవానంతరం పెక్కు మార్పులు వచ్చాయి. ఫ్రాన్సులో అప్పటి వరకు మతం ప్రత్యేక వ్యవస్థగా మన గలుగుతున్నందువల్లనే ఎన్నో అనర్థాలు సంభవించాయని గుర్తించి దానిని రద్దు చేశారు. విద్యను ప్రజల ప్రధాన అవసరంగా గుర్తించారు. ఆస్థి హక్కులలో కూడా మార్పులు వచ్చాయి. సామాజిక సంబంధాలు పటిష్టంగా వుంటేనే విప్లవం ఆకాంక్షినట్లు నూతన ఆర్థిక, సామాజిక నిర్మితి (New Social and Economical Structure) కి పునాదులు వేయటం సాధ్యమవుతుంది.

**సి. శాస్త్రాల అభివృద్ధి (Development of Sciences) :** మానవుల యొక్క భౌతికపరమైన జీవనాన్ని మాత్రమే కాకుండా సమాజ స్వభావాన్ని, భావాల్ని మరియు మత వ్యవస్థలో మార్పును తీసుకు రావటంలో శాస్త్రీయ విప్లవం బాగా ప్రభావాన్ని చూపింది. శాస్త్రం మతంతో అన్ని కోణాలలో విభేదిస్తుంది. మతం విశ్వాసాన్ని, గుడ్డి నమ్మకాన్ని మొదలగు వాటిని కలిగి వుంటే శాస్త్రం హేతుతత్వాన్ని సంప్రదాయ బద్ధమైన అధికారాన్ని, నియమాలను సవాలు చేస్తుంది. పారిశ్రామిక మరియు ఫ్రెంచి విప్లవ సమయంలో భౌతిక మరియు ప్రకృతి శాస్త్రాలు బాగా ఊపందుకున్నాయి. ఈ శాస్త్రాలు మతపరమైన సిద్ధాంతాలను, పిడివాదాలను, సంప్రదాయ భావాలు, అధికారాలను సవాలు చేసాయి. శాస్త్రం అభివృద్ధి చెందిన కొలదీ సంప్రదాయ విశ్వాసాలు, నమ్మకాలు క్రమేణా క్షీణించాయి. ఆ సమయంలో ప్రధానమైన కొద్ది మంది శాస్త్ర వేత్తలు ఆయా రంగాలలో కృషి చేస్తూ వుండేవారు. వారిలో నికోలస్ కోపర్నికస్ (Nicholas Copernicus) భూమి స్థిరంగా ఉండక సూర్యుని చుట్టూ తిరుగుతూ వుంటుందని సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం ద్వారా మత చాందస భావాలను మరియు మూఢ నమ్మకాలు తగ్గు ముఖం పట్టాయి. తరువాత గెలీలియో మరియు జోహన్నాస్ కెప్లర్ కోపర్నికస్ సిద్ధాంతానికి మద్దతు పలికారు. భూమ్యాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ఇశాక్ న్యూటన్ శాస్త్రీయ పరంగా విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చాడు. చార్లెస్ ధార్విన్ తన గ్రంథం 'ఆరిజన్ ఆఫ్ స్పీషీస్' (Origin of Species) ను 1859 సం॥లో ప్రచురించి తన జీవ పరిణామ సిద్ధాంతంలో 'జీవన పోరాటం (Struggle for the Existence) మరియు 'శక్తిమంతుడే జీవించడానికి అర్హుడు' (Survival of the fittest) అనే భావాలను నొక్కి చెప్పాడు. తన 'మానవ వంశం' (Descent of Man) అనే రచనలో పేర్కొన్న మానవుని వారసత్వం కోతి ద్వారా జరిగిందనే విషయం చాలా ప్రభావాన్ని చూపి ప్రాధాన్యత చాటుకుంది. ఆ సమయంలోని శాస్త్రాలలో పరిశీలన, ప్రయోగాత్మక, మరియు పోలిక మొదలైన పద్ధతులను ఉపయోగించేవారు. అటువంటి పద్ధతులను సమాజాన్ని గురించి తెలుసుకోవటానికి ఉపయోగించాలని సిద్ధాంత వేత్తలు, తత్వ వేత్తలు సూచించారు.

**డి. మత ప్రభావం క్షీణింపు (Downfall of the Religion) :** శాస్త్రాలు అభివృద్ధి చెందిన కొలదీ యూరప్ మత ప్రభావం తగ్గుముఖం పట్టింది. సమాజంలో అన్ని వర్గాలలో చైతన్యం వచ్చి అన్ని విషయాలపై పూర్తి అవగాహనను పొందటం జరిగింది. సమాజంలోని అసమానతలపై మతపరమైన విశ్లేషణను ప్రజలు తిరస్కరించారు. అసమానతలు దేవుడు సృష్టించినవి కావు మనిషి సృష్టించినవి అని తెలుసుకున్నారు. సమాజాలు వాటంతటవే పరిణామం చెందినాయని దేవుడు సృష్టించినవి కావని గమనించారు. తార్కిక ఆధారంగా వాస్తవాలను బయల్పరచిన కొంతమంది సామాజిక తత్వవేత్తలు ప్రజలను ఉత్తేజాలను చేయటంలో సఫలమయ్యారు. వారిలో మాంటెస్క్యూ, లాక్, వాల్టేర్ మరియు రూసో రచనలు ప్రజల మనో భావాలను ప్రతిబింబిచాయి. మాంటెస్క్యూ తన 'ది స్పిరిట్ ఆఫ్ ది లా' గ్రంథంలో కార్య నిర్వహణ, శాసన నిర్మాణం మరియు న్యాయ శాఖలన్నీ ఒకే చోట కేంద్రీకృతం కాకూడదని వాదించారు. లాక్ వ్యక్తుల యొక్క హక్కులు ఎలాంటి అధికారం చేత హరింపబడీయ కుండా వుండాలని భావించాడు. వాల్టేర్ మత సహనాన్ని, వాక్ స్వాతంత్ర్యాన్ని సమర్థించాడు. రూసో తన సామాజిక ఒడంబడిక గ్రంథంలో సమాజంలోని వ్యక్తులు స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి హక్కులను కలిగివుండాలని

అవి సామాజిక వ్యవస్థను సక్రమమైన మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నాడు. ఇటువంటి మారుతున్న పరిస్థితులలో మతం తన ఉనికిని కోల్పోయింది.

పైన పేర్కొనిన పారిశ్రామిక విప్లవం, ఫ్రెంచి విప్లవం, శాస్త్రీయ విప్లవం మరియు మత ప్రభావం తగ్గుదల మొదలగు కారకాలు యూరప్‌లో అనూహ్య మార్పులను తీసుకువచ్చాయి. ఈ దశలో సమాజం అంతా అస్తవ్యస్తమై ప్రజలు విభ్రాంతికి గురైనారు. సాంప్రదాయ విలువలు విచ్ఛిన్నమై ఆధునిక పారిశ్రామిక సమాజం ఏర్పాటుకు నవీన పోకడల అవసరం పెరిగిందని చెప్పవచ్చు. ప్రజలు ఈ మార్పులన్నింటికీ తామే బాధ్యులమని భావించారు. ఇటువంటి అస్తవ్యస్తమైన పరిస్థితులలో సమాజంలో ఏం జరుగుతూవున్నది? అది ఎలా మారుతుంది? ప్రస్తుత అవసరాలను, డిమాండ్లను తీర్చడానికి దాన్ని ఎలా పునర్వ్యవస్థీకరించాలి? అన్న విషయాలను గురించి కనుక్కోవడం అవసరమైంది. ఫలితంగా సామాజిక సిద్ధాంత వేత్తలు, తత్వ వేత్తలు సామాజిక సమస్యలపై చేసిన అధ్యయనం సమాజ శాస్త్ర ఆవిర్భావానికి దోహదం చేసింది.

## 1.4 సమాజ శాస్త్రానికి మౌలికంగా కృషి చేసిన సమాజ శాస్త్రజ్ఞులు

ఆగస్ట్ కామ్టే సమాజం గురించిన శాస్త్రాన్ని అధ్యయనం చేసి దానికి మొదట 'సోషల్ ఫిజిక్స్' తరువాత దానిని 'సోషియాలజీ' అనే పేరు పెట్టినాడు. ఈయన సమాజ శాస్త్రమును సామాజిక దృగ్విషయ అమూర్త సైద్ధాంతిక శాస్త్రమని పేర్కొన్నాడు. అగస్ట్ కామ్టే తరువాత సమాజ శాస్త్ర మూలపురుషులలో ముఖ్యులు హెర్బర్ట్ స్పెన్సర్, ఎమైల్ డర్ఖైమ్, మాక్స్ వెబర్ మరియు కార్ల్ మార్క్స్. ఇప్పుడు వీరి గురించి తెలుసుకుందాం.

**1.4.1 ఆగస్ట్ కామ్టే (1798-1857) :** ఫ్రెంచి తత్వ వేత్త ఆగస్ట్ కామ్టే 'సోషయాలజీ' అనే శాస్త్రాన్ని రూపొందించి సోషియాలజీపైన మొట్టమొదటి గ్రంథాన్ని రచించి సమాజ శాస్త్ర పితామహునిగా పేరుపొందినాడు. ఈయన కొంత కాలం సెయింట్ సైమన్ శిష్యునిగా వుండి తరువాత విడిపోయారు. అగస్ట్ కామ్టే 'సోషియాలజీ' అనేపదాన్ని 1839 వ సం॥లో రూపొందించినాడు. కామ్టే సమాజ శాస్త్రీయ అధ్యయనానికి సమగ్రమైన దృక్పథాన్ని (approach) మొట్టమొదటిగా అభివృద్ధి చేశాడు. ప్రకృతి శాస్త్రాలు అభివృద్ధి చేసిన పరిశోధనా సాధనాలను సమాజ శాస్త్రజ్ఞులు వాడుకోవచ్చునని ఈయన సూచించాడు. భౌతిక దృగ్విషయం మాదిరిగా సకారాత్మక పద్ధతిని (Positive method) నియోగించడం ద్వారా సామాజిక దృగ్విషయాన్ని వస్తుపరంగా అధ్యయనం చేయవచ్చునని నొక్కి చెప్పాడు.

కామ్టే సోషియాలజీపైన మొట్టమొదటి గ్రంథం "పాజిటివ్ ఫిలాసఫీ" ని రచించి 1830-1842 కాలంలో ఆరు సంపుటాలలో ప్రచురించినాడు. ఈ గ్రంథంలో కామ్టే సమాజం మూడు దశలుగా పరిణామం చెందిందని భావించాడు. తొలుత సమాజం 'మతపరమైన లేదా ఊహాజనిత దశ' (Theological stage) తరువాత అది భౌతిక దశ లేదా అమూర్తదశ' (Metaphysical stage) మరియు 'వాస్తవిక లేదా శాస్త్రీయ దశ' (Scientific or Positivistic stage) కు సమాజం పరిణామం చెందిందని ఇతడు పేర్కొన్నాడు. కామ్టే ప్రకారం భౌతిక శాస్త్ర నియుక్తమైన పద్ధతులవంటి పద్ధతులను వాడుతూ సమాజ మానవుని చర్యల అధ్యయనంగా సమాజ శాస్త్రాన్ని దర్శించాలి. సమాజ శాస్త్రం 'పాజిటివ్ పద్ధతి'ని అంటే సమాజ స్వభావానికి, మానవ సంబంధాలకు సంబంధించిన విజ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో పరిశీలన, తులనాత్మక (చారిత్రిక తులనాత్మక) ప్రయోగాత్మక పద్ధతిని ఉపయోగించాలని ఆయన సూచించాడు.

కామ్టె సమాజ శాస్త్రాన్ని 1. సామాజిక నిశ్చలత (Social Statics) 2. సామాజిక చలనం (Social Dynamics) అనే రెండు భాగాలుగా విభజించినాడు. సమాజంలోని వివిధ సాంఘిక సంస్థల్ని, వాటి పరస్పర సంబంధాల్ని గురించి 'సామాజిక నిశ్చలత' విశదపరుస్తుంది. సాంఘిక పరివర్తన, సమాజాభివృద్ధి మొదలైన విషయాల్ని 'సామాజిక చలనం' వివరిస్తుంది. ఇతడు సమాజశాస్త్ర అధ్యయనంలో శాస్త్రీయ పద్ధతికి ప్రాధాన్యత యిచ్చాడు. కామ్టే తన క్రమానుగత శాస్త్రాల వర్గీకరణలో (Classification of Sciences) మాథమేటిక్స్‌కు అతి దిగువ స్థానాన్ని (Lowest rung) సామాజిక శాస్త్రానికి అత్యున్నత స్థానాన్ని (Topmost rung) కల్పించాడు. ఈయన సమాజ శాస్త్రాన్ని 'క్వీన్ ఆఫ్ ది సైన్సస్'గా పిలిచాడు. కామ్టే ఇతర రచనలను 'సిస్టమ్ ఆఫ్ పాజిటివ్ పాలిటీ (1851-1854) నాలుగు సంపుటాలలో మరియు 'రిలీజియన్ అండ్ హ్యూమానిటీ (1856)గా చెప్పవచ్చును.

**1.4.2 హెర్బర్ట్ స్పెన్సర్ (1820-1903) :** ఆగస్ట్ కామ్టే తరువాత ఇంగ్లాండ్ దేశానికి చెందిన హెర్బర్ట్ స్పెన్సర్ పేరు చెప్పుకోవాలి. ఈయన సమాజశాస్త్రం ప్రాథమిక దశలో విశేష కృషి చేశాడు. ఈయన ఆధునిక కాలంలోని గొప్ప ప్రజ్ఞావంతులైన మేధావులలో ఒకరు. సమాజ శాస్త్రంలోని సామాజిక నియంత్రణ, రాజకీయాలు, మతం, కుటుంబం, స్థిరీకరణం, సమూహాలు, సముదాయాలు, విజ్ఞాన సమాజ శాస్త్రం మొదలైనటువంటి వివిధ విషయాలను స్పష్టంగా, వ్యవస్థీకృతంగా వివరించాడు. ఆగస్ట్ కామ్టే భావించిన విధంగానే హెర్బర్ట్ స్పెన్సర్ మానవ సామాజిక జీవనాన్ని అధ్యయనం చేసే శాస్త్రం అవసరమని భావించి తాను చేసిన కృషి ఫలితంగా 'సింథటిక్ ఫిలాసఫీ' (Synthetic Philosophy) ఇతడు "ప్రిన్సిపుల్స్ ఆఫ్ సోషియాలజీ" (Principles of Sociology) అనే గ్రంథాన్ని రచించాడు. చార్లెస్ డార్విన్ 'ఆరిజిన్ ఆఫ్ స్పిసీస్ (Arigin of species) వల్ల స్పెన్సర్ అధికంగా ప్రభావితుడైనాడు. జీవులలో జైవిక క్రమ పరిణామం ఏర్పడే తీరులోనే సామాజిక మార్పు ఏర్పడుతుందని స్పెన్సర్ వాదం. స్పెన్సర్ తన జీవ పరిణామ సిద్ధాంతంలో సమాజాన్ని జీవితో పోల్చాడు. పరిణామ క్రమంలో సమాజాలు అల్పస్థితి నుంచి సంక్లిష్ట స్థితి వరకు (Simple to complex state) అభివృద్ధి చెందుతాయి. సమాజాలను ఒక జీవితోపోల్చి దానిలోని అంగాలైన సంస్థలు తమ ప్రకార్యాలను చురుకుగా సమర్థవంతంగా పని చేసినప్పుడు సమాజం మొత్తం సమైఖ్యాంగా వుంటుందని చెప్పాడు. 'సోషల్ స్టాటిక్స్' (Social statics) (1850), 'ఫస్ట్ ప్రిన్సిపుల్స్' (First Principles) (1862), 'ది స్టడీ ఆఫ్ సోషియాలజీ' (The study of Sociology) మరియు మూడు సంపుటాలలో ప్రచురించబడిన ది ప్రిన్సిపిల్ ఆఫ్ సోషియాలజీ (The principle of Sociology) మొదలగునవి స్పెన్సర్ ప్రధాన రచనలు.

**1.4.3. ఎమైల్ డర్క్ హైమ్ (1858-1917) :** ఫ్రెంచి సమాజ శాస్త్రవేత్త అయిన డర్క్‌హైమ్ ఫ్రాన్సు మరియు జర్మనీలో విద్యాభ్యాసం చేశారు. ఈయన తన సమాజాధ్యయనంలో సమాజాలను మొత్తం యూనిట్లుగా అధ్యయనం చేయాలని నొక్కి చెప్పాడు. డర్క్‌హైమ్ తన ఆత్మహత్య' (Suicide) గ్రంథంలో ఆత్మ హత్యలపై సామాజిక నిర్మితిలోని అంశాల ప్రభావం చూపుతాయని, ఆత్మ హత్యలలో తేడాలు ఆయా సమాజాలలోని సమైఖ్యత స్థాయిలోని తేడాలను బట్టి వుంటాయని పేర్కొన్నారు. ఆత్మ హత్యకు వ్యక్తిగత లక్షణాలే కాక సామాజిక కారణాలు ఉంటాయని భావించాడు. సమాజాలు సంక్లిష్టమయిన కొలది శ్రమ విభజన కూడా సంక్లిష్టమై చివరకు 'అనియత' (Anomie) కి దారితీస్తుంది. అంటే వ్యక్తులపై సామాజిక నియంత్రణ తన ప్రభావాన్ని కోల్పోతుంది. ఆధునిక పారిశ్రామికా సమాజాలలో వైమనస్యం (Alienation) ఒంటరితనం (Loneliness) పృథఃకరణం (Isolation) మొదలైన ప్రమాదకరమైన పరిస్థితులు తలెత్తవచ్చునని భావించాడు. కామ్టె మాదిరిగానే డర్క్‌హైమ్ కూడా సమాజశాస్త్రం సామాజిక మార్పుకు దిశను సూచించేదిగా వుండాలని భావించాడు. ఈయన వ్రాసిన గ్రంథాలలో 'సామాజిక శ్రమ విభజన' (Social Division of Labour) 'ఆత్మ హత్యలు' (Le suicide) ఎలిమెంటరీ ఫామ్స్ ఆఫ్ రిలీజియస్ లైఫ్ (The Elementary forms of Religious life) ది రూల్స్ ఆఫ్ సోషిలాజికల్ మెథడ్ (The Rules of Sociological Method) గ్రంథాలు ప్రసిద్ధి గాంచినవి.

**1.4.4. మాక్స్ వెబర్ (1864-1920) :** వెబర్ జర్మనీ ఆర్థిక శాస్త్రవేత్త మరియు సమాజ శాస్త్ర వేత్త. ఈయన సమాజ శాస్త్ర అధ్యయానికి ఒక శాస్త్రీయపరమైన ఆధారాన్ని కల్పించాడు. ఈయన పురాతన జుడాయిజమ్, చైనా మతాలు, తన సమాజంలో వున్న మ:తపరమైన నమ్మకాల గురించి అధ్యయనం చేశాడు. వెబర్ సమాజ శాస్త్రజ్ఞులందరిలో అగ్రగణ్యుడై, నిర్విరామ కృషివల్ల సమాజ శాస్త్రానికి శాస్త్ర స్థాయిని, స్తోమతను కల్పించాడు. చారిత్రక సమాచారాన్ని విశ్లేషించాడు. సామాజిక చర్య (Social Action), నిర్మితి (Structure) ప్రవర్తన (Behaviour), ఆదర్శ రూపం (Ideal type) మతాలు, ఆర్థిక విషయాలు, తులనాత్మక పరిశీలన, చారిత్రక, సామాజిక వ్యవస్థల విశ్లేషణలను వెబర్ సంపూర్ణంగా వివరించాడు. వెబర్ జర్మనీలోని ప్రొటెస్టాంట్స్ వున్న ప్రాంతాలను కాథలిక్ ప్రాంతాలతో పోల్చగా ప్రొటెస్టెంట్స్ ఆర్థికంగా అభివృద్ధి దశలో వున్నారని తన ప్రొటెస్టెంట్ ఎథిక్స్ అండ్ స్పిరిట్ ఆఫ్ కాపిటలిజమ్' అధ్యయనంలో పేర్కొన్నారు. వెబర్ మేధోవంతమైన పనులకు సంబంధించిన విషయాలలో 'వెరస్టెన్' (verstein) పద్ధతి (జర్మన్ పదం అవగాహన (undrestanding) ఉపయోగించి అందరి మన్ననలను పొందినాడు. ఈయన సామాజిక ప్రవర్తన పూర్తిగా వస్తుపర ప్రమాణాలచేత విశ్లేషించబడలేదని నొక్కిచెప్పాడు. సామాజిక చర్యల ద్వారానే వ్యక్తుల ప్రవర్తనను అర్థం చేసుకోవచ్చునని భావించాడు. వెబర్ 'సామాజిక చర్య' మరియు వివిధ రకాల 'అధికారము' లు మీద గ్రంథాలు బాగా ప్రాచుర్యం పొందాయి. వైబర్ వ్రాసిన ఇతర గ్రంథాలలో 'ది థియరీ ఆఫ్ సోషల్ అండ్ ఎకనామిక్ ఆర్గనేజేషన్' (1922), 'ది సిటీ' (1924) ముఖ్యమైనవి.

**1.4.5. కార్ల్ మార్క్స్ (1818-1883)** మార్క్స్ సమాజ శాస్త్రజ్ఞుడు కాకపోయినప్పటికీ ఆయన భావన సమాజ శాస్త్రం మీద గొప్ప ప్రభావాన్ని కలిగించింది. ఆయన భావన సమాజ శాస్త్ర అభివృద్ధికి ఎంతో మేలు చేకూర్చింది. సమాజ పరిణామ క్రమంలో కామ్టె మరియు స్పెన్సర్ మాదిరిగా ఈయన తన భావాలను పంచుకున్నాడు. మార్క్స్ జర్మనీలో జన్మించి, విద్యనభ్యసించి తరువాత చాలా కాలం లండన్‌లోనే గడుపుతూ అక్కడ నెలకొనివున్న పరిస్థితులపై రచనలు కొనసాగించినాడు. మార్క్స్ జీవితం అంతా ఒడుదుడుకులకులోనై ఫ్రాన్సు వెళ్ళినాడు. ఫ్రాన్సులో ఫ్రెడరిక్ ఏంగెల్స్‌ను కలవటం ఆయనతో జీవితాంతము వరకు స్నేహ బంధం ఏర్పడింది. ఆ సమయంలో యూరప్ మరియు ఉత్తర - అమెరికా పారిశ్రామిక విప్లవము ప్రభావానికి పూర్తిగా లోనైనాయి. మార్క్స్ వ్రాసిన 'కమ్యూనిస్టు మ్యానిపెస్టో' గ్రంథంలో శ్రమ చేసే శక్తి తప్ప ఎటువంటి వనరులు లేని పేదవారు కలిసి మెలసి వుండి వారు పెట్టుబడిదారీ విధానమునకు వ్యతిరేకంగా పోరాడాలని పేర్కొన్నారు.

మార్క్స్ ప్రకారం సమాజంలో సంఘర్షణ అనివార్యమైన ప్రక్రియ. సమాజంలో మార్పులేర్పడటానికి ఆర్థిక అంశాలే కారణమని ఇతడు పేర్కొన్నాడు. యాజమాన్య వర్గం చేసే అన్యాయాన్ని ఎదిరించటానికి శ్రామికులు వారితో పోరాటం సలుపుతారని, చివరికి అధికారం శ్రామికులకు దక్కుతుందని మార్క్స్ పేర్కొన్నాడు. సమాజం సంఘర్షణ ద్వారానే ఒక దశనుండి మరొక దశకు పరిణామం చెందుతుందని ప్రజా విప్లవం ద్వారా భూస్వామ్య వ్యవస్థ రద్దయి శ్రామిక రాజ్యం ఏర్పాటు అవుతుందని ఆయన ఊహించాడు. కమ్యూనిజంలో వ్యక్తులు శక్తి సామర్థ్యాలమేర పనిచేసి వారి అవసరాలను తీర్చుకునే వైఖరిని కలిగి వుంటారని ఈయన ఊహించాడు.

మార్క్స్ జర్మన్ తత్వవేత్త జార్జిహెగెల్ ప్రభావానికి పూర్తిగా లోనైనాడు. సమాజంలో సంఘర్షణలు తప్పనిసరిగా జరుగుతాయని వాటి ద్వారానే ప్రగతి సాధించబడుతుందని హెగెల్ భావించాడు. మార్క్స్ సంపదకు సంబంధించిన అసమాన పంపిణీ, వర్గ నిర్ధారణలు సమాజ అంతర్నిహిత గుణాలుగా ఆయన గమనించాడు. ఆ గుణాలే సమాజంలో వైరుధ్యానికి మూలం. ఈ వైరుధ్యాల ఫలితమే విప్లవాత్మకమైన సామాజిక మార్పు. సామాజిక వైరుధ్య ఫలితమైన విప్లవం అనివార్యమని మార్క్స్ భావించాడు. ఆ విధంగా సమాజంలోపలే సృష్టించబడిన అట్లాంటి పరిస్థితులనుండి ఉద్భవించే నూతన సామాజిక స్వరూపాలను మనం చూడవచ్చు. హెగెల్ సిద్ధాంత దృక్పథాలను అనుకరిస్తూ మార్క్స్ సామాజిక వర్గాల మధ్య జరిగే సంఘర్షణలను గురించి చేసిన వివరణ సమకాలీన సమాజశాస్త్ర సంఘర్షణా సిద్ధాంత దృక్పధానికి పునాదివేసిందని చెప్పవచ్చును. ది కమ్యూనిస్టు మ్యానిపేస్టో (1848) మరియు 'దాస్ కాపిటల్ (1867)' మార్క్స్ ప్రసిద్ధి గాంచిన రచనలు.

పైన పేర్కొనబడిన సమాజశాస్త్ర మూలపురుషులందరూ యూరప్‌వారే. సమాజశాస్త్రం యూరప్‌లో ఆవిర్భవించినప్పటికీ అమెరికాలో కూడా బాగా అభివృద్ధి చెందిందని చెప్పవచ్చును. పైన పేర్కొనబడిన మూలపురుషులతో పాటు జార్జిసిమ్మెల్ (1858-1918), విల్‌ఫ్రెడ్ పేరెటో (1848-1923), థర్‌స్టెన్ వెబ్లన్ (1859-1929) మొదటి దశలో సమాజ శాస్త్ర అభివృద్ధికి కృషి చేశారు. 19 మరియు 20వ దశాబ్దంలో లెస్టర్ వార్డ్ (1841-1913), డబ్ల్యు.జి. సమ్నర్ (1840-1910), ఆల్ ఫ్రెడ్ విర్కాండ్ (1867-1953), స్మాల్ (1854-1926), గిడ్డింగ్స్ (1855-1931), సి.హెచ్. కూలే (1864-1929), జేమ్స్‌వార్డ్ (1843-1925), ఎల్.టి. హాబ్స్ (1846-1929), వెస్టర్ మార్క్ (1862-1939), చార్లెస్ ఇ. ఎల్‌వుడ్ (1873-1946), ఇ.బి. టేలర్ (1832-1917), బి. మాలినో విస్కి (1884-1942) మొదలగు సమాజ శాస్త్రజ్ఞులు సమాజ శాస్త్రాభివృద్ధికి కృషి చేశారు. ఇంకా సి. రైట్ మిల్స్, పి.ఎ. సొరోకిన్, డబ్ల్యు. ఎఫ్. ఆగ్‌బర్న్, ఆర్నాల్డ్ గ్రీన్, కింబాల్ యూంగ్, పి.జి. మర్డాక్, ఇ.ఏ. రాస్, కార్ల్‌మాన్ హైమ్ మరియు విల్‌బర్ట్‌మోర్ సమాజ శాస్త్రాభివృద్ధికి కృషిచేశారు. ఈనాడు మనం అధ్యయనం చేస్తున్న సమాజ శాస్త్రం పైన పేర్కొనిన మేధావులు కృషి ఫలితమని చెప్పవచ్చు.

సమాజ శాస్త్రాన్ని మొదట అమెరికాలోని యేల్ యూనివర్శిటీలో 1876వ సంవత్సరంలో బోధనా శాస్త్రంగా ప్రవేశపెట్టారు. తరువాత ఫ్రాన్స్ (1889), ఇండియా (1917), పోలాండ్ (1920), ఈజిప్టు (1924), స్వీడన్ (1947) దేశాలలో సమాజ శాస్త్రానికి విద్యా సంబంధమైన గుర్తింపు లభించింది.

## 1.5 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| సమాజ శాస్త్రం | : | సమాజము మరియు సామాజిక ప్రవర్తన గురించిన శాస్త్రీయ బద్దమైన అధ్యయనం |
| పారిశ్రామిక విప్లవం | : | సమాజంలో ఉత్పత్తి సాధనమైన భూమి కన్నా కర్మాగారం ప్రాధన్యత పొందుటవలన తలెత్తేమార్పు. |
| భూస్వామ్య వ్యవస్థ | : | పారిశ్రామిక విప్లవం ముందు యూరప్ మరియు ఫ్రాన్సులోవున్న సామాజిక స్తిరీకరణవ్యవస్థ. అక్కడ సమాజం సాధారణంగా క్లెర్జీ, నోబుల్ మరియు కామనర్‌గా విభజించబడి ఉండేది. |
| పునరుద్ధరణ | : | సమాజ గత సంస్కృతిని మరియు పూర్వవైభవాన్ని పునర్నించుట మరియు తిరిగి మేల్కొలుపుట. |
| మతపరమైన మూర్ఖపు విశ్వాసం | : | ప్రజలలో వారి మతం గురించివుండే నమ్మకం, విశ్వాసం, సిద్ధాంతం మరియు ఊహాజనితమైన భావం. |
| పాజిటి విజమ్ | : | అగస్ట్ కామ్టే మూడు దశల సిద్ధాంతంలోని చివరి శాస్త్రీయ పరమైన దశ. |
| సామాజిక నిశ్చలత | : | అగస్ట్ కామ్టే ప్రతిపాదించిన సమాజశాస్త్ర విభాగం దీని ద్వారానే సమాజాలు ఏ విధంగా పటిష్టంగా ఉంటాయో మరియు నశిస్తాయో ఆయన వివరించాడు. |
| సామాజిక చలనం | : | సమాజంలో మార్పు ఏ విధంగా వస్తుంది, దాని పరిణామాలను వివరించే సమాజశాస్త్ర విభాగం. |
| జీవపరిణామ | : | సమాజాన్ని ఒక జీవితో చేసే పోలిక |
| వెరస్టీన్ | : | మాక్స్ వెబర్ సమర్థించిన ఉపగమం. దీని ద్వారానే వ్యక్తి తనను తాను మరియు ప్రవర్తనను చర్యలను తెలుసుకోవటం, ఇతరులకు తెలుపుతాడు. |
| గతితార్కిక ప్రక్రియ | : | సామాజిక సంఘర్షణా ప్రదేశాలలో సంఘర్షణాత్మక భావాలు మరియు శక్తుల మధ్య తలెత్తే ఘర్షణల క్రమం. |

## 1.6. చదవ దగిన గ్రంథాలు :


| | |
|---|---|
| Maciver and page | Society |
| Kingsley Davis | Human Society |
| Harry M. Jhonson | Sociology - A systematic introduction |
| Gisbert, P. | Fundamentals of Sociology |
| Alex inkles | what is sociology |
| M. Spencer & Alex Inkles | Foundations of modern Sociology |
| Harlambos | Society - Themes and perspectives |

| | |
|---|---|
| Battomore, T.B. | Sociology - A guide to problems and literature |
| Jaganatha Sharma, K. | Sociology - An introduction |
| Vijayakrishna Naidu, R. | ( A telugu academy M.A. text book) |
| Perry and Perry | Sociology |
| Robert Bierstedt | Social order |
| Sutherland R.L. | Introductory Sociology |
| Jhon M. Shepherd | Sociology |
| Peter I. Rose and others | Sociology - Inquiring into Society |
| Richard T. Schaefer | Sociology |
| Kendal, W.F. | Sociology in Action - Introduction to sociology |
| Ian Robertson | Sociolog |

**1.7 ప్రశ్నలు :**

1. సమాజ శాస్త్ర ఆవిర్భావమును గురించి సమీక్షింపుము ?

2. సమాజశాస్త్ర ఆవిర్భావంలో పారిశ్రామిక విప్లవం మరియుఫ్రెంచి విప్లవముల ప్రాముఖ్యతను చర్చించుము?

3. సమాజ శాస్త్రాభివృద్ధికి సమాజ శాస్త్ర మూల పురుషులు చేసిన కృషిని తెలియజేయుము?

**Dr. V. Venkateswarlu**

## పాఠం - 2

# సమాజశాస్త్ర నిర్వచనం, స్వభావం, పరిధి

విషయ సూచిక


2.0. లక్ష్యాలు

2.1 పరిచయం

2.2 సమాజశాస్త్ర నిర్వచనాలు

2.3 సమాజ శాస్త్ర స్వభావం

2.4 సమాజశాస్త్ర పరిధి

2.5 ముఖ్యపదాలు

2.6 చదవదగిన గ్రంథాలు

2.7 ప్రశ్నలు


## 2.0. లక్ష్యాలు:

వివిధ సమాజశాస్త్రవేత్తలు సమాజశాస్త్రానికి ఇచ్చిన వివిధ నిర్వచనాలను పరీక్షించుట.

రాబర్ట్ బైర్ స్టెడ్ ప్రకారం సమాజశాస్త్ర స్వభావాన్ని పరీక్షించుట.

వివిధ సమాజశాస్త్ర వేత్తల ప్రకారం సమాజశాస్త్రపరిధిని తెలుసుకోవటం మొదలగునవి ఈ పాఠం యొక్క లక్ష్యాలు.

## 2.1. పరిచయం :

లెస్టర్ ఫ్రాంక్ వార్డ్ మరియు విలియమ్ గ్రాహమ్ సమ్నర్ సమాజశాస్త్రాన్ని 'సమాజానికి సంబంధించిన శాస్త్రం' గా నిర్వచించారు. ఆయితే సమాజశాస్త్రాన్ని నిర్వచించటం చాలా కష్టమైన విషయం. సమూహంలోని వ్యక్తి ప్రవర్తనను సమాజశాస్త్రం తెలియజేస్తుంది. సమాజశాస్త్రం వ్యక్తిని ఒంటరిగా కాకుండా సమాజంలో అతను చేసే పరస్పర చర్యలను గురించి వివరిస్తుంది. సమాజశాస్త్రాన్ని ఒకటి లేదా రెండు వాఖ్యలలో వివరించటం కష్టమైన విషయం. సమాజశాస్త్రాన్ని సమాజశాస్త్రజ్ఞులు భిన్న కోణాలలో వివిధ రకాలుగా నిర్వచించారు. అయితే సమాజశాస్త్రవేత్తలు వెలిబుచ్చిన భావాలలో వున్న తేడా సమాజశాస్త్ర సంక్లిష్టతను తెలియజేస్తుంది.

## 2.2. సమాజశాస్త్ర నిర్వచనాలు :

"ప్రాకృతిక పరమైన మరియు స్థిరమైన శాసనాలకు సంబంధించిన సామాజిక దృగ్విషయాలకు సంబంధించి చేసే వస్తుపర పరిశీలన గురించి అధ్యయనం చేసే శాస్త్రం."- అగస్ట్‌కామ్టే

"సమాజశాస్త్రం మానవ పరస్పర చర్యలను, పరస్పర సంబంధాలను వాటి స్థితి గతులను, ఫలితాలను పరిశీలిస్తుంది." - గిన్స్‌బర్గ్

"సామాజిక పరస్పర చర్యల వివిధ రకాలను, సామాజిక సాంస్కృతిక విషయాలను అధ్యయనం చేసే శాస్త్రము సమాజశాస్త్రం"

సారోకిన్

"సామాజిక సంబంధాలను వాటి అల్లికను గురించి అధ్యయనం చేసే శాస్త్రం సమాజశాస్త్రం"- మెకైవర్

"మానవుల పరస్పర చర్యల గురించి అధ్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రం" - గిల్లిన్ మరియు గిల్లిన్

"మానవుల మనస్తత్వాలను వాటి పరస్పర చర్యలను సమాజశాస్త్రం అధ్యయనం చేస్తుంది"- L.T హాబ్స్

"మానవుల యొక్క సామాజిక అంశాలను శాస్త్రీయ బద్ధంగా అధ్యయనం చేసే శాస్త్రమే సమాజశాస్త్రం"- కింబాల్‌యూంగ్ మరియు రేమండ్ W మాక్.

"సామూహిక ప్రవర్తన గురించి చర్చించే శాస్త్రం సమాజశాస్త్రం" - పార్క్ మరియు బర్గెస్

"సామాజిక దృగ్విషయాలను తెలియజేసే శాస్త్రమే, సమాజశాస్త్రం"- L.F వార్డ్

"సామాజిక సంస్థల గురించి సమాజశాస్త్రం అధ్యయనం చేస్తుంది" డర్క్‌హైమ్ "సామాజిక సమూహాలను గురించి అధ్యయనం చేసే శాస్త్రం సమాజశాస్త్రం" హరీ జాన్సన్

"సామాజిక చర్యల ఫలితాలను వివరణ పూర్వకంగా అవగాహన చేసుకొని ఒక గతిని నిర్ణయించడానికి చేసే ప్రయత్నమే సమాజశాస్త్రము' ' -మాక్స్‌వెబర్

"సమాజాన్ని గురించి అధ్యయనం చేసే సామాన్యమైన శాస్త్రం"- కింగ్స్‌లీడేవిస్

"సామూహిక జీవనము గురించి చేసే శాస్త్రీయ బద్ధమైన అధ్యయనమే సమాజశాస్త్రం"- ఆగ్‌బర్న్, నిమ్‌కాఫ్

"సామాజిక చర్యవ్యవస్థలను వాటి పరస్పర సంబంధాలను అధ్యయనం చేసే శాస్త్రం సమాజశాస్త్రం"- అలెక్స్ ఇంక్లేస్

"సామాజిక సంబంధాలను అధ్యయనం చేసే శాస్త్రం సమాజశాస్త్రం"- స్మాల్

"మానవుడు ఇతర మానవునితో కలిగివుండే సంబంధాలను గురించి అధ్యయనం చేసే శాస్త్రం సమాజశాస్త్రం"- మార్షల్ జోన్స్

"సామాజిక దృగ్విషయాన్ని అధ్యయనం చేసే శాస్త్రం సమాజశాస్త్రం" - F.H గిడ్డింగ్స్

"మానవునికి అతని పరిసర ప్రాంతానికి మధ్యవున్న సామాజిక సంబంధాల పరిశీలనమే సమాజశాస్త్రము"- H. ఫెయిర్ చైల్డ్

పైన పేర్కొనిన నిర్వచనాలను గమనించినట్లయితే సమాజ శాస్త్రవేత్తలలో భిన్న అభిప్రాయాలు గోచరిస్తాయి. అయితే వారిలో చాలా తేడాలున్నప్పటికీ ఈ క్రింద వివరించిన విషయాలను గురించి తమ నిర్వచనాలలో ఏకాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అవి :

సమాజశాస్రం సమాజం గురించి విశ్లేషిస్తుంది

సమాజశాస్త్రం సమూహంలోని వ్యక్తి ప్రవర్తనను తెలియజేస్తుంది.

సమాజశాస్త్రం సామూహిక జీవనాన్ని వివరిస్తుంది. సమాజశాస్త్రం సామాజిక సంబంధాలను స్పష్టం చేస్తుంది. మరియు

సమాజశాస్త్రం సామాజిక చర్యను తెలియజేస్తుంది.

## 2.3. సమాజశాస్త్ర స్వభావం (Nature of sociology):-

**సమాజశాస్త్ర స్వభావం - పరిచయం :**

సమాజశాస్త్ర స్వభావం, పరిధిలో కుడా బేదాభిప్రాయాలున్నాయి. ఇప్పుడు సమాజ శాస్త్ర స్వభావాన్ని మరియు రాబర్ట్ రెడ్ ఫీల్డ్ తన 'సోషల్ ఆర్డర్' గ్రంథంలో వివరించిన విధంగా సమాజశాస్త్రపరిధి గురించి చర్చిద్దాం.

**సమాజశాస్త్రం సామాన్యమైన శాస్త్రం కాదు సామాజికమైనది:-**

వివిధ రకాల విషయాలను చర్చించే శాస్త్రాలను వివిధ రకాలుగా విభజించవచ్చు. సామాన్యమైన (natural phenomenon) విషయాలను చర్చించే శాస్త్రాన్ని సామాన్య శాస్త్రం (Natural Science), భౌతిక విషయాలను (physiecal phenomenon) గురించి చర్చించే శాస్త్రాన్ని భౌతిక శాస్త్రం (physical science ) అని పిలుస్తాం. అయితే సమాజశాస్త్రం సామాజిక విషయాలను మరియు సామాజిక విశ్వాన్ని గురించి చర్చించే సాంఘిక శాస్త్రంగా చెప్పవచ్చు.

**సమాజశాస్త్రం నిరపేక్షమైనది, ప్రామాణికమైన శాస్త్రం కాదు :**

సమాజశాస్త్రం సమాజం ఎలా వుంది అని వివరిస్తుందే కానీ సమాజం ఎలా వుండాలని కానీ సమాజం ఏదిశలో పయనించాలనీ కానీ ఎటువంటి సిఫారసులు చేయక తటస్తంగా వుంటుంది. సమాజశాస్త్రం ఏదిమంచి, ఏదిచెడు, ఏదితప్పు ఏది ఒప్పు. ఇలా వుండాలి ఇలా వుండకూడదు మరియు మానవ విలువలకు సంబంధించిన విషయాలను ఈ కోణంలో వివరించదని రాబర్ట్ బైర్‌స్టెడ్ పేర్కొన్నారు.

**సమాజశాస్త్రం నిర్దుష్టమైనది అను ప్రయుక్తమైన శాస్త్రం కాదు :**

మానవ సమాజం యొక్క పరిజ్ఞానాన్ని సముపార్జించటమే సమాజశాస్త్రము యొక్క ముఖ్యలక్షం కానీ ఆ పరిజ్ఞానాన్ని ఉపయోగించటం కాదు. నిర్దుష్టమైన శాస్త్రంగా సమాజశాస్త్రం సముపార్జించే పరిజ్ఞానం పరిపాలకులకు, శాసన నిర్మాణ కర్తలకు, ఉపాధ్యాయులకు, సంఘసేవాకర్తలకు మరియు పౌరులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. ఈ శాస్త్రం పరిజ్ఞానంతో అనేక ప్రపంచవ్యాప్తంగా వున్న సామాజిక సమస్యలు పరిష్కరింపబడవచ్చు అయితే సమాజశాస్త్రం స్వతహాగా అనుప్రయుక్తమైనది కాదు. ఈ రెండు రకాల శాస్త్రాల మధ్యగల సంబంధాన్ని ఈ క్రింద పేర్కొనబడిన విధంగా మరింత స్పష్టంగా తెలుసుకొనవచ్చును.

| నిర్దుష్టమైన శాస్త్రాలు (pure sciences ) | అనుప్రయుక్త శాస్త్రాలు (applied sciences ) |
|---|---|
| భౌతిక శాస్త్రం | ఇంజనీరింగ్ |
| ఖగోళశాస్త్రం | సముద్ర ఖగోళ శాస్త్రం |
| గణిత శాస్త్రం | గణాంక శాస్త్రం |
| రసాయన శాస్త్రం | ఫార్మసీ |
| జంతు శాస్త్రం | జంతు ప్రవృత్తి శాస్త్రం |
| వృక్ష శాస్త్రం | వ్యవసాయ |
| ఆర్థిక శాస్త్రం | వ్యాపారిక పరిపాలన |
| సమాజ శాస్త్రం | సంఘ సంక్షేమ శాస్త్రం |

**సమాజ శాస్త్రం అమూర్తమైనది. నిర్దిష్టమైన శాస్త్రం కాదు :**

సమాజ శాస్త్రం నిర్దిష్టమైన విషయాలను గురించి కాకుండా అమూర్తమైన విషయాలను వివరిస్తుంది. ఉదాహరణకు సమాజ శాస్త్రం

ఒక ప్రత్యేక యుద్ధమును, విప్లవాన్ని గురించి తెలియజేయదు. అయితే అవి సమాజంలో సాధారణంగా మరల తలెత్తవచ్చునన్న విషయాలను, వివిధ రకాల సంఘర్షణలను గురించి వివరిస్తుంది. అదే విధంగా సమాజ శాస్త్రం ప్రత్యేక వ్యవస్థలైన ఆర్మి, Y.M.C.A రోటరీ ఇంటర్నేషనల్ మొదలైన విషయాలను గురించి వివరించక వాటికి సంబంధించిన సంఘాలు (associations) వాటి లక్ష్యాలను గురించి వివరిస్తుంది. అదే విధంగా రష్యన్‌లు, బ్రిటీష్, స్పానియుర్ట్స్, ఎస్కిమోలు అని కాకుండా వారి ఆవిర్భావంలో వున్న తేడాలను, లక్షణాలను మొదలగున విషయాలను తెలియజేస్తుంది.

**సమాజ శాస్త్రం సాధారణమైనది. ప్రత్యేకమైన శాస్త్రం కాదు :**

మానవ పరస్పర చర్యలు, సంఘం, ప్రకృతి, ఆవిర్భావం, సమాజం మరియు సామాజిక సంఘాల నిర్మితికి సంబంధించిన సిద్ధాంతాలను, సాధారణనియమాలు అవసరమని సమాజశాస్త్రం వివరిస్తుంది. చరిత్రలో ఏదో ఒక ప్రత్యేక అంశం లేదా సమాజం గురించి ఈ శాస్త్రం తెలియజేయదు. సమాజంలోని వాస్తవాలను సాధారణీకరించి అవి ఏ విధంగా ఏర్పడుతాయో సమాజ శాస్త్రం తెలియజేస్తుంది.

**సమాజశాస్త్రం హేతుబద్ధమైన మరియు అనుభవికమైన శాస్త్రం :**

సమాజ శాస్త్రం పద్ధతులు పరిజ్ఞానం, అన్నీ శాస్త్రీయపరమైనవని చెప్పవచ్చు. ఇతర శాస్త్రాలలో మాదిరి సమాజ శాస్త్రం కూడా తన సొంత పరిశోధనా పద్ధతులను హేతుబద్ధంగాను మరియు అనుభవికంగాను ఉపయోగిస్తుంది. దత్తాంశ విశ్లేషణ, సాధారణీకరణ మరియు అనుమితము మొదలగు విషయాలను సమాజ శాస్త్రంలో తార్కికంగాను మరియు హేతుబద్ధంగాను చేయడం జరుగుతుంది.

**సమాజ శాస్త్రం సాధారణమైనది. ప్రత్యేక సాంఘిక శాస్త్రం కాదు :**

రాబర్ట్ బెయిర్ స్టెడ్ ప్రకారం సమాజంలోని మానవుల మధ్య జరిగే పరస్పర చర్యలు ముఖ్యంగా ఆర్థిక లేదా రాజకీయ లేదా మత పరమైన లేదా వినోదాత్మక లేదా చట్టపరమైనవే కానీ ప్రత్యేమైన సామాజిక పరమైనవి కావు. కానీ కొన్ని పరస్పర చర్యలు కొంత మేరకు సామాజిక పరమైనవిగా జరుగుతాయి. మరొక విధంగా చెప్పాలంటే సమాజ శాస్త్రం అన్ని మానవ పరస్పర చర్యలను గురించి ఒకే విధంగా అధ్యయనం చేస్తుంది. ఈ విషయాన్ని ఈ క్రింది విధంగా చెప్పవచ్చు.

| | |
|---|---|
| ఆర్థిక | 2, b, c, d, e,f, |
| రాజకీయ | a,b, c, g, h, i, |
| మతపరమైన | a, b, c, j, k, l, |
| చట్టపరమైన | a, b, c, m, n, o |
| వినోదాత్మక | a, b, c, p, q, r |

పైన వివరించిన విధంగా అన్ని ఆర్థిక, రాజకీయ, మతపరమైన, చట్టపరమైన మరియు వినోదాత్మక విషయాలలోను a, b, c, ఒకే విదంగా వున్నాయి. ఇవి సామాజిక పరమైన కారకాలను కూడా ఒకే విధంగా వివరిస్తుంది. పైన వివరించిన విషయాలనన్నింటినీ (ఆర్థిక, రాజకీయ, మతపరమైన, చట్టపరమైన, వినోదాత్మక) ప్రత్యేకంగా కాకుండా అన్నింటినీ సాధారణరీతిలో వివరిస్తుంది. సమాజ శాస్త్రానికి చెందిన వివిధ తార్కిక లక్షణాలను ఈ క్రింద పేర్కొనబడిన రెండు విరుద్ధమైన కేటగిరీలలో చూడవచ్చును.

| | |
|---|---|
| సామాజికపరమైన | సామాన్యమైన |
| నిరపేక్షమైన | ప్రామాణికమైన |
| నిర్దుష్టమైన | అనుప్రయుక్తమైన |

| | |
|---|---|
| అమూర్తమైన | నిర్దిష్టమైన |
| సాధారణీకరణ | ప్రత్యేకీకరణ |
| హేతుబద్ధమైన మరియు అనుభవికమైన | -------- |
| సాధారణమైన | ప్రత్యేకమైన |

రాబర్ట్ బెయిర్ స్టెడ్ ప్రకారం, సమాజ శాస్త్రం సామాజిక పరమైన, నిరపేక్షమైన నిర్దుష్టమైన, అమూర్తమైన, సాదీరణీకరమైన, హేతుబద్ధమైన అనుభవికమైన మరియు సాధారణమైన శాస్త్రము.

## 2.4 సమాజ శాస్త్రపరిధి (scope of sociology):-

**సమాజ శాస్త్ర పరిధి - పరిచయం :**

ఏ శాస్త్రాన్ని అయినా శాస్త్రీయ బద్ధంగా అధ్యయనం చేయాలంటే దానికి ఒక నిర్ణీత పరిధి వుండవలసిన అవసరం ఎంతైనా వుందని చెప్పవచ్చును. అయితే సమాజ శాస్త్రవేత్తలు సమాజ శాస్త్ర పరిధిని గురించి వివిధ అభిప్రాయాలను వెలిబుచ్చారు. వివిధ శాస్త్రవేత్తల బిన్న అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని సమాజ శాస్త్ర పరిధిని తెలియజేసే ఆలోచనా విధానాలను రెండు కేటగిరీలుగా విభజించుట జరిగింది.

1. స్పెషలిస్టిక్ లేదా ఫార్మలిస్టిక్ స్కూల్ మరియు 2. సింథటిక్ స్కూల్

స్పెషలిస్టిక్ స్కూల్ మానవ సంబంధాలకు సంబంధించిన నిర్దిష్టమైన అంశాలను అధ్యయనం చేస్తుందని, ఇది ఇతర శాస్త్రాలకు భిన్నంగా వుంటుందని తెలియజేస్తుంది. అందు వలన ఈ స్కూల్ అభిప్రాయం ప్రకారం సమాజశాస్త్రం నిర్దుష్టమైన మరియు స్వేచ్ఛాయుతమైన శాస్త్రము.

సింథటిక్ స్కూల్ ప్రకారం సామాజిక పరిశోధన చాలా క్లిష్టతరమైన విషయం. వీరి ప్రకారం ప్రగతిని సాధించాలంటే సాంఘిక శాస్త్రాల విభజన ఆర్థిక శాస్త్రం, రాజకీయ శాస్త్రం, చరిత్ర మొదలగు శాస్త్రాలుగా జరగాలి. ఈ ప్రత్యేక సాంఘీక శాస్త్రాల ఫలితాలన్నింటినీ క్రోడీకరించే ఒక సాధారణ శాస్త్రం అవసరమని భావించారు. ఈ శాస్త్రం మానవుని జీవితంలోని సాధారణ పరిస్థితులను గురించి వివరించేదిగా వుండాలి. సమాజశాస్త్రంను ఇటువంటి సాధారణ శాస్త్రంగా పరిగణించవచ్చును.

**(1) స్పెషలిస్టిక్ లేదా ఫార్మలిస్టిక్ స్కూల్** జర్మనీ సమాజ శాస్త్రవేతలు ఈ స్కూల్‌కి నాయకులు. ఇందులో వీర్ కండ్, మాక్స్‌వెబర్, స్మాల్, వాన్ వీస్ మరియు టోనీస్ ముఖ్యులు.

సిమ్మెల్ సమాజ శాస్త్రమును మరే సాంఘీక శాస్త్ర శాఖలతోను సంబంధం లేని స్వతంత్ర శాస్త్రమని అభివర్ణించాడు. మానవ సామాజిక సంబంధాలను అమూర్తంగాను అధ్యయనం చేసేదిగా వుండాలని సూచించారు. సమాజ శాస్త్రం మానవ సామాజిక సంబంధాలను వివిధ రూపాలలో వివరించే, విశ్లేషించే నిర్దిష్టమైన శాస్త్రమని, సిమ్మెల్ అభివర్ణించాడు.

వీర్ కండ్ సమాజ శాస్త్రవేత్త ఒక వ్యక్తికి మరొక వ్యక్తికి మధ్య వుండే మానసిక బంధం గురించి తెలియజెప్పే ప్రత్యేక విభాగమే సమాజ శాస్త్రం అని పేర్కొన్నాడు. వర్తమాన సమాజాన్ని గానీయండి లేదా కాల గర్భంలో కలిసిపోయిన సమాజాన్ని గానీయండి సమాజ శాస్త్రం ఈ దృష్టితోనే పరిశీలిస్తుందని ఆయన వాదన.

మాక్స్‌వెబర్ మరికొంత స్పష్టంగా చెప్పాడు. సమాజ శాస్త్రానికి ప్రత్యేకమైన అస్తిత్వం వుంది. సామాజిక ప్రవర్తనపై అవగాహన ఏర్పరచడం సమాజశాస్త్ర లక్ష్యం. ఈయన ప్రకారం సమాజ శాస్త్రం సామాజిక సంబంధాలను విభజించి విశ్లేషించేదిగా వుండాలని పేర్కొన్నారు.

స్మాల్ అనే సమాజశాస్త్రవేత్త ప్రతిశాస్త్రానికి పరిధి అంటూ ఒకటి వుంటుందని, ఆ పరిధులకు లోబడే శాస్త్ర అధ్యయనం జరిగినపుడు శాస్త్రీయ ఫలితాలు వెలువడతాయని పేర్కొన్నారు. సమాజశాస్త్రానికి ఇట్లాంటి పరిధి వుంది. సామాజిక సంబంధాలు, ప్రవర్తనా విధానం, వ్యక్తి కార్యకలాపాలను సమాజశాస్త్రం పరిశీలిస్తుందని స్మాల్ వివరించాడు. వాన్ వీస్ సమాజములో సామాజిక సంబంధాలు అనేక రూపాలలో వుంటాయని వాటిని గురించి సమాజశాస్త్రం అధ్యయనం చేస్తుందని పేర్కొన్నారు. టోనీస్ సమాజిక సంబంధాలను ఆధారంగా చేసుకుని సముదాయము మరియు సమాజము మధ్యగల బేధాలను అధ్యయనం చేశారు.

## విమర్శ :

ఫార్మలిస్టిక్ స్కూల్ వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ క్రింది విదంగా విమర్శలకు గురయినాయి.

1. ఫార్మలిస్టిక్ స్కూల్ సమాజ శాస్త్ర పరిధిని సంకుచితం చేసినది. సమాజ శాస్త్రం సామాజిక సంబందాల సాధారణ రూపాలను మాత్రమే కాకుండా వాటి యొక్క పరిమాణాన్ని కూడా అధ్యయనం చేయాలి.

2. సామాజిక సంబంధాల రూపాలు మరియు పరిమాణము మధ్య బేదాలు స్పష్టంగా వుండవని చెప్పవచ్చును. పరిమాణములో మార్పు వచ్చినపుడు సామాజిక రూపాలలో కూడా మార్పులు చోటు చేసుకుంటాయి. అందువలన ఈ రెండింటిని విభిన్న అంశాలుగా భావించటం అర్ధరహితం.

3. నిర్దుష్టమైన సమాజ శాస్త్రాన్ని రూపొందించుటం కష్టసాధ్యమైన విషయం. గతంలోని ఏ ఒక్క సమాజ శాస్త్రజ్ఞుడు కూడా నిర్దుష్టమైన సమాజ శాస్త్రాన్ని (Pure Sociology) అభివృద్ది చేయలేకపోయాడని చెప్పవచ్చు. ఏ ఒక్క శాస్త్రం స్వతహాగా పూర్తి స్థాయిలో సామాజిక అంశాలను అధ్యయనం చేయలేదని అది ఇతర శాస్త్రాల పరిజ్ఞానంతోనే సాధ్యమవుతుంది. అందువలనే వివిధ శాస్త్రాల స్వభావమునకు సంబంధించిన ఉపగం (approach) నేడు ప్రాధాన్యతను సంతరించుకుంది.

4. సామాజిక సంబంధాల రూపాలను అధ్యయనాన్ని కేవలం సమాజ శాస్త్రమే కాదు ఇతర శాస్త్రాలు కూడా తమ కోణాలలో అధ్యయనం చేస్తున్నాయి.

## సింథటిక్ స్కూల్ :

కేవలం సామాజిక సంబంధాల దృష్టితోనే కాక మిగతా అన్ని సాంఘీక శాస్త్రాల సహకారంతో సమాజ శాస్త్ర అధ్యయనం సాగాలని సింధటిక్ స్కూల్ అభిప్రాయం. డర్క్‌హైమ్, హాబ్స్, గిన్స్‌బర్గ్ మరియు సారోకిన్ ఈ విభాగంలో ముఖ్యులు.

వీరిలో డర్క్‌హైమ్ విశ్లేషణను అనుసరించి సమాజశాస్త్రాన్ని మూడు విభాగాలుగా విభజించవచ్చు. మొదటిది సామాజిక నిర్మాణ ధర్మ శాస్త్రం (Social Morphology). ఈ విభాగంలో ప్రజలకు, ప్రాదేశిక పరిస్థితులకు గల సన్నిహిత సంబంధాన్ని అధ్యయనం చేస్తాం. జన సాంద్రత ఒక ప్రాంతంలో ప్రజలు విస్తరించి వున్న విధానం వంటి అంశాలను, వివిధ సామాజిక సంస్థల తీరు తెన్నులను (Social Morphology) లో పరిశీలించ వచ్చునని డర్క్‌హైమ్ వివరించాడు. రెండో విభాగం సామాజిక శరీర ప్రకార్య శాస్త్రం (Social Physiology) మతం, నైతిక సూత్రాలు, న్యాయ సూత్రాలు, న్యాయ సూత్రావళి, ఆర్థిక జీవనం, భాషావిధానం వంటి ఉపభాగాలుగా Social physiology అధ్యయనం చేస్తుంది. ఇక మూడో విభాగం - సాధారణ సమాజ శాస్త్రం. ఈ విభాగంలో సామాన్య మానవ సామాజిక సంబంధాలను అధ్యయనం చేయాలని డర్క్‌హైమ్ వివరించాడు.

గిన్స్ బర్గ్ ప్రకారం సమాజ శాస్త్రాన్ని నాలుగు విభాగాలుగా విభజించవచ్చు. మొదటిది సామాజిక నిర్మాణ ధర్మ శాస్త్రం (Social Morphology) ఈ విభాగంలో జనాభా పరిమాణం, సామాజిక నిర్మితి, సామాజిక సమూహాలు మరియు సంస్థలను గురించి అధ్యయనం చేస్తాం. రెండవది సామాజిక నియంత్రణలో ఫార్మల్ మరియు ఇన్ ఫార్మల్ నియంత్రణాసాధనాలైన సాంప్రదాయాలు, నీతి, మతం, చట్టం,

కోర్టులు, మరియు శాసనాలు సమాజంలోని వ్యక్తుల ప్రవర్తనను ఏ విధంగా నియంత్రిస్తాయో వివరిస్తుంది. మూడో విభాగం సామాజిక ప్రక్రియ వివిధ రకాల సామాజిక పరస్పర చర్యలైన సహకారం, పోటీ, సంఘర్షణ సర్దుబాటు, విలీనీకరణం మరియు సమైఖ్యత మొదలగు విషయాలను వివరిస్తుంది. ఇక నాలుగో విభాగం సోషల్ పేథోలజీ సామాజిక సర్దుబాటు అవరోధాలు మరియు దానికి సంబంధించిన సమస్యలను మరియు అధిక జనాభా, పేదరికం, నేరం మొదలగు సమస్యలను కూడా అధ్యయనం చేస్తుంది.

మరో సమాజ శాస్త్రవేత్త హాబ్స్ (Hobbhouse) సమాజ శాస్త్రానికి మూడు విధులున్నాయని తెలిపాడు. మొదటిది సామాజిక అంశాలపైనే దృష్టి కేంద్రీకరించటం, రెండవది వివిధ సాంఘిక శాస్త్రాలనుంచి వాటి సారాంశాలను గ్రహించి సమాజ శాస్త్రంలో కలిపి అధ్యయనం చేయటం. హాబ్స్ పేర్కొన్న మూడో విధి, మొత్తం మీద సామాజిక జీవనానికి ప్రాధాన్యం ఇచ్చి పరిశీలించటం అవసరం.

సారోకిన్ వివిద సామాజిక దృగ్విషయాల మధ్యవున్న సంబంధాలను. సామాజిక - సామాజికకేతర అంశాలమధ్య సంబంధం, సామాజిక దృగ్విషయ స్వరూపాలను సమాజ శాస్త్రంలో పరిశీలిస్తాయని చెప్పాడు. అలెక్స్ ఇంకెల్స్ సమాజ శాస్త్ర పరిధి 1. సామాజిక విశ్లేషణ 2. ప్రాధమిక జీవిత భావనలు 3. సామాజిక సంస్థలు మరియు 4. సామాజిక ప్రక్రియలకు సంబంధించి వుంటుందని పేర్కొన్నాడు.

సమాజ శాస్త్ర పరిధి చాలా విస్తృతమని చెప్పవచ్చు. సమాజంలో మానవుల మధ్య నిరంతరం కొనసాగే సామాజిక సంబంధాలను అధ్యయనం చేసే శాస్త్రం సమాజ శాస్త్రం ఒక్కటే. అంతర్లీనంగా సామాజిక సంబంధాలు మూలహేతువైన సామాజిక ప్రక్రియలు (social proceses) సామాజిక నియంత్రణ (Social Control) సామాజిక కట్టుబాట్లు, కుటుంబ వ్యవస్థ, సామాజిక వ్యవస్థాపన, సామాజిక స్తరీకరణము, సామాజిక మార్పు, సామాజిక మార్పు వంటి ఎన్నో అంశాలను సమాజ శాస్త్రం అధ్యయనం చేస్తోంది. వీటిని అధ్యయనం చేయటంలో సమాజ శాస్త్రం ఆసక్తి పూర్తిగా సామాజిక సంబంధాల పైనని చెప్పవచ్చు. అంటే సామాజిక సంబంధాలకు అవకాశం వున్న ప్రతీ అంశాన్ని సమాజ శాస్త్రం పరిశీలించాల్సిన అవసరం వుంది.

## 2.5 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| దృగ్విషయం | : | మన ఇంద్రియముల ద్వారా ప్రత్యక్షించబడే విషయం. |
| సంస్థ | : | సమాజములోని వ్యవస్థీకృతమైన ఒక క్రమము ఉదాహరణకు వివాహం, కుటుంబం, ఆర్థిక వ్యవస్థ, రాజకీయ వ్యవస్థ మొదలగునవి. |
| ప్రామాణిక శాస్త్రం | : | నీతి, చట్టపూర్వకమైన విషయాలను గురించి చర్చించే శాస్త్రం. |
| నిర్దుష్ట శాస్త్రం | : | ఈ శాస్త్రం ద్వారా నేర్చుకునే ప్రతీ విషయం పరిజ్ఞానం కోసమే కానీ దానిని సమాజంలో అనువర్తింప చేయుటకు కాదు. |
| అనుప్రయుక్త శాస్త్రం | : | ఈ శాస్త్రం ద్వారా పొందే పరిజ్ఞానాన్ని సమాజ ప్రయోజనాలకోసం ఉపయోగించటం జరుగుతుంది, |
| స్పెషలిస్టిక్ స్కూల్ | : | సమాజ శాస్త్రాన్ని ఒక నిర్దిష్టమైన, స్వతంత్రమైన శాస్త్రమని వాదించే విభాగం. |
| సింథటిక్ స్కూల్ | : | సమాజ శాస్త్రాన్ని ఒక సాధారణమైన శాస్త్రమని వాదించే విభాగం. |
| సాధారణమైన రూపాలు | : | కేటగిరీ ప్రకారం కాకుండా అన్ని భాగాలకు వర్తించేటటువంటి విషయం. |

## 2.6. చదువదగిన గ్రంథాలు :


| | | |
|---|---|---|
| Harry M. Johnson | : | Sociology - A Systematic intrduction |
| Gishert. P | : | Fundamentals of Sociology |

Alex Inkles : What is Sociology
M. Spencer & Alex Inkles : Foundations of Modern Sociology
Bottomore, T.B : Sociology - A guide to problems and literature
Jaganaha Sharma. K : Sociology -An Introduction
Vijayakrishna Naidu : A Telugu Aeademy M.A.,Text Book
Perry and Perry : Sociology
Rgbert Bierstedt : Social Order
Sutherland. R.L : introductory Sociology
John M. Shepherd : Sociology
Richard T. Schaefer : Sociology
Kendal. W.F : Sociology in Action - introduction to sociology
Ian Robertson : Sociology

## 2.7. నమూనా ప్రశ్నలు :

1. సమాజ శాస్త్రాన్ని గురించి వివిధ సమాజ శాస్త్రవేత్తల నిర్వచనాలను వివరింపుము?
2. సమాజ శాస్త్ర స్వభావాన్ని తెలియజేయుము
3. సమాజ శాస్త్ర పరిధిని పరిక్షించవుము?

Dr. V. Venkateswarlu

పాఠం - 3

# సమాజ శాస్త్రం - ఇతర సాంఘీక శాస్త్రాలతో సంబంధం

విషయ సూచిక


3.0. ఉద్దేశ్యాలు

3.1 పరిచయం

3.2 సమాజ శాస్త్రం - అర్థ శాస్త్రం

3.3 సమాజ శాస్త్రం - మనో విజ్ఞాన శాస్త్రం

3.4 సమాజ శాస్త్రం - మానవ శాస్త్రం

3.5 సమాజ శాస్త్రం - రాజనీతి శాస్త్రం

3.6 సమాజ శాస్త్రం - చరిత్ర

3.7 సమాజశాస్త్రం - సంఘ సంక్షేమ శాస్త్రం

3.8 ముఖ్యపదాలు

3.9 చదవదగిన గ్రంథాలు

3.10 ప్రశ్నలు


## 3.0. ఉద్దేశాలు

ఎ) సాంఘీక శాస్త్రాల ఆవిర్భావమును గురించి తెలుసుకోవటం

బి) సాంఘీక శాస్త్రాల మధ్య అవినాభావ సంబంధమును గురించి వివరించటం

సి) సమాజ శాస్త్రానికి మరియు ఇతర సాంఘీక శాస్త్రాల మధ్యగల సంబంధమును పరీక్షించటం మొదలగునవి ఈ పాఠము యొక్క లక్ష్యాలు.

## 3.1 పరిచయం :

జ్ఞానాన్వేషణలో మానవుడు చేసిన శాస్త్రీయ పరిశీలన మరియు విశ్లేషణ ఫలితంగా శాస్త్రాల ఆవిర్భావం జరిగింది. ఏ శాస్త్రం యొక్క లక్ష్యం అయినా జ్ఞానాన్ని సముపార్జించటమే. ఒక శాస్త్రం భౌతికపరమైన, సామాన్యమైన మరియు సాంఘీకపరమైన విషయాలను అధ్యయనం చేయవచ్చు. అయితే సామాజిక విషయాలను సమాజంలోని వ్యక్తి చర్యలు, వ్యక్తి సమాజ అవినాభావ సంబంధం మొదలగున విషయాలను గురించి వివరించే నిర్దిష్టమైన శాస్త్రాన్ని సాంఘీక శాస్త్రంగా పరిగణించవచ్చు. మొదట సమాజంలోని మానవుని యొక్క ఆర్థిక, రాజకీయ మరియు ముఖ్యంగా సామాజిక విషయాలన్నింటిని గురించి వివరించే సాంఘీక శాస్త్రం ఉండటం జరిగింది. తరువాత ఈ శాస్త్రం అనేక శాస్త్రాలుగా రూపుదాల్చింది. శ్యామ్యూల్ కోయిగ్ ప్రకారం సాంఘీక శాస్త్రాలన్నీ సాంఘిక అంశాలను అధ్యయనం చేస్తూ అవినాభావ సంబంధం కలిగి ఒక దానిమీద ఒకటి ఆధారపడి వుంటాయి. ప్రతి సాంఘీక శాస్త్రం మానవుని ప్రవర్తనను కేంద్రీకృతం చేసుకుని అధ్యయనం చేస్తుంది. ఆర్థిక శాస్త్రం మానవుడు తన జీవితావసరాలకుగాను సముపార్జించుకునే భౌతిక విషయాలను గురించి, రాజనీతి శాస్త్రం రాజ్యము మరియు ప్రభుత్వం కల్పించే నియంత్రణ, రక్షణ మొదలగున విషయాలను గురించి వివరిస్తాయి. సమాజశాస్త్రం సామాజిక

సంబంధాలను, సామూహిక విధులను అధ్యయనం చేయటానికి అవసరమైన స్వయం పద్ధతులను మరియు ఉపగమాల (approaches)పై దృష్టి సారిస్తుంది.

సాంఘిక శాస్త్రాలన్నీ మానవుని ప్రవర్తనాంశాలకు సంబంధించి వుంటాయి. ఈ శాస్త్రాలు ముఖ్యంగా సమాజ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, మనోవిజ్ఞాన శాస్త్రం, రాజనీతి శాస్త్రం, మానవ శాస్త్రం, చరిత్ర మరియు సంఘ సంక్షేమ శాస్త్రాలని చెప్పవచ్చు. అయితే మానవ ప్రవర్తనకు సంబంధించి నిర్దిష్టతలు ఏమీ లేవని చెప్పవచ్చును. ప్రతీ శాస్త్రం ఆ చారిత్రిక ఆవిర్భావం మిగతా శాస్త్రాలకి భిన్నంగా వుంటుంది. అన్ని శాస్త్రాలపై పూర్తి పరిజ్ఞానాన్ని సాధించటం కష్టమైన విషయం. ఇయాన్ రాబర్ట్సన్ (Ian Robertson) సాంఘీక శాస్త్రజ్ఞులు మాత్రమే (Social Scientists) సాంఘీకశాస్త్రాలు ఏ విధంగా ఒక దాని పరిధిలోని అంశాలను వేరొక శాస్త్రం ఏ మేరకు వివరిస్తుందో అది ఏ విధంగా ఉపయోగకరంగా వుంటుందో అన్న విషయాలపై అవగాహన కలిగి వుంటారని భావించారు. సాంఘీక శాస్త్రాలన్నింటిలోను సమాజ శాస్త్రం ఆధునికమైనది మరియు ఈ శాస్త్ర పద్ధతులు, విశ్లేషణల ద్వారా సాంఘీక శాస్త్రాలన్నీ పేరు ప్రతిష్ఠలను ఇనుమడించుకున్నాయని చెప్పవచ్చు. సమాజ శాస్త్రం ఇతర సాంఘీక శాస్త్రాలతో కలిగివున్న సంబంధాన్ని ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

### 3.2. సమాజ శాస్త్రం - అర్థ శాస్త్రం :

సమాజశాస్త్రం - అర్థ శాస్త్రం అవినాభావ సంబంధం కలిగిన శాస్త్రాలు అర్థ శాస్త్రం మానవుల ఆర్థిక కార్యకలాపాల గురించి అధ్యయనం చేస్తుంది. ఉత్పత్తి వినిమయం, పంపిణీ అనేవి ఆర్థిక కార్యకలాపాలలో ముఖ్యమైన అంశాలు ధరలమీద సప్లయ్, డిమాండ్ల ప్రభావం, పెట్టుబడికి పొదుపు మొత్తాల నిష్పత్తి, ద్రవ్య చలామణి వేగం వంటి స్వచ్ఛమైన ఆర్థిక చలాంకాల పరస్పర సంబంధాన్ని అర్థ శాస్త్రం అధ్యయనం చేస్తుంది. సమాజంలో మానవుడు తన దైనందిన సామాజిక ఆర్థిక కార్యకలాపాల గురించి వివరించుటలో ఈ రెండు శాస్త్రాలు ఎంతో దోహదపడతాయి. మానవుని ఆర్థిక కార్యకలాపాలు సామాజిక సంబంధాలను ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చును. సమాజంలో వ్యక్తి ఒంటరిగా కాకుండా సామూహికంగా ఆర్థిక కార్యకలాపాలను నిర్వహిస్తాడు. మాక్స్ వెబర్, కారల్ మార్క్స్, వెబ్లన్ మరియు పేరెటో తమ రచనలలో సమాజంలో నిర్వహించబడే ఆర్థిక కార్యకలాపాల ప్రాధాన్యతను గురించి వివరించారు. మాక్స్ వెబర్ సామాజిక కారకాలు ముఖ్యంగా మతపరమైనవి. ఏవిధంగా ఆర్థిక కార్యకలాపాలను ప్రభావితం చేసి సమాజంలో ఒక ఒరవడిని సృష్టిస్తాయో తన, 'ప్రొటెస్టెంట్ ఎథిక్స్ అండ్ స్పిరిట్ ఆఫ్ కాపిటలిజమ్' అధ్యయనంలో వెల్లడించాడు. కారల్ మార్క్స్ వర్గ వ్యవస్థను, సామాజ స్థిరీకరణలను అర్థ శాస్త్ర పరిభాషలోనే వివరించినాడు. మార్క్స్ ప్రకారం సమాజంలోని ఏ సమస్యకైనా, సంఘర్షణకైనా ఆర్థిక స్వరూపాలే కీలకమైనవి.

సమాజంలోని మానవుని ఆర్థిక జీవనాన్ని ఆవిష్కరించాలంటే సమాజ శాస్త్ర సహకారం అవసరం. అందునా సమాజ శాస్త్ర సహకారం లేనిదే అర్థ శాస్త్రం ఒక్క అడుగు ముందుకు వేయలేదు. ఆర్థిక సమస్యలన్నీ సామాజిక సమస్యలతో ముడిపడి వున్నవే. నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యల నిర్మూలనకు ఆ సమాజంలోని మానవుల సామాజిక స్థితిగతులను ముందు క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి వుంటుంది. సమాజ శాస్త్రం మానవుని ఆర్థిక కార్యకలాపాలలో సైతం సామాజిక అంశాలకు ప్రాధాన్యం ఇస్తుంది. సమాజ శాస్త్రం ఇటీవలి కాలంలో ప్రాచుర్యంలోకి వచ్చింది. అయితే అర్థశాస్త్రం పురాతనమైనది.

సమాజ శాస్త్రం, అర్థ శాస్త్రాల మధ్య ఇంతటి విడదీయరాని సంబంధం వున్నప్పటికీ రెండు శాస్త్రాల మధ్య కొన్ని అంతరాలున్నాయి. రాబర్టు బైర్ స్పెడ్ ప్రకారం సమాజ శాస్త్రం ఒక సాధారణ శాస్త్రమయితే అర్థ శాస్త్రం నిర్దిష్టమైనది. సమాజ శాస్త్రం మానవుని సాధారణ జీవన పరిస్థితులను విశ్లేషిస్తే అర్థ శాస్త్రం ఆర్థిక కార్యకలాపాలను మాత్రమే విశ్లేషిస్తుంది. సమాజ శాస్త్రం అమూర్తమైన శాస్త్రం, సామాజిక అంశాలను ప్రామాణికంగా కొలవటం కష్టమైతే ఆర్థిక కార్యకలాపాలను ప్రామాణికంగా కొలవటానికి వీలుపడుతుంది.

### 3.3 సమాజ శాస్త్రం - మనో విజ్ఞాన శాస్త్రం :

మనో విజ్ఞాన శాస్త్రాన్ని ప్రవర్తన శాస్త్రంగా నిర్వచించారు. ఇది ప్రధానంగా వ్యక్తికి సంబంధించిన శాస్త్రం. వ్యక్తి ప్రజ్ఞ, ఆలోచన, అభ్యసనం, జ్ఞాపకముంచుకోవటం, నిర్ణయం చేయడం మొదలైన విషయాలను అధ్యయనం చేయడంలో ఈ శాస్త్రం ఆసక్తి చూపుతుంది.

అంటే వ్యక్తి మానసిక విధానం, అతని ప్రేరణలు, జ్ఞాపకశక్తి అతని నరాల వ్యవస్థ, ఉద్రేక పూరితమైన అతని ప్రతిస్పందనలు, భావనలు, భయాలు, అతని మానసిక క్రమ, క్రమ రాహిత్యాలను మనో విజ్ఞాన శాస్త్రం పరిశీలిస్తుంది.

ఒక వ్యక్తి ప్రవర్తన, మూర్తి మత్వ రూపకల్పన అనేవి అతని సామాజిక పరిసరాలవల్ల ప్రభావితమవుతాయి. సమాజంలో అనేక రకరకాల సమూహాలుంటాయి. ఒక వ్యక్తి ఆయా సమూహాలలో కొన్ని పాత్రల్ని నిర్వహిస్తూ వుంటాడు. ఆ పాత్ర నిర్వహించే పద్ధతిని, ఆ సమూహాలలో చేసే కార్య కలాపాల్ని గురించి మనో విజ్ఞాన శాస్త్రం అధ్యయనం చేస్తుంది. ఒక వ్యక్తి తాను నివసించే సమాజంలోని వివిధ రకాలైన విషయాలగురించి ఒకరకమైన అభిప్రాయాన్ని, వైఖరుల్ని కలిగి వుంటాడు. సామాజిక మనోవిజ్ఞాన శాస్త్రం ఈ విషయాల్ని కూడా అధ్యయనం చేస్తుంది. సాంఘిక స్వరూప స్వభావాల్ని, వాటిలో వ్యక్తులు నిర్వహించే పాత్రల పూర్వ పరాల్ని, సమాజంలోని వ్యక్తులు ఏర్పరచుకున్న అభిప్రాయాలు, వైఖరులు మొదలైనవాటి సామాజిక విలువల్ని, వాటిని పరిరక్షించే సాంస్కృతిక ప్రక్రియల్ని సమాజ శాస్త్రం అధ్యయనం చేస్తుంది.

సమాజ శాస్త్రజ్ఞుడు మరియు మనో విజ్ఞాన శాస్త్రజ్ఞుడు ఇద్దరు కలసి మాత్రమే నాయకత్వం, వ్యక్తి అవ్యవస్థాపన మరియు సామాజిక అవ్యవస్థాపన, నేరం, బాల నేరం, ప్రజాభిప్రాయం, సాంఘికీకరణం మొదలగు అంశాలను సమర్ధవంతంగాను మరియు సంపూర్ణంగానూ అధ్యయనం చేయవచ్చును. ఈ సమస్యలను పరిష్కరించుటలో మనోవిజ్ఞాన శాస్త్రం కీలక పాత్ర వహిస్తుంది. అందువలననే అనేకమంది సమాజ శాస్త్ర వేత్తలు ఈ రెండు శాస్త్రాల మధ్య అవినాభావ సంబంధముందని పేర్కొన్నారు. మెకైవర్ ఈ రెండు శాస్త్రాలు ఒక దానికొకటి ప్రేరణ కలిగించేవిగా వుంటాయని భావించాడు. మర్ఫీ సామాజిక సమూహంలో ఒక వ్యక్తి ఏ విధంగా సభ్యత్వం పొందుతాడో మరియు అతను నిర్వహించే ప్రకార్యాలను గురించి సామాజిక మనో విజ్ఞాన శాస్త్రం అధ్యయనం చేస్తుందని వెల్లడించాడు. రాబర్ట్ బైర్‌సైడ్ సామాజిక మనో విజ్ఞాన శాస్త్రం మనోవిజ్ఞానం, సమాజ శాస్త్రాల మధ్య వారధిగా పనిచేస్తుందని పేర్కొన్నాడు. బోట్టోమోర్ సామాజిక మనో విజ్ఞాన శాస్త్రం సామాజిక జీవనము యొక్క మానసిక అంశాలను గురించి చర్చిస్తుందని అభిప్రాయ పడ్డాడు.

సమాజ శాస్త్రం మనో విజ్ఞాన శాస్త్రాల మధ్య విడదీయరాని సంబంధమున్నప్పటికీ కొన్ని అంశాలలో విభేదిస్తాయి. సమాజ శాస్త్రం సమాజం మరియు సామాజిక పరిస్పర చర్యలను గురించి అధ్యయనం చేస్తే మనో విజ్ఞాన శాస్త్రం వ్యక్తి మరియు అతని ప్రవర్తనను అధ్యయనం చేస్తుంది. సమాజ శాస్త్రం సామాజిక ప్రక్రియలను విశ్లేషిస్తే మనో విజ్ఞాన శాస్త్రం వ్యక్తి మానసిక ప్రక్రియలను విశ్లేషిస్తుంది.

## 3.4. సమాజ శాస్త్రం - మానవ శాస్త్రం :

మానవ శాస్త్రానికి ఆంగ్ల పదమైన ఆంత్రోపాలజీ (Anthropology) ఏంత్రోస్ (Anthropos), లోగోస్ (Logos) అనే రెండు గ్రీకు పదాల కలయికతో ఏర్పడినది. ఏంత్రోపోస్' అంటే మానవుడు, 'లోగోస్' అంటే శాస్త్రం అని అర్థం. మొత్తం మీద మానవ శాస్త్రం అనే అర్థం స్ఫురిస్తుంది. సమాజ శాస్త్రానికి మానవ శాస్త్రానికి అవినాభావ సంబంధముంది. ఈ రెండు శాస్త్రాల మధ్య ముఖ్య వ్యత్యాసం చెప్పుకోవాలంటే మానవ శాస్త్రం చిన్న తరహా ప్రాచీన కాలపు సమాజాలగురించి వివరిస్తే సమాజ శాస్త్రం భారీ ఆధునిక పారిశ్రామిక సమాజాలలోని సామూహిక పరస్పర చర్యలను గురించి వివరిస్తుంది.

మానవ శాస్త్ర పరిధి విస్తృతమైనది. మానవ శాస్త్రంలో ప్రధానంగా రెండు విభాగాలున్నాయి. అవి 1. శారీరక మానవ శాస్త్రం (Physical Anthropology) 2. సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం (Socio cultural Anthropology) వివిధ మానవ వర్గాల శరీర నిర్మాణం గురించి, శారీరక నిర్మాణాన్ని బట్టి ఏర్పడే వివిధరకాలైన జాతుల (Races) గురించీ, వాటి పుట్టు పూర్వోత్తరాల గురించీ స్వరూప స్వభావాల గురించీ మానవ జన్యు సంబంధ విషయాలను (Human genetics) గురించీ శారీరక మానవ శాస్త్రం అధ్యయనం చేస్తుంది. సామాజిక, సాంస్కృతిక మానవ శాస్త్రం మానవుని ఒక సంఘ జీవిగా అధ్యయనం చేస్తుంది. సామాజిక సాంస్కృతిక మానవ శాస్త్రం సాంస్కృతిక మానవ శాస్త్రంగా పేరుగడించింది. సాంస్కృతిక మానవ శాస్త్రం ప్రధానంగా మూడు విభాగాలుగా విభజించబడింది. అవి 1. నరవర్గ వర్ణనా శాస్త్రం (Ethrography), ఈ విభాగం వివిధ సమూహాల సంస్కృతులను వివరిస్తుంది. 2. పురావస్తు శాస్త్రం (Archeology).

ఈ విభాగం గత నాగరికతలను వివరిస్తుంది. 3. భాషా శాస్త్రం (Linguistics). ఈ విభాగం ప్రాచీన కాలం నాటి భాషల గురించి వివరిస్తుంది. హోబెల్ (Hoebel) ప్రకారం సమాజశాస్త్రం, సామాజిక మానవ శాస్త్రం రెండు కూడా విస్తృతార్థంలో ఒక్కటేనని వ్యాఖ్యానించాడు. పేరుపొందిన మానవ శాస్త్రజ్ఞులైన మార్గరెట్ మీడ్, రాల్ఫ్‌లింటన్, రెడ్ క్లిఫ్‌బ్రౌన్ మరియు మాలినో విస్కీ చేసిన పరిశోధనలుకూడా నేటి సమాజ శాస్త్రానికి అవసరమవుతున్నాయి. కుటుంబం, వివాహం, సంస్కృతి, మతం, ఆస్తి మొదలగు వాటిపై జరిగిన మానవ శాస్త్ర అధ్యయనాలు సమాజ శాస్త్రానికి ఎంతో దోహదపడినాయి.

సమాజ, మానవ శాస్త్రాలమధ్య సన్నిహిత సంబంధమున్నప్పటికీ కొన్ని వ్యత్యాసాలు కూడా వున్నాయి. మానవ శాస్త్రం సమాజంలో మానవునికి సంబంధించిన సకల అంశాలపై దృష్టి సారిస్తుంది. అంటే మానవుని రాజకీయ, కుటుంబ, మత సాంస్కృతిక రంగాలను కూలంకషంగా పరిశీలిస్తుంది. అయితే సమాజ శాస్త్రానికి ఈ విషయంలో ఏకదృష్టి. సమాజశాస్త్రం తన దృష్టినంతా మానవుడి సామాజిక సంబంధాలపైనే కేంద్రీకరిస్తుంది. మరొక వ్యత్యాసం మానవ శాస్త్రం ఆదిమ సమాజాలలో మానవుని సంస్కృతి ఎట్లా వుండేదోనన్న జిజ్ఞాసతో చర్చిస్తుంది. సమాజశాస్త్రం పెద్ద సమాజాలు వాటిలోని సామాజిక సంబంధాలపై దృష్టి సారిస్తే మానవ శాస్త్రం చిన్న సమాజాలు వాటిలోని వివిధ సంస్కృతులను అధ్యయనం చేస్తుంది.

### 3.5 సమాజ శాస్త్రం - రాజనీతి శాస్త్రం :

సమాజంలో వ్యక్తి రాజకీయ కార్యకలాపాలను, ప్రభుత్వాలు పనిచేసే విధానాన్ని రాజనీతి శాస్త్రం పరిశీలిస్తుంది. ప్లేటో, అరిస్టాటిల్ మరియు సిసిరో మొదలగు మేధావులు వ్రాసిన గ్రంథాలలో సామాజిక, రాజకీయాలు నిగుఢీకృతమై వున్నాయి. రాజనీతి శాస్త్రం తొలుత రాజనీతి తత్వ శాస్త్రం మరియు ప్రభుత్వ వివిధ రూపాలు అన్న రెండు విభాగాలపై దృష్టి సారించింది. రాజనీతి తత్వ శాస్త్రం ప్లేటో నుండి మాకియవెల్లీ, రూసో నుండి మార్క్స్ వరకు ప్రభుత్వాలు వాటి పనితీరు గురించి వివరిస్తుంది. రెండవ విభాగం వివిధ రకాల ప్రభుత్వాలను గురించి విశ్లేషిస్తుంది. అయితే రాజనీతి శాస్త్రం ఈరెండు విభాగాల సాన్నిహిత్య సంబంధం గురించి వివరిస్తుంది. రాజ్యం స్వరూప స్వభావాల్ని, దాని అధికారాల్ని, రాజ్యం పరిపాలనా సూత్రాల్ని, వివిధ రకాలైన ప్రభుత్వాల్ని అవి ఏర్పడే విధానం, ప్రభుత్వ ఉపాంగాలు, వివిధ వ్యవస్థల ద్వారా అది నిర్వర్తించే విధులను రాజనీతి శాస్త్రం అధ్యయనం చేస్తుంది.

రాజనీతి శాస్త్ర మరియు సమాజ శాస్త్ర అవినాభావ సంబంధం అనేది రాజకీయ సమాజ శాస్త్రం (Political Sociology) అనే నూతన విభాగం ఆవిర్భావానికి దారి తీసింది. రాజకీయ సమాజ శాస్త్రం ప్రభుత్వాల వివిధ రాజకీయ ప్రక్రియల గురించి వివరిస్తుంది. రాజనీతి మరియు సమాజ శాస్త్రజ్ఞులు ఇద్దరూ కూడా నాయకత్వం, ప్రజా ఉద్యమం, ప్రజాభిప్రాయం, ఎన్నికలు, ఓటు మరియు సామాజిక శాసనాలు అన్న అంశాలపై ఆసక్తి చూపుతారు. రాజకీయ సమాజశాస్త్రం అనేక ఆసక్తులలోను, పనితీరులోను రాజకీయ శాస్త్రంతో భాగం పంచుకుంటుంది. రాజకీయ సమాజ శాస్త్రజ్ఞులు, రాజకీయ వ్యవస్థలకు సంబంధించిన సాధారణ విషయాలను అధ్యయనం చేయడం కంటే సామాజిక వ్యవస్థలో ప్రాథమిక అంశంగా రాజకీయ ప్రవర్తనను అధ్యయనం చేయటంలో ఆసక్తి చూపుతున్నారు. ఉదా : ఓటర్లు తమ ఓటును ఏ విధంగా వినియోగించుకుంటున్నారు. సమాజంలో కొంతమంది వ్యక్తులు ఇతరులకంటే ఎక్కువగా రాజకీయాలలో ఎందుకు పాల్గొంటారు? అధికారాన్ని హస్తగతం చేసుకోవటానికి తెరవెనుక జరిగే విషయాలు ఎలా పుడతాయి? మొదలగునవి. ప్రభుత్వ విధానాలు మరియు పదకాలను రూపొందించుటకు మరియు వాటి అమలు తీరు తెన్నులను తెలుసుకోవటం గురించి సమాజశాస్త్ర పరిశోధనలు ఉపయోగించటం నానాటికి పెరుగుతున్నదని చెప్పవచ్చును. ఉదాహరణకు బలహీన వర్గాల శ్రేయస్సుకై ప్రభుత్వం రూపొందించే విధానాలు, పథకాలు రూపొందించుటకు సమాజ శాస్త్ర అవగాహన అవసరం. అంటరాని తనాన్ని నిర్మూలించుటకు ప్రభుత్వం చేసే శాసనాలు సమాజ శాస్త్ర దృష్టితో ఆలోచించి రూపొందించినట్లయితే పరిష్కార మార్గాలు సులభమవుతాయి. సామాజిక సమస్యలైన పేదరికం, నిరుద్యోగం, భిక్షాటన మరియు వ్యభిచారం మొదలైన వాటిని పరిష్కరించుటకు ఈ రెండు శాస్త్రాల విశ్లేషణ ఎంతో మేలు చేస్తుంది.

ఈ రెండు శాస్త్రాల మధ్య కొన్ని వ్యత్యాసాలు కూడా ఉన్నాయి. మౌలికంగా సమాజాన్ని అధ్యయనం చేసే శాస్త్రం సమాజ శాస్త్రం. అయితే రాజనీతి శాస్త్రం రాజ్యాన్ని అధ్యయనం చేసే శాస్త్రం. సమాజ శాస్త్రం వ్యక్తిని సామాజిక జీవిగా పరిగణిస్తుండగా, రాజనీతి శాస్త్రం రాజకీయ సంస్థను ఒక సామాజిక సంస్థగా అధ్యయనం చేస్తూ వ్యక్తిని రాజకీయ జీవిగా పరిగణిస్తుంది. సమాజ శాస్త్రవేత్తలు మాక్స్‌వెబర్, రాబర్ట్ మిచెల్స్ మొదలగువారు రాజనీతి శాస్త్రానికి ఎంతో సేవ చేశారు. మాక్స్ వెబర్ తను అందించిన ఉద్యోగ స్వామ్యము ద్వారా ఎంతో పేరు గడించారు.

## 3.6 సమాజ శాస్త్రం - చరిత్ర :

చరిత్ర ద్వారా గడచిన కాలాన్ని అధ్యయనం చేయవచ్చు. గడచిన కాలంలో జరిగిన వివిధ సంఘటనల వరుస క్రమాన్ని చరిత్ర విశదపరుస్తుంది. అంతేకాకుండా చరిత్ర గడచిన కాలంలో ఆయా సమాజాల సంస్కృతి, స్వరూప స్వభావాల్ని తెలియజేస్తుంది. సమాజంలోని గతానుభవాలను చరిత్రద్వారా పునర్నిర్మించవచ్చు. హోవర్డ్ (Howard) అనే సమాజ శాస్త్ర వేత్త 'చరిత్ర అంటే గతకాలపు సమాజ శాస్త్రమని, సమాజశాస్త్రం అంటే నేటి చరిత్ర' అని వ్యాఖ్యానించాడు. పూర్వకాలపు విషయాలను చరిత్రకారులు రికార్డులలో క్రమ పద్ధతిలో మరియు శాస్త్రీయ బద్ధమైన రీతిలో నమోదుచేస్తారు.

చరిత్ర ఒక నిర్దిష్టమైన (Concrete) శాస్త్రం. చరిత్ర సామాజిక సంఘటనలను నిశితంగా పరిశీలిస్తుంది. ఉదాహరణకు ఫ్రెంచి విప్లవంకు దారితీసిన పరిస్థితులు, విప్లవ ఫలితంగా తలెత్తిన పరిణామాలు మొదలగు విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. చరిత్ర ద్వారా రెండవ ప్రపంచ యుద్ధం గురించి, అమెరికా స్వాతంత్ర్య పోరాటాల గురించి జరిగింది జరిగినట్లుగా తెలుసుకొనవచ్చును. కానీ సమాజ శాస్త్రం ఒక అమూర్తమైన (Abstract) శాస్త్రం. సమాజ శాస్త్రం చరిత్రవలె నిర్దిష్టమైన రీతిలో కాకుండా రెండవ ప్రపంచం గురించి, అమెరికా స్వాతంత్ర్య పోరాటాల గురించి ఉదాహరణల రూపంలో, సంఘర్షణలనుగురించి అమూల్యమైన రీతిలో వివరిస్తుంది.

చరిత్ర పూర్వ కాలంలో వున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక మత వ్యవస్థల, సాంస్కృతిక పరిస్థితుల గురించి నిశితంగా పరిశీలన చేస్తుంది. చరిత్రలోని ముఖ్య ఘట్టాలు అర్థం కావాలంటే సమాజ శాస్త్రాన్ని ఆశ్రయించాల్సిందే. అంటే ఘటనల వివరాలను సమాజశాస్త్రం చరిత్రనుండి స్వీకరిస్తుంటే ఘటనలనేపథ్యాన్ని, విశ్లేషణను చరిత్ర సమాజశాస్త్రం నుంచి గ్రహిస్తోంది. ఏదైనా సమాజ స్వరూపం అవగతం కావాలంటే రెండు కోణాలనుంచి అధ్యయనం అవసరం. సామాజిక పరిశీలనను ప్రక్కకుపెట్టి కేవలం సంఘటనలు, తేదీలను తెలుసుకొన్నంత మాత్రాన ఒరిగేదేమి ఉండదు. సమాజము మరియు దానిలోని సంస్థలు కాలానుగుణంగా పరిణామం చెందినవే. చరిత్ర ఈ పరిణామం ఏ విధంగా జరిగిందో తెలియజేస్తుంది. సమాజ శాస్త్ర పరిశోధనలో చారిత్రక పద్ధతి ఎంతో ఉపయోగకరమైనది.

## 3.7. సమాజ శాస్త్రం - సంఘ సంక్షేమ శాస్త్రం :

సమాజ శాస్త్రం, సంఘ సంక్షేమ శాస్త్రం రెండూ ఒకటేనని సాధారణంగా భావిస్తుంటారు. అయితే ఈ రెండు శాస్త్రాల మధ్య స్పష్టమైన తేడాలున్నాయి. సమాజ శాస్త్రం అభ్యసనమునకు సంబంధించినది కాగా సంఘ సంక్షేమ శాస్త్రం శిక్షణకు సంబంధించినది. సమాజ శాస్త్రం నిర్దుష్టమైన శాస్త్రం మరియు సంఘ సంక్షేమ శాస్త్రం అనువర్తిత శాస్త్రమని చెప్పవచ్చును. సంఘ సంక్షేమ శాస్త్రంను సమైక్యమైన, నిరంతరమైన మరియు అవసరాలలో వున్న వ్యక్తులు గురించి పాటుపడే శాస్త్రంగా పేర్కొనవచ్చు. సంఘ సంక్షేమ ఆరవ అంతర్జాతీయ సమావేశం (1952) సంఘ సంక్షేమ శాస్త్రాన్ని "ఆరోగ్యకరమైన వాతావరణమును నెలకొల్పేందుకు సమాజంలో వున్నటువంటి సంస్థల ద్వారా వ్యక్తులు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకునేందుకు వారిని సమర్థులుగా చేసే ప్రక్రియ"గా నిర్వచించెను.

ప్రజలను సమీకరించి వారిని వివిధ చర్యలలో అధికంగా పాల్గొనేలా చేయటం వలన సామాజిక మార్పుకు దారితీసే సంస్థీకరణ మరియు సాంఘీకీకరణ ప్రక్రియలను జరపటం సంఘ సంక్షేమ శాస్త్రము యొక్క ముఖ్య అంశం.

సంఘ సంక్షేమ శాస్త్రం నిరోధకరమైన మరియు అభివృద్ధి సూచికంగా వుండాలని భావిస్తారు. సాంప్రదాయబద్ధంగా ఈ శాస్త్ర

ప్రకార్యాలను గమనించినట్లయితే "వ్యక్తిగత మరియు సామాజిక వనరులను సమీకరించుకుంటూ సామాజిక వికార్యాలను (Dysfunctions) ను నిరోధించుకుంటూ కోల్పొయిన శక్తి సామర్థ్యాలను కూడ గట్టుకోవడంగా చెప్పవచ్చును. మొదటి సంఘ సంక్షేమ శాస్త్రం సామాజిక సంస్కరణలు మరియు సామాజిక మార్పు అవసరాన్ని గుర్తించి సమాజ సమైఖ్యతకు నిరోధక చర్యలను సంబంధించి ఉండేది. అయితే ఈ శాస్త్రం నిరోధక చర్యలకు మాత్రమే పరిమితమైందని కొందరి భావన. సామూహిక అవసరాలను గుర్తించి లక్ష్యాలను సాధించుటకు శాస్త్రీయ పద్ధతులను ఈ శాస్త్రం అవలంభిస్తుంది. ఒక వ్యవస్థ పనితీరు బాగుండటానికి, సామాజిక ఇంజనీరింగు, మానవ వనరుల సమీకరణ మరియు మానవ వివిధ కార్యకలాపాల మేనేజిమెంటు రూపంలో సంఘ సంక్షేమ శాస్త్ర ఆవశ్యకత ఎంతైనా వుందని చెప్పవచ్చు. వ్యక్తి సేవా పద్ధతి మరియు సామూహిక సేవా పద్ధతుల ద్వారా వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించి సామాజిక సమస్యలను పరిష్కరించవచ్చు.

అయితే పై విషయాలకు భిన్నంగా రాబర్ట్ బైర్‌స్టెడ్ సమాజశాస్త్ర తక్షణ లక్ష్యం మానవ సమాజ పరిజ్ఞానాన్ని సముపార్జించుకోవడమే కానీ దానిని అమలులో పెట్టడం కాదని వ్యాఖ్యానించాడు. సమాజశాస్త్రం ఒక నిర్దుష్టమైన శాస్త్రంగా సముపార్జించుకున్న పరిజ్ఞానం సంఘ సేవా కార్యకర్తలకు, ఉపాధ్యాయులకు, పరిపాలకులకు, పౌరులకు ఉపయోగకరంగా ఉంటుంది. అయితే పరిజ్ఞానం ద్వారా సోషల్‌వర్క్ సామాజిక సమస్యలను పరిష్కరించుకుంటూ సమాజాన్ని ఒక ఆర్డర్‌లో వుంచుతుంది. అయితే పరిశోధనలలో వస్తున్న మార్పులను బట్టి (నూతన సమాజ శాస్త్ర విభాగం Action sociology) సమాజశాస్త్రజ్ఞులు మరియు సంఘ సంక్షేమ శాస్త్రజ్ఞులు కలసి సమాజంలోని సామాజిక సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తారని చెప్పవచ్చు.

### 3.8 ముఖ్యపదాలు :

| | | |
|---|---|---|
| సాంఘిక శాస్త్రాలు | : | మానవ ప్రవర్తన యొక్క వివిధ అంశాలను అధ్యయనం చేసే సంబంధిత సముదాయ శాస్త్రాలు. |
| ఉత్పాదకా కారకాలు | : | సమాజంలో ఉత్పత్తికి దోహదపడే కారకాలైన భూమి, శ్రమ, మూలధనం మరియు వ్యవస్థాపన. |
| సామాజిక మనో విజ్ఞాన శాస్త్రం | : | మానవ ప్రవర్తనపై సమాజ ప్రభావాన్ని గురించి అధ్యయనం చేసే శాస్త్ర విభాగం. |
| ఎథ్నోగ్రాఫర్ | : | మానవ సంస్కృతిపై అధ్యయనం చేసే వ్యక్తి. |
| పౌరపాలనా వ్యవస్థ | : | సమాజంలో వుండే రాజకీయ సంస్థలు మరియు ప్రక్రియలు |
| చారిత్రాత్మక పద్ధతి | : | గతానుభవాలనుపయోగించి ప్రస్తుత పరిస్థితిని తెలియజేసే విశ్లేషణా పద్ధతి. |
| సంఘ సేవాకార్యకర్త | : | సమస్యలలో వుండే వ్యక్తులకు సహాయం చేయడానికి శిక్షణ పొందిన వ్యక్తి. |

### 3.9 చదవ దగిన గ్రంథాలు :


| | | |
|---|---|---|
| Harry M. Jhonson | : | Sociology - A systematic Introduction |
| Gishert, P. | : | Fundamentals of Sociology |
| Alex Inkles | : | What is Sociology |
| M. Spencer & Alex Inkles | : | Foundations of Modern Sociology |
| Harlambas | : | Society - Themes and perspectives |
| Bottomore, T.B. | : | Sociology - A guide to problems and literature |
| Peter I. Rose and othes | : | Sociology - Invuiring into society |
| Richard T. Schaefer | : | Sociology |

| | | |
|---|---|---|
| Jaganatha Sharmu, K. | : | Sociology - An Introduction |
| Vijayakrishna Naidu, R. | : | A Telugu Academy M.A., Text Book. |
| Perry and Perry | : | Sociology |
| Robert Bierstedt | : | Social order |
| Sutherland, R.L. | : | Introductory Sociology |
| Jhon M. Shephered | : | Sociology |
| Ministry of Welfare, Government of India | : | Encyclo paedia of Social work in India |
| Kendal, W.F. | : | Sociology in Action - Introduction to Sociology |
| Jan Robertson | : | Sociology |


**3.10 ప్రశ్నలు :**

1. వివిధ సాంఘిక శాస్త్రాల మధ్య గల సంబంధమును వివరింపుము?

2. సమాజశాస్త్రానికి ఇతర సాంఘిక శాస్త్రాలతోగల సంబంధమును చర్చించుము?

**Dr. V. Venkateswarlu**

పాఠం - 4

# భారత దేశంలో సమాజ శాస్త్రం

విషయ సూచిక

4.0. లక్ష్యాలు

4.1 పరిచయం

4.2 ముఖ్యపదాలు

4.3 చదవదగిన గ్రంథాలు

4.4 ప్రశ్నలు

## 4.0. లక్ష్యాలు

భారత దేశంలో సమాజశాస్త్రం ఆవిర్భావాన్ని గురించి తెలుసుకోవటం

భారత దేశంలో సమాజశాస్త్రం అభివృద్ధి చెందటంలో బ్రిటీషు పరిపాలకుల పాత్ర గురించి విశదీకరించటం

సమాజశాస్త్ర రంగానికి వివిధ భారతీయ సమాజశాస్త్ర వేత్తలు చేసిన సేవల గురించి తెలియజేయటం ఈ పాఠ్య ప్రధాన లక్ష్యాలు.

## 4.1 పరిచయం :

సమాజశాస్త్రం ఇటీవల కాలంలో రూపొందించిన ఒక ప్రత్యేక శాస్త్రం సమాజశాస్త్ర చరిత్రను పరిశీలించినట్లయితే 19 వ శతాబ్దంలో మాత్రమే సమాజాల గురించి శాస్త్రీయ బద్ధమైన అధ్యయనం మొదలైందని చెప్పవచ్చు. యూరప్‌లోని మేధోపరమైన వాతావరణం అక్కడి సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు ఇతర పరిస్థితులకు జోడై సమాజశాస్త్ర ఆవిర్భావానికి దోహదం చేసింది. యూరప్‌లోని రెండు ప్రధాన విప్లవాలైన పారిశ్రామిక విప్లవం మరియు ఫ్రెంచి విప్లవాల ఫలితంగా అక్కడ ఉన్నటువంటి పరిస్థితులను అధ్యయనం చేయవలసిన అవసరం ఏర్పడింది. ఫలితంగా సమాజశాస్త్రం ఆవిర్భవించింది. పురాతన భారతీయ సాహిత్యంలో వ్యక్తి మరియు సాహిత్యం గురించి అనేక రచనలు ఉన్నాయి. వేదాలు, ఉపనిషత్తులు, రామాయణం మరియు మహాభారతాలు కూడా వ్యక్తి సమాజం గురించి మరియు సమాజంలోని వ్యక్తి యొక్క పాత్ర గురించి తెలియచేసినాయి. అయితే యివన్నీ కూడా వ్యక్తి సమాజం గురించినటువంటి భావాలు మాత్రమే. ఇటువంటి రచనలు, అధ్యయనాలు భారతదేశంలో నేడు అన్ని భాషలలోనూ మెండుగా ఉన్నాయని చెప్పవచ్చును.

సమాజశాస్త్ర అభివృద్ధి మానవశాస్త్ర అభివృద్ధితో అవినాభావ సంబధం కలిగి ఉందని చెప్పవచ్చును. తొలుత భారతదేశంలోని సమాజశాస్త్రవేత్తను సమాజశాస్త్రవేత్త, మానవ శాస్త్రవేత్త, ఎత్నోగ్రాఫర్, మరియు ఇండోలజిస్ట్ మొదలగు వారందరిని కలగలిపిన వ్యక్తిగా భావించేవారు. గతకొన్ని శతాబ్దాలలో ప్రపంచంలో యూరపియన్ల వ్యాప్తి ఫలితంగా మానవ శాస్త్రం ఆవిర్భవించింది. యూరప్‌లోని విభిన్న సంస్థలను అధ్యయనం చేయవలసిన అవసరం ఏర్పడింది. భారతదేశంలో సమాజశాస్త్రం మరియు సామాజిక మానవశాస్త్రం మూడు దశల ద్వారా అభివృద్ధి చెందినాయని చెప్పవచ్చు. మొదటి దశలో శాస్త్రాల అభివృద్ధి 1773 - 1900 మధ్య కాలంలో అంకురించింది. రెండవదశలో 1901 - 1950 మధ్యకాలంలో ఈ శాస్త్రాల అభివృద్ధి ఉన్నతస్థాయికి చేరింది. చివరిది మరియు మూడవ దశ స్వాతంత్ర్యం తరువాత కాలంలో వివిధ సంస్థల సహాయ సహకారాలతో ఈ శాస్త్రాలు పరిశోధనా చర్యలను గణనీయంగా అభివృద్ధి పరచుకున్నాయి.

బ్రిటీష్‌వారు వచ్చిన తరువాత, సమాజశాస్త్రం మరియు సామాజిక మానవ శాస్త్రములు కళశాల స్థాయిలో బోధనా శాస్త్రంలుగా ప్రారంభించక ముందు అనేక మంది సామజిక శాస్త్రవేత్తలు, పరిపాలకులు మరియు మిషనరీలు సమాజం గురించి అనేక రచనలు చేసినారు. ఆ సమయంలో సామాజిక సిద్ధాంత వేత్తలు సాధారణంగా భారతీయ సమాజంలోని ఉన్నత మరియు మధ్యతరగతికి చెందినవారు. వారు భారతీయ సంస్కృతిని ఇనుమడింప చేయడమే కాకుండా పాశ్చాత్యుల ఆదర్శాలను కూడా పెంపొందింపచేశారు. ఈ కాలంలోనే మత పరమైన మరియు సామాజిక సంస్కర్తలైన రాజారామ మోహన్‌రాయ్, కేశవ చంద్రసేన్, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, సామాజిక మరియు నీతి తత్వవేత్తలైన రామకృష్ణ పరమహంస, వివేకానంద, స్వాతంత్ర్య సమరయోధులు మరియు రాజనీతి శాస్త్రజ్ఞులైన దాదాబాయి నౌరోజి, బాల గంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే మొదలగువారు కూడా ఉన్నారు. భారతీయ సామాజిక వ్యవస్థలో ఉన్నటువంటి లోపాలు మరియు చెడు ఆచారాలపై స్పందించి మూఢనమ్మకాలు మరియు సంకుచిత మనస్తత్వాల నుండి బయటపడాలని వారు ప్రజలను అభ్యర్థించారు. ఈ కాలంలోనే బ్రిటీష్ ఇండియాలో సంఘసంస్కరణోద్యమాలు బయలుదేరినాయి. బ్రహ్మ సమాజం ద్వారా రాజారామమోహన రాయ్, ప్రార్థనా సమాజం ద్వారా మహదేవ్ గోవింద్ రానడే భారతీయ సమాజంలో సంస్కరణలకై పాటుపడ్డారు. దయానంద సరస్వతి మరియు వివేకానంద భారతదేశంలో పునరుజ్జీవ ఉద్యమాలకు బాధ్యత వహించి భారతీయ సంస్కృతిని ఇనుమడింపచేశారు. ఈ కాలంలోనే బ్రిటీషువారి నుంచి స్వాతంత్ర్యం పొందడానికి రాజకీయ ఉద్యమాలు చోటుచేసుకున్నాయి. ఈ మత పరమైన ఉద్యమాలు పరోక్షంగా రాజకీయ ఉద్యమానికి సహాయపడినాయి.

భారతదేశానికి పాశ్చాత్యులు వచ్చినప్పుడు భారతీయ సమాజములో, విభిన్న మతాలు, వర్ణాలు, కులాలు, విభిన్న భాషలు, జాతులు, తెగలు, స్వాలంబన సాధించిన గ్రామాలు కలిగి ఉండి విశిష్టమైన వ్యవస్థగా ఉంది. విభిన్న సంప్రదాయాలు, ఆచారాలు, విలువలు కలిగిన సంక్లిష్ట వ్యవస్థ భారతీయ సమాజములో నెలకొని ఉంది. ఈ విధమైన విభిన్న పరిస్థితులపై సరియైన అవగాహన లేకపోవడం వలన వలస రాజ్య పరిపాలకులకు అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి. వ్యవసాయ రంగంలో భూమికి సంబంధించిన అనేక సమస్యలు కూడా ఉత్పన్నమైనాయి. ఇటువంటి పరిస్థితులలో వలస రాజ్య పరిపాలకులు భారతీయ సమాజాన్ని అర్థం చేసుకొనటానికి ప్రయత్నించారు. ప్రభుత్వ పనితీరు సక్రమంగాను, ప్రశాంతంగాను జరగాలంటే భారతీయ సంస్కృతి మరియు సామాజిక జీవన విధానం గురించిన పరిజ్ఞానం అవసరమని బ్రిటీషు పరిపాలకులు గుర్తించారు. 1769 వ సం॥లో బెంగాల్ మరియు బీహార్ గవర్నర్‌గా వున్న హెన్రీ వెరెలెస్టు ఉన్నత కుటుంబాల సమాచారాన్ని మరియు వారి ఆచారాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. అప్పటినుండి బ్రిటీషు అధికారులు భారతీయ సంస్కృతి మరియు భావన విధానం గురించిన సమాచార సేకరణకు విపరీత ప్రయత్నాలు చేశారు. 'వాల్టర్ గెజిటీర్, జాగ్రఫికల్, స్టాటిస్టికల్ మరియు హిస్టారికల్ డిస్క్రిప్షన్ ఆఫ్ హిందుస్థాన్ మరియు అడ్జాసెంట్ కంట్రీస్" 1820 వ సం॥లో భారతదేశ భౌగోళిక పరిస్థితుల గురించి ప్రచురించింది. భారతదేశ జనాభా 123 మిలియన్‌లుంటుందని అంచనా (B.S Cohn, 1971:3 ). 1872 వ సం॥లో బ్రిటీషు ఇండియా మొదటి భారత జనాభా లెక్కలను చేపట్టింది. 1901 వ సం॥లో సర్ హెర్బర్ట్ రిస్లీ జనాభా లెక్కలలో బాగంగా భారతదేశ ఎథ్నోగ్రాఫిక్ సర్వేను ఏర్పాటు చేయటానికి ప్రయత్నించారు. విల్సన్, రిస్లీ, బైన్స్, బ్లంట్, ధర్‌స్టన్, ఓమాల్లీ, హట్టన్ మరియు గుహ మొదలగు అధికారులు జనాభా లెక్కలను, జనాభా అధ్యయనాలకు, వారి సామాజిక, సాంస్కృతిక విశ్లేషణకు సంబంధించిన సమాచారాన్ని అందించగలిగే విధంగా అభివృద్ధి చేశారు.

అధికారిక విధానాలలో జనాభా లెక్కలు కూడా భాగమైనాయి. 1901 జనాబా లెక్కల కమీషనరు సర్ హెర్బర్ట్ రిస్లీ సమయంలో తెగలవారు జాతులుగా అవ్వటాన్ని ఉదాహరణగా చెప్పుకోవచ్చును. హిందువులలో వున్న ప్రతి కులాన్ని జనాభా లెక్కలలో నమోదు చేయటం వలన ఆయాకులాల వ్యక్తులలో స్వయం చైతన్యం వచ్చింది. ఉన్నత స్థానాల కోసం ఒకకులంలోని అనేక మంది వ్యక్తులు పోటీపడ్డారు. మొదటి ప్రపంచయుద్ధ కాలంలో, జనాభా లెక్కలలో కులాన్ని నమోదు చేయటం వలన ప్రజలలో అనేక అంతరాలు తలెత్తాయని దేశనాయకులు భావించారు. తరువాత దానిని లెజిస్లేచర్‌లో రద్దు కూడా చేశారు. 1941 లో జనాభా లెక్కలలో కుల సమాచారాన్ని తొలగించారు. అయితే 1951వ సం॥ నుండి షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డుతెగలు మినహా కులానికి సంబంధించిన సమాచారం సేకరిచటం అధికార పూర్వకంగా తొలగించారు. భారతీయుల సంస్కృతి మరియు జీవన విధానం గురించి బ్రిటీషు వారు చేసిన అధ్యయనాలనుండి ఇండాలాజికల్ అధ్యయనాలు ప్రేరణ పొందినాయి. భారతదేశాన్ని బ్రిటీషువారు పరిపాలించే మొదట్లో మత, ఆచారాలు మరియు చట్టాలకు సంబంధించిన కేసులను

నిర్ణయించటములో బ్రిటీషు న్యాయ మూర్తులకు సహాయపడటానికి సంస్కృత పండితులు మరియు అరబిక్ మేధావులను నియమించటం జరిగింది. 1776 సం॥లో హిందూచట్టాన్ని ఆంగ్లంలో పండితులు తయారు చేశారు. పండితులు ఈ చట్టాన్ని బ్రిటీషు న్యాయమూర్తుల ఉపయోగార్థం తయారు చేశారు (K.M.కపాడియా, 1954 ; Xi).

బ్రిటీష్ ఓరియంటలిస్టు, సర్ విలియమ్ జోన్స్ 1787 వ సం॥లో 'ఏసియాటిక్ సొస్టైటీ' స్థాపించారు. మానవశాస్త్ర మరియు పురాతన కాల విషయాలను తెలిపే ఒక జర్నల్‌ను ప్రచురించటం దీనిముఖ్య లక్ష్యం. సంస్కృతమును అధ్యయనం చేయటం ఇండాలజీ, తత్వశాస్త్రం, పురాణాలు మొదలైన వాటి అధ్యయనాలకు గొప్పప్రేరణగా నిలచిందని చెప్పవచ్చు. వివిధ సాహిత్యాలు, సర్వేలు, జనాభా లెక్కలు మరియు ఇతర మార్గాల ద్వారా భారతదేశానికి సంబంధించిన సమాచార సేకరణ మరియు దానిని ఉపయోగించుటకు చేసిన ప్రయత్నాలు సమాజశాస్త్ర మరియు సామాజిక మానవశాస్త్ర అభివృద్ధిపై గణనీయమైన ప్రభావాన్ని చూపాయి. వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లోలా సభ్యుడిగా చాలా కాలం పని చేసిన 'సర్ హెన్రీమెయినీ' రచనలు చాలా ప్రధానమైనవి. ఈయన తన మొదటి రచన 'ఏన్షియంట్ లా' (1864) ను భారతదేశానికి వచ్చేముందు రచించాడు. అదేవిధంగా తన రెండవ రచన 'విలేజ్ కమ్యూనిటీస్ ఇన్ ది ఈస్ట్ అండ్ వెస్ట్' (1871) ను తరువాత రచించాడు. ఇంకా భారతదేశ పరిస్థితులపై రచనలు చేసిన గొప్పశాస్త్రవేత్తలలో కారల్ మార్క్స్ మరియు మాక్స్‌వెబర్ ముఖ్యులు.

ఫ్రాన్సిస్ బుచానన్ 19 వ శతాబ్దంలో గొప్పరచనలు చేశాడు. B.H. బేడెన్ భూవ్యవస్థ (Land System ) కు సంబంధించి గొప్ప సేవ చేశాడు. రిస్లీ వ్రాసిన 'ది పీపుల్స్ ఆఫ్ ఇండియా', నెస్‌ఫీల్డ్ W . క్రూక్,E. థర్‌స్టన్ మరియు J.H. హట్టన్, విల్సన్, లయల్, బైన్స్ మొదలగు సిద్ధాంత వేత్తలు భారతదేశ ప్రజలు, సంస్కృతి, కులవ్యవస్థ మరియు ఆదిమతెగలు మొదలగు వాటిపై అధ్యయనాలు చేశారు. బ్రిటీషువారు తమ పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజల ఆర్థిక, సామాజిక, మత పరమైన జీవనమునకు సంబంధించిన సమాచారాన్ని సేకరించారు అయితే ఈ సేకరణ తరువాత సంక్లిష్టంగాను, శాస్త్రీయ బద్ధంగాను చేపట్టటం జరిగింది. ఇది సమాజశాస్త్రం, సామాజిక మానవశాస్త్రం మరియు ఇండాలజీలకు ప్రేరణ కలిగించింది. బ్రిటీషువారు పరిపాలనా నిమిత్తమై సేకరించిన సమాచారాన్ని భారతీయులు చాలామంది ఆ సమాచారాన్ని తమ గతి శీలత సాధనకై ఉపయోగించారు.

బ్రిటీషుకాలంలోని భారతీయ సమాజం గురించి తత్వవేత్తలు, సామాజిక సిద్ధాంతవేత్తలతో బాటు మిషనరీలు కూడా రచనలు చేశాయి. అబ్బేదుబాయిస్ అను మైసూర్‌లోని ఫ్రెంచి మిషనరీ 1816 వ సం॥లో "హిందూ మానర్స్, కస్టమ్స్అండ్‌సెరిమనీస్" అను గ్రంథాన్ని రచించింది. అది నేడు కూడా ప్రాచుర్యాన్నిపొందింది. ఈ రచనను కులం మరియు వివిధ కులాల మధ్య సంబధాలను అధ్యయనం చేసే మొదటి రచనలలో ఒకటిగా చెప్పవచ్చును. సాధారణంగా మిషనరీల రచనలలో హిందుత్వమును విమర్శించటం మరియు హిందువులలోని పేదవారిని క్రిష్టియన్‌లుగా మిషనరీలు మారుస్తుంటాయని భావించటం జరుగుతుంది. అయితే భారతీయ ఆదిమతెగల కోసం పాటుపడటానికి భారతదేశం వచ్చిన 'వెర్రీర్ ఎల్విన్' అను మిషనరీ పూర్తిగా సంఘ సంక్షేమ కార్యకలాపాలను చేపట్టడమే కాకుండా బైగా, మునా, మధ్య ప్రదేశ్‌లోని అగారియా, ఒరిస్సాలోని సారాలపై విలువైన మోనోగ్రాఫ్‌లను కూడా రచించింది. ఈ రచనలలో మతం, జానపదరీతులు, బ్రహ్మచర్యం, నివాసం, మానవహత్య, లింగ మరియు కళ మొదలైన విషయాలను గురించి సూక్ష్మంగా వివరించబడినాయి.

భారతీయ సమాజాన్ని అవగాహన చేసుకొనటానికి పైన పేర్కొనిన విదంగా ఎంతోమంది వ్యక్తులు కృషి చేసిన కొంతకాలానికి సమాజశాస్త్రం ఒక శాస్త్రంగా ఆవిర్భవించింది. సమాజశాస్త్రం మరియు సామాజిక మానవశాస్త్రం రెండూ మెథడాలజీ మరియు ఫీల్డ్‌వర్క్ మినహా మిగతా విషయాలలో చాలావరకు సామీప్యతను కలిగి ఉంటాయి. మొదట సమాజశాస్త్రం మరియు మానవశాస్త్రంలోని క్షేత్ర రచనలలో సమాజశాస్త్రజ్ఞులను "ఎథ్నో. సమాజశాస్త్రవేత్తలు" గా వర్ణించేవారు. హట్టన్, థర్‌స్టన్, రిస్లీ, ఓమెయిలీ రచనలు కూడా ఎథ్నోగ్రాఫిక్ సేవలకు ఉదాహరణలుగా చెప్పవచ్చును. హెన్రీమెయినీ, లైల్ మొదలైన ఇండాలజిస్టులు చేసిన సేవకూడా భారతదేశంలో సమాజశాస్త్ర అభివృద్ధికి దోహదం చేసింది. సెన్సెస్ రిపోర్ట్స్, ఇంపీరియల్ గెజిటీర్స్, జిల్లా గెజిటీర్స్, గ్రంథాలు, మరియు మోనోగ్రాప్స్ మొదలగునవి భారతీయ సమాజ సాంస్కృతికాంశాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని పుష్కలంగా అందించగలిగాయి.

19 వ శతాబ్దం మొదటి నుండి ఈ రెండు శాస్త్రాలు బాగా ప్రాచుర్యం పొందాయి. ఇండాలజీ పూర్తిగా సాహిత్యం, పవిత్ర గ్రంధాలు, కావ్యాలు, చట్టపూర్వకమైన గ్రంథాలు, జనాభాలెక్కలు మొదలగు వాటి మీద ఆధారపడి బాగా ప్రాచుర్యాన్ని పొందింది. యూరప్‌లోని పేరుపొందిన సమాజశాస్త్రవేత్తలు మరియు మానవశాస్త్రవేత్తలు భారతదేశం మీద ఆసక్తి కనబరిచారు. డబ్ల్యు. హెచ్. ఆర్.రివర్ తోడాల మీద చేసిన అధ్యయనం (1906) పూర్తిగా ఫీల్డ్‌వర్క్ మీద ఆధారపడి చేయడం జరిగింగి. ఇది ఆధునిక సామాజిక మానవశాస్త్ర సాంప్రదాయాలకు సంబంధించి ప్రచురించబడిన మొట్టమొదటి మోనోగ్రాఫ్‌గా చెప్పవచ్చును. రివర్ తోడాల మీద తన అధ్యయనాన్ని 1901-02లో మొదలుపెట్టి 1922 సంవత్సరములో తను చనిపోయేవరకు కూడా నిరంతరం కొనసాగించారు. భారతదేశములోని తోడాల మీదనే గాకుండా బంధుత్వం, వివాహం, హైపర్‌గమీ మొదలగున వాటిమీద అనేక రచనలు చేసి వాటిని 1921 లో విడుదలైన "Man In India" తొలి ప్రచురణలో ప్రచురించారు. (Rooks by, 1971;99,109-112). అతను చనిపోయిన తరువాత తన రచనలను డబ్ల్యు.జె.పెర్రీ ఎడిట్ చేశారు. వాటిని తరువాత కలకత్తా యూనివర్శిటీలో బోధనాంశంగా పెట్టడం జరిగింది. తరువాత భారతదేశంలో సమాజశాస్త్రం మరియు సామాజిక మానవశాస్త్రం అభివృద్ధి చెందటంలో జి.ఎస్.గుర్యే మరియు కె.పి.ఛటోపాధ్యాయ ప్రధాన పాత్రను నిర్వహించారు.

రెడ్‌క్లిఫ్, బ్రౌన్, రివర్స్‌ని అనుసరించి తోడాల మీద అధ్యయనం మొదలు పెట్టారు. అయితే ఈ అధ్యయనాన్ని అనుసరించడానికి 15 సంవత్సరముల కాలం పట్టింది. ఈ మధ్యకాలంలో యూరోపియన్ సమాజ శాస్త్రవేత్తలు సి.కొగ్లే, ఎమ్.మాస్ మరియు మార్క్స్‌వెబర్ అనేక రచనలు చేశారు.

19వ శతాబ్దములోని మొదటి దశాబ్దాలలో భారతీయ శాస్త్రవేత్తలైన L.K. అనంతక్రిష్ణ అయ్యర్ మరియు S.C రాయ్ మానవశాస్త్రములో ఎనలేని కృషి చేశారు. అనంతక్రిష్ణ అయ్యర్ కొచ్చిన్ మరియు మైసూర్‌లో కులాలు మరియు తెగల కేరళ సిరియన్ క్రిష్టియన్‌ల మీద చేసిన అధ్యయనాలు బాగా ప్రాచుర్యం పొందాయి. రాయ్ బీహార్‌లోని తెగలమీద 1921 వ సంవత్సరంలో మోనోగ్రాఫ్ వ్రాయటమే కాకుండా"Man in India" అను జర్నల్‌ను కూడా ప్రారంభించాడు. రాయ్ 1934 వ సం॥లో"Caste, Race and Religion in India" అను గ్రంథాన్ని రచించాడు. భారతదేశములో మానవ శాస్త్రాభివృద్ధిలో బ్రిటీషు ప్రభుత్వంచే ప్రారంభించబడిన 'ఎధ్నోగ్రాఫిక్ సర్వే' (1905) ను ప్రధానమైన అంశంగా చెప్పవచ్చును. ఈ సర్వేలో ప్రతి ప్రావెన్సులోని కుల, తెగలకు సంబంధించిన గ్రంథాలు, జిల్లా గెజిటీర్లు మరియు 'ఇంపీరియల్ గెజిటీర్ ఆఫ్ ఇండియా' (26 Volumes, calcutta, (1908-1909) మొదలగునవి వ్రాయబడినాయి. ఈ సమయంలోనే బెంగాల్‌లోS.C. ముఖర్జీ 'డాన్ సొసైటీ' ని స్థాపించి అక్కడి జానపద రీతులు మరియు సాంస్కృతిక సంస్థలను అధ్యయనం చేయటానికి ఒక జర్నల్‌ను కూడా ప్రారంభించారు. బెంగాల్‌లో 1906 వ సం॥లో ప్రారంభించబడిన 'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్' ఎథ్నోగ్రాఫిక్ అధ్యయనాలు బాగా ప్రాచుర్యంలోకి తీసుకురావటంలో కీలక పాత్ర పోషించింది.

భారతదేశ విశ్వవిద్యాలయాలలో మొదటిసారిగా 1900-1920 కాలంలో సమాజశాస్త్రం మరియు సామాజిక మానవ శాస్త్రంలను బోధనాశాస్త్రాలుగా ప్రారంభించారు. దీనికి సంబంధించి బ్రజేంద్రనాద్‌సేల్ ఎంతో కృషి చేశారని చెప్పవచ్చు. ఈయన కలకత్తాలో తత్వశాస్త్ర ఆచార్యులుగా చాలా కాలం పనిచేసి'Comparative Sociology' మీద ఎన్నో రచనలు కూడా చేశారు. సామాజిక సంస్థలను జాతి, మతం మరియు సంస్కృతి మొదలగున దృక్పదాలలో అధ్యయనం చేయాలని సీల్ పేర్కొన్నారు. ఈయన మైసూర్ యూనివర్శిటీకి 1917 వ సం॥లో వైస్ చాన్సలర్‌గా నియమితులై, తరువాత అక్కడ సామాజిక తత్వశాస్త్రం మరియు సమాజశాస్త్రంలను ప్రారంభించారు . రాధాకమల్ ముఖర్జీ, బినయ్‌కుమార్ బోధన చేచారు. 1919 వ సం॥లో L.K. అనంతక్రిష్ణ తరువాత K.P. చటోపాధ్యాయ కలకత్తాలోని ఎధ్నోగ్రఫీ లెక్చరర్‌షిప్‌కి నియమితులయ్యారు. 1921 వ సం॥లో కలకత్తాలో మానవశాస్త్రాన్ని ప్రారంభించటం దానిని బి.ఎస్ గుహ బోధన చేయటం జరిగింది.

1914 వ సంవత్సరం భారత ప్రభుత్వం బొంబాయి విశ్వవిద్యాలయంలో సమాజశాస్త్రాన్ని బోధనాశాస్త్రంగా ప్రారంభించటానికి తగిన నిధులను మంజూరు చేసింది. 1919 వ సం॥లో పాట్రిక్ గెడ్డిస్ నేతృత్వంలో సమాజశాస్త్రం మరియు పౌరశాస్త్ర విభాగం నెలకొల్పబడింది. ఇది సమాజశాస్త్ర అభివృద్ధికి ఒక మైలురాయి వంటిది. మొదట సమాజశాస్త్రాన్ని ఆర్థికశాస్త్రంతో కలిపి M.A. కోర్సులో ప్రవేశపెట్టారు. అయితే

1930వ సం॥లో ప్రత్యేకమైన కోర్సుగా సమాజశాస్త్రాన్ని ప్రారంభించారు. 1950 వ సం॥ నాటికి 12 విశ్వవిద్యాలయాలు సమాజశాస్త్రాన్ని బోధనాశాస్త్రంగా ప్రవేశపెట్టాయి. గెడ్డెస్ తన శిష్యులైన G.S. గుర్యే మరియు N.A తూటి మొదలగువారి ద్వారా సమాజశాస్త్ర అభివృద్ధికి కృషిచేశారు. రాధాకమల్ ముఖర్జీ కూడా అధ్యయనాలు చేశాడు. బొంబాయిలో గెడ్డెస్‌తో కలసి కొంతకాలం పనిచేసి తరువాత గుర్యే లండన్ వెళ్ళి L.T. హాబ్స్ వద్ద విద్యార్థిగా చేరాడు. అయితే అక్కడ గుర్యేని ప్రేరేపించే పరిస్థితులు లేకపోవటం వలన అక్కడ నుండి కేంబ్రిడ్జి వెళ్ళాడు. కేంబ్రిడ్జిలో W.H.R రివర్స్ ప్రభానికిలోనై అనేక రచనలు చేశాడు. గుర్యే తన పిహెచ్ డిని 'ఎత్నిక్ థియరీ ఆఫ్ కాస్ట్' అనే అంశంపై చేశాడు. తరువాత బొంబాయి వచ్చి ఆచార్యులు, విభాగాదిపతిగా నియమితులయ్యారు. గుర్యే నేతృత్వంలో బొంబాయి సమాజశాస్త్రానికి సంబంధించి మరియు పరిశోధనలో దేశంలోనే బాగా ప్రాచుర్యం పొందింది. తన శిష్యులు ఎంతో మంది విస్తృగ్రంథాలను, పేపర్సును రచించారు. విభాగాధిపతులుగా కూడా నియమితులయ్యారు. శిష్యులైన K.M కపాడియా, ఐరావతి కార్వే, S.V. కర్మాదికర్ మొదలగువారు గుర్యే దృక్పధాలను పరిశోధనలలో అమలుచేశారు. గుర్యే1952 సం॥లో 'Indian Sociological Society' ని స్థాపించారు. 'Sociological Bulletin' జర్నల్‌కి మొదటి ఎడిటర్‌గా పనిచేశారు.

లక్నోకూడా సమాజశాస్త్రం మరియు మానవశాస్త్రానికి పేరు గడించింది. రాధాకమల్ ముఖర్జీ ఆచార్యులుగాను మరియు విభాగాధిపతిగా 1921 వ సం॥లో యూనివర్శిటీ సమాజశాస్త్రం మరియు ఆర్థికశాస్త్రాన్ని కలిపి ఒక విభాగాన్ని ప్రారంభించింది. అంతకుముందు అక్కడD.P. ముఖర్జీ మరియు D.N మజుందార్ నియమితులయ్యారు. ఈ ముగ్గురుశాస్త్రవేత్తలు కలకత్తానుండి లక్నో వచ్చి అక్కడ సమాజశాస్త్రం మరియు మానవశాస్త్రాలకు సంబంధించి బోధన మరియు అనేక పరిశోధనలు చేసి ఈ శాస్త్రాల అబివృద్ధికి దోహదం చేశారు. 1950 వ సం॥ ముందు చాలా తక్కువ విశ్వవిద్యాలయాలు సమాజశాస్త్రాన్ని మరియు సామాజిక మానవశాస్త్రాన్ని బోధించేవి. పూనేలో డెక్కన్‌కళాశాలలో 1939 వ సం॥లో ఐరావతి కార్వే నేతృత్వంలో సమాజశాస్త్రం మరియు సామాజిక మానవశాస్త్రంలను ప్రారంభించారు.

1928 వ సంవత్సరంలో సమాజశాస్త్రాన్ని ప్రారంభించిన మరొక యూనివర్శిటీ ఉస్మానియా యూనివర్శిటీ మొదట B.A. స్థాయిలోను తరువాత 1946 వ సం॥లో పూర్తి స్థాయిలోను ప్రారంభించారు. క్రిస్టోఫ్‌వాన్ హైమన్‌డార్ఫ్ మరియు S.C దూబేలు ఈ విభాగంలో పనిచేశారు.

అయితే సమాశాస్త్రం మరియు సామాజిక మానవశాస్త్రంలను ప్రారంభించిన కొద్దికాలంలోనే బాగా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక విశ్వవిద్యాలయాలు B.A. స్థాయిలోను, M.A. స్థాయిలోను, పరిశోధనా సంస్థలలోను సమాజశాస్త్రాన్ని మరియు సామాజిక మానవశాస్త్రాన్ని బోదిస్తున్నాయి. IITలు, IIMలు, ఇంజనీరింగు కళాశాలలు మరియు అగ్రికల్చర్ యూనివర్శిటీలలో సమాజశాస్త్రాన్ని ప్రారంభించి బోదిస్తున్నారు.

స్వాతంత్ర్యానంతరం కూడా భారతీయ సమాజంయొక్క సామాజిక మరియు సాంస్కృతిక వాస్తవాలను తెలుసుకునేవిధంగా ప్రయత్నాలు జరిగాయి. కులం, మతం, కుంటుంబం, బంధుత్వం, జాతి. సంస్కృతి, స్తరీకరణ మరియు గ్రామీణ సామాజిక వ్యవస్థాపనకు సంబంధించి అనేక పరిశోధనలు జరిగాయి. M.N శ్రీనివాస్ కులం మరియు మతం యొక్క నిర్మితి, ప్రకార్యాలపై అధ్యయనం చేసి, సంస్కృతీకరణం 'పాశ్చాత్రీకరణం' మరియు 'లౌకికీకరణం' అన్నభావనలను ప్రవేశపెట్టారు. Y.B. డామ్లే ఆధర్శసమూహ సిద్ధాంతము కులగతి శీలతను తెలియజేయటంలో ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. భారతీయ గ్రామీణ సామాజికస్తరీకరణలో వస్తున్న మార్పులను గురించి ఆంద్రి బెటెల్ వివరించాడు.

కులవ్యవస్థ, గ్రామీణరాజకీయాలు, ఫ్యాక్షనలిజిమ్ మొదలగు అంశాలకు సంబందించి లూయిస్ డుమాంట్, S.C. దూబే, యోగేంద్రసింగ్, ఆంద్రి బిటెల్, R.N హాల్దీపూర్, B.S. బావిస్కర్, C పార్వతమ్మ, యోగేష్‌టాల్, A.C. మేయర్, కత్లీన్‌గొ,F.G బెయిలీ, అనీల్‌భట్, సురేంద్రగుప్త, S.K. లాల్, సచ్చిదానంద మొదలైనవారు సమాజశాస్త్రంలో అనేక పరిశోధనలు చేశారు. షెడ్యూల్డుకులాలు మరియు తెగలవారి గతిశీలతపై అనేకమంది సమాజశాస్త్రవేత్తలు అనేక అధ్యయనాలు చేశారు.

పారిశ్రామిక సమాజశాస్త్రానికి సంబంధించి N.Rసేత్, B.S. బావిస్కర్, రిచర్డ్ లాంచర్ట్, S.D. పునేకర్, S.M. పాండే, E.M రామస్వామి కృషిచేశారని చెప్పవచ్చు. అదేవిదంగా నగర సమాజశాస్త్రం, గ్రామీణ సమాజశాస్త్రం, సమాజశాస్త్రం - విద్య, సామాజిక ఉద్యమాలు మొదలైన ఫీల్డులో అనేకమంది సమాజశాస్త్రవేత్తలు ఎంతో కృషి చేశారు.

## 4.2 ముఖ్యపదాలు

ఇండాలజీ : భారతీయ ప్రజల గురించి మరియు వారి సంస్కృతి గురించి చేసే అద్యయనం,

వలసపరిపాలన : బ్రిటీషువారు భారతదేశాన్ని పరిపాలించిన కాలం

ఓరియంటలిస్టు : తూర్పుదేశాలైన భారతదేశం, చైనాలను గురించి అధ్యయనం చేసే పండితుడు

మిషనరీ : భారతదేశానికి వచ్చి క్రిష్టియానిటీని బోదిస్తూ ఇతరులను క్రిష్టియన్‌లుగా మార్చే క్రిష్టియన్ ప్రీస్టులు.

## 4.3 ప్రశ్నలు :

1. భారతదేశంలో సమాజశాస్త్ర ఆవిర్భావం మరియు అభివృద్ధిని గురించి వివరింపుము?
2. భారతదేశంలో సమాజశాస్త్రం మరియు సామాజిక మానవశాస్త్రం అభివృద్ధి చెందటానికి బ్రిటీషు పరిపాలకులు చేసిన కృషిని గురించి తెలియజేయుము?

## 4.4 చదవదగిన గ్రందాలు;


| | | |
|---|---|---|
| Jaganatha Sharma, K | : | Sociology - An Introduction |
| Vijaya Krishna Naidu, R | : | A Telugu Academy, M.A. Text BooK |
| C. Lakshmanna | : | Sociology in India |
| A.M.Shah (in sociological Bulletin) | : | Some Reflections on Sociological Research and Teaching in India. |
| Oommen T.K and Partha N. Mukherjee | : | Indian Sociology - Reflections and Intri spection |
| Dhanagare, D.N | : | Themes and Perspectives in Indian Sociology. |
| Srinivas, M.N (in Sciological Bulletin) | : | Sociology in India and its future |


**Dr. V. Venkateswarlu**

పాఠం - 5

# సామాజిక సమూహాలు - రకాలు

విషయ సూచిక


5.0. లక్ష్యాలు

5.1 పరిచయం

5.2 సామాజికసమూహ లక్షణాలు

5.3 సమూహాలు - రకాలు

5.4 సారాంశం

5.5 చదవదగిన గ్రంథాలు

5.6 ప్రశ్నలు


## 5.0 లక్ష్యాలు

❋ సమూహము అన్న భావన గురించి చర్చించటం

❋ సమూహ లక్షణాల గురించి అధ్యయనం చేయటం

❋ సమూహ రకాలను గురించి అధ్యయనం చేయటం

❋ ఆదర్శ సమూహం మొదలగు విషయాలను గురించి చర్చించటం ఈ పాఠ్య ముఖ్య ఉద్దేశం.

## 5.1. పరిచయం :

మానవుడు సంఘజీవి. మానవుడు ఒంటరిగా జీవించటం ఊహా జనితమైన విషయంగా పరిగణించవచ్చు. వక్తుల మధ్య ఖచ్చితమైన సంబందాలు వున్నప్పుడు ఆ సంబంధాలు వ్యక్తుల్లో ఇతరులను గురించి సానుభూతిని పెంపొందించేవిధంగా వున్నప్పుడే ' సమూహం ' అన్న మాటకు పూర్తి అర్థం చేకూరుతుందని సమాజ శాస్త్రజ్ఞులు భావిస్తారు.

సామాజిక సమూహం మానవులను గుమిగూడేలా చేస్తుంది. మెకైవర్ సామాజిక సంబంధాలను కలిగి కలసివుండే మానవులను సమూహం అని నిర్వచించాడు. షెరిఫ్ మరియు షెరిఫ్ ప్రకారం " ఇద్దరు లేదా అంతకు మించి వ్యక్తులుండి, వారు ఉమ్మడిలక్ష్యంతో పని చేస్తూ, ఒకరినొకరు ప్రేరేపించుకుంటూ, ఉమ్మడిగా సామీప్యమైన చర్యలలో పాల్గొనేటప్పుడు వారిని సమూహం అని భావించవచ్చు" బొగార్డస్ " అంతర్ సంబంద (inter-retaled roles) పాత్రలను పోషిస్తూ వారు తమంతట తాము మరియు ఇతరులచేత గుర్తింపు పొందిన ప్రజా సముదాయము" ను సమూహం అని నిర్వచించెను. విలియమ్స్ " పరస్పర చర్యలు మరియు ఆత్మచైతన్యవంతమైన సభ్యత్వం కలిగివుండే వివిధ వర్గాలను ప్రజలను" సమూహం అని నిర్వచించినాడు. హర్టన్ మరియు హంట్ ప్రకారం " వ్యవస్థీకృతమైన మరియు ఒకటి లేదా అంతకుమించిన ఉమ్మడి చర్యలను కలగివున్నటువంటి వ్యక్తుల మొత్తాన్ని" సమూహం అని అంటారు.

## 5.2. సామాజిక సమూహ లక్షణాలు

సామాజిక సమూహ లక్షణాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చును.

**1. వ్యక్తులతో గుమిగూడి వుంటుంది:** ప్రజలు ఒంటరిగా జీవించరు. సమూహంతో నివశిస్తారు. వ్యక్తిలేనిదే సమూహం లేదని చెప్పవచ్చును.

**2. వ్యక్తుల మధ్య పరస్పర చర్యలు:** సమూహంలోని వ్యక్తులు తరుచుగా పరస్పర చర్యలు జరుపుతారు. పరస్పర చర్యలలో ఇద్దరు లేదా అంతకుమించి వ్యక్తులు ఒకరినొకరు ప్రభావితం చేసుకుంటారు. ఇచ్చిపుచ్చుకునే సంబంధాలు సమూహాన్ని పటిష్ఠం చేస్తాయి.

**3. పరస్పర అవగాహన:** సామాజిక సమూహంలో ఇద్దరు లేదా అంతకుమించి వ్యక్తులు కలుసుకుంటూ వుండి వారు ఒకరినొకరు ఎరిగివుంటారు.

**4. 'మనము' అనే భావము:** సమూహంలోని సభ్యులంతా ఒకరికొకరు సహాయం చేసుకుంటూ సామూహిక లక్ష్యాలకు పాటుపడతారు. వారు ఇతరులపై సానుభూతిని కలిగివుంటారు. వ్యక్తులలో సహకారం పెంపొందుతుంది. ఇది సామూహిక ఆశయాలను సాధించుటకు ప్రేరేపిస్తుంది.

**5. సామూహిక ఐక్యమత్యం, సమైఖ్యత:** సమూహ సభ్యులు వీరంతా ఒకే సమూహానికి చెందివుండుటవలన వారు ఐక్యమత్యంతో వుంటారు. వారిలో ఐకమత్యం, సమైఖ్యత లోపించినపుడు సమూహం తన స్థిరత్వాన్ని కోల్పోతుంది.

6. ఉమ్మడి ఆభిరుచి: సాధారణంగా ఒక సమూహం లక్ష్యాలు, అభిరుచులు ముందుగానే పొందుపరచబడి వుంటాయి. ఈ రకమైన అభిరుచులు, లక్ష్యాలు కలవారు సమూహంలో సభ్యులుగా చేరతారు.

**7. సారూప్యంగల ప్రవర్తన:** సమూహంలోని సభ్యులకున్న ఉమ్మడి లక్ష్యాలు, ఉమ్మడి అభిరుచులు, సమైఖ్యత వలన వారిలో ఒకేరకమైన మనస్తత్వం, దృక్పధాలు, ప్రవర్తన పెంపొందుతాయి.

**8. సామూహిక ప్రమాణాలు:** ప్రతీ సమూహానికి సొంత నియమాలు, ప్రమాణాలుంటాయి. వాటిని సభ్యులు పాటిస్తారు. ఈ ప్రమాణాలను వ్రాయబడని శాసనాలుగా చెప్పవచ్చును. ఆచారాలు, జానపదరీతులు, సంప్రదాయాలు, మోర్స్ మొదలగువాటిని సామూహిక ప్రమాణాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చును.

**9. సమూహ పరిమాణం:** ఒక సమూహానికి మరొక సమూహానికి పరిమాణంలో తేడాలుంటాయి. ఒక సమూహం 'కుటుంబం'లాగా చిన్నదిగా వుండవచ్చు అదేవిధంగా రాజకీయ పార్టీవలె పెద్దదిగాను వుండవచ్చును. సామాజిక సమూహము యొక్క పరిమాణం ఆ సమూహ లక్షణాలను నిర్ణయించటంలో అతి ముఖ్యమైన అంశముగా పరిగణించవచ్చు. ఈ పరిమాణమును ఆధారంగా చేసుకొనే సమూహాలు వివిధ రకాలుగా విభజించబడతాయి.

**10. సభ్యుల చర్యలపై సమూహ నియంత్రణ:** సమూహంలోని పెద్దలచేత ఇతర సభ్యులు నియంత్రించబడతారు. సభ్యులు ఎవరైనా ఏదైనా తప్పు చేసినట్లయితే దానిని సవరించుకునే విధంగా వారు సలహాలివ్వబడతారు.

నిర్దిష్టమైన లక్ష్యాలను, ఆశయాలను సాధించటానికి సమూహాలు ఆవిర్భవించవచ్చు. ఈ లక్ష్యాలను సాధించుటకు సమూహాలు ఎక్కువకాలం వుండవచ్చు లేదా తక్కువ కాలం వుండవచ్చు. లక్ష్యాలనుబట్టి ఆ సమూహాల సభ్యుల మధ్య పరస్పర చర్యలు ఆధారపడతాయి మరియు మారుతూవుంటాయి. ఎక్కువ కాలం వుండాలనుకునే సమూహాలు నియమాలను, లక్ష్యాలను మార్పు చేసుకుంటూ కొత్త సభ్యులను ఆకట్టుకుంటాయి. ఆ వ్యక్తులను ఆ సమూహాన్ని విడనాడకుండా ఈ మార్పులు చేసుకుంటాయి.

కుటుంబంలో సమూహ లక్షణాలను గమనించవచ్చు. కుటుంబంలో భర్త - భార్య, తండ్రి-కొడుకు, అన్నా-చెల్లి మొదలగు వ్యక్తుల మధ్య సత్సంబంధాలుంటాయి. కుటుంబ ఆశయాలకై వీరందరూ కలసి పని చేస్తారు. కుటుంబ సభ్యులందరి అభిరుచులలో తేడాలున్నా లేకపోయినా వారు 'మేమంతా ఒకటే' అని భావిస్తారు. కుటుంబం ఒక ప్రత్యేకమైన విభాగంగా పనిచేస్తుంది. సభ్యులెవరైనా కుటుంబ ప్రమాణాలను పాటించకపోతే వారు మందలింపుకు గురవుతారు. ఈ విధమైన కుటుంబం యొక్క లక్షణాలు ఇతర సమూహాలలో కూడా చూడవచ్చు.

## 5.3. సమూహాలు - రకాలు :

సామాజిక సమూహాలను అనేక రకాలుగా విభజించవచ్చు. అయితే అన్ని రకాల సమూహాలను అధ్యయనం చేయటం వాటిని గర్తుంచుకోవటం కష్టమైన విషయం. ఒక వ్యక్తి కుటుంబం, పాఠశాల మొదలగున అనేక సమూహాలలో సభ్యుడై ఉంటాడు. సామాజిక సమూహాలను కుల, లింగ, వృత్తి, నమ్మకం, జాతి, మతం, పరిమాణం, సమూహాల ఆశయాలు, లక్ష్యాల ప్రాతిపదికన వివిద సమూహాలుగా విభజించవచ్చును.

సమూహాలు పరిమాణంలో వివిధ రకాలుగా వుంటాయి. కొన్ని సమూహాలలో ఇద్దరి కంటే ఎక్కువ మంది సభ్యులు లేకుండా వుంటే కొన్ని సమూహాలలో మిలియన్‌ల వ్యక్తులు సభ్యులుగా వుంటారు. కొన్ని సమూహాలు రహస్యంగా వుంటే మరికొన్ని తమ ఉనికిని బహిరంగ పరచుకుంటాయి. కొన్ని సమూహాలు అందరిని సభ్యులుగా చేర్చుకుంటే కొన్ని కొంత మందిని మాత్రమే సభ్యులుగా ఆమోదిస్తాయి. కొన్ని సమూహాలు నియమ, నిబంధనలను పాటిస్తే కొన్ని సమూహాలు వాటిని పాటించకపోవచ్చు. సమాజ ప్రాధాన్యత గురించి ఇంకా అధ్యయనం చేస్తున్నారని చెప్పవచ్చు.

వివిధ అంశాలను దృష్టిలో వుంచుకొని వివిధ రకాల శాస్త్రవేత్తలు సమూహాలను ఈ క్రింది విధంగా విభజించారు.

1. అంతస్సమూహాలు (In - groups) మరియు బహిస్సమూహాలు (out - groups)
2. సమ వయస్సు సమూహాలు (peer groups)
3. ఆధర్మ సమూహాలు (Reference groups)
4. ప్రాథమిక మరియు గౌణ సమూహాలు (Primary and Secondary Groups)
5. ప్రత్యేక సమూహాలు (Special groups)

### 5.3.1. అంతస్సమూహాలు మరియు బహిస్సమూహాలు

**అంతస్సమూహాలు** : సమ్నర్ (Sumner) అంతస్సమూహం మరియు బహిస్సమూహం మధ్యగల వ్యత్యాసాన్ని వివరించాడు. ఒక వ్యక్తి ఏ సమూహానికి చెందుతాడో అది అతని అంతస్సమూహమవుతుంది. అంతస్సమూహ సభ్యులంతా 'మన' అను భావము కలిగి వుంటారు. వారి మధ్య ప్రేమ, ఆప్యాయతలు, సానుభూతి కలిగి వుండి సాధారణంగా ఒకే విధమైన పనులు చేస్తుంటారు.

ఒకే కులం, వర్గం, మతం, రాజకీయ భావాలు, కుటుంబం, తెగకు చెందిన వ్యక్తులను అంతస్సమూహ సభ్యులుగా పరిగణించవచ్చును.

**బహిస్సమూహాలు** : ఒక వ్యక్తి అన్ని సమూహాలలో సభ్యుడు అవ్వలేడు. వ్యక్తికి ఏ సమూహాలలో సభ్యత్వం లేదో ఆ సమూహాలు అతనికి బహిస్సమూహాలవుతాయి. ఆధునిక సమాజంలో వ్యక్తులు అనేక సమూహాలలో సభ్యులుగా వుండుటవలన అంతస్సమూహాల మరియు బహిస్సమూహాల సంబంధాలు ఒకదానితో ఒకటి కలసిపోయి వుంటాయి. పై తరగతి సభ్యులు క్రింది తరగతి వారిని బహిస్సమూహంగా భావిస్తారు, అయితే స్టేడియంలో జరిగే పోటీలలో ఒకే జట్టును సమర్ధిస్తూ వీరిద్దరూ అంతస్సమూహంగా వ్యవహరిస్తారు. అదే విధంగా ఒకే మతానికి చెందిన అంతస్సమూహంగా భావిస్తున్న సభ్యులు వివిధ రాజకీయ పార్టీలకు చెందినవారై వుండి ఒకరి కొకరు బహిస్సమూహ సభ్యులవుతారు.

## అంతస్సమూహ, బహిస్సమూహాల మధ్య తేడా

| అంతస్సమూహం | బహిస్సమూహం |
|---|---|
| a) అంతస్సమూహ సభ్యుల మధ్య సన్నిహిత సంబంధాలుంటాయి. | a) బహిస్సమూహ సభ్యుల మధ్య స్వభావ రీత్యా దూరసంబంధాలుంటాయి. |
| b) సభ్యుల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని సమూహం పని చేస్తుందన్న భావం సభ్యులలో వుంటుంది. | b) సభ్యులు ఇతర సభ్యుల పట్ల వ్యతిరేఖ వైకరులను ప్రదర్శిస్తారు. ఉదా: ముస్లింల పట్ల హిందువుల వైఖరి అదే విధంగా హిందువుల పట్ల ముస్లింల వైఖరి |
| c) సభ్యుల వాక్య సంబంధాలు ఒకరికొకరు సహకరించుకొను, పరస్పర సహాయం చేసుకునే విధంగా వుంటాయి. ఇతరుల హక్కులను గౌరవించటం జరుగుతుంది. | c) బహిస్సమూహ సభ్యులు ఇతర సభ్యుల పట్ల ఉదాసీనత, పోటీ, లేదా సంఘర్షణా పూర్వకమైన ప్రవర్తనను ప్రదర్శిస్తారు. |
| d) సభ్యుల మధ్య 'మేమంతా ఒక్కటే' అన్న భావం బలీయంగా వుండుట వలన వారిలో సౌభ్రాతృత్వం పెంపొంది త్యాగపూర్వకమైన ప్రవర్తనను అలవరచు కుంటారు. | d) సభ్యుల మధ్య 'సొంతవారమనే భావం' వుండదు. సభ్యులు ఇతరుల పట్ల 'పరాయి' భావాన్ని ప్రదర్శిస్తారు. |

5.3.2. సమ వయసు సమూహాలు : ఒకే వయస్సు వారు, స్నేహితులు కలసి అంతస్సమూహంగా రూపొందుతారు. ఈ సమూహంలో ఎన్నుకోబడిన నాయకులెవరూ ఉండరు. అయితే సమూహ సభ్యులందరూ కూడా సమానమే అన్న ప్రమాణానికి కట్టుబడి వుంటారు.

5.3.3 ఆధర్మ సమూహాలు : హేమన్ (Hayman) ఆధర్మ సమూహ భావనను ప్రతిపాదించాడు. తరువాత టర్నర్, మెర్టన్ మరియు షెరిఫ్ ఈ భావనను అభివృద్ధి పరచారు. సమాజంలో కొన్ని సమూహాలు మనకి ఆధర్మవంతమైనవిగా కనిపిస్తాయి. వాటిలో మనం సభ్యులు కాకపోయినా వాటిని మనం ఆధర్మంగా తీసుకోవచ్చు. ఇటువంటివి 'ఆధర్మ సమూహాలు' అంటారు. వీటిలో సభ్యులు ప్రతి ఒక్కరు తన ప్రవర్తనను, లక్ష్యాలను, భావాలను ఇతరులతో పోల్చుకుంటారు. దీని ఫలితంగా అతని వ్యక్తిత్వం అభివృద్ధి చెందుతుంది.

ఈ క్రింద పేర్కొనిన పరిస్థితులు నెలకొని వున్నపుడు ఏ సమూహ సభ్యులకైనా ఇతర సమూహం ఆధర్మ సమూహమవుతుంది.

1. మొదటి సమూహంలోని కొంతమంది లేదా అందరు సభ్యులు రెండవ సమూహంలో సభ్యత్వం పొందాలని కోరుకున్నప్పుడు, ఆ రెండవ సమూహం ఆధర్మ సమూహమవుతుంది.

2. మొదటి సమూహ సభ్యులు కొన్ని విషయాలలో రెండవ సమూహ సభ్యులు వలె ఉండాలనుకున్నపుడు

3. మొదటి సమూహ సభ్యులు రెండవ సమూహ సభ్యులు వలె కాకుండా వుండుట వలన కొంత సంతృప్తిని పొందుతారు. ఈ రెండు సమూహాల మధ్య తేడా కూడా కొంత మేరకు ఉండాలని కోరుకుంటారు.

4. మొదటి సమూహ సభ్యులు రెండవ సమూహాన్ని 'పోలిక ప్రమాణముగా' తీసుకుంటారు.

**5.3.4. అనైచ్ఛిక సమూహాలు, ఐచ్ఛిక సమూహాలు మరియు ప్రాతినిధ్య సమూహములు** : డ్వైట్ శాండర్సన్ ఈ మూడంచెల విభజనను ప్రతిపాదించినాడు. శాండర్సన్ ప్రకారం అనైచ్ఛిక సమూహాలు కుటుంబం వలె బంధుత్వ ప్రాతిపదికన రూపొందుతాయి. పుట్టుకతోనే ఒక వ్యక్తి కుటుంబ సమూహ సభ్యుడవుతాడు.

సొంతంగా, ఐచ్ఛికంగా ఒక వ్యక్తి ఐచ్ఛిక సమూహ సభ్యుడవుతాడు. అయితే అతను ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడు సమూహం సభ్యత్వం నుండి వైదొలగుతాడు. ఉదా: సంఘాలు, యూనియన్‌లు ఐచ్ఛిక సమూహాలుగా పిలవబడతాయి. కొంతమంది వ్యక్తుల చేత ఎన్నుకోబడి లేదా నామినేట్ చేయబడిన వ్యక్తి వారి ప్రతినిధిగా ప్రాతినిధ్య సమూహంలో సభ్యుడవుతాడు.

**5.3.5. జన్మ సంబంధమైన మరియు కాంగ్రిగేట్ సమూహాలు** : గిడ్డింగ్స్ సమూహాలను జన్మసంబంధమైనవి మరియు కాంగ్రిగేట్ సమూహాలుగా విభజించాడు. గిడ్డింగ్స్ ప్రకారం జన్మసంబందమైన సమూహంలోఅనైచ్చికంగా పుట్టుక ద్వారా సభ్యుడవుతాడు. ఉదా: కాంగ్రిగేట్ సమూహంలో వ్యక్తి స్వచ్చందంగా సభ్యుడవుతాడు.

**5.3.6. సముదాయాలు మరియు సంఘాలు** : టోనిస్ సమూహాలను 'జెమినిషాఫ్ట్' మరియు 'జెసెల్‌షాఫ్ట్' అను రెండు రకాలుగా విభజించాడు. వాటిని ఇంగ్లీషులోకి తర్జుమా చేసినాడు. 'జెమిన్‌షాఫ్ట్' అనగా 'సముదాయము' మరియు జెసెల్‌షాఫ్ట్' అనగా 'సంఘము' అని అర్ధం.

సముదాయమును ఒక నిర్ణీత భూ భాగంలో నివశిస్తు ఉమ్మడి ఆధారపూరితమైన జీవితాన్ని గడుపుతున్న సమూహం అని, సంఘమును ఒక ప్రత్యేక లక్ష్యంతో లేదా కొద్దిపాటి లక్ష్యాలతో వ్యవస్థీకృతమైన సమూహమును 'సంఘము' అని చెప్పవచ్చును.

సముదాయము ప్రత్యేకమైన ఆసక్తులతో ఏర్పడదు. ఐచ్చికంగా సృష్టించ బడదు. అయితే సంఘము కొన్ని ప్రత్యేక లక్ష్యాల సాధనకై ఏర్పడుతుంది. సముదాయం ప్రకృతి బద్ధంగాను మరియు సంఘం కృత్రిమంగాను ఏర్పడతాయి. సముదాయములో సభ్యత్వం నిర్భందమైతే, సంఘంలో సభ్యత్వం పొందటం స్వచ్చందమైనది. సముదాయములో 'సముదాయ భావము' అనే ముఖ్య లక్షణం వ్యక్తులలో వుంటే అది సంఘ సభ్యులలో వుండదు. సముదాయం ఆచారాలు, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తే సంఘం వ్రాయబడినటువంటి చట్టాలు, నియమాలకు ప్రాధాన్యత నిస్తుంది.

మిల్లర్ (Miller) సామాజిక సమూహాలను 'సమస్తరీయ సమూహాలు' (Horizontal groups) మరియు 'విషమస్తరీయ సమూహాలు' (Vertical groups) గా విభజించారు. సమస్తరీయ సమూహాలు చాలా పెద్దవిగా వుండి విశాలమైన పరిధిని కలిగి వుంటాయి. మత వ్యవస్థాపనలు, కులవ్యవస్థాపనలు, జాతులు, రాజకీయ పార్టీలు మొదలైనవి సమస్తరీయ సమూహాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చును. విషమస్తరీయ సమూహాలు విభిన్న అంతస్తులను సూచిస్తాయి. విషమస్తరీయ సమూహాలు సమస్తరీయ సమూహాలలో భాగంగా వుంటాయి.

**5.3.7 చార్లెస్ ఎ. ఎల్‌వుడ్** (Charles A. Ellwood)

సమూహాలను 1. అనైచ్చిక మరియు ఐచ్చిక సమూహాలు 2. తాత్కాలిక మరియు శాశ్వత సమూహాలని రెండు రకాలుగా విభజించాడు.

ఉదా: 1. కుటుంబం : అనైచ్చిక మరియు శాశ్వత సమూహం

2. సంఘం/యూనియన్ : ఐచ్చిక మరియు తాత్కాలిక సమూహం

**5.3.8. లియోపోల్డ్** (Leopold)

మానవ సమూహాలను 1. గుంపులు 2. సమూహాలు మరియు 3. అమూర్తంగా గుమిగూడువారు అను మూడు రకాలుగా విభజించాడు.

1. గుంపు :సినీమాహాలు వద్ద గుమిగూడువారు
2. సమూహం :కొన్ని ఉద్దేశాలతో ఒక చోట కలసేవారు ఉదా: సంఘం/ కుటుంబం/ పాఠశాల
3. అమూర్తంగా గుమిగూడువారు :ప్రమాదం జరిగిన చోట గుమిగూడువారు.

**5.3.9. ప్రాధమిక మరియు గౌణ సమూహాలు** : చార్లెస్. హెచ్. కూలే సమూహాలను ప్రాధమిక మరియు గౌణ సమూహాలుగా విభజించినాడు. కూలే ప్రాధమిక సమూహాన్ని సమ్నర్ యొక్క అంతస్సమూహంతో పోల్చవచ్చును.

**ప్రాధమిక సమూహము** : ప్రాధమిక సమూహం సమాజానికి న్యూక్లియస్ వంటిది. సమాజంలో అన్ని సమూహాలలో ప్రాధమిక సమూహం మొట్టమొదటిదే గాక, అత్యంతావశ్యకమూ, ముఖ్యమూ అయినది. ప్రాధమిక సమూహం అతి చిన్నది. ఇందులోని సభ్యుల సంఖ్య చాలా పరిమితంగా వుంటుంది. సభ్యులు పరస్పర సహాయ సంపత్తులను అందజేసుకుంటారు. వారు ముఖాముఖి సంబంధాలతో వుండి, మిగతా సభ్యుల సహవాసాన్ని, మిత్రత్వాన్ని మనసారా కోరుకుంటారు. ఈ సమూహంలోని సభ్యులు సమిష్టి విధానాల ద్వారా తమ లక్ష్యసాధనకు ఉమ్మడిగానే కృషిచేస్తారు.

ఉదా : కుటుంబం, సమవయసు సమూహం, క్రీడాకారులు, చిన్నపిల్లల సమూహం, ఇరుగుపొరుగువారు.

**ప్రాథమిక సమూహ లక్షణాలు :**

ప్రాథమిక సమూహ లక్షణాలను బాహ్య మరియు అంతర లక్షణాలుగా విభజించవచ్చును.

బాహ్య లక్షణాలు :

**1) పరిమితమైన చిన్న పరిమాణం :** ఈ సమూహ ప్రధాన లక్షణం దీని పరిమితమైన చిన్న పరిమాణం. సభ్యుల సంఖ్య చాలా తక్కువగా వుంటుంది. అందుచేతనే వ్యక్తులందరూ అన్ని సమూహ కార్యక్రమాలలో పూర్తిగా పాల్గొనటానికి అవకాశం ఎక్కువగా వుంటుంది. దీనివలన సభ్యులమధ్య ఉమ్మడి అభిరుచి పెంపొందుతుంది.

**2) భౌతిక సామీప్యం :** ఈ సమూహంలో సభ్యులు చాలా వరకు భౌతికంగా ఒకరికొకరు చాలా దగ్గరగా వుంటారు. కాబట్టి మనసువిప్పి కష్టసుఖాలను మాట్లాడుకొనటానికి, వాటిని పాలుపంచుకొనటానికి ఆపదలలో పరస్పరం ఒకరినొకరు ఆదుకోవటానికి అవకాశం ఉంటుంది.

**3) స్థిరత్వం :** ఈ సమూహంలో సభ్యులమధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు పటిష్టమవ్వాలంటే సమూహం స్థిరంగాను, శాశ్వతంగానుండాలి. కాలానుగుణంగా సభ్యులమధ్య సంబంధాలు మెరుగుపడతాయి.

**4) అవిచ్ఛిన్నమైన సంబంధాలు :** అవిచ్ఛిన్నమైన సంబంధాలు సభ్యులలో ఒకరి ఆలోచనలు మరొకరితో పంచుకోవటం ద్వారా సన్నిహిత సంబంధాలను పెంపొందిపజేస్తాయి. సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు సాన్నిహిత్యం కనుమరుగవుతుంది.

**అంతర్ లక్షణాలు :** సమూహ బాహ్య లక్షణాలను బట్టి అంతర్ లక్షణాలు అభివృద్ధి చెందుతాయి. అవి :

**1) ఉమ్మడి లక్ష్యాలు :** ఈ సమూహ సభ్యులు సమూహ ఆశయాలు, లక్ష్యాలకై ఉమ్మడిగా పనిచేస్తారు. సభ్యులు ఒకరికొకరు తమ ఆనందాన్ని, బాధను పంచుకుంటారు.

**2) సాధనసంపత్తిగా సంబంధాలు :** వ్యక్తుల ఆసక్తులపై ఆధారపడి ప్రాథమిక సమూహాలు ఉండవు. సభ్యులమధ్య సంబంధాలు వారిలో ఆనందాన్ని, సంతృప్తిని పెంపొందింపజేసే సాధనాలుగా ఉపయోగపడతాయి.

**3) సామీప్యత :** ఈ సమూహంలోని సభ్యులు అందరూ కూడా సన్నిహింతంగాను, దగ్గరగా వుండటమే కాకుండా అనుభవంలోను, తెలివితేటలలోను సమానంగా వుంటారు.

**4) వ్యక్తిగత సంబంధాలు :** సభ్యుల మధ్య సంబంధాలు పూర్తిగా వ్యక్తిగతంగా వుంటాయి. మరియు ఒక వ్యక్తి స్థానాన్ని మరొక వ్యక్తితో పూరించలేనివిగా వుంటాయి.

**5) పరిమితమైన స్వయం ఆసక్తి :** సభ్యులు తమ సొంత లక్ష్యాలు, సంతృప్తికన్నా సమూహ సంతృప్తికి, లక్ష్యాలకై పనిచేస్తారు.

**6) కలుపుగోలు సంబంధాలు :** ఈ సమూహ సభ్యుల సబంధాలు ఇతరులను కలుపుకుపోయే విధంగా చొరవగా వుంటాయి.

**7) సమూహ నియంత్రణ :** సభ్యులపై సమూహం పూర్తి నియంత్రణను కలిగి వుంటుంది. వ్యక్తులు తప్పుదోవలో పోతున్నారని భావించినప్పుడు, సమూహ ఉన్నత ఆశయాలకు వ్యతిరేకంగా సభ్యులు పోతున్నప్పుడు వారిని వారిస్తుంది.

**ప్రాథమిక సమూహం - ప్రాధాన్యత :** వ్యక్తిగతంగా సాధించలేని ప్రయోజనాలను ప్రాథమిక సమూహంలోని సభ్యులు పొంది ఈ సమూహంలోని ఈ క్రింది సామాజిక ప్రయోజనాలను పొందుతారు.

**1) మూర్తిమత్వ అభివృద్ధి :** ఫ్రాయిడ్ మరియు ఇతర మనో విజ్ఞాన శాస్త్రవేత్తలు పేర్కొనిన విధంగా ఒక వ్యక్తియొక్క మూర్తిమత్వం కుటుంబం మరియు క్రీడా సమూహం (ప్రాథమిక సమూహం) లోనే అభివృద్ధి చెందుతుంది.

**2) సామర్థ్యంలో పెరుగుదల :** ప్రాథమిక సమూహంలోని వ్యక్తి మూర్తిమత్వాభివృద్ధి వలన అతని సామర్థ్యం కూడా పెరుగుతుంది. ఒక కుటుంబంలో వ్యక్తి తన సంతానానికై ఎంతో సమర్ధవంతంగా పనిచేస్తాడు. కానీ అదే సమర్థవంతమైన రీతిలో తన కోసం పనిచేయడు.

**3) మానసిక అవసరాల సంతృప్తి :** ఈ సమూహం వ్యక్తి యొక్క మానసిక అవసరాలను తీర్చుతుంది. సభ్యులు ఇతరులపై ప్రేమ అప్యాయతలు ప్రకటించుకుంటూ, రక్షణ కల్పించుకుంటూ మానసికమైన కోర్కెలను సంతృప్తి పర్చుకుంటారు.

**4) సాంఘికీకరణ :** వ్యక్తులలో సాంఘీకీకరణ ప్రక్రియ సరియైన రీతిలో జరిగేటట్లు సహాయపడుతుంది. తద్వారా వ్యక్తులు సమూహ నియమాలకు కట్టుబడి వుండేలా ప్రోత్సహిస్తుంది.

గౌణ సమూహం : గౌణ సమూహాలు అన్ని విషయాలలోను ప్రాథమిక సమూహాల కంటే భిన్నంగా ఉంటాయి. గౌణ సమూహం పరిమాణంలో ప్రాధమిక సమూహం కంటే చాలా పెద్దదిగా ఉంటుంది. ఈ సమూహంలో సభ్యుల మధ్య పరిచయాలు 'అటువచ్చి, ఇటుపోయిన' (touch and go) చందంగా ఉంటాయి. వ్యక్తులు తమ అవసరాలను తీర్చుకోవటానికి, పనులను నెరవేర్చుకోవటానికి మాత్రమే ఇతర వ్యక్తులతో సబంధాలను ఏర్పరచుకొంటారు. ఈ సంబంధాలన్నీ తాత్కాలికమైనవే. అవసరాలు, పనులు నెరవేరగానే ఆ సంబంధాలు కూడా తెగిపోతాయి.

లాండిస్ : "గౌణ సమూహ సభ్యులు తాత్కాలికంగా కలుసుకుంటూ ఉంటారు. వారిమధ్య వ్యక్తిగతం కాని సంబంధాలుంటాయి. సాధారణంగా వారిలో పరస్పరం సహాయం దానికన్నా చేసుకునే పోటీపడే సంబంధాలు ఎక్కువగా ఉంటాయి.

## గౌణ సమూహ లక్షణాలు :

**1. పరోక్ష సహకారం :** ఈ సమూహ సభ్యుల మధ్య సంబంధాలు వ్యక్తిగతంగా ఉండవు. వారిమధ్య ఉద్వేగభరితమైన మరియు ముఖాముఖి సంబంధాలుండవు. సభ్యుల మధ్య చిన్న ప్రకార్యాలు, భిన్న అధికారాలు, భిన్న హక్కులు వుంటాయి. ఒకరినొకరు పరోక్షంగా సహకరించుకుంటారు.

**2. పెద్ద పరిమాణం :** గౌణ సమూహాలు సాధారణంగా పెద్దగా ఉంటాయి. దీని సభ్యులు రాష్ట్రం, దేశం, ప్రపంచమంతటా వ్యాప్తి చెందివుంటారు. ఉదా : తెలుగుదేశం పార్టి రాష్ట్రంలోను కాంగ్రెస్ పార్టీ దేశంలోను మరియు రెడ్ క్రాస్ సొసైటీ ప్రపంచమంతటా వ్యాప్తి చెందివున్నాయి.

**3. ఒడంబడిక సంబంధాలు :** గౌణ సమూహ సంబంధాలు స్వభావరీత్యా ఒడంబడిక పూర్వకంగా ఉంటాయి. ప్రతి ఒడంబడిక పార్టీ ఏదోఒక ప్రత్యేకమైన ఉద్దేశంతో ఒప్పందానికి వస్తుంది. వ్యక్తి ఏమి చేయాలి, ఎంతకాలం చేయాలి, ఏ పరిస్థితులలో ఎలా మెలగాలి, ఏ ప్రయోజనాలు పొందుతాడు అన్న విషయాలు స్పష్టంగా ఉంటాయి.

**4. అనైయుక్తిక సంబంధాలు :** గౌణ సమూహ సభ్యులు అనైయుక్తికమైన మరియు ఫార్మల్ సంబంధాలు కలిగి ఉంటారు. సమూహ నియంత్రణ సభ్యులపై అంతగా లేకపోవుటవలన వారు స్వేచ్ఛగా వుంటారు. సభ్యులు ముఖాముఖి కలుసుకోరు. సభ్యులు తమ బాధ్యతలు నిర్వహిస్తారు. కానీ ఇతరుల గురించి పూర్తి అవగాహన కలిగివుండరు.

**5. స్వచ్ఛంద సభ్యత్వం :** ఈ సమూహంలో సభ్యత్వం పొందాలనే ఆసక్తి కలిగిన వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సభ్యత్వ రుసుము వుంటే దానిని కట్టి సమూహ సభ్యులుగా నమోదు చేసుకుంటారు.

**6. స్వయం ఆధారపూరితం :** ఈ సమూహ సభ్యులు వారి మీద వారు ఆధారపడి వారి హక్కులను రక్షించుకుంటారు.

**7. వ్యక్తిత్వ అభివృద్ధి :** వ్యక్తి తన సొంత లక్ష్యాలతో ఈ సమూహంలో సభ్యుడవుతాడు. వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకుంటాడు. వ్యక్తులు తమ ఉద్దేశాలను తృప్తి పరచుకున్న తరువాత ఈ సమూహం నుండి విడిపోతారు.

8. వ్యక్తి పాత్రను బట్టి అంతస్తు : ఒక వ్యక్తి పుట్టుకను ఆధారం చేసుకుని కాకుండా అతను నిర్వహించే పాత్రను బట్టి అతను అంతస్తును పొందటం జరుగుతుంది.

9. చురుకైన మరియు చురుకుకాని సభ్యులు : ఈ సమూహంలో సభ్యుల మధ్య సన్నిహిత సంబంధాలు లేకపోవుటవలన కొంతమంది చురుకుగాను మరికొంతమంది చురుకుదనం లేకుండాను వుంటారు.

10 లక్ష్యసాధన : ఈ సమూహ సభ్యుల ముఖ్య ఉద్దేశం తమ లక్ష్యాలను సాధించడం. కార్మిక సంఘం తన సభ్యులైన శ్రామికుల పని పరిస్థితులను మెరుగుపరచటానికి ఏర్పడుతుంది

## గౌణ సమూహ ప్రాధాన్యత :

ఆధునిక మరియు పారిశ్రామిక సమాజాలలో గౌణ సమూహాలకు ఎంతో ప్రాధాన్యత ఉంది. వేలమంది ప్రజలు తమ గ్రామాలను వదలి ఉద్యోగాన్వేషణకై నగరాలను ఆశ్రయిస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో వ్యక్తి తన అవసరాలను తీర్చుకొనుటకు గౌణ సమూహాలైన సంఘాలు, యూనియన్‌ల మీద ఆధారపడుతున్నాడు.

గౌణ సమూహం వలన ఈ క్రింది ప్రయోజనాలున్నాయని చెప్పవచ్చును.

1. సామర్థ్యం : గౌణ సమూహం శ్రమ విభజనకు పేరుగాంచింది. ప్రతి వ్యక్తి తన ప్రత్యేక పాత్రను నిర్వహించవలసి ఉంటుంది. సామర్థ్యానికి ప్రాధాన్యత ఉంటుంది.

2. సామర్థ్యాన్ని, తెలివితేటలను నిరూపించుకునే మార్గాలు : వ్యక్తి శ్రమించి పనిచేయుటద్వారా తన తెలివితేటలను, సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చు. మంచి సామర్థ్యం, తెలివితేటలు కలిగిన వ్యక్తులు ఉన్నత స్థానాలను పొందుటకు అవకాశాలుంటాయి.

3. విస్తృతమైన దృష్టి : ప్రాథమిక సభ్యుల మనస్తత్వం అంతా సంకుచితంగా ఉంటుంది. కానీ గౌణ సమూహాల సభ్యుల మనస్తత్వం విస్తృతంగా వుంటుంది. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపించి వుండుటవలన గౌణ సమూహంలో ప్రాంతీయ తత్వానికి, కులతత్వానికి, సంకుచితత్వానికి తావులేదు.

| ప్రాథమిక సమూహం | గౌణ సమూహం |
| --- | --- |
| పరిమాణం | |
| 1. పరిమాణము చిన్నది | 1. పరిమాణము పెద్దది. |
| 2. సభ్యత్వం పరిమితంగాను, చిన్న సంఖ్యతో వుంటుంది | 2. సభ్యత్వం విస్తృతంగా వుంటుంది. |
| 3. చిన్న మరియు పరిమిత ప్రదేశంలో విస్తరించి వుండే సభ్యులు తక్కువగా ఉంటారు. | 3. ప్రపంచంలో వివిధ ప్రదేశాలలో విస్తరించే సభ్యులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. |
| ఉదా : అధ్యయన సమూహం, సమ వయసు సమూహం, కుటుంబం. | ఉదా : సంఘాలు, యూనియన్, నగరం మొ॥ |
| **సంబంధం :** | |
| 4. సభ్యుల సంబంధాలు వైయుక్తికంగా, ముఖాముఖి, సన్నిహిత, ప్రత్యక్షంగాను ఉంటాయి. | 4. సభ్యుల సంబంధాలు అవైయుక్తికంగా పరోక్షంగాను ఫార్మల్‌గాను, వుంటాయి. |
| 5. ఒక సభ్యుని స్థానాన్ని వేరే వ్యక్తితో పూరించుట కష్టమైన విషయం. | 5. ఒక వ్యక్తి స్థానాన్ని వేరే వ్యక్తితో సులువుగా పూరించవచ్చు. |

| | |
|---|---|
| **సహకారం :** | |
| 6. సభ్యులు కలసి చర్చించుకుంటూ, నిర్ణయాలు తీసుకుంటూ ప్రత్యక్ష సహకారాన్ని కలిగి ఉంటారు. | 6. సభ్యులలో పరోక్ష సహకారం వుంటుంది. సమూహ లక్ష్యాలను సాధించే విధంగా వుంటుంది. |
| **లక్ష్యాలు :** | |
| 7. లక్ష్యాలలో తాదాత్మ్యం | 7. లక్ష్యాలలో వైవిధ్యం |
| 8. సమాజానికి పునాది వంటివి | 8. సమాజానికి అంత ముఖ్యమైనవి కావు. |
| 9. సాధారణంగా సాంప్రదాయక మరియు గ్రామీణ సమాజాలలో చూడవచ్చు. | 9. నగర ప్రాంతాలలో ఉంటాయి. |
| 10. వేరే సమూహాలను చేర్చుకోవటం జరగదు. | 10. ఇతర సమూహాలను చేర్చుకోవచ్చు. |
| 11. ఒక వ్యక్తి అంతస్తు పుట్టుకను బట్టి, వయస్సును బట్టి ఉంటుంది. | 11. వ్యక్తి అంతస్తు అతను నిర్వహించే పాత్రను బట్టి ఉంటుంది. |
| 12. వ్యక్తి మూర్తిమత్వాన్ని మొత్తంగా అభివృద్ధి చేస్తుంది. | 12. మూర్తిమత్వానికి సంబంధించిన ఒక ప్రత్యేక అంశాన్ని అభివృద్ధి చేస్తుంది. |
| 13. ప్రేమ, సానుభూతి గుణాలు పెంపొందుతాయి. | 13. వ్యక్తిత్వం, స్వయం ఆసక్తి పెంపొందుతాయి. |
| 14. ఆచారాలు, సాంప్రదాయాల చేత నియంత్రించబడుతుంది. | 14. చట్టాలు, పోలీసు చేత నియంత్రించబడుతుంది. |
| 15. వ్యక్తిగతమైన మరియు అనంతమైన సంబంధాలు ఉంటాయి. | 15. సంబంధాలు అటువచ్చి ఇటుపోయిన చందంగా ఉంటాయి |

## 5.4 సారాంశం :

మానవుడు సమూహంలో జీవిస్తాడు. సమూహం వ్యక్తి మూర్తిమత్వ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చును. చిన్నతనంలో వ్యక్తి మూర్తిమత్వాన్ని సమూహం తీర్చిదిద్దుతుంది. యుక్త వయసులో కుటుంబం, క్రీడా సమూహం, ఇరుగుపొరుగు వారితో వున్న సన్నిహిత సంబంధాలు అతని అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తాయి. ఇంకా సంస్కృతి కూడా వ్యక్తి మూర్తిమత్వ అభివృద్ధిలో మంచిపాత్ర వహిస్తుంది.

ఆదర్శ సమూహాలు, అంతస్సమూహాలు, బహిస్సమూహాలు, జెమినిషాఫ్ట్, జెసెల్‌షాఫ్ట్, ప్రాథమిక, గౌణ సమూహాలు, ప్రత్యేక సమూహాలు, సమవయస్సు సమూహాలు మొదలైన సమూహాలు సమాజంలో వ్యక్తుల అవసరాలను సంతృప్తి పరుస్తూ, వారి మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేస్తూ కీలక పాత్రలను పోషిస్తున్నాయని చెప్పవచ్చును.

## 5.5 చదవదగిన గ్రంథాలు :


1. Charles. H. Cooley Social Organization, New York, 1920.
2. Robert. M. Maciver Society Rinehart, New York, 1937.
3. Kimball Young, Sociology; A Study of Sociology and Culture. American book company, New York, 1942.

4. William F. Ogburn and Meyer. F. Nimkoff, A hand book of Sociology Routledge and Kegan Paul, London, 1964.

5. William J. Goode Principles of Sociology, Mc Graw Hill book company, 1977.

6. Leonard Broom and Philip Selznick; Sociology : a text with adopted readings Harper, Canada.

7. Lawrence Ross, H: Perspectives on the Social Order : readings in Sociology McGraw Hill book Company, New York.

8. Harry M. Jhonson : Sociology ; A Systematic Introduction, Allied Publishers, New Delhi.

| | |
|---|---|
| Jaganatha Sharma, K | Sociology - An Introductio |
| Vijaya Krishna Naidu, R | (A Telugu Academy M.A., Text Book) |
| C. Lakshmanna | Sociology in India |
| A.M. Shah | Some reflections on Sociological research and Teaching in India (in Sociological Bulletin) |
| Oommen T.K and Partha N | Indian Sociology Reflections and Introspection |
| Dhanagare, D.N. | Themes and Perspectives in Indian Sociology |
| Srinivas, M.N | Sociology in India and its future (in Sociological Bulletion) |


## 5.6 ప్రశ్నలు :

1. సామాజిక సమూహంను నిర్వచింపుము ? దాని లక్షణాలను, రకాలను వివరింపుము ?
2. ప్రాథమిక మరియు గౌణ సమూహాల మధ్యవున్న బేధాలను వివరింపుము ?
3. ఆదర్శ సమూహాలు అంటే ఏమి?
4. ఈ క్రింది వాటి గురించి సంక్షిప్తంగా వ్రాయుము

   ఎ) జెమిని షాఫ్ట్ మరియు జెసెల్ షాఫ్ట్

   బి) అంతస్సమూహం మరియు బహిస్సమూహం

**Dr. V. Venkateswarlu**

## పాఠం - 6

# సముదాయము (COMMUNITY)

విషయ సూచిక


6.0. లక్ష్యాలు
6.1 పరిచయం
6.2 సముదాయము - నిర్వచనాలు
6.3 సముదాయ లక్షణాలు
6.4 సముదాయము మరియు సమాజముల మధ్యగల తేడాలు
6.5 సముదాయము మరియు సంఘము మధ్యగల భేదాలు
6.6 సముదాయము మరియు సంస్థ మధ్య తేడాలు
6.7 సముదాయ రకాలు
6.8 సారాంశం
6.9 చదవదగిన గ్రంథాలు
6.10 ప్రశ్నలు


## 6.0 లక్ష్యాలు

సమూదాయ అర్ధము, భావన, మరియు లక్షణాలను గురించి తెలుసు కోవడం

సముదాయ రకాలను గురించి అధ్యయనం చేయడం

సముదాయము యొక్క మౌళిక అంశములను అధ్యయనం చేయడం

ఈ పాఠ్య ముఖ్య లక్ష్యాలు.

## 6.1 పరిచయం :

సముదాయము అన్న మాటను సాదారణంగా వృత్తిపరమైన సమూహాలకు (ఉపాధ్యాయులు, డాక్టరు, కర్మాగార శ్రామికులు) కులానికి (వెనుకబడిన కులాలు, ఉన్నత కులాలు); వ్యవస్థలకు (విశ్వవాద్యాలయ సముదాయము); మతపరమైన సమూహాలకు (హిందూ సముదాయం, ముస్లిం సముదాయం, సిక్కు సముదాయం) మొదలగు వాటికి ఉపయోగిస్తుంటారు. అయితే సమాజ శాస్త్ర దృక్పథంలో సముదాయానికి ప్రత్యేక అర్ధం ఉంది.

ఉమ్మడి జీవితాన్ని గడుపుతూ, నిర్ణీతమైన ఆసక్తులతో కలసి నివశించే చిన్న లేదా పెద్ద సమూహాన్ని సముదాయం అంటారు. ఈ సముదాయ సభ్యులందరి మధ్య సామాజిక సంబంధాలు ఉంటాయి.

సముదాయము అనే పదం రెండు లాటిన్ పదాలైన 'Com' మరియు 'murnis' నుండి ఉద్భవించింది. ఆంగ్లంలో 'Com' అనగా కలసి అని మరియు 'murnis' అనగా సేవ చేయడం అని అర్థం. సముదాయము అనగా కలసి మెలసి పనిచేయుట మరియు సేవ చేయుట అని అర్థము.

నిర్దేశిత భౌగోళిక సరిహద్దుల మధ్య ఉన్న ప్రాంతంలో నివశిస్తూ, ఒకే సంస్కృతిని కలిగియుండి, పరస్పర ఆధారాలైన శ్రమ విభజనను సంతరించుకుని తామెల్లరూ ఆ ప్రత్యేక సమూహానికి చెందిన వారమనే భావనతో సమైక్యంగా జీవిస్తూ వ్యవస్థాయుతంగా చర్యలను జరుపుకుంటూ ఉండే ప్రజా సమూహాలను సముదాయాలుగా పేర్కొనవచ్చు.

## 6.2 సముదాయము - నిర్వచనాలు

సముదాయం గురించి సామాజిక శాస్త్రవేత్తలలో ఏకాభిప్రాయం లేదు. పలువురు సామాజిక శాస్త్రజ్ఞులు సముదాయము గురించి వేర్వేరుగా అభిప్రాయపడ్డారు. మెకైవర్, పేజ్ 'ఒక చిన్న లేదా పెద్ద సముదాయంలోని వ్యక్తులు ఒకే చోట ఏదో ఒక ప్రత్యేకమైన ఆసక్తిని మాత్రం కాక, సాధారణ జీవితంలోని అన్ని స్థితులను పాలుపంచుకొంటున్న సమూహాన్ని, సముదాయం" గా నిర్వచించారు.

ఫెర్డినాండ్ టోన్నిస్ ప్రకారం సముదాయంలో మానవ సంబంధాలు సఖ్యమైనవిగా ఉంటాయి. అవి సాధింపబడినవి కన్నా ఎక్కువగా ఆపాదింపబడినవే అయి ఉంటాయి. సముదాయ సభ్యులు స్థిరంగా ఉంటారు. ఏక జాతీయమైన సంస్కృతి ఉంటుంది. సభ్యుల్లో సంఘీభావం, ఐక్యత హెచ్చుగా ఉంటుంది. ప్రాంతీయమైన, సాంఘికమైన భావాలు ధృఢంగా ఉంటాయి. సముదాయం గురించిన భావనను లోతుగా అధ్యయనం చేసి, సముదాయాన్ని జెమిని షాఫ్ట్‌తో జెస్సెల్ షాఫ్ట్‌ని పోల్చిచూచిన వారిలో మొదటివాడు ఫెర్డినాండ్ టాన్నిస్.

వెబర్ సముదాయానికి సంబంధించి స్థలసామీప్యం అన్నది ఒక తప్పనిసరి నియమం కానక్కరలేదని, మనుషుల సామాన్య ఆసక్తులే అవసరమైన నియమం అని భావించారు.

బొగార్డస్ ప్రకారం " 'మనము' అన్న భావనను కలిగి యుండి, ఒక నిర్ణీతమైన ప్రదేశంలో నివసిస్తున్న సామాజిక సమూహాన్ని సముదాయం" అంటారు.

కింగ్స్లీ డేవిస్ "సాంఘిక జీవనంలోని అన్ని అంశాలను చుట్టివేయగల చిన్న ప్రాంతీయ సమూహం" ను సముదాయంగా వర్ణించాడు.

ఆర్నాల్డ్ గ్రీన్ "ఉమ్మడి జీవితాన్ని గడుపుతూ, చిన్న ప్రదేశంలో అవిచ్ఛిన్నంగా నివసిస్తూ ఉన్నటువంటి ప్రజా సమూహాన్ని సముదాయం' అని నిర్వచించాడు.

లూన్ బర్గ్ "ఉమ్మడి అంతర ఆధార పూరితమైన జీవితాన్ని గడుపుతూ ఒక నిర్ణీతమైనటువంటి ప్రదేశంలో నివసిస్తూ ఉండే మానవ ప్రజా సమూహాన్ని సముదాయం" గా నిర్వచించాడు.

మాన్ హైమ్ "ఉమ్మడి లక్ష్యాలకై పనిచేస్తూ కలసి మెలసి నివశించే ప్రజా సమూహాన్ని సముదాయం" గా వర్ణించాడు.

## 6.3 సముదాయ లక్షణాలు

సముదాయ లక్షణాలను క్రింది విధంగా పేర్కొనవచ్చును.

**1. నిర్ణీతమైన ప్రదేశం :**

ఒక సముదాయంలోని వ్యక్తులందరు ఒక నిర్ణీతమైన ప్రదేశాన్ని కలిగియుంటారు. వారందరు కలసి జీవించుట వలన వారిలో సమైక్యతా భావం పెంపొందుతుంది.

**2. ప్రజా సమూహం :**

సముదాయంను ప్రజా సమూహంగా చెప్పవచ్చును. వ్యక్తులు కలసి జీవించేటప్పుడు ఒకరి విషయాలలో మరొకరు పాలుపంచుకుంటూ ఐక్యతను ప్రకటించుకుంటారు.

**3. సముదాయ భావన :**

సముదాయ భావనను సముదాయం యొక్క ముఖ్యలక్షణముగా చెప్పవచ్చును. సముదాయంలోని సభ్యులలో తామందరూ ఒకే విధమైన జీవన రీతి కలిగి ఉన్నామన్న గుర్తింపు ఉన్నపుడు "మనము", "మనది" అన్న భావనకు దారి తీస్తుంది. అయితే నగర సముదాయంలో సముదాయ భావన లోపించిందని చెప్పవచ్చును. ఉదాహరణకు మహానగరాలలో నివశించే ఒక వ్యక్తికి తన ఇరుగు పొరుగు వారి గురించే తెలియక పోవడం.

**4. సాధర్మ్యం :**

సముదాయ సభ్యులు సాధారణంగా ఒకే భాషను, వైఖరి, భావాలు, మరియు ఒకే విధమైన లక్షణాలను కలిగి ఉంటారు. అందువల్ల సముదాయ సభ్యుల మధ్య సాదర్మత ఏర్పడుతుంది.

**5. శాశ్వతమైనది :**

సంఘం వలె సముదాయం ఒక నిర్ణీతమైనటువంటి లక్ష్యముతో ఏర్పాటు అవదు. సముదాయం ఒక నిర్ణీతమైనటువంటి ప్రదేశంలో శాశ్వతమైన జీవనాన్ని కలిగి ఉంటుంది. లక్ష్యాలను సాధించిన తరువాత కనుమరుగైతే సముదాయం మాత్రం నెలకొని ఉంటుంది.

**6. ప్రకృతి బద్ధమైనది :**

సముదాయము ఒక కమిటీ చేత గాని లేదా సమూహం చేత గాని లేదా ఒక చర్య చేతగాని సృష్టించబడినది కాదు. సముదాయము ప్రకృతి బద్ధంగా అభివృద్ధి చెందింది. సముదాయాలు వాటంతట అవే ప్రకృతిబద్ధంగా ఏర్పాటయినాయి.

**7. ప్రత్యేకమైన నామకరణం**

సమాజానికి ఒక ప్రత్యేక నామకరణం ఉండదు. అయితే సముదాయానికి ఒక ప్రత్యేక నామకరణం ఉంటుంది. దానిని ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క విధంగా భావించడం జరుగుతుంది. ఉదాహరణకు భాషా ప్రాతిపదిక మీద ఆంధ్రప్రదేశ్‌లో నివశించే ప్రజలను 'ఆంధ్రాస్' అని తమిళనాడులో నివసించే వారిని 'తమిలయన్లు' అని పిలుస్తారు.

**8. ఉమ్మడి జీవితం**

సముదాయంలోని సభ్యులు ఒకే విధమైనటు వంటి జీవనాన్ని గడుపుతారు. వ్యక్తుల జీవన విధానంలో అంతగా మార్పు ఉండదు. ఆహారపు అలవాట్లు, బట్టలు ధరించడం, భాష మొదలగునవి అన్నీ కూడా ఒకే విధంగా ఉంటాయి. సభ్యులందరు ఒక నిర్ణీతమైనటువంటి ప్రదేశంలో నివశించుట వలన ఉద్వేగపూరితమైన మరియు సాంస్కృతిక ఐక్యతను కలిగి ఉంటారు.

## 6.4 సముదాయము మరియు సమాజముల మధ్యగల తేడాలు

| సముదాయము | సమాజము |
|---|---|
| 1. సముదాయము వ్యక్తుల సమూహము | 1. సమాజం సామాజిక సంబంధాల అల్లిక |
| 2. మూర్తమైనది (concrete) | 2. అమూర్తమైనది (abstract) |

| | |
|---|---|
| 3. ఒక నిర్ణీతమైన ప్రదేశం ముఖ్యము | 3. ఒక నిర్ణీతమైన ప్రదేశం అవసరం లేదు |
| 4. ఒక సముదాయంలో ఒకటి కన్నా ఎక్కువ సమాజాలు ఉండవు | 4. ఒక సమాజంలో అనేక సముదాయాలు ఉంటాయి. |
| 5. సముదాయ భావన ముఖ్యమైన లక్షణము | 5. సమాజానికి సముదాయ భావన అంతగా అవసరం లేదు |
| 6. ఉమ్మడి లక్ష్యాలు తక్కువగా సమన్వయ పరచబడతాయి. | 6. ఉమ్మడి లక్ష్యాలు సమన్వయ పరచబడవు |
| 7. ఉమ్మడి లక్ష్యాలు, ఒడంబడిక అవసరం | 7. ఉమ్మడి లక్ష్యాలు మరియు ఒడంబడిక అవసరం లేదు |

సంఘం (Association) సముదాయం కాదు. అయితే దానిని సముదాయంలోని ఒక సమూహంగా పేర్కొనవచ్చును. ఇప్పుడు సముదాయానికి మరియు సంఘానికి మధ్య గల భేదాలను క్రింది విధంగా పరిశీలిద్దాము.

## 6.5 సముదాయము మరియు సంఘం మధ్యగల భేధాలు :

| సముదాయం | సంఘం |
|---|---|
| 1. ప్రకృతి బద్ధంగా అభివృద్ధి చెందింది. | 1. కృత్రిమంగా సృష్టించబడినది. |
| 2. ఒక ప్రత్యేకమైన లక్ష్యం ఉండదు. | 2. ఒక ప్రత్యేక లక్ష్యం ఉంటుంది. |
| 3. మానవ మూర్తి మత్వాభివృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుంది. | 3. మానవ మూర్తిమత్వాభివృద్ధికి తక్కువ అవకాశం ఉంటుంది. |
| 4. సభ్యత్వానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. | 4. సభ్యత్వానికి తక్కువ ప్రాధాన్యత ఉంటుంది. |
| 5. సభ్యత్వం నిర్బంధమైనది. | 5. సభ్యత్వం స్వచ్ఛందమైనది. |
| 6. సముదాయ భావన ముఖ్యమైనది. | 6. సముదాయ భావన ముఖ్యం కాదు. |
| 7. ఆచారాలు, సాంప్రదాయాల ద్వారా పనిచేస్తుంది. | 7. చట్టాలు, నియమాల ద్వారా పని చేస్తుంది. |

## 6.6 సముదాయము మరియు సంస్థ మధ్య తేడాలు :

మానవ సమాజంలో సామాజిక సంస్థలు విశిష్టతను కలిగి ఉన్నాయి. జంతు సమాజాలలో లేని కొన్ని వ్యవస్థలు మానవ సమాజంలో మాత్రమే ఉన్నాయి. "సామూహిక కార్యక్రమాలను అమలు చేయడానికి ఏర్పడిన పద్ధతులను లేదా విధానాలను సంస్థలని "మెకైవర్ నిర్వచించినాడు. సముదాయానికి మరియు సంస్థకు మధ్యగల భేదాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చును.

| సముదాయము | సంస్థ |
|---|---|
| 1. సముదాయము ఒక మానవ సమూహం. | 1. సంస్థను ఒక వ్యవస్థీకృతమైన నియయాలు, చట్టాలు, సాంప్రదాయాలు మరియు నిబంధనలుగా చెప్పవచ్చును. |
| 2. మూర్తమైనది | 2. అమూర్తమైనది |
| 3. వ్యక్తులు సముదాయ సభ్యులుగా ఉంటారు | 3. వ్యక్తులు సంస్థల సభ్యులు కాదు. |
| 4. సామాజిక జీవితాన్ని మొత్తముగా పరిగణిస్తుంది | 4. జీవితం యొక్క ప్రత్యేక అంశమును గురించి పరిగణిస్తుంది |
| 5. పరస్పర సంబంధాల మీద ఆధారపడి ఉంటుంది | 5. మానవుల ఉమ్మడి చర్యల మీద ఆధారపడి ఉంటుంది |
| 6. సముదాయం దానంతటదే అభివృద్ధి చెందుతుంది | 6. సంస్థ సముదాయంలో ఆవిర్భవిస్తుంది |

| | |
|---|---|
| 7. ఒక నిర్ణీతమైన ప్రదేశంలో సముదాయ భావనతో నివశిస్తున్న ప్రజాసమూహం | 7. ప్రత్యేక అవసరాలను తీర్చడానికి ఏర్పడిన సమాజం యొక్క ఒక నిర్మితి |

## 6.7 సముదాయ రకాలు

మానవ సముదాయాలను ఈ క్రింది పేర్కొనిన నాలుగు అంశాలను ఆధారంగా చేసుకొని వివిధ రకాలుగా విభజింప వచ్చును.

1. జనసాంద్రత, పరిమాణము

2. జన సంఖ్య తక్కువ ఉన్న ప్రాంతాలలో జనాభా మరియు సంపన్న విస్తరణ

3. మొత్తం సమాజంలో సముదాయం యొక్క ప్రత్యేకమైన ప్రకార్యాలు. మరియు

4. వ్యవస్థ రకం (సామాజిక, ఆర్థిక, రాజకీయ మరియు మతపరమైన వ్యవస్థ) సముదాయమును క్రింది విధంగా విభజించవచ్చును.

a) గిరిజన సముదాయము

b) గ్రామీణ సముదాయము మరియు

c) పట్టణ సముదాయము

**6.7.1 గిరిజన సముదాయము :** మొదట సమాజములో గిరిజన సముదాయం ఆవిర్భవించి తరువాత కాలాను గుణంగా గ్రామీణ సముదాయము మరియు పట్టణ సముదాయము అభివృద్ధి చెందినాయి.

భారత దేశపరంగా గిరిజన సమూహాలంటే కేంద్రం చేత, రాష్ట్రం చేత గుర్తించబడి 1950 వ సంవత్సరంలోని షెడ్యూల్డు తరగతులకు సంబంధించిన అధ్యక్షుని ఆదేశం ప్రకారం, అందులో చేర్చుకోబడిన కొన్ని సమూహాలు గిరిజన సముదాయం అనగా ఉమ్మడి నాయం కలిగి ఉండి, ఒక నిర్ణీతమైన భూ భాగంలో నివశిస్తూ ఒకే భాష మాట్లాడుతూ, వివాహానికి, వృత్తికి సంబంధించిన ఆంక్షలను కలిగినటువంటి కుటుంబాల సమూహము. డి.ఎన్. మజుందార్ ప్రకారం "గిరిజన తెగ ప్రాదేశికమైన సంబంధం కలిగిన ఒక సామాజిక సమూహం. ఇది అంతర్వివాహ పద్ధతిని కలిగి ఉంటుంది. ఏ కార్యంలోనూ ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉండదు. వంశపారం పర్యంగా గాని మరోవిధంగా గాని, గిరిజన అధికారుల చేతగాని పాలింపబడుతుంది. ఒకే భాషను లేదా మాండలికాన్ని కలిగి ఉంటుంది. కాని, కుల స్వరూపంలో గల సాధారణమైన చెడు లక్షణాలను కలిగి ఉండదు. గిరిజన సాంప్రదాయాలను, నమ్మకాలను, ఆచారాలను పాటిస్తుంది. తమవి కాని పరాయి భావాలను తమ స్వభావం లోనివిగా స్వీకరించే విషయంలో మాత్రం నిక్కచ్చిగా ఉంటుంది. జాతి భేదాలకి సంబంధించినంత వరకు ఏక జాతీయతను గురించి, ప్రాదేశిక వ్యవస్థ గురించిన స్పృహను కలిగి ఉంటుంది".

భారతదేశంలో నివశిస్తున్న కొన్ని గిరిజన సముదాయాలు: తోడా బడగా, ఇరులా, ఎరుకల, యానాది (దక్షిణ ఇండియా) కమర్, భిల్లులు, గోండులు (మధ్య ఇండియా), నాగ, కుకి, గారో మరియు ఖాసి (ఉత్తర మరియు ఈశాన్య భారతదేశము)

### గిరిజన సముదాయ లక్షణాలు

**1. అల్పపరిమాణం :**

సంపూర్ణ పరిమాణం దృష్ట్యా భారతదేశంలో గిరిజన సముదాయాలు ఒక దానితో ఒకటి విభేదిస్తాయి. అల్పపరిమాణానికి కేవలం ఇరవై ఐదు మంది సభ్యులు మాత్రమే ఉన్న అండమానీయులు అధిక పరిమాణం మిలియన్ల సభ్యులు గల మధ్య భారతదేశంలోని గోండ్లను చెప్పవచ్చును.

**2. ప్రాదేశిక సంబంధం, భౌగోళిక ఏకాకిత్వం :**

గిరిజన సముదాయాల గమనశీలత తక్కువగా ఉంటుంది. బయటి ప్రపంచంతో వారి సంబంధం పరిమితంగా ఉంటుంది. వారు ప్రపంచంతో సంబంధం లేకుండా ఏకాకిత్వంలో కొనసాగుతూ ఉంటారు.

**3. ఏకజాతీయత**

గిరిజన సముదాయాలు భాష, మతం, సంస్కృతి మరియు ఆర్థిక వ్యవస్థల దృష్ట్యా ఎక్కువ జాతీయతను కలిగి ఉంటారు.

**4. సామాజిక వ్యవస్థ**

గిరిజన సామాజిక వ్యవస్థ తెగ ఏక జాతీయ సంతతి. అయితే అన్ని తెగలు ఆరాధనా ప్రతీకను కలిగి ఉంటాయి. ఆ ప్రతీకలు ఒక ప్రత్యేకమైన మృగ జాతికో, వృక్షజాతికో లేదా ప్రకృతి సంబంధమైన వాటికో సంబంధించి ఉంటాయి. గిరిజన జాతి ఎప్పుడూ అంతర్వివాహ పద్ధతినే కలిగి ఉంటుంది. వ్యక్తులు ఆపాదిత అంతస్తును కలిగి ఉంటారు

**5. రాజకీయ వ్యవస్థ :**

గిరిజన సముదాయాలలో ఒక ప్రత్యేకమైన రాజకీయ వ్యవస్థ ఉంటుంది. వారికి కూడా పంచాయితీ వ్యవస్థలు, నాయకులు మరియు ఒక పెద్ద ఉండి సభ్యులందరిని నియంత్రిస్తూ ఉంటారు.

**6.7.2 గ్రామీణ సముదాయం :** గ్రామీణ సముదాయమును "చిన్నదైన, తక్కువ జనసాంద్రత కలిగిన, సామాజిక, ఆర్థిక భాషా సంస్కృతుల మధ్య ఎక్కువ ఏక జాతీయత ఉన్న మానవ స్థిర నివాస స్థానం. పట్టణ సముదాయాల కన్నా ఆటు గిరిజన సముదాయాల కన్నా భిన్నమైన స్వరూపం కలిగి ఉంటుంది".

గ్రామీణ సముదాయాభివృద్ధికి అనేక కారకాలు దోహదం చేశాయని చెప్పవచ్చు.

## గ్రామీణ సముదాయాభివృద్ధికి దోహదం చేసే కారకాలు

**1. టోపో గ్రాఫికల్ కారకాలు :**

టోపో గ్రాఫికల్ కారకాలైన భూమి, నీరు మరియు వాతావరణం కారణంగా కుటుంబాలు వలసపోయి ఒక నిర్ణీతమైన ప్రాంతంలో నివాసముంటూ గ్రామీణ సముదాయాభివృద్ధికి దోహదం చేస్తున్నాయి.

a) **భూమి :** సారవంతమైన భూమి వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతుంది. తద్వారా సముదాయాలు ఆవిర్భవిస్తాయి. సారవంతమైన భూమి లేని చోట సాధారణంగా ప్రజలు నివాసముండక సముదాయాలు ఆవిర్భవించవు. సారవంతమైన భూమి ఉన్న చోట అనేక గ్రామాలు రూపొందుతాయి.

b) **నీరు :** గ్రామీణ సముదాయాల అభివృద్ధికి నీటి వసతి కూడా చాలా అవసరం. నీరు వ్యక్తుల యొక్క అవసరాలను (త్రాగుట, స్నానం చేయుట, శుభ్రపరచుట) తీర్చడమే గాక భూమిని సాగుచేయడానికి కూడా తోడ్పడుతుంది. భారత దేశంలో చాలా గ్రామాలు నదీ తీర ప్రాంతాలలోనే ఏర్పడుట వలన అక్కడ వ్యవసాయం బాగా అభివృద్ధి చెందినది అని చెప్పవచ్చు.

c) **వాతావరణం :** గ్రామీణ సముదాయాభివృద్ధికి దోహదం చేసే కారకాలలో వాతావరణం కూడా ప్రధానమైనది. వాతావరణం వ్యక్తి యొక్క ఆరోగ్యాన్ని మరియు వ్యవసాయాన్ని బాగా ప్రభావితం చేస్తుంది. అతివృష్టి, అనావృష్టికరమైన పరిస్థితులు వాతావరణంలో నెలకొన్న చోట మనిషి ప్రశాంతంగా జీవించలేడు.

**2. ఆర్థిక కారకాలు :**

వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ మరియు కుటీర పరిశ్రమల అభివృద్ధిని గ్రామీణ సముదాయాల అభివృద్ధికి దోహదం చేసే ఆర్థిక కారకాలలో ముఖ్యమైనదిగా చెప్పవచ్చును.

a. **వ్యవసాయం :** గ్రామీణ సముదాయాభివృద్ధి పూర్తిగా ఆ ప్రాంత వ్యవసాయాభివృద్ధి మీద ఆధారపడి ఉంటుంది. ఒక ప్రాంతంలో ఉత్పత్తి రాబడి ఎక్కువగా ఉంటే అక్కడ గ్రామీణ సముదాయాలు బాగా ఫలవంతంగా ఉంటాయి. సాంకేతికాభివృద్ధిని ఉపయోగించిన ప్రాంతాలలో గ్రామీణ సముదాయాలు బాగా అభివృద్ధి చెందుతాయి. కొండ ప్రాంతాలలోను మరియు సారవంతమైన భూములు లేని చోట పేదరికం తాండవిస్తుందని చెప్పవచ్చు.

b. **గ్రామీణ ఆర్థిక వ్యవస్థ :** గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరొక ప్రధానమైన ఆర్థిక కారకం. ఉత్పత్తిని ఎక్కువ సాధించాలంటే రైతు నాణ్యమైన విత్తనాలను, మంచి ఎరువులను , భూమిని లోతుగా దున్నించడం చేయవలసి ఉంటుంది. రైతుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా సహకార బ్యాంకులను, సహకార విత్తన నిల్వలను, సహకార గిడ్డంగులను ప్రభుత్వం ఏర్పాటుచేసి రైతులకు చేయూత నిస్తుంది. గ్రామీణ సముదాయంలో చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి వ్యవస్థీకృతమైన ఆర్థిక వ్యవస్థ అవసరమవుతుంది. చిన్న తరహా పరిశ్రమలకు అవసరమైన సామాగ్రిని మరియు ముడి సరుకులను కొనుగోలు చేయడానికి మరియు ఉత్పత్తిని విక్రయించడానికి సరియైన వసతులు ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంటుంది.

c. **కుటీర పరిశ్రమలు :** గ్రామీణ సముదాయాభివృద్ధిలో కుటీర పరిశ్రమలు ప్రధాన పాత్రను వహిస్తాయి. భూమి లేని వ్యక్తులకు కుటీర పరిశ్రమలు ఉపాధిని కల్పిస్తాయి. కుటీర పరిశ్రమల ద్వారానే బొమ్మలు, బుట్టలు, బెల్లం మొదలగు వస్తువులు తయారు చేయడం ద్వారా పేదవారు కూడా ఉపాధిని పొందుతున్నారు.

**3. సాంఘిక కారకాలు**

గ్రామీణ సముదాయాల అభివృద్ధిలో సాంఘిక కారకాలైన ప్రశాంతత, సహకారం, ప్రజ్ఞ మరియు రక్షణ ప్రధాన పాత్ర వహిస్తాయి.

a. **ప్రశాంతత :** గ్రామీణ ప్రాంతాలు ఆర్థికంగా మరియు ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందాలంటే అక్కడ అంతర్ మరియు బాహ్యపరమైన ప్రశాంతత ఉండవలసినంత అవసరం ఎంతైనా ఉంది.

b. **సహకారం :** గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తులు ఒకరినొకరు సహకరించు కోవడం ద్వారా ప్రాంతాలు బాగా అభివృద్ధి చెందుతాయి.

c. **ప్రజ్ఞ మరియు శ్రమ :** ప్రజ్ఞ మరియు శ్రమ లేకుండా ఏ వ్యక్తి కూడా వ్యవసాయ పరమైన సమస్యలను ఎదుర్కొన లేడు. అధికముగా శ్రమించుట ద్వారా మరియు ప్రజ్ఞ ద్వారా సాంకేతిక ప్రగతిని సాధిస్తూ మరియు దానిని వ్యవసాయరంగంలో అమలు చేస్తూ తద్వారా అధిక లాభాలను గడించవచ్చు. ఈ రెండు లక్షణాల ద్వారానే పాశ్చాత్య దేశాలలోని అనేక గ్రామాలు అభివృద్ధి చెందాయని చెప్పవచ్చు.

**4. ఆవరణాత్మక కారకాలు**

స్టీనర్ ప్రకారం గ్రామీణ సముదాయాభివృద్ధికి ఒక ప్రాంతం యొక్క ఆవరణాత్మక పరిస్థితులు ముఖ్యమైనవి రవాణా సౌకర్యాలు, పరిశ్రమలు, భూమి ఉపరితలం మొదలగునవి సముదాయ సామాజిక వ్యవస్థను ప్రభావితం చేస్తాయి.

గ్రామీణ సముదాయమును ప్రభావితం చేసే ఆవరణాత్మక మౌలిక అంశాలను క్రింది విధంగా పేర్కొనవచ్చును.

a. **జనాభా :** గ్రామీణ ప్రాంతాలలోని సామాజిక జీవితాన్ని ప్రభావితం చేసే అంశాలలో జనాభా ముఖ్యమైనదని చెప్పవచ్చును. జనాభా పెరిగే కొలది గ్రామాలు పట్టణాలు గాను, పట్టణాలు నగరాలుగాను రూపొందుతాయి. ఈ విధంగా గ్రామీణ ప్రాంతాలు పట్టణాలుగా,

నగరాలుగా మారేటప్పుడు వ్యవస్థాపనా సౌకర్యాలు కూడా బాగా అభివృద్ధి చెందుతాయి. అక్కడ విభిన్నమైన సంస్కృతులు, కులాలు మరియు మతాల ప్రజలు ఉండుట వలన అది విభిన్న సామాజిక ప్రక్రియలకు దారితీస్తుందని చెప్పవచ్చును.

b. **వృత్తి :** వృత్తికూడా గ్రామీణ జీవనాన్ని ప్రభావితం చేస్తుంది. గ్రామాలలో వ్యక్తుల యొక్క విభిన్న సామాజిక మరియు ఆర్థిక అంతస్తులు వారి యొక్క వృత్తిని బట్టే ఆధారపడతాయి.

c. **పట్టణము నుండి దూరం :** గ్రామీణ ప్రాంతంలోని వ్యక్తుల యొక్క జీవన విధానం ఆ గ్రామం పట్టణం నుండి ఎంత దూరంలో ఉన్నది అన్న అంశం మీద కూడా ఆధారపడి ఉంటుంది. పట్టణం నుండి ఎక్కువ దూరం ఉన్నటువంటి గ్రామాలు బట్టలు, ఫర్నిచరు, కాస్మోటిక్స్ మొదలగు వసతులు లేక అసౌకర్యానికి గురవుతాయి. అటువంటి గ్రామీణ జీవనం పురాతన మత ప్రభావానికి లోబడి ఉంటుంది. అయితే పట్టణాలకు దగ్గరున్నటువంటి గ్రామాలు అన్ని మౌలిక వసతులు కలిగి సౌకర్యవంతంగా ఉంటాయి. పట్టణ ప్రభావం గ్రామాలపై పడడం వలన గ్రామాలు వ్యాపారపూర్వకంగా, ప్రగతిపూర్వకంగా పయనిస్తాయి. హేతువాద దృక్పధం పెంపొందుతుంది.

d. **సామాజిక వ్యవస్థాపన :** గ్రామీణ సముదాయాన్ని ప్రభావితం చేసే అంశాలలో సామాజిక వ్యవస్థను ప్రధానమైన అంశంగా చెప్పవచ్చును. గ్రామాలలో సామాజిక వ్యవస్థ కులవ్యవస్థ మీద ఆధారపడి ఉంటుంది. అయితే ఇది గిరిజన వ్యక్తుల ఉమ్మడి కుటుంబాలలోని సామాజిక వ్యవస్థకు భిన్నంగా ఉంటుంది.

గ్రామాలలో వృత్తి, అంతస్తు, ఆర్థిక పరిస్థితులు మరియు జీవన ప్రమాణ స్థాయి అన్నీ కూడా కుల వ్యవస్థను బట్టే ఉంటాయి. వ్యక్తుల మధ్య ఉన్నటువంటి సంబంధాలు కూడా కుల వ్యవస్థను బట్టే ఉంటాయి.

e. **భౌగోళిక ప్రదేశం :** గ్రామంలోని భౌగోళిక ప్రదేశం అక్కడ నివశించే వ్యక్తుల యొక్క సామాజిక జీవనాన్ని ప్రభావితం చేస్తుంది. అడవులు, పర్వతాలు, మైదానాలు, ఎడారులు లేదా పోలార్ ప్రాంతాలలో ఉన్నటువంటి గ్రామాలలోని సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, మతపరమైన మరియు రాజకీయ జీవన విధానంలో అనేక తేడాలు ఉంటాయి. ఇవే గాకుండా వ్యక్తుల యొక్క అలవాట్లు, వృత్తులు, ఆహారపు అలవాట్లు, బట్టలు ధరించడం మొదలైన విషయాలలో కూడా భిన్నత్వం ఉంటుంది. మైదాన ప్రాంతాలలో ఉన్న గ్రామాలలోని వ్యక్తులు ఎక్కువగా వ్యవస్థీకృతం గానూ, మరియు ప్రగతి పూర్వకంగానూ ఉంటారు. అయితే అడవులు మరియు పర్వత ప్రాంతాలలోని గ్రామాలలోని వ్యక్తులు ఎక్కువగా మూఢ నమ్మకాలతోను, పేదరికంతోను మగ్గుతూ ఉంటారు. ఈ విధంగా ఆవరణాత్మక పరిస్థితులు ఒకే విధంగా ఉండక గ్రామీణ సముదాయాల సామాజిక జీవనాన్ని ప్రభావితం చేస్తాయని చెప్పవచ్చును.

**6.7.3 నగర సముదాయం :** దేవుడు గ్రామాన్ని సృష్టిస్తే, మనిషి నగరాన్ని నిర్మించాడన్న సూక్తి అన్ని చోట్లా వినబడుతుంది. ప్రస్తుతం భారత దేశంలో **75%** ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తూ ఉంటే కేవలం **25%** నగరాలలో నివసిస్తున్నారు. మిగులు ఆహార పదార్థాల మరియు ముడిసరుకుల లభ్యం, తక్కువ ధరతో రవాణాసౌకర్యాలు మరియు కమ్యూనికేషన్‌ల సౌకర్యం, వర్తక వ్యాపారాలు, పారిశ్రామిక విప్లవం, రాజకీయ, మిలటరీ ప్రకార్యాలు, ఆరోగ్య విద్యకు సంబంధించి వృత్తిపరమైన సేవ మొదలగు అంశాలు ఆధునిక నగర సముదాయాలను ఎంతో ప్రభావితం చేస్తున్నాయని చెప్పవచ్చును.

పురాతన యుగంలో, షుమారు **4000 B.C** లోనే నగరాలైన నైలు, టైగ్రిస్, యుఫ్రేటస్ మరియు ఇండస్ ఆవిర్భవించినాయి. మధ్య యుగంలో సాంకేతికాభివృద్ధి ఖనిజాలు, చేతి వృత్తులు, రచనలు మరియు ప్రింటింగులను ఉపయోగించుట ద్వారా నగరాలు అభివృద్ధి పడడానికి తోడ్పడినాయి. ఆధునిక యుగంలో పారిశ్రామిక విప్లవం ఫలితంగా నగరాలు ఆవిర్భవించాయని చెప్పవచ్చును. అధికోత్పత్తిని సాధించుట ద్వారా నగర మార్కెట్ వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది. ఆధునిక విద్య, టెలిఫోన్, రేడియో, విద్యుత్ రైలు, విమానం, కంప్యూటరు, ఆటోమోబైల్, ప్రెస్ మొదలగునవి నగర సముదాయాలను బాగా ప్రభావితం చేశాయి. ఈ విధమైనటువంటి నగర

సముదాయాలకు ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసు, కాన్పూర్, అహ్మదాబాద్, హైద్రాబాద్, బెంగుళూరు, త్రివేంద్రం మొదలైన నగరాలను ముఖ్య నగరాలుగా చెప్పవచ్చును.

**నగర సముదాయం యొక్క ప్రధాన లక్షణాలు :**

1. జనసాంద్రత చదరపు మైలుకి 1000 లేదా ఒక చదరపు కిలో మీటరుకి 400 తగ్గకుండా ఉండాలి.
2. మంచి రవాణా సౌకర్యాలు.
3. 5000 మరియు అంతకన్నా ఎక్కువ జనాభా ఉన్నటు వంటి సముదాయం.
4. సౌర, అణు, విద్యుత్, శక్తి మొదలగు వాటిని ఉపయోగించుట
5. సమాచార వ్యాప్తి కేంద్రాలు ఉండుట
6. మూడొంతుల మంది సముదాయ సభ్యులు వ్యవసాయేతర వృత్తులపై ఆధారపడుట
7. వ్యక్తులు ఎక్కువగా ఒక చోటు నుంచి మరొక చోటుకు తరలి పోవడం
8. దూరపు సంబంధాలు
9. వైధర్మ్యం
10. అవైయుక్తిక సామాజిక సంబంధాలు
11. సంకీర్ణమైన సామాజిక జీవనం

నగరాల అభివృద్ధికి ఈ క్రింద పేర్కొన్న అంశాలను కూడా ముఖ్యమైన కారణాలుగా చెప్పవచ్చును.

1. పవిత్ర స్థలాలు 2. అనుకూల వాతావరణం 3. రవాణా మరియు కమ్యూనికేషన్ సౌకర్యాలు 4. వ్యవసాయ పరమైన వసతులు 5. కంటోన్ మెంట్లు 6. మూలధన స్థాయి. 7. సాంస్కృతిక కేంద్రాలు 8. విద్యా కేంద్రాలు 9. కళా కేంద్రాలు 10. వాణిజ్య కేంద్రాలు.

నగరాల అభివృద్ధికి ఈ క్రింద పేర్కొనబడిన కారకాలు ఎంతో దోహదం చేశాయని చెప్పవచ్చును.

**1. పారిశ్రామిక విప్లవం**

పారిశ్రామిక విప్లవం ఫలితంగా పరిశ్రమలకు దగ్గరలో పెద్ద మార్కెట్‌లు, నివాసాలు మరియు షాపింగ్ కాంప్లెక్సులు అభివృధ్ధి చెందుతాయి.

**2. పరిసరాల కారకం**

పరిశ్రమల సాంకేతిక సంపత్తి వలన పరిసరాలు నగరాలభివృద్ధిలో తమ పాత్రను తగ్గించుకున్నాయి. కృత్రిమ వర్షాలను సృష్టించటం, A.C బిల్డింగ్‌లు, మరియు రవాణాసౌకర్యాల వలన ప్రజలు ఒక చోటనుండి అన్ని సదుపాయాలున్న మరొక చోటకు తరలిపోతున్నారు. అన్నీ సౌకర్యాలున్న చోట ప్రజలు కేంద్రీకృతమవుతున్నారు. తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతున్నాయి. ఉదా: గల్ఫ్‌దేశాలలో వాతావరణం చాలా వేడిగా వున్నప్పటికీ వారి బిల్డింగ్‌లలో A.C వుండుట వలన సౌకర్యవంతంగా గడుపుతున్నారు.

కొన్ని ప్రాంతాలలో ప్రకృతి పరమైన పరిసరాల కారణంగా పరిశ్రమలు మరియు నగరాలు అక్కడా అభివృద్ధి చెందుతున్నాయి.

1. ఎయిర్ క్రాఫ్ట్ మాన్యు ఫాక్షరింగ్ ఇండస్ట్రీ-బెంగుళూరు

2. ది సన్‌షైన్ - ఫ్లోరిడా, అమెరికా

3. టెక్స్‌టైల్ ఇండస్ట్రీ - అహ్మదాబాద్. ఈ విధంగా వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వున్న చోట పరిశ్రమలు అభివృద్ధి చెంది కాలక్రమేణా ఆ ప్రాంతాలు నగరాలుగా అభివృద్ధి చెందినాయి.

**3. సాంకేతిక పరమైన కారకాలు**

సాంకేతికమైన ప్రగతి ఫలితంగా రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలు, మ్యాన్యుఫ్యాక్చరింగు మొగలగువవి అభివృద్ధి చెందుట వలన నగరాలు అభివృద్ధి చెందినాయి.

**4. వ్యవసాయక విప్లవం :**

వ్యవసాయ రంగంలో యాంత్రీకరణను ప్రవేశపెట్టుట వలన ట్రాక్టర్‌లనుపయోగించుట, విత్తనాలు చల్లె మిషన్ ఉపయోగించుట, భూమిని దున్నుటకు మిషన్‌ను ఉపయోగించుట, మొదలగు పనులు చేయుటకు తక్కువ శ్రామికులు అవసరం అవుతారు. అనగా గ్రామాలలో నివశించేవారు నిరుద్యోగులుగా మారతారు. వారు తక్కువ వేతనాలకే పనిచేస్తారు. వీరిని ఉపయోగించుకుంటానికి పెట్టుబడి దారులు మరిన్ని పరిశ్రమలు స్థాపిస్తారు.

**5. రవాణా సౌకర్యాలలో పెరుగుదల :**

నగరాల అభివృద్ధిలో రవాణా సాధనాలు ప్రధాన పాత్రను వహిస్తాయి. రైలు, బస్, లారీ, విమానం, మొదలగున సౌకర్యాలు లేకుండా ఏ ప్రాంతాలు కూడా వ్యాపార కేంద్రాలుగా అవ్వవు.

గతంలో ఎద్దుల బండిని రవాణా సాధనంగా ఉపయోగించే రోజులలో అది అధిక ఖర్చు మరియు అధిక కాలం వృధా అయ్యేది. ఇప్పుడు కాలం చాలా ఆదా అవుతుంది. వ్యాపార కేంద్రాలున్న చోట మహానగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి. ఉదా: బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు మొదలగునవి.

**6. ప్రసార సాధనాల అభివృద్ధి :**

ప్రసార సాధనాల అభివృద్ధి ఎంతో దూరంలో నున్న వ్యక్తులను కూడా చేరువ చేస్తుంది. వీటి ద్వారా వర్తక వ్యాపారాలు అభివృద్ధి చెంది తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతాయి.

**7. విద్యాపరమైన కారకం :**

విద్యా కేంద్రాలున్న చోట పట్టణ ప్రాంతాలు పెరుగుతాయి. అక్కడ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలుసుకుంటారు. వీరి అవసరాలు తీర్చుటకు హోటళ్ళు, రెస్టారెంట్లు, సినిమాహాళ్ళు మొదలగునవి ఆవిర్భవిస్తాయి. ఆ ప్రాంతాలే కాలాను గుణంగా నగరాలుగా రూపొందుతాయి.

**8. జనాభా పెరుగుదల**

నగరాలు అభివృద్ధి చెందటంలో జనాభా పెరుగుదల కూడా ఒక ముఖ్యమైన కారకం. పెరిగే జనాబా అవసరాలు తీర్చుటకు హోటళ్ళు, మార్కెట్, సినిమాహాలు మొదలగునవి ఆవిర్భవిస్తాయి. తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతాయి.

**9. మునిసిపల్ సౌకర్యాలు మరియు వినోద సౌకర్యాలు :**

విద్యా వసతులు, శిక్షణా కేంద్రాలు, ఆరోగ్య వసతులు, రెస్టారెంట్లు, సినిమా హాళ్ళు మొదలగు సౌకర్యాలున్న చోట ప్రజలు ఎక్కువగా కేంద్రికృతమై ఉంటారు. తద్వారా నగరాలు కూడా అభివృద్ధి చెందుతాయి.

**10. రాజకీయ కారకాలు :**

పరిపాలనా పరమైన విధానాలు, నిర్ణయాలు కూడా నగరాలు అభివృద్ధికి దారితీస్తాయి. విశాఖ పట్టణంలో, తమిళనాడు సేలంలో, కర్నాటక హాస్పేటలో స్టీల్‌సిటీ, ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకోవటంతో ఆ ప్రాంతాలు నగరాలుగా అభివృద్ధి చెందినాయి.

**11. వర్తకం, వాణిజ్యం :**

పారిశ్రామికీకరణ ఫలితంగా అనేక వస్తూత్పత్తి జరుగుతుంది. ఈ ఉత్పత్తిని విక్రయించటానికి మార్కెటులు నెలకొంటాయి. తద్వారా నగరాభివృద్ధి జరుగుతుంది.

**12. రక్షణ :**

నగరాలభివృద్ధిలో రక్షణ వున్న ప్రాంతాలలోనే పెట్టుబడి దారులు పరిశ్రమలు, వ్యాపారాలు నెలకొల్పటానికి ముందుకు వస్తారు. తరచూ వాణిజ్యపరమైన వివాదాలు జరిగే ప్రాంతాలలో నగరాలు అభివృద్ధి చెందవు. రక్షణ కరువు అవ్వటంతో కలకత్తా నుండి హైదరాబాద్‌కు కొన్ని పరిశ్రమలు తరలి వచ్చాయి. హైదరాబాద్ ప్రజలు కొంత మంది తమ ఆస్తులను అక్కడే అమ్మి విజయవాడ మరియు విశాఖ పట్టణంలో వ్యాపారస్తులుగా మారటం కేవలం రక్షణకు సంబంధించే జరుగుతుంది. టూరిస్టులను ఆకర్షించే ప్రాంతాలు కూడా అధిక జనాబాతో నిండి వుంటాయి. ఉదా: కాశ్మీర్‌లో దాల్ సరస్సు, ఊటీ, డార్జిలింగ్, సిమ్లా, నైనిటాల్, నీలగిరి, కొడైకెనాల్ మొదలైన స్థలాలు టూరిస్టులను ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ సౌకర్యాలు మెరుగుపడుట తద్వారా నగరాలు అభివృద్ధి చెందుతున్నాయి.

## 6.8 సారాంశం :

ప్రజలు ఒకరికొకరు సహాయ సహకారాలందుకునే ఉద్దేశంతో వారందరు కలసి ఏర్పాటైన వ్యవస్థనే సముదాయం అంటారు. వారందరిలోను 'మనము' అన్న భావన ఉంటుంది. ఈ సముదాయ సభ్యులందరు ఒక నిర్ణీత భూ భాగంలో నివశిస్తూ ఉంటారు.

సముదాయము యొక్క మౌళిక అంశాలు: 1. ప్రజాసమూహం 2. నిర్ణీత భూభాగం 3. సముదాయ భావన 4. ప్రకృతిబద్ధమైనది 5. ఏకజాతీయత 6. ప్రత్యేకమైన నామం 7. చట్టబద్ధమైన అంతస్తుండదు. 8. సముదాయ పరిమాణం మరియు 9. శాశ్వతత్వం. సముదాయం సంఘంతోను, సమాజం, సంస్థలతోను అనేక విషయాలలో విభేదిస్తుంది.

సముదాయమును మూడు రకాలుగా విభజించవచ్చు. 1. గిరిజన సముదాయం 2.గ్రామీణ సముదాయం మరియు 3. నగర సముదాయం. ప్రతీ సముదాయమునకు కొన్ని ప్రత్యేక లక్షణాలుంటాయి. మొత్తం జనాబాలో 75 శాతం వరకు గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తున్నారు. అయితే పారిశ్రామికీకరణ, నగరీకరణ ఫలితంగా ప్రజలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో ఉపాధి కోసం నగరాలకు వలసపోతున్నారు. తద్వారా పట్టణాలలో నివశించే ప్రజల శాతం పెరుగుతూ ఉందని చెప్పవచ్చును.

## 6.9 చదవదగిన గ్రంథాలు


| | | |
|---|---|---|
| Brown, Robert | : | Explanation in Social Science 1963 |
| Johnson, Harry.M | : | Sociology : A Systematic intrduuction. Allied Publish ers, New Delhi, 1983. |
| Goode, William J | : | Principles of Sociology. Mc Graw - Hill book Company, New york, 1977. |
| ogburn, william F and Meyr F Nimkoff | : | A hand book of Sociology. Rout ledge and kegan Paul, 1968 |

Lenski Gerhard : Human Societies : A Micro level introduction to Sociol ogy. Mc Graw - Hill book company, New york, 1970.

Burgess Ernest, W : The Urban Community University of Chicago Press, Chicago, 1926

Kollmoergen, Walter, M : Cultures of a Contemporary Rural Community. Priceton University Press, Princeton, 1942


## 6.10 ప్రశ్నలు

1. సముదాయమును నిర్వచించుము. సముదాయ లక్షణాలను చర్చించుము.
2. సముదాయ వివిధ రకాలను వివరించుము.
3. సముదాయము మరియు సమాజముల మధ్యగల తేడాలను తెలియచేయుము
4. గిరిజన సముదాయం యొక్క లక్షణాలను వర్ణింపుము.
5. గ్రామీణ మరియు పట్టణ సముదాయాల లక్షణాలను చర్చించుము.
6. పట్టణ సముదాయాలు వివిధ కాలాలలో ఏ విధంగా ఆవిర్భవించి అభివృద్ధి చెందినవో తెలియ చేయుము.
7. ఆధునిక నగరాభివృద్దిని ప్రభావితం చేసే అంశాలను గురించి వివరింపుము
8. సముదాయం అనగానేమి ? సముదాయం సంఘం, సమాజం మరియు సంస్థలతో ఏ విధంగా విభేదిస్తుందో తెలియ చేయుము.

**Dr. V. Venkateswarlu**

## పాఠం - 7

# సమాజము (Society)

విషయ సూచిక


7.0. లక్ష్యాలు

7.1 పరిచయం

7.2 సమాజ - నిర్వచనం

7.3 సమాజము - మౌళికాంశాలు

7.4 సమాజము - లక్షణాలు

7.5 సమాజం - ఆవిర్భావం

7.6 జంతు మరియు మానవ సమాజాల మధ్య గల తేడాలు

7.7 సమాజాలు - రకాలు

7.8 సారాంశం

7.9 చదవదగిన గ్రంథాలు

7.10 ప్రశ్నలు


## 7.0 లక్ష్యాలు :

సమాజమును నిర్వచించడం

సమాజ లక్షణాలను గురించి తెలుసుకోవడం

సమాజ స్వభావం మరియు ఆవిర్భావం గురించి చర్చించడం

సమాజ ప్రకార్యాలను గురించి అధ్యయనం చేయడం

సమాజము యొక్క వివిధ రకాలను మరియు మానవ సమాజం మరియు జంతు సమాజముల మధ్య తేడాలను గురించి తెలుసుకోవడం ఈ పాఠం యొక్క ముఖ్య లక్ష్యాలు.

## 7.1 పరిచయం (Introduction)

మానవుడు సంఘజీవి. మానవుని యొక్క జననం మరియు మరణం రెండూ కూడా సమాజములోనే జరుగుతాయి. సామాన్యంగా వ్యక్తి ఒంటరిగా నివసించడు. మెకైవర్ సమాజాన్ని సామాజిక సంబంధాల అల్లికగా వర్ణించాడు. సమాజమును వివిధ రకాలైన సమూహాలైన కుటుంబాలు, సామాజిక వర్గాలు, లైంగిక మరియు వయస్సు సమూహాలు, సంస్థలు, సంఘాలు, సముదాయాల మిశ్రమముగా చెప్పవచ్చును. సమాజములో విభిన్న వృత్తులు, కులాలు, భాషలు, మతాలు, జాతుల వ్యక్తులు ఉండి వారు సామాజిక సంబంధాలను కలిగి

ఉంటారు. సమాజము పునరుత్పత్తి ద్వారా కొత్త వ్యక్తులను తీసుకురావడం, వ్యక్తుల యొక్క సాంఘికీకరణ, వారిలో విలువలను, భాద్యతలను, చొప్పించడం, వారి భౌతిక అవసరాలను తీర్చడం మొదలగు ప్రకార్యాలను కూడా నిర్వర్తిస్తుంది. సమాజములోని ప్రతి విభాగం స్వతంత్రమైన యూనిట్‌గా ఉండి అది యితర భాగాల మీద ఆధారపడుతూ సమాజాన్ని సమతూకంలో ఉంచుతుంది. ఈ విధంగా ఆధారపడడం వలన సంస్థలు, సమూహాలు మరియు వ్యక్తుల మధ్య సామాజిక సంబంధాల వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఈ సామాజిక సంబంధాల వలన సామాజిక సమైక్యత మనమంతా ఒక్కటే అన్న భావన, సామాజిక నియంత్రణ, క్రమశిక్షణ, సామాజిక వ్యవస్థాపన మరియు పునర్వ్యవస్థాపన సమాజములో పెంపొందుతాయి. మానవ సమాజం నిరంతరమైన మార్పులు చెందుతున్న, నిరంతరం కొనసాగే వ్యవస్థ. దానిలో సభ్యులైన వ్యక్తులు పుడుతుంటారు, మరణిస్తూ ఉంటారు. కాని సమాజం శాశ్వతంగా కొనసాగుతూ ఉంటుంది. మానవ సమాజం అనగా దాని సభ్యులైన వ్యక్తుల మధ్య ఉండే సామాజిక సంబంధాల అల్లిక అని అర్థం. అయితే ఈ సంబంధాలు కొన్ని సామాన్యంగా ఉంటాయి. మరికొన్ని సంక్లిష్టంగా ఉంటాయి. అదే విధంగా కొన్ని తాత్కాలికంగా ఉంటాయి. మరికొన్ని శాశ్వతంగా ఉంటాయి. సామాజిక సంబంధాలను అర్థంచేసుకోవడం ద్వారా మానవ సమాజాన్ని అర్థం చేసుకొనవచ్చును.

## 7.2 సమాజం - నిర్వచనం (Definition of Society)

మెకైవర్ (Macievar) అనే సామాజిక శాస్త్రవేత్త, నిర్వచనం ప్రకారం మానవ సమాజమనగా "ప్రమాణాలు, ఆచారాలు, ధర్మాలు, విధానాలు ఉన్న వ్యవస్థ. ఇది మానవ ప్రవర్తనను, స్వేచ్ఛను అదుపులో ఉంచుతుంది. నిరంతరమూ పరివర్తన చెందడం దీని స్వభావం."

గిడ్డింగ్స్ (Giddngs) అభిప్రాయం ప్రకారం "సముదాయకమైన ప్రయోజనాలకోసం, అభిప్రాయ సామరస్యమున్న వ్యక్తులు ఒకరినొకరు గుర్తించి కలసి మెలసి పనిచేయడమే సమాజము."

లాఫియర్ (Lapiere) అనే సామాజిక శాస్త్రవేత్త నిర్వచనం ప్రకారం సమాజం అంటే కేవలం కొంతమంది వ్యక్తుల సముదాయం కాదు. వారి మధ్య నిరంతరం నెలకొని ఉండే పరస్పర చర్యల ప్రమాణ సంక్లిష్ట స్వరూపం అని అర్థం.

డ్రెజ్లర్ (Dressler) "ఒక ప్రత్యేకమైన నిరంతర జీవన విధానాన్ని లేదా సంస్కృతిని కలిగి తమను ఒక ఐక్యజాతిగా భావించుకునే ప్రజలతో కూడినదే సమాజమని నిర్వచించాడు."

లీకాక్ (Leacock) అభిప్రాయం ప్రకారం సమాజం అంటే కేవలం వ్యక్తుల మధ్య నెలకొని ఉండే రాజకీయ సంబంధాలు కాదు ఆ సమాజంలోని వ్యక్తుల మధ్య ఏర్పడ్డ సంబంధాలన్నింటిని కలిపి సమాజంగా చెప్పవచ్చు.

జాన్ ఎఫ్. క్యూబర్ (John F. Cuber) "ఎక్కువ కాలం కలసి మెలసి ఉండి సామూహిక సభ్యులు వ్యవస్థీకృతమవుతారు. సాధరణంగా వీరంతా ఒక యూనిట్ సభ్యులుగా భావిస్తూ మిగతా యూనిట్లకన్నా తమను తాము భిన్నంగా భావిస్తారు."

## 7.3 సమాజము మౌలికాంశాలు:

### 1. ఇచ్చిపుచ్చుకునే ధోరణి (Reciprocal awareness)

వ్యక్తులలో ఇచ్చిపుచ్చుకునే ధోరణి వారిమధ్య సంబంధాలను పెంపొందిస్తుంది. వివిధ వ్యక్తుల మధ్య సంబంధాల స్వభావం మానవుడు ఆహారం, నిప్పు - పొగ మొదలగు వాటిలో సామాజిక అంశంగా ఉండకపోవచ్చు. ఎందువలనంటే ఇక్కడ మానసికపరమైన అంశం లోపించింది. మానసికాంశం లేకుండా సామాజిక సంబందాలు అర్థవంతంగా మనజాలవు.

### 2. ఏకరూపత - వైవిధ్యం (Likeness and Difference)

సమాజంలో ఏకరూపత - వైవిధ్యాలు ముఖ్యమైనవి. ఒక సమాజంలోని ప్రజలందరికీ ఒకే రకమైన సంస్కృతి, సామాన్య స్వభావాలుంటాయి. ఇంచుమించు ఒకేవిధమైన జీవన విధానం రూపొందుతుంది. ఇటువంటి విషయాలలో సమాజంలో ఏకరూపత

వుంటుంది. మరొక ప్రక్క అదే సమాజంలో వైవిద్యం ఉంటుంది. సమాజ వికాసానికి, వ్యక్తుల శ్రేయస్సుకు ఈ వైవిద్యం ఉండాలి. వ్యక్తుల శక్తి సామర్థ్యాలలో, వైఖరులు, ఆసక్తులు సాదరణంగా వైవిద్యాలుంటాయి. కుటుంబంలో లింగపరమైన వైవిద్యాలు కూడా వుంటాయి. F. H. గిడ్డింగ్ "Consciousness of kind" మీద సమాజం ఆదారపడి వుంటుందని భావించాడు. అయితే సమాజానికి ఏకరూపత మరియు వైవిధ్యం రెండూ కూడా అవసరమే.

3. పరస్పర ఆధారం (Inter - dependence)

సమాజంలో ఏకరూపత మరియు వైవిధ్యంతోపాటు వ్యక్తులు, సమూహాలు, సంస్థలు మొదలగునవి పరస్పరం ఒక దాని మీద మరొకటి ఆదారపడి వాటి ప్రకార్యాలను నిర్వహిస్తాయి.

4. సహకారం (Co-operation)

సహకారం అనునది సమాజానికి ఉన్న మరొక ముఖ్య అంశం. మానవుడు తన తోటివారితో, వారి సహకారంతో జీవించవలసి ఉంటుంది. ఈ విధమైన సహకారం లేనిదే మానవుడు సమాజంలో నివసించలేడు. ఈ సహకారం అనునది వ్యక్తి పుట్టిన దగ్గరనుండి మరణించే వరకు తప్పనిసరి అయింది. ఈ సహకారం వలనే సమాజాలు అభివృద్ధి చెందుతాయి. దీని ద్వారానే వ్యక్తులు తమ భౌతిక అవసరాలను కూడా తీర్చుకుంటారు.

## 7.4 సమాజము - లక్షణాలు (Characteristics of society)

1. నిర్ణీతమైన భూభాగం (Definite Territory)

ఒక్కొక్క సమాజమునకు ఒక్కొక్క నిర్ణీత భూభాగం ఉంటుంది. ఈ విధంగా ఒక నిర్ణీత ఎల్లలు గల ప్రదేశములో నివశించే ప్రజలకు సంఘటిత భావం ఏర్పడుతుంది. అయితే సంచారం చేసే పంచార జాతులకు, తెగలకు ఇటువంటి నిర్ణీత ప్రదేశం ఉండదు. అయినప్పటికీ ఎప్పుడూ వారు నివశించే ప్రదేశాన్ని బట్టి అదేవారి సమాజముగా భావిస్తారు. ప్రతీ భౌగోళిక ప్రదేశంలో అనేక సహజవనరులు ఉంటాయి. నదులు, కాలువలు, సముద్రతీరము మొదలగునవి ప్రకృతి సిద్ధమైన వనరులు. ప్రజలు ఈ వనరులను ఉపయోగించుకుని జీవన విదానాలు ఏర్పరచుకుంటారు.

2. జనాభా (Population)

మానవసమాజంలో విభిన్న సమూహ ప్రజలైన చిన్న వయసు సమూహాలు పిల్లలు, పెద్దలు, స్త్రీలు, పురుషులు ఉంటారు. సమాజంలో జననం, పెరుగుదల, అభివృద్ధి, మరణం జరుగుతూ ఉంటాయి. మరణం మరియు వలసపోవటం వలన జనాబా పరిమాణం తగ్గుతున్నప్పటికీ అది జననాలు మరియు వలస వచ్చే వ్యక్తుల చేత పూరింపబడుతుంది.

3. సామాజిక పరస్పర చర్యలు :

సమాజంలోని వ్యక్తుల మధ్య సామాజిక పరస్పర చర్యలు జరుగుతుండాలి. సహజీవనంపై ఆధారపడినప్పుడు పరస్పర సామాజిక చర్యలు తప్పనిసరి. వీటిద్వారా వ్యక్తుల అవసరాలు తీరతాయి. ఈ సామాజిక పరస్పర చర్యలవలన వ్యక్తులలో సామాజిక సంబందాలు పెంపొందుతాయి. శ్రమ విభజన ఫలితంగా సమాజంలోని వ్యక్తులమధ్య పరస్పర సంబందాలు మరియు పరస్పర ఆదారం పెంపొందుతాయి. తద్వారా ఐఖ్యత మరియు సమైక్యత అభివృద్ధి చెందుతుంది.

4. విస్తృతమైన సంస్కృతి (Comprehensive Culture)

ప్రతీ సమాజానికి ఒక విలక్షణ సంస్కృతి ఉంటుంది. ఎప్పుడైతే కొంతమంది వ్యక్తులు నిర్దిష్ట భౌగోళిక ప్రాంతంలో నివశిస్తున్నారో, వారి మధ్య శాశ్వత సామాజిక సంబందాలు ఏర్పడ్డాయో అప్పుడు వారికో జీవనవిధానం రూపొందుతుంది. ఈ సంస్కృతి ద్వారానే విభిన్న సమూహాలవారు తమ అవసరాలను తీర్చుకుంటూ జీవనాన్ని గడుపుతారు. తరతరాలుగా సహజీవనం చేస్తున్నందువల్ల ఉమ్మడి

సంప్రదాయాలు, విశ్వాసాలు, సమాజిక కట్టుబాట్లు, విలువలు కళారూపాలు, విద్యావిధానం నైతిక వర్తన ఏర్పడతాయి. వీటినన్నిటిని కలిపి ఆ సమాజ సంస్కృతిగా ముద్రవేస్తాం. ఇది మానవ నిర్మితం. ఒక సమాజమునకు మరొక సమాజానికి సంస్కృతిలో తేడాలుంటాయి. ఉదా : భారతదేశ సంస్కృతి రష్యాదేశ సంస్కృతికి భిన్నంగా ఉంటుంది. ఈ భిన్నత్వం వారి భాష, ఆహారపు అలవాట్లు, బట్టలు వేసుకునే తీరు, నీతులు, విలువలు జానపదరీతులు మొదలగు వానిలో వుంటుంది. సంస్కృతే మానవునికి జంతువుకి మధ్య వుండే ప్రధానమైన తేడా ఈ సంస్కృతి ఒక తరం నుండి మరొక తరానికి వ్యాప్తి చెందుతుంది. అయితే ఒక్కొక్క తరంవారు సంస్కృతిలో కొన్ని మార్పులు చేర్పులు చేసుకోవచ్చు.

5. స్వతంత్రత (Independence)

సమాజము ఇతర సమూహం యొక్క ఉపసమూహంకాదు. ఒక్కొక్క సమాజంలో ప్రజలు ఎక్కువ కాలం పాటు అదే సమాజములో ఉండటానికి ఇష్టపడుతుంటారు. ప్రజల పరస్పర చర్యలు సమాజం చుట్టూకాని లేదా ఆ సమాజంలోనున్న మిగిలిన సాంఘీక వ్యవస్థల చుట్టూ తిరుగుతూ ఉంటాయి.

6. ప్రత్యుత్పత్తి (Reproduction)

సమాజంలో కొత్త సభ్యులు రావడానికి అంటే ప్రత్యుత్పత్తికి సమాజం ఆమోదించిన పద్ధతుల ద్వారా వీలుకల్పిస్తుంది. సాధారణంగా అన్ని సమాజాలలోను వివాహ వ్యవస్థ ద్వారా వ్యక్తులు లైంగిక స్వేచ్ఛ పొందుతారు. సంతానాన్ని పొందేందుకు అర్హత సంపాదించుకొంటారు.

7. సామాజిక వ్యవస్థ (Social Organization)

సామాజిక వ్యవస్థ అనగా సమాజంలోని వ్యక్తుల లేదా వివిద భాగాల అమరిక. ఉదా : కుటుంబం, చర్చి కళాశాల, కర్మాగారం, రాజకీయ సమూహం, సముదాయం మొదలగువాటిని సామాజిక వ్యవస్థకు ఉదాహరణలుగా చెప్పవచ్చును. వ్యక్తులు లేదా వివిధ భాగాలు పరస్పర సంబంధాలు కలిగి వుండి. పరస్పర ఆదార ఫలితంగా ఉంటాయి. లక్షసాధనకై అన్నీకూడా పని చేస్తాయి. ఈ విధమైన వ్యవస్థలోని సభ్యులందరూ వారివారి అంతస్తు, పాత్రలను బట్టి తమ బాధ్యతలను నిర్వర్తిస్తారు.

## సమాజము - స్వభావం (Nature of Society)

సమాజం అమూర్తమైనది కాబట్టి అది సామాజిక సంబందాలు, ఆచారాలు, చట్టాలు మరియు ఇతర అంశాలను ఆదారంగా చేసుకుని రూపొందుతుంది. వ్యక్తులమధ్య సాదారణంగా మంచి చెడు, సరియైన, సరికాని సంబంధాలున్న చోట సమాజం ఆవిర్భవిస్తుంది. అయితే ఈ సంబందాలకు ఒక మూర్తమైన రూపం ఉండదు. సమాజాన్ని మనవ సంబందాలను సమూహంగాను, వివిద ప్రక్రియలుగాను, పరస్పర చర్యల చేత జీవిస్తూ, అభివృద్ధి చెందేదిగాను నిర్వహించవచ్చు.

క్లుప్తంగా చెప్పాలంటే సమాజాన్ని సామాజిక సంబందాల అల్లికగా చెప్పవచ్చును. అయితే దీనికి ఒక నిర్ణీతమైన భౌగోళిక ప్రదేశం సాదారణంగా అవసరంలేదు. సమాజంలో ఒక దానికంటే ఎక్కువ సముదాయాలుంటాయి. సముదాయ భావన సమాజానికి ఉండదు. ఉమ్మడి లక్ష్యాలు, ఆశయాలు సమాజ సభ్యులకు ఉండవలసిన అవసరంలేదు. వ్యక్తులలో సహకారం మరియు పోటీ రెండు కూడా ఉంటాయి.

## 7.5 సమాజం - ఆవిర్భావం (Origin of Society)

సమాజం ఆవిర్భావాన్ని తెలియజేసే సిద్ధాంతాలు అనేకం ఉన్నాయి.

1. దైవదత్త ఆవిర్భావ సిద్ధాంతం (Divine Origin Theory)

ఈ సిద్ధాతం ప్రకారం సమాజాన్ని దేవుడే సృష్టించాడు. ప్రపంచంలోని మిగతా వస్తువులు, ప్రాణులవలె సమాజాన్ని కూడా దేవుడే సృష్టించాడు.

2. శక్తి సిద్ధాంతం (The Force Theory)

ఈ సిద్ధాంతం ప్రకారం అధిక శారీరక శక్తుల ఫలితంగా సమాజం ఆవిర్భవించింది. బలహీనునిపై బలవంతుడు విజయం సాధించడంతో సమాజం ఆవిర్భవించింది. పురాతన కాలంలో కూడా శారీరక బలశాలి ఇతరులపై అధికారాన్ని చలాయిస్తూ వారిపై పూర్తి నియంత్రణను కలిగిఉండేవారు. ఇటువంటి భయాందోళనలో వున్నటువంటి వ్యక్తులు కలసిమెలసి వుండాలని కోరుకొవటంతో సమాజం ఆవిర్భవించింది.

3. సామాజిక ఒడంబడిక సిద్ధాంతం (The Social Contract Theory)

ఈ సిద్ధాంతం ప్రకారం వ్యక్తులు స్వేచ్ఛగా, సమానంగా జన్మించారు. వ్యక్తులు పరస్పర ఒప్పందంతో సమాజం ఆవిర్భవించింది. థామస్ హాబ్స్ ప్రకృతిలో చెడు పరిణామాలనుండి వ్యక్తులు తమను తాము రక్షించుకొనుటకు, శాంతియుతంగా జీవనం గడపటానికి వ్యక్తులు చేసుకున్న ఒడంబడిక ఫలితంగా సమాజం ఆవిర్భవించింది.

4. పరిణామ సిద్ధాంతం (Evolutionary Theory)

ఈ సిద్ధాంతమును హెర్బర్ట్ స్పెన్సర్ మరియు ఆగస్ట్‌కామ్టే ప్రతిపాదించారు. స్పెన్సర్ ప్రకారం పురాతన ఆంత్రోపాయిడ్ కోతి రూపంనుండి ఆస్ట్రోలోపిటికస్ (Astrolopithecus) పైతికాంత్రోపాస్ (Aythecanthropus) నీన్‌జెర్తాల్ (Neanderthal) క్రొమాగ్నాన్ (Cromagnon) మొదలైన వివిద దశలద్వారా ఆధునిక మానవుడు పరిణామం చెందాడు. ప్రస్తుత నాగరికత సమాజం ఆటవికదశ, మిలిటెంట్ మరియు పారిశ్రామిక దశలుగా పరిణామం చెందింది. ఆగస్ట్‌కామ్టే ప్రకారం సమాజం మతపరమైన దశ (Theological Stage), అమూర్తమైన దశ (metaphysical Stage) మరియు పాజిటివిస్టిక్ దశ (Positivistic Stage) లుగా పరిణామం చెందింది. అయితే ఈ పరిణామ క్రమంలో సమాజం నెమ్మదిగా ప్రగతిని సాధించింది. ఈ సిద్ధాంతం ప్రకారం సమాజం సృష్టించబడిందికాక పరిణామ ఫలితంగా ఏర్పడింది. బందుత్వ మరియు కుటుంబ సంబందాలు కూడా ఈ విదంగానే అభివృద్ధి చెందినాయని చెప్పవచ్చు. అయితే సమాజం వివిద కాలాలలో వివిధ రకాలుగా అభివృద్ధి చెందటానికి అనేక కారకాలు దోహదం చేశాయి.

5. జైవిక సిద్ధాంతం (Organismic Theory) ఈ సిద్ధాంతప్రకారం సమాజం ఒక జీవితో పోల్చబడింది.

1. సమాజంలోని వ్యక్తులు మానవ శరీరంలోని కణాలతో పోల్చబడినారు.
2. సామాజిక సంస్థలు, సంఘాలు మానవ శరీరంలోని వివిధ భాగాలతో పోల్చబడినాయి.
3. రవాణా వ్యవస్థ జీవిలోని నరాల వ్యవస్థగాను పోల్చబడినాయి.

ఒక జీవివలెనే సమాజంకూడా జననం, మరణాలను కలిగి ఉంటుంది.

సమాజం - ప్రకార్యాలు (Functions of Society)

**జనాబా పూరణం** (Replacement)

కొనసాగుతున్న మానవ సమాజంలో తగ్గిపోయిన సభ్యులస్థానంలోనే కొత్తవారిని చేర్చుకోవలసిన అవసరం ఉంది. కొన్ని సమయాలలో ఇతర సమాజాల నుండి ప్రజలు ఇష్టపూర్వకంగా ఈ సమాజమునకు వలస రావడం వల్ల కానీ లేక ఇతర సమాజాలపై దాడి వలన కానీ నూతన సభ్యులను పొందవచ్చు. సమాజాలలోని సభ్యుల సంతానోత్పత్తి ద్వారానే నూతన సభ్యులను పొందటం జరుగుతుంది.

2. భౌతిక అవసరాల సంతృప్తి (Satistaction of physical Needs)

సమాజంలోని వ్యక్తిగత సభ్యుల ప్రాథమిక అవసరాలైన ఆహారం, వస్త్రాలు, వసతులను సంతృప్తి పరచటమే కాక మానవసమాజం వారిని వ్యాదుల ఆంతరంగిక ప్రమాదాల, బాహ్య దురాక్రమాల నుండి రక్షించడం కూడా చేయాలి.

3. లక్ష్యాలు (Set of goals)
జంతు సమాజంవలె కాకుండా మానవ సమాజంలో సభ్యుల లక్ష్యాలను సాధించుటకై సభ్యులను సమాజం అప్రమత్తం చేస్తుంది. సామాజిక ప్రేరణ లేనిదే ఇది సాధ్యపడదు.

4. పరిజ్ఞానం (Knowledge) మానవుడు తన అనుభవం, ప్రయోగాల ద్వారా పరిజ్ఞానాన్ని సంపాదిస్తాడు.

5. భావ ప్రసార సౌకర్యాలు (Means of Communication) మానవ సమాజానికి అవసరమైన సౌకర్యం సమాజంలోని సభ్యులందరికి వార్తలను ఇచ్చిపుచ్చుకునే ఏర్పాట్లు కలిగించడం. తగిన విధంగా సమాచారం అందించుకొనటానికి ఏర్పాట్లు రవాణా సౌకర్యాలు లేకపోతే దైనందిన సాంఘిక జీవనం దెబ్బతింటుంది మానవులు పరస్పరం సమాచారం అందించుకోవటం ప్రాథమిక అవసరాలలో ఒకటి. ఈ అవసరాలను సమాజం సంతృప్తి పరుస్తుంది.

6. ప్రత్యేక పని తరహా ఆధారంగా మానవ సమాజ ప్రకార్యాలు : సమాజంలో వ్యక్తులయొక్క విధులు వారివారి వయస్సు మరియు లింగము (Sex) ని బట్టి మారుతూ ఉంటాయి. వివిధ వ్యక్తులకు, సమూహాలకు వివిధరకాల పాత్రలుండుటం మరియు పాత్రల భిన్నత్వం వుండుటవల్లనే సమాజం తన ప్రకార్యములను సమర్థవంతంగాను, ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా నిర్వహిస్తుంది.

7. సాంఘీకీకరణము (Socialization) : సాంఘికీకరణ ప్రక్రియ ద్వారానే పుట్టుక దగ్గరనుండి సామాజిక జీవితానికి సంబంధించిన అనేక విషయాలను నేర్చుకుంటాడు.

8. సాంఘిక నియంత్రణ (Social control) : సాంఘిక నియంత్రణ ద్వారానే వ్యక్తుల ప్రవర్తన క్రమ బద్ధమవుతుంది. వ్యక్తుల ప్రవర్తనను నియంత్రించుటకు సమాజం ఒక సాంఘిక నియంత్రణా సాదనంగా వ్యవహరిస్తుంది.

9. ఉత్పత్తి ప్రకార్యం (Production Function) : వ్యక్తుల అవసరాలను తీర్చకుండా ఏ వ్యవస్థ కూడా తన ప్రకార్యాలను సక్రమంగా నిర్వర్తించలేదు. ఒక సమాజం యొక్క ఉత్పాదనా సామర్థ్యం సభ్యుల అవసరాలు, కోరికలు, శక్తి సామర్థ్యాలపై ఆధారపడి వుంటుంది.

10 భౌతిక వస్తువుల పంపిణీ (Distribution of material goods) : ఉత్పత్తి, పంపిణీ అనేవి ఆయా సమాజాల నిర్మితిని బట్టి ఉంటాయి. సనాతన సమాజాలలో ఉత్పత్తి దారులు మరియు వినియోగదారులు ఒక్కరే ఉండేవారు. కానీ ఆధునిక సమాజాలలో ఉత్తదారులు మరియు వినియోగ దారులు వేరువేరుగా ఉంటున్నారు. చిన్న పిల్లలు, జబ్బుపడిన, వైకల్యం పొందిన వ్యక్తులు తమ వినియోగార్థం వస్తువులు ఉత్పత్తి చేయలేరు కాబట్టి వారికి సమాజం ప్రత్యేక సదుపాయాలను కల్పించింది.

## 7.6 జంతు మరియు మానవ సమాజాల మధ్యగల తేడాలు (Differences between Animal and Human Socities)

మానవ సమాజాలవలెనే జంతు సమాజాలుకూడా ఉంటాయి. అయితే ఈ రెండు సమాజాలు ఈ క్రింద పేర్కొనిన విధంగా విభేదిస్తాయి.

మానవ సమాజానికి ఒక ప్రత్యేక సంస్కృతి ఉంటుంది. వ్యక్తులు తాము ఏర్పాటు చేసుకున్న ప్రమాణాలు, కట్టుబాట్లు ప్రకారం నడచుకుంటారు. ఈ కట్టుబాట్లు ఆ ప్రదేశము యొక్క చట్టాల చేత నిర్ణయింపబడతాయి.

జంతువుల ప్రధాన అవసరాలైన భౌతిక అవసరాలు వాటి అనువంశిక లక్షణాంశముల చేత సంతృప్తి పరచబడతాయి. జంతువులలో సామాజిక చైతన్యము, ఉద్దేశపూర్వకమైన మరియు ప్రమాణాత్మకమైన సామాజిక జీవితం ఉండదు. ఉదా : చీమలు, మరియు ఈగలలో జైవిక ప్రత్యేకతల వలన వచ్చే శ్రమ విభజన.

జంతు మరియు మానవేతర సమాజాలలో సంస్కృతి ఉండదు. శిక్షణ యివ్వబడిన ఒక చిలుక కొన్ని మాటలు చెప్పగలిగినప్పటికీ అది ఇతరులను మాట్లాడగలిగేలా చేయలేదు.

జంతు సమాజం సహజాతాలు, (instincts) భౌతిక వ్యత్యాసాలు మరియు ప్రత్యక్ష అనుకరణల చర్యల మీద ఆదారపడితే మానవ సమాజం తర్కం మరియు హేతుబద్ధమైన ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుంది.

మానవ సమాజంలో ప్రతీకాత్మక భావ ప్రసార వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది ఉంటుంది. వ్యక్తులు భావ ప్రసారాన్ని నేర్చుకుని దానివి ఒక తరం నుండి మరొక తరానికి పంపుతారు.

జంతు సమాజంలో హక్కులు, బాధ్యతలుండవు. అవి పూర్తిగా తమ శారీరక శక్తి మీదనే జీవిస్తాయి. కానీ మానవ సమాజంలో హక్కులు, భాద్యతలు, విధులు శాసనబద్ధమైన వ్యవస్థ వుంటాయి.

ఎక్కువ జంతువులు ఒంటరిగా జీవిస్తే కొన్ని జంతువులు సమూహంగా జీవిస్తాయి. అయితే మానవులందరూ సమూహంలో నివశిస్తారు. వారికి వున్న సమాజం సంక్లిష్టంగా వుండి అది వ్యవస్థీకృతమైన యంత్రాంగం చేత నిర్మింపబడి వుంటుంది. మార్చుకోవడానికి వీలుగా ఉంటుంది. జంతు సమాజం సామాన్య రీతిలో వుంటూ జైవిక పరిణామం మీద ఆధారపడి వుంటుంది.

## 7.7 సమాజాలు - రకాలు (Types of Societies)

మానవ సమాజాలను ప్రధానంగా మూడు రకాలుగా విభజించవచ్చు. అవి 1. గిరిజన సమాజాలు 2. వ్యవసాయ సమాజాలు మరియు 3. పారిశ్రామ సమాజాలు. సామాన్య మరియు చిన్న సమాజాలు సామాజికంగా, సాంస్కృతికంగా పరిణామం చెందుతూ సంక్లిష్టమైన మరియు పెద్ద సమాజాలుగా రుపొందుతున్నాయి.

### 7.7.1 గిరిజన సమాజం (The Tribal Society)

"ఉమ్మడిపేరు, ఒక నిర్ణీత భూభాగం కలిగి, ఒకే భాష మాట్లాడుతూ, వివాహానికి, మరియు వృత్తికి సంబంధించిన ఆంక్షలు కలిగి వున్న కుటుంబాల సమూహాన్ని" గిరిజన సమాజం అంటారు. ఉదా : చెంచులు, యానాదులు, ఇర్లాలు, తోడాలు మొదలగువారు దక్షిణ భారత దేశంలోను, బిల్లులు, కమర్, కుకి, కొండదొరలు మొదలగునవారు మధ్య భారత దేశంలోను; నాగాలు, కుకి మొదలగువారు ఈశాన్య భారత దేశంలోను వున్నారు.

పర్వత ప్రాంతాలలో ఒంటరితనం, కొండలు మరియు పట్టణ ప్రాంతాలలో జీవనం, సామాన్యమైన జీవనం, ఆహారము మరియు బట్టలు, మానవాతీత, శక్తుల మీద నమ్మకం, మూఢ నమ్మకాలు, వివాహానికి సంబంధించిన ప్రత్యేక ఆచారాలు, మరియు సనాతన వ్యవసాయ పద్ధతులు మొదలగువాటిని గిరిజన సంస్కృతి యొక్క ప్రత్యేక లక్షణాలుగా చెప్పవచ్చును. గిరిజన సమాజములో యంత్ర విద్య ప్రధానమైన పాత్రను వహిస్తుంది. భారత దేశంలో ఆదిమ మతమును ఏనిమిలిజమ్ (Animism) గా వర్ణించబడుతుంది. ఆదిమ తెగలవారు ఒక చెట్టును గాని, ఒక జంతువును గాని లేక ప్రకృతిలోని మరే ఇతర వస్తువును గాని తమ మూల విరాట్టుగా భావించడం, దానిని ఆరాధించడం జరుగుతుంది. ఈ వస్తువు ఆ ఆదిమ సమాజం వారి యొక్క టోటమ్ (Totem) అనబడుతుంది. మత ప్రభావం వలన గిరిజన సమాజంలో సామాజిక సమైక్యత పెంపొందుతుంది. మత పరమైన నమ్మకాలు ఒక తరం నుండి మరొక తరానికి అందచేయబడుతాయి. సమాజ కట్టుబాట్లను ధిక్కరించిన వ్యక్తులు శిక్షకు గురి అవుతారు. గిరిజన సమాజంలో ఎక్కువ మంది నిరక్షరాస్యులు మరియు పేదవారుగా ఉంటారు. వారు సాదారణంగా వేటాడడం, చేపలు పట్టడం, వ్యవసాయం చేయడం, పండ్లు నూనె విత్తనాలను సేకరించడం మొదలైన పనులను చేస్తుంటారు.

ఆధునిక నాగరికత, ప్రభుత్వ పథకాల ప్రభావం వలన గిరిజనులు విద్యయొక్క ప్రాధాన్యతను గుర్తిస్తున్నారు. వీరు ఉన్నత ఉద్యోగాలను కూడా పొందుతూ తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకుంటూ ఉన్నారు.

### 7.7.2 వ్యవసాయ లేదా గ్రామీణ సమాజం:

భారతదేశం ప్రధానంగా వ్యవసాయక దేశం. సుమారు 75% మంది భారతీయులు వ్యవసాయం మీద మరియు గ్రామీణ ప్రాంతాలలో నివశిస్తూ ఉంటే కేవలం 30% మంది పట్టణాలలోను, నగరాలలోను నివశిస్తున్నారు. అయితే, రాబోయే 20 సంవత్సరాలలో పట్టణాలలో మరియు నగరాలలో నివశించే వారి శాతం 50% వరకు పెరగవచ్చని అంచనా. భారతీయ గ్రామీణ సమాజములో సమాజిక స్తరీకరణ ప్రధాన పాత్రను వహిస్తుంది. సమాజంలోని ప్రతి వ్యక్తి ఏదో ఒక కులానికి చెంది ఉంటాడు. కులాన్ని బట్టి అతని యొక్క ఆపాదిత అంతస్తు మరియు ఇతరులతో ఉండే సంబంధాలు ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ రంగంలో సనాతనమైనటువంటి పద్ధతులను ఉపయోగిస్తుంటారు. యంత్రాలను ఉపయోగించగలిగే శక్తి గలవారు ఉపయోగించుకుంటూ అధికోత్పత్తిని పొందుతారు. రైతులందరు ఒకరికొకరు సహకరించుకుంటూ వ్యవసాయ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

గ్రామీణ సమాజాలలోని వ్యక్తులు సాధారణంగా బతకమ్మ, ఎల్లమ్మ, పోలేరమ్మ, గంగమ్మ, మారెమ్మ, మొదలగు దేవతలను పూజిస్తూ ఉంటారు. వారు ఈ దేవతలను మెప్పించడానికి జంతువులను, పక్షులను బలి యిస్తూ జాతరలను నిర్వహిస్తుంటారు. అయితే పురాతన కాలంలో గ్రామీణ సమాజాలలో ఉన్న సామాన్యమైన పరిస్థితులు నేటి సమాజంలో సంక్లిష్టమౌతున్నాయి. సామాజిక వ్యవస్థాపనలో బంధుత్వం అతి ప్రధాన పాత్ర వహిస్తుంది. బంధువులందరు ఒకరికొకరు సహకరించుకుంటూ తమ కార్యక్రమాలు నిర్వర్తిస్తుంటారు. గ్రామీణ సమాజాలలోని వ్యక్తులలో ప్రకార్యపరమైన, ఫ్యాక్షనల్, మతపరమైన, కుటుంబ మరియు కుల సంఘర్షణలు తలెత్తుతూ ఉంటాయి. అయితే వాటిని పరిష్కరించుకుంటూ తమ గ్రామీణ జీవితాన్ని గడుపుతారు.

### 7.7.3 పారిశ్రామిక సమాజం (Industrial Society)

పారిశ్రామిక సమాజములో శాస్త్రీయ బద్ధమైన పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ అధికోత్పత్తిని సాగిస్తారు. వ్యవసాయ సమాజంలో మానవులు మరియు జంతువులనుపయోగించి చేసే పనులను యిక్కడ యంత్రాలనుపయోగించి చేస్తారు. సమాజంలోని వ్యక్తుల ప్రత్యేక నైపుణ్యాం కారణంగా శ్రమ విభజన చోటు చేసుకుంటుంది. వ్యక్తులు కష్టపడడం మరియు తన తెలివి తేటలనుపయోగించి తమ అంతస్తును పెంచుకునే అవకాశాలు మెండుగా ఉంటాయి. సాంప్రదాయపరమైన ప్రకార్యాల ప్రాధాన్యత తగ్గిపోవడంతో సామాజిక సంబంధాలలో కుటుంబ ప్రాధన్యత తక్కువగా ఉంటుంది. బంధుత్వం మరియు మత పరమైన సంస్థలు క్షీణిస్తాయి. పారిశ్రామిక సమాజాలలో గౌణ సమూహాలైన సంఘాలు, యూనియన్లు, కార్పోరేషన్లు, రాజకీయ పార్టీలు, ప్రభుత్వ ఉద్యోగ స్వామ్యము బాగా అభివృద్ధి చెందుతాయి. నవీన జీవన పోకడలు మరియు విలువలు సృష్టించబడుతాయి.

### 7.7.4 నగర సమాజం (urban Society)

మొట్టమొదటి నగరకేంద్రం మెసపటోమియాలో సుమారు 400 బి.సి. కాలంలో ఉన్నట్లు గుర్తించారు. నైలు, ఇంటాస్ వేలీ, టైగ్రిస్ మరియు యుఫ్రటీస్ లోయ మరియు నదుల ప్రాంతాలలో నగర సమాజాలున్నట్లు గుర్తించడం జరిగింది. 18 వ శతాబ్దం చివరన జరిగిన పారిశ్రామిక విప్లవంతో 1770 మరియు 1850 సంవత్సరాల మధ్య అనేక ఆధునిక నగరాల వెలుగులోకి వచ్చాయి. నగర సమాజములో నివశించే ప్రజలలో భిన్నత్వం ఉంటుంది. వారు అనేక వర్గాలకు చెందిన వారై ఉంటారు. వివిధ తరగతులవారు, వివిధ మతస్తులు, వివిధ సాంస్కృతిక వర్గాలకు చెందిన వారు, వివిధ జాతుల వారు నగరాలలో నివశిస్తూ ఉంటారు. ఈ కారణాల వలన నగరాలలో శ్రమ విభజన ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు దీనికి తోడు సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో కూడా పోట ఎక్కువగానే ఉంటుంది.

నగరీకరణ వలన నగర సమాజాలలో అనేక సామాజిక సమస్యలు ఉత్పన్నమౌతాయి. హౌసింగ్, బాలనేరము, నేరము, జూదము, వ్యభిచారము, మత్తుమందు వ్యసనం మరియు నిరుద్యోగం మొదలైన సమస్యలు నగర సమాజాలలో ఉండే సమస్యలలో ముఖ్యమైనవి. అయితే ప్రభుత్వం ఈ సమస్యలు పరిష్కరించడానికి అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పవచ్చును.

## 7.8 సారాంశం (Summary)

మానవుడు సంఘజీవి, వ్యక్తి జనన మరణాలు రెండూ కూడా సమాజంలోనే జరుగుతాయి. సమాజాన్ని సమాజిక సంబంధాల అల్లికగా చెప్పవచ్చును. సమాజమును వివిధ రకాల సమూహాల, సంస్థల, సంఘాల మరియు సముదాయాల సమాహారంగా చెప్పవచ్చును. సమాజ సభ్యులు వివిధ నిర్ణీతమైన భూభాగాలలో నివశిస్తూ విభిన్న వృత్తులు, కులాలు, మతాలు, జాతులు మరియు భాషలను కలిగి ఉంటారు. సమాజము ప్రత్యుత్పత్తి, సాంఘికీకరణము, విలువలను చొప్పించడం, మొదలగు బాధ్యతలను నిర్వర్తిస్తూ వ్యక్తుల అభివృద్ధికి దోహదం చేస్తుంది. సామాజిక సంబంధాలు సమాజములో సామాజిక సమైక్యతను పెంపొందిస్తాయి.

సమాజ ఆవిర్భావాన్ని గురించి అనేక మంది శాస్త్రవేత్తలు అనేక రకాల సిద్ధాంతాలు ప్రతిపాదించారు. అవి 1. దైవదత్త సిద్ధాంతం 2. శక్తి సిద్ధాంతం 3. సామాజిక ఒడంబడిక సిద్ధాంతం 4. పరిణామ సిద్ధాంతం 5. జైవిక సిద్ధాంతం.

సమాజం జంతువులలోను మరియు మానవులలోను ఉంటుంది. జంతు సమాజం సహజాతాల మీద ఆధారపడి ఉంటుంది. జంతువులు చాలా వరకు ఒంటరి జీవితాన్నే గడుపుతాయి. అయితే మానవులు సమూహంలో జీవిస్తూ శ్రమ విభజనను కలిగి ఉంటారు. జంతువులలో శ్రమ విభజన జైవికపరమైన ప్రత్యేకతలను బట్టి ఏర్పడటు. జంతు సమాజము జైవిక పరిణామ ఫలితంగా ఏర్పడితే మానవ సమాజం సామాజిక పరిణామం వలన ఏర్పడింది. మానవ సమాజంలో ఉండే అతి ప్రధాన లక్షణమైన సంస్కృతి జంతు సమాజంలో ఉండదు.

సమాజిక నిర్మితి, వ్యవస్థాపనలను బట్టి సమాజాలను, గిరిజన సమాజం, కర్షక సమాజం, పారిశ్రామిక సమాజం మరియు నగర సమాజం అని విభజించవచ్చు.

## 7.9 చదవదగిన గ్రంధాలు :

1. Kingsley Davis - Human Society
2. Koening, Hupper and Gross - Society, A book of readings
3. Maciever and page - Society , An Introductory analysis
4. Jayaram - Introductory Society
5. Jhonson - Sociology : a systematic Introduction
6. Sharma - Principles of Sociology.

## 7.10 ప్రశ్నలు:

1. మానవ సమాజ స్వభావాన్ని తెలియజేయుము ?

2. సమాజం అంటే ఏమిటి ? మానవ సమాజ లక్షణాలను చర్చించుము ?

3. మానవ సమాజ ప్రకార్యాలను పరీక్షింపుము ?

4. మానవ సమాజం మరియు జంతుసమాజం మధ్యగల బేదాలను వివరింపుము ?

**Dr. V. Venkateswarlu**

# పాఠం - 8

# సాంఘికీకరణం (Socialisation)

విషయ సూచిక


8.0. లక్ష్యాలు

8.1 పరిచయం

8.2 సాంఘికీకరణం - అర్థం

8.3 సాంఘికీకరణం-లక్ష్యం

8.4 ప్రభావవంతమైన సాంఘికీకరణం-కారకాలు

8.5 సాంఘికీకరణ ప్రక్రియ

8.6 సాంఘికీకరణ సాధనాలు

8.7 ముగింపు

8.8 చదవదగిన గ్రంథాలు

8.9 ప్రశ్నలు


## 8.0 లక్ష్యాలు:

సాంఘికీకరణంను ప్రభావితం చేసే కారకాలను గురించి చర్చించటం

సాంఘికీకరణమును ఒక ప్రక్రియగా చర్చించుట

ఆత్మ అభివృద్ధిని గురించి వివరించే సిద్ధాంతాలను గురించి చర్చించుట మరియు

సాంఘికీకరణ సాధనాలను గురించి చర్చించుట మొదలగునవి ప్రస్తుత పాఠ్య లక్ష్యాలు.

## 8.1 పరిచయం (Introduction)

పసిపిల్లవాడు పుట్టినప్పుడు అసహాయ స్థితిలో ఉంటూ తనకు తానుగా జీవించలేడు. మొదట జైవిక వారసత్వం మాత్రమే కలిగి ఉంటూ, ఆకలి దప్పులను తన ఏడుపు ద్వారా అప్రయత్నంగా వ్యక్త పరుస్తూ తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గుర్తించక ఒక పాశవిక స్థితిలో ఉంటాడు. వయస్సు పెరిగే కొద్దీ పాశవిక స్థితిని దాటి మానవత్వంలోకి అడుగు పెడతాడు. సమాజం నిర్దేశించిన కట్టుబాట్లను నియమ నిబంధనలను ఆచార వ్యవహారాలను, ప్రవర్తనా వైఖరులను అలవాటు చేసుకొని చివరకు సమాజమే తనలో ఒక అంతర్భాగమైనంతగా వ్యవహరిస్తాడు. ఈ విధంగా సమాజ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోగలిగే స్థితిని పొందటాన్నే సాంఘికీకరణం అంటారు. ఈ ప్రక్రియ శిశువు పుట్టినప్పటినుంచి చనిపోయే వరకు కొనసాగుతుంది.

మానవుడు జన్మతః సంస్కృతిని కాని, సాంఘిక సంబంధాలను కాని తనతో వెంట తీసుకుని రాడు. వీటిని తను పుట్టి పెరిగిన తరువాత సమాజం నుంచి, సమాజంలో ఉన్న తన తోటి సహచరుల ద్వారా, క్రమేపి గ్రహించగలుగుతాడు. సమాజంలో సంస్కృతితో

అనుభవం లేని పసిబాలునికి సంస్కృతిని అందచేస్తూ అతని ప్రవర్తనలో ఆ సంస్కృతిని అంతర్లీనం చేయడమే సాఘికీకరణం (Socialisation) గా చెప్పుకోవచ్చు.

## 8.2 సాంఘికీకరణం- అర్థము (Meaning of Socialisation)

సాంఘికీకరణం నిరంతరమైన ప్రక్రియ. ఇది ఒక వ్యక్తి పుట్టుక దగ్గర నుండి తన జీవితాంతం వరకు జరుగుతుంటుంది. ఈ ప్రక్రియ ద్వారా వ్యక్తి సమాజంయొక్క విలువలు, నమ్మకాలు, వైఖరులు, ఆచారాలు, కట్టుబాట్లు, నైపుణ్యాలు, పాత్రలు మొదలైన వాటిని నేర్చుకుని మారుతూ ఉన్న పరిస్థితులకు సర్దుబాటు చేసుకునే విధంగా ప్రయత్నిస్తాడు. సాంఘికీకరణమును సామాజిక పరస్పర చర్యల ప్రక్రియగా చెప్పవచ్చును. ప్రక్రియ ద్వారానే వ్యక్తులు తమ జీవన విధానాన్ని మరియు మూర్తిమత్వానత్ని పొందుతారు.

లుండ్‌బర్గ్ (Lund berg) ప్రకారం సాంఘికీకరణము సామాజిక పరస్పర చర్యల సంక్లిష్టమైన ప్రక్రియ. దీని ద్వారానే వ్యక్తులు అలవాట్లను, నైపుణ్యాలను, నమ్మకాలను మరియు ప్రమాణాలను నేర్చుకుని సామాజిక సమూహాలు మరియు సముదాయాలలో చురుకుగా పాల్గొనగలుగుతారు.

ఆగ్‌బర్న్ (ogburn) "సమూహం యొక్క కట్టుబాట్లను అనుసరించడానికి వ్యక్తులకు నేర్పే ప్రక్రియనే సాంఘికీకరణం" అని నిర్వచించాడు.

ఆర్నాల్డ్ గ్రీన్ (Arnold green) అనే సమాజ శాస్త్రవేత్త అభిప్రాయం ప్రకారం పిల్లవాడు తన సమాజ సాంస్కృతిక అంశాలతో బాటు వ్యక్తిత్వాన్ని మూర్తిమత్వాన్ని కూడా సముపార్జించడం అనేదే సామాజికీకరణం.

మోర్టడ్ మరియు హంట్ ప్రకారం సాంఘికీకరణ ప్రక్రియ ద్వారా వ్యక్తులు సామాజిక నియమ నిబంధనలను తనలో అంర్లీనం చేసుకుని వాటి ప్రకారం ప్రవర్తించే స్థితిని పొందుతారు. ఈ ప్రక్రియ ద్వారా వ్యక్తి తనను యితరులతో వేరుగా గ్రహిస్తాడు".

## 8.3 సాంఘికీకరణం లక్ష్యం (Objective of Socialisation)

ఒక తరం నుండి సామాజిక సాంస్కృతిక విలువలు, నమ్మకాలు, ఆచారాలు సాంప్రదాయాలు, కట్టుబాట్లు మొదలైన వాటిని మరొక తరానికి అందచేయడమే సాంఘికీకరణం యొక్క ముఖ్య లక్ష్యం. ఈ ప్రక్రియ వ్యక్తి మూర్తి మత్వ, ఆత్మ అభివృద్ధికి దోహదపడుతుంది. సామాజిక నియంత్రణా సాధనంగా పని చేయడం కూడా ఈ ప్రక్రియ యొక్క లక్ష్యంగా చెప్పుకోవచ్చును. ఈ ప్రక్రియ ద్వారా వ్యక్తిలో నీతి మరియు బాధ్యత అన్న భావన పెంపొందుతుంది.

### ప్రాథమిక సాంఘికీకరణం (Primary Socialisation)

ప్రాధమిక సాంఘికీకరణం అతి ముఖ్యమైంది, అన్నింటికన్నా మొదటిది. సామాజిక జీవనానికి పునాదులు దీనిలోనే ఏర్పడతాయి. ప్రాధమిక సమూహాలతో జరిగే సాంఘికీకరణాన్ని ప్రాధమిక సాంఘికీకరణం అనవచ్చు. ఇది మొట్టమొదటగా వ్యక్తి శైశవ దశలో జరుగుతుంది. ఈ సమయంలో శిశువు సామాజికంగా ఆమోదించబడిన విలువలు, వైఖరులు, నమ్మకాలు అతని సంస్కృతియొక్క ప్రవర్తనా రీతులను అంతర్లీనం చేసుకుంటాడు.

### పూర్వాదాన సాంఘికీకరణం (Anticipatory Socialisation)

ఒక వ్యక్తి భవిష్యత్తు పాత్రలకు అవసరమైన విజ్ఞానాన్ని అందించడానికి ఉద్దేశింపబడుతుంది. ఒక సందర్భంలో యితరులు ఏ విధంగా ఆలోచిస్తారో ప్రవర్తిస్తారో ముందుగేనే ఊహించుకొని, అందులో తమ పాత్ర ఏమిటో వ్యక్తులు వూహించుకొన్నప్పుడు పూర్వాదాన సాంఘికీకరణ జరుగుతుంది. ఉదాహరణకు, పిల్లలు తమ ఆటలతో తమ తల్లి దండ్రుల స్థానంలో తమను వూహించుకొని, అమ్మ నాన్న ఆట ఆడుతారు. గర్భిణీ స్త్రీ తన బిడ్డ జన్మించకముందే తల్లిగా తన పాత్రను అర్థం చేసుకోవడానికి కృషి చేస్తుంది.

## పునర్ సాంఘికీకరణ (Re Socialisation)

మానవుల జీవితం ఏదోకొన్ని సమూహాలకు మాత్రమే పరిమితం కాదు. ఒక్కొక్కప్పుడు కొత్త కొత్త సమూహాలలో సభ్యులుగా చేరడం జరుగుతుంది. ఈ కొత్త సమూహాలకు అనుగుణంగా ప్రవర్తించాలంటే కొత్త కొత్త నైపుణ్యాలతో, కొత్త పరిజ్ఞానం అవసరం. అంటె వ్యక్తులు ఈ కొత్త సమూహాలలో చేరి తమ పాత్రను జయప్రదంగా నిర్వహించాలంటె తిరిగి సాంఘికీకరణ పొందవలసి వస్తుంది. దీనినే పునర్ సాంఘికికరణ అనిపిలుస్తారు. మనం కొత్తగా నేర్చిన అంశాలు, పరిజ్ఞానం పాత వాటిలో పోటీ పడవచ్చు. లేదా పాతవాటిలో ఘర్షణ కూడా పడే అవకాశం ఉంది. అంతేకాదు, అవి తాను అంతవరకు నమ్మిన సిద్ధాంతాలకూ, విలువలకూ భిన్నంగా కూడా ఉండవచ్చు. ఒక్కొక్క సందర్భంలో పాతవాటిని పూర్తిగా విడిచి పెట్టి కొత్త వాటి వైపే మొగ్గు చూపవలసి వస్తుంది. ఒక ప్రదేశం నుండి యింకొక ప్రదేశానికి అనువుగా ఉన్న విలువల్నీ, ప్రమాణాల్నీ నేర్చుకోవడం జరుగుతుంది. అయితే కొన్ని సందర్భాలలో ఇష్టం లేకుండానే కొన్ని విషయాల్ని స్వీకరించాలి.

బలవంతమైన లేదా స్వచ్ఛందమైన పునర్ సాంఘికీకరణములో ఈ క్రింద పేర్కొనిన అంశాలు ఉన్నాయి.

1. వ్యక్తిపై పూర్తి నియంత్రణ: సమాజంనుండి మరియు గత జీవితం నుండి వ్యక్తి పూర్తిగా దూరమవుతాడు. అతని శారిరక మరియు మానసిక అవసరాలను తీర్చుకునేందుకు తాను ఒక పునర్ సాంఘికీకరణ సాధనంగా రూపొందుతాడు.
2. గత అంతస్తుల నిర్లక్ష్యం: గత అంతస్తులను మరచి పునర్ సాంఘికీకరణ సాధనం ద్వారా కొత్త అంతస్తు సాదించుట జరుగుతుంది.
3. పాత దృక్పదాల తిరస్కృతి: వ్యక్తులు గత అంతస్తులను నిర్లక్ష్యం చేయటమే కాకుండా, గత దృక్పదాలు లోపభూరితమైనవిగాను, తక్కువ నీతివంతమైనవిగాను మరియు నిందించదగిన విషయాలుగా బావించి వాటిని తిరస్కరించుట జరుగుతుంది.
4. స్వయం పునర్ సాంఘికీకరణలో పాల్గొనుట: పునర్ సాంఘికీకరణ ప్రక్రియలో చురుకుగా పాల్గొనే విదంగా వ్యక్తి ప్రోత్సహించబడతాడు.
5. అదికశిక్ష: పునర్ సాంఘికీకరణ సాధనాలు తరచుగా శారీరకంగా హింసించు సకారాత్మక శిక్షను మరియు సామాజికంగా వేరు చేయుట ద్వారా సకారాత్మక శిక్షను ఉపయోగిస్తారు.
6. సమవయస్సు సమూహ ప్రభావం: పునర్ సాంఘికీకరణ సంస్థలు వ్యక్తులను బహుమతి, శిక్షల ద్వారా ప్రేరేపిస్తూ వారిని సంస్కరించుటం తక్కువగా చేస్తుంటాయి. సమవయస్సు సమూహ ప్రభావం వ్యక్తి పై అధికంగా ఉంటుంది.

## యుక్త వయస్సులో సాంఘికీకరణం (Adult Socialisation)

సాంఘికీకరణంను వ్యతిరేకించిన పెద్దలకన్నా పిల్లలను ఈ ప్రక్రియ ద్వారా తీర్చి దిద్దటం సులభం. ఈ ప్రక్రియ యుక్తవయసుకు ముందు చాలా అవసరం. సాంఘికీకరణ ప్రక్రియ నిరంతర ప్రక్రియ. ఇది పుట్టిన దగ్గర నుండి చనిపోయే వరకు నిరంతరం కొనసాగుతూ ఉంటుంది. చాలా సందర్భాలలో పూర్వా దాన సాంఘికీకరణం ద్వారా వ్యక్తులు సంసిద్ధులవుతారు. వాస్తవానికి కొన్ని పాత్రలు పొందకముందే వ్యక్తులు వాటి గురించి సాంఘికీకరణ చెందుతారు. మీద్ ప్రకారం పిల్లలు 'డాడి' ట్రక్ డ్రైవర్, నర్స్ మొదలుగు పెద్దల పాత్రలను పోషిస్తూ ఉంటారు. పిల్లలు భవిష్యత్‌లో తల్లి దండ్రులవుతారని, ఉద్యోగి అవుతారని మరియు వారు నిర్వర్తించాల్సిన భాద్యతలను గురించి వివిద దశలలో బోదించబడతారు. యుక్త వయస్సులో ఎలా నడుచుకోవాలి! ఏది సరియైన ప్రవర్తన ప్రవర్తన అన్న విషయాలను పిల్లలకు బోదించటం జరుగుతుంది.

యుక్త వయసు సాంఘికీకరణం గురించి చాలా తక్కువ అద్యయనాలు జరిగాయి. అయితే దీనిని పరిశీలంచటం కూడా కష్టతరమైన విషయమే. ఉదా: యుక్త వయసులోని వ్యక్తులు. కట్టుబాట్లు, వైఖరులు మరియు విలువలలో ఎంతమేరకు మార్పు వస్తుంది? పెద్దలు

ఇతరులలో మార్పు తీసుకురావటానికి ప్రయత్నిస్తారు. అయితే పెద్దలు కొత్త పాత్రలు నిర్వచించేటప్పుడు వారి ప్రవర్తనలో మార్పులు చోటు చేసుకుంటాయి. కొన్ని సమయాలలో వయసుతో బాటు వైఖరులు కూడా మారతాయి. పిల్లల కన్నా యుక్త వయసువారు త్వరగా సాంఘికీకరణ చెందుతారు.

యుక్త వయస్సు మరియు పిల్లలసాంఘికీకరణముల మధ్య తేడాలు: పారి శ్రామిక సమాజంలో రెండువిదాలుగా యుక్త వయసు మరియు పిల్లల సాంఘికీకరణములు ఒక దానితో మరొకటి విభేదిస్తాయి. ఉద్యోగి తోటి వారితో నియమ నిబంధనల గురించి సాంఘికీకరణ చెందుతాడు. పిల్లలు తల్లి దండ్రులు, కుటుంబం, పాఠశాల, చర్చి మొదలగున వాటి ద్వారా సాంఘికీకరణం చెందుతారు. సాంఘికీకరణ ప్రక్రియ ద్వారా పిల్లవాడు తన మొత్తం ప్రవర్తనను తీర్చి దిద్దుకుంటాడు. అయితే యుక్త వయసు వారికి ఇది తక్కువగా జరుగుతుంది. పిల్లలతో పోల్చినపుడు యుక్త వయసు వారికి ఇతరుల సాంఘికీకరణ ప్రక్రియల ఒత్తిడులనుండి నిరోదించగలిగే వనరులు ఎక్కువగా ఉంటాయి. ఇతరులు తమను వారి విదానాలను మార్చుకునే విదంగా ఒత్తిడి చేయకుండా ఇతరులను నిరోదించగలుగుతారు.

## 8.4 ప్రభావవంతమైన సాంఘికీకరణం- కారకాలు (Factors in Effective Socialisation)

ప్రభావవంతమైన సాంఘికీకరణంలో ఈ క్రింద పేర్కొనిన అంశాలు ప్రదానమైనవి

1. పిల్లలను సాంఘికీకరణ చేయటానికి ప్రయత్నించే వ్యక్తులు లేదా తల్లిదండ్రులు పిల్లలపై చూపే ప్రేమ ఆప్యాయతలు, పోషణ.
2. తల్లిదండ్రులతో లేదా సాంఘికీకరణ చేయు వ్యక్తితో పిల్లవాడు తాదాత్మ్యం చెందుట
3. తల్లిదండ్రుల అధికారం
4. దృడత్వం
5. శిశువుకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలనివ్వడం
6. వివరణలు మరియు కారణాలు
7. బహుమతి మరియు శిక్ష
8. భాషలు
9. మానవ పరస్పర చర్యలు

**1. ప్రేమ, పోషణ మరియు ఆప్యాయత :**

పిల్లలు తల్లిదండ్రులు ఏ మేరకు పోషణ, ఆప్యాయత చూపుతారన్న విషయం పిల్లలపై ప్రభావాన్ని చూపుతుంది. తల్లిదండ్రులు పిల్లలను ప్రేమిస్తే పిల్లలు కూడా వారిని ప్రేమిస్తారు. పిల్లల సత్ప్రవర్తనకు పెద్దలు వారిని ప్రోత్సహిస్తే పిల్లలు ఆప్రవర్తన పట్ల ప్రేరణ పొంది ఆప్రవర్తనను అలవరచుకుంటారు.

**2. సాంఘికీకరణ చేయు వ్యక్తితో తాదాత్మ్యం చెందుట :**

ప్రేమ, పోషణ, ఆప్యాయత చూపుటవలన పిల్లవాడు తల్లిదండ్రులతో ఆదాత్మ్యం చెందుతాడు. తల్లిదండ్రులను ఏదైనా విషయం బాధిస్తే అది పిల్లలను కూడా బాధిస్తుంది. ఆదాత్మ్యము పొందుట వలన తల్లిదండ్రుల బాధ్యతలను, పాత్రలను పిల్లలు ఆదర్శంగా తీసుకుంటారు.

**3. అధికారం :**

ప్రేమ, ఆప్యాయతతో పాటు అధికారం కూడా వున్నపుడు పిల్లలపై దాని ప్రభావం ఎక్కువగా ఉంటంది. సమూహ ప్రమాణాలు, విలువలను పిల్లలు పాటించే విధంగా ఇవి పిల్లలపై ప్రభావాన్ని చూపుతాయి.

**4. దృఢత్వం :**

తల్లిదండ్రుల క్రమశిక్షణ దృఢంగా ఉంటే అధికార ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కుటుంబంలో బహుమానం మరియు రెండు కూడా నియమాలను బట్టి, పరిస్థితులను పిల్లలకు యివ్వటం జరుగుతుంది.

**5. స్వేచ్ఛా, స్వాతంత్ర్యం :**

పిల్లలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను యిచ్చినట్లయితే వారు కుటుంబం లేదా సమూహంతో చురుకుగా పరస్పర చర్యలు జరుపుతారు.

మితిమీరిన శిక్ష, బహుమానాలు పిల్లలపై ప్రకటించటం వలన వారిలో విధేయతాభావాన్ని పెంపొందించవచ్చుగాని వారి వైఖరులను పూర్తిగా మార్చటం కష్టం.

**6. వివరణలు మరియు కారణాలు :**

సమూహంలోని ఇతరుల నియమాలను ఎందుకు పాటించాలనే విషయంపై వారి వివరణలను మరియు కారణాలను సక్రమమైన మార్గంలో వివరించగలిగితే సాధారణంగా పెద్దలు మరియు పిల్లలు అందరూ నియమాలను పాటిస్తారు.

**7. బహుమతి మరియు శిక్ష :**

శిక్షించుట ద్వారా పిల్లలపై వ్యతిరేఖ ప్రభావం చోటు చేసుకుంటుంది. శిక్ష ద్వారా నేర్చుకునే విషయాలకన్నా ఎక్కువగా నిషేదాలపైనే శ్రద్ధ వహించటం జరుగుతుంది. ఉదా : ఆడకూడదు, ఇతరులను బాదించకూడదు, పగులకొట్టకూడదు, తిట్టకూడదు, తిరిగి చేయకూడదు మొదలగునవి. శిక్ష ద్వారా ఏది సరియైన ప్రవర్తన అన్న విషయాన్ని వెంటనే పిల్లవాడు తెలుసుకోలేడు. శిక్షణ ప్రభావం పిల్లలపై తీవ్రంగాను, బాదించేది గాను, వ్యతిరేఖ ప్రభావాన్ని చూపుతుంది.

బహుమానం ద్వారా పిల్లలు ప్రేరణ పొంది తమ ప్రవర్తనను సక్రమమైన మార్గంలో కొనసాగిస్తారు. పిల్లల సత్ప్రవర్తన తరచుగా మెచ్చదగినపుడు 2. దృఢంగా బహుమానించినపుడు 3. సంతృప్తి స్థాయిని పెంచటంవలన 4. పిల్లల ప్రవర్తనను మార్చుకుని సత్ప్రవర్తనను అలవరచుకున్నపుడు వెంటనే బహుమతి యిచ్చినపుడు మొదలగునవి చేయుటవలన వారిలో ప్రేరణ అధికమవుతుంది.

**8. భాష :**

సాంఘికీకరణంలో భాష ప్రధాన పాత్ర వహిస్తుంది. దీని ద్వారానే సంస్కృతి ఒక తరం నుండి మరొక తరానికి అందజేయబడుతుంది. భాష నేర్చుకోలేని వ్యక్తి ఆయా సమూహాల సంస్కృతులను నమూనాల కూడా నేర్చుకోలేడు. కావున భాష ద్వారా సాంఘికీకరణం పెంపొందుతుంది.

**9. మానవ పరస్పర చర్యలు :**

సాంఘికీకరణ ప్రక్రియలో మానవ పరస్పర చర్యలు ప్రధానపాత్రను పోషిస్తాయి. సమాజం ఆమోదించి, కోరుకుంటున్న ప్రవర్తన పరిజ్ఞానం, నైపుణ్యం, విలువలు మొదలగున వాటిని వ్యక్తులు నేర్చుకుంటారు.

## 8.5 సాంఘికీకరణ ప్రక్రియ (Process of Socialisation)

శిశువు జన్మించినపుడు నిస్సహాయుడిగా ఉంటాడు. తరువాత పెద్దవారిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తాడు. శిశువుకు సంస్కృతిలోని భాగమైన మార్గాలద్వారా శిక్షణ యివ్వడం జరుగుతంది. ఇతరుల పాత్రల ప్రభావం శిశువుపై ఉంటుంది. కుటుంబం శిశువుకు సాంఘికీకరణ చేయటంలో ప్రధానపాత్ర వహిస్తుంది.

శిశుదశనుండి యుక్తవయసు వరకు జరిగే సాంఘికీకరణలో నాలుగు దశలున్నాయని చెప్పవచ్చు. అవి 1. వాచక దశ (Oral Stage) 2. మలవిసర్జనదశ (Anal Stage) 3. ఎడిపల్ దశ (The Oedipal Stage) మరియు 4. కిశోరప్రాయ దశ (Adolescencestage)

**1. వాచక దశ (The Oral Stage) :** గర్భంలో శిశువు క్షేమంగా ఉంటాడు. పుట్టిన వెంటనే అతడు మొదటి కష్టాన్ని అనుభవిస్తాడు. అతడు ఉచ్ఛ్వాస నిశ్వాసాలు చేసుకోవలె, చలికి, తేమకు, మిగతా కష్టాలకు లోనవుతాడు. సాంఘికీకరణకు మొదటి దశలో నోటి మీద ఆధార (Oral dependency) పడి ఉంటాడు. పోషణ కాలము, పోషణ అవసరాల గురించి కొన్ని నిర్ణీత అంచనాలను సహజంగా ఏర్పరచుకొంటాడు. ఈ దశలో అతడు కుటుంబంతో ఎక్కువగా సంబంధం పెట్టుకోడు. శిశువు తాను తన తల్లీ ఉన్న ఉపవ్యవస్థ (Sub System) తోనేసంబంధం పొంది ఉంటాడు. అతనికీ మిగతా వారికీ అంత సంబంధము ఉండదు. శిశువు పోషణ బాధ్యతలో తండ్రి పాలు పంచుకున్నట్లయితే అతడు కూడా తల్లి పాత్ర నిర్వహించినట్లవుతుంది. ఈ దశలో శిశువు తన పాత్రకూ తల్లి పాత్రకూ మధ్య ఉన్న భేదాన్ని గుర్తించలేడు. అందువల్ల రెండు పాత్రలనూ అంతరీకరణం చేసుకోలేడు. తల్లి శిశువుల పాత్రలు ఒకటిగా కలిసి ఉంటాయి.

**2. మల విసర్జన దశ (The Anal Stage) :** సాంఘికీకరణంలో ఇది రెండవ దశ. ఈ దశ మొదటి సంవత్సరంలో ప్రారంభమై మూడవ సంవత్సరంలో పూర్తి అవుతుంది. ఈ దశ ఏనల్ క్రైసిస్ (Anal Crisis) తో ప్రారంభమవుతుంది. శిశువు తన గురించి తాను శ్రద్ధ వహించడం నేర్చుకొంటాడు. ఈ దశలో అతడు రెండు పాత్రలను అంతరీకరణం చేసుకొంటాడు. తన పాత్రనూ తల్లిపాత్రనూ విడిగా అర్థం చేసుకోగలడు. అతడు తల్లి ప్రేమను పొంది తిరిగి ప్రేమను వెల్లడించడం నేర్చుకుంటాడు. తల్లిప్రేమ సరిఅయిన ప్రవర్తనకు అనుకూల ఆంక్ష (Positive Sanction) గా పనిచేస్తుంది. అక్రమ ప్రవర్తనకు ప్రోత్సాహము ఉండదు. ఇది ప్రతికూల ఆంక్ష (Negative Sanction) గా పనిచేస్తుంది.

సాంఘికీకరణము శిశువుకూ తల్లికీ అంతగా ఆనందదాయకమైన విషయం కాదు. శిశువు సాంఘికీకరణ ప్రక్రియలో పడే ఇబ్బందులు చూసే తల్లికి ఆనందంగా ఉండదు. తల్లి రెండు పాత్రలను నిర్వహిస్తుంది. ఉప వ్యవస్థలో ఆమెకు శిశువుకు ఆధాన ప్రధానాలు జరుగుతుయి. ఈ వ్యవస్థలో తల్లిగా ఆమెపాత్ర నిర్వహిస్తుంది. కుటుంబంలో కూడా ఆమె పాత్ర రెండవది. ఇది పెద్ద వ్యవస్థ. ఉపవ్యవస్థలో ఆమె నాయకురాలు. ఆమె శిశువు ప్రత్యేకావసరాలను తీర్చవలెను. శిశువు పెద్ద సాంఘిక వ్యవస్థ (More complex Social System) లో పాల్గొనవలెనంటే అతనికి ఉపవ్యవస్థలో శిక్షణ అవసరము. అందుచేత తల్లికి పెద్దవ్యవస్థలోని విలువలు, పాత్రలు తెలియవలెను.

**3. ఎడిపల్ దశ (The Oedipal Stage) :** నాల్గవ సంత్సరం నుంచి పదమూడవ సంవత్సరం వరకూ మూడవ దశ ఉంటుంది. ఎడిపల్ క్రైసిస్ (Oedipal Crisis) నాలుగు, ఐదు సంవత్సరాలలో ప్రారంభమవుతుంది. ఈ మూడవ దశలో శిశువు కుటుంబంలో సభ్యుడవుతాడు. అతడు కుటుంబంలో ఉన్న నాలుగు పాత్రలను అంతరీకరణం చేసుకోవలె. శారీరకంగా స్త్రీ, పురుష భేదాలననుసరించి తనకు కేటాయించిన పాత్రలో ఐక్యం చెందవలె.

"ఫ్రాయిడ్" సిద్ధాంతం ప్రకారం బాలునికి తండ్రిమీద అసూయ కలుగుతుంది. కుమారునకూ తండ్రికీ తల్లిగురించి పోటీ ఏర్పడుతుంది. ఈ భావాలు లైంగిక (Sexual) సంబంధమైనవని అతని ఊహ అట్లే బాలికకు ఎలక్ట్రా కాంప్లెక్సు (Electra Complex) ఏర్పడుతుంది. అందువల్ల కుమార్తెకు తండ్రిమీద ప్రేమ ఉంటుంది. తల్లిమీద అసూయ ఏర్పడి ఇద్దరికీ తండ్రి గురించి పోటీ ఏర్పడుతుంది.

సాంఘికీకరణంలో సరిఅయిన దశ వచ్చేటప్పుడు సాంఘిక నిర్బంధాల వల్ల శిశువు స్త్రీ పురుష భేదాలను గుర్తించగలుగుతుంది. బాలురు బాలురవలె ప్రవర్తించవలె.. బాలికలు బాలికలవలె ప్రవర్తించవలె. బాలురకిచ్చే ఆట వస్తువులూ బాలికలకిచ్చే ఆట వస్తువులూ వేరు వేరుగా ఉంటాయి. సరి అయిన పోలికలు సాధించడానికి సాంఘికీకరణ తోడ్పడుతుంది. సాంఘిక ఒత్తిడి ఉన్నప్పటికీ కొందరు సరిఅయిన పోలికలు పెంపొందిచుకోవడంలో విఫలత చెందుతారు.

**4. కిశోర ప్రాయదశ (Adolescence Stage) :**యౌవన దశలో బాలబాలికలు తల్లిదండ్రుల ఆధిపత్యం నుంచి విముక్తి చెందుతారు. స్వాతంత్ర్యాన్ని సంపాదించడంలో వీరికి ఎక్కువ కష్టం కలుగవచ్చు. లైంగిక ప్రక్రియల (Sexual activities) లో వీరికి అంతగా స్వాతంత్ర్యము ఉండదు. ఈ దశలో వీరికి నిర్బంధం వల్ల అశాంతి కలుగుతుంది. స్వతంత్రాన్ని కోరుకుంటారు, అయినా స్వేచ్ఛను గురించి భయపడతారు.

ఒక వ్యక్తి కుటుంబం మీద ఆధారపడకుండా తనను తాను పోషించుకోగలిగినప్పుడు అతనికి యుక్తవయస్సు వచ్చినట్లు చెప్పవచ్చు. వ్యక్తి తన కుటుంబాన్ని తాను ఏర్పరచుకొనేటప్పుడు పరిపూర్ణమయిన యుక్తవయస్సు వచ్చినట్లు చెబుతారు.

యౌవన దశ శ్రమతో కూడిన కాలమని చెప్పడం సంస్కృతి నిర్ణయించే యౌవన పాత్రల నిర్వచనాల మీద ఆధారపడి ఉంది. సంఘానికి సంఘానికీ యౌవన దశలు నిర్ణయంలో భేదము ఉంది. ఒక సంఘంలో ఈ మార్పు తేలికగా రావచ్చు. వేరొక సంఘంలో ఈ మార్పు కష్టంగా రావచ్చు. అమెరికాలో యువకులు ముఖ్యమైన స్వయం నిర్ణయాలు తీసుకోవలె. కనుక ఆ సంఘంలో యౌవన దశలో శ్రమ అధికము. మన దేశంలో జీవిత భాగస్వామిని పెద్దలు ఎన్నిక చేస్తారు.

**5. ఆత్మ - అభివృద్ధి (The Development of The Self) :** ఆత్మ అభివృద్ధి అనేది సాంఘికీరణనకు గుండెకాయ వంటిది. శిశువు జన్మించినప్పుడు ఆత్మ చైతన్యం ఉండదు. ఆత్మ అభివృద్ధి చెందటం అనే దానిని వ్యక్తి శక్తియుక్తులను సముపార్జించుకుంటూ వికాసం చెందటం అనే చెప్పవచ్చును. సాంఘికీకరణ ద్వారానే శిశువు విలువలు, తాదాత్మీకరణ, ఆశయాలు మరియు కోరికలు అంతర్లీనం చేసుకుంటాడు. ఈ ప్రక్రియ ద్వారానే శిశువు చైతన్యం పొందటం జరుగుతుంది. 'ఆత్మ' అభివృద్ధిలో సాంఘిక మరియు ఇతర కారకాలు ప్రధాన పాత్ర వహిస్తాయి. శిశువుపై తల్లి చూపే ప్రేమ ఆప్యాయతలు వలన శిశువుతో పాటు తల్లి దగ్గర ఉన్నప్పుడు లేనప్పుడు మధ్యగల తేడాను గుర్తిస్తుంది. శిశువు ఏడుస్తున్నపుడు తల్లి దగ్గరకు తీసుకుని లాలిస్తుంది. ఇద్దరు కూడా ఒక రకమైనటువంటి అనుభూతిని పొందుతారు.

ఆత్మ అభివృద్ధిని తెలియచేసేందుకు మూడు ప్రధానమైన సిద్ధాంతాలున్నాయి. వాటిని ప్రతిపాదించిన వారు. 1. కూలే 2. మీడ్ మరియు 3. ఫ్రాయిడ్.

**1. కూలే సిద్ధాంతం (Cooley's theory)**

కూలే ప్రకారం పిల్లవానిలో ఆత్మావిర్భావం ఇతరుల సహాయములేనిదే జరగదు. ఇతరులు తనను గురించి ఏమనుకుంటున్నారో ఊహించుకోకుండా ఏ వ్యక్తీ తనను గురించిన ఒక అభిప్రాయానికి రాలేడు. తనపై ఇతరులకున్న అభిప్రాయాల ఆధారంగా తనను గురించిన ఒక ప్రతిమను రూపొందించుకుంటాడు. అంటే ఇతరులు తనను గురించి పొట్టివాడనో, మందబుద్ధి అనో, తెలివైనవాడనో అభిప్రాయాలను వెలిబుచ్చినప్పుడు వాటి ఆధారంగా తన రూపాన్ని చిత్రించుకుంటాడు. ఈ విధంగా ఇతరుల అభిప్రాయాలకు ప్రతిస్పందించి తాను అలాంటివాడినని ఊహించుకొని, తనకు సంబంధించిన అలాంటి బింబాన్ని రూపొందించుకునే ప్రక్రియనే 'దర్పణ - ఆత్మభావన' అని కూలే అన్నాడు. అంటే ఇక్కడ ఇతరుల అభిప్రాయాలు అద్దంలా పనిచేస్తున్నాయన్న మాట. అద్దంలో మన బింబాన్ని చూసుకోకముందు మన (శారీరక) 'ముఖం' ఎలా ఉంటుందో మనకు తెలియదు. అద్దంలో చూసుకున్న తరవాతనే మనం ఎలా ఉంటామో తెలుసుకోగలుగుతాం. అలాగే 'ఆత్మభావన' రూపొందడానికి ఇతరుల అభిప్రాయాలు అద్దంలా పనిచేస్తాయని అతడు భావించాడు. ఈ భావనలో మొత్తం

మూడు ముఖ్యాంశాలున్నాయి. 1. ఇతరులకు నేను ఎలా కనిపిస్తున్నానని నేను అనుకుంటున్నాను. 2. ఇతరుల నన్ను ఎలా చూస్తున్నారని నేననుకుంటున్నాను. 3. ఈ భావనల పై నా నిర్ణయాలేమిటి ? ఈ నా నిర్ణయాలే నా 'ఆత్మభావన' రూపొందడానికి ప్రాతిపదిక అవుతాయి. ఇతరులు మనల గురించి ఏర్పరచుకున్న ప్రతిమకు, మనం మన గురించి ఏర్పరచుకున్న ప్రతిమకు తేడా ఉండవచ్చు.

### 2. మీడ్ సిద్ధాంతం : (Mead's theory)

సాంఘికీకరణ ప్రక్రియ గురించి మీడ్ సామాజిక శాస్త్ర విశ్లేషణను యిచ్చినాడు. మీడ్ ప్రకారం ఇతరులతో సంబంధ బాంధవ్యాలు ఏర్పాటుచేసుకోవడం వల్ల ఒక వ్యకిలో ఆత్మభావన (Concept of Self) అనేది ఏర్పడుతుందనే అభిప్రాయాన్ని మీడ్ ప్రతిపాదించడం జరిగింది. సమాజంలోని ఇతర వ్యక్తులతో జరిపే పరస్పర చర్యల ద్వారా ఒక వ్యక్తి తనను తానుగా అర్థం చేసుకోగలుగుతాడు. సమాజంలో ఉన్న వివిధ రకాలైన పాత్రలను స్వీకరించడం, వాటిని నిర్వహించడం ద్వారా వ్యక్తిలో ఆత్మభావన ఏర్పడి క్రమేపి ఆ వ్యక్తి మూర్తీమత్వం అభివృద్ధి పొందుతుందని మీడ్ భావించాడు. ఒక వ్యక్తి తాను నివశిస్తున్న ప్రదేశం పరిదిలో ఉన్న ఆయా వ్యక్తులు నిర్వహించే పాత్రలను తాను కూడా స్వీకరించి వాటిని నిర్వహించడం వల్ల అతడు సామాజికీకరణను పొందగల్గుతాడు. తన కుటుంబంలోని తల్లిదండ్రులూ, సహోదరులూ (అక్కాచెల్లెలూ, అన్నా తమ్ముడూ, అక్కా తమ్ముడు, అన్నా చెల్లెలూ, తమ్ముడు అన్నా) తన చుట్టుపక్కల వారూ, తనకు సన్నిహితంగా ఉన్న స్నేహితులూ మొదలైన వారు ఏయే పాత్రల్ని నిర్వహిస్తారో తెలుసుకోవడం ఆ పాత్రలను స్వీకరించి తాను కూడా వాటిని నిర్వహించడం అనే విషయాలు సామాజికీకరణలో చాలా ముఖ్యమైనవని మీడ్ పేర్కొన్నాడు. ఈ పాత్రల్ని నిర్వహించే సమయాల్లో ఆ పాత్రలకు అనుగుణంగా మాట్లాడడం, ప్రవర్తించడం జరుగుతాయి. ఇటువంటి సందర్భాల్లో వ్యక్తి తన పట్ల అభిప్రాయాన్ని తెలుసుకోగల్గుతాడు. ఈ విధంగా వివిధ రకాలైన పాత్రలను గురించి తెలుసుకోవడం, వాటిని స్వీకరించి నిర్వహించడం అనే విషయాలు ఆ వ్యక్తికి ఎన్నో రకాలుగా తోడ్పడుతాయి. వీటి ఫలితంగా అంటే ముఖ్యంగా వివిధ పాత్రల్ని అర్థం చేసుకోవడం, వాటిని స్వీకరించి నిర్వహించడం మొదలైన విషయాల ద్వారా వ్యక్తిలో "ఆత్మ చైతన్యం" (Self Conciousness) ఏర్పడుతుంది.

### 3. ఫ్రాయిడ్ సిద్ధాంతం (Freud's theory)

కూలే ప్రకారం సమాజం మరియు వ్యక్తి వేర్వేరు కావు అయితే ఈ భావనతో మనో విశ్లేషణ పితామహుడైన ఫ్రాయిడ్ విభేదిస్తాడు. ఫ్రాయిడ్ సమాజం మరియు ఆత్మ రెండూ ఒకటి కావని భావిస్తాడు. ఫ్రాయిడ్ సాంఘికీకరణంలోని ఆత్మ భావ అభివృద్ధిలో మూడు అంశాలైన ఇడ్ (Id), అహం (Ego), అధ్యహం (Super Ego) లు కీలక పాత్ర వహిస్తాయని పేర్కొన్నాడు. ఇడ్ అనేది కాముక వాంఛ. మానవుడు తన కాముక వాంఛను ఎలాగైన తీర్చుకోవాలని బలమైన కోరికతో ఉంటాడు. అహం వాస్తవిక దృష్టితో పనిచేస్తే అధ్యహాయ్ నైతిక విలువలు మరియు కట్టుబాట్లకు అనుగుణంగా పనిచేస్తుంది. అయితే ఇడ్ మరియు అహంల మధ్య సంఘర్షణ తలెత్తుతుంది. అధ్యహాయ్ సాధారణంగా నిరంకుశంగా వ్యవహరించి మానవుని ప్రవర్తనను అదుపులో పెడుతూ ఉంటుంది. అధ్యహాయ్ ఇడ్‌ను సర్వకాల సర్వావస్థలలోనూ అదుపు చేయాలని ప్రయత్నిస్తుంది. సాంఘికీకరణ ప్రక్రియలో తల్లిదండ్రుల ద్వారా వ్యక్తులు అధ్యహాయ్‌ను సంక్రమింపచేసుకుంటారని ఫ్రాయిడ్ పేర్కొన్నాడు.

## 8.6 సాంఘికీకరణ సాధనాలు (Agencies of Socialisation)

సాంఘికీకరణ ప్రక్రియకు నాలుగు ప్రధానమైన సాధనాలున్నాయి. అవి

### 1. కుటుంబం (The family)

సాంఘికీకరణ ప్రక్రియలో కుటుంబం కీలకపాత్ర వహిస్తుంది. ఒక వ్యక్తి యొక్క మూర్తిమత్వాభివృద్ధికి దోహదం చేసే మొట్టమొదటి సాంఘికీకరణ సాధనలుగా కుటుంబం మరియు తల్లిదండ్రులను చెప్పవచ్చును. శిశువు తన కుటుంబ సభ్యులు, తల్లిదండ్రులు, బంధువుల మరియు స్నేహితుల ప్రవర్తన ద్వారా ఎక్కువ నేర్చుకుంటాడు. తల్లి తండ్రుల ద్వారా భాష, మాట్లాడడం నేర్చుకుంటాడు. కుటుంబంలో

సామాజిక నీతి, సహనం, త్యాగం, ప్రేమ మరియు ఆప్యాయత మొదలగు విషయాల గురించి వ్యక్తికి భోధించడం జరుగుతుంది. వ్యక్తి చెడు మార్గాలకు దూరంగా ఉంటూ మంచి ప్రవర్తనను అలవరచుకొనే విధంగా అతన్ని కుటుంబం ప్రోత్సహిస్తుంది. వ్యక్తి ఎటువంటి విలువలు పొంది ఏ రీతిగా రూపుదిద్దుకుంటాడో అన్న విషయం ఆ కుటుంబంలోని పెద్దలను బట్టి ఆధారపడి ఉంటుంది. కుటుంబ వాతావరణం శిశువు అభివృద్ధిపై బాగా ప్రభావం చూపుతుంది. కుటుంబంలో పెద్దవారు ఏది ధర్మం ఏది అధర్మం, ఏది పవిత్రం ఏది అపవిత్రం, ఏది నైతికం ఏది అనైతికం అన్న విషయాలను గురించి చిన్నవారికి భోధిస్తూ ఉంటారు. కుటుంబంలోనే వ్యక్తికి తన ఇష్టాలు, అయిష్టాలు రూపొందుతాయి. చెడు వాతావరణం కలిగిన కుటుంబంలో శిశువు చెడు అలవాట్లు నేర్చుకుంటే మంచి కుటుంబంలో మంచి అలవాట్లను నేర్చుకుంటాడు. "New light on Delinquency and its treatment" అనే గ్రంధంలో హీలీ మరియు బ్రౌనర్ అనే శాస్త్రవేత్తలు సామాజికంగా నిర్లక్ష్యానికి గురైనటువంటి కుటుంబాల్లో పిల్లలు బాల నేరస్తులుగా మారతారని పేర్కొన్నారు. అతి ప్రేమ గారాబం ఆప్యాయతలుకూడా శిశువుని పాడుచేస్తాయని అదే విధంగా ప్రేమ ఆప్యాయతలు కరువైతే శిశువు యొక్క అభివృద్ధి కూడా కుంటుపడుతుందని వారు పేర్కొన్నారు.

**2. పాఠశాల :**

పాఠశాల కూడా ఒక వ్యక్తి సామాజికీకరణలో చాలా ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తూ ఉంటుంది. పూర్వకాలంలో వ్యక్తి విద్యాబాధ్యత కుటుంబం చేతిలో ఉండేది. అయితే ఆధునిక కాలంలో ఈ బాధ్యతను పాఠశాలలు స్వీకరించాయి. పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ప్రభావం విద్యార్థులపైన ఎక్కువగా ఉంటుంది. ఉపాధ్యాయులు బోధించే విధానం, అతడు విద్యార్థులను ఆదరించే విధానం వ్యక్తి మూర్తిమత్వ అభివృద్ధికి ఎక్కువ దోహదం చేయడం జరుగుతుంది. సమాజంలో సంబంధాలను పెట్టుకోవడంలో పాఠశాలలు వ్యక్తికి సాధనాలుగా ఉంటాయి. పాఠశాలలు వ్యక్తికి సామాజికీకరణ ద్వారా విస్తృతమైన సమాజ పరిజ్ఞానాన్ని అందచేస్తాయి. వ్యక్తి ఉద్దేశాలను, వైఖరులను, దోరణుల్ని పాఠశాలలు సరైన మార్గంలో నడిపించడానికి వాటికి అర్థవంతమైన సంపూర్ణ రూపాన్ని ఇవ్వడానికి తోడ్పడుతూ ఉంటాయి. ఈనాటి సమాజంలో విద్యార్థులు కొన్ని కొన్ని రకాలైన ఆదర్శాల్ని కలిగి ఉండడానికి కూడా పాఠశాలలు ప్రత్యక్షంగా కానీ లేదా పరోక్షంగా కానీ దోహదం చేస్తూ ఉంటాయి. మంచి విద్య, మంచి పాఠశాలలు వ్యక్తిని దేశంలో సత్పౌరుడిగా రూపొందిస్తాయి. చెడ్డ వాతావరణంలో ఉన్న పాఠశాలలు విద్యార్థిని అపరాధిగా కూడా తయారుచేస్తాయి.

**3. సమవయస్కుల సమూహం (Peer gorup)**

కుటుంబంతో పాటు సమాన వయస్కుల సమూహం కూడా సాంఘికీకరణంలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ సమూహంలో దాదాపు ఒకే వయస్సు గల ఒకే సామాజిక అంతస్తుగల పిల్లలు ఉంటారు. వారి వారి జీవన విధానాలు అలవాట్లు ప్రమాణాలు, విలువలు మరియు ప్రవర్తనా రీతులు ఒకరికొకరికి భిన్నంగా ఉంటాయి. వారిలో ఈ తేడాలు ఉన్నప్పటికీ యితరులలో సర్దుబాటు చేసుకునే లక్షణాలు వ్యక్తిలో పెంపొందుతాయి. ఇవి తల్లితండ్రుల నుండి వ్యక్తి నేర్చుకున్నవి కావు. సమవయస్కుల సమూహం ఆ సమూహం యొక్క నియమ నిబంధనలు, విలువలు, ప్రమాణాలకు సభ్యులందరు కట్టుబడి ఉండాలని నియమిస్తుంది. ఆ విధంగా సాంఘికీకరణకు తోడ్పడుతుంది. ఈ సమూహం పెద్దల సమూహాల నుండి పూర్తిగా వేరుగా ఉంటుంది. సామాజిక శాస్త్రవేత్తలు ఆధునిక సమాజాలలో సమవయస్కుల సమూహం ప్రధానమైన సాంఘికీకరణ సాధనంగా పేర్కొన్నారు. డేవిడ్ రీస్‌మేన్ సామాజిక ప్రవర్తనలో సమవయస్కుల సమూహం అతి ప్రధానమైనదని పేర్కొన్నాడు.

**4. పొరుగు వారు (Neighbour hood)**

పొరుగువారి ద్వారా శిశువు సామాజిక విలువలను, సర్దుబాటు చేసుకునే లక్షణాలను నేర్చుకుంటాడు. శిశువు అభివృద్ధిలో పొరుగువారు ప్రధాన పాత్ర నిర్వహిస్తారు.

5. ప్రచార సాధనాలు (Mass Media) :

రేడియో, టెలివిజన్, వార్తా పత్రికలు, వార, మాసపత్రికలు, సినిమాలు, గ్రామ్‌ఫోన్ రికార్డులు మొదలైనవన్నీ, భారీ ప్రచార సాధనాలలోచేరి ఉన్నాయి. పంపించేవారు అందుకునేవారి మధ్య వ్యక్తిగతమైన సంబంధం లేకుండానే జనాభాలో అధికభాగానికి అందుబాటులో ఉండే సాంఘికీకరణ సాధనాలుగా వీటిని పేర్కొనవచ్చును. వీటి ద్వారా వ్యక్తులు సమాజం యొక్క విలువలను, నమ్మకాలను, సాంప్రదాయాలను పొందగలుగుతారు. భారీ ప్రచార సాధనాలు ఏర్పడక ముందు బహు కొద్దిమంది మాత్రమే పుస్తకాలు చదవగలిగేవారు. సమాచారం నోటి మాటల ద్వారా అతి నెమ్మదిగా ప్రజలకు చేరుతుండేది. ఈనాడు వార్తలు కొద్ది సెకండ్ల కాలంలో రేడియో, టెలివిజన్ ద్వారా ప్రపంచంలోని అన్ని మూలలకు అందుతున్నాయి. ప్రజలు సంగీతం వినడం, సినిమా చూడడం, టెలివిజన్‌పై నాటకాలు చూడడం చేయగలుగుతున్నారు. అన్నిటికంటే గొప్ప ప్రభావం గల సాధనం టెలివిజన్. ఈ సాధనం వివిధ విషయాలపై విజ్ఞానుల అభిప్రాయాలను ప్రపంచం నలుమూలలు జరుగుతున్న విషయాలపై వార్తలను సామాజిక సంఘటనలను సామాజిక మార్పులను, మారిపోతున్న ఫ్యాషన్‌లను గూర్చిన సమాచారాన్ని ప్రజలకు అందజేస్తున్నది. ప్రజలు వివిధ రకాల వ్యక్తులను, జీవిత విధానాలను చూడడం, వినడం చేయగలుగుతున్నారు.

6. చర్చి (chruch)

సామాజికీకరణంలో మతం కూడా ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తూ ఉంటుంది. మనిషి సామాజికీకరణ ద్వారా ఏర్పరుచుకునే అనేక విశ్వాసాలు, జీవన విధానాలు మతానికి సంబంధించినవే. అంతేకాదు నీతి, అవినీతి, పాపం, పుణ్యం అనే విషయాలను కూడా మతం ద్వారా వ్యక్తి నేర్చుకోవడం జరుగుతూ ఉంటుంది. ఒక మతంలోని సభ్యుడిగా సాంఘికీకరణ ప్రక్రియ ద్వారా వ్యక్తి ఆచారాలను, పద్ధతులను తనలో జీర్ణింపచేసుకోవడం జరుగుతుంది.

7. రాజ్యం (The State) :

రాజ్యం అధికారపరమైనది. ఈ అధికారం ప్రభుత్వ యంత్రాంగం ద్వారా కొనసాగుతూ ఉంటుంది. ప్రతి రాజ్యానికి కొన్ని చట్టాలు ఉంటాయి. వ్యక్తులు ఈ చట్టాల పరిధిలో ప్రవర్తిస్తూ ఉండాలి. సాంఘికీకరణలో వ్యక్తి ఈ చట్టాలను గురించి కొంతవరకు తెలుసుకోవడం జరుగుతుంది. చట్టాలను ధిక్కరించినటువంటి వ్యక్తులు శిక్షకు గురి అవుతారు. రాజ్యం వ్యక్తుల యొక్క ప్రవర్తనను నియంత్రిస్తూ సక్రమమైన మార్గంలో నడుచుకునేలాచూస్తుంది.

## 8.7 ముగింపు (conclusion) :

మానవుడు సంఘజీవి. జన్మతః శిశువుకి ఏమీ తెలియదు. తరువాత అనేక విషయాలను గురించి నేర్చుకుంటాడు. ఈ విధంగా శిశువుకి నేర్పే ప్రక్రియలో సాంఘికీకరణ ప్రధానపాత్ర పోషిస్తుంది. సాంఘికీకరణ సాధనాలు ప్రత్యేక మూర్తిమత్వ అభివృద్ధికి అనేక విధాలుగా దోహదం చేస్తాయి.

## 8.8 చదవదగిన పుస్తకాలు :


1. Jhonson, Harry M. Sociology : a Systematic Introduction Allied Publishers, New Delhi, 1983
2. Sharma R.N. : Principles of Sociology. Media Promoters and Publishers, 1977
3. Bossard, J.H.S. : The Sociology of Child Development, Harper, 1954
4. Cooley C.H. : Human Nature and Social order, Scribner's, 1902

5. Maciver, R.M. and Page, Society : An Introductiory Analysis Mecmillan, London.

6. Ogburn W.F. and M.F. Nimkof : A Handbook of Sociology, Routledge & Kegan paul, London

7. Broom Leonard and Philip Selznick : Sociology. A Text with a Adopted eadings.

8. Goode, William, : J. Principles of Sociology Mc graw - Hill, New York.

9. Ross, Laurence, : H. Perspectives on the Social order : Readings in Sociology.

10. Davis, Kingsley : Human Society

11. Goode : Principles of Sociology.


## 8.9 ప్రశ్నలు :

1. సాంఘికీకరణమును నిర్వచించి, సాంఘికీకరణ ప్రక్రియను చర్చించుము ?
2. C.H. కూలే దర్పణ - ఆత్మ భావనను సోదాహరణముగ తెలియజేయుము ?
3. సాంఘికీకరణము యొక్క ముఖ్యమైన సాధనాలు ఏవి ? వాటిలో ఏ రెండింటినైనా చర్చించుము ?
4. ప్రాభావిక సాంఘికీకరణమునకు దోహదం చేసే కారకాలను వివరింపుము ?
5. ఈ క్రింది వానిలో ఏ రెండింటినైనా వ్రాయుము

ఎ) సమవయసు సమూహం

బి) పునఃసాంఘికీకరణం

సి) ఇడ్ మరియు ఈగో

**Dr. V. Venkateswarlu**

## పాఠం - 9

# సామాజిక నిర్మితి - సామాజిక వ్యవస్థ

విషయ సూచిక


9.0. ఉద్దేశ్యాలు

9.1 పరిచయం

9.2 సామాజిక వ్యవస్థ - అర్థం

9.3 సామాజిక వ్యవస్థలో నిర్మితి పాత్ర

9.4 సామాజిక వ్యవస్థ విధి నిర్వహణలో సమస్యలు

9.5 విలువలు

9.6 సారాంశము

9.7 చదవదగిన గ్రంథాలు

9.8 ప్రశ్నలు


### 9.0. ఉద్దేశాలు

ఎ) సామాజిక వ్యవస్థను చర్చించుట

బి) సామాజిక వ్యవస్థ నిర్మాణమును వివరించుట

సి) సామాజిక నిర్మితిని దాని ఆర్థిక నిర్వచనాన్ని అధ్యయనం చేయడం

డి) సామాజిక వ్యవస్థలోను సాధారణ లక్షణాలను అధ్యయనం చేయడం

ఇ) సామాజిక వ్యవస్థలోని ప్రాముఖ్యతను చర్చించుట

### 9.1 పరిచయం :

పద్ధతి అంటే విధానము సంబంధం కల్గిన ప్రతులు సామాఖ్య. ఈ సమాఖ్యలో వివిధ భాగాలు కలిసి వుంటాయి. సూక్ష్మంగా చెప్పాలంటే పద్ధతి క్రమములో చెప్పబడినదే. ఈ పద్ధతి ఈ క్రింది లక్షణాలను కల్గి ఉంటుంది.

1. పద్ధతి వివిధ భాగాల యొక్క సమ్మేళనం

2. కేవలం ఈ భాగాలను దగ్గర చేయడమే పద్ధతి అనిపించుకోదు.

3. తల్లి దండ్రులు ఆసించే ప్రవర్తన, పిల్లల నుండి ఆశించే ప్రవర్తన భిన్నంగా ఉంటుంది.

4. భౌతిక పర్యావరణం నుంచి సామాజిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది.

5. భౌతిక వాతావరణంలోని లక్షణాలు గురుత్వాకర్షణ శక్తి, ప్రాణవాయువు నిష్పత్తి, సూర్యరశ్మి, ఇవి అన్నిటిపై సామాన్యంగా సామాజిక వ్యవస్థకు దోహదం చేస్తాయి.

10. సామాజిక వ్యవస్థలోని అవకాశాలు, దాని యొక్క పరిధి పర్యావరణం పై ఆధారపడి ఉంటుంది.

11. సమాజంలో ఉన్నటువంటి భౌతిక పర్యావరణం వలన అక్కడ నివశిస్తున్నటువంటి ప్రజల యొక్క లైంగిక సంబంధాలను తద్వారా శిశు జననాలవలన ఈ సమాజిక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది.

12. సామాజిక విధానంలో ప్రజల యొక్క వయస్సువారి యొక్క స్త్రీ, పురుష నిష్పత్తి గూడా వ్యవస్థ అభివృద్ధికి దోహదం చేస్తుంది.

13. సామాజిక వ్యవస్థలోని వ్యక్తుల యొక్క భేదాభిప్రాయాలలో పాల్గొనే విధానం మీద అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

14. భౌతిక పర్యావరణంలో వస్తున్నటువంటి మార్పులకు అనుగుణంగా సామాజిక వ్యవస్థకు మార్పు అవసరం. స్థిరత్వం, సర్దుబాట్లు, సామాజిక విధానాన్ని బ్రతికించడానికి దోహదం చేస్తాయి.

15. సామాజిక వ్యవస్థ పూర్తిగ పరస్పర చర్య నుంచి జన్మిస్తుంది.

16. ఈ పరస్పర చర్య అర్థవంతంగా ఉండాలి. అర్థం లేని పరస్పర చర్య వ్యవస్థను రూపొందించదు.

17. సామాజిక వ్యవస్థ ఒక ఐక్యత. ఇందులో భాగంగా సంస్థలు, కట్టుబాట్లు, నియమాలు, పద్ధతులు, మరియు చట్టం. ఈ వ్యవస్థలను కట్టడి చేస్తుంది.

18. విధి నిర్వహణలో సామాజిక వ్యవస్థ ముఖ్య పాత్ర పోషిస్తుంది.

19. సామాజిక వ్యవస్థ, సంస్కృతి పరస్పర చర్యల మీద ఆధారపడి ఉంటుంది. సాంస్కృతిక విధానం సమాజంలో ఉన్న విభేదాలను, అసమానతలను తొలగిస్తుంది.

20. సామాజిక వ్యవస్థ పర్యావరణంలో ఒక భాగం.

### 9.2. సమాజిక వ్యవస్థ - అర్థం

టాల్‌కాట్ పర్సన్స్ ప్రకారం సామాజిక వ్యవస్థలోని ఒక అంతర్‌భాగమే సామాజిక వ్యవస్థ, సామాజిక నిర్మితి కంటే చాలా విశాలమైన భావన అనీ, వ్యవస్థ అనే భావనలోనే నిర్మితి వ్యవస్థాపన ప్రకార్యం అనే భావాలున్నాయనీ ఈయన చెప్పాడు. అందు చేతనే సామాజిక ప్రక్రియలు ప్రకార్యాలకంటే, సామాజిక నిర్మితికి ఎక్కువ స్థిరత్వం ఉన్నదని పార్సన్స్ చెప్పాడు.

సమాజిక వ్యవస్థ, సాంస్కృతిక కట్టుబాట్లు మరియు పరస్పర చర్యలమీద ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థలో వ్యక్తి ముఖ్య పాత్ర పోషిస్తాడు. వ్యక్తి యొక్క ప్రవర్తన ఇతరులను ప్రభావితం చేస్తుంది. ఈ ప్రవర్తన సామాజిక సంస్థల ద్వారా నిర్దేశిస్తుంది, లేదా అదుపు చేస్తుంది.

సామాజిక వ్యవస్థ ఒక సంస్థ అది అభివృద్ధి చెందడానికి క్రమ శిక్షణ అవసరం. క్రమ శిక్షణతో పాటు పరస్పర చర్య, మరియు విధి నిర్వహణ, సంబంధమైనటువంటి సామాజిక విధానంకావాలి.

సామాజిక నిర్మితిలో సామాజిక పరస్పర చర్య ముఖ్య పాత్ర పోషిస్తుంది. సామాజిక నిర్మితిక సామాజిక వ్యవస్థకు చాలా దగ్గర సంబంధాలు ఉన్నాయి. అందులో భాగంగా రాజకీయ వ్యవస్థ, మతపరమైన వ్యవస్థ, విద్యావ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ, ఈ వ్యవస్థలన్నింటిలోను వ్యక్తి పరస్పర చర్య ద్వారా ముఖ్యపాత్ర పోషించగలడు.

సామాజిక పద్ధతిలో ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తుల ప్రత్యక్షంగా లేక పరోక్షంగా కట్టుబడి ఉంటారు. సామాజిక వ్యవస్థ అధ్యయనంలో సామాజిక శాస్త్రవేత్త. వ్యక్తి మరియు సమూహము యొక్క ప్రవర్తనను అర్థం చేసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. సామాజిక శాస్త్ర

వేత్తకు, చాలా విషయాలు కనబడవు. అన్ని సామాజిక వ్యవస్థలు వాటి యొక్క అభివృద్ధి వ్యక్తుల మీద ఆధారపడి వుంటుంది. ప్రతి వ్యక్తి సామాజిక వ్యవస్థలో ఏదో ఒక పాత్ర పోషించవలసి వుంటుంది.

సామాజిక పరస్పర చర్య వ్యక్తుల యొక్క ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుంది. వ్యక్తులు మధ్య పరస్పర చర్య జరిగినప్పుడు క్రొత్త విషయాలు బయటికి రావడం జరుగుతుంది. సామాజిక వ్యవస్థ ఒక వయస్సుకు ఒక ప్రదేశానికి, ఒక సమాజానికి సంబంధించిన విషయం ఈ సామాజిక వ్యవస్థ అన్ని చోట్ల అన్ని సమాజాలలో ఎప్పటిలాగా ఉండదు.

ఈ సామాజిక వ్యవస్థ సమాజంలో ఉన్నటువంటి వయస్సులకు ఆధారంగా, సరిహద్దులు మీద మరియు, సమాజాల మీద ఆధారపడి కాలానుగుణంగా మార్పు చెందుతుంది. ఈ సామాజిక వ్యవస్థ నిత్యము మారుతు అస్థిరత్వానికి దూరంగా ఉంటుంది. కొన్ని సమాజాలలో సామాజిక వ్యవస్థలు, ఎక్కువగా అభివృద్ధి చెందుతు. అసమానతలకు దారితీస్తుంది. ఈ అసమానతలు కొంత కాలం వరకు ఉంటుంది. ఈ సామాజిక వ్యవస్థవలన సమాజం నిరంతరం నడుస్తూ వుంటుంది.

## 9.3 సామాజిక వ్యవస్థలో నిర్మితి పాత్ర :

సామాజిక నిర్మితి వ్యక్తుల యొక్క సంబంధాల మీద ఆధారపడి వుంటుంది. సామాజిక నిర్మితిలో, సమాజ అభివృద్ధికి ఇది దోహదం చేస్తాయి.

1. సామాజిక వ్యవస్థలో చిన్న చిన్న సమూహాలు, వివిధ రకాల సంబంధాలను కల్గి ఉంటాయి.
2. వివిధ రకాల పాత్రలు అనేక రకాలు స్థూల వ్యవస్థలలోను, భాగాలలోను, వీటిని మనము చూడగల్గుతాము. ప్రతి పాత్ర ఈ ప్రమాణాలతో ముడి పడి ఉంటాయి.
3. అదుపు చేసే ప్రమాణాలు, చిన్న భాగాలను పాత్రలను నడిపిస్తాయి.
4. సాంస్కృతిక విలువలు సమూహాలు, భాగాలు, ప్రమాణాలు, విలువలు ఇవి అన్ని నిర్మితిలో భాగాలు.

## 9.4. సామాజిక వ్యవస్థ విధి నిర్వహణలో సమస్యలు :

ప్రతి సామాజిక వ్యవస్థ 4 రకాలైనటువంటి సమస్యలను పరిష్కరించాలి.

1. విధాన అజమాయిషి ఉద్రిక్తత అజమాయిషి
2. అనుసరించడం
3. లక్ష్య సాధన,
4. సమైఖ్యత
5. సామాజిక నిర్మితి ఈ సమస్యలను చాలా వరకు పరిష్కరిస్తుంది. పరిష్కరించుకోలేని పరిస్థితిలో వ్యవస్థ ప్రతిపత్తిని తన ఉనికిని కోల్పోయి అంతరించిపోతుంది.
6. సామాజిక నిర్మితిలో సమస్యల పరిష్కారంలో భాగంగా వ్యవస్థ యొక్క అవసరాలను సామాజిక ప్రమాణాలు, అవసరాలును, దృష్టిలో పెట్టుకొని సామాజిక నిర్మితిలో వీటిని పరిష్కారం చేయడం జరుగుతుంది.

**1. విధాన అజమాయిషి, ఉద్రిక్తత అజమాయిషి :** సామాజిక వ్యవస్థ విధానాన్ని సామాజిక నిర్మితి, నిర్వహించడం సామాజిక వ్యవస్థలో భాగంగా చెప్పవచ్చును.

ఆవ్యవస్థలో ఉన్న పాత్రలు ఉపభాగాలు అచ్చట జరుగుతున్న మార్పులకు అనుగుణంగా గౌరవ స్వాభవమును పెట్టుబడిగా పెట్టవలసిన అవసరం ఉంది. సామాజికీకరణ పద్ధతిని ఈ సామాజిక వ్యవస్థ అవలంభించాలి. దానిలో భాగంగా సాంస్కృతిక విధానాన్ని వ్యక్తిత్వాలను, చొప్పించాలి.

సామాజిక విధానాలు, సాంఘీకరణ ద్వారా నేర్చుకోవడం ద్వారా పునఃచ్చరణా విధానాల ద్వారా పద్ధతుల ద్వారా మత సంబంధమైన సంస్కరణల ద్వారా మార్పు తీసుకురావడం జరుగుతుంది.

ఈ సామాజిక వ్యవస్థలో వ్యక్తిగతమైన సమస్యలు తలెత్తినప్పుడు, సామాజిక వ్యవస్థ వాటిపై ఫలిస్తుంది.

ఉదా : కుటుంబ వ్యవస్థలో కుటుంబ వ్యక్తుల యొక్క సమస్యలు, మానసిక వత్తిడులను తగ్గిస్తూ వారికి ప్రోత్సాహాన్ని అందిస్తూ వారికి ఏర్పడిన చిన్న చిన్న భౌతిక సమస్యలను కూడా ఈ వ్యవస్థ ద్వారా నయం చేయబడుతుంది.

**2. అనుసరించడం :** ఏ సామాజిక వ్యవస్థ అయినా కూడా, సామాజిక మరియు అసామాజిక పర్యావరణంను అనుసరిస్తుంది.

**3. లక్ష్య సాధన :** ప్రతి సమాజిక వ్యవస్థ ఒకటి లేక మరిన్ని లక్ష్యాలను సాధించడానికి, సహకారాన్ని వినియోగించడం జరుగుతుంది. లక్ష్య సాధనలో భాగంగా అనుసరించడం. సామాజిక వ్యవస్థ కూడా, సామాజిక మరియు అసమాజిక పర్యావరణంను అనుసరిస్తుంది.

**4. సమైక్యత :** విధాన అజమాయిషి ఉద్రిక్తత అజమాయిషి ఇవి రెండు కూడా సమైఖ్యతలో భాగాలు, వీటి మధ్య సంబంధాలతో సమైక్యత ముడిపడి ఉంటుంది. ఈ వ్యవస్థలో ఉన్న సభ్యులు, ఒకరికి ఒకరిపై నమ్మకంతో వ్యవహరించాలి.

**5. సామాజిక నిర్మితి :** సామాజిక, సంస్థలు, సామాజిక నిర్మితి ఉపయోగించి మనం సమాజంలో ఉన్న వ్యక్తులయొక్క ప్రవర్తనను అధ్యయనం చేయవచ్చును. సామాజిక నిర్మితిని అధ్యయనం చేసినప్పుడు. సామాజిక సంస్థలతో పోల్చి అధ్యయనం చేయాలి. సామాజిక నిర్మితిలో వ్యక్తుల మధ్య సంబంధాలు, పరస్పర చర్యలు ముఖ్యం. ప్రతి సమాజానికి ఒక నిర్మితి ఉంటుంది. అందులో భాగంగా జటిలమైన సంస్థలు, శక్తి నిర్మాణం, అంతస్తు, ఇవి అన్ని కూడా పరిగణలోకి తీసుకోవలసి వస్తుంది.

ఉదా : భారత దేశంలో కుల వ్యవస్థ.

సామాజిక నిర్మితి ఒక ముఖ్యమైన భాగం. అందులో మానవ సమాజము, సామాజిక సమాజం ఉంటుంది. "జాన్సన్ ప్రకారం సామాజిక నిర్మితి వ్యక్తుల మధ్య సత్ సంబంధాలు కల్గి ఉంటుంది. అందులో భాగంగా ఈ సామాజిక నిర్మితికి వ్యక్తులు, సమూహాలు, ముఖ్యమైన పాత్ర పోషిస్తారు." "టాల్కాట్ పార్సెన్ ప్రకారం సామాజిక నిర్మితిలో సంస్థలు అను సంధాన భాగాలు, సామాజిక అనుసరణ, మరియు అంతస్తులు, విధులు, ప్రతి వ్యక్తి అవలంబించవలసిన అవసరం ఉంది.

సామాజిక నిర్మితి ఒక క్రమమైన నిర్మాణం, వ్యక్తుల సామాజిక సంబంధాల కలయిక. అందులో భాగంగా వ్యక్తులు విభిన్న పాత్రలు పోషిస్తారు. సామాజిక నిర్మితిలో ముఖ్యమైన నిర్వచనాలు.

1. ఈవెన్స్ ప్రకారం "సామాజిక నిర్మితి అనగా సమూహాల మధ్య ఉన్నటువంటి సంబంధాలు, మరియు వ్యక్తిగతమైన సంబంధాలు.'

2. నోడెల్ ప్రకారం నిర్మితి బాగాల యొక్క క్రమబద్దీకరణ, రవాణా చేయగలిగినటువంటి బాగాలుగా భావించవచ్చును.

3. కారల్ మార్క్సిసిజం ప్రకారం సమాజ నిర్మితి అనగా పరస్పర చర్యల కూడిక. పరిశీలన ద్వారా ఆలోచన ద్వారా ఉత్పన్నమైనటువంటివి.

4. టాల్కాట్ పర్సన్స్ ప్రకారం సామాజిక నిర్మితి అనే పదం సంస్థల మధ్య సంబంధాలకు సంస్థలకు సత్ సంబంధమైన మరికొన్ని సంస్థలకు సామాజిక ప్రాతిపదికపై ఉత్పన్నమైన అంతస్థులు మరియు పాత్రలు వ్యక్తి యొక్క ప్రాతిపదికపై ఆధారపడి ఉంటుంది.

5. Daryll Forde and Rad Cliffbrown ప్రకారం సామాజిక వ్యవస్థలో ఉన్నటువంటి బాగాలలో భాగంగా మానవుడు ముఖ్య భాగం. ఈ వ్యవస్థ మనుష్యుల యొక్క సత్ సంబంధాలమీద అందులో ఉన్నటువంటి సంస్థల మీద ఆధారపడి ఉంటుంది. క్రమబద్దీకరించబడి ఉంటుంది.

## 9.5 విలువలు :

విలువ అనగా క్రమబద్ధీకరించబడినటువంటి సాంస్కృతిక కట్టడి. వ్యక్తులు ఈ విలువలను సమాజం చేత ఆమోద ముద్ర వేయడం జరుగుతుంది.

ఈ విలువలు అనేవి సమాజంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. వ్యవస్థలను సరళీకృతం చేయడానికి పెంపొందించడానికి, సామాజిక స్పృహ కల్గించడానికి ఈ విలువలు తోడ్పడతాయి. ఈ విలువల వలన చాలా వరకు ఉత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించగలము.

ఈ విలువలు సామాజిక జాగృతికి దోహద పడతాయి. విలువలు సామాజిక కట్టడలకు భిన్నంగా ఉంటాయి. విలువలు చాలా వరకు సామాన్యంగా ప్రతి సమాజంలో ఉంటాయి. ఈ విలువలు రెండు రకాలు అవి :

1. వ్యక్తి విలువలు

2. సామాజిక విలువలు

**1. వ్యక్తి విలువలు :** ఈ విలువలను ప్రతి వ్యక్తి తను సొంతంగా వినియోగించడం జరుగుతుంది. ఇది సొంత విలువ, ధనము, అధికారం, శక్తి, ఇవన్ని కూడా వ్యక్తిగత విలువలు.

**2. సామాజిక విలువ :** సామాజిక విలువలను వ్యక్తులు మరియు మూర్తిమత్వం ద్వారా మనం వీక్షించవచ్చును. ఈ సామాజిక విలువలు, వ్యక్తి యొక్క ఆలోచనను, ప్రవర్తనను, నియంత్రిస్తుంది. సామాజికీకరణాలలో సామాజిక విలువలకు ముఖ్య పాత్ర పోషిస్తు సామాజిక విలువలను వ్యక్తుల ద్వారా పెంపొందిస్తుంది. అలా ఉత్పన్నమయ్యే విలువలు కొన్ని సందర్భాలలో ప్రక్కదోవ పట్టిన సామాజిక విలువల వలన స్థిరత్వం కోల్పోవడం జరుగుతుంది. సామాజిక విలువల పెంపొందించటం. వ్యక్తుల యొక్క ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది.

**3. శక్తి :** శక్తి అనగా ఒక వ్యక్తి యొక్క సామర్థ్యం చేత ఇతరులను నియంత్రించబడు లక్షణం. సామాజిక వనరులను ఉపయోగించి జనజాగృతికి దోహదం చేస్తుంది. శక్తి యొక్క సంబంధాలు, సమాజంలో ప్రతి మూలకు చేరుతుంది. సామాజిక వ్యవస్థలో సుస్థిరత్వానికి, సమన్వయం చేయుటకు ఈ శక్తిని వినియోగిస్తారు. ఈ శక్తి సమాజం మార్పు చెందడానికి ఉపయోగపడుతుంది. సమాజంలో ఉన్నటువంటి వ్యక్తుల మీద పరిసరాలపై వారి ఆలోచనలపై ఆధారపడి ఉంటుంది. శక్తి అనేటువంటిది అచ్చట ప్రజలు, వారి పరిసరాలు మీద ఆధారపడి శక్తి కేవలం సమాజంలో కొందరి వద్దనే ఉంటుంది. క్రింది వర్గంలో ఉండే ప్రజలకు ఈ శక్తి ఏవిధంగా అందుబాటులో ఉండదు. ఈ శక్తి అనేది ధనిక వర్గాల ప్రజలనే పోషిస్తుంది. శక్తి అనేది కుల వ్యవస్థ మీద ఆధారపడి ఉంటుంది. ఇది ఎక్కువగా ఉన్నత కులం వారి చేతులు మీద ఆధారపడి వుంటుంది. దీని వలన దళితులు, పేదలు అసమానతలకు చోటు చేసుకుంటున్నాయి.

**4. అధికారం :** అధికారం శక్తికి ప్రతి రూపం ఏ వ్యక్తి అయితే ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉంటాడో ఆ వ్యక్తి శక్తిని మరియు అధికారాన్ని చెలాయిస్తాడు. నిర్దేశిస్తాడు. ఈ శక్తి మరియు అధికారం రెండు దగ్గర సంబంధాన్ని కలిగి ఉంటాయి.

అధికారం ద్వారా శక్తిని వినియోగిస్తూ, నిర్దేశిస్తు, కార్యక్రమాలను నడపడానికి దోహద పడతాయి. ప్రతి వ్యవస్థ ఈ అధికారాన్ని వినియోగించడం జరుగుతుంది.

**5. సమూహాలు :** సమూహాలు అనగా వ్యక్తుల యొక్క పరస్పర చర్యల ద్వారా ఉత్పన్నమైన సమ్మేళనము. ఈ సమ్మేళనంలో ప్రతి వ్యక్తి యొక్క ప్రవర్తన సమూహము మీద ఆధారపడి వుంటుంది. ఆచారాలు, సాంప్రదాయాలు నియమాలు, ప్రవర్తనలు విలువలు, ఇవి అన్ని కూడా సామాజిక సమూహాలలో అంతర్ భాగాలు. ఆ సమూహాలలో ఉన్న వ్యక్తులు ఐకమత్యం కల్గి ఉంటారు. వారి యొక్క అవసరాలను

ప్రక్కన పెట్టి మనం అంతా ఒక్కటి అనే భావనను కలుగజేస్తుంది. ప్రతి సమూహోమునకు కొన్ని ప్రమాణాలు ఉంటాయి. వీటిని సభ్యులు అచరణలో పెట్టవలసిన అవసరం వుంది. ఈ సమూహాలు, సమాజమునకు భిన్నంగా కన్పిస్తాయి. సమాజంలో సభ్యత్వం మామూలు విషయం. ఈ సామాజిక సమూహాలను అనేక రకాలుగా వర్గీకరించారు. కూలే అనే సామాజిక శాస్త్ర వేత్త సమూహాలను ఈ విధంగా పేర్కొనడం జరిగింది.

ప్రాథమిక సమూహాలు (కుటుంబం, సమూహోము)

ద్వితీయ సమూహాలు (స్కూల్, సంఘాలు)

ప్రాథమిక సమూహాలలో వ్యక్తుల మధ్య సంబంధాలు ముఖా ముఖి సంబంధాలు ఉంటాయి. ప్రాథమిక సమూహోము యొక్క పరిమాణం చిన్నదిగా ఉంచడం వలన ప్రతి వ్యక్తి ఎదుటి వ్యక్తిపై సంపూర్ణ అవగాహన కల్గిఉంటాడు.

ద్వితీయ సమూహాలలో అంత సంబంధాలు ఉండవు. ఎందుకనగా ఈ సమూహాలు పెద్ద పరిమాణంలో ఉంటాయి.

**6. సంఘాలు :** సమాజంలో ఉండే సమస్యలను పరిష్కరించడానికి, విలువలను కాపాడడానికి, భద్రత కల్పించడానికి సాంఘీక న్యాయం కొరకు వ్యక్తులు, సంఘాలుగా ఏర్పడి ఒకరికి ఒకరు తోడ్పడి వారి సమస్యలను ఈ సంఘాల ద్వారా పరిష్కరించుకొంటారు.

ఉదా : కుటుంబం, కార్మిక సంఘాలు, సాంస్కృతిక సంఘాలు మొదలైనవి.

సంఘాలు స్థాపించడంలో ముఖ్య ఉద్దేశ్యము సాంఘీక న్యాయం మరియు సమానత్వం కొరకు పాటుపడతాయి. అన్ని వర్గాలలో అన్ని సమాజాలలో సంఘాలను చూడవచ్చును. సంఘాలలో సభ్యత్వం, స్వచ్ఛందం. ఈ స్వచ్ఛందంగా చేస్తున్న కార్యకలాపాలకు, చట్టం మరియు నిర్దేశించబడిన లేదా వ్రాయబడిన పద్ధతులు కూడా ముఖ్యం. ఎవ్వరైతే చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తారో వారికి సభ్యత్వం చెల్లదు.

**7. సముదాయాలు (Community) :** సముదాయం అనగా సామాజిక సమూహాలలో ఉన్న వ్యక్తులు, వర్గం అనేది సామాజిక సమూహోము ప్రతి రూపము. ప్రజలు బాగస్వామ్య జీవితం అలవర్చుకోవాలి. భాషా, కట్టుబాట్లు నీతి, నియమాలు, సంస్కృతులలో భాగస్వామ్యాన్ని కల్గి ఉంటారు. ఇక్కడ వ్యక్తులు, ప్రజలు, నిర్దేశితమైనటువంటి ప్రాంతములో జీవితము గడుపుతారు. సముదాయం అనేవి వాటి అంతట అవి ఉత్పన్నమైనవే. ఏ చట్టం దానిని రూపొందించలేము. ప్రతి వ్యక్తి ఏదో ఒక వర్గంలో పుట్టినవాడె ప్రతి సముదాయంనకు ఒక పేరు ఉంటుంది.

**8. సామాజిక సంస్థలు :** సామాజిక సంస్థలలో ప్రవర్తనకు సంబంధించిన విలువలు, ప్రమాణాలు, ఒడంబడికలు, లిఖిత, లేదా అలిఖిత, న్యాయ సహితులు, నియమము నిబంధనలు, చట్టాలు, తాత్విక సిద్ధాంతాలు, ఉంటాయి. సంస్థలు, స్వభావ సిద్ధంగా ఉంటాయి. సంస్థలు రూపాలు సమాజములోని ప్రజల ఆచార సంప్రదాయాలలోను, కర్మకాండలలోను, వ్యక్తుల అలవాట్లలోను అభివృత్తులలోను స్పష్టంగా కన్పిస్తాయి.

**నిర్వచనం :** వివిధ సమాజ శాస్త్ర వేత్తలు సంస్థను వివిధ రకాలుగా నిర్వచించారు. కొంతమంది పెద్ద తరహా వ్యవస్థాపనలను, సంస్థలుగాను, చిన్న చిన్న వ్యవస్థాపనలను, సంఘాలుగాను పేర్కొన్నారు. ఏ పరిమాణంలో ఉన్న వ్యవస్థనైనా సంఘంగాను, వ్యవస్థా పూర్వకంగాను చేసే ప్రతి ప్రకార్యంగాను, సంస్థగాను నిర్వచించవచ్చును.

డేవిస్ ప్రకారం సమాజంలో ఒకటిగాని లేదా అంతకన్నా ఎక్కువగాని ప్రకార్యాలతోబాటు నిర్మితమైన ప్రమాణాలు, సమాజిక రీతులు, జీవన రీతులు, చట్టాలు మొదలైన వాటన్నింటిని కలిపి సంస్థగా పేర్కొనవచ్చును. అంటే వ్యవస్థాయుతమైన జన బాహుళ్యం సంఘంగాను, వ్యవస్థాపితమైన ప్రవర్తనను సంస్థగాను పేర్కొనవచ్చును.

సంస్థలు కొన్ని శాశ్వత ప్రమాణాలను నెలకొల్పడాన్ని సంస్థీకరణం అంటారు. ఈ ప్రమాణాలే సభ్యులకు అంతస్థులను తద్వారా పాత్రలను ఇచ్చి, ఆ పాత్ర విధులను ప్రకార్యాలను తెలియజేస్తాయి. ప్రమాణం అంటే వ్యక్తుల ప్రవర్తన ఒక ప్రత్యేక రీతిగా ఉండాలి. అని ఆశించడం అందుచేత సంస్థీకరణాలలోని ప్రవర్తన తక్కిన సమాజ సభ్యులు ఆశించిన విధంగా ఒక క్రమ పద్ధతిలో ఉంటుంది.

## 9.6 సారాంశము :

సామాజిక వ్యవస్థలో సమూహాలు, సంస్థలు మరియు సమాజాలు ఉంటాయి. సమూహాలు మిగిలినవాటికంటే భిన్నంగా అన్ని వ్యవస్థలలోను ఉంటాయి. సమాజం సంస్థలు స్వభావ సిద్ధంగా అమూర్తంగా ఉంటాయని పైన పేర్కొన్నాం. సమాజంలోని ప్రజల నిత్యావసరాలను తీర్చడానికి కొన్ని ఆచారణాయోగ్యమైన పద్ధతులను ప్రజలే రూపొందిస్తారు. క్రమక్రమంగా ఈ అచరణా పద్ధతులే, సర్వ జనామోదమైన ఆచరణ పూర్వక పద్ధతులుగా రూపొందుతాయి. తర్వాత, ఇవి జనాభావ సంప్రదాయాలలో సమన్వయం చెంది జనాభావ సంప్రదాయం ఆమోదంతోనే సమాజంలో పటిష్టమైన సంస్థలుగా రూపొందుతాయి.

సమాజంలోని వ్యక్తుల ప్రతి మౌలిక అవసరాన్ని తీర్చడానికి ఒక్కొక్క ప్రత్యేక సంస్థ ఉంటుంది. సంస్థలు, సమాజంలోని వ్యక్తులు అవసరాలను తీర్చడానికే ఆవిర్భవిస్తాయి. సమాజ వ్యవస్థాపనలోని ప్రకార్యాలన్నీ సంస్థలలో ఇమిడి ఉంటాయి. వ్యక్తుల, శారీరక, మానసిక ఉద్యోగిక ప్రాదమిక అంతర్లీనమైన కోర్కెలను సంపూర్ణంగా, సంతృప్తికరంగా, సమాజం ఆమోద యోగ్యంగా తీర్చుకోవడానికి ఈ సంస్థలు, బాగా తోడ్పడతాయి. మానవుని మౌలిక అవసరాలైన తిండి, బట్ట, గృహ వసతి, నిద్ర, లైంగిక, తృప్తి మొదలైనవి సంస్థల ద్వారానే తీరతాయి.

సంస్థలలో కొన్ని శాశ్వత ప్రమాణాలను నెలకొల్పడాన్ని స్థిరీకరణం అంటాము. ఈ ప్రమాణాలే సభ్యులకు అంతస్థులను తద్వారా, పాత్రలను ఇచ్చి అపాత్ర విధులను, ప్రకార్యాలను తెలియజేస్తాయి. ప్రమాణం అంటే వ్యక్తుల ప్రవర్తన ఒక ప్రత్యేక రీతిగా ఉండాలి. అని ఆశించడం అందుచేత సంస్థీకరణలోని ప్రవర్తన తక్కిన సమాజ సభ్యులు ఆశించిన విధంగా ఒక క్రమ పద్ధతిలో ఉంటుంది.

సంస్థలలోని వివాహ విలువలు, కుటుంబ విలువలు, రాజకీయ విలువలు, ఆర్థిక విలువలు, విద్యా విషయక విలువలు, మత విలువలు సమాజ సభ్యులకు ఏది వాంఛనీయమో అవాంఛనీయమో, ఏది నైతికమో, ఏది అనైతికమో, సమాజ శ్రేయస్సుకు ఏది అవసరమో ఏది అవసరం కాదో వీటికి సంబంధించిన విషయాలను తెలియజేస్తాయి.

సామాజిక సంస్థలలో ప్రవర్తనకు సంబంధించిన విలువలకు ప్రమాణాలు ఆదర్శ సిద్ధాంతాలు ఉంటాయి. వ్యవస్థాపూర్వకంగా పనిచేసే ప్రతి ప్రకార్యాన్ని సంస్థగా పేర్కొనవచ్చును. సమాజంలో ముఖ్యంగా ఐదు రకాలైన సంస్థలు ఉంటాయి. సంస్థలు స్వభావ సిద్ధంగా అమూర్తంగా ఉంటాయి. సంస్థలు, సమాజంలోని వ్యక్తులు అవసరాలను తీర్చడానికే ఆవిర్భవిస్తాయి. సంస్థలలో కొన్ని శాశ్వత ప్రమాణాలను నెలకొల్పడానికి సంస్థీకరణం అంటారు. సంస్థలు కొన్ని ప్రకార్యాలను కల్గి ఉంటాయి.

## 3.10. చదవ దగిన గ్రంథాలు :


1. Aron, Raymond, Progress and Disillusion : The Dialestics of Modern Society. Praeger, New York. 1968
2. Boguslaw, Robert. The New utopians : A study of System Design and Social Change. Prentice Hall, Englewood Chiffs, 1965.
3. Gerald R. Leslie et.al. Introductory Sociology : Order and Change in Society. Oxford University Press, New York, 1976.

4. Ogburn, William F. and Meyer F. Nimkoff : Sociology. The Reverside Press, Massachusetts, 1958.

5. Bala Subramanyam, Palayam, M : An introduction to Sociology : A Study of Human action and interaction. Mac Millan India, 1981.

6. Harry M. Johnson Sociology : A Systematic Introduction. Allied publishers, New Delhi, 1983.

7. Sharma, R.N. Principle of Sociology. Media promoters and Publishers, Bombay, 1993.

8. Jayaram. N. Introductory Sociology, Mac Millan India, 1987.

## 9.8 ప్రశ్నలు :

1. సామాజిక వ్యవస్థను చర్చించుము.
2. సామాజిక వ్యవస్థ లక్షణాలు తెలుపుము.
3. సామాజిక వ్యవస్థ లక్షణాలను చర్చించుము.
4. సామాజిక నిర్మితిలోని మౌలిక అంశాలను వివరింపుము.
5. ప్రమాణము యొక్క ప్రాధాన్యతను చర్చించుము.

**Dr. Y. Ashok Kumar**

పాఠం - 10

# సంస్కృతి - భాగాలు

విషయ సూచిక

10.0. ఉద్దేశ్యాలు
10.1 ఉపోద్ఘాతము
10.2 సంస్కృతి-నిర్వచనాలు
10.3 సంస్కృతి-లక్షణాలు
10.4 సాంస్కృతిక - ప్రకార్యాలు
10.5 సాంస్కృతి-విశ్వజనీనమైన కారకాలు
10.6 సాంస్కృతిక వైరుధ్యాల - కారకాలు
10.7 సాంస్కృతిక లక్షణాలు
10.8 సాంస్కృతిక - మిశ్రమం
10.9 సాంస్కృతి - భాగాలు
10.10 సారాంశము
10.11 చదవదగిన గ్రంథాలు
10.12 ప్రశ్నలు

## 10.0 ఉద్దేశ్యాలు:

సంస్కృతి భావనను అర్థము చేసుకొనుట
సంస్కృతి యొక్క నిర్వచనాలను విశ్లేషించుట
సంస్కృతి యొక్క లక్షణాలను కార్యాలను తెలుసుకొనుట
సంస్కృతి యొక్క భిన్నత్వాన్ని పరిశీలించుట
సంస్కృతిలోని భాగాలను తెలుసుకొనుట

## 10.1 ఉపోద్ఘాతం :

సంస్కృతి వ్యక్తి సరళీకృతమైన ప్రవర్తన, సంస్కరించబడిన, మేధా పరాకాష్ఠ, మానవ సృజనాత్మకత మరియు లలితమైన జీవనంను సంస్కృతి అనవచ్చును.

ఏ వ్యక్తి అయితే మెరటుగా, మోటుగా, నిరక్షరాస్యుడో, చదువులేనివాడిగా వుంటాడో సంస్కృతి లేనివాడిగా పరిగణించబడతాడు మానవ శాస్త్ర భావనలో ఏ వ్యక్తి కూడా సంస్కృతి లేనివాడు కాదు, ప్రతి మానవునిలో సంస్కృతి వుంటుంది. ప్రతి సమాజంలో సంస్కృతి

వుంటుంది, కొన్ని సంస్కృతులు సులభముగా, కొన్ని క్లిష్టంగా వుంటుంది. సంస్కృతి జీవనానికి రూపకల్పన ఇవి మానవుని జీవనంకు మూలం. మానవ జీవనం, సామాగ్రి, కనీస వస్తువులు లేక దుర్లభమౌతుంది.

సంస్కృతి అనగా మానవుడు తన జీవనోపాదికి పరిసరాలను తన ఆదీనంలోనికి తీసుకోవడం. మనో పరిపక్వం వలన మేధా పరిపక్వం వలన దీనివి చేయగలిగాడు.

మానవులలో పరిణితి చెందిన, జీవులు వారిలో సంస్కృతి కనిపిస్తుంది. అయినప్పటికి మానవ మనవేతర సంఘాలు వున్నపట్టికి పరిణితి చెందిన మానవ సంఘాలలోనే సంస్కృతి కన్పిస్తుంది, సంస్కృతి జన్యుపరమైంది కాదు. సంస్కృతి సామాజిక నేర్పు వలన ఉద్భవిస్తుందేగాని జీవ పరిణామం వలన కాదు. సంస్కృతి ప్రసారం చేయబడుతుంది. వారసత్వం కాదు.

సంస్కృతి ఏకత్వం కాకుండా భినత్వం కలిగి వుంటుంది. భిన్నమైన గుంపులకు మరియు సమాజాలకు భిన్నమైన సంస్కృతులుంటాయి. ఇది సంస్కృతిలో వైవిద్యం చూపిస్తుంది. కాని కొన్ని సమాజాలలో రెండు సంస్కృతులు ఒకే లాగా వుండవచ్చు. సమాజ సాంస్కృతిక మానవ శాస్త్రం వివిధ సమాజాలలో వున్న వివిధ సంస్కృతులను అధ్యాయనం చేస్తుంది. వివరాలను వర్ణించి, పోల్చి వాటిలో వుండే వైవిద్యాలను, సారూప్యాలను వ్యక్తం చేస్తుంది. దీని వలన అన్ని సమాజాలలో వుండే మామూలు లక్షణాలను, విషయాలను తెలుసుకొనుటకు వుపయోగపడుతుంది. సాంస్కృతి ఐక్యత, వైవిద్యం అవగతమౌతుంది.

## 10.2 సంస్కృతి - నిర్వచనాలు :

(Herskovit) హెరెస్కొవిల్ : "సంస్కృతి మానవుడి చే తయారు చేయబడిన పర్యావరణంలోని భాగము.

(Tylor) టైలర్ : సంస్కృతి అనగా విభిన్నమైన సారముల కూడిక, అందులో నమ్మకములు, కళలు, నీతులు, చట్టం, ఆచారాలు మరియు సామర్థ్యాలు సమాజములో వ్యక్తి సంపాదించుట"

మెలినొవిస్కీ (Malinowski ) : సంస్కృతి మానివుడి చేతిపని, దాని ద్వారా వ్యక్తి తన అవసరములును తీర్చుకొనును.

లేపియర్ (Lapiere) : సంస్కృతి సంప్రదాయముల ఆచారాల యొక్క ఆకృతిని సామాజిక సమూహాలు వంశ పారంశముగా నేర్చుకోవటం జరుగుతుంది."

లన్‌డబర్గ్ (Lundberg) : సంస్కృతి సామాజిక యాంత్రిక ప్రవర్తనతో పోల్చెను మరియు భౌతిక మరియు సంస్కృతిక చిహ్నములతో పోల్చెను".

మెకైవర్ (Maciver) : సంస్కృతి మానవుని జీవనంలోను, ఆలోచనను, వారి యొక్క కలయికను, బాషయందు, మతమందు, వినోదంలో మరియు వారి సంతోషంలో వ్యక్తమవుతుంది."

కోంరింగ్ (Koring) : సంస్కృతి మెత్తంగా చెప్పాలంటే పర్యావరణకు అనుకూలంగా అలవాటు పడటం, దాని ద్వారా అభివృద్ధి చెందటం, జీవించడం.

ఇ.ఎ. హోయిబెల్ (E.A. Hoebel) : సంస్కృతి అనగా కొంత మొత్తాల సమీకృతి చేయబడిన, నెర్చబడిన సంస్కృతిక వ్యక్తి లక్షణములు ఈ లక్షణములు జన్యపరముగా వంశపారంశముగా వచ్చిన లక్షణము కావు".

వాల్టర్ పాల్ A.F. (A.F. Walter Paul) : సంస్కృతి అనగా సమూహల మొత్తం యొక్క ఆలోచన, ఆచరణ వాటిని సమూహంలోని వ్యక్తుల సమిష్టిగా ఆచరణలో వుంచటం, పాటించడం.

రాల్ఫ్ పిండింగ్‌టన్ (Ralph Rinddington) : ప్రజల సంస్కృతిని ఈ విధముగా నిర్వచించవచ్చును. సంస్కృతి అనగా కొంత మొత్తాల వస్తువులు మరియు మేధా సంపత్తి ద్వారా భౌతికమైన మరియు సామాజిక అవసరములు తీర్చుకోవడం మరియు వున్న వాతావరణంకు అలవాటు పడటం.

H.T. మజుందార్ (H.T. Majumdar) : సంస్కృతి అనగా కొంత మొత్తాల మానవ విజయాలు, వస్తుపరమైన వస్తుపరంకానివి, కేబుల్ ద్వారా ప్రసారం, సామాజిక పరంగా అనగా సంస్కృతి మరియు సంభాషణ, నిలువుగా, అడ్డంగా.

బైర్‌స్టెట్ (Bierstedt) : సంస్కృతి విభజన సారము అందులో ప్రతి ఆలోచన, ప్రతి పని సమాజములోని సభ్యులు చేయునది.

బొగార్డస్ (Bogardus) : "సంస్కృతి అనగా సమీకరించబడిన ఆచారాలు, సాంస్కృతి మరియు మానవ సమూహముల యొక్క ప్రస్తు నడవడిక."

సంస్కృతి, నీతి మరియు మేధాసంపత్తి కలిగిన ప్రవర్తనాసరళి సమూహాలతో ప్రారంభమౌతుంది. అవి అనాదిగా వస్తున్నటువంటి నేర్చిన సంస్కృతి సమూహాల యొక్క సామూహిక ఆలోచన మరియు కార్యంను అందులోని వ్యక్తులు ఇష్టపడి దానిని ఆచరించడం. సంస్కృతి అనగా భావనల, విలువల మరియు ఉద్దేశ్యముల సమీకరణ అది సామాజిక సంపద ఒక తరం నుంచి మరో తరం వారూ నేర్చుకుంటూ వుంటారు.

మానవుడు సంస్కృతిక విలంభనలో జన్మిస్తాడు. కాని నాల్గు గోడలమధ్య పెరుగుతాడు. సంస్కృతి భౌతిక పరిసరాల హద్దుల మధ్య పెరుగుతుంది. అయినప్పటికి నిమ్మజ్జనం అవుతుంది. ఏ సంస్కృతి విలంభనలో అభివృది గాని, జీవించడంగాని జరగదు. ప్రతి గొప్ప సంస్కృతి చలత్వం కలిగి వుంటుంది. సంస్కృతి యొక్క మూలం చర్చించినా తెలుసుకొనలేము. ఈ సంస్కృతిక మూలం ఏ సంస్కృతిలో వెతికినా దొరకదు. సంస్కృతిక మూలం గత చరిత్ర మనం చూడగలుగుతాం. ఇండస్ వేలీ మరియు వేదిక్ కాలంలో వున్నటువంటి సంస్కృతి ఇప్పటి సంస్కృతికి మూలం అని భావించవచ్చు.

## 10.3 సంస్కృతి - లక్షణాలు :

1. సంస్కృతి అనగా నేర్చిన, దత్తత తీసుకొనిన లక్షణాలు. సంస్కృతిలో అన్ని లక్షణాలు,అలవాట్లు మరియు ఆలోచనలు అన్ని సామాజికీకరణ ద్వారా నేర్చినవే.

2. సంస్కృతి మానవ సమాజములలో లభ్యమౌతుంది.

3. సంస్కృతి ప్రసార లక్షణం కలది.

సంస్కృతి మానసికంగా ఒక తరం నుంచి ఇంకోతరంకు ప్రసారమౌతుంది. సంస్కృతి క్రమములో నడుస్తుంది అంతమొందదు. క్రొత్త తరంవారు ముందు తరాల వారి అనుభవాలను, లాభాలను పొందుతారు. ఇవన్ని కూడా సంస్కృతి ద్వారా ప్రసారమౌతాయి.

4. సంస్కృతి వ్యక్తి పరమైనది కాదు సామాజికమైనది. వ్యక్తి యొక్క ఆలోచన ప్రసారం ద్వారా సంస్కృతి పెరుగుతుంది. సంస్కృతి సామాజికమైనది. సమూహాల వెలుపల వున్న వ్యక్తులకు ఇది సాధ్యంకాదు.

5. సంస్కృతి మార్గదర్శకమైనది :

సంస్కృతి మార్గదర్శకమైనది అందులోని వ్యక్తులు క్రమమైన పద్ధతులను నడవడికను నేర్చుకొని ఆదర్శవంతంగా తయారవడానికి ప్రయత్నిస్తారు.

6. సంస్కృతి కొన్ని అవసరాలను తీరుస్తుంది :

సంస్కృతి మతపరమైన మరియు సామాజిక అవసరాలను లభ్యమైయ్యేలా చూస్తుంది. సామాజిక అలవాట్లు అందులో భాగం. అలవాట్లు అవసరాలు తీరడంపై ఆధారపడి వుంటుంది. అవసరాలు తీర్చకుండా సంస్కృతి ముందుకు వెళ్ళలేదు.

7. సంస్కృతి సరళీకృతమైనది.

సంస్కృతి చాలా మార్పులకు గురౌతుంది. పర్యావరణంలో వస్తున్న మార్పులు బైటనుంచి వస్తున్న మార్పులన్ని పొందుపరచడం జరుగుతుంది.

8. సంస్కృతి నాణ్యతను కలిగివుంటుంది. :

ప్రతి సంస్కృతికి ఒక పద్ధతి వుంటుంది. కొత్త పద్ధతులన్ని సమీకరించడం జరుగుతుంది.

## 10.4 సంస్కృతి - ప్రకార్యాలు

1. సంస్కృతి వ్యక్తులను మానవులుగా మారుస్తుంది.

సంస్కృతే వ్యక్తులుగా, జంతువులుగా తయారుచేస్తుంది. వ్యక్తుల యొక్క ప్రవర్తనను నియంత్రిస్తుంది మరియు వారిని సమూహ జీవనానికి తయారుచేస్తుంది. అందులోని వ్యక్తులను ఏ విధమైన ఆహారం తీసుకోవాలి, ఏవిధమైన అలవాట్లు నేర్చుకోవాలి, ఏ విధంగా ప్రవర్తించాలో మరియు ఏ విధంగా సంభాషణ చేయాలో తెలియచేస్తుంది.

2. సంస్కృతి క్లిష్టమైన సమస్యలను విడతీస్తుంది.

ఒక బుకింగ్ కౌంటరు వద్ద రద్దిగా వున్నప్పుడు సంస్కృతి అక్కడున్న వ్యక్తులను 'Q' గా వెళ్ళుటకు తెలియచేస్తుంది.

3. సంస్కృతి సంస్కృతిక విశ్లేషణ చేస్తుంది.

సంస్కృతి లో కొన్ని మూడాచారాలకు మూలమైన ఆలోచనలను రూపుమాపుతుంది.

ఉదా : 1. పిల్లి ఎదురైనపుడు ప్రయాణం ఆపుకోవడం.

2. గుడ్లగూబ ఒక చెడుకు సంకేతం కాని కొంత మంది పరిజ్ఞానంకు చిహ్నంగా భావిస్తారు.

సాంస్కృతిక పరమైన ఆలోచనలు సంస్కృతిల మధ్య మారుతూ వుంటాయి.

## 10.5 సంస్కృతి విశ్వజనీనమైన కారకాలు :

క్లార్క్ విస్లర్ (Clark Wissler) సంస్కృతిలో మరియు వ్యక్తిసముదాయం గురించి విశ్వజనీనమైన కారణాలు తెలిపారు.

1. భాష

2. స్థిరమైన వస్తువులైన, ఆహారము, ఇల్లు, వాహనములు, ప్రయాణ అందుబాట్లు, బట్టలు, యుద్ధ సామాగ్రి, వంటసామాగ్రి, పరిశ్రమలు మరియు వృత్తులు.

3. కళలు

4. చారిత్రకమైన ఘట్టాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం

5. ఆచారాలు మరియు మూఢాచారాలు.

6. కుటుంబం మరియు వివాహ వ్యవస్థ, సామాజిక నియంత్రణ, ఆటలు మరియు సామాజిక వ్యవస్థలు.

7. ఆస్తులు, విలువలు, సర్దుబాట్లు మరియు వ్యాపారం

8. ప్రభుత్వం మరియు చట్టం

9. యుద్ధాలు.

అన్నీ కారకాలు సంస్కృతిలో ఏదో ఒక రూపంలో చూడగలము.

## 10.6 సాంస్కృతిక వైరుద్యాల - కారకాలు :

**1. చారిత్రక సంఘటనలు :** కొన్ని ఆచారాలు పుట్టుక తెలుసుకోవడం కష్టం. వ్యక్తులు కొందరు తెలియక చేసిన పనులను, ఇతరులు వాటిని అనుకరించడం ద్వారా అది ఒక ఆచారంగా మారి సంస్కృతిలో భాగం అవుతుంది.

**2. ప్రాదేశిక పర్యావణం :** సంస్కృతి ప్రాదేశిక పర్యావణం మీద ఆధారపడి వుంటుంది.

1. పెళ్ళిల్లు మామూలుగా పొలం పనులు పూర్తి అయిన తరువాత తరచుగా జరుగుతాయి

2. ఎస్కిమోలు వారి ఇళ్ళను మంచు పలకలతో నిర్మిస్తారు.

3. కుండల యొక్క తయారి వాటిలో వినియోగించే మట్టిమీద ఆధారపడి వుంటుంది.

విభిన్న సంస్కృతులకు విభిన్న సంస్కృత పద్ధతులను పరికరాలను వినియోగిస్తారు.

**3. మానవుల యొక్క సర్దుబాటు :** మానవుడు వున్న పర్యావరణంకు అనుకూలంగా సర్దుబాటు చేసుకొంటాడు. పర్యావణమే కాకుండా, అక్కడ సమూహాలలో మరియు వ్యక్తులలో సర్దుబాటు చేసుకుంటాడు. ఈ సర్దుబాటు దోరణి వలన చరిత్రలో వ్యక్తి అనేక రకాలైన మలుపులు చోటు చేసుకున్నాయి.

**4. కనిపెట్టుట :** సంస్కృతిక విభిన్నమైన పద్ధతులకు సాంకేతిక కనిపెట్టుట ముఖ్య కారకాలు. కొన్ని దేశాలు సాంకేతిక కనిపెట్టడం వలన ముందుంటాయి. సంస్కృతి కూడా సామాజిక పురోభివృద్ది మీద ఆధారపడి వుంటుంది.

**5. వ్యక్తిపరమైన విలక్షణాలు :** సంస్కృతిక ప్రవర్తనకు కొన్ని వ్యక్తిపరమైన ప్రవర్తనలు మూలం ఉదా : 1. గాంధీ ధరించిన టోపి, 2. (Gez Cap) జెజ్ టోపి ధరించిన జిన్నా.

**6. ఉత్పాదక సాధనాలలో మార్పులు :** ఉత్పాదక సాధనాలలోని మార్పులు సంస్కృతి వ్యక్తులను తెలియచేస్తుంది - కళలు, నీతి, కట్టుబాట్లు, చట్టం మొదలగునవి

ఉత్పాదకతలో మార్పులు సంస్కృతిలో మార్పు తెస్తుంది,

## 10.7 సాంస్కృతిక లక్షణాలు :

లెక్కించలేని నేర్పిన సాంస్కృతిక లక్షణాలను గమనించవచ్చు. ఉదా : ఒక వ్యక్తి ఎన్ని విధాలుగా టిఫిన్ చేస్తాడు. ప్రతి వ్యక్తి నిదుర లెగవగానే స్నానం చేసి, డ్రెస్ వేసుకొని టిఫిన్ చేస్తాడు. అతను ఒంటరిగా తినవచ్చు లేదా కుటుంబ సభ్యులతో తినవచ్చు. లేక ఒకే వయస్సు వారితో తినవచ్చు లేక మొత్తం సమూహంతో తినవచ్చు అతని తొందరగా తినవచ్చు లేక మెల్లగా, నిశబ్దముగా తినవచ్చు లేక మాట్లాడుతూ తినవచ్చు మీరు టెబుల్ మీద కూర్చోవచ్చు లేక మంచంమీద పండుకోవచ్చు. ప్రతి ఒక విషయంను పలుపలు విధాలుగా చేయవచ్చు. మనము వందరెట్లు వేరు వేరు విధంగా చేయవచ్చు.

## 10.8 సాంస్కృతిక మిశ్రమం :

సంస్కృతిలో, సాంస్కృతిక లక్షణం సూక్ష్మమైన భాగం. సాంస్కృతిక లక్షణాలు దినదినాభివృద్ధి చెందుతాయి మరియు అవన్ని పుష్పగుచ్చం మాదిరిగా వుండి వాటి ప్రాముఖ్యతను సంపాదిస్తాయి. మానవుని బుద్ధి వికాసంలో తోడ్పడతాయి. వివిధ లక్షణాలు కలిగిన సంస్కృతినే సాంస్కృతిక మిశ్రమని చెప్పుకొనవచ్చును. సాంస్కృతిక మిశ్రమాలు వారి అవసరాల కనుగుణంగా ఏర్పరుచుకుంటారు. ఈ విధముగా ఆహారపు అలవాట్లు గురించి రకరకాలైన వృత్తులను గురించి సాంస్కృతిక మిశ్రమంలో చెప్పుకోనవచ్చును. వివిధ సంస్కృతులను సాంస్కృతిక రీతులను చూడవచ్చు. మనంవాడే వంట సామగ్రిని బట్టి కూడా సాంస్కృతిక మిశ్రమం తెలుసుకొనవచ్చును. సాంస్కృతిక మిశ్రమంలో కొన్ని త్వరగా అభివృద్ధి చెందుతాయి.

## 10.9 సంస్కృతి - భాగాలు :

ముఖ్యమైన సంస్కృతిక భాగాలను మూడు విధములుగా వేరుచేయవచ్చు, అధ్యాయనం చేయవచ్చు.

1. ఊహించని సాంస్కృతిక ఆశయం, సంస్కృతిక సంజ్ఞాపరమైన అంశం
2. మామూలు సంస్కృతి అంశం
3. వస్తుపరమైన సంస్కృతిక అంశం.

**10.9.2 సంస్కృతి - ప్రమాణాత్మకమైన అంశాలు :** విలువలు మరియు నిర్దిష్టమైన నిబంధనలు ప్రమాణాలతో మనిషి తన నడవడికను ప్రవర్తనను పరిచేసుకొనవలెను.

విలువలు : విలువలు ప్రమాణములు ఏది మంచి, ఏది చెడు, ఏది గుణమైనది లేక ఏది ఉపయోగపడగలదు. విలువలు జీవనము మనిషుల పరివర్తనకు దోహదం చేస్తాయి. విలువలు సమాజంలో పంచుకొన్న ఆలోచనలు, ఏది మంచి, ఏది చెడు, ఏది ఉపయోగము. విలువలకు ప్రమాణములకు వైవిధ్యమువున్నది. కట్టుబాట్లు మనిషి ప్రవర్తనను నిర్దేశిస్తుంది. విలువలు ప్రమాణములకంటె ఎక్కువగా పరిగణించబడుతుంది.

## ప్రమాణాలు, కట్టుబాట్లు :

సామాజిక వ్యవస్థలో మనిషి ప్రమాణాలతో కట్టడి చేయబడతాడు, ఏది ఆలోచించాలి ఏది కాకూడదు అనే విషయాలమీద ప్రమాణాలు ఉంటాయని సామాజిక శాస్త్రవేత్తలు భావిస్తారు. ప్రమాణాలు సమాజానికి సమాజానికి మారుతూ వుంటుంది. సమూహాల మధ్య మారుతుంది మరియు సందర్భమును బట్టి మారుతుంది. కొన్ని ప్రమాణాలు వున్న పరిస్థితులకు అనుగుణంగా తయారు చేయబడతాయి. ఉదా : ఒక వ్యక్తి చర్చిలో ప్రార్థన చేస్తే అది మంచి చర్య. మరే విధంగా ఒక వ్యక్తి భోజనం చేస్తు ప్రార్థన చేస్తే అది పిచ్చి చర్యగా భావించబడుతుంది. అదే విధముగా వ్యక్తుల యొక్క భావన ఏ విధంగా వుంటుంది ఉన్న పరిస్థితులను బట్టి తెలుసుకోవచ్చు. కుటుంబ వ్యక్తి చనిపోయినప్పుడు చాలా భాదకరంగా వుంటాడు.

ప్రమాణాలు సమాజంలో వ్యక్తులను నిర్దేశిక మార్గంలో వెళ్ళు విధంగా వుపయోగపడతాయి ఉదా : సమాజంలో వ్యక్తి ఫాంట్, షర్టు దరిస్తాడు అట్లా కాకుండా ఆఫీసుకు సగం చొక్కా సగం ఫాంట్‌లో వెళితే యజమాని అతనిని సరిగ్గా డ్రెస్ చేసుకురమ్మని అడుగుతాడు. ఏ వ్యక్తి ప్రమాణాలను పాటించడో అతనిని చిన్నచూపు చూస్తారు. ఎవరైతే అతిక్రమిస్తాడో శిక్షించబడతాడు.

కొన్ని ప్రమాణాలు మత పరమైనవి, పవిత్ర చట్టాలతోరూపొందించబడతాయి. ఎవరైతే వాటిని పెడచెవిన పెడతాడో అతను సమస్యను ఎదుర్కొన వలసి వస్తుంది. వ్యక్తి ఇంకో వ్యక్తిని హతమర్చినప్పుడు అతని చట్టపరంగా శిక్షించబడతాడు. ప్రమాణాలను అతిక్రమించడం నేరంగా పరిగణించబడుతుంది.

## సామాజిక నియంత్రణ :

మనుషుల యొక్క సామాజిక జీవనం అక్కడ వున్న ప్రవర్తన మీద ఆధారపడి వుంటుంది. ఏ సమాజమైనా ముందుకు నడవాలన్న, జీవించాలన్న అక్కడ ఉన్న మనుషులు నిర్దేశించబడిన నిబంధనల ప్రకారం నడుచుకోవాలి. ఎవరైతే నిబంధనలను వుల్లంగిస్తారో వాళ్ళు శిక్షించబడతారు దానికి ఒక పద్ధతి అవసరం అదే ఈ సామాజిక నియంత్రణ. సమాజం వ్యక్తులను సామాజిక నియంత్రణ ద్వారా కట్టడి చేయడం జరుగుతుంది.

## వ్యవస్థలు :

సమాజంలో వ్యవస్థలు ముఖ్యపాత్ర పోషిస్తుంది, వ్యవస్థలు సమాజంను సరళీకృతం చేస్తుంది.

ఉదా : కుటుంబ వ్యసవ్థ ద్వారా వ్యక్తి మలచబడతాడు పిల్లల పెంపకము, ఆర్థిక అభివృద్ధి.

ప్రముఖమైన వ్యవస్థలైన విద్య, మతం, రాజకీయం, చట్టం, ఆర్థిక వ్యవస్థలు సమాజంను సంస్కృతిని ముందుకు తీసుకువెళతాయి.

వ్యవస్థలు ప్రమాణాతో తయారు చేయబడతాయి. వ్యవస్థలను ఒక క్రమములో నడిపిస్తాయి. వ్యవస్థీకృతమైన నిబంధనలు, నియమాలు ఆ సమాజంలో వ్యక్తులు పాటిస్తారు. ఈ ప్రమాణాల వలన విలువలు పెంపొందించబడతాయి. ప్రతీవ్యక్తి సమాజంలో వుండే ప్రతీ వ్యక్తి తెలుసుకొని వుండాలి. ఉదా : వ్యవస్థీకృతమైన ప్రమాణాల వలన కుటుంబంలో ఆధారపడే పిల్లలకు ఆర్థిక సహాయం చేయడం జరుగుతుంది.

## ఆమోదాలు :

సమాజంలో కట్టుబాట్లు, ప్రమాణాలు వ్యక్తులను వారి ప్రవర్తనను నిర్దేశిస్తాయి: ఆ వ్యక్తికి ఇష్టం వున్న లేకున్న పాటించాలి. ప్రమాణాలకు ఆమోద ముద్ర అవసరం. ఈ ఆమోదాలు అనుకూల, వ్యతిరేకత వుండవచ్చు. అనుకూల ఆమోదాలు ఒక విధమైన బహుమానం. వ్యతిరేక ఆమోదాలు శిక్షకు సంకేతాలు.

ఆమోదాలు అందరికి వర్తిస్తుంది. ఉదా : ఏ వ్యక్తి ఇంటి దొంగతనానికి పాల్పడతాడో అతనికి మూడు సంవత్సరముల జైలు శిక్ష విధించడం **ఒక వ్యతిరేక ఆమోదం.**

సామాజిక శాస్త్రవేత్తలు ఆమోదాలు భౌతిక హింస భయంతో ఏర్పడిందిగా భావిస్తారు.

## ధృవీకరణ మరియు విచలనం :

ఏదైనా ఒక సందర్భంలో వ్యక్తి యొక్క ప్రవర్తన కట్టుబాట్లు మీద ఆధారపడి వుంటుంది. లేనట్లయితే అది విచలనం క్రిందకు వస్తుంది. ఏ సమాజంలోనైన సామాజిక వ్యవస్థలు ఆశయాలు కలిగి వుండాలి సామాజిక నియంత్రణా వ్యవస్థతో ఆశయసాధనకు పాటుపడాలి. ఆశయ సాధనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. సమూహాలలోని వ్యక్తులకు మంచి చెడ్డలమీద అవగాహన వుంటుంది.

కాని చేసే వ్యక్తిని చూచినప్పుడే చెడు చేస్తున్నాడని గమనించవచ్చు తెలియచేయవచ్చు.

విచలనంకు అనేక కారణాలు దోహదం చేస్తాయి. పేదరికం, నిరుపయోగమైన సామాజిక నియంత్రణ కొన్ని సందర్భాలలో జరిమానాలు, ఆమోదాలు తగినంతలో లేక పోవడం. సమాజంలో వున్న విచలనం అక్కడ వున్న కట్టుబాట్లలో సర్దుబాటులేక పోవడం వలన కూడా కలగవచ్చు. ఒక వ్యవస్థీకృతమైన ఇతరులను చంపకూడదు అనే నియమం ఉంటుంది మరల ఇంకొకరు చెప్తారు అది సమాజంలో వ్యక్తుల హక్కు, యుద్ధ సమయాలలో శత్రువులను హతమార్చవచ్చు.

**10.9.3.** వస్తుసంబంధమైన సంస్కృతి : సంస్కృతిని వస్తువులను బట్టి కూడా గుర్తించవచ్చు. మెషిన్‌ల ద్వారా (యంత్రాల), పనిముట్ల ద్వారా, బట్టలద్వారా ప్రధాన మార్గములు (రోడ్ల) ద్వారా, వాహనాల ద్వారా అధునాతనమైన గృహముల ద్వారా వస్తుపరమైన సంస్కృతిని చూడవచ్చు. పురావస్తు శాఖ వారు పాత నగరాల వెలికితీత కార్యక్రమంలో వుంటారు. వారు ఆ నగరవాసులు వుపయోగించిన వస్తువులను, పనిముట్లను గమనించి వారి యొక్క సంస్కృతిని, అభివృధిని గుర్తిస్తారు.

వస్తుపరమైన ఆధారాలను బట్టి సంస్కృతిని గుర్తించడం కష్టం, ఒక వస్తువును వివిధ సమాజాలలో విభిన్న రీతిలో వాడటం జరుగుతుంది. ఉదా : మన జాతీయ జెండా భారతీయులకు గౌరవం, భక్తి భావన, కాని అదే సమాజాలలోని ఆదిమజాతివారు జెండాను ఒకగుడ్డగా భావిస్తారేతప్ప జెండాగా, ఒక గుర్తు చిహ్నంగా భావించరు. వస్తుపరమైన సంస్కృతి మానవుడి చేతిలో వుంటుంది మార్పు చెందుతుంది.

సమాజాల యొక్క అభివృద్ది వారు వాడే ముడి పదార్థాలమీద వారి వస్తు సంపద ఆధారపడి వుంటుంది. సమాజాలలోని అభివృద్ధి యాంత్రికీకరణ మరియు సాంకేతికమైన అభివృద్ధి మీద ఆధారపడి వుంటుంది. సాంకేతిక పరిజ్ఞానము అభివృద్ధి మానవుని అనుభవమునకు చిహ్నం.

## సాంస్కృతిక విలంభన :

అగ్‌బర్న్ అనే సమాజ శాస్త్రవేత్త సాంస్కృతిక విలంభన అనే పదమును వుపయోగించాడు. అతని ప్రకారం సంస్కృతి రెండు రకాలు, ఒకటి వస్తుపరమైన సంస్కృతి, రెండవది వస్తు పరం కానిది. వస్తుపరం కాని సంస్కృతి కన్నా వస్తుపరమైన సంస్కృతి చేసే అభివృద్ధి ఎక్కువ. వస్తుపరంకాని సంస్కృతి వెనకపడిపోవడమే సాంస్కృతిక విలంభన.

## 10.10 సారాంశము :

సమాజ శాస్త్ర వేత్తలు సంస్కృతిని నమ్మకములతో, విలువలలో, నియమము, క్రమ శిక్షణ మరియు భౌతిక పరమైన వస్తువులను సమాజంలో వున్న అందరూ పంచుకోవడం అని నిర్వర్తించారు. ప్రపంచంలో ప్రజలు వివిధ వైవిధ్యాలు, విశ్వత సాంస్కృతిక రీతులు పాటించినప్పటికి, సంస్కృతికి ఒక ప్రత్యేక స్థానం వుంది. సంస్కృతి సమాజంలో వున్న ప్రతివ్యక్తిని తాకుతుంది. మార్పు పరివర్తన తీసుకువస్తుంది.

సంస్కృతి మానవుడి ఆవిర్భావతోనే క్రమంగా మెదలయింది. అది ఒక జీవశాస్త్రం మరియు సాంస్కృతిక ఆవిర్భావం అన్ని కోణాలలోంచి చూడవచ్చు. సంస్కృతి క్రొత్తవి కనిపెట్టడం ద్వారా అభివృద్ధి చెంది సమాజంలో ఇనుమడింపబడుతుంది. సంస్కృతుల యొక్క సమ్మేళనము ద్వారా సంస్కృతితో మార్పు అభివృద్ధి గమనించగలం. సంస్కృతి పూర్తిగా నేర్చిన ప్రవర్తన దానిలో విలువలు, కట్టుబాట్లు మరియు భాష సమాజంలోని ప్రతి వ్యక్తిని ఒక మార్గంలో నడిపిస్తుంది. వస్తుపరమైన సంస్కృతి, వస్తుపరం కాని సంస్కృతులలో చాలా మార్పులు చోటు చేసుకోవచ్చు. దానినే సంస్కృతిక విలంబనగా గుర్తించాము.

సంస్కృతిలో వున్న చిన్న భాగం లక్షణంగా భావించవచ్చు. ఏవిలేని చోట ఈ లక్షణం కనిపించదు. విలభనమైన లక్షణాలు కూడా మనం చూడగలం. ఈ లక్షణాల కూడిక ఏ సాంస్కృతిక లక్షణాల విలంభన.

## 10.11 పుస్తకాలు :


1. Peter I. Rose, Myron Glazer and Penina Migdal Glaser, Sociology : Inquiring into society, Canfield Press, New York, 1976
2. Gerald R. Leslie, Richard F. Larson and Benjamin L. Gorman. Introductory Sociology : order and change in society Oxford University press, New York, 1976
3. William F. Ogburn and Meyer F. Nimkoff Sociology. The Riverside press, Cambridge, 1958
4. Palayam M. Bala sundaram. An Introduction to Sociology. Macmillan India, 1981
5. Herskavits, M.J, Man and his works The Science of Cultural anthopology, Alfred A. Knopf. New York 1948.
6. Tylor, R.B. Cultural Ways : A Concise edition of introduction to Cultural Anthropology Allyn and Bacon Inc. Boston, 1980.


## 10.12 ప్రశ్నలు :

1. 'సంస్కృతి' నిర్వర్తించి చర్చించుము
2. సంస్కృతి యొక్క ముఖ్య లక్షణములను విశదీకరించుము.
3. సంస్కృతి యొక్క విధులను చర్చించుము
4. సంస్కృతి ఏ విధంగా అర్థం చేసుకుంటావు ? వస్తు పరమైన సంస్కృతికి వస్తుపరం కాని సంస్కృతికి వ్యత్యాసము ఏమి ?
5. ఈ క్రింది వానిని క్లుప్తముగా వ్రాయుము.

   ఎ) సాంస్కృతిక విలంభన

   బి) ప్రమాణాలు

   సి) సంక్లిష్ట సాంస్కృతి

**Dr. Y. Ashok Kumar**

పాఠం - 11

# సామాజిక అంతస్థు-పాత్ర

విషయ సూచిక

11.0. ఉద్దేశ్యాలు

11.1 ఉపోద్ఘాతము

11.2 సామాజిక అంతస్తు ప్రాముఖ్యం

11.3 సామాజిక అంతస్తులు పాత్ర

11.4 పాత్ర

11.5 సారాంశం

11.6 చదవదగిన గ్రంథాలు

11.6 ప్రశ్నలు

## 10.0 ఉద్దేశ్యాలు:

1. అంతస్తు మరియు పాత్ర అర్థమును నిర్వచనములను అధ్యయనం చేయటం
2. సామాజిక అంతస్థు పాత్ర మధ్య సంబంధములను అధ్యయనం చేయుట.
3. అంతస్థులలోని వ్యత్యాసాలను తెలుసుకొనుట
4. పాత్ర యొక్క ప్రాముఖ్యతను చర్చించుట

## 11.1 ఉపోద్ఘాతము :

సమాజంలో వ్యక్తమయ్యే మౌలిక క్రమతను పరిశీలించి దానిని విశ్లేషించడం సమాజ శాస్త్ర ముఖ్యోద్దేశ్యము. సమాజ వ్యవస్థాపనలోను, సామాజిక పరస్పర చర్యలలోను అంతర్గతంగా ఉన్న ఈ క్రమతకు ముఖ్య కారణం ఆయా సమాజాల నిర్మితులలో ఉన్న సామాజిక ప్రమాణాలే. ఈ ప్రమాణాలు సమాజంలోని సభ్యులమధ్య జరిగే పరస్పర చర్యలకు ఒక భావయుక్తమైన అర్థాన్ని కల్పించి వాటిని నిర్ణయితమైన ప్రక్రియ మర్గాల ద్వారా నడిపిస్తాయి. ఈ ప్రమాణాలే సామాజిక సంభంధాలకు, సమాజిక పరస్పర చర్యలకు ప్రతీక స్వభావాన్ని కలిగించి, వాటిని ఒక పద్ధతిలో రూపొందిస్తాయి. ఈ విధంగా సామాజిక ప్రమాణాలు సమాజానికి ఒక 'నిర్మితిని' ప్రసాదిస్తాయి.

సామాజిక ప్రమాణాలలో అత్యంత, సన్నిహిత సంబంధం కల్గి వీటివలెనే సామాజిక క్రమతకు, సమాజంలోగల వ్యవస్థాయిత చర్యలకు దోహదం చేసే మరొక సామాజిక దృగ్విషయాన్ని గురించి ఇక్కడ చర్చిద్దాం. "సమాజం అంతస్థుల అల్లిక జిగిబిగి" అని రాబర్ట్ బీర్‌స్టెడ్ చెప్పినాడు. సామాజిక అంతస్థు అనే భావనను సమాజ శాస్త్రజ్ఞులు, ఆధునిక సంశ్లిష్ట సమాజాలను శాస్త్రీయ విశ్లేషణ గడించడానికి అత్యంత ఉపయుక్తమైన సాధనంగా వినియోగించుకొన్నారు.

## 11.2 సామాజిక అంతస్థు ప్రాముఖ్యత :

సామాజిక అంతస్థు అర్థాన్ని ప్రాముఖ్యాన్ని ఒక చిన్న కథద్వారా తెలిసికొనవచ్చును. ఈ కథ ఒక వైద్యుడు, ఒక యువతికి సంబంధించినటువంటిది. 20 సంవత్సరాల వయస్సులో ఉన్న యువతిని వైద్య పరీక్ష చేసిన పిమ్మట వైద్యుడు ఇట్లా చెప్పాడు. "శ్రీమతి కమలగారు మీకో శుభవార్త"

అందుకు ఆయువతి ఇలా బదులు చెప్పింది. "నేను కుమారిని - శ్రీమతిని కాను" వెంటనే డాక్టర్ "అట్టి పరిస్థితులలో అయితే మీకు నేను చాలా చెడ్డ వార్త చెప్పవలసి ఉంటుంది." అని అన్నాడు.

ఈ కథ సామాజిక అంతస్థు ప్రాముఖ్యాన్ని తేటతెల్లంగా విశదీకరిస్తుంది. ఒక శారీరక పరిస్థితి ఒక అంతస్తులో మంచి వార్తగాను, మరొక పరిస్థితులలో చెడువార్తగాను ఉంటుంది

సామాజిక జీవితంలో నిరంతరమూ, ఇట్టి పరిస్థితులు మనకు కోకొల్లలుగా తటస్థిస్తుంటాయి. నేటి ఆధునిక సంశ్లిష్ట సమాజంలోని సామాజిక పరస్పర చర్యలన్నీ అంతస్థు ప్రాతిపదికపై మాత్రమే ఏర్పడినవిగాని వ్యక్తిగత ప్రాతిపదికపై మాత్రంకాదు.

ఉదా : నేటి కళాశాల విద్యార్థి కళాశాలలో అనేకమంది గుమస్తాలతోను, బ్యాంక్ అధికారులతోను, బస్ డ్రైవరులతోను ఇంకా అనేకమంది అధికారులతోను సామాజిక సంబంధాలు కల్గి ఉంటాడు. అయితే ఈ రకమైన వివిధ సామాజిక సంబంధాలను ఇంతమంది వివిధ వ్యక్తులతో కలిగి ఉండడానికి వారివారి పేర్లు, వ్యక్తిగత వివరాలు తెలియనవసరం లేదు. ఇక్కడ తెలియవలసింది. కేవలం వారి సామాజిక అంతస్థు మాత్రమే. సామాజిక కార్యకలాపాలన్ని సామాజిక అంతస్తులూ, వాటికి అనుబంధంగా ఉన్న ప్రమాణాలు ద్వారానే యధావిధిగా కొనసాగుతాయి. ఇదేవిధంగా సమాజంలోని వివిధ వ్యక్తులు పరస్పరం ఏ మాత్రం వ్యక్తిగత పరిచయాలు లేకపోయినప్పటికి అనేక కష్టతరమైన సామాజిక కార్యకలాపాలను, ప్రక్రియలను కేవలం వారి పరస్పర అంతస్థు సంబంధం ద్వారా ఎంతో సులభంగా నిర్వర్తించగల్గుతున్నారు. నిజంగా ఇది సామాజిక వ్యవస్థాపన యొక్క అద్భుత ప్రక్రియ. అయితే ఈ 'అద్భుత' పరిస్థితికి కారణం సమాజంలోని ప్రమాణాలు, అంతస్థులు మాత్రమే.

సామాజిక వ్యవస్థాపనలో ఇట్టి 'అద్భుతాలు అనేకం ఉంటాయి. ఉదాహరణకు ఒక కాఫీ హోటల్‌ని తీసికోండి. కాఫీ హోటల్‌లోనికి ప్రవేశించిన వ్యక్తి వినియోగదారుని అంతస్థును కలిగి ఉండి బల్లలను శుభ్రపరచవలసిందిగా 'క్లీనర్' అంతస్తులో ఉన్న వ్యక్తితో చెప్పగలడు. అదేవిధంగా తినుబండరాలు కోసం సప్లయర్ అంతస్తులో ఉన్న వ్యక్తితో మాత్రమే ఫలహారాలను తీసికొని రమ్మని చెప్పగలడు. డబ్బు చెల్లించడం మాత్రం క్యాషియర్ అంతస్తులో ఉన్నవ్యక్తి వద్ద మాత్రమే జరుగుతుంది. వినియోగదారులు అంతస్తులో ఉన్న వ్యక్తి హోటల్ వంటశాల లోపలకు వేళ్ళి అచ్చట విషయాలను పరిశీలించడానికి వీలులేదు. అదే విధంగా తినుబండారాల బిల్లును సప్లయర్‌కు గాని, సర్వర్‌కిగాని చెల్లించడానికి వీలులేదు. అంతేగాక సర్వర్, సప్లయర్, ఇంకా క్యాషియర్‌ల పేర్లు, వారి వ్యక్తిగత వివారాలతో వినియోగదారులకు నిమిత్తం లేదు. అదే విధంగా హోటల్‌లోని వివిధ అంతస్తులతో ఉన్న వ్యక్తులకు వినియోగదారులు వ్యక్తిగత వివరాలతో గాని, వ్యక్తిగత పరిచయాలతోగాని నిమిత్తం లేదు.

ఇదేవిధమైన పరిస్థితులు రోజా ప్రభుత్వ కార్యాలయాలలోనూ, కర్మాగారాలలోను, వ్యాపార, వాణిజ్యరంగాలలోనూ అనేకం సంభవిస్తాయి. ఇక్కడ కూడా వ్యక్తిగత సంబంధాలు గాక అంతస్థులు, పరస్పర చర్యలు వాటి యొక్క ప్రమాణాల ద్వారా మాత్రమే సామాజిక కార్య కలాపాలన్ని, ఒక క్రమపద్దతిలో జరిగిపోతూ ఉంటాయి. ఈ ప్రమాణాలలో ఇమిడి ఉన్న హక్కులు, విధులు, మొగమాటాలు, సదుపాయాలు, మొదలైనవన్నీ అంతస్థులకు మాత్రమే సంబంధించినవి. అంతేగాని ఆ అంతస్తులు కల్గి ఉన్న వ్యక్తులకు మాత్రం కాదు. ఇది చాలా ముఖ్యమైన సామాజిక సిద్ధాంతం.

## 11.3 సామాజిక అంతస్తులు పాత్ర :

సామాజిక శాస్త్రంలో అంతస్థు పాత్ర అనే భావాలకు ఇటీవల కాలంలో ప్రాధాన్యత పెరుగుతుంది. ఈ రెండు భావాలను నిర్వచించి, ఈ రెంటికి గల తేడాలను పరిశీలిద్దాం.

**11.3.1 అంతస్థు :** అంతస్థు అనేది సమాజంలోగాని, ఒక సమూహములోగాని, ఉన్న ఒక స్థితి. ప్రతి సమాజంలోను, ప్రతి సమూహములోను ఇట్లాంటి స్థితులు అనేకం ఉంటాయి. సమాజంలోని ప్రతివ్యక్తి, ఇట్లాంటి అనేకమైన స్థితులను కలిగి ఉంటాడు. అతడు ఏయే సమూహాలకు చెంది ఉంటాడో, ఆయాసమూహాలలో ఒక్కొక్క స్థితిని కలిగి ఉంటాడు. అయితే అతని అంతస్తు యొక్క స్వభావం సమూహానికి మధ్య మారుతూ ఉంటుంది.

ఒక వ్యక్తి ఒక సమూహానికి చెంది, ఆ సమాజంలో సభ్యత్వం పొంది ఉండడం వలన పొందేస్థితిని అంతస్థు అని పేర్కొనవచ్చును. సమాజములోని వ్యక్తులు ఈ అంతస్తులను పొందక మునుపే అవి సమాజములోని వ్యక్తులు ఈ అంతస్తులను పొందకమునుపే అవి సమాజ నిర్మితిలో అతర్భాగంగా పొందుపరచబడి ఉంటాయి. అంతస్థుకు, సామాజిక ప్రమాణానికి దగ్గర సంబంధం ఉన్నది. ప్రమాణాల వలననే అంతస్థుకూడా సమాజంలో క్రమతను పెంపొందిస్తుంది. అంతస్థు పాత్ర ఉన్నప్పుడు దానితో ముడిపడి ప్రమాణాలు ఉంటాయి. వ్యక్తి ఏ పాత్రను పోషించినా, ఏ అంతస్థును కల్గి యున్నా అతడు వాటికి అనుబంధమైన ప్రమాణాలను సక్రమంగా పాటిస్తే సమాజంలో అతను ధర్మానువర్తిగా పరిగణించబడతాడు. లేకపోతే విచలనం చెందిన వ్యక్తిగా పరిగణించబడి శిక్షార్హుడవుతాడు.

ఒక వ్యక్తి సామాజిక వ్యవస్థలో ఒక నిర్ణీత కాలంలో కల్గియున్న స్థితిని అంతస్థుగాను, అ అంతస్థుతో కూడి సాంస్కృతిక ప్రవర్తన మొత్తాన్ని పాత్రగాను రాల్ఫ్‌లిటన్ పేర్కొన్నాడు. సమాజంలో ప్రతి సభ్యుడు ఇట్టి స్థితిలో కొన్నింటిని కలిగి యుంటాడు. సమాజంలో వ్యక్తి యొక్క వయస్సు, వృత్తి, లింగం, పుట్టుక, వర్గం, వివాహము మొదలైన వాటి ప్రాతిపదికపై ఒక స్థితిని పొంది ఉండడాన్ని అంతస్తుగా పేర్కొనవచ్చు. ప్రతివ్యక్తి తన అంతస్తును జతపరచబడి ఉన్న వనరులను అంటే పాత్రలను పోషిస్తాడు. అంతస్థు, పాత్ర ఈ రెండు వ్యక్తి మూర్తిమత్వంలోని అంశాలు. ఈ రెండింటికి గల సంబంధాలను ఒక నాణెంకు రెండు వైపులా ఉండే బొమ్మ, బొరుసు సంబంధంతో కొంతమంది సమాజ శాస్త్రజ్ఞులు పోల్చారు. అంతస్థు అంత పాత్ర ఉంటుంది, పాత్ర ఉంటే దానికి తగిన అంతస్థు ఉంటుందని వీరు భావించారు. కాని ఇదియు అర్థం కాదు. అంతస్తులు, పాత్రలు రెండూ ఎంతో సన్నిహిత సంబంధం కలిగి ఉన్నప్పటికి, ఒకటి లేకపోయినప్పటికి రెండోది ఉండవచ్చు. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడు మరణిస్తే వెంటనే ఆ స్థానాన్ని ఉపాధ్యక్షుడు చేపడతాడు. మరల ఎన్నికలు జరిగేంత వరకు ఉపాధ్యక్షపదవి ఖాళీగానే ఉంటుంది. ఈ మధ్యకాలంలో ఉపాధ్యక్ష అంతస్థు ఉంటుంది, కాని దాని పాత్ర ఉండదు. అదే విధంగా అంతస్థులను పొందకుండానే అంతస్థుకు అనుగుణంగా ఉన్న పాత్రను పోషించవచ్చును. ఉదాహరణకు కుటుంబంలో సభ్యులు ఎవరికైన సుస్తీ చేసినప్పుడు, ఆ కుటుంబంలోని స్త్రీలే నర్సు పాత్రను పోషిస్తారు. నర్సు అనే అంతస్తు ఆసుపత్రికి చెందినదే కాని, ఇంటికి చెందినది మాత్రం కాదు. అయినప్పటికి ఇంటిలో నర్సు అంతస్తుకు సంబంధంగా ఉన్న పాత్రను ఇంటిలో పోషిస్తారు. అంటే అంతస్థు అనేది సంస్థాగతమైన పాత్ర. ప్రమాణాలతో కూడిన అంతస్థులు సామాజిక సంబంధాలను నెలకొల్పి సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపిస్తాయి.

**11..3.2 ఆరోపిత అంతస్థు, అర్జిత అంతస్థు :** సమాజంలోని వ్యక్తులకు కొన్ని అంతస్థులు ఆరోపించబడి ఉంటాయి. మరికొన్ని అంతస్తులు వ్యక్తులు తమకు తామే సాధించుకొన్నటువంటివి. ఆరోపించిన అంతస్థులు అనైచ్ఛిక సమూహాలలో సభ్యత్వం ద్వారా లభిస్తాయి. వయస్సును బట్టి లింగాన్ని బట్టి, కులాన్ని బట్టి లభించిన అంతస్థుల ఆరోపితం కావు. ఈ ఆరోపిత అంతస్థులు. అయా వ్యక్తులు జైవిక పరిస్థితిపై ఆధారపడి ఉంటాయి. బందుత్వ అంతస్థులు కూడా ఆరోపిత అంతస్తులే. వ్యక్తులు తమ బంధువులను, అక్క చెల్లెండ్రను అన్నతమ్ములను, తల్లి దండ్రులను ఎన్నుకొనలేరు కదా ! వ్యక్తులు ఇష్టా, అయిష్టాలతో సంబంధం లేకుండానే వారు తమ్మునిగా అన్నగా, కొడుకుగా, మేనమామగా, మేనల్లునిగా అనేక ఆరోపించిన అంతస్థులను పొందుతారు. వైవాహిక అంతస్థులనుగాని తల్లి లేదా తండ్రి అనే అంతస్థులను పొందాలంటే వ్యక్తుల ఇష్టం, ప్రయత్నం అవసరం.

అదేవిధంగా ప్రారంభ దశలో వ్యక్తికి తన జన్మస్థానాన్ని ఎంచుకోనే ప్రసక్తిలేదు. కాని ఆ వ్యక్తి యొక్క ప్రాంతీయ అంతస్థు, జాతీయతా అంతస్థు మొదలైనవి ఆరోపిత అంతస్తులే గాని అర్జించిన అంతస్తులు మాత్రం కావు. ప్రారంభ దశలో ఉన్న మత అంతస్థు కుడా ఆరోపించినదే. తర్వాత కొంతకాలానికి ఆ వ్యక్తి మరొక మతాన్ని అవలంభిస్తే, ఈ నూతన మతం అర్జించిన లేదా సాధించిన అంతస్థు అవుతుంది. అదేవిధంగా వ్యక్తులు జన్మించిన వెంటనే తమ తల్లిదండ్రుల వర్గానికి చెందుతారు. కాబట్టి వారికి వర్గం ఆరోపిత 'అంతస్థు' అవుతుంది. ఆ వ్యక్తులు కొంత కాలానికి మరొక వర్గంలోనికి వెళితే ఈ నూతన వర్గం అతడు అర్జించిన లేదా సాధించిన అంతస్థు అవుతుంది. సూక్ష్మంగా చెప్పాలంటే, కొన్ని అంతస్తులు ప్రారంభ దశలో ఆరోపిత అంతస్థులుగా ఉన్న కొంతకాలం తరువాత అవి అర్జించిన లేదా సాధించిన అంతస్థులుగా మారవచ్చు.

ఒక వ్యక్తి విద్యా 'అంతస్థు' వృత్తి అంతస్తు కూడా అర్జిత లేదా సాధించిన అంతస్థులే. కొన్ని సమాజాలలో సాధించిన అంతస్థులు మరికొన్ని సమాజాలలో అసాధించిన లేదా ఆరోపిత అంతస్థులు అవుతాయి.

ఉదా : మధ్యయుగం కాలంనాటి సమాజాలలో మత అంతస్థు వర్గ అంతస్థు, వృత్తి అంతస్థులు మొదలైనవి ఆరోపిత అంతస్థులు. ఇంగ్లాండ్ దేశంలో రాణి ఎలిజబెత్ యొక్క వృత్తి అంతస్థు ఆరోపించిన అంతస్థు మాత్రమే.

సంకుచిత సామాజిక నిర్మితిలో సామాజిక గతిశీలతకు ఎక్కువగా అవకాశం ఉండదు. అందువలన ఇక్కడ వర్గ అంతస్థుకూడా ఆరోపించినవే స్వేచ్ఛ. సమాజాల్లో సామాజిక గతిశీలతకు ఎక్కువ అవకాశం ఉండడం వలన వర్గ అంతస్థులు అర్జిత లేదా సాధించిన అంతస్తుల కంటే, సాధించిన అంతస్థుల సంఖ్య ఎక్కువగా ఉండవచ్చును. సంకుచిత సమాజాలలో సాధించిన అంతస్థులకంటే అసాధించిన అంతస్థుల సంఖ్య ఎక్కువగా ఉండవచ్చును. అర్జిత అంతస్థులు వ్యక్తికి జన్మతః లభించక స్వయం కృషిని బట్టి, సాధనను బట్టి, గుణాగణాలను బట్టి ప్రత్యేక అర్హత, సామర్ధ్యాలను బట్టి లభిస్తాయి.

**11.3.3 వ్యక్తి అతని బహుముఖ అంతస్థులు :** ఒక వ్యక్తి తన దైనందిన సామాజిక జీవితంలోను, అతని జీవిత కాలంలోను అసంఖ్యాకమైన, విభిన్నమైన అంతస్థులను చేపడతాడు. ఉదాహరణకు ఒక కళాశాల విద్యార్థి ఒకే రోజులో తన ఉపాధ్యాయులకు శిష్యుడుగాను, పురప్రజలకు విద్యార్థిగాను, బ్యాంకర్‌కు డిపాజిటర్‌గాను బస్సుడ్రైవర్‌కు ప్రయాణీకుడుగాను, కారులో ప్రయాణించేవారికి పాదచారిగాను, తల్లిదండ్రులకు కుమారునిగాను, తన సోదరికి సోదరుడుగాను ఆటలాడేటప్పుడు తన తోటి ఆటగాళ్ళకు భాగస్తుడుగాను, ఆడవారికి పురుషుడుగాను, తన వైద్యునికి రోగిగాను అనేక అంతస్థులను పొందుతాడు. ఇవి కాక ఇంకా ఎన్నో వివిధ రకాలైన అంతస్థులను తన జీవిత కాలంలో చేపడతాడు.

వ్యక్తులు జన్మించక ముందే ఇట్లాంటి పైన ఉదహరించిన అనేక అంతస్థులు సమాజ నిర్మితిలో పొందుపరచబడి అంతర్ భాగంగా ఉంటాయి. అంతేగాని తాము పొందియున్న అంతస్థులను వ్యక్తులు తమకుతామే సృష్టించుకోవడానికి కొన్ని సందర్భాలలో వీలుపడదు.

సామాజిక అంతస్థులు వ్యక్తుల జీవితాలమీద చాలా ఎక్కువ ప్రభావం కల్గి ఉంటాయి. సామాజిక నిర్మితిలోని ఈ అంతస్థుల స్వభావాన్ని సరిగా అర్థం చేసికొంటే, ఆ సమాజంలోని వివిధ వ్యక్తుల ప్రవర్తనను, చర్యలను, జీవిత విధానాలను గురించి సరిగా అర్థం చేసుకొనగలం. ఒకే వ్యక్తి వివిధ అంతస్థులను చేపడుతున్నప్పటికి, సమాజంలో ఆ వ్యక్తి స్థితిని లేదా అంతస్థును నిర్ణయించడానికి వాటిలో కొన్ని అంతస్థులు మాత్రమే తక్కిన వాటి కన్న ఎక్కువ ప్రాముఖ్యాన్ని కల్గి ఉంటాయి.

వివిధ సమాజాలు ఈ ప్రాముఖ్యానికి వివిధ రకాలైన ప్రాతిపదికలను ఏర్పరచుకొన్నాయి. దీని కోసం ఇ.టి హిల్లర్ అనే అమెరికా దేశ సమాజ శాస్త్రజ్ఞుడు కీలక అంతస్థు అనే ఒక ఉపయోగకరమైన భావనను ప్రవేశపెట్టారు. ఇది వ్యక్తుల వృత్తులను కీలక అంతస్థుగా నిర్ణయించాడు. అంటే వ్యక్తి యొక్క వృత్తి అంతస్తు అతని ఇతర అంతస్థుల కంటే ఎక్కువ ప్రాముఖ్యాన్ని కలిగి ఉంటుంది. ఉదాహరణకు రవీంద్రనాద్ ఠాగూర్, శ్రీ శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి, మహ్మద్ ఇస్మాయిల్, యం.యస్. సుబ్బలక్ష్మి మొదలైనవారిని, ముసలివారు అని

చెప్పంగదా ! వారి ప్రధాన అంతస్థు అయిన కవిత్వం, సంగీతాన్ని అనుసరించి వారిని మహాకవులుగాను లేదా సంగీత విద్వాంసులుగాను పేర్కొంటాం.

**11.3.4 కొన్ని అంతస్థు సంబంధాలు :** సమాజంలోని కొన్ని అంతస్థులు, మరికొన్ని అంతస్థులతో విడదీయరాని అనుబంధాన్ని సంబంధాన్ని కల్గి ఉంటాయి. కొన్ని అంతస్థులు తక్కిన అంతస్థులతో కలిసి జంట అంతస్థులుగా ఏర్పడి ప్రత్యేకమైన ప్రమాణాలను కలిగి ఉంటాయి. అటువంటి కొన్ని అంతస్థులను ఇక్కడ పేర్కొందాం. 1. తల్లి దండ్రులు - శిశువు 2. భర్త - భార్య 3. వైద్యుడు - రోగి 4. న్యాయవాది - సాక్షిదారు. 5 ఉపాధ్యాయుడు - విద్యార్థి 6. సోదరుడు - సోదరి.

ఈ జంట అంతస్థుల సామాజిక ప్రాముఖ్యము మనకు ఈ పై ఇచ్చిన పట్టిని బట్టి విశదమవుతుంది. సంశ్లిష్ట సమాజాలలోని సంబంధంలో ఎక్కువ భాగం సామాజిక అంతస్థు సంబంధ ప్రాతిపదికపై ఏర్పడినవని మాత్రమేనని, వ్యక్తిగత సంబంధాల ప్రాతిపదికపై ఏర్పడినవి. కాని దీనివలన మనకు తెలుస్తుంది. ఈ సమాజాలలోని ప్రమాణాలుకూడా సాధారణ ప్రమాణాలుగాక వివిధ అంతస్థులకోసం ఏర్పడిన ప్రత్యేక ప్రమాణాలు మాత్రమే. దీనికి ఒక ఉదాహరణను పరిశీలిద్దాం. మనం ఇతరుల ఆచార వివరాలను గురించిన ప్రశ్నలు వేయకూడదనే భావన మన సంస్కృతిలోని నిషేధాలలో ఒకటి పరస్పర సన్నిహిత మిత్రులు కూడా వారి ఆస్థి, ఆదాయాలకు సంబంధించిన వివరాలను గురించి సాధారణంగా ఒకరినొకరు ప్రశ్నించుకోరు. ఇది ఒక ప్రమాణం. కాని కొన్ని ప్రత్యేక సంబంధాలలో ఏ మాత్రం వ్యక్తిగత పరిచయం లేని వ్యక్తి ఆదాయపు పన్ను అధికారి అంతస్థులలో ఎవరైన ఆదాయం, ఆస్థి గురించిన ప్రశ్నలు అడుగుతారు. అదే విధంగా మనం బ్యాంక్‌లో రుణం క ం దరఖాస్తు పెట్టుకొన్నప్పుడు ఆ బ్యాంకు అధికారి మన ఆస్థి, ఆదాయ వివరాలను ప్రశ్నిస్తాడు. మన సన్నిహిత మిత్రులకు కూడా చెప్పడానికి సందేహించే ఆదాయ ఆస్థి వివిరాలను ముక్కు మొహామూ తెలియకపోయిన ఆదాయపు పన్ను అధికారి అంతస్థులో ఉన్న వ్యక్తికిగాని చెప్పడానికి సర్వసిద్దంగా ఉంటాము. దీనికి కారణం సమాజంలో ఆయా అంతస్థులకు ఉన్న ప్రత్యేక ప్రమాణాలు మాత్రమే కాని, వ్యక్తిగత అంతస్థు ప్రమాణాలు మాత్రం కాదు.

ఈ సందర్భంగా మరొక ఉదాహరను పరిశీలిద్దాం. మన సంస్కృతిలో నగ్నత్వంపై చాలా గట్టి నిషేదాలు ఉన్నాయి. ఇది సాధారణ సామాజిక ప్రమాణం అయితే కొన్ని కొన్ని సందర్భాలలో అంటే కొన్ని ప్రత్యేక సామాజిక అంతస్థులు పరస్పర సంబంధాలలో ఈ నిషేదాలు వర్తించవు. వైద్యుడు రోగ, అర్థిక - మోడల్ మొదలైన అంతస్థులు పరస్పర సంబంధంలో ఈ నిషేదాలు పూర్తిగా సడలించబడతాయి. వైద్యుని అంతస్థులో ఉన్న వ్యక్తి, రోగి అంతస్థతలో ఉన్న యువతిని పూర్తిగా వివస్త్రురాలిగా ఉండమని అడగవచ్చు. అదే విధంగా అర్బన్ అంతస్థులో ఉన్న వ్యక్తి, మోడల్ అంతస్తులో ఉన్న యువతి సంపూర్ణ నగ్నత్వాన్ని వివిధ భంగిమలలో ప్రదర్శించ వలసిందిగా అడగవచ్చు. ఇ విధంగా భార్యా, భర్తల మధ్య శిశువుల ఎడల ఇట్టి నిషేదాలు వర్తించవు. సామాజిక అంతస్తులు ప్రమాణబద్దంగా ఉంటాయనీ, విభిన్న అ తస్తులకు, విభిన్న ప్రమాణాలుంటాయనీ ఈ పై ఉదాహరించిన ఉదాహరణల వలన తెలుస్తుంది.

**11.3.5. సామాజిక అంత్థల ఘర్షణలు, తారుమారు** : సమాజంలో అనేక సందర్భాలలో వ్యక్తులు పరస్పర విరుద్ద ప్రమాణాలతో కూడుకొనియున్న రెండు రెండు అంతస్థులను కలిగి ఉండవచ్చు. అయితే ఈ రెంటిలో ఒక దానిని పాటిస్తే రెండో అంతస్థు యొక్క ప్రమాణాలను ఉల్లంఘించాల్సిన అవసరం ఏర్పడుతుంది. ఇట్లాంటి అంతస్థుల ఘర్షనకు చెందిన సమస్యలు తరచుగా సంశ్లిష్ట సమాజాలలో ఎదురవుతూ ఉంటాయి. ఇట్టి పరిస్థితులలో ఏ అంతస్థుకు సంబంధించిన ప్రమాణాలు పాటించాలో, ఏ అంతస్థుకు చెందిన ప్రమాణాలను ఉల్లంఘించాలో, ఆ వ్యక్తి మాత్రమే నిర్ణయించుకోవాలి. ఉదహరణకు ఒక ప్రైవేటు కళాశాల అధ్యాపకుడు, ఆ కళాశాల కమిటీ నిర్ణయాలను విమర్శించినప్పుడు అతడు తన అధ్యాపక పదవినుండి తొలగించబడవచ్చు. అధ్యాపక అంతస్తులో ఒక వ్యక్తి ఆ కళాశాల కమిటీ సభ్యుల నిర్ణయాలను వ్యతిరేకించడం అధ్యాపక అంతస్థుకు ఉన్న ప్రమాణాలను ఉల్లంఘించడమేనని కమిటీ సభ్యులు వాదించవచ్చును. అయితే ఈ అధ్యాపకుడు ఒక సాధారణ పౌరుడే కాబట్టి, ఈ రెండో అంతస్థులో కళశాల కమిటీ నిర్ణయాలను విమర్శించే హక్కు ఉంది. కాబట్టి వ్యక్తి యొక్క ఈ రెండు అంతస్థుల ప్రమాణాలకు ఘర్షణలు ఏర్పడవచ్చు. ఒక వ్యక్తి కలిగియున్న రెండు అంతస్థులలో ఒక దానికి ఉన్న హోదాలు, సదుపాయాలు, హక్కులు రెండో అంతస్థుకు లేకపోవచ్చు.

కొన్ని కొన్ని సందర్భాలలో అంతస్థులకు సంబంధించిన హోదాలను, సదుపాయాలను హక్కులు మొదలైనవి ఆసక్తికరమైన తారుమారు పరిస్థితులు సంభవిస్తూ ఉంటాయి. ఉదా :- అమెరికా అధ్యక్ష పదవిలో ఉన్న వ్యక్తి అంతస్థుల, క్రమ శ్రేణిల అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తారు. దేశవ్యవహారాలలో ఇతని ఆజ్ఞలను అందరు శిరసావహించాలి. కాని ఇతడు అధ్యక్షుని భద్రతకు బాధ్యత వహించే భద్రత సూచనలను స్వీకరించక తప్పదు. అదేవిధంగా అమెరికా అధ్యక్ష్యులు తన ఆరోగ్యం సరిగా లేనప్పుడు అతడు ముందుగా నిర్ణయించుకొన్న కార్యక్రమాలకు హాజరు కావడమా లేదా అన్నది అధ్యక్ష్యుడు అంతస్తుకన్న ఎంతో తక్కువ శ్రేణి అంతస్తును కలిగిన వైద్యుల సూచనలు, సలహాలపై ఆదారపడి ఉంటుంది.

ఇక అంతస్థుల పోరపాట్ల గురించి తెలుసుకొందాం సమాజంలోని వ్యక్తులు తమ కీలక అంతస్తు యొక్క ప్రమాణాలను దీర్ఘకాలంగా అలవాటుపడి ప్రవర్తిస్తుంటారు. కనుక వారు కొత్త అంతస్థులకు సంబంధించిన ప్రమాణాలకు అనుగుణంగా తమ ప్రవర్తనను సర్దుబాటు చేసికొనలేరు. సామాన్యంగా వ్యక్తుల అంతస్థులు మారుతున్న సంధికాలంలో ఇది సంభవిస్తుంది.

ఉదా: న్యాయవాదులు, న్యాయమూర్తుల, న్యాయ స్థానాలలోని భార్యపై (భర్త అంతస్థును మరిచిపోయి) ప్రసరింపచేస్తారు. అదే విధంగా చాలాకాలం మిలటరీ అధికారిగా ఉండి ఉద్యోగ విరమణ చేసిన వ్యక్తి సాధరణంగా పౌరజీవితంలో కూడా మిలటరీ అధికారి అంతస్థును, ప్రదర్శించినట్లయితే పరిహాసానికి గురి అవుతాడు.

**11.3.6 అంతస్తు చిహ్నాలు :** జైవిక వ్యత్యాసాలపై అధారపడిన వయస్సు, లింగం, జాతి, మొదలైన అంతస్థులు మన కంటికి బాహ్యంగా కన్పిస్తాయి. అయితే మనకు బాహ్యంగా కన్పించిన కొన్ని అంతస్తులను కూడా సులభంగా గుర్తించవచ్చు. ఉదాహరణకు ఒక వ్యక్తి జాతీయత అంతస్థు, సాధారణంగా అతడు ధరించే దుస్తులు; బాషా, భాషోచ్చారణను బట్టిగాని కాని బాషా సాంప్రదాయాన్ని బట్టిగాని గుర్తించవచ్చు. ఒక అధికారి అంతస్థు హోదా అతని కార్యాలయం తలుపు పై గాని లేదా అతని సంతకం క్రింద ఉండే ముద్ర వలన గానీ గుర్తించవచ్చును. అలాగే స్త్రీ వైవాహిక అంతస్థు ఆమే ధరించే వైవాహిక ఉంగరం, లేదా మంగళ సూత్రం, తలపాపిట మధ్య తీర్చిదిద్దుకోనే సింధూరం లేదా మరి కొన్ని చిహ్నాలు ద్వారా గుర్తించవచ్చు.

వృత్తి అంతస్థును వివిధ రకాల దుస్తుల చిహ్నాలు ద్వారా గుర్తించవచ్చు. ఉదాహరణకు పోలీసులు, మతాధికారాలు, సైనికులు, వైద్యులు ధరించే దుస్తులలో తేడాలుంటాయి. ఆసుపత్రులలో వైద్యులును, నర్సులను, వారి అంతస్థులకు తగినట్లు వారు దరించే తెల్లటి యూనిఫారమ్ దుస్తులు ద్వారా గుర్తించవచ్చు. అమెరికా దేశంలో ప్రొఫెసర్లును, రాయిబారులను, అటార్నీలను వారి ప్రత్యేక బ్రిఫ్‌కేస్‌ల ద్వారా గుర్తించవచ్చు. పధాతి దళం ; నౌకాదళం, వాయిసేవలో వ్యక్తుల, వివిధ అంతసుల్ను వారి హోదాలలో తేడాలను, వారు దరించే యూనిఫారాలలోని తేడాలను బట్టి సులభంగా గుర్తించవచ్చు.

**11.3.7 అంతస్థుల, క్రమానుగతత్వం:-** సంశ్లిష్ట సమాజాలలో అంతస్థులు ఒక క్రమానుగత పద్ధతిలో పొందుపరచబడి వ్యక్తులు అవరుస క్రమాన్ని అతిక్రమించకుండా, ఒకదాని తర్వాత మరోక దానిని చేపట్టాడానికి వీలుగా ఉంటాయి. ఉదాహరణకు ఒకవ్యక్తి యువకుడు అనే అంతస్థును చేపట్టేముందు "బాలుడు" అనే అంతస్థును తప్పని సరిగా పొంది ఉంటాడు. మాతృత్వ అంతస్థును పొందేముందు వైవాహిక అంతస్థును కలిగి యుండవలేను. లేకపోతే ఆ పేరుకు సామాజిక అవ్యవస్థ ఏర్పడుతుంది. ఈ అవతస్థులన్నింటిని ఒక వరుస క్రమములో చేపడుతూ రావాలి. అంతే గాని ఈ క్రమాన్ని తప్పినట్లు అయితే అది సామాజిక అవ్యవస్థకు దారితీస్తుంది.

వ్యక్తి జీవితము అనేక అంతస్థులను వరుస క్రమములో చెప్పటడం, వాటిని వదిలి వేయడం కూడా ఒక క్రమ పద్ధతిలో జరుగుతుంది. వ్యక్తి పుట్టిన వెంటనే అతడు కొన్ని ఆరోపించిన అంతస్తులను చేపడతాడు. మధ్య వయసు వచ్చేటప్పటికి అనేకమైన సాధించిన అంతస్థులను చేపడతాడు. వృద్ధాప్యంలో అతడు సాధించిన అంతస్థులను క్రమక్రమంగా ఐచ్ఛికంగా గాని లేదా అనైచ్ఛికంగా గాని వదలి వేస్తారు. అయితే వ్యక్తి తన అర్జిత అంతస్తులను వదలి వేసినా, ఆరోపిత అంతస్తులను వదలివేయజాలడు. వయస్సు మీరుతున్న కొద్ది వ్యక్తి తన

అంతస్థులను పుష్పం వలె పటిష్టంగా పోషించలేకపోవచ్చు. లేదా తన వృత్తి అంతస్థులను వదులుకోవచ్చు. లేదా పదవీవిరమణ చేయవచ్చు.

**11.3.8 ప్రైవేటు అంతస్తు, పబ్లిక్ అంతస్తు:-** సమాజంలోని వ్యక్తులు ఏకకాలంలో అనేక అంతస్థులను కలిగి ఉన్నప్పటికి అ అంతస్థులకు అనుగుణంగా ఉన్న పాత్రను, ఎల్లవేళలా పోషించారు. ఉదాహరణకు బ్యాంక్ క్యాషియర్ అంతస్థును కలిగి ఉన్నప్పటికి వ్యక్తి బ్యాంక్ పనిచేయు వేళల్లో మాత్రమే బ్యాంక్ క్యాషియర్‌గా తన పాత్రను నిర్వహిస్తాడు. బ్యాంక్ నుండి బయటికి వచ్చిన తరువాత అతడు క్యాషియర్ అంతస్థును గాక సమాజ పౌరునిగా వివిధ సామాజిక అంతస్థులకు సంభంధించిన పాత్రలను మాత్రమే నిర్వహిస్తాడు. ఇది అన్ని వృత్తుల అంతస్థులకు వర్తిస్తుంది. వీటిని మాక్స్ వెబర్ సంఘీకృత అంతస్థులు అని పిలిచాడు. అంటే వ్యక్తులు తమ అంతస్థులకు అనుబంధంగా ఉన్న పాత్రలను నిర్వహించడం వరకు మాత్రమే పరిమితి అవుతాయి.

కొన్ని కొన్ని అంతస్థుల విషయంలో ఈ సూత్రం వర్తించదు. కొన్ని రకాలైన అంతస్థులను చేపట్టిన వ్యక్తులను, కేవలం వారు పని చేస్తున్న సంఘానికి లేదా వ్యవస్థాపన వరకే పరిమితంగాక, సమాజంలోని అన్ని పరిస్థితులకు, సందర్భాలకు వారి అంతస్థు విస్తరించి ఉంటుంది.

ఉదా:- మతాధికారి అంతస్థును చేపట్టిన వారి పాత్రలను, కార్యాకలాపాలను, కేవలం వారు పని చేసే సంఘాలకే పరిమితంగాక, సమాజంలో అన్ని రంగాలకు విస్తరించి ఉంటుంది. మతాధికారులు అన్ని సందార్భాలలో ఆ అంతస్థులకు అనుగుణంగా ప్రవర్తించాలేగాని అందుకు బిన్నంగా ప్రవర్తించరాదు. ఇట్టి అంతస్థులను పబ్లిక్ అంతస్థులని పిలుస్తారు. ఇంతకు ముందు ఉదాహరించిన వృత్తుల అంతస్థులను ప్రైవేటు అంతస్థులని పిలువవచ్చు.

**11.3.9 ఒకే సముహంలో అనేక అంతస్థులు:-**ఒక చిన్న సముహంలో అనేక అంతస్థులు ఉండవచ్చు. ఆ అంతస్థులను చేపట్టిన వ్యక్తుల మధ్య సంబంధాలు ఈ అంతస్థుల ప్రాతిపదికపై అధారపడి ఉండవచ్చు. లేదా కొన్నిసార్లు ఈ సముహం బయట వారికి ఉన్న అంతస్థుల ప్రాతిపదికపై ఆధారపడి ఉండవచ్చు

ఉదా:- ఒక కర్మగారంలో పని చేసే కార్మికులను తీసికోండి వీరు కర్మాగారంలో కార్మికుని అంతస్థునే గాక, కార్మిక సంఘం అధ్యక్షుడి అంతస్తును కూడా చేపట్టవచ్చు. కార్మికుని అంతస్థులో యాజమాన్యములో ఒక రకమైన సంబంధమూ, యూనియన్ అధ్యక్షుడి అంతస్థులో యాజమాన్యంతో మరొక రకమైన సంబంధం కలిగి ఉంటాడు. అదే విధంగా, కర్మాగారం వెలుపల వీరికి ఉండే వివిధ అంతస్థులను అనుసరించి వీరి మధ్య సంబంధాలు మరొక రకంగా ఉంటాయి.

**11.3.10 అంతస్థు సంబంధాలు-వ్యక్తిగత సంబంధాలు:-** సంశ్లిష్ట సమాజాలలో వ్యక్తుల మధ్య సంబంధాలు అంతస్తు ప్రాతిపదికపై ఏర్పడినప్పటికి వ్యక్తులు ఒకరిని ఒకరు అర్ధం చేసుకొని పరస్పరం సన్నిహితంగా ఉండవచ్చు. కొంతమంది వ్యక్తులు ఇతరుల యెడల కేవలం లాంఛన ప్రాయంగాను, అధికార పూర్వకంగాను మాత్రమేగాక ఉద్వేగ ఆవేశాలతో వ్యవహారిస్తారు. వ్యక్తులు కొందరి ఎడల అనురాగం, ఆప్యాయతలతోను మరికొందరి ఎడల విరోధ భావంతోను వ్యవహారిస్తారు. వ్యక్తులు కొందరి ఎడల, అనురాగం, ఆప్యాయితలతోను మరికొందరి ఎడల విరోధ భావంతోను వ్యవహారిస్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే, సమాజంలోని వ్యక్తుల మధ్య సంబంధాలు సామాజిక స్వభావాన్నే గాకా వారివారి మూర్తిమత్వ నిర్మాణాన్ని బట్టి మానశిక స్వభావాన్ని కూడా కలిగి ఉంటారు. ఉదాహరణకు తల్లిదండ్రులు-శిశువులు మధ్య గల సంబంధాలు కేవలం అంతస్థుల సంబంధం మాత్రమే కాదు. ఇందులో వారి మూర్తిమత్వాలు మిళితమై ఉంటాయి. ఈ సంబంధాలలో బావోద్వేగాలు, ప్రేమ, అనురాగం, అదరణ, నియంత్రణ, అధికారం, మొదలైనవి ఇమిడి ఉంటాయి. ఇదే సూత్రం సమాజంలోని భార్య, భర్తలు, స్నేహితులు, ఇరుగుపొరుగువారు, బంధువులు మొదలైన అంతస్థుల వారికి కూడా వర్తిస్తుంది.

ప్రారంబ దశలో వ్యక్తుల మధ్య సంబంధాలు అంతస్థు ప్రాతిపధికపై అధారపడిన క్రమక్రమంగా అవి వ్యక్తిగత సంబంధాలుగా పరివర్తన చెందవచ్చు. ఉదాహరణకు వ్యక్తులకు మొదట్లో వినియోగదార్లుతో అంతస్థుల బ్యాంక్ అధికార్లుతో సంబంధాలు ఏర్పడినా అవి కాలక్రమేణా వ్యక్తిగత సంబంధాలుగా పరివర్తన చెందవచ్చు.

## 11.4 పాత్ర:-

సంశ్లిష్ట సమాజాలలో పాత్రలు ప్రతీకల నమూనలతో ఉంటాయి. ఉదాహరణకు విద్యార్థులు తమ నుండి ఏమి ఆశిస్తారో ఉపాధ్యాయినకి తెలుసు. అదే విధంగా ఉపాధ్యాయిలు ఏట్లా ఏవిధంగా ప్రర్తించాలో విధ్యార్థులకు తెలుసు పాత్రలు సమాజంలో కొన్ని అంతస్థులకు అనుబంధంగా ఉండి అంతస్థులను చేపట్టిన వ్యక్తుల కన్న అతీతులుగా ఉండి వ్యక్తుల మార్తిమత్వానికి భిన్నంగాను, సర్వస్వాతంత్రంగాను ఉంటాయి. సమాజంలోని వ్యక్తులు వారు చేపట్టిన అంతస్థులకు అనుబంధంగా ఉన్న పాత్రలకు అనుగుణంగా చర్యలు జరిగినప్పుడు మాత్రమే ఆ సమాజం క్రమబద్ధంగా ఉంటుంది.

**11.4.1 పాత్రలు పరస్పర ఆధార ప్రాతిపదికపై ఉంటాయి:-** కొన్ని కొన్ని పరిస్థితులలో పాత్రదారుని ప్రవర్తనకు ప్రతీక్షించడంతో పాటు అతనితో ఇతరులు ఏవిధంగా ప్రవర్తించాలో కూడా అని నిర్ణయిస్తారు. ఉదాహరణకు, ఒక ఉద్యోగస్తుని తీసుకోండి అతని పాత్ర అతని ప్రవర్తననే కాకుండా అతడు తన క్రింద ఉద్యోగస్తులతోను తన కన్నా పై అధికారులతోను ఎట్లా ప్రవర్తించాలో తెలియజేస్తుంది. సభ్యులు తమ పాత్రలను ఎట్లా పోషించాలో సమాజమే నిర్వచిస్తుంది. సమాజంలో పాత్రలను అర్థం చేసుకొని వాటిని ఉపార్జించడమనేవి సాంఘీకీకరణ ప్రక్రియలో ఒక ప్రధాన భాగంగా ఉంటుందని పాత్రల ప్రవర్తన రీతులలో శిక్షణ పొందేటప్పటికి వారు సమాజంలో బాధ్యతాయుత వ్యక్తులుగా రూపొందుతారని టాల్కట్ పార్సన్స్ పేర్కొన్నాడు.

**11.4.2 వ్యక్తి సమాజంలో అనేక పాత్రలను పోషిస్తాడు:-** కుమారునిగా, తండ్రిగా, సోదరునిగా, స్నేహితునిగా, ఉద్యోగిగా, క్రీడాకారునిగా, నాయకునిగా, ఇతని అనేక పాత్రలను అన్నింటిని ఏక కాలంలో పోషించజాలడు. వివధ సామాజిక పరిస్థితులలో వివిధ సమయాలలో, వివిధ సంస్థలలో వివిధ సముహాలలో వివిధ పాత్రలను వ్యక్తి పోషిస్తాడు. సాధారణంగా వ్యక్తులు, తమ పాత్రలను అన్నింటిని సమర్ధవంతంగా పోషించి తద్వారా పేరు ప్రతిష్టలను, కీర్తిని పొందటానికి ప్రయత్నిస్తారు.

**11.4.3 పాత్రలు గతిశీలతలో కూడిన ప్రేరకశక్తులు:-** పాత్రలు ప్రవర్తన యొక్క అమూర్తమైన సంవర్గాలు వ్యక్తులు పాత్రల ప్రతిక్షల వల్ల చర్యలు జరపటానికి ప్రేరేపితులవుతారు. ప్రతి వ్యక్తి వారి పాత్రల ప్రతిక్షలకు అనుగుణంగా చర్యలుగావిస్తు, ఇతర వ్యక్తులు కూడా అదే విధంగా ప్రవర్తించాలి అని అకాంక్షిస్తాడు. సామాజిక పరస్పర చర్యలు వ్యక్తుల పాత్రలపై ఆధారపడి ఉంటాయి.

సామాజిక పాత్రలు ఎల్లప్పుడూ ఒకే రకంగా ఉండవు. అంతేగాక అవి కొన్ని పరస్పర విరుద్ధంగా కూడా ఉంధవచ్చు. విభిన్న పాత్రల ప్రతిక్షలు పరస్పర విరుద్ధంగా ఉండటం వలన వ్యక్తి పరస్పర విరుద్ధమైన చర్యలను జరపవలసి వస్తుంది. ఇట్టి పరస్పర విరుద్ధమైన పాత్రలను పోషించేటప్పుడు ఏ ఒక్క పాత్రను కూడా సక్రమంగా పోషించలేక పోవచ్చు. ఇట్టి సందర్భంలో వ్యక్తి అనేక పాత్రలు ఒత్తిడులను మొగమాటాలను ఎదుర్కోవలసి వస్తుంది. ఉదాహరణకు ఒకే వ్యక్తి న్యాయమూర్తి, తండ్రీ పాత్రలను పోషించేటప్పుడు తండ్రిగా అతని బాధ్యత న్యాయమూర్తిగా అతని విధులకు విరుద్ధంగా ఉండి, సమన్వయం లోపించడానికి అవకాశం ఉంది. అప్పుడు ఆ వ్యక్తి ఈ రెండు పాత్రలలో దేనిని సమర్ధ వంతంగా పోషించాలో, దేనిని వదులుకోవాలో నిర్ణయించుకోవలసి ఉంటుంది.

## 11.5 సారాంశం:-

అంతస్థు అనేది సమాజంలోగాని, సముహంలోగాని ఉన్న ఒక స్థితి. ప్రతి సమాజంలోను ఇట్లాంటి స్థితులు అనేకం ఉంటాయి. అంతస్థుతో కూడిన సాంస్కృతిక ప్రవర్తన మొత్తాన్ని పాత్ర అంటారు. కొన్ని అంతస్థులు ఆరోపించినవి. కొన్ని సాధించినవి. వ్యక్తికి బహుముఖ అంతస్థులుంటాయి. సమాజంలో అనేకమైన అంతస్థులు సంబంధాలు ఉంటాయి. కొన్ని సందర్భాలలో అంతస్థుల మధ్య ఘర్షణలు తారుమారులు సంభవించవచ్చును. అంతస్థులను కొన్ని చిహ్నాలు ద్వారా గుర్తించవచ్చు. అంతస్థులన్ను క్రమానుగతంగా మాత్రమే పొందగలము. ఒకే సముహాములో అనేక అంతస్థులు ఉంటాయి. కొన్ని సంబంధాలు వ్యక్తిగతమైనవి, మరి కొన్ని అంతస్థు పరమైనవి. పాత్రలు పరస్పర ఆధార ప్రాతిపదికపై ఉంటాయి. వ్యక్తి సమాజంలో అనేక పాత్రలను పోషిస్తాడు. పాత్రలు గతిశీలతతో కూడిన ప్రేరక శక్తులు.

## 11.6 ప్రశ్నలు:-

1. సమాజ శాస్త్రంలో పాత్రల సామాజిక ప్రాధాన్యతను తెలిపి అవి సామాజిక సంబంధాలను ఏ విధంగా ప్రభావితం చేస్తాయో వివరించండి?
2. సామాజిక అంతస్థును నిర్వచించి, దీని స్వభావాన్ని లక్షణాలను వివరించండి?
3. పాత్ర అనగా నేమి? పాత్ర వైరుధ్యంను ఏ విధంగా పరిశీలించవచ్చు.
4. పాత్ర అభినయనం, పాత్ర పోషణను చర్చించుము.

## 11.7 చదవదగిన గ్రంథాలు :


1. David Popenoe, Sociology. Appeton - Century-Crofts, New York, 1971.
2. Palalayam M. Balasundaram. An Introduction to Sociology. Macmillan Indian Limited, New Delhi, 1981.
3. Ralph Linton. The Study of Man. Appleton Century - Crafts, New York, 1936.
4. Sanford Labovitz. An introduction to Sociological Concepts. John Wiley and Sons. London 1977.
5. Donald Light, Jr. and Suzanne Keller : Sociology Alfred A. Knopf, New York, 1975.
6. Johnson, Harry M. Sociology : a systematic introduction. Allied publishers, Madras 1960.
7. Stouffer, An Analysis of Conficiting Social Norms, Aner Social Rev. Vol. 14 P.P. 707-17. Dec. 1949.
8. Peter I. Rose, Myron Glazer and penina Midgal Glazer. Sociology : Inquiring into society. Canfield Press, New York, 1976.
9. Sharma R.N. Principles of Sociology Media Promoters and publishers, Bombay 1997.
10. Gerald R. Leslie, Richard F. Larson and Benjamin L. Gorman. Introductory Sociology. Oxford University Press, New York, 1976.
11. Gerald R. Leslie, the Family in Social Contract Oxford University Press, New York, 1976.
12. Robert K. Merton Social Theory and Social Structure. The Fress Press, Neww York, 1968.
13. Ogburn, William F Sociology. The Riverside Press, Cambridge.


**Dr. Y. Ashok Kumar**

# శక్తి మరియు అధికారం

విషయ సూచిక

12.0. ఉద్దేశాలు
12.1 పరిచయం
12.2 శక్తి స్వభావం
12.3 శక్తి అంశాలు
12.4 సామాజిక శక్తి - రకాలు
12.5 శక్తి నిర్మితి
12.6 అధికారం
12.7 అధికార స్వభావం
12.8 అధికారం-రకాలు
12.9 సారాంశం
12.10 చదవదగిన గ్రంథాలు
12.11 ప్రశ్నలు

## 12.0. ఉద్దేశాలు

ఎ) శక్తి మరియు అధికారం భావన, స్వభావం, అర్థం తెలుసుకొనుట.

బి) శక్తి యొక్క వర్గీకరణను అధ్యయనం చేయడం

సి) శక్తి యొక్క అధికారం చర్చించుట

డి) అధికారం యొక్క అర్థమును తెలుసుకొనుట

ఇ) శక్తిని వర్గీకరించి చర్చించడం.

## 12.1 పరిచయం :

"శక్తి" అనే భావనను ఇంతకు పూర్వం రాజకీయ శాస్త్ర విభాగానికి తత్వ శాస్త్ర విభాగానికి చెందిన అంశంగా భావించేవారు. కాని సమాజాన్ని ఒక వ్యవస్థగా గుర్తించి. ఈ సమాజ నిర్మితిలో సామాజిక శక్తిని ఒక ముఖ్యాంశంగా పరిగణించడం, సమాజ శాస్త్రజ్ఞులు సామాజిక శక్తి అనే భావనపై విశేష కృషి సల్పిన వారిలో ప్రప్రథముడు మాక్స్ వెబర్. ఇతడు శక్తి అనే భావనను సమాజ శాస్త్ర దృక్పథంతో విశ్లేషణా గావించడం వలన సమాజంలోని యదార్థ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చునని ఇదే దీని ముఖ్య ఉద్దేశ్యమని చెప్పాడు. మాక్స్ వెబర్ తరువాత అనేక మంచి సమాజ శాస్త్రజ్ఞులు శక్తి. భావనపై మరింత కృషి సల్పినారు. వీరంతా మొత్తం, సామాజిక వ్యవస్థాపన అంత శక్తి అనే పునాదిపై ఆధారపడి ఉన్నదని అభిప్రాయం.

## 12.2. శక్తి స్వభావం :

లూమన్ సామాజిక శక్తి అంటే ఇతరులను అదుపులో పెట్టగల సామర్థ్యం" అని నిర్వచించాడు.

1) శక్తి నైతికంగా తటస్థ స్వభావం కల్గి ఉంటుంది. శక్తి స్వభావ రీత్యా మంచిది అనిగాని, చెడ్డది అనిగాని చెప్పడం శాస్త్రీయం. శక్తిని మంచి ప్రయోజనాలకు గాని ఉపయోగించవచ్చును. శక్తి సామాజిక వ్యవస్థలో ఒక నిర్మాణాత్మకమైన అంశం.

2) శక్తి అంటే సామర్థ్యం. ఒక వ్యక్తి యొక్క అంతస్తు, సంపద, చదువు, సంస్కారం, నైపుణ్యము, వనరులు, అతనికి ఉన్న సదుపాయాలు. మొదలైనవి. అశక్తి యొక్క సామర్థ్యం నిర్ణయిస్తాయి.

ఉదా : ఒక మేయర్ వ్యాపార వేత్త చేతిలో ఉంటే చాలా వరకు రహస్యాలను ప్రజలకు తెలియకుండా ఉంచుతారు.

బి. ఎలక్షన్‌లలో నిలుచోకుండా శక్తిని ఉపయోగించవచ్చును. తక్కువ శక్తి ఉన్న పార్టీ ఎలక్షన్‌లో ఓడిపోతాయి అని తెలిస్తే అతను ఎక్కువ బలం ఉన్న పార్టీల యొక్క విధానాలను అనుసరిస్తాడు.

సరైన వనరులు, స్థోమత ఉన్నప్పుడే అతడు తన శక్తిని ప్రదర్శించగలడు. ఈ వనరులు లేనప్పుడు అతని శక్తి సామర్థ్యములు నిష్ప్రయోజనమవుతాయి.

3) శక్తి సమాజం నుంచి ఏర్పడుతుంది. శక్తి కొంత మంది వ్యక్తులలోను అంతర్గతంగా ఆరోపించబడినది కాదు. అందుచేత ఒక వ్యక్తిని 'శక్తి సామర్థ్యము కలవాడు అని చెప్పడం సాంకేతికంగా తప్పు.

ఉదా : అమెరికా దేశ అధ్యక్షుడుకి ఉన్న శక్తి అతని వ్యక్తిగత శక్తి, సామర్థ్యలుకావు. ఈ శక్తి కేవలం అమెరికా సమాజ వ్యవస్థ నుండి లభించినది మాత్రమే.

శక్తిని రెండు విధాలుగా విభజించడం జరిగింది అవి :

ఎ) అధికార శక్తి    బి) అనధికార శక్తి

అధికార శక్తి అంతస్తు లేదా హోదాపై ఆధారపడి ఉంటుంది. శక్తి ఇతరులను నేర్పుతోగాని లేదా బలవంతంగాగాని వశ పరచుకొనే విషయాలపై ఆధారపడి వుంటుంది.

4) నిర్ణయాలను గైకొనే విధానం ద్వారా శక్తి ఆవిర్భవిస్తుంది. శక్తి సమర్థ్యాలు గల వ్యక్తులు విజ్ఞతతో కూడిన నిర్ణయాలు సరైన సమయంలో తీసుకొని, వారు ఆచరించి, ఇతరులు చేత గూడా ఆచరింప చేస్తే సామాజిక వ్యవస్థ అర్థమవుతుంది. ఇట్టి శక్తి కల్గినవారే అధికారాన్ని చెలాయించి, ఇతరులను లొంగదీసికోగలరు.

## 12.3. శక్తి అంశాలు :

సాధారణంగా సామాజిక శక్తిలో రెండు ప్రధానాంశాలుంటాయి.

అవి : 1. అధికారం,

2. పలుకుబడి.

**12.3.1 అధికారం :** ఇది సామాజిక హోదాపై ఆధారడి ఉంటుంది. ఇతరులను పూర్తిగా అదుపులో పెట్టగల సామర్థ్యాన్నే అధికారం అంటారు. వ్యక్తి తన అంతస్తును హోదాను విడనాడితే ఆ అంతస్తుకున్న అధికారాలను కూడా విడనాడినట్లే అర్థం. వ్యక్తి తనతో బాటుగా అధికారాన్ని తీసుకొని పోలేడు. ఒక వ్యక్తికి లభించే అధికారం ఆ వ్యక్తి సమాజంలో పొందిన స్థితి, అంటే అంతస్తును బట్టి లభిస్తుందేగాని ఆ వ్యక్తికి ఉన్న విశిష్ట లక్షణాల వలన కాదు.

**12.3.2. పలుకుబడి :** పలుకుబడి కూడా ఒక వ్యక్తికి సమాజంలో అంతస్తు ద్వారానే లభిస్తుంది. పలుకుబడి ద్వారా అతడు ఇతర వ్యక్తులను, సమూహాలను లోబరుచుకొని వారిని తన చెప్పు చేతలలో ఉంచుకొంటాడు. ధనం, మేధస్సుల ద్వారా కూడా పలుకుబడి లభిస్తుంది.

## 12.4. సామాజిక శక్తి - రకాలు :

సామాజిక శక్తి రెండు రకాలుగా ఉంటుంది. ఎ) క్రమబద్ధమైన శక్తి బి) అక్రమ బద్ధమైన శక్తి.

సమాజ సంస్కృతి ఆమోదించిన ప్రమాణాలకు లోబడి, వాటికి అనుగుణంగా ఉన్న శక్తిని క్రమబద్ధమైన శక్తి అంటారు. సామాజిక రీతులకు, జానపదరీతులకు, చట్టాలకు క్రమబద్ధమైన శక్తి చర్య ఆమోద యోగ్యమైనప్పుడు ఇవి సమ్మతించిన చర్యలు అవుతాయి. సామాజిక ప్రమాణాలను సామాజిక రీతులను చట్టాలను ధిక్కరిస్తూ వాటి సరిహద్దులను అధిగమించే శక్తిని అక్రమ శక్తి అంటారు.

రిచర్డ్ ఎ. స్కెమెర్ హరన్ (Richard. A. Schemerhorn) తన సొసైటి అండ్ పవర్ అనే గ్రంథములో శక్తి యొక్క నాలుగు ముఖ్యమైన ప్రవర్తన సంబంధాలను పేర్కొన్నాడు. అవి :

1) ఒక వ్యక్తి ప్రవర్తన, మరొక వ్యక్తి ప్రవర్తన పై ప్రాబల్యం వహించడం. ఉదా : ఒక కంపెనీ మేనేజర్ తన క్రింది అధికారాలు ఏయే చర్యలు చేయాలో చెప్పి వారితో ఆ పనులు చేయించడం.

2) ఒక వ్యక్తి సమూహ ప్రవర్తనపై ప్రాబల్యం వహించే పద్ధతి ఉదాహరణకు మేనేజర్ తనకు గల శక్తి అధికారాలతో సమూహాలలోని సభ్యులు అందరిచేత పనులు చేయించే విధానం.

3) ఒక వ్యక్తి ప్రవర్తనపై సమూహ ప్రవర్తన ప్రాబల్యం వహించే పద్ధతి. ఉదాహరణకు ఒక సమూహములోని పనివారు అంత తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం యాజమాన్యానికి నోటీసు ఇవ్వడం.

4) ఒక సమూహ ప్రవర్తన వేరొక సమూహం పై ప్రాబల్యం వహించే పద్ధతి. ఉదాహరణకు, కార్మికుల సమ్మెకు తలపడినప్పుడు దానికి ప్రతి చర్యగా యజమాన్యం వారు కొన్ని నియమ నిబంధనలు జారీ చేయడం.

## 12.5. శక్తి నిర్మితి :

శక్తి నిర్మితి అంటే సామాజిక సంబంధ నమూనా. సామాజిక శక్తి ఉన్న వ్యక్తులు యావత్ సామాజిక వ్యవస్థకు వర్తించే నిర్ణయాలను గైకొని మొత్తం వ్యవస్థనే ప్రభావితం చేస్తారు. వ్యక్తులు తమ వ్యవస్థలకు. సంబంధించిన నిర్ణయాలను తీసుకొని అధికారాన్ని తమ చేతులలో ఉంచుకోవడానికి శక్తి నిర్మాణం దోహదం చేస్తుంది. పలుకుబడి, అధికారంలో ఉన్న వ్యక్తులను ఈ శక్తి రూపాలు ఆశ్రయించుకోవడాన్ని ఉంటాయి. శక్తి నిర్మితి రూపాలు కొన్ని దృఢంగా ఉంటాయి. ఇవి దేశాల భవిష్యత్తును తమ ఆధీనంలో ఉంచుకొంటాయి. మరికొన్ని శక్తి రూపాల సంస్థలను మాత్రమే అదుపులో ఉంచుకొంటాయి. సాహాజిక శక్తి "4" రకాల వనరుల ద్వారా ఆవిర్భవిస్తుందని స్కెమెర్ హారన్ చెప్పాడు. అవి :

**12.5.1 సైనిక రక్షణ శక్తి :** ఈ శక్తి దేశ విచ్ఛిన్నకర శక్తులను దేశ విద్రోహులను శిక్షించి, దేశ పౌరులను గూడా కాపాడుతుంది.

**12.5.2 ఆర్థిక శక్తి :** ఈ శక్తి దేశ ఆర్థిక వనరులైన భూమిని అడవులను, గనులను, నదులను, ధనాన్ని, కార్మిక వర్గాన్ని అదుపు ఆజ్ఞలలో ఉంచుతుంది.

**12.5.3. రాజకీయ శక్తి :** ఇది ఒక దేశ పరిపాలనా నిర్వహణకు సంబంధించిన నిర్ణయాలను తీసుకొనే శక్తి.

**12.5.4. సాంప్రదాయక శక్తి :** ఇది సామాజిక ప్రమాణాలను విలువలను, విశ్వాసులను, మతం, మొదలైన వాటిని అదుపులో పెడుతుంది.

## 12.6. అధికారం :

అధికారం కేవలం ప్రభుత్వ వ్యవస్థాపనలోను సంఘములోనేగాక సర్వ సామాజిక వ్యవస్థాపనలను; సంఘాలలోనూ కన్పిస్తుంది. అధికారం, చట్టం ద్వారా లభించిన శక్తి ప్రతి సంఘానికి తప్పని సరిగా ఒక ప్రభుత్వం ఉంటుంది. ప్రభుత్వం ఉన్న అన్ని సంఘాలలోనూ అధికారం ఉంటుంది.

## 12.7. అధికార స్వభావం :

సామాజిక వ్యవస్థాపనను సరిగా అర్థం చేసికోవాలంటే అధికారం అనే భావనను శాస్త్రీయంగా అధ్యయనం గావించాలి. ఇది దీని ముఖ్య ఉద్దేశ్యం అధికారానికి మూలాధారం వ్యవస్థాపన మాత్రమే. అధికారం లేని చోట వ్యవస్థాపన ఉండదు. అదే విధంగా వ్యవస్థాపన లేని చోట అధికారం చాలా ముఖ్యమైన అంశము. సామాజిక వ్యవస్థాపనలో అధికారం అనేకమంది చేతులలో వికేంద్రీకరణ చెంది ఉండక కొద్దిమంది చేతులలో మాత్రమే కేంద్రీకరించబడి వుంటుంది. ఆధునిక సంక్లిష్ట సమాజాలలో అనేక అధికార బాధ్యతగల అంతస్తులు ఉంటాయి. సమాజములో కీలకమైన నిర్ణయాలను తీసుకోవాలి అంటే కొంతమంది వ్యక్తులకు అధికారం ఉండవలెను. వివిధ వ్యక్తులు వారి వారి అర్హతలను బట్టి అవకాశాలను బట్టి ఈ అధికార బాధ్యతలను చేపడతారు. వ్యవస్థాపన పొందిన వ్యక్తుల పరస్పర చర్యలలో మాత్రమే అధికారం చెలాయించడం జరుగుతుంది. అవ్యవస్థాయుత వ్యక్తుల మధ్య జరిగే పరస్పర చర్యలలో అధికారం ప్రసక్తే ఉండదు.

అధికారం ఎల్లప్పుడు అంతస్తులను ఆశ్రయించి ఉంటుంది. అంతేగాని అది వ్యక్తులకు చెంది ఉండదు. అధికారం అంతస్తులకు సంబంధించిన ప్రమాణాల ప్రకార్యం. వ్యక్తి అంతస్తు ఉన్నంత వరకే ఆ అంతస్తులో కూడిన అధికారాన్ని చెలాయించగలడు. వ్యక్తికి ఆ అంతస్తు పోయినప్పుడు, ఆ అంతస్తుతో కూడిన అధికారం కూడా పోతుంది. వ్యక్తి తాను పోషిస్తున్న పాత్ర అంతస్తును అనుభవిస్తూ ఆ అంతస్తుకు ఉన్న అధికారాన్ని చలాయించగలడు. వ్యక్తి ఆ పాత్రను వదలి పెట్టినప్పుడు ఆ పాత్రకు ఉన్న అంతస్తు అధికారాలు కూడా పోతాయి. వ్యక్తులలో అధికారం రాదు. వ్యక్తులతో పాటు అధికారం పోదు. అధికారం అంతస్తులో పాటు వచ్చి అంతస్తుతో పాటు పోతుంది.

వ్యక్తి గత అధికారానికి, అధికారం చెలాయించడానికి ఏమాత్రం సంబంధం లేదు. అధికారాన్ని పొందిన వ్యక్తి తక్కినవారి అందరి కంటే అధికుడు అని చెప్పజాలం, ఉదాహరణకు ఒక ఆటగాడు నిర్ణేతకన్న చాలా సమర్థుడైన నైపుణ్యంగల క్రీడాకారుడు గావచ్చు. నిర్ణేత అంతస్తుకు అధికారంలో అతడు ఆటగానిని ఆట జరిగేటప్పుడు శాసించవచ్చు. అధికారాన్ని చెలాయించే వ్యక్తి తక్కినవారికన్నా సమర్థుడూ, మేధావి కావచ్చు. కాకపోవచ్చు లేదా తక్కిన వారి కంటే తక్కువ వాడు కావచ్చు. సామాజిక వ్యవస్థాపనలోను, ప్రభుత్వ యంత్రాంగంలోను ఇట్టి విపరీత పరిస్థితి తరచుగా సంభవిస్తుంది.

అధికారం నాయకత్వం, అనేవి రెండు వేరు వేరు భావనలు. అధికారం సామాజిక దృశ్య విషయం పైన ఆధారపడి ఉన్నది. నాయకత్వం మనో విజ్ఞాన శాస్త్ర దృగ్విషయం పై ఆధారపడి వున్నది. నాయకత్వం వ్యక్తిగత లక్షణాలపై ఆదారపడి ఉన్నవి. నాయకులు సామాజిక వ్యవస్థలో ఉన్నతమైన అధికారం హోదా అధికారం ఉన్నవారు నాయకులు కాకపోవచ్చు.

అధికారం సామాజిక ప్రమాణాలపై ఆధారపడి వాటితో పాటుగా ఉంటుంది. అధికారం అనేవి వ్యక్తులు సాధించుకొన్న అంతస్తులోని అంశం. నాయకత్వం అంటే వ్యక్తి పోషించే పాత్ర. ప్రతి సంఘములోను అనేక అంతస్తులు స్థిరీకరణ చెంది ఒక క్రమములో ఉంటాయి. అందుచేత అధికారంలో కూడా స్థరీకరణ క్రమ శ్రేణి ఏర్పడతాయి. పై అంతస్తులో ఉన్న వ్యక్తులకు తక్కువ అధికారం ఉంటుంది. అధికారం క్రమబద్ధమైన సామాజిక వ్యవస్థాపనలో మాత్రమే ఉంటుంది. కాని నాయకత్వం మాత్రం అన్ని సామాజిక పరిస్థితులలోను, స్వేచ్ఛా సముదాయాలలోను ఉంటుంది.

## 12.8. అధికారం - రకాలు

మాక్స్ వెబర్ (Max weber) సమాజంలో అధికారం మూడు రకాలుగా ఉంటుందని చెప్పాడు అవి :

1. సాంప్రదాయ అధికారం

2. చట్టబద్ధమైన అధికారం

3. చమక్కు సత్తా అధికారం.

**1. సాంప్రదాయ అధికారం :** ఇది తరతరాలుగా అనుకూలంగా వస్తుంది. సాంప్రదాయకమైన అధికారాన్ని పొందిన వ్యక్తులు అంతస్తును, వారసత్వం ద్వారా పొందుతారు. అంటే అధికారంకూడా సాంప్రదాయకంగా సక్రమిస్తుంది. వారి ఆజ్ఞలు ఆచార రీత్యా, వంశ పారంపర్యంగా, సాంప్రదాయకంగా సంక్రమించినటువంటివే ప్రభువు - సేవకుల మధ్య ఉన్న సంబంధం సాంప్రదాయక సంబంధం ప్రభువు ఆజ్ఞలను సేవకులు పాటిస్తారు.

**2. చట్ట బద్ధమైన అధికారం :** ఇది ఎన్నికల ద్వారాగాని, నియామకం వలన గాని న్యాయ సమ్మతంగా సక్రమిస్తుంది. ఇది పరిపాలన యంత్రాంగమునుండి లభిస్తుంది. ఇది అధికారం ద్వారా వ్యక్తులు తమ క్రింది వారిని చట్ట సమ్మతమైన విధంగా అదుపులో పెడతారు. ఈ అధికారం పొందిన వారికి అంతస్తులలో కూడా ఆధిక్యత ఉంటుంది. వీరి అంతస్తు పోయినప్పుడు చట్ట సమ్మతమైన అధికారం కూడా పొందుతుంది. అంతేగాని వ్యక్తితో ఎల్లకాలం ముడి పడి ఉండదు.

**3. చమక్కు సత్తా అధికారం :** ఇది ఒక విశిష్టమైన స్వభావం గల అధికారం. ఇది సమాజములో కొంత మంది నాయకులకే ఉంటుంది. ఈ నాయకులు రాజకీయ రంగానికి చెందినవారు కావచ్చు. లేదా మత నాయకులు కావచ్చు. లేదా సమాజంలో ఏ రంగానికైనా చెందినవారు కావచ్చు. ఈ నాయకులు కొన్ని విషయాలలో అత్యంత ప్రతిభావంతులుగా ఉండి, ప్రజా బాహుళ్యాన్ని సమ్మోహితులను గావించే శక్తి యుక్తులను కలిగి ఉంటారు. అందుచేత చాలా మంది వ్యక్తులు వీరి ఆజ్ఞలను పాటిస్తారు.

## 12.9. సారాంశం :

సామాజిక శక్తి అంటే ఇతరులను అదుపులో పెట్టగల సామర్థ్యం. శక్తి నైతికంగా తటస్థ స్వభావం కల్గి ఉంటుంది. శక్తి అంటే సామర్థ్యం శక్తి సమాజం నుండి ఆవిర్భవిస్తుంది. నిర్ణయాలను గైకొనే విధానం ద్వారా శక్తి పుడుతుంది. అధికారం, పలుకుబడి, శక్తి యొక్క అంశాలు. శక్తి సమాజాలలోను, సమూహాలలోను వ్యక్తుల ప్రవర్తనా సంబంధాలను నిర్ణయిస్తుంది. అధికారానికి మూలాధారం వ్యవస్థాపన అధికారం ఎల్లప్పుడు అంతస్తులను ఆశ్రయించుకొని ఉంటుంది. వ్యక్తిగత అధికారానికి, అధికారం చలాయించడానికి ఏమాత్రం సంబంధం లేదు. అధికారం, నాయకత్వం అనేవి రెండు వేరు వేరు భావనలు అధికారం సామాజిక ప్రమాణాలపై ఆధారపడి వాటితో పాటు ఉంటుంది.

అధికారం మూడు రకాలుగా ఉంటుంది

ఎ) సాంప్రదాయ అధికారం బి) చట్టబద్ధమైన అధికారం, సి) చమక్కు సత్తా అధికారం.

## 12.10. చదవ దగిన గ్రంథాలు :


1. Donald Light J.R. and Suzanne Keller Sociology, Alfred A. Knopf, New York, 1975
2. Peter I. Rose, Myran Glazer and Penina Migdal Glazer. Sociology inquiring into Society, Canfield press, San Francisco, 1976.
3. Labovilz Sanford An introduction to Sociology Concepts - John Wiley and Sans New York, 1977.

4. Gerald R. Leslie F. Larson and Benjamin L. Gorman Introductory Sociology : Order and Change in Society. Oxford University Press, New York, 1976.

5. Johnson, Harry M. Sociology : A systematic introduction. Allied publishers. New Delhi, 1983.

6. Ogburn, William F. and Meyer F. Nimkoff : Sociology Houghton Mifflin Company, Massa Chusetts, 1940.

7. Popenoe David : Sociology, Appleton Century - Crofts, New York, 1971..

8. Sharma, R.N. Principle of Sociology. Media promoters and Publishers, Bombay, 1997.

9. Samuel Koenig, Rex D. Hopper and Feliks Gross. Sociology a book of readings Prentice - Hall New York, 1953.


## 12.11 ప్రశ్నలు :

1. అధికారం మరియు శక్తి అను భావనలను గురించి వివరింపుము?

2. వివిధ శక్తి మరియు అధికారములను వర్ణించుము.

3. సామాజిక శక్తి అనగానేమి, సామాజిక శక్తి యొక్క మూలమును విశదీకరింపుము.

**Dr. Y. Ashok Kumar**

పాఠం - 13

# సామాజిక పరస్పర చర్య/సామాజిక ప్రక్రియ
# సంయోజక సామాజిక ప్రక్రియ
## (Associative Social Process)

### విషయసూచిక

13.0 లక్ష్యాలు
13.1 పరిచయము
13.2 సామాజిక పరస్పర చర్య - అర్థం
13.3 సామాజిక ప్రక్రియ భావన
13.4 సంయోజక ప్రక్రియలు
13.5 సహకారం
13.6 సర్దుబాటు
13.7 విలీనీకరణం
13.8 సారాంశం
13.9 ముఖ్య పదాలు
13.10 ప్రశ్నలు
13.11 చదువదగిన గ్రంథములు

## 13.0 లక్ష్యాలు:

* సామాజిక పరస్పర చర్య మరియు సామాజిక ప్రక్రియను అర్థం చేసుకోవడం
* సామాజిక ప్రక్రియల వివిధ రూపాలను చర్చించుట
* సంయోజక ప్రక్రియల వివిధ రూపాలైన సహకారం, సర్దుబాటు మరియు విలీనీకరణములను గురించి చర్చించుట ఈ పాఠము ముఖ్య ఉద్దేశ్యము

## 13.1 పరిచయము:

సమాజ జీవనం సామాజిక సంబంధాలతో కూడుకొన్నది. సామాజిక సంబంధాలు పరస్పర చర్యల వలన ఏర్పడతాయి. ఈ సామాజిక సంబంధాలను తండ్రి కొడుకుల మధ్య, యాజమాన్యం - ఉద్యోగి మధ్య, ఉపాధ్యాయుడు - విద్యార్థి మధ్య, నాయకుడు - అనుచరుడి మధ్య చూడవచ్చు. సామాజిక సంబంధాలు సమాజం యొక్క ప్రకారాత్మక అంశాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. సామాజిక సంబంధాల పైనే సమాజ వ్యవస్థ లేదా అవ్యవస్థత ఆధారపడి వుంటుంది. సమాజములో సమూహాలు మరియు సంస్థలు అనే నిర్మాణాత్మకమైన రూపాలు ఉంటాయి. అయితే ఇవి నిరంతరం మార్పు చెందుతూ ఉంటాయి. సమూహాలు, వ్యక్తులు ఇతరుల పట్ల సంబంధాలు కలిగి కొన్ని ఉమ్మడి ప్రతీకలను ఇతరుల పట్ల చర్యలలో ఉపయోగించినప్పుడు అటువంటి చర్యలను సామాజిక చర్యలని అంటాం. సమూహాలు, వ్యక్తులు పరస్పర చర్యలకు గురవుతారు. సామాజిక పరస్పర చర్యల ప్రక్రియలో ఒక వ్యక్తి లేదా సమూహం ఇతర వ్యక్తుల, సమూహాల చర్యల పై ప్రభావం చూపడం, ఇతరుల చర్యలచే ప్రభావితం కావడం జరుగుతుంది.

మరొక విధంగా చెప్పాలంటే వ్యక్తులు, సమూహాలు ఇతర వ్యక్తులు, సమూహాల చర్యల పై పరస్పర ప్రభావాన్ని చూపించడాన్నే సామాజిక పరస్పర చర్యలు అంటాం. వ్యక్తులు, సమూహాల మధ్య ఈ పరస్పర చర్యలు అనే మౌలిక సంబంధాల ద్వారానే సమాజం పని చేస్తుంది.

## 13.2 సామాజిక పరస్పర చర్య - అర్థం:

సామాజిక పరస్పర చర్య సమాజానికి పునాది వంటిది. సామాజిక జీవనానికి ఇది అత్యంత ఆవశ్యకము. పరస్పర చర్య లేకుండా సామూహిక జీవితం ఉండదు. సమాజంలో సామాజిక పరస్పర చర్యను నిరంతరం మార్పు చెందే అంశంగా చెప్పవచ్చును. ఇప్పుడు సామాజిక పరస్పర చర్య గురించి సమాజ శాస్త్రవేత్తల నిర్వచనాలను పరిశీలిద్దాం.

ఆర్నాల్డ్ గ్రీన్ "సమాజంలో సాంఘిక సంబంధాలు వ్యక్తుల ప్రవర్తన క్రమబద్ధం చేస్తూ సమాజాన్ని సుస్థిరంగా ఉండేలా చేస్తాయి. ప్రతి వ్యక్తి ప్రవర్తన మిగిలిన సంబంధాలకు ముఖ్యమైనవి సామాజిక పరస్పర చర్యలు. పరస్పర చర్యల నుండే ప్రవర్తనా పద్ధతులు అభివృద్ధి చెందుతాయి. సమస్యలను పరిష్కరించుకోవడంలోను, లక్ష్యాలను చేరుకోవడంలోను వ్యక్తులు, సమూహాలు చేసేటటు వంటి కృషిలో ఒకరి మీద మరొకరి ప్రభావం ఉండటాన్ని సామాజిక పరస్పర చర్యగా" నిర్వచించాడు.

డాసన్ (Dawson) & బెట్టీస్ (Bettys) ప్రకారం ఒకరి భావాలలోకి మరొకరి భావాలు చొచ్చుకుపోవడం అనే ప్రక్రియనే సామాజిక పరస్పర చర్య అంటారు.

ఎల్డ్రిడ్జ్ మరియు మెర్రిల్ ప్రకారం సామాజిక పరస్పర చర్యను సహజ ప్రక్రియగా చెప్పవచ్చును. దీని ద్వారానే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సామాజిక సంపర్కంలో ఉండి తమ తమ ప్రవర్తనను మార్పు చేసుకుంటారు.

పార్క్ మరియు బర్గెస్‌ల అభిప్రాయం ప్రకారం సామాజిక సంపర్కం మరియు భావ ప్రసారం అనే రెండింటికి సామాజిక పరస్పర చర్యలలో ముఖ్యమైన అంశములుగా చెప్పవచ్చును.

సామాజిక సంపర్కం భౌతిక, శారీరక సంపర్కాలకు భిన్నంగా ఉంటుంది. రేడియోలు, ఉత్తరాలు, టెలిఫోన్‌లు మరేదైనా భావ ప్రసారాల ద్వారా అయిన సామాజిక సంపర్కాన్ని ఏర్పరచుకోవచ్చు. వేల మైళ్ళ దూరంగా ఉన్న వ్యక్తుల మధ్య కూడ ఈ భావ ప్రసారాల యంత్రాంగం ద్వారా సంపర్కాన్ని ఏర్పరచుకోవచ్చు. భౌతిక సంపర్కం వలన సామాజిక సంపర్కానికి బలం చేకూరుతుంది.

గిల్లిన్ & గిల్లిన్ అభిప్రాయం ప్రకారం పరస్పర చర్య మొదటి దశ సామాజిక సంపర్కం. సామాజిక ప్రక్రియలలో కొన్ని మనుష్యులను దగ్గరకు చేర్చేవి గాను, కొన్ని దూరం చేసేవి గాను ఉంటాయి. సహకారం, పరస్పర అవగాహన, విలీనీకరణ, దయ మొదలైనవి సామాజిక సంపర్కానికి అనుకూలంగా ఉంటే అసూయ, ద్వేషం, సంఘర్షణ, పోటీలు ప్రతికూలంగా ఉంటాయి. సామాజిక సంపర్కం భావ ప్రసారం లేని పరస్పర చర్య ఉండదు. సామాజిక పరస్పర చర్యల నిర్దిష్ట రూపాలే సాంఘిక ప్రక్రియలు. సాంఘిక ప్రక్రియలు సంఘంలో సంస్కృతిపరంగా జరుగుతూ సంఘంలోనే ప్రభావితమవుతాయి.

## 13.3 సామాజిక ప్రక్రియ - భావన:

పైన చెప్పిన విధంగా సమాజాన్ని సామాజిక సంబంధాల వ్యవస్థగా చెప్పవచ్చును. అన్ని సామాజిక సంబంధాల రూపకల్పనకు సామాజిక పరస్పర చర్య మూలము. కాబట్టి సామాజిక పరస్పర చర్యల ద్వారా సామాజిక సంబంధాలను అధ్యయనం చేయవచ్చు.

మెకైవర్ అభిప్రాయం ప్రకారం ఒక సముదాయములోని సభ్యుల లక్షణాన్ని పొందే విధానాన్ని సామాజిక ప్రక్రియలంటారు.

గిన్స్‌బర్గ్ ప్రకారం సామాజిక చర్యను వ్యక్తులకు మరియు సమూహాల మధ్య జరిగే వివిధ రకాల పరస్పర చర్యలుగా చెప్పవచ్చును. ఈ పరస్పర చర్యలలో సహకారం, పోటీ, సామాజిక విభేదీకరణ మరియు సమైక్యత, అభివృద్ధి మొదలగునవి కూడా ఉంటాయి.

పై నిర్వచనాలను బట్టి వివిధ రకాల పరస్పర చర్యలను లేదా పరస్పర చర్యల నమూనాను సామాజిక చర్యలుగా చెప్పవచ్చును. సామాజిక ప్రక్రియలను సంయోజక ప్రక్రియలని మరియు వియోజక ప్రక్రియలని రెండు రకాలుగా విభజించవచ్చును.

## 13.4 సంయోజక ప్రక్రియలు:

పైన చెప్పిన విధంగా సామాజిక ప్రక్రియలను రెండు రకాలుగా విభజించవచ్చును. 1. సంయోజక సామాజిక ప్రక్రియలు మరియు 2. వియోజక సామాజిక ప్రక్రియలు. సామాజిక ప్రక్రియలు వివిధ వర్గాల నడుమ, వివిధ వ్యక్తుల నడుమ ఉన్న సంబంధాలను సమన్వయపరచి సహకార భావంతో జీవించేటట్లు చేస్తాయి. వియోజక సామాజిక ప్రక్రియలు వ్యక్తుల నడుమ, సమూహాల నడుమ ప్రాతికూల్యాన్ని, స్పర్థను, వ్యతిరేకతను సృష్టించి వారి మధ్య వైషమ్యాన్ని, అసమానత్వాన్ని, సంఘర్షణను సృష్టిస్తాయి. సంయోజక సామాజిక ప్రక్రియలను 1. సహకారం, 2. సర్దుబాటు, 3. విలీనీకరణములుగా చెప్పవచ్చును. ఇప్పుడు వీటిని గురించి పరిశీలిద్దాం.

## 13.5 సహకారం (Co-Operation):

కో ఆపరేషన్ అనే ఆంగ్ల పదానికి 'సహకారం' సమానార్థకం. కో ఆపరేషన్ అనే ఆంగ్లపదం రెండు లాటిన్ పదాల నుంచి వచ్చినది. కో అనే అర్థం "కలిసి" అని, ఆపరి అనే పదానికి అర్థం "పని", కో ఆపరేషన్ అంటే అర్థం కలసి పనిచేయటం అని.

**నిర్వచనం:** A.W. గ్రీన్ ప్రకారం ఇద్దరు లేదా అంతకు మించిన వ్యక్తుల సాధారణ ప్రవర్తన తమ లక్ష్యాన్ని నెరవేర్చుకోవడంలో ఆగకుండా జరిగే ప్రక్రియను సహకారం అంటారు.

మెర్రిల్ & ఎల్డ్రెడ్జ్ (Merril & Eldridge) అభిప్రాయం ప్రకారము సహకారమనేది సామాజిక పరస్పర చర్య రూపం. ఉమ్మడి లక్ష్య సాధనకు ఇద్దరు లేదా అంతకన్నా ఎక్కువ మంది కలసి మెలసి పని చేసేటటువంటి ప్రక్రియే సహకారం.

ఫెయిర్ చైల్డ్ ప్రకారం సహకార ప్రక్రియలో వ్యక్తులు లేదా సమూహాలు సామూహిక లక్ష్యాలను సాధించడానికి వ్యవస్థీకృతంగా కలసి కట్టుగా పని చేస్తారు.

ఉమ్మడి లక్ష్యాలను అధిగమించడం కొరకు ఉమ్మడిగా కొనసాగించే కార్యకలాపాల రూపమే సహకారం. సమాజంలో అతి ముఖ్యమైనది సహకారం. వ్యక్తులు సమాజంలో పరస్పర సహాయ సహకారాలతో జీవించడం వల్ల ఒంటరిగా చేయలేని పనులు కూడా చేస్తారు. అందువలన సహకారం లేని జీవితమే లేదు. ఈ సహకారం వలన వ్యక్తులు స్పర్థలు లేకుండా అన్యోన్యంగా జీవిస్తారు. సహకారం వలన వ్యక్తులు కలసిమెలసి జీవించడం వల్ల ప్రతి వ్యక్తికి, తనకు తోటి వాళ్ళ అండ ఉంది, భద్రత ఉంది, అనే భావం ఏర్పడి సంఘర్షణ లేకుండా సమాజం ఎక్కువ కాలం మనుగడ కొనసాగిస్తుంది. దీని వల్లనే మానవులు ఉమ్మడి లక్ష్యాలను సాధించుకుంటారు. ఉదాహరణకు ప్రజల సహకారంతో మహాత్మాగాంధి స్వాతంత్ర్యం సంపాదించడం, ఏ కర్మాగారములోనైనా యాజమాన్యం, కార్మికులు పరస్పరం సహకరించుకొంటూ ఉండటం వలననే కంపెని ఆర్థిక పరిస్థితి బాగుండి, ఇరు వర్గాల వారూ మనుగడ సాధించగలరు. అలా కాకుండా సహకారమనేది లేకపోతే కంపెనీ మూతపడి ఇరు వర్గాలకు నష్టం వాటిల్లుతుంది. అందువలన సహకారమనేది కుటుంబాలలో, సంస్థలలో, సమాజాలలో ముఖ్యమైంది. భార్య భర్తలు, పిల్లలు అందరూ సహకరించుకొంటూ ఉంటే కుటుంబం మనగలుగుతుంది.

**సహకారం - రకాలు:** సామాజిక జీవనంలో సహకారం అనేక రకాలుగా ఉంటుంది. వాటిలో కొన్ని ముఖ్యమైన వాటిని ఈ క్రింద వివరించడం జరిగింది.

1. ప్రత్యక్ష సహకారం (Direct Co-operation)
2. పరోక్ష సహకారం (Indirect Co-operation)

3. ప్రాథమిక సహకారం ( Primary Co-operation)
4. గౌణ సహకారం ( Secondary Co-operation)
5. తృతీయక సహకారం (Tertiary Co-operation)

1. **ప్రత్యక్ష సహకారం:** ఈ రకమైన సహకారంలో ఒకే పనిని అందరూ కలసి ఒక్కసారిగా చేసుకుంటారు. ఉదాహరణకు కలసి ఆడడం, కలసి ప్రార్థన చేయటం. ఈ రకమైన సహకారంలో పది మంది చేసే పనిని విడిగా ఒక్కరు కూడా చేయగలరు. అందరు అనే భావనతో చేయడం వలన ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉన్నడి తెలివి తేటలను పెంపొందించుకొని సామాజిక తృప్తిని పొందుతారు.

2. **పరోక్ష సహకారం:** ఉమ్మడి లక్ష్య సాధన కొరకు కొందరు వ్యక్తులు ఎవరికి వారుగా జరుపుకునే కార్యకలాపాలు ఈ కోవలోకి వస్తాయి. ఉదాహరణకు బ్యాంక్, బ్యాంక్‌లో క్యాషియర్, మేనేజర్, క్లర్కులు అందరూ ఉన్నా ఎవరి పనులు వారు చేసుకుంటారు. ఎవరి పనులు వారు చేసుకుంటున్నా ఒకరికొకరు సహకరించుకోవడం వలన ఇక్కడ పరోక్ష సహకారం కనిపిస్తుంది. శ్రమ విభజన పరోక్ష సహకార సూత్రం మీద ఆధారపడి ఉంది. ఆధునిక సమాజంలో పరోక్ష సహకారం ప్రత్యక్ష సహకారం కన్నా ఎక్కువ ప్రాముఖ్యత వహిస్తుంది. దీనికి కారణం సాంకేతిక యుగంలో నైపుణ్యం అవసరం ఎంతైనా ఉంది.

3. **ప్రాథమిక సహకారం:** ప్రాథమిక సహకారాన్ని కుటుంబం వంటి ప్రాథమిక సమూహాలలో చూడగలుగుతారు. వ్యక్తుల సమూహాల శ్రేయస్సు అనేది ఈ ప్రాథమిక సహకారంలో దాగి ఉంటుంది. ప్రాథమిక సహకారం అనేది సహజంగా జరగదు. కుటుంబపరంగా జరుగుతుంది.

4. **గౌణ సహకారం:** గౌణ సమూహాలలో ఈ రకమైన సహకారముంటుంది. ఉదాహరణకు ప్రభుత్వం, పరిశ్రమ, చర్చి, వ్యాపారం మున్నగు సముదాయాలు గౌణ సముదాయాలలోని వ్యక్తులు ముఖ్య పరిచయంలో ఉంటారు. ఇక్కడ సహకారమనేది ఇచ్ఛాపూర్వకంగా ఒక ఒడంబడిక ప్రకారం జరిగేది. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే సహకారం దెబ్బ తింటుంది.

5. **తృతీయక సహకారం:** ఈ రకమైన సహకారం ఒక లక్ష్యసాధన కొరకు చిన్న పెద్ద సమూహాల మధ్య ఉన్న పరస్పర చర్యలలో కన్పిస్తుంది. యుద్ధంలో చైనాను ఓడించడం కొరకు రష్యా అమెరికాతో కలవడం లేదా ప్రతి పక్షాల పై ఎన్నికలలో గెలుపొందడం కొరకు అధికారంలో ఉన్న మరొక మైనార్టీ పార్టీతో చేతులు కలపడం వంటివి. ఈ రకమైన సహకారంలోకి వస్తాయి. ఈ సహకారంలో ఇరు వర్గాల ఉద్దేశ్యం అవకాశ పూర్వకంగా ఉంటుంది.

**సర్దుబాటు (Accommodation):** సంఘర్షణలను పరిష్కరించుకోవడానికి సర్దుబాటు ఉండాలి. సాధారణంగా సర్దుబాటు అనే పదాన్ని మనం నూతన పరిస్థితులకు అలవాటు పడటం అనే చోట ఉపయోగిస్తాం. పోటీ సంఘర్షణల వలన వ్యక్తులు కష్టనష్టాలకు గురై మనశ్శాంతిని, భద్రతను కోల్పోతారు. దీని వలన వారు సంఘర్షణకు ఇష్టపడక పూర్తిగాను సహకరించలేక సర్దుబాటు చేసుకుంటారు. కాబట్టి సర్దుబాటు సంఘర్షణకు, సహకారానికి మధ్యరకం. సర్దుబాటు అనగా వ్యక్తులు సంఘర్షణకు, పూర్తి సహకారానికి ఇష్టపడక తాత్కాలికంగా చేసుకొనే ఏర్పాటు. సర్దుబాటు అనేది సాంఘిక ప్రక్రియ. ఒక వ్యక్తి సాంఘికంగా.లభించే ప్రవర్తనా సరళులు కావాలనుకోవడం ద్వారా ప్రవర్తనలో కొత్త మార్గాలను అవలంభించడం ద్వారా చేసుకునే దిద్దుబాటును "సర్దుబాటు" అంటారు. సర్దుబాటు అనేది సాంఘిక పరిసరాలలో సరి పుచ్చుకోవడం ద్వారా సాధించబడుతుంది.

**సర్దుబాటు - నిర్వచనం:** బాల్డ్‌విన్ ప్రకారం "వ్యక్తుల ప్రవర్తనలలో పొందిన మార్పులు వారి వారి పరిసరాలకు సరిపుచ్చుకు పోయే వీలు కల్పిస్తాయి."

మెకైవర్ సిద్ధాంతం ప్రకారం "ఏ ప్రక్రియలోనైతే మనిషి తన పరిసరాలలో ఒక విధమైన సమతౌళనము చెందుతాడో, ఆ ప్రక్రియతో సర్దుబాటు ప్రత్యేక సంబంధం కలిగి ఉంటుంది."

ఆగ్‌బర్న్ మరియు నిమ్‌కాఫ్ "వివాదపూరిత వ్యక్తులు లేదా సమూహాల మధ్య సర్దుబాటును వివరించడానికి సమాజ శాస్త్రవేత్తలు ఈ సర్దుబాటు పదాన్ని ఉపయోగిస్తారు".

**సర్దుబాటు - లక్షణాలు:**

1. **సంఘర్షణ సహజ ఫలితం:** సంఘర్షణలో పాల్గొనే వ్యక్తులు లేదా సమూహాలు సంఘర్షణను నిరంతరం కొనసాగించలేకపోవచ్చు. ఇరుపక్షాల వారూ ఒక ఒప్పందానికి వచ్చి సర్దుబాటు చేసుకుంటారు. అటువంటి సర్దుబాటు తాత్కాలికం గాను లేదా శాశ్వతం గాను ఉండవచ్చు. సంఘర్షణ లేనిదే సర్దుబాటు ఉండదు.

2. **చేతనమైన లేదా అచేతనమైన చర్య:** సమాజంలో వ్యక్తి జన్మించినప్పటి నుండి మరణించేంత వరకు సామాజిక పరిసరాలతో సర్దుబాటు చేసుకుంటాడు. ఇది ఎక్కువగా అచేతనంగా జరుగుతూ ఉంటుంది. కొత్తగా జన్మించిన వ్యక్తులు కుటుంబం, కులం లేదా జాతి, పొరుగు వారు, ఆట సమూహం, పాఠశాల, చర్చి, పని చేయు స్థలం మొదలగు మొత్తం ఎన్విరాన్‌మెంట్లతో తనను తాను సర్దుబాటు చేసుకుంటాడు. సంఘర్షణకు లోనైనటువంటి వ్యక్తులు లేదా సమూహాలు ఉమ్మడిగా కావాలని సంఘర్షణను విడవడి కలసి కట్టుగా పని చేయాలని కోరుకున్నప్పుడు దానిని శీతలమైన చర్యగా చెప్పవచ్చును. ఉదాహరణకు యుద్ధానికి దిగిన రెండు దేశాలు ఒక ఒప్పందానికి రావడం.

3. **విశ్వవ్యాపితం:** సర్దుబాటు చర్య విశ్వవ్యాపితమైనది. సమాజంలో సంఘర్షణ తప్పని సరిగా జరుగుతూ ఉంటుంది. సంఘర్షణ మరియు సర్దుబాటు లేకుండా ఏ సమాజమూ కొనసాగలేదు. కాబట్టి అన్ని సమాజాలలోను సర్దుబాటు ఉంటుంది.

4. **నిరంతరమైనది:** సర్దుబాటు ప్రక్రియ ఒక వ్యక్తి జీవితంలో ఒక ప్రత్యేక దశకు సంబంధించినది కాదు అని చెప్పవచ్చును. ఒక సామాజిక సందర్భానికి కూడా పరిమితమై ఉండదు. ఒక వ్యక్తి యొక్క జీవిత కాలంలో అన్ని సందర్భాలలోను వ్యక్తి సర్దుబాటు చేసుకుంటుంటాడు.

5. **వైరుధ్యం:** సర్దుబాటు ప్రభావం అనేది పరిస్థితులను బట్టి మారుతూ ఉంటుంది. తొలి దశలో వివాదాస్పదమైన వ్యక్తులు లేదా సమూహాల మధ్య సంఘర్షణను తగ్గించటానికి దోహదం చేయవచ్చు. కొన్ని సమయాలలో సర్దుబాటును సంఘర్షణ పూర్తిగా వాయిదా వేయటానికి దోహదం చేయవచ్చును. అదే విధంగా ప్రాబల్య సమూహాలను లేదా వ్యక్తులను బలహీన వ్యక్తులు లేదా సమూహాల మీద ఆధిపత్యం సాధించే విధంగా కూడా దోహదం చేయవచ్చును.

**సర్దుబాటు - రూపాలు:** సర్దుబాటు అనేక రూపాలలో లేదా అనేక పద్ధతులలో ఉంటుంది. సర్దుబాటు లేదా సంఘర్షణల పరిష్కారాన్ని ఎన్నో ఇతర మార్గాల ద్వారా తీసుకురావచ్చు. ఈ మార్గాలననుసరించి సర్దుబాటు అనేక రూపాలలో ఉంటుంది. వాటిలో ముఖ్యమైనవి:

1. **నిర్భంధం ఫలితంగా లేదా ఒకరి ఓటమిని అంగీకరించడం ద్వారా ఏర్పడే సర్దుబాటు** (Yielding to Coercion or Admitting One's Defeat): ఈ రకమైన సర్దుబాటులో బలాన్ని చూపి బెదిరించడం ద్వారా గాని, బలాన్ని ఉపయోగించడం ద్వారా గాని బలవంతులు బలహీనులను ఒత్తిడి చేసి సర్దుబాటు చేసుకోవటం, సంఘర్షణలోబడిన బలహీనులతో తమకు నచ్చిన విధంగా సర్దుబాటు చేసుకోవటం ఉంటుంది.

2. **రాజీపడటం** (Compromise): ప్రత్యర్థులిరువురు సమ ఉజ్జీలుగా ఉన్నప్పుడు ఎవరిదీ పై చేయి కానప్పుడు రాజీ ద్వారా సర్దుబాటు చేసుకుంటారు.

3. మధ్యవర్తిత్వం, సమాధానపరచటం, తీర్పుయివ్వటం (Mediation, Conciliation, Arbitration): ఇరు పక్షాల కక్షిదార్లను ఒక చోటకు చేర్చి వారు ఒక సరియైన అవగాహన వచ్చేలా ఒప్పించడాన్ని మధ్యవర్తిత్వం అంటారు. మధ్యవర్తులు చూపించిన ప్రాతిపదికలు

గాని, సలహాలు గాని ఇరుపక్షాల కక్షిదార్లను బద్ధులను చేయవు. ఆర్బిట్రేషన్‌లో కక్షిదార్లు ఇరువురు మధ్యవర్తి యిచ్చిన నిర్ణయానికి బద్ధులవుతారు. ఆర్బిట్రేషన్‌లో మధ్యవర్తి తీర్పు అమలు జరుగుతుంది. కన్‌సీలియేషన్‌లో కక్షిదారులిరువురిని సమాధానపరచి, స్నేహం నెలకొనేలా చేయడం జరుగుతుంది.

**4. సహనం (Tolerance):** సహనం అనేది సర్దుబాటు యొక్క రూపము. సహనం బేధాభిప్రాయాలను సరిదిద్ద లేకపోయినా సంఘర్షణలు పెరగకుండా నివారిస్తుంది.

**5. మార్పు (Conversion):** మతపరవిషయాలలో మత మార్పిడి అనే దానిని తీసుకువస్తారు. ఇది రాజకీయ, ఆర్థిక, ఇతర రంగాలలో కూడా సంభవించవచ్చు. ఒకరి నమ్మకాలు, భక్తి త్రోసిరాజని ఇంకొకరివి అవలంబించడం మత మార్పిడిలో జరుగుతుంది.

**6. హేతుబద్ధత (Rationalisation):** హేతుబద్ధత అంటే హేతుబద్ధం కాని దానిని హేతుబద్ధం చేయడం. తనలోని నిజమైన క్షమాపణలు, వివరణలు కోరడాన్ని హేతుబద్ధీకరణ అంటారు. తన సామర్థ్యరాహిత్యాన్ని అంగీకరించకుండా, ఇంకొకరి స్వభావాన్ని వేలెత్తి చూపుతూ ఇంకొకరి ఓటమిని తమ మధ్య ఉన్న విభేదంగా చూపుతూ, ఇంకొకరి స్వభావాన్ని నిర్ణయించడం హేతుబద్ధీకరణలో ఉంటుంది.

**7. ఆధిక్యం - ఆధీనత (Super Ordination and Subordination):** ఆధిక్యతా ఆధీనతలు క్రమానుసారం స్థాపనం గుర్తింపులను పొందటం అనేది సర్వ సాధారణమైన సర్దుబాటు. ఏ సమాజం యొక్క వ్యవస్థీకరణమైనా తప్పని సరిగా ఈ తరహా సర్దుబాటు ఫలితమే అవుతుంది. ఈ విధమైన సర్దుబాటులో ఒక వర్గానికి అన్ని రంగాలలో ప్రాబల్యం ఉన్నప్పుడు ప్రాబల్యం లేని వర్గాలు వారి యెడల విధేయతతో నడుచుకుంటాయి. అలా కాని యెడల ఇరు పక్షాలకు సంఘర్షణ ఏర్పడుతుంది. ఉదాహరణకు కుటుంబంలో తల్లిదండ్రులు, పిల్లల మధ్య ప్రాబల్యం విధేయతలు కూడుకొని ఉంటాయి.

**8. విలీనీకరణం (Assimilation):** రెండు లేదా అంతకు మించి సమూహాలు, సాధారణంగా సంస్కృతీ సమూహాలు ఒకే ప్రాంతంలో నివసిస్తూ దీర్ఘకాల పరస్పర చర్యల వల్ల తమ విభిన్న సంస్కృతుల బేద భావాలను మరిచి ఒకే సంస్కృతీ సమూహంగా రూపొందుతుంటే ఆ ప్రక్రియను విలీనీకరణం అంటారు. రెండు విభిన్న సంస్కృతీ సమూహాలు ఒక్క చోట నివసిస్తూ ఉన్నప్పటికీ సాధారణంగా తమ సంస్కృతిని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తాయి. కాని దీర్ఘకాల సహజీవనం వల్ల పరస్పర చర్యలు, సాంఘిక బంధాల వల్ల ఎదుటి సంస్కృతిలోని సాంస్కృతిక లక్షణాలను గౌరవించి, స్వీకరించి చివరకు రెండు సంస్కృతీ సమూహాలు అన్న బేధం లేకుండా ఒక సంస్కృతీ సమూహంగా రూపొందుతారు. విలీనీకరణ వల్ల ఏర్పడిన ఈ ఒక్క సాంస్కృతిక సమూహానికి రెండు విభిన్న సంస్కృతులు జీవంపోశాయి. ఈ సాంఘిక ప్రక్రియలో రెండు సాంస్కృతిక సమూహాలను విడదీస్తున్న కొన్ని సాంస్కృతిక అంశాలు క్రమంగా అంతరిస్తాయి.

**విలీనీకరణం - నిర్వచనం:** ఏదైన నూతన సమూహంలో జీవించడానికి వెళ్ళిన వ్యక్తులు, సమూహాలు ఆ నూతన సమూహం సంస్కృతిని, వైఖరిని, విలువలను, ఆలోచనా ప్రవర్తనా సరళులను అంటే జీవన విధానాలను అవలంబించడం ద్వారా సంస్కృతిని రూపొందించుకోవడమే "విలీనీకరణం".

విలీనీకరణ నిర్వచనాలను కొన్నింటిని ఈ కింద ఇవ్వడం జరిగింది. అవి:

ఇ.ఎస్. బోగార్డస్ (E.S. Bogardus) నిర్వచనం ప్రకారం "విలీనీకరణమనే ప్రక్రియలో అనేక మంది వ్యక్తుల వైఖరి ఒక్కటిగా ఉండి, ఐక్య సమూహంగా ఏర్పడుతుంది."

యూన్గ్ మరియు మాక్ "రెండు విభిన్న సంస్కృతుల వారిని ఒక సంస్కృతిలోనికి తీసుకొచ్చే ప్రక్రియనే విలీనీకరణం" అని పేర్కొన్నారు.

ఆగ్‌బర్న్ మరియు నిమ్‌కాఫ్ ప్రకారం విలీనీకరణ ప్రక్రియ ద్వారా సారూప్యత లేని వ్యక్తులు లేదా సమూహాలు సారూప్యత కలిగిన వ్యక్తులు లేదా సమూహాలుగా గుర్తింపబడతారు.

**విలీనీకరణం - లక్షణాలు:**

1. **విలీనీకరణం ఒక రంగానికి పరిమితం కాదు:** విలీనీకరణం ఒక రంగానికి పరిమితం కాకుండా అన్ని రంగాలకు వర్తిస్తుంది. ఈ ప్రక్రియ ద్వారా విభిన్న సంస్కృతుల వారు ఒక సంస్కృతి పరిధిలోకి రావడం జరుగుతుంది. ఉదాహరణకు చిన్న పిల్లలు వయోజన సమాజంలోనికి విలీనీకరణం చెందడం, రెండు విభిన్న కుటుంబ అంతస్తుల నుండి వచ్చిన భార్యా భర్తలు ఒక తరహా కుటుంబానికి విలీనీకరణం చెందటం, మత మార్పిడులు మొదలగు వాటిని విలీనీకరణ ప్రక్రియలోని భాగంగా చెప్పవచ్చును.

2. **నిదానమైన మరియు కాలక్రమేణా జరిగెడి ప్రక్రియ** (Slow and Gradual Process): విలీనీకరణం హఠాత్తుగా జరగదు. ఇది కొంత కాల వ్యవధితో కూడుకొని వుంటుంది. ఇది రెండు సమూహాల మధ్య నిరంతరమైన ప్రత్యక్ష సంపర్కం వున్నప్పుడే జరుగుతుంది. విలీనీకరణ ప్రక్రియ వేగం విభిన్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సంపర్కం లేనపుడు మందకొడిగా జరుగుతుంది.

3. **అచేతన ప్రక్రియ** (Unconscious Process): విలీనీకరణ ప్రక్రియ అచేతనంగానే జరుగుతుంది. అచేతనంగానే ఎక్కువ మంది వ్యక్తులు లేదా సమూహాల వారు తమ సొంత సాంస్కృతిక వారసత్వాన్ని విడనాడి కొత్త దానిని స్వీకరించటం జరుగుతుంది.

4. **ద్విముఖ ప్రక్రియ** (Two Way Process): విలీనీకరణ ప్రక్రియ ఇచ్చిపుచ్చుకొనే ధోరణిని కలిగి యుంటుంది. విలీనీకరణను సాంస్కృతీకరణ యొక్క మలి దశగా చెప్పుకోవచ్చును. ప్రతి సాంస్కృతిక సమూహం వేరొక సమూహం నుంచి అంతో, ఇంతో సాంస్కృతిక లక్షణాలను స్వీకరిస్తుంది. సంపర్కంలోనికి వచ్చిన ఇతర సాంస్కృతిక సమూహం నుంచి కొన్ని సాంస్కృతిక లక్షణాలను స్వీకరించి తదనుగుణంగా తన సంస్కృతిని వేరొక సమూహం మార్చుకొంటూ ఉంటే సంస్కృతీకరణ జరిగిందని చెప్పవచ్చు. సంపర్కం ఇరు సాంస్కృతిక సమూహాలను ప్రభావితులను చేసినా, సాధారణంగా సాంస్కృతికంగా బలంగా ఉన్న సమూహాల నుంచి, సాంస్కృతికంగా బలహీనంగా ఉన్న సమూహం సంస్కృతీకరణం చెందింది. సాధారణంగా సాంస్కృతికమైన లక్షణాలను ఒక సమూహం మరొక సమూహం నుంచి త్వరగా స్వీకరిస్తుంది. మత సంబంధ, తత్వ సంబంధ భావాలు, బంధుత్వ వ్యవస్థలు వంటివి ఎదుటి వారి నుంచి తక్కువగా స్వీకరించడం జరుగుతుంటుంది. సంస్కృతీకరణం జరుగుతున్నప్పుడు సంస్కృతి స్వీకరిస్తున్న సమూహం లేదా వ్యక్తి అలవాట్లు, లక్షణాలు, అవసరాలు చెప్పుకోదగ్గ పాత్ర వహిస్తాయి.

## 13.8 సారాంశము:

మానవుడు సంఘజీవి. సమాజంలోని మానవ సంబంధాలు పరస్పర చర్యల వలన ఏర్పడతాయి. పరస్పర చర్యల నిర్దిష్ట రూపాలే సాంఘిక ప్రక్రియలు. సాంఘిక ప్రక్రియలు రెండు రకాలుగా ఉంటాయి. 1. మానవులను కలిపే సంయోజక ప్రక్రియలు. 2. విడదీసే వియోజక ప్రక్రియలు. సంయోజక ప్రక్రియలు సహకారం, సర్దుబాటు, విలీనీకరణం, సంస్కృతీకరణం, సమగ్రత, సాంఘిక ప్రక్రియలో సహకారం నిరంతరం కొనసాగుతూ ఉండే ప్రక్రియ. స్వార్థం లేకుండా కలసి మెలసి పని చేస్తూ అన్యోన్యంగా జీవించడాన్ని సహకారమంటారు. సహకారం వల్లనే మానవుడు సమాజంలో బ్రతకగల్గుతున్నాడు. మానవ మనుగడకు, సమాజ మనుగడకు సహకారం తప్పనిసరి. సామాజిక జీవనంలో అతి ముఖ్యమైన సహకారం ప్రత్యక్ష, పరోక్ష, ప్రాథమిక, గౌణ, తృతీయక సహకార రూపాలలో ఉంటుంది. సహకారం విశ్వజనీనమైనది. ఇది మానవుడు పుట్టిన దగ్గర నుంచి గిట్టే వరకు కొనసాగే ప్రక్రియ. ఆధునిక సమాజాలలో సహకారాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సమాజంలో సంఘర్షణలు పరిష్కరించుకోవడానికి సర్దుబాటు తాత్కాలికంగా చేసుకునే ఒడంబడిక కావడం వలన దీనిలో వ్యక్తులు పూర్తిగా తమ విరోధాలు మరిచిపోలేరు. సర్దుబాటు నిర్బంధ ఫలితంగా గానీ, రాజీ ద్వారా గాని, మధ్యవర్తిత్వం ద్వారా గాని చేసుకోవచ్చు. సర్దుబాటు ఫలితమే సంఘం కాబట్టి సమాజం సుస్థిరంగా ఉండాలంటే సర్దుబాటు ఉండాలి. విలీనీకరణమనగా ఏదైనా ఒక సమూహంలో జీవించడానికి వెళ్ళిన వ్యక్తులు ఆ సమూహ జీవన విధానాలు అవలంబించి వాటిని రూపొందించుకోవడమే విలీనీకరణం. విలీనీకరణం ఏ ఒక్క రంగానికి పరిమితం కాదు. ఇది

నెమ్మదిగా జరిగే ప్రక్రియ. విలీనీకరణం తమ సంస్కృతి ప్రాబల్యాన్ని నిరోధించడం, కొత్త విధానాలు రూపొందించుకోవడం ద్వారా జరుగుతుంది. విలీనీకరణానికి పర సంస్కృతీకరణానికి దగ్గర సంబంధం ఉంది. పర సంస్కృతీకరణం విలీనీకరణం మొదటి దశ. పర సంస్కృతీకరణం విభిన్న సంస్కృతుల తేడాలు తొలగించి సంస్కృతి అభివృద్ధిపరచి సామాజిక వికాసానికి తోడ్పడుతుంది. సామాజిక సంబంధాల ఏకీకరణ సామాజిక సమగ్రత. సామాజిక సమగ్రత సమాజంలోని వ్యక్తుల ఉద్దేశాలు, లక్ష్యాలను సమన్వయం చేస్తుంది. సామాజిక సంబంధాలను వ్యవస్థీకరించే ప్రక్రియను సామాజిక సమగ్రత అంటారు. బహుకుల, బహు భాషా సమాజాలలో సామాజిక సమగ్రత కష్టమే కాని అసాధ్యం కాదు. ఈ ప్రక్రియ కూడా మానవుల మధ్య సంబంధాలు సక్రమంగా ఉండేలా చేసి సామాజికాభివృద్ధికి తోడ్పడుతుంది.

**విలీనీకరణకు దోహదం చేసే కారకాలు:**

**1. సహనం:** రెండు విభిన్న సంస్కృతుల వ్యక్తులు లేదా సమూహాల మధ్య సహనం ఉన్నప్పుడు మాత్రమే విలీనీకరణకు అవకాశం ఉంటుంది. సహనం వ్యక్తులను సమైక్యంగా ఉండటానికి వారి మధ్య సంబంధాలు మెరుగుపడడానికి దోహదం చేస్తుంది. ప్రాబల్యం కలిగిన వ్యక్తులు లేదా సమూహాలు సంయమనం మరియు సహనం పాటించినప్పుడు వలస సమూహాలకు లేదా మైనార్టీ సమూహాలకు మొత్తం సముదాయ జీవనంలో పాల్గొనేందుకు అవకాశం కలుగుతుంది.

**2. పరస్పర సామాజిక సంబంధాలు:** విలీనీకరణను సామాజిక సంబంధాల అంతిమ దశగా చెప్పవచ్చును. విలీనీకరణ వేగము సామాజిక సంపర్కం మీద ఆధారపడి ఉంటుంది. ప్రాథమిక సమూహాలైన కుటుంబం మరియు స్నేహితుల సమూహాల మధ్య సహజంగా విలీనీకరణం వేగవంతంగా జరుగుతుంది. అదే విధముగా గౌణ సంపర్కము, అవైయక్తిక సంబంధాలు, పరోక్ష సంబంధాలు ఉన్న చోట విలీనీకరణం నెమ్మదిగా జరుగుతుంది.

**3. సమలీనీకరణం (amalgamation):** సమలీనీకరణమనేది రెండు మూల జాతుల సమలీనీకరణం. ఇది జైవిక ప్రక్రియ. ఈ సమలీనీకరణ ప్రక్రియ ఫలితాలు సమ మిశ్రమం. దీనికి, విలీనీకరణానికి వ్యత్యాసముంటుంది. సమలీనీకరణం ద్వారా రక్త సంబంధాలు సృష్టించబడతాయి. కాబట్టి సమలీనీకరణచే విలీనీకరణం ప్రోత్సహించబడుతుంది. నీటి కన్నా రక్తం చిక్కనైనది కావడం వలన ఈ సంబంధాలు ఎక్కువ బలీయంగా, సన్నిహితంగా ఉండి, ఒకరికొకరు పరస్పర అవగాహన చేసుకోవడంలో ప్రభావితం చేస్తాయి. ఈ సమలీనీకరణ సంబంధాలు విలీనీకరణాన్ని త్వరితగతిన జరిగేలా చేస్తాయి.

**4. సాంస్కృతిక సారూప్యత:** వివిధ సాంస్కృతిక సమూహాల మధ్య సారూప్యత ఉన్నట్లయితే అది త్వరితగతిన విలీనీకరణానికి దారి తీస్తుంది. ఉదాహరణకు అమెరికాలోని ఇంగ్లీషు మాట్లాడే ప్రొటెస్టెంట్స్ ఇంగ్లీషు మాట్లాడని క్రిస్టియనేతరుల కన్నా త్వరగా విలీనీకరణ చెందుట.

## 13.9 ముఖ్య పదాలు:

**సామాజిక పరస్పర చర్య** : ఉద్దీపన - ప్రతి స్పందనల ద్వారా వ్యక్తులు ఒకరికొకరు చేసుకునే పరస్పర ప్రభావం.

**సామాజిక ప్రక్రియ** : వ్యక్తులు లేదా సమూహాల మధ్య వివిధ రూపాలలో జరిగే పరస్పర చర్య.

**సహకారం** : ఇద్దరు లేక ఎక్కువ మంది వ్యక్తులు తాము సమిష్టిగా విలువనిచ్చే పనిని లేక లక్ష్యాన్ని చేరుకోవడానికి పరస్పరం అవిచ్ఛిన్నంగా ఉమ్మడిగా చేసే కృషి సహకారం.

**విలీనీకరణం** : రెండు అంతకుమించిన సంస్కృతులు సమ్మిళితమయ్యే ప్రక్రియను విలీనీకరణం అంటారు. రెండు విభిన్న సంస్కృతులు సంపర్కంలో ఉన్నప్పుడు మిశ్రమం చెంది, చివరికి కొత్త సంస్కృతిగా అవతరించడాన్ని కూడా విలీనీకరణం అంటారు.

## 13.10 ప్రశ్నలు:

1. సామాజిక పరస్పర చర్య అనగానేమి?
2. సామాజిక ప్రక్రియను నిర్వచించి, సంయోజక సామాజిక ప్రక్రియల గురించి చర్చించుము.
3. సహకారము - భావన అర్థాన్ని మరియు వివిధ రకాలను తెలియజేయుము.
4. విలీనీకరణమునకు దోహదము చేసే అంశములను వర్ణింపుము.
5. సర్దుబాటు యొక్క వివిధ రూపాలను వివరింపుము.

## 13.11 చదువదగిన గ్రంథములు:


1. Sociology - Neil J. Smelser
2. What is Sociology? - Alex Inkeles
3. Sociology - A Systematic Introduction - Harry. M. Johnson
4. Systematic Sociology - Text and Readings - Kimball Young and Raymond W. Mack
5. Cultural Sociology - John Lewis Gillin and John Philip Gillin
6. Sociology - P.B. Horton and C.L. Hunt
7. Sociology - An Introduction to the Science of Society - Samuel Koening
8. Fundamentals of Sociology - Pascual Gisbert

**Unit - IV** **Social Interaction / Social Process**

**పాఠం - 14**

# వియోజక సామాజిక ప్రక్రియ

## (Disassociative Social Process)

**విషయసూచిక**


14.0 లక్ష్యాలు
14.1 పరిచయము
14.2 వియోజక ప్రక్రియలు
14.3 పోటీ - నిర్వచనం
14.4 పోటీ, స్వభావం, లక్షణాలు
14.5 పోటీ - రూపాలు
14.6 సంఘర్షణ - నిర్వచనం
14.7 సంఘర్షణ, స్వభావం, లక్షణాలు
14.8 సంఘర్షణ - రూపాలు
14.9 సంఘర్షణ - ఫలితాలు
14.10 సారాంశము
14.11 ముఖ్య పదాలు
14.12 ప్రశ్నలు
14.13 చదువదగిన గ్రంథములు


### 14.0 లక్ష్యాలు:

* పోటీ మరియు సంఘర్షణ స్వభావము మరియు లక్షణాల గురించి చర్చించుట
* పోటీ మరియు సంఘర్షణ రకాలు లేదా వివిధ రూపాలను గురించి చర్చించుట
* పోటీ యొక్క సామాజిక ప్రకార్యాల గురించి చర్చించుట
* సంఘర్షణ వలన కలిగే ఫలితాలను గురించి చర్చించుట ఈ పాఠం ముఖ్య ఉద్దేశ్యం

### 14.1 పరిచయము:

వియోజక సామాజిక ప్రక్రియలైన పోటీ మరియు సంఘర్షణలు కూడా స్వభావరీత్యా విశ్వజనీనతను కలిగి వుంటాయి. సహకారం ఎంత విస్తారమైందో పోటీ కూడా సమాజంలో అంతే విస్తారమైంది. పోటీలో హింసకు చోటుండదు. అంతేకాక పోటీలో ఉన్న అందరికి వారు పోటీలో ఉన్నట్లు తెలియకపోవచ్చు. అది నిరంతరమైంది, విశ్వజనీనమైంది. పరిమిత వనరులు ఎక్కువ మంది ఆశిస్తున్నప్పుడు పోటీ తప్పక వుండి, అర్హులైన వారు ఆ వనరులు పొందే విధంగా చేస్తుంది. అర్హత వివిధ సమాజాలలో విభిన్న ప్రమాణాలను అనుసరించి ఉంటుంది. పోటీ పంపిణీ వ్యవస్థను క్రమబద్ధం చేసి సాంఘిక, ఆర్థిక క్రమ శ్రేణులను నిర్ణయించటంలో తోడ్పడుతుంది. నవీన కాలంలోని సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థాపనలోని శ్రమ విభజన శ్రేణులను కూడా పోటీ నిర్ణయిస్తుంది. వ్యక్తుల మధ్య పోటీ ఎప్పుడు

ఉంటుంది. ఎప్పుడు సహకారం ఉంటుందని పరిశీలిస్తే ఈ క్రింది పరిస్థితులు పోటీ లేదా సహకారానికి పురికొల్పుతున్నాయని తెలుస్తుంది.

## 14.2 వియోజక సామాజిక ప్రక్రియలు (Disassociative social Processes):

వియోజక సామాజిక చర్యలను పోటీ మరియు సంఘర్షణ అను రెండు రకాలుగా విభజించవచ్చును. ఇప్పుడు పోటీ మరియు సంఘర్షణల స్వభావాలను, లక్షణాలను మరియు రకాలను గురించి పరిశీలిద్దాం.

**పోటీ (Competition):** పోటీ అనేది వియోజక సామాజిక చర్యలలో ప్రధానమైనది. పోటీని విశ్వజనీన పోరాటం యొక్క సహజ ఫలితంగా చెప్పవచ్చును. ఇది వ్యక్తులు తమ యొక్క అన్ని కోర్కెలు తీర్చుకోలేరు అన్న వాస్తవం పై ఆధారపడి ఉంటుంది. వ్యక్తులు కోరుకునేటటువంటి వస్తువుల కొరత ఏర్పడినప్పుడు సాధారణంగా పోటీ ఏర్పడుతుంది.

## 14.3 పోటీ - నిర్వచనం:

బీసాంజ్ (Biesanz) మాటలలో చెప్పాలంటే "పరిమితమైనటు వంటి అందరూ పంచుకొనుటకు వీలుపడనటు వంటి ఒకే ఒక లక్ష్యాన్ని సాధించడంలో ఇద్దరు లేదా అంతకు మించిన వ్యక్తులు ఉద్యమించడాన్ని పోటీ అంటారు."

హోర్టన్ మరియు హంట్ ప్రకారం " కొరతగా ఉన్నటు వంటి వస్తువులు, అంతస్తు, శక్తి, ప్రేమ మొదలగు వాటిని సాధించేందుకు వ్యక్తులలో జరిగే పోరాట పటిమే పోటీ."

సదర్ లాండ్ (Sutherland), ఉడ్‌వర్డ్ (Wood Ward), మాక్స్ వెల్ (Max Well) సిద్ధాంతం ప్రకారం " వ్యక్తుల సమూహాల మధ్య వస్తువుల కొరత ఏర్పడిన అవి అందరికీ అందుబాటులో లేక వారి తృప్తి మీరా వాటిని పొందలేనప్పుడు తరతమ బేధం లేకుండా, అచేతనంగా నిరంతరం సాగే పోరాటమే ఈ పోటీ."

## 14.4 పోటీ - స్వభావం మరియు లక్షణాలు:

1. **కొరత:** సమాజంలో వ్యక్తులు కోరుకునేటటు వంటి వస్తువులు మరియు సేవలు కొరతగా ఉన్నప్పుడు పోటీ తలెత్తుతుంది. వాస్తవానికి కొరత సూత్రం మీద ఆధారపడి ఆర్థిక శాస్త్రం రూపొందిందని చెప్పవచ్చును. దీని ప్రకారం మానవుల కోర్కెలు అపరిమితంగా ఉంటే వాటిని తీర్చుకునే సాధనాలు పరిమితంగా ఉన్నాయని తద్వారా పోటీ తలెత్తుతుందని చెప్పవచ్చును.

2. **విస్తారమైనది:** సమాజంలో పోటీ విస్తారంగా ఉంటుంది. అన్ని పరిస్థితుల్లోను మరియు అన్ని సమయాల్లోను పోటీ తలెత్తుతుంది. పోటీ కేవలం ఆహారం, నివాసం మరియు కనీస అవసరాల కోసమే కాకుండా విలాసాలు, అధికారం, పేరు, ప్రతిష్టలు మొదలగు వాటి కోసం కూడా తలెత్తుతుంది.

3. **నిరంతరమైనది:** పోటీ నిరంతరమైనది. ఇది సమాజంలో అన్ని సామాజిక పరస్పర చర్యలలోను, ముఖ్యంగా అంతస్తు కోసం పోటీ పడే వాళ్ళలోను, సంపద మరియు పేరు, ప్రతిష్టల కోసం అన్ని సమాజాలలోను పోటీ ఏర్పడుతుంది.

4. **విశ్వజనీనమైనది:** ప్రతి సంఘం లోను, ప్రతి యుగం లోను, ప్రతి సమూహం లోను ఈ పోటీ అనేది కన్పిస్తుంది. ప్రజలు ఏదైనా వస్తువును కోరుకుంటే దాని సరఫరాలో కొరత ఏర్పడినప్పుడు ఆ వస్తువును పొందడానికి ఈ పోటీ ఏర్పడుతుంది. ఉదాహరణకు వ్యాపారస్థులు కొనుగోలుదార్ల కోసం పోటీ, న్యాయవాదులు క్లైంట్స్ కోసం పోటీ, డాక్టర్లు రోగుల కోసం, విధ్యార్థులు ర్యాంకుల కోసం, ఆటగాళ్ళు పతకాల కోసం పోటీపడుట.

5. **గమనశీలత:** పోటీ సామాజిక మార్పు కోసం ఉద్దేశించబడుతుంది. ఇది వ్యక్తుల యొక్క ఉత్సాహ స్థాయిని కూడా పెంపొందిస్తుంది.

ఉదాహరణకు ఒక కాలేజీలో క్రికెట్ టీముకి ఎంపిక అవడానికి ప్రయత్నించే విద్యార్థి ఎంపిక అయిన తర్వాత విశ్వ విద్యాలయంలోని క్రికెట్ టీముకి ఎంపిక అవడానికి ప్రయత్నించుట.

**5. వ్యక్తి ప్రమేయం లేని పోరాటం:** పార్క్, బర్గెస్ (Park & Burgess) లు పోటీని సామాజిక ఒడంబడిక లేని పరస్పర చర్యగా భావించారు. మరొక రకంగా చెప్పాలంటే తరతమ బేధాలు లేని వ్యక్తుల మధ్య సాగే పోరాటమే ఈ పోటీ. సహజంగా పోటీ అనేది తెలియకుండా కూడ జరుగుతుంది. తెలిసి ఇద్దరు వ్యక్తులు తలపడినప్పుడు వ్యక్తిగతం కాకుండా సమూహ సభ్యులుగా సామాజిక సాంస్కృతిక వ్యవస్థలలో గాని, తెగలు, జాతులలో గాని, రాజకీయ పార్టీ సభ్యులుగా గాని పాలు పంచుకొనే పోటీని వ్యక్తి ప్రమేయంలేని పోటీ (Impersonal Competiton) అంటారు.

**6. ప్రమాణం చేత నియంత్రించబడుట:** నీతి ప్రమాణాలు లేదా శాసన పూరకమైన సూత్రాలు పోటీని నిర్ణయిస్తాయి. పోటీదారుల అక్రమమైన మార్గాల ద్వారా కాకుండా సక్రమమైన మార్గాలను పాటించవలసి ఉంటుంది.

## 14.5 పోటీ - రూపాలు:

**1. సామాజికపరమైన పోటీ:** ప్రతి వారు సంఘంలో తమ అంతస్థును పెంచుకునే ప్రయత్నంలో పోటీపడతారు. ఈ పోటీకి కారణం ఎదుటి వారి కంటే తాము గొప్ప అనిపించుకోవాలనే భావన. ఉదాహరణకు ఈ భావన కొరకు కొంత మంది దాన ధర్మాలు చేస్తూ ఇతరులకు తమ గొప్పతనాన్ని వివరిస్తూ గౌరవాన్ని పొందుతారు.

**2. ఆర్థికపరమైన పోటీ:** ఆర్థిక పోటీ అనేది ఉత్పత్తి, పంపిణీ, వినిమయం మొదలైన వాటిలో జరుగుతుంది. మానవుడు తాను సుఖంగా బ్రతకడానికి తన ఆర్థిక స్థోమతను మెరుగుపరుచుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఆర్థిక స్థోమత పెరగాలంటే ఎక్కువ ధనం సంపాదించాలి. ఈ ధనార్జన కొరకు, ఉన్నత ఉద్యోగాల కొరకు పోటీ పడవలసి వస్తుంది. ఈ పోటీ అనేది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కూడా జరుగుతుంది.

**3. రాజకీయపరమైన పోటీ:** ప్రతి దేశంలోను విభిన్న రాజకీయ పార్టీలు ఉండటం వలన రాజకీయ అధికారం కొరకు వారు ప్రయత్నించటం వలన పోటీ వస్తుంది. రాజకీయ పోటీలో ఈనాడు కులం ఎక్కువ చోటు చేసుకుంటుంది. కులాన్ని బట్టి సభ్యులను చేర్చుకోవటం, సంస్థలను ఏర్పరచుకోవడం జరుగుతుంది. ప్రభుత్వ పాలనా యంత్రాంగం కుల వ్యవస్థను నిర్మూలించాలి అంటూనే రాజకీయ పోటీ కంటే కులపరమైన పోటీకి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నది.

**4. సాంస్కృతికపరమైన పోటీ:** భారతదేశంలో భిన్న మతాలు, భిన్న సంస్కృతులు ఉన్నాయి. ప్రతి వారు మిగిలిన సంస్కృతుల కంటే తమ సంస్కృతి గొప్పదని భావిస్తారు. ఇలా గొప్పదని భావించడం వల్ల తమ సంస్కృతి అంతస్థును పెంచుకోవడానికి పోటీ పడతారు.

## పోటీ - సామాజిక ప్రకార్యాలు:

సామాజిక జీవనంలో పోటీ ప్రధాన పాత్ర వహిస్తుంది. సమాజంలో పోటీ అనేక ప్రయోజనకరమైన ప్రకార్యాలను నిర్వర్తిస్తుంది. వాటిలో కొన్నింటిని క్రింది విధంగా వివరించవచ్చును.

**1. ఎవరు ఏ స్థానానికి అర్హులో నిర్ణయిస్తుంది:** సాంఘిక వ్యవస్థలో ఎవరు దేనికి పనికి వస్తారో పోటీ నిర్ణయిస్తుంది. ఒప్పందం ప్రకారం ఎవరు ఏ కార్యకలాపాలు నిర్వహించాలో పోటీ నిర్ణయిస్తుంది. శ్రమ విభజన ఆధునిక జీవనంలోని పూర్తి మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అనేవి పోటీ ద్వారా ఉత్పన్నమైనవి. సమాజంలోని వ్యక్తులు కొంత మంది తమకు ఉన్న అంతస్థును నిలుపుకోవడానికి పోటీ పడితే, కొంత మంది తమ అంతస్థును పెంచుకోవడానికి పోటీ పడతారు.

**2. ప్రేరక మూలం:** ఒక బహుమతి గెలుచుకోవాలని, గుర్తింపు పొందాలనే అంతర్గత కోరికలను పోటీ రేకెత్తిస్తుంది. ఎక్కడైతే పోటీ సంస్కృతి పరంగా ప్రోత్సహించబడుతుందో అక్కడ సహజంగా ఉత్పత్తి పెరుగుతుందని పరిశోధకుల పరిశీలనలో తేలింది.

**3. అభివృద్ధి దోహదకారి:** ఆర్థిక, సమాజ అభివృద్ధికి, సంక్షేమానికి, నిష్పక్షపాతమైన, ఆరోగ్యవంతమైన పోటీ సహకరిస్తుంది. వ్యక్తులను, సమూహాలను, వాళ్ళు చేసే కృషిలో ఒకరినొకరు ఉపయోగించుకోవడంలో పోటీ ఉత్సాహపరుస్తుంది. దీనికి, అభివృద్ధికి ఉన్న సంబంధం కొంత మంది ఆలోచనాపరులను ఆధునిక నాగరికత ముఖ్య లక్షణంగా పరిగణించేలా చేసింది.

**4. సామాజిక గతిశీలతకు దోహదకారి:** పోటీ వ్యక్తి సామాజిక గతిశీలతకు మరియు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు దారి తీస్తుంది. పోటీ ద్వారా వ్యక్తి తన అంతస్తును పెంపొందించుకుంటాడు. కొత్త అనుభవాలకు దోహదకారి పోటీ, వ్యక్తుల యొక్క కొత్త అనుభవాలు మరియు గుర్తింపు కోసం వ్యక్తులకు మంచి అవకాశాలను కల్పిస్తుంది. సమూహామునకు సంబంధించి పోటీ ప్రయోగాత్మక సాధనంగా ఉపయోగపడుతుంది.

పోటీ నిర్మాణాత్మకంగా ఉన్నప్పుడే ప్రయోజనాత్మకంగా ఉంటుంది. పోటీ ఎల్లప్పుడు పరిమితులకు లోబడి ఉండాలి. అనియంత్రితమైన పోటీ అపాయకరంగా భావించవచ్చు. పార్క్ మరియు బర్గెస్ ప్రకారం అనియంత్రితమైన పోటీ సామాజిక అవ్యవస్థకు దారి తీస్తుంది. అందువలన వ్యక్తులలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు మరియు నియంత్రించేందుకు తగిన నియమ నిబంధనలను అన్ని చోట్ల రూపొందించడం జరుగుతుంది.

**సంఘర్షణ (Conflict):** ఇతరుల ఇష్టాన్ని వ్యతిరేకించటం, అడ్డుకొనడం లేదా బలంతో మార్చడానికి ప్రయత్నించడాన్ని సంఘర్షణగా నిర్వచించవచ్చు. ఒక వ్యక్తి లేదా సమూహ ప్రయోజనాలు ఇతరుల ప్రయోజనాలతో పొసగనప్పుడు వారు తమ లక్ష్యాలను ఆంక్షామోదాల ద్వారా లేదా బలాన్ని ఉపయోగించడం లేదా ఉపయోగిస్తామని బెదిరించడం ద్వారా సాధించడానికి ప్రయత్నిస్తే వారు సంఘర్షణలో పాల్గొన్నారని అర్థం. ఇటువంటి తగాదాల వల్ల బల ప్రదర్శన ద్వారా సంఘర్షణ పడుతున్న పక్షాల మధ్య సర్దుబాటు లేదా సంబంధాల పునర్ వ్యవస్థీకరణ జరుగుతుంది. పరిశ్రమ యాజమాన్యం కార్మికుల మధ్య లేదా దేశాల మధ్య పొసగని ప్రయోజనాల వలననే సంఘర్షణ ఏర్పడుతుంది. అంతేగాక రెండు మత సమూహాల మధ్య పొసగని విలువల, వైఖరుల వల్ల కూడా సంఘర్షణలు ఏర్పడవచ్చు.

సంఘర్షణ ప్రమాదకరమైనదిగా భావించినప్పటికీ అది అన్ని సమాజాల్లోను, అన్ని కాలాలలోను ఉండే సహజమైన ప్రక్రియ. ఎటువంటి పోరాటం లేకుండా పూర్తి సహకారం గల సమాజాలు లేవని చెప్పవలె. సామాజిక జీవనంలో సంఘర్షణ అంతర్లీనమై ఉంటుంది. భార్యా భర్తల మధ్య, తల్లిదండ్రులు - పిల్లల మధ్య, కార్మికుల - యజమానుల మధ్య, విద్యార్థి సంఘాల మధ్య, ఆటల మధ్య, వ్యాపార సంస్థల మధ్య, దేశాల మధ్య, రాజకీయ పార్టీలు, జాతుల మధ్య సంఘర్షణలు అప్పుడప్పుడు సంభవిస్తూనే ఉంటాయి. సంఘర్షణ బీజాలు సామాజిక వ్యవస్థలలోనే ఉండవచ్చు. సాంఘిక వ్యవస్థలు ఒక ప్రక్క వ్యక్తుల అవసరాలను తీరుస్తూ వారి ప్రవర్తనను అదుపులో పెడుతూ సంఘర్షణలకు తావు లేకుండా చేస్తుంటాయి. అదే వ్యవస్థలు మరొక ప్రక్క అంతస్తులలోను, గౌరవ మర్యాదలలోను, అధికారంలోను వ్యత్యాసాలను పెంపొందిస్తూ వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య అసంతృప్తి కలిగిస్తూ సంఘర్షణలకు కారణమవుతాయి. సమ్మెలకు, ఉద్యమాలకు, విప్లవాలకు, విడాకులకు, నేరాలకు లోపభూయిష్టమైన సాంఘిక వ్యవస్థలే ముఖ్య కారణము. కొన్ని సమాజాలలో సంఘర్షణలు ఎక్కువగా ఉంటే మరికొన్ని సమాజాలలో తక్కువగా ఉంటాయి.

## 14.6 సంఘర్షణ - నిర్వచనం:

A.W. గ్రీన్ ప్రకారం "ఇతరుల ఉద్దేశ్యాన్ని నిరోధించడం కోసం ప్రతిఘటించడం కోసం గట్టిగా చేసే ప్రయత్నమే సంఘర్షణ"

గిల్లిన్ & గిల్లిన్ ప్రకారం "వ్యక్తులు లేదా సమూహాలు ప్రత్యర్థులను హింసించడం ద్వారా గాని, భయపెట్టడం ద్వారా గాని వారి అంతు చూడడానికి ప్రత్యక్షంగా చేసే సవాలే సంఘర్షణ".

యంగ్ మరియు మాక్ "లక్ష్యాలను సాధించడంలో భాగంగా ప్రత్యర్థులను అధిగమించడానికి వ్యక్తులు లోనయ్యేటటువంటి హింసాయుత మరియు ఉద్వేగాత్మక ప్రక్రియను పోటీ"గా నిర్వచించారు.

హర్టన్ మరియు హంట్ "పోటీదారులను బలహీనం చేయడం లేదా నైదొలగేలా చేయడం ద్వారా ఏకస్వామ్య పూరితంగా లక్ష్యాలను సాధించే ప్రక్రియను సంఘర్షణగా" నిర్వచించారు.

## 14.7 సంఘర్షణ - స్వభావం మరియు లక్షణాలు:

**1. విశ్వజనీనమైనది:** సంఘర్షణ స్వభావ రీత్యా విశ్వజనీనమైనది. ఇది అన్నీ సమాజాలలోను తలెత్తుతుంది. కొన్ని సమాజాలలో సంఘర్షణ తీవ్రంగా ఉంటే కొన్ని సమాజాలలో తక్కువ స్థాయిలో ఉంటుంది. కార్ల్‌మార్క్స్, ఫ్రెడరిక్ ఏంజిల్స్, సెయింట్ సైమన్, గుంప్లోవిజ్ మరియు ఇతరులు మానవుని సామాజిక జీవనంలో సంఘర్షణ ప్రధానమైన కారకమని పేర్కొన్నారు. కార్ల్‌మార్క్స్ మానవ జాతి చరిత్ర అంతాకూడా వర్గ పోరాట చరిత్ర అని పేర్కొన్నారు. దీని ప్రకారం పెట్టుబడిదారులు మరియు శ్రామికులు రెండు విభిన్న వర్గ అంతస్థులను కలిగి ఉండి భిన్నమైన ఆసక్తిని కలిగి ఉంటారు.

**2. చేతనమైన చర్య:** సంఘర్షణకు లోనయ్యే వ్యక్తులు మరియు సమూహాలు సంఘర్షణ గురించి అవగాహన కలిగి ఉంటారు. పార్క్ మరియు బర్గెస్ సంఘర్షణ శీతలమైన చర్య అని మరియు ఇది తీవ్ర ఉద్వేగాలకు గురి చేస్తుందని పేర్కొన్నారు.

**3. వ్యక్తిగత చర్య:** వ్యక్తిగతమైన పోటీ సంఘర్షణకు దారి తీస్తుంది. సంఘర్షణ ద్వారా వ్యక్తులు లేదా సమూహాలు ఒకరినొకరు అధిగమించడానికి ప్రయత్నిస్తారు.

**4. నిరంతరం కాని చర్య:** సంఘర్షణ నిరంతరంగా జరగదు. సందర్భాన్ని బట్టి సంఘర్షణ తలెత్తుతుంది. ఏ సమాజంలో కూడా సంఘర్షణ నిరంతరంగా కొనసాగదు.

**5. ప్రమాణాల నియంత్రణ:** కట్టుబాట్లు లేదా ప్రమాణాలు వ్యక్తులు లేదా సమూహాల మధ్య జరిగే సంఘర్షణను నియంత్రిస్తూ ఉంటాయి. తరచుగా సంఘర్షణలు జరిగే సమాజాలలో సరియైన నియంత్రణ లేనప్పుడు హింసాయుతంగా మారవచ్చు. సరియైన కట్టుబాట్లు మరియు ప్రమాణాలు సంఘర్షణలను హింసాయుతంగా మారకుండా నియంత్రిస్తూ ఉంటాయి.

**6. వైయక్తిక లేదా అవైయక్తికమైనవి:** ఇద్దరు వ్యక్తులు, కుటుంబాలు, వర్గాలు, జాతులు, దేశాలు మరియు సామూహిక దేశాల మధ్య సంఘర్షణలు అనేక రూపాలలో తలెత్తవచ్చు. సంఘర్షణలు చిన్న లేదా పెద్ద సమూహాల మధ్య కూడా తలెత్తుతాయి.

**7. కుంఠనము మరియు అభద్రత సంఘర్షణకు దోహదం చేయుట:** సమాజంలో అప్పుడప్పుడు కుంఠనము మరియు అభద్రత సంఘర్షణను తీవ్రతరం చేస్తుంటాయి. వ్యక్తులు తమ లక్ష్యాలను సాధించుటలో సమస్యలకు లోనయినప్పుడు సంఘర్షణకు గురవుతారు. ఈ లక్ష్యాలు, అధికారం, అంతస్తు, ప్రతిష్ట, స్థాయి, సంపద మొదలగునవి కావచ్చును. అభద్రతలైన ఆర్థిక విచ్ఛిత్తి, నిరుద్యోగము, ప్రేమ ఆప్యాయతలు కరువవడం మొదలైనవి వ్యక్తులను కుంఠనానికి గురి చేస్తాయి. కొన్ని సందర్భాలలో వ్యక్తులు తమ మానసిక స్థితిని కోల్పోయి ఆత్మహత్యలకు కూడా పాల్పడుతుంటారు.

**8. సాంస్కృతిక ప్రభావం:** సంఘర్షణ సామూహిక స్వభావం మరియు దాని ప్రత్యేక సంస్కృతి చేత ప్రభావితం చేయబడుతుంది. ఆస్థి, అధికారము మరియు అంతస్తు మొదలగునవి సంఘర్షణాత్మక లక్ష్యాలు కావచ్చును.

## 14.8 సంఘర్షణ - రూపాలు:

సిమెల్ (Simmel) సంఘర్షణను నాలుగు రకాలుగా వర్గీకరించాడు. 1. యుద్ధం, 2. వంశ కలహం, 3. వివాదం,

4. అవైయక్తిక ఆదర్శాల సంఘర్షణ.

1. **యుద్ధం:** బాగా పరిచయమున్న సమూహాల మధ్య సంఘర్షణే యుద్ధం. వేర్వేరు సమూహాల మధ్య వాణిజ్యం అభివృద్ధి జరుగక ముందు ఒడంబడిక కేవలం యుద్ధం ద్వారానే జరుగుతుంది. ఈ విషయంలో యుద్ధానికి విచ్ఛిన్నకర స్వభావమున్నప్పటికీ నిర్దిష్ట అనుబంధ వైఖరి కూడా ఉంటుంది.

2. **వంశ కలహం (Fued or Factional Strife):** ఒక సమూహం వలన మరొక సమూహానికి అన్యాయం జరిగినదని చెప్పబడటం వలన వంశ కలహం ఏర్పడుతుంది.

3. **పేచీ (Litigation):** కొన్ని కారణాల వలన ఒక వస్తువు పై తమకున్న హక్కుల గురించి ఒక వ్యక్తి లేదా సమూహం చేసే న్యాయపరమైన పోరాట రూపమే వివాదం.

4. **అవైయక్తిక ఆదర్శాల సంఘర్షణ (Conflict of Impersonal Ideals):** వ్యక్తులు తమ కొరకు కాకుండా ఆదర్శం కొరకు చేసే సంఘర్షణే వ్యక్తిగతం కాని ఆదర్శాల సంఘర్షణ. ఇటువంటి సందర్భాలలోనే ప్రతిపక్షం తమ స్వంత ఆదర్శాలలోని వాస్తవికతను అమలుపరచి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తారు. ఉదాహరణకు తమ వ్యవస్థ ప్రపంచాన్ని సరయిన పంథాలో నడిపిస్తుందని ఋజువు చేయడానికి కమ్యూనిష్టులు, క్యాపిటలిస్టుల మధ్య జరిగిన జరుగుతున్న సంఘర్షణ. జార్జి సిమ్మెల్ సంఘర్షణ రూపాలతో బాటు ఈ క్రింద పేర్కొనబడిన సంఘర్షణా రూపాలను కూడా సామాజిక జీవితంలో సాధారణంగా గమనించవచ్చు.

   1. వైయక్తిక సంఘర్షణ
   2. జాతి సంఘర్షణ
   3. వర్గ సంఘర్షణ
   4. రాజకీయ సంఘర్షణ
   5. అంతర్జాతీయ సంఘర్షణ

   1. **వైయక్తిక సంఘర్షణ (Personal Conflict):** వ్యక్తిగత సంఘర్షణ అనేది ఒక సమూహంలోని ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే సంఘర్షణ. ఉదాహరణకు ఇద్దరు విద్యార్థుల మధ్య జరిగే సంఘర్షణ.

   2. **జాతి సంఘర్షణ (Racial Conflict):** అమెరికాలోని తెల్లవారికి నల్లవారికి మధ్య జరిగే సంఘర్షణ జాతి సంఘర్షణ.

   3. **వర్గ సంఘర్షణ (Class Conflict):** రెండు వర్గాల మధ్య జరిగే సంఘర్షణే వర్గ సంఘర్షణ అవుతుంది. ఇది ఎల్లప్పుడు ఆర్థికంగా విభజింపబడిన రెండు వర్గాలైన దోచుకునే వారు, దోచుకోబడే వారికి మధ్య జరిగేది.

   4. **రాజకీయ సంఘర్షణ (Political Conflict):** అధికారం కోసం వివిధ రాజకీయ పార్టీల మధ్య జరిగే సంఘర్షణే రాజకీయ సంఘర్షణ.

   5. **అంతర్జాతీయ సంఘర్షణ (International Conflict):** రెండు దేశాల మధ్య జరిగే సంఘర్షణే అంతర్జాతీయ సంఘర్షణ.

   ఉదాహరణకు ఇరాన్ ఇరాక్‌ల మధ్య ఇటీవలి వరకు జరిగిన సంఘర్షణ.

6. **అంతర్గత, బహిరంగ సంఘర్షణ (Latent & Overt Conflict):** సంఘర్షణ అనేది సహజంగా అంతర్గతంగాను లేదా బహిర్గతంగాను జరుగుతుంది. అమెరికా, రష్యాల మధ్య బెర్లిన్ సమస్య పై లోగడ ఉన్నది అంతర్గత సంఘర్షణ. దీనినే శీతల యుద్ధం (Cold War) అంటారు.

7. **సంఘపరమైన, వ్యక్తిపరమైన సంఘర్షణ (Corporate & Personal Conflict):** సంఘర్షణలు సంఘపరమైనవి, వ్యక్తిపరమైనవిగా కూడా వర్ణించవచ్చు. సంఘంలోని సమూహాలలో గానీ లేదా రెండు సంఘాల మధ్య కానీ ఈ సంఘర్షణ ఉంటుంది. జాతుల

# సామాజిక నియంత్రణ

## 15.0 లక్ష్యం:

సామాజిక నియంత్రణ యొక్క అర్థం, నిర్వచనం సామాజిక నియంత్రనలోని రకాలు తెలుసుకొనడం ఈ పాఠం యొక్క లక్ష్యం. అంతేకాకుండా సామాజిక నియంత్రణను సాధించే సంస్థలు (Agencies), దాని లక్ష్యం కూడా ఈపాఠంలో చర్చించబడతాయి.

## 15.1 పరిచయం:

వ్యక్తిగత ఆనందాన్ని పొందటము సామాజిక జీవితం యొక్క లక్ష్యము. అయితే ఏ హద్దూ లేని స్వేచ్ఛ ద్వారా మాత్రం దీనిని పొందలేము. నియంత్రిత ప్రవర్తన ద్వారా మాత్రమే వ్యక్తి ఆనందం సాధ్యపడుతుంది. ఒక సమాజం యొక్క మనుగడ, ప్రశాంతమయిన సామాజిక జీవనము అనేది పరస్పర సహకారము, శాంతి ద్వారా మాత్రమే సాధ్యపడుతుంది. ఈ సహకారము, శాంతి అనేవి సాధించబడాలంటే సమాజంలోని ప్రజలందరూ వాటి కొరకు కృషిచేయాలి. అందరూ ఆమోదించిన నియమాలు, విలువలు వున్న సమాజంలోనే ఇది సాధ్యపడుతుంది. వ్యక్తిగత ఆనందం, ఆపేక్ష కన్నా సామూహిక సంక్షేమం గొప్పదన్న భావన ఏర్పడినపుడే వ్యక్తిగత సంక్షేమం, ఆనందం లభిస్తుంది. సామూహిక ఆనందం, సామూహిక నియంత్రణ ద్వారా మాత్రమే సాధించే వీలవుతుంది. మానవుడు ఏదో ఒక నియంత్రణకు తలవంచినపుడే, ఆనందాన్ని, సుఖాన్ని పొందగలడు అనేది మానవజాతి చరిత్ర యొక్క సారాంశం.

## 15.2 సామాజిక నియంత్రణ - అర్థం:

వ్యక్తిపై సమాజం యొక్క నియంత్రణను సామాజిక నియంత్రణ అని అంటాము. నియంత్రణ అంటే ఏదో ఒక పద్ధతి ద్వారా, లేదా యంత్రాంగం సహాయంతో మానవుని ప్రవర్తనను ఆమోదిత మార్గంలోకి మళ్ళించటమే. ఈ యంత్రాంగాన్ని సామాజిక నియంత్రణ అని అంటాము. మరోమాటలో చెప్పాలంటే, నిర్ధారిత విలువల నుండి, పద్ధతుల నుండి ప్రజలు దూరం కాకుండా చూడటమే. అన్ని సామాజిక సంస్థల లక్ష్యం ఇదే. ప్రజల ప్రవర్తన సకారాత్మక, నకారాత్మక నిర్దేశనల ద్వారా ప్రజల ప్రవర్తన నియంత్రణ చేయబడుతుంది. ఈ రెండు నిర్దేశనల లక్ష్యం ఒకటే - ప్రజలు విలువలను గౌరవించేలా చేయడం, పొగడ్త, బహుమతి, పదోన్నతి మొదలయినవి సకారాత్మక నిర్దేశాలకుదాహరణ. శిక్ష, పదవిని తగ్గించటం, బహిష్కరణ, నగుబాటు మొదలయినవి సకారాత్మక పద్ధతులకు ఉదాహరణలు.

సామాజిక నియంత్రణ అన్న భావనను మొట్టమొదటిసారి 1901లో ప్రతిపాదించిన ఘనత, దానిపై మొదటి పుస్తకాన్ని వ్రాసిన ఘనత E.A. రాస్ అనే అమెరికా దేశపు సామాజిక శాస్త్రవేత్తకు దక్కుతుంది. రాస్ అభిప్రాయంలో, సామాజిక సంక్షేమం కొరకు కృషిచేయటానికి అవసరమయిన విశ్వాసం (sentiment) ప్రతి మనిషిలోనూ బలీయంగా ఉంటుంది. అయితే, విశ్వాసం ఒక్కటే దీనిని సాధించలేదు. ఎందుకంటే స్వార్థం అనే లక్షణం కూడా మనిషిలో ఉంటుంది. స్వార్థాన్ని అధిగమించి మనిషి సామాజిక సంక్షేమానికి కృషి చేయాలంటే ప్రజాభిప్రాయం, చట్టం, విశ్వాసాలు, మతం, ఆశయాలు వంటివి కూడా అవసరం. అప్పుడు మాత్రమే, సామాజిక సంక్షేమానికి అవసరమయిన సామాజిక నియంత్రణ సాధ్యపడుతుంది.

## 15.3 సామాజిక నియంత్రణ - నిర్వచనాలు:

**రాస్** : "ఆమోదిత ప్రవర్తన సమాజ సభ్యుల ప్రవర్తనను మార్చే పద్ధతుల సముదాయమే సామాజిక నియంత్రణ".

**మాన్ హైమ్** : ఒక నిర్దిష్ట పద్ధతిని అనుసరించే విధంగా మానవ ప్రవర్తనను ప్రభావితం చేసే పద్ధతుల సారాంశమే సామాజిక నియంత్రణ.

**ఆగ్‌బర్న్ మరియు నిమ్‌కాఫ్** : " ఒక పద్ధతినీ, నిర్ధారిత నియమాలను అనుసరించటానికి ఒక సమాజం ప్రయోగించే వత్తిడులే (Pressure)" సామాజిక నియంత్రణ జి.ఎ. లుండ్‌బెర్గ్ మరియు ఇతరులు : "నిర్ధారిత లేదా ఆశించే విలువలకు సరితూగే విధంగా వ్యక్తులకు లేదా సమూహాల ప్రవర్తనను ప్రభావితం చేయటమే సామాజిక నియంత్రణ.

## 15.4 సామాజిక నియంత్రణలోని ఆవశ్యక అంశాలు:

1. సామాజిక నియంత్రణ అంటే ఏదో ఒక విధమైన ప్రభావము. ఈ ప్రభావము ప్రజాభిప్రాయము, వత్తిడి, మతము, నైతికత్వం, భావజాలం, నాయకత్వం వంటి వాటి ద్వారా ఈ ప్రభావాన్ని కలుగజేయవచ్చు.

2. ఈ ప్రభావాన్ని సమాజం, అనేక స్థాయిలలో అనేక రకాలుగా కలుగచేస్తుంది. అనేక సమూహ, ఉపసమూహాల, లేదా వ్యక్తుల మీద సమాజం ఈ ప్రభావాన్ని చూపించవచ్చు. ఒక బలమైన సమూహం ఇతర చిన్న సమూహాల మీద ఈ ప్రభావాన్ని చూపించవచ్చు. సమూహం వ్యక్తుల మీద ఈ ప్రభావాన్ని చూపించవచ్చు. అసాధారణ వ్యక్తులు, సాధారణ వ్యక్తుల మీద ఈ ప్రభావాన్ని చూపించవచ్చు.

3. ప్రమాదకరమయిన స్వార్థపూరిత ప్రయోజనాలను అణగద్రొక్కి, ప్రజలందరి సామూహిక ఆశయాలను సాధించటం ఈ నియంత్రణ ఉద్దేశ్యం.

4. మానవ జాతి ఎంత పురాతనమయినదో ఈ సామాజిక నియంత్రణ చాలా పురాతనమయింది. నియంత్రణ లేని చోట ఏ సమాజంలోని సభ్యులు చాలాకాలం సంఘటితంగా వుండలేరు.

5. సామాజిక నియంత్రణ సార్వజనీనమైనది. సమాజం వున్న ప్రతిచోట సామాజిక నియంత్రణ ఉంటుంది.

## 15.5 సామాజిక నియంత్రణలోని రకాలు:

ప్రతి సమాజమూ, సమాజ స్థితి, కాలం, పరిస్థితి ఆధారంగా అనేక పద్ధతులను నియంత్రణ కొరకు వాడుకుంటుంది. ఏ కాలంలో ఏ విధమయిన పద్ధతిని ఉపయోగించుకోవాలి అన్న విషయాన్ని సమూహాలే నిర్ణయించుకుంటాయి. ఆదిమ సమాజాలు మాజిక్, మూఢవిశ్వాసాల సహాయంతో నియంత్రణను సాధిస్తే, గ్రామీణ సమాజాలు జానపద గాథలు, ఆచారాలు, సాంప్రదాయాలు, విశ్వాసాలు మొదలయిన వాటి సహాయంతో నియంత్రణను సాధించేవి. ఆధునిక జీవితంలో రేడియో, టెలివిజన్, వార్తపత్రికలు, పాఠశాలలు, కాలేజీలు, పోలీస్ యంత్రాంగం మొదలయినవి నియంత్రణను సాధించటానికి ఉపయోగపడుతున్నాయి. సామాజిక నియంత్రణకుపయోగించే పద్ధతులను స్థూలంగా, లాంఛనప్రాయమైన నియంత్రణా పద్ధతులు, లాంఛన ప్రాయంకాని నియంత్రణ పద్ధతులని రెండు రకాలుగా విభజించవచ్చు.

**15.5.1 లాంఛనప్రాయమైన నియంత్రణా పద్ధతులు** : ప్రయత్న పూర్వకంగా లేదా ఉద్దేశ్యపూర్వకంగా నియంత్రణను సాధించే పద్ధతిని లాంఛనప్రాయమైన నియంత్రణా పద్ధతి అని పిలుస్తాము. చట్టాలు, న్యాయం, శాసనాలు, మిలటరీ, పోలీస్, అన్ని విధాల పాలనా ఏర్పాట్ల సహాయంతో నియంత్రణ సాధించబడుతుంది. రాజకీయ, మత, సాంస్కృతిక, ఆర్థిక సంస్థలు కూడా తమ సభ్యుల ప్రవర్తనను లాంఛనప్రాయంగా నియంత్రిస్తూ ఉంటారు. ఈ సంస్థలన్నీ నిర్దిష్టమైన నియమాలను రూపొందించి, ఆ నియమాలకు సభ్యులను బద్ధులను చేస్తాయి. ఈ నియమాలను ధిక్కరించిన, వారు శిక్షకు గురవుతారు. ఏ సంస్థ అయితే లాంఛనప్రాయమైన పద్ధతుల ద్వారా నియంత్రణను సాధించాలనుకొంటుందో, ఆ సంస్థ అధికార బృందాన్ని ఒక దాన్ని సృష్టించుకొని, వారి చేత నియంత్రణను అమలుపరుస్తూ ఉంటుంది. క్లుప్తంగా చెప్పాలంటే, ఏ సంస్థ అయినా - అది రాజ్యం కావచ్చు, బ్యాంక్ కావచ్చు, సైన్యం కావచ్చు, కర్మాగారం కావచ్చు - దాని స్వంత నియమావళి సహాయంతో నియంత్రణను సాధిస్తూ ఉంటుంది. ఆ వ్యక్తిగతమైన

(impersonal) జీవితాన్ని గడిపే సమకాలీన సంక్లిష్టత (complex) సమాజాలలో, లాంఛనప్రాయమైన నియంత్రణకు ప్రాధాన్యత ఎక్కువ.

**15.5.2 లాంఛనప్రాయం కాని నియంత్రణ :** ప్రయత్న పూర్వకంగా కాకుండా, కాలక్రమేణా ఏర్పడుతూ వచ్చే నియంత్రణా పద్ధతులను లాంఛనప్రాయం కాని నియంత్రణా పద్ధతులని పిలుస్తారు. స్వచ్ఛందంగా ప్రజలు ఈ నియంత్రణకు లోబడటం వీటి ప్రత్యేకత. ప్రజాభిప్రాయం, సానుభూతి, న్యాయాన్యాయ భావన, సాంప్రదాయాలు, మతము, నైతికత వంటి అనేక అంశాలు లాంఛనప్రాయం కాని నియంత్రణను సాధించే పద్ధతులు. సమూహ అవసరాల కొరకు ఈ పద్ధతులు సమూహ జీవితంలోకి ప్రవేశిస్తాయి. క్రమంగా.ఇవి బలపడి, సమూహజీవనాన్ని నియంత్రించడం మొదలుపెడతాయి. లాంఛనప్రాయంకాని అనేక నియమాలు ప్రజల జీవితాన్ని కట్టడి చేయటం మొదలు పెడతాయి. ఈ నియమాలను ధిక్కరించినందువలన ఎవరికి శిక్షపడదు. అయినప్పటికి ఈ నియమాలను ధిక్కరించటానికి ఎవరూ సిద్దపడరు. లాంఛనప్రాయమైన పద్ధతుల కన్నా, లాంఛనప్రాయంకాని పద్ధతుల ప్రభావమే సమాజంపై ఎక్కువగా ఉంటుంది. ఈ నియమాలను అమలుపరచటానికి ఎటువంటి అధికార యంత్రాంగం ఉండదు. శిక్షలు ఉండవు. దండన ప్రసక్తే తలఎత్తరు. అయినా సమాజ సభ్యులు స్వచ్ఛందంగా ఈ నియంత్రణకు తల ఒగ్గుతారు.

వ్యక్తిగత సంబంధాలు చాలా ఎక్కువగా వుండే చిన్న సమూహాలలో - కుటుంబం, నివసించేవాడు, తెగ, గ్రామీణ ప్రాంతం మొదలయినవి - ఈ నియంత్రణ ప్రభావం చాలా ఎక్కువ. సమూహం చాలా పెద్దది అయినపుడు, సంక్లిష్టత పెరుగుతూ ఉన్నప్పుడు, నగరీకరించబడిన సమూహాలలో ఈ నియంత్రణ ప్రభావం ఎక్కువగా ఉండదు. ఈ సమాజాలలో లాంఛన ప్రాయమైన నియంత్రణే ప్రభావవంతంగా పనిచేస్తుంది.

**సామాజిక నియంత్రణా ఏజెన్సీలు:** సమాజం కాని, సమూహాలు కాని కొన్ని ఏజెన్సీలను సృష్టించి వాటి సహాయంతో లాంఛనప్రాయమైన, లాంఛన ప్రాయంకాని నియంత్రణలను సాధిస్తూ ఉంటాయి. వాటిలో ముఖ్యమైనది చట్టం, విద్య, భౌతిక దండన, సామాజిక రీతి (flokwats), నైతికత, ఆచారాలు, సంప్రదాయం, మతం మొదలయినవి. వీటి ప్రభావం ఏ విధంగా ఉంటుందనేది ఆ సమాజ జీవితంలోని సంక్లిష్టత మీద ఆధారపడి వుంటుంది.

**చట్టం (Law) :** రాజకీయ వ్యవస్థీకరణ జరిగిన సమాజాలలో చట్టం అత్యంత ప్రధానమయిన, బలమయిన నియంత్రణా ఏజెన్సీ జె.ఎస్. రౌసెక్ (J.S. Rowcek) అభిప్రాయంలో, "రాజకీయ ఏజెన్సీల నుండి ఉద్భవించే సామాజిక నియమం చట్టము". రోస్కో పౌండ్ (Roscol Pound) ప్రకారం, " రాజకీయంగా వ్యవస్థీకృతమయిన సమాజం నిర్ధారించే అధికారయుత నియమమే చట్టము".

చట్టానికి ఈ క్రింది లక్షణాలు ఉంటాయి. 1. రాజ్యం తన సభ్యుల కోసం నిర్ణయించిన సాధారణ నియమాలు చట్టాలు. 2. చట్టాన్ని చేయటానికి అధికారం కల్గిన సంస్థలచేత రూపకల్పన చేయబడినపుడే అది చట్టం అనిపించుకుంటుంది. సరైన ప్రణాళికలతో, ప్రయత్న పూర్వక చర్యగా పూర్వాపరాలు తెలిపి చట్టం చేయబడుతుంది. 3. చట్టం సవివరంగా, నిర్దిష్టంగా, క్లుప్తంగా ఉంటుంది. 4. అది అందరికి సమానంగా వర్తిస్తుంది. 5. చట్టాన్ని ధిక్కరించిన వారికందరికి రాజ్యం చేత నిర్ధారించబడిన శిక్షలు వేయబడతాయి. 6. చట్టాలు ఎప్పుడూ లిఖిత పూర్వకంగా వుంటాయి. కాబట్టి లిఖిత వాఙ్మయం లేని సమాజాలలో చట్టాలుండవు. 7. సమాజంలోని సభ్యుల స్వచ్ఛంద ఆమోదం ద్వారా చట్టాలు చేయబడవు.

చట్టానికి అనేక ఆధారాలు ఉంటాయి. జెఎస్ రౌసెక్ అభిప్రాయంలో సాంప్రదాయం, ఎంతోకాలంగా అమలులో వున్నా సామాజిక రీతి, చట్టానికి ఆధారాలుగా ఉంటాయి. నైతికత మరో ఆధారం. సామాజిక సూత్రాలు, ఆదర్శాలు, నైతికత కూడా చట్టానికి ఆధారాలే. అయితే నైతికత, చట్టం ఒకటేనని చెప్పటం సాధ్యంకాదు. చట్టాన్ని అమలు చేయటంలో భౌతిక దండన భయం చాలా పెద్ద పాత్రను పోషిస్తుంది. అదే సమయంలో చట్టం పట్ల అందరికీ గౌరవం కూడా ఉండాలి. చట్టం సామాజిక న్యాయాన్ని ప్రతిబింబిస్తుంది అన్న భావన నెలకొన్నపుడు మాత్రమే దానిని అందరూ గౌరవిస్తారు. కాబట్టి చట్టంలో ఎంతో కొంత నైతికత అవసరం. చట్టాన్ని అమలు చేయటానికి పోలీస్, కోర్ట్, సాయుధ బలగాలు వంటి ఏర్పాట్లు అవసరం. సమాజంలో సంక్లిష్టత పెరిగే కొద్ది, చట్టాన్ని అమలు చేసే

సంస్థల సంఖ్య కూడా పెరుగుతూ ఉంటుంది.

అయితే సమాజంలో కేవలం చట్టాలే నియంత్రణను సాధించలేవు. నైతికత, చట్టం రెండు కలసి నియంత్రణను సాధించాలి.

**విద్య :** సామాజిక వారసత్వాన్ని ఒక తరం నుండి మరొక తరానికి అందించే ప్రక్రియ విద్య. ఈ కారణం వలననే డర్క్‌హీమ్ విద్యను "నూతన తరాన్ని సామాజికీకరణం" చేసే ప్రక్రియగా అభివర్ణించాడు. బ్రౌన్, రాసెక్‌ల అభిప్రాయంలో "పిల్లల, పెద్దల ఉద్దేశ్యాలకు ఒక రూపాన్నిచ్చి, వారి ప్రవర్తనను నిర్దేశించే అనుభవాల సారమే విద్య". ఆలోచనను, ఉద్దేశ్యాలను, చర్యలను మార్చే అనుభవమే విద్య.

జీవిత విధానాన్ని మార్చటం మాత్రమే విద్య బాధ్యత కాదు. వస్తుపరమైన (empirical) విజ్ఞానాన్ని అందరికి అందించటం. మారుతున్న ప్రపంచానికనుగుణంగా, ప్రజలను మార్చటం; సామాజిక నియంత్రణ సాధనంగా ఉపయోగపడటం విద్య యొక్క బాధ్యతలే. ప్రకృతి పట్ల, సామాజిక జీవితం పట్ల వివేచనాత్మక ధోరణిని కల్గి ఉండటానికి ఆధునిక సమాజంలో శాస్త్రీయత, టెక్నాలజీ ఆలంబనగా ఉన్నాయి. మొత్తం ప్రపంచం వివేచనాత్మకంగా మారటం అనేది విద్యావ్యవస్థ అభివృద్ధి చెందడంపై ఆధారపడి వుంది.

కొందరి అభిప్రాయంలో విద్య కేవలం సమాచారాన్ని అందించటానికే పరిమితమై పోకుండా, మంచి సమాజాన్ని నిర్మించుకోవడానికి దోహదపడాలి. ఈ కారణం చేతనే, పాఠశాలను అనుభవాల సముదాయంగా చూడాలి కాని, పాఠాలను వరుసక్రమంలో చెప్పేదానిగా చూడకూడదని చాలా మంది అభిప్రాయం.

మానవుడి బాల్యం నుండి యవ్వనం వరకు విద్య ప్రధానమైన సామాజిక నియంత్రణా సాధనం. నూతన తరాలు విద్యసహాయంతోనే సామాజిక విలువలను నేర్చుకుంటారు. విద్య సహాయం లేకుండా వ్యక్తుల, సమాజ క్షేమం సాధ్యం కాదు. విద్య లేని నాడు వ్యక్తి తన స్వార్థం చూసుకుంటాడు కాని, సమాజ క్షేమం చూడడు. కాబట్టి సామాజిక నియంత్రణకు విద్య అవసరం.

**ప్రజాభిప్రాయం :** కె. యంగ్ చెప్పినట్లు ప్రజాభిప్రాయం అనేది ఒక నిర్దిష్ట కాలంలో ప్రజలందరి అభిప్రాయము. ఇది ఒక బలవత్తరమైన సామాజిక నియంత్రణ పద్ధతి. ఒక విషయం మీద ప్రజలందరి అభిప్రాయమే ప్రజాభిప్రాయము లేదా మెజారిటీ ప్రజల అభిప్రాయము. ప్రజాస్వామ్య వ్యవస్థలలో దీనికి ప్రాధాన్యత ఎక్కువ. అవసరాలకు, భావాలకు, విశ్వాసాలకు, విలువలకు సంబంధించి ప్రజల అభిప్రాయాల గురించి తెలుసుకొనటానికి ఇది ఉపకరిస్తుంది. ప్రజాభిప్రాయం ప్రజలందరి ప్రవర్తన దీని వలన ప్రభావితం చేయబడుతుంది. ఆమోదించబడిన సామాజిక విలువలకనుగుణంగా ప్రవర్తిస్తుండటం వలన ప్రజలకు గుర్తింపు, గౌరవం దక్కుతుంది. ఏది ఆమోదించదగిన ప్రవర్తన, ఏది ఆమోదించతగని ప్రవర్తన అనేది మనకు ప్రజాభిప్రాయం ద్వారా తెలుస్తుంది. ప్రెస్, రేడియో, సినిమాలు, శాసనసభలు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవటానికి ప్రధాన ఏజెన్సీలు. ప్రెస్ అంటే వార్తాపత్రికలు, అనేక రకాల మ్యాగజైన్లు, జర్నల్సే. వార్తపత్రికలు ప్రతిరోజూ అనేక విషయాలపై సమాచారాన్ని అందిస్తూ ఉంటాయి. తద్వారా ప్రజల అభిప్రాయాల పై తమ ప్రభావాన్ని చూపిస్తూ ఉంటాయి. ప్రజల కోరికలను, భావాలను దృక్పధాలను, భావజాలాన్ని ప్రెస్ ప్రభావితం చేస్తూ ఉంటుంది. నాయకులలోని అనైతికత్వాన్ని వెలుగులోకి తేవటం ద్వారా, నైతికతను కొనడానికి అది ప్రయత్నం చేస్తూ ఉంటుంది.

రేడియో, టెలివిజన్లు లక్షలాది ప్రజలను ఆకర్షిస్తూ ఉంటాయి. జరుగుతున్న సంఘటనలను నాటకీయ రూపంలో ప్రజలకు అందించటమే కాక, అవి ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయటానికి ప్రయత్నిస్తూ ఉంటాయి. సినిమాలు కూడా అంతే. ప్రజల మనోభావాలను విపరీతంగా ప్రభావితం చేయగల శక్తి వాటికి ఉంది. సినిమాలో లీనమయిన వ్యక్తి ఆ సినిమాను ఆనందిస్తూనే, తనకు తెలియకుండా దాని భావాల ప్రభావానికి లొంగిపోతాడు. ప్రజలు సినిమాలోని పాత్రలలో తమను ఊహించుకొని ఆనందాన్ని పొందుతారు. సమస్యలతో బాధపడుతున్న వారు, తమ సమస్యలకు తాత్కాలిక పరిష్కారాన్ని సినిమాల ద్వారా పొందుతారు. సినిమాల ద్వారా ప్రజల భావాలను, దృక్పధాలను మార్చవచ్చును.

శాసనసభలలో జరిగే చర్చలు ప్రజల అభిప్రాయాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. ప్రజల జీవితాలను, కార్యకలాపాలను నియంత్రించేది శాసనసభలే. అయితే శాసనసభలు కూడా ప్రజాభిప్రాయం చేత ప్రభావితమవుతూ ఉథటాయి.

**ప్రచారము (Propaganda) :** ఏ రంగంలోనయినా ప్రజాభిప్రాయాన్ని, ధృక్పథాలను మార్చటానికి ఒక పథకం ప్రకారం జరిగే ప్రయత్నాన్ని ప్రచారము అని అంటాము. నివేదనలను సమయానుకూలంగా అటూఇటుగా మార్చి, ప్రజల అభిప్రాయాన్ని ప్రభావితం చేసే శిల్ప ప్రక్రియ ప్రచారంతో మనకున్న లక్ష్యం వైపుగా ఇతరులను కూడా మార్చటం దీని ప్రత్యేకత. ఇది ప్రజల విశ్వాసం, భావజాలం, ప్రవర్తనలను మార్చటమే కాకుండా, వారి విశ్వాసాల స్థానంలో నూతన విశ్వాసాలు పెంపొందటానికి సహాయపడ్తుంది. దీని వలన సకారాత్మక మార్పును తేవచ్చు. నకారాత్మక మార్పును తేవచ్చును. ఆరోగ్యశాఖ, ప్రణాళికా శాఖ, సహకార శాఖ వంటివి ఈ మార్పును తేవటానికి సహాయపడతాయి. ఈ శాఖలే కాకుండా, "ప్రజా సంబంధాల శాఖ" పేరుతో మరొక శాఖ ఉంటుంది. ప్రజలతో నిత్యం సంబంధం ఏర్పరచుకొని వారి ప్రవర్తనను ఆమోదిత పద్ధతులలోకి మార్చటం దీని లక్ష్యం. ఇన్‌కంటాక్స్ వంటి శాఖలు పన్నులు ఎగకొట్టడం వలన ఎదురయ్యే ఇబ్బందులను ప్రజలకు తెలియజెప్పి, వారిలో మార్పు తెస్తాయి.

ప్రజాస్వామ్య దేశాలలోనూ, నియంతృత్వ దేశాలలో కూడా ప్రచారం ప్రజల అభిప్రాయంపై ప్రభావం చూపుతుంది. ప్రజాస్వామ్య దేశాలలో ప్రజల అభిప్రాయాలలో మార్పును తీసుకురావచ్చు, నూతన భావాలను వారు ఆమోదించేటట్లుగా చేయటానికి ప్రచారం సహాయపడుతుంది. నియంతృత్వ దేశాలలో ప్రజల అభిప్రాయాన్ని అణగదొక్కి, నియంతల అభిప్రాయాలే ప్రజల అభిప్రాయాలుగా చూపించటానికి ప్రచారం వినియోగించబడుతుంది.

ప్రచారాన్ని ప్రభావవంతంగా మార్చటానికి పదే పదే, చెప్పిందే చెప్పి ప్రజలను ఊదరకొట్టటం జరుగుతుంది. దానితో ప్రజలు చెప్పిన దానిని నమ్మే స్థితికి వస్తారు. తరచుగా ఒకే అభిప్రాయాన్ని ప్రచారం చేస్తూ పోవటం వలన, రెండవ అభిప్రాయాన్ని తెలుసుకొనే అవకాశం ప్రజలకుండదు. దీనినే "బ్రైన్ వాష్" (brain wash) పద్ధతి అంటాము. నియంతృత్వ దేశాలలో ఈ పద్ధతి ఎక్కువగా పాటించబడుతూ ఉంటుంది.

**బలప్రయోగం (Coersion) :** బల ప్రయోగం లేదా భౌతిక హాని సామాజిక నియంత్రణా పద్ధతులలో ఒకటి. ఒక పనిని చేయకుండా నిరోధించటానికి, లేదా ఇచ్ఛకు వ్యతిరేకంగా ఒక పనిని చేయమని ప్రజలను బలవంతం చేయటాన్ని బల ప్రయోగం అని అంటాము.

దీనిలో భౌతిక హింస ఒక అంతర్భాగం. రాజ్యం ఒక్కటే ఈ విధమయిన బలప్రయోగాన్ని చేపట్టడానికి అధికారం కల్గి ఉంటుంది. రాజ్యంలోని మరి ఏ యితర సంస్థకు కూడా బలాన్ని ప్రయోగించే హక్కుండదు. అసాంఘిక శక్తులను అణచి వేయటానికి, అసాంఘిక వ్యతిరేక చర్యలను నిరోధించటానికి రాజ్యానికి ఈ హక్కు అవసరము. లేకపోతే అశాంతి పేట్రేగి పోయి, శాంతి కాముకులు, బలహీనులు బ్రతకటానికి అవకాశం లేకుండా పోతుంది, రాజకీయ, సామాజిక సుస్థితిని సంరక్షించటమే బల ప్రయోగం యొక్క పరమార్థము. కేవలం బల ప్రయోగం ద్వారా సామాజిక సుస్థితిని కాపాడలేకపోయినప్పటికి, బలప్రయోగము లేకుండా శాంతిని కాపాడటం కష్టం. "బల ప్రయోగమొక్కటే శాంతి భద్రతలను రక్షించ లేకపోయినప్పటికి, అది లేనినాడు శాంతి భద్రతలు లేకుండా పోతాయి".

అయితే బలప్రయోగంలో చాలా పరిమితులున్నవి. ఇది పరస్పర సహకారానికి అవకాశం ఇవ్వదు. ఇది మానవులందరిని నేరగాళ్ళుగానే పరిగణిస్తుంది. పరస్పరత్వం నశించిపోతుంది. ఇచ్చిపుచ్చుకునే ధోరణికి అవకాశమే లేకుండా, కేవలం భయానకం ద్వారానే ఫలితాలను సాధిస్తుంది. కొన్నిసార్లు బలప్రయోగం అవసరమైన పద్ధతిగా తయారవుతుంది. బలప్రయోగం చేసే కొద్ది, ప్రతిఘటన పెరుగుతుంది. ప్రతిఘటన పెరిగేకొద్ది ఇంకా ఎక్కువ బలప్రయోగం అవసరమవుతుంది. అందరికీ సంబంధించిన నియమాలను అమలు పరచటానికి, ప్రతివారు ఆ నియమాలకు తలఒగ్గటానికి బలప్రయోగం అవసరమే. అయితే, బలప్రయోగం ఎప్పుడూ పరిమితంగానే ఉండాలి.

**ఆచారము(Custom) :** లాంఛనప్రాయం కాని నియంత్రణా పద్ధతులలో ఇది ఒకటి. మనం ఏ విధంగా దుస్తులు ధరిస్తున్నాము, ఏ విధంగా మాట్లాడుతున్నాము, ఏ పనిచేస్తున్నాము, ఆరాధనలు ఏ విధంగా చేస్తున్నాము వంటి విషయాలన్నీ ఆచారం ఆధారంగానే

జరుగుతాయి. మనంతట మనమే ఆమోదించుకున్న నియమాలు ఆచారాలు. వాటి పరిధిని దాటి ప్రవర్తించటం సాధ్యంకాదు. "సామాజికంగా ఆమోదించబడిన ప్రవర్తనే ఆచారాలు" అని మెకైవర్, పేజ్ అభిప్రాయము.

ఆచారాలు ఒక మనిషి ఎప్పుడు, ఏ విధంగా, ఎలా ప్రవర్తించాలో తెలియజేస్తాయి. ఏ వ్యక్తి ఈ విషయాలను గురించి అదనంగా ఆలోచించవలసిన అవసరం ఉండదు. చాలా సందర్భాలలో ఆచారాలు మనకు మార్గదర్శకంగా పనిచేయుటమేగాక, జ్ఞానాన్ని ప్రసాదిస్తూ ఉంటాయి. ఆచారాలన్నీ ఆమోదించబడి ఉంటాయి. అప్రయత్నంగా వాటిని మనం అనుసరిస్తూ ఉంటాము. చిన్నతనం నుండి మనం వాటిని అనుసరిస్తూనే ఉంటాము కాబట్టి వాటిని వ్యతిరేకించే ఆలోచన రాదు. చెడును చేసే ఆచారాలను కూడా ఎవరూ వ్యతిరేకించరు. ఎందుకంటే వాటి వలన వారికి అపకారం జరుగుతుందని వారు నమ్మరు. అథవా, ఎవరైనా ఆచారాలు అపకారం కల్గిస్తాయని నమ్మినా, ధైర్యం చేసి వాటిని వ్యతిరేకించరు. ఆచారాలను ధిక్కరించాలంటే చాలా ధైర్యం, ఆత్మవిశ్వాసం కావాలి. ఇవి ఉన్న వారు చాలా అరుదుగా ఉంటారు.

ఆచారాల ప్రభావం అన్ని సమాజాలల్లో ఉన్నప్పటికీ, ఆధునిక సమాజాలలో కన్నా, ఆదిమ సమాజాలలో వాటి ప్రభావం, శక్తి చాలా ఎక్కువ. తెగలలో, ఆచారాలే "రాజులు". వాటికి ధిక్కారం ఉండదు.

**జానపద రీతులు, నైతికత (Folkwats and mous)** : లాంఛనప్రాయము కాని నియంత్రణను సాధించే వాటిలో ఈ రెండూ ముఖ్యమయినవి. పదే పదే పునరావృతమయ్యే పనులను జానపదరీతి లేక సామాజికరీతి అని అంటాము. వారి వద్ద నుండి ఇతరులు ఆశిస్తారు కాబట్టి ప్రజలు ఈ పనులు అప్రయత్నంగా చేస్తుంటారు. చట్టాలతోటి, ప్రయత్నపూర్వక నిర్దేశనతోటి వీటికి సంబంధం లేదు. బట్టలు శుభ్రంగా ఉంచుకోవటం, స్నానం చేయటం, పళ్ళుతోముకోవటం, స్నేహితులను కల్గిఉండటం, పెద్దలను గౌరవించటం మొదలయిన పనులు ఏ చట్టం చేత నిర్దేశించబడినవి కావు. అవి సామాజిక జీవన విధానంలో భాగాలు.

సామాజిక రీతులను లేదా జానపదరీతులను ఏ చట్టం అమలు చేయదు, వాటి ధిక్కారం నేరం కాదు. అయినా ఎవరూ వాటిని ధిక్కరించరు. ఒకటీ, అరా సామాజిక రీతులను ధిక్కరించేవారుంటారేమో కాని, అన్నింటిని ధిక్కరించే వారెవరూ ఉండరు. సామాజిక నిర్మితిలో ఇవి ప్రధానమయిన భాగం. సామాజిక సంబంధాలు స్థిరంగా ఉండటానికి ఇవి దోహదం చేస్తుంటాయి. సామాజికీకరణ ప్రక్రియలో భాగంగా పిల్లలు పెద్దల నుండి వీటిని నేర్చుకుంటూ ఉంటారు. కులం, వర్గం, జాతి, మతం, వృత్తి, వైవాహికస్థాయి మొదలయిన వాటి మీద ఆధారపడి ఇవి అమలులో ఉంటాయి.

నైతికత చాలా బలమైనది. జానపద రీతి ఆమోదించబడి ప్రవర్తనలో ఒక భాగంగా మారినపుడు అది నైతికత అవుతుంది. నైతికత కొన్ని పనులు చేయమని ప్రోత్సహిస్తే, అదే నైతికత కొన్ని పనులను సామాజిక నిషేధాలుగా మారుస్తుంది. ఉదా॥ దేశభక్తి, భార్య, బిడ్డలపై ప్రేమ, సత్యాన్ని పలకటం వంటి వాటిని నైతికత ప్రోత్సహిస్తుంది. అదే సమయంలో దేశద్రోహుల్ని అమర్యాదను, దొంగతనాన్ని, మోసాల్ని నిరోధిస్తుంది.

ఒకే సమూహము యొక్క సజీవ లక్షణము నైతికత లేదా నైతిక విలువలు. వాటిని నమ్మే సమూహము, అవే సరియైనవని విశ్వసిస్తుంది. వాటి అనుకరణ ఒప్పని, ధిక్కారం తప్పని ఆ సమూహంలోని వారందరూ నమ్ముతారు. ఈ కారణం వలన నైతిక విలువలకు శక్తి చాలా ఎక్కువ. నైతిక విలువల మరో గొప్పతనం సామూహిక సద్భావాన్ని పెంపొందించటం. ఒక వ్యక్తి సమూహంలో భాగంగా అనుమతించబడాలంటే ఆ సమూహం పాటించే నైతిక విలువలను గౌరవించాలి. వ్యక్తి, వ్యక్తులతో మమైకం కావటం, అదే సమయంలో తన వ్యక్తిత్వాన్ని కాపాడుకోవటం ఈ నైతిక విలువల వలనే సాధ్యపడుతుంది.

**మతం** : మానవాతీతమయిన శక్తిలో మానవుడికి ఉన్న నమ్మకమే మతం. మెకైవర్ మరియు పేజ్ చెప్పినట్లుగా మతం భావనలో మనిషికి, మనిషికి మధ్య వున్న సంబంధమే కాకుండా, మనిషికి మరొక అతీత శక్తికి ఉన్న సంబంధం కూడా ఒక భాగం. మనిషికి, దేవుడికి ఉన్న సంబంధం మతం. ఈ సంబంధానికి చెందిన ప్రవర్తన మతప్రవర్తన. మత నియమాలు మానవజాతి నియమాలు మౌలికంగా ఈ నిబంధనలు మత నిబంధనలు అయినప్పటికీ, ఈ నిబంధనల సారాంశం మంచితనం, విధేయత, పరోపకారం

కాబట్టి, మత నిబంధనలు, సామాజిక నిబంధనలు కూడా.

మత భావనలయిన మానవాతీత శక్తి, దెయ్యాలు, నిషేధాలు, ఆత్మ, దేవుని ఆజ్ఞలు వంటివి మనిషి ప్రవర్తనను నిత్యం నియంత్రణ చేస్తూ ఉంటాయి. స్వర్గం, నరకం అనే విశ్వాసాలు మనిషి ప్రవర్తనలో మార్పును తీసుకువస్తాయి. దైవభక్తి ఉన్న మనిషి తన ప్రవర్తనను దైవ ఆజ్ఞకు అనుగుణంగా మార్చుకోవటానికి ప్రయత్నిస్తాడు. దైవాజ్ఞను ధిక్కరించే సాహసం చేయడు. మతానికి పూర్తిగా విధేయత చూపించే క్రమంలో మనిషి తన స్వంత ప్రవర్తనను, కోర్కెలను మార్చుకుంటాడు. ఈ అర్థంలో చూసినపుడు మతం సామాజిక నియంత్రణా శక్తిగా పనిచేస్తుంది. మతం ప్రచారం చేసే విలువలన్నీ సమాజశ్రేయస్సుకు ఉపయోగపడేవి కాబట్టి, మతానికి బద్ధుడైన వ్యక్తి తనంతట తానే సామాజిక నియంత్రణకు గురవుతాడు. కుటుంబం, దేవాలయం, పాఠశాల వంటి ఏజెన్సీల సహాయంతో జీవిత విలువలను మతం పిల్లల మనస్సులో పాతుకుపోయేలా చేస్తుంది.

**నీతి నియమములు (morality)** : మతంతో చాలా దగ్గర సంబంధం ఉన్న మరో అంశం నీతి - మంచి, చెడులతో సంబంధం ఉన్న భావన ఇది. "అంతరాత్మ ద్వారా మంచి, చెడులకు సంబంధించి మనం తెలుసుకునే నియమాలు, సూత్రాలే" నీతి, నిజాయితీ, విశ్వాసంగా ఉండటం, సేవా దృక్పథం, సత్యవాక్కు, దయ, త్యాగం, అవినీతికి దూరంగా ఉండటం మొదలయినవి నీతి, నియమాలలో కొన్ని. ఇవి అందరూ పాటించాలని మొత్తం సమాజం కోరుకుంటుంది. ఈ లక్షణాలున్న సమాజంలో పీడన, ద్రోహం, మోసం, క్రూరత్వం ఉండవు. అటువంటి సమాజాలలో నియంత్రణ చాలా సులభం.

మంచి, చెడుల వివక్షతను తెలిపేది నీతి. ఇది అంతరాత్మ ప్రబోధం. చాలా బలవత్తరమైనది. దీనిని బహిరంగంగా ధిక్కరించడం సాధ్యం కాదు. నీతిని నమ్మే మనిషి సమాజాన్ని చూసి జంకుతాడు. తనపై చెడ్డమనిషి అనే ముద్ర పడటానికి ఇష్టపడడు. మతంలో మనిషిని దేవుడు భయపెడితే, నీతితో మనిషిని సమాజం భయపెడుతుంది. మతానికి పునాది విశ్వాసం, నీతికి పునాది వివేచన.

చాలా సందర్భాలలో మతం, నీతి పరస్పర పూరకాలు. మతం చెప్పే విషయాలు నీతి నియమాలు చేప్పే విషయాలకు దగ్గరగా ఉంటాయి. ఈ రెండూ కలసి మానవ ప్రవర్తనను నియంత్రిస్తూ ఉంటాయి.

**పురస్కార, దండనలు(Sanctions)** : "సమాజంలో విలువలను ప్రతిష్ఠాపించటానికి ఉపయోగించే పురస్కారాలు(rewards), దండనలె(punishments) శాంక్షన్స్. వ్యక్తులు సామాజిక కట్టుబాట్లకు తలఒగ్గి జీవించటానికి వీటిని ఉపయోగిస్తుంటారు. వీటిని అనేక రూపాలలో ఉపయోగిస్తూ ఉంటారు. పొగడ్త మొదలుకొని భౌతిక దండన దాకా అనేక పద్ధతుల సహాయంతో సామాజిక కట్టుబాట్లను పరిరక్షిస్తూ ఉంటారు. కనుసైగ మొదలుకొని మరణ దండన దాకా అనేక శిక్షలు వేస్తుంటారు. ఆమోదాన్ని తెలిపి చిరునవ్వు మొదలుకొని, గౌరవ బిరుదుల దాకా అనేక సకారాత్మక పద్ధతులలో మానవ ప్రవర్తనను కట్టుబాట్లకనుగుణంగా ప్రోత్సహిస్తూ ఉంటారు.

పొగడ్తలు, బిరుదులు, సన్మానాలు, సకారాత్మక నియంత్రణా పద్ధతులయితే, భౌతికదండనలు నకారాత్మక పద్ధతులు. ఈ రెండు పద్ధతుల లక్ష్యం ఒక్కటే - సామాజిక నియంత్రణను సాధించటము.

## సారాంశం :

సమాజంలోని సభ్యుల ప్రవర్తనను నియంత్రించటాన్ని సామాజిక నియంత్రణ అని అంటాము. మొట్టమొదటిసారి ఈ భావనను ప్రతిపాదించిన ఘనత ఇ.ఎస్. రాస్ అనే అమెరికా సామాజిక శాస్త్రవేత్తకు దక్కుతుంది. ఈ సామాజిక నియంత్రణ రెండు రకాలు. అవి 1. లాంఛన ప్రాయమైన నియంత్రణ 2. లాంఛన ప్రాయంకాని నియంత్రణ. చట్టం, విద్య, శాసనాలు, పోలీస్ యంత్రాంగం వంటివి లాంఛనప్రాయమైన నియంత్రణా పద్ధతులయితే, ప్రజాభిప్రాయం, ప్రచారం, ఆచారాలు, నైతిక విలువలు మొదలయినవి లాంఛనప్రాయంకాని నియంత్రణా పద్ధతులు.

## ప్రశ్నలు :

1. సామాజిక నియంత్రణ, అర్థాన్ని నిర్వచనాన్ని వ్రాయండి.
2. లాంఛన ప్రాయమైన నియంత్రణా పద్ధతులను వివరించండి.
3. లాంఛనప్రాయం కాని నియంత్రణా పద్ధతులను వివరించండి.

## సంప్రదించు గ్రంథాలు :


1. Neil. J. Smelser - Sociology
2. Alex Inkeles - What is Sociology?
3. Harry. M. Johnson - Sociology - A Systematic Introduction
4. Kimball Yound and Raymond W. Mack - Systematic Sociology - Text and Readings
5. John Lewis Gillin and John Philip Gillin - Cultural Sociology
6. P.B. Horton and C.L. Hunt - Sociology
7. Samuel Koenig - Sociology - An Introduction to the Science of Society
8. Pascual Gisbert - Fundamentals of Sociology

పాఠం - 16

# అనుగుణ్యత - విచలితతత్వము

## (Confirmity and Deviance)

### 16.0 లక్ష్యం:

ఈ పాఠం చదివిన తరువాత విద్యార్థులు అనుగుణ్యత, విచలితత్వము అంటే ఏమిటి? అనుగుణ్యతకు దారి తీసే కారణాలు ఏమిటి? అనే విషయాలను తెలుసుకుంటారు. అంతేకాకుండా విచలితత్వ సిద్ధాంతాలు, విచలితత్వ రకాలను గురించి కూడా తెలుసుకుంటార

### 16.1 :

మానవుడు సాంస్కృతిక జీవి. అనేక సాంస్కృతిక ఒప్పందాలలో సభ్యునిగా ఉంటాడు. సాంస్కృతిక సమూహాలన్ని కొన్ని ప్రమాణాలు లేదా ప్రవర్తనా పద్దతుల ఆధారంగా పని చేస్తూ ఉంటాయి. సమాజంలో క్రమబద్ధత (Order) పై ఆధారపడి ఉంటుంది. పని నియమాలనయితే ప్రజలు ఆమోదించి, అనుసరిస్తారు. వాటిని ప్రమాణాలు అని అంటాము. ఈ ప్రమాణాలకు తల ఒగ్గి లేదా గౌరవం ఇస్తూ ఏ వ్యక్తులయితే ప్రవర్తిస్తూ ఉంటారో, ఆ వ్యక్తుల ప్రవర్తనను అనుగుణ్యత అని (Confirmity) అని పిలుస్తాము. ఎక్కువ మంది ప్రజలు సామాజిక నియమాలను ఆమోదిస్తారు. అయితే ప్రతి వ్యక్తి ఈ నియమాలను ఆమోదిస్తాడని చెప్పలేను. కొందరు వ్యక్తులు వీటిని ఆమోదించరు. పైగా ఆమోదిత ప్రమాణాలకు భిన్నంగా, వ్యతిరేకంగా ప్రవర్తిస్తుంటారు. ఈ ప్రవర్తననే విచలితత్వము (Deviance) అంటాము. సామాజిక శాస్త్రములో విచవితత్వము అనే పదాన్ని ఈ క్రింది పరిస్థితులకు అన్వయిస్తారు.

1. ఒక వ్యక్తి ప్రవర్తన ఆమోదితం కానిదై ఉండాలి.
2. సమాజ సభ్యులు భరించ లేనంతగా వితలితత్వం ఉండాలి.

విచవితత్వము కొన్నిసార్లు దండనకు గురైతే, మరికొన్ని సార్లు ఉపోక్షించబడుతుంది. అనుగుణ్యత, విచలితత్వము ఒకే నాణేనికున్న బొమ్మ, బొరుసు లాంటివి. అవి సమాజంలో ఎప్పుడూ కలిసే ఉంటాయి.

విచలితత్వము అనేది సాపేక్షిక భావన. ఎందుకంటే ఏ సమాజంలోనూ ఒకే ప్రమాణాలు నిర్దిష్టంగా, శాశ్వతంగా ఉండవు. కాలానుగుణంగా మారుతూ ఉంటాయి. విచలితత్వము అంతే. ప్రమాణాలు మారినప్పుడు విచలితత్వము కూడా మారుతూ ఉంటుంది. అలానే ఒక సమూహంలో విచలితత్వంగా భావించపడేది మరొక సమాజంలో విచలితత్వంగా భావించపడకపోవచ్చు.

**అనుగుణ్యత - అర్థము:** ఆచరణలో అనుగుణ్యత అంటే

(1) సామాజిక ప్రమాణాన్ని లేదా ప్రమాణాలను గౌరవించటం

(2) ప్రమాణాలు ఏ ప్రవర్తననయితే ఆశిస్తాయో ఆ పరిధిలోనే ప్రవర్తించటం.

**అనుగుణ్యత - అర్థము :** ఆచరణలో అనుగుణ్యత అంటే 1. సామాజిక ప్రమాణాన్ని లేదా ప్రమాణాలను గౌరవించటం, 2. ప్రమాణాలు ఏ ప్రవర్తననయితే ఆశిస్తాయో ఆ పరిధిలోనే ప్రవర్తించటం. ఒక వ్యక్తి లక్ష్యాన్ని, మార్గాన్ని ఎప్పుడైతే ఆమోదిస్తాడో, అప్పుడు అనుగుణ్యత అప్రయత్నంగానే చేకూరుతుంది. ఉన్న ఆ విద్యను గౌరవించే వ్యక్తి, కాలేజీలోని నియమాలు పట్టభద్రతకు అవసరమనిపిస్తే, వాటిని వెంటనే ఆమోదిస్తాడు. కాబట్టి అనుగుణ్యత అంటే ప్రమాణాలకనుగుణ్యమైన ప్రవర్తన. ఇది కేవలం ఒక వ్యక్తి బహిర్గత ప్రవర్తనకు మాత్రమే సంబంధించినది కాదు. అది వ్యక్తి అంతర్గత భావనలకు సంబంధించింది కూడా. వ్యక్తుల అంతరాలలో కూడా అనుగుణ్యత ఉన్నప్పుడు మాత్రమే "ఆమోదిత ప్రమాణాల ప్రకారమే ప్రవర్తన" అనేది సాధ్యపడుతుంది. మనం

అనేక పనులను - ఉదా॥ రోడ్డుకు ఎడమవైపే నడవటం, జాతీయ చిహ్నాలను గౌరవించటం వంటివి - అప్రయత్నంగా చేస్తున్నామంటే దానికి కారణం, మన మనస్సులో కూడా అనుగుణ్యాత ఉండటమే.

**అనుగుణ్యతకు కారణాలు :** హారీ ఎమ్. జాన్సన్ ప్రకారం ఈ క్రింది కారణాలు అనుగుణ్యాతకు దోహదపడ్తాయి.

**1. సామాజికీకరణ :** ఒక వ్యక్తి సామాజికీకరణ చెందే కొద్దీ అతనిలో సామాజిక అనుగుణ్యాత ఒక భాగమై పోతుంది. సామాజిక శిక్షణ ఎల్లప్పుడూ అనుగుణ్యాతనే ప్రబోధిస్తుంది.

**2. Installation (పాత్రోచిత ప్రవర్తన ద్వారా అనుగుణ్యాతను సాధించడం) :** ఒక వ్యక్తి పోషిస్తున్న పాత్ర (బాధ్యత), ప్రమాణాలతో ఘర్షణపడి, విచలితత్వానికి దారి తీయవచ్చు. కొన్ని అంతర్గత ఏర్పాట్ల ద్వారా దీనిని నివారించవచ్చు. అని 1. ఏ ఏ ప్రమాణాలయితే వైరుధ్యానికి దారితీస్తాయో, వాటికి కాలానుగుణంగా, పరిస్థితులకనుగుణంగా అన్వయించటం. 2. పాత్రోచితంగా ప్రవర్తించటం. ఉదా॥ ఒక బ్యాంక్ ఆఫీసర్‌ను తీసుకుందాం. అతనికి సంగీతమంటే మోజు. అతని క్రింద పనిచేసే గుమాస్తా సంగీత నిపుణుడు. ఖాళీ సమయాలలో ఆఫీసర్ గుమస్తాను గురువుగా భావించి సంగీతం నేర్చుకోవచ్చు. అతనికి గౌరవం ఇవ్వవచ్చు. కాని ఆఫీసులో ఆఫీసర్‌గాను, గుమస్తా గుమస్తాల ఆప్రవర్తించడం వల్ల వారిద్దరి మధ్య మొత్తం బ్యాంక్‌లో అనుగుణ్యాత దెబ్బతినకుండా ఉంటుంది.

**3. ప్రమాణాల క్రమానుగత శ్రేణి (Hierarchy of Norms) :** ఏ సమాజంలోనయినా ప్రమాణాలు క్రమబద్ధంగా ఉంటాయి. రెండు ప్రమాణాల మధ్య పోటీ ఏర్పడినపుడు, లేదా రెండు పనులలో ఏది ముఖ్యం అన్న ప్రశ్న ఎదురయినపుడు, ఈ క్రమానుగత శ్రేణి సమాధానం చెపుతుంది. ఇది అవ్యక్తిగతం. అంటే ఏ వ్యక్తో తయారుచేసిన క్రమానుగత శ్రేణికాదు. వందల సంవత్సరాల సామాజిక జీవితసారమే. ఈ ప్రమాణాల క్రమానుగత శ్రేణి. తల్లితండ్రులు ముఖ్యమా? పిల్లలపట్ల కర్తవ్యాలేమిటి. ఒక సైనికుడికి మరణం పట్ల, జీవితం పట్ల ప్రాధాన్యత ఏ విధంగా ఉండాలి. మొదలైన ప్రశ్నలన్నింటికి ప్రాధాన్యతా క్రమంలో సమాధానాలు చెప్పబడి వుంటాయి. వాటిని అందరూ ఆమోదించి ప్రవర్తిస్తూ ఉంటారు.

**4. సామాజిక నియంత్రణ :** అనేక రకాలయిన లాంఛనప్రాయమైన, లాంఛనప్రాయం కాని, నియంత్రణా పద్ధతులు అనుగుణ్యాతను సాధిస్తాయి. అనుగుణ్యాతను ధిక్కరించినపుడు శిక్ష ఏమిటో ముందుగానే తెలుసుకాబట్టి, ఎవరూ అనుగుణ్యాత ధిక్కరించటానికి సిద్ధపడరు.

**5. భావజాలం :** ప్రమాణాలకు అనుగుణ్యాత చాలా వరకు భావజాలం మీద కూడా ఆధారపడి ఉంటుంది. భావజాలం ప్రబోధించే విలువలన్నీ పాక్షికంగా ప్రమాణాల ద్వారా కూడా వ్యక్తపరచబడుతూ ఉంటాయి. కాబట్టి భావజాలాన్ని విశ్వసించేలా ప్రమాణాలను కూడా విశ్వసిస్తుంటారు.

**6. స్వార్థం లేదా అవకాశం (vested interest) :** ప్రమాణాలు చాలా సందర్భాలలో హక్కులను కూడా నిర్ధారిస్తుంటాయి. ఆ హక్కులు చాలా సందర్భాలలో సమాజాలలోని కొందరు వ్యక్తులను, హక్కుల పరిధి నుండి తప్పిస్తూ ఉంటాయి. అంటే, ప్రమాణాలపేర కొందరు వ్యక్తులు మాత్రమే ప్రత్యేక హక్కులను అనుభవిస్తూ ఉంటారు. ఈ విధంగా హక్కులను అనుభవించేవారు అనుగుణ్యాతను చాలా ఎక్కువ కల్గి ఉంటారు. వీరి అనుగుణ్యాతకు ప్రధానమైన కారణం వారికే పరిమితమయిన హక్కులను పదిలంగా కాపాడుకోవటమే. భారతదేశంలోని సామాజిక నిర్మితి దీనికి మంచి ఉదాహరణ.

**7. సైద్ధాంతీకరణ (Indoctrination) :** చిన్నపిల్లలుగా ఉన్నప్పటి నుంచే వ్యక్తులలో ప్రమాణాలపట్ల అనుగుణ్యాతను నూరిపోయటాన్ని సైద్ధాంతీకరణ అని అంటారు. దానితో వ్యక్తులు జీవితాంతం ఆ ప్రమాణాలకే కట్టుబడి ఉంటారు. కొన్ని ప్రత్యేక సమయాలలోనే స్నానం చేయటం, బట్టలు శుభ్రపరచుకోవటం, పెద్దలను గౌరవించటం, అసభ్యంగా మాట్లాడకుండా ఉండటం వంటివి ఉదాహరణలు. సామాజికీకరణలో భాగంగా ఇవన్నీ మనకు నేర్పబడతాయి. ఫలితంగా అవి వ్యక్తి దైనందిక జీవితంలో ఒక భాగంగా మారుతాయి.

**8. అలవాటుపడటం (Habitation) :** మనం అనుగుణ్యాత పాటించటానికి కారణం మనం చేసే పనులకు అలవాటు పడి ఉండటమే. మొదట్లో భావజాల ప్రభావంగా ఎదురయ్యే ప్రవర్తన, కాలక్రమేణా అలవాటుగా మారిపోతుంది. పసితనంలో భోజనం చేయగానే నోరు, చేతులు శుభ్రపరచుకోమని బోధిస్తారు. క్రమంగా అది అలవాటుగా మారిపోనుంది. ఒకే పనిని పదే పదే చేయటం వలన అదే

అలవాటుగా మారిపోతుంది. జానపద రీతులన్నీ మనుషులలో ఈ కారణం వలననే అలవాట్లుగా మారిపోతాయి. అలవాటు పడటం అనేది అనుగుణ్యతను బలవత్తరంగా చేసి, అదే కొనసాగటానికి దోహదపడుతుంది.

**ఉపయోగిత్వము (Utility) :** ప్రమాణాలు మనకు ఉపయోగపడతాయి. కాబట్టి మనం వాటిని పాటిస్తాము. అంతేకాకుండా ఇతరులతో ప్రవర్తించే సమయంలో ప్రమాణాలు మనకు సహాయపడతాయి. ఏ కష్టం లేకుండా ప్రవర్తించటానికి దోహదం చేస్తాయి. ట్రాఫిక్‌లో మన ప్రవర్తన ఇందుకు ఉదాహరణ. ట్రాఫిక్ రద్దీగా ఉన్నప్పుడు సిగ్నల్ లైట్లు, ట్రాఫిక్‌ని క్రమబద్ధం చేస్తాయని మనకు తెలుసు. కాబట్టి అందరమూ "రెడ్ లైట్" వెలగగానే ఆగిపోవటము, "గ్రీన్ లైట్" వెలగగానే ప్రయాణాన్ని సాగించటము చేస్తుంటాము.

**సమూహ గుర్తింపు (Group Identification) :** మనం ఏ సామాజిక సమూహానికి చెందుతామో, ఆ సమూహ ప్రమాణాలను ఖచ్చితంగా పాటిస్తాము. ఇతర సమూహాలకు చెందిన ప్రమాణాలను పాటించము. ఎందుకంటే, మన సమూహప్రమాణాలను పాటించడం ద్వారా "సమూహంలోని వారము" లేదా "మన సమూహము" అన్న భావన మనలో కలిగి మానసిక శక్తిని ఇస్తుంది. ప్రమాణాలలో మనకు కొన్ని నచ్చకపోయినా "సమూహ భావన" కొరకు వాటిని మనం పాటిస్తూ ఉంటాము. ఈ కారణం కూడా సామాజిక అనుగుణ్యతకు దారితీస్తుంది.

కొన్ని సందర్భాలలో మనం ఏ సమూహంలో అయితే భాగం కావాలని అనుకుంటున్నామో, ఆ సమూహ ప్రమాణాలను అనుకరించటం మొదలుపెడతాము. మెర్టన్ అనే సామాజిక శాస్త్రవేత్త వీటికి "రిఫరెన్స్ గ్రూప్స్" అని పేరు పెట్టాడు. లాయర్ల సమూహాలు, డాక్టర్ల సమూహాలు దీనికి ఉదాహరణ. వైద్య విద్యార్థి తన ప్రవర్తనని "వైద్యుల సమూహ" ప్రమాణాలకు అనుగుణ్యంగా ఉండే విధంగా జాగ్రత్తపడతాడు.

**విచలితత్వము - అర్థం, నిర్వచనాలు :** సామాజిక సుస్థితి ఎప్పుడూ ఆమోదించబడిన సామాజిక నియంత్రణ, సామాజికీకరణ పై ఆధారపడి కొనసాగుతూంటుంది. సమాజంలో చాలా మంది సభ్యులు ప్రమాణాలకనుగుణంగా తమ పనులు చేస్తూ ఉంటారు. అయితే అందరు సభ్యులు అన్ని వేళలా ప్రమాణాలను గౌరవిస్తూ జీవించటం సాధ్యంకాదు. కొందరు ప్రమాణాలను ధిక్కరిస్తారు. వాటికి వ్యతిరేకమయిన రీతిలో జీవనాన్ని కొనసాగిస్తుంటారు. వీరి ప్రవర్తననే విచలితత్వము (deviance) అని పిలుస్తాము. యంగ్ మరియు మాక్ అనేవారి అభిప్రాయంలో " ఏ ప్రమాణము అన్ని వేళలా గౌరవించబడదు. ఏ వ్యక్తి కూడా అన్ని ప్రమాణాలకు అనుగుణ్యంగా ఉండడు" కాబట్టి నియమాలకు, ప్రమాణాలకు వ్యతిరేకంగా ప్రవర్తించడం అనేది అన్ని సమాజాలలోను ఉంటుంది. మోసం, నిజాయితీ లేకపోవటం, అక్రమ ప్రవర్తన, వైరం, అనైతికత, మోసం, దొంగతనం, దోపిడి, లంచగొండితనం, క్రౌర్యం, జూదం, తాగుబోతుతనం వంటివి చాలా సహజం. విచలితత్వం ఏదో ఒక రూపంలో అన్ని చోట్లా కన్పిస్తూనే ఉంటుంది.

**నిర్వచనాలు :**

1. హార్టన్ మరియు హంట్, "ఆనవాయితీగా వస్తున్న ప్రమాణాలకు అనుగుణ్యంగా ఉండలేవకపోవటం విచలితత్వం".
2. ఆర్వెలి జి. బ్రిమ్ జూనియర్ : " ఇతరుల అంచనాలకు భిన్నంగా ఉండటాన్ని విచలితత్వం అని నిర్వచించవచ్చును."
3. లూయిస్ వెస్టాన్ : "సమూహ ఆశయాలకు, ప్రమాణాలకు వ్యతిరేకంగా ప్రవర్తించటాన్ని విచలితత్వం అని నిర్వచించవచ్చు".
4. "ప్రవర్తన ఆమోదిత దిశలో వున్న పరిస్థితులలో, సమాజం యొక్క భరించే శక్తిని మించిపోయిన పరిస్థితులలో" విచలితత్వం అనే మాటను వాడవచ్చునని ఎమ్.బి. క్లినార్డ్ భావించాడు.

విచలితత్వ సిద్ధాంతాలు : విచలితత్వాన్ని వివరించటానికి సామాజిక శాస్త్రవేత్తలు ఎన్నో సిద్ధాంతాలను ప్రతిపాదించారు. వాటిలో ముఖ్యమయిన సిద్ధాంతాలు క్రింద వివరించబడినవి.

**జైవిక సిద్ధాంతము (Biological Theories) :** 18 వ శతాబ్ది ఆఖరి దశాబ్దంలో (1891) సిజేర్ లాంబ్రోసో (Cesare Lambroso) నేర ప్రవర్తనకు కొన్ని భౌతిక లక్షణాలను ఆపాదించాడు. భౌతిక కారణాల వలన ప్రజలు కొన్ని పనులు చేయకతప్పదని అతని వాదన. మానవజాతి పరిణామ క్రమంలోని తొలిదశలో ఈ "నేరప్రవృత్తి లక్షణాలను గమనించవచ్చును. పొడవాటి క్రింది దవడ, పలుచటి గడ్డం, నెప్పిని భరించగల్గటం వీరి లక్షణాలు. లాంబ్రోసో సిద్ధాంతం పలువురి ఆమోదాన్ని పొందింది. అనేక మంది సామాజిక శాస్త్రజ్ఞులు

ఈ ధోరణినే కొనసాగించారు. విలియమ్ హెచ్. షెల్డన్ (1940) అనే అమెరికా మానసిక శాస్త్రజ్ఞుడు మూడు రకాల శరీర లక్షణాలను, ఆ లక్షణాలు గల వ్యక్తుల ప్రవర్తనను గుర్తించాడు. అవి :

**1. ఎండోమార్ఫ్ (Endomorph) మానవులు** : సున్నితమైన గుండ్రంగా ఉండే శరీరం కలవారు. కలుపుగోలుతనం, హుషారుగా ఉండటం, హీనమైన పనులు చేయటం వీరి లక్షణాలు.

**2. మెసోమార్ఫ్ (Mesomorph) మానవులు** : గట్టిగా, గుండ్రంగా లేకుండా (angular) ఉండే శరీరం కలవారు. అసహనం, ఎక్కువ శక్తి, సున్నితం కాని మనస్తత్వం వీరి లక్షణాలు.

**3. ఎక్టోమార్ఫ్ (Ectomorph) మానవులు** : సన్నగా, శక్తిలేనట్లుగా (fragile) ఉండే శరీరం కలవారు. దీర్ఘాలోచన, ఆందోళన, సున్నితత్వం వీరి లక్షణాలు.

పునర్ నిర్మాణ కేంద్రంలో వున్న 200 మంది పిల్లలను పరిశీలించి షెల్డన్ మెసోమార్ఫ్ శరీరం కలవారు విచలితత్వాన్ని కల్గిఉంటారని భావించాడు.

అయితే కాలం గడిచేకొద్దీ ఈ సిద్ధాంతానికి ప్రాచుర్యం తగ్గిపోయింది. భౌతిక కారణాల కన్నా మానసిక, సామాజిక కారణాలు నేరప్రవృత్తికి, విచలితత్వానికి ఎక్కువ దోహదపడతాయని భావించడం జరిగింది. లింగనిర్ధారణకు ఆధారమైన క్రోమోజోములలో ఏర్పడే మార్పు విచలితత్వానికి దారి తీస్తుందని ఈ మధ్య జరిగిన పరిశోధనలు వెల్లడిచేస్తున్నాయి.

మామూలుగా ఒక స్త్రీకి రెండు x క్రోమోజోములు ఉంటాయి. కాని కొన్ని సార్లు xxy, xyy, xxxy, xxyy క్రోమోజోములు ఏర్పడతాయి. డెన్మార్క్ దేశపు నేరస్తుల మీద విట్కిన్ అతని అనుచరులు చేసిన అధ్యయనం (1976) ప్రకారం xyy క్రోమోజోములున్న వారు ఎక్కువ మంది అని తేలింది. అయితే వీరెవరూ వ్యక్తులకు హాని చేయలేదు. కేవలం వస్తువులనే దొంగిలించారు. కాబట్టి xyy వారిని నేరస్థులగా ముద్ర వేయటానికి సాక్ష్యం తక్కువని విట్కిన్స్ అభిప్రాయపడ్డాడు. xyy పురుషులు చూడటానికి భయంకొలిపే కళ్ళు కల్గి ఉంటారు కాబట్టి వారు ఎక్కువగా పట్టుబడుతున్నారు కాని, నేరస్థులలో వారి సంఖ్య ఎక్కువ ఏ మాత్రం కాదని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.

**మానసిక సిద్ధాంతాలు** : నేరప్రవృత్తికి, మానసిక లక్షణాలకు సంబంధాన్ని కనుక్కోవటానికి ప్రయత్నం జరిగింది. తొలితరపు మానసిక శాస్త్రవేత్తలు విచలితత్వానికి, మానసిక లోపం, దిగజారిపోవటం, చపల చిత్తం, సైకోపతి వంటి లక్షణాలు కారణమని భావించారు. ప్రపంచ ప్రఖ్యాత మానసిక శాస్త్రవేత్త అయిన ఫ్రాయిడ్ " న్యూనతా భావం ఉన్న నేరగాళ్ళు " అనే భావనను గుర్తించాడు. ఈ భావన ప్రకారం న్యూనతా భావం ఉన్నవారు వారి న్యూనతా భావం వారికి హాని చేస్తుందన్న భయంతో, ముందుగానే దొరికి పోవటానికి ప్రయత్నం చేస్తుంటారని ప్రతిపాదించాడు.

కాని 1950లలో జరిగిన పరిశోధనలు నేరానికి, మానసిక లక్షణాలకు సంబంధం లేదని నిరూపించాయి. స్క్యూస్లర్, క్రెస్సె (Schuessler and Cressey) అనే మానసిక శాస్త్రవేత్తలు విస్తారంగా పరిశోధనలు జరిపి నేరగాళ్ళలో మాత్రమే కనుపించే వారికే పరిమితమయిన ఏ ఒక్క మానసిక లక్షణం కూడా లేదని చెప్పారు. మరికొందరు శాస్త్రవేత్తలు వ్యక్తిత్వం, ప్రేరణ వచలితత్వాన్ని కలిగిస్తాయని భావించారు. కోహెన్ అనే శాస్త్రజ్ఞుడు అనేక విధాలయిన సామాజిక, మానసిక కారణాలు నేరప్రవృత్తికి దారితీస్తాయని భావించాడు.

**సామాజిక సిద్ధాంతాలు** : ఏ ఏ సామాజిక, సాంస్కృతిక కారణాల వలన మనిషి విచలితత్వాన్ని కల్గిఉంటాడో వివరించటానికి ఈ సిద్ధాంతాలు ప్రయత్నించినవి.

**అవిమతి సిద్ధాంతము (Anomie Theory)** : దీనిని డర్క్ హైమ్ తన ప్రఖ్యాతిగాంచిన ఆత్మహత్యల సిద్ధాంతములో ప్రతిపాదించాడు. సామాజిక నియమాలు మనుషుల జీవితాలను శాసిస్తూ ఉంటాయని, కనుక ప్రజలకు తమ నుండి ఇతరులు ఏమి కోరుకుంటున్నారు, ఇతరుల నుండి తామేమి కోరుకుంటున్నాము అన్న విషయాలు తెలుసునని వాదించాడు. అయితే ఈ నియమాలు ఎప్పుడైతే తమ శక్తినికోల్పోతాయో, ఎప్పుడు నియంత్రణ దెబ్బతింటుందో అప్పుడు కొందరు ఆత్మహత్యలకు పాల్పడతారని వాదించాడు. వ్యాపారం

దెబ్బతిన్నప్పుడు, ద్రవ్యోల్బణం పెరిగిపోయినపుడు, ప్రజల మనోభావం దెబ్బతిని వారు నిస్పృహకు, నిరాసక్తతకు గురవుతారని అభిప్రాయపడ్డాడు. తన వాదనను సమర్ధించుకోవటానికి డర్క్‌హైమ్, ఆత్మహత్యల సంఖ్య ఆర్థిక సంక్షోభ కాలంలో మామూలు కాలంలో కన్నా ఎక్కువ వుంటుందని దత్తాంశాల సహాయంతో నిరూపించాడు.

డర్క్‌హైమ్ సిద్ధాంతాన్ని చాలా మంది ఆమోదించకపోయినప్పటికి సామాజిక అవ్యవస్థత విచలిత్వానికి దారితీస్తుందన్న అభిప్రాయాం మాత్రం కొనసాగింది. అనేక మతాల వారు, జాతుల వారు కలసి జీవిస్తున్నపుడు, వారి మత భావ సమైక్యత లోపిస్తుంది. అదే విధంగా వలసలు ఎక్కువగా ఉన్నప్పుడు, నాగరీకరణ ఎక్కువయినపుడు సామాజిక సంక్లిష్టత ఏర్పడినపుడు, జూద, తాగుడు వంటి వాటిపై ఏకాభిప్రాయం ఏర్పడని విధంగా సమూహాలు కలసిపోయినపుడు, సామాజిక అవ్యవస్థత ఏర్పడి, క్రమంగా అది విచలితత్వానికి దారితీస్తుంది. షా, మెకే (Shaw & Mekay) అనే రచయితల అభిప్రాయంలో రకరకాల గత చరిత్ర కల (back ground) అనేక సమూహాలు కలసి నివసించే నగరాలలో చిన్నపిల్లలలో నేరప్రవృత్తి ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. కొహెన్, షార్ట్‌ల అభిప్రాయంలో నగరీకరణ వలన పరస్పర విరుద్దమయిన సాంస్కృతిక విలువలు ఏర్పడి, ఒకే విధమయిన నియమాలను నిర్దేశించటం కష్టం అవుతుంది. అంతేకాకుండా వ్యక్తుల ప్రవర్తనను నిర్దేశించటానికవసరమయిన ఒకే కొలమానం (single standard) సాధ్యం కాదు. ఫలితంగా విచలితత్వానికి ఆస్కారం ఏర్పడుతుంది.

**మెర్టాన్ ప్రతిపాదించిన అనిమితి సిద్ధాంతము (Merton's Theory of Anomie) :** ఒక సంస్కృతి యొక్క లక్ష్యం, ఆ లక్ష్యాన్ని సాధించటానికి ఆమోదిత మార్గాలు లేకపోవటం విచలితత్వానికి దారి తీస్తుంది. అమెరికా వారిజీవితం దీనికుదాహరణ. ధనాన్ని సంపాదించటం అమెరికా ప్రజల లక్ష్యం. దానికి ఆమోదిత మార్గాలు మంచి విద్య, వ్యాపారం, లేదా న్యాయ సంస్థలను(law firms) కల్గి ఉండటం. అయితే వాస్తవ జీవితంలో పై మూడు మార్గాలు అందరికి అందుబాటులో వుండవు. దానితో ఏ విధంగా అయినా సరే ధనాన్ని సంపాదించాలి అన్నది లక్ష్యంగా మారి విచలితత్వాన్ని ప్రోత్సహిస్తుంది. దానితో ప్రజలు అనేక అనామోదిత, నేరమయమయిన మార్గాలను ఎంచుకొని ధనార్జనకు పాల్పడతారు.

**సాంస్కృతిక సిద్ధాంతాలు :** సామాజిక సిద్ధాంతాలు "విచలితత్వం" వైపుకు ఒక వ్యక్తి ఏ విధంగా బలవంతంగా నెట్టబడుతున్నాడో చర్చిస్తే, సాంస్కృతిక సిద్ధాంతాలు ఒక వ్యక్తిని "విచలితత్వం" ఏ విధంగా ఆకర్షిస్తుందో తెలియజేస్తాయి.

సెలిన్ (Sellin) అభిప్రాయంలో కొన్ని సాంస్కృతిక సమూహాలు, సమాజంలోని ఇతర సమూహాలు ఆమోదించే ప్రమాణాలను ఆమోదించవు. దానివలన ఆ సమూహాలకు, మిగిలిన సమాజానికి మధ్య ప్రమాణాలలో వైరుధ్యం వస్తుంది. ఉదా॥ కొన్ని సమూహాలు పోలీస్ వ్యవస్థను నిరంకుశమైన, అవినీతి పరమైన వ్యవస్థగా భావిస్తే, మిగిలిన సమాజం అదే వ్యవస్థను శాంతిని కాపాడే వారుగా భావిస్తుంది. సహజంగానే మొదటి రకం సమూహాలు, మిగిలిన సమాజం నియమాలను ధిక్కరించటం మొదలుపెడ్తాయి.

సదర్‌లాండ్ (Southerland) అనే రచయిత అభిప్రాయంలో చెడు సహవాసాలకు, చెడ్డ వ్యక్తులకు దగ్గరగా జరగటం వలన "విచలితత్వం" కలవారి సంఖ్య పెరుగుతూ వుంటుంది. నగరాలలోని యువకులు తరచుగా బజారు మూకలతో, మాదకద్రవ్యాలను సరఫరా చేసే వారితో, వ్యభిచారిణులతో దగ్గర సంబంధానికి ఇష్టపడతారు కాని, తల్లితండ్రుల మాటలనో, బాగా చదువుకోమని చెప్పేవారి మాటలనో వినటానికి ఇష్టపడరు. క్రమంగా నేరప్రవృత్తి గల వారితో సన్నిహిత సంబంధాలను పెంచుకోవటం ద్వారా, ఎక్కువ మంది విచలితత్వానికి అలవాటు పడటం ప్రారంభిస్తారు. కోవార్డ్, ఓహ్లిన్ (Cloward and Ohlin) లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. సామాజిక అవ్యవస్థ, నిస్పృహకాకుండా, విచలితత్వ ప్రవర్తనలో కల ఆకర్షణ ఎక్కువ మందిని నేరప్రవృత్తి గల వారిగా మారుస్తుందని వాదించారు. కొన్ని సందర్భాలలో, విజయవంతంగా నేరాలను చేస్తున్నవారిని ఆదర్శంగా తీసుకొని యువకులు తాము కూడా నేర ప్రపంచంతో సంబంధం పెట్టుకుంటారు. నేరప్రవృత్తి గలవారికి అధికారం, శక్తి, గౌరవం లభించే పరిస్థితులు ఏర్పడినపుడు, సహజంగానే ఎక్కువమంది నేరప్రవృత్తి వైపు ఆకర్షితులవుతూ ఉంటారు. నేర ప్రపంచంలో డబ్బు సంపాదించే మార్గాలు ఎక్కువయినపుడు ఈ ప్రమాదం కూడా పెరిగిపోతూ వుంటుంది.

**"నేరముద్ర" సిద్ధాంతాలు (Labeling Theories) :** ఈ సిద్ధాంతం ప్రకారం నేరం, నేరప్రవర్తన వ్యక్తి జైవిక, సామాజిక, సాంస్కృతిక

లక్షణాల కోసం బంధించింది కాదు. ఇది కేవలము బలమైన వారు తమ కిష్టం లేని వారి మీద "నేరగాడు" అని ముద్ర వేయటం వలన జరిగేవి.

హోవార్డ్ బెకర్ అనే శాస్త్రజ్ఞుడు తన "Outsiders" అనే పుస్తకంలో ఈ విషయాన్ని ప్రతిపాదించాడు. అతని అభిప్రాయంలో, సమాజంలోని బలమైన సమూహాలు (శాసనసభ్యులు, న్యాయమూర్తులు, వైద్యులు మొదలయిన వారు) తమ కనుకూలమయిన ప్రమాణాలను సమాజంపై బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తారు. ఆ ప్రమాణాలు అందరికీ ఆమోదమా ? కాదా? అన్న ప్రశ్న వేసుకోకుండా బలవంతంగా వారి అభిప్రాయాలే "అనుగుణ్యత"కు ఆధారమని చెప్తారు. సమాజంలో ఎవరైతే వారి అభిప్రాయాలను, నియమాలను ఉల్లంఘిస్తారో వారినందరూ "విచలితత్వ" వ్యక్తులు అని ముద్ర వేస్తారు. కాబట్టి "విచలితత్వం" అనేది బలమైన సమూహం, బలహీన సమూహం మీద వేసే ముద్ర తప్ప మరేమీ కాదు అని హోవార్డ్ బెకర్ వాదన.

**ఘర్షణ దృక్పథము (Conflict Approach) :** "రాడికల్ క్రిమినాలజిస్టులు" గా తమకు తామే ప్రకటించుకున్న ఒక సామాజిక శాస్త్రజ్ఞుల బృందం ఈ ధృక్పథాన్ని ప్రతిపాదించింది. ఆమోదించబడిన చట్టాలను ధిక్కరించుటమే వేదము అన్న అవగాహనపై ఆధారపడిన ధృక్పథాల నన్నింటిని వీరు వ్యతిరేకిస్తారు. చట్టాలు చేయటం, చట్టాలను అమలు చేయటం అనే ప్రక్రియే సమూహాల మధ్య వున్న సంఘర్షణకు గుర్తు అని వీరు వాదిస్తారు. ఆస్టిన్ టర్క్ అనే శాస్త్రవేత్త ఈ క్రింది ఉదాహరణ ద్వారా పై సిద్ధాంతాన్ని సమర్ధిస్తాడు. అందరి విషయంలో కాకుండా కొద్ది మంది పౌరుల ప్రవర్తన విషయంలోనే అధికారులు శిక్షను అమలు పరుస్తారు. ఉదా పోలీసులు తమ స్వంత ఉపసంస్కృతి (ఉదా॥ స్వలింగ సంపర్క నిషేధము)ని ధిక్కరించిన వారినే శిక్షిస్తారు కాని, వారికి ఇష్టమైన విషయాలలో చట్టాలను ధిక్కరించినా, ధిక్కరించిన వారిని శిక్షించరు. ఉదా॥ పోలీసులకు "పౌరహక్కులు అందరికీ వుండాలి" అన్న చట్టం మీద విశ్వాసం ఉండదు. ఎవరైనా పౌరహక్కులను ఉల్లంఘిస్తే అది చట్టవిరుద్ధమయినా, వారికి ప్రియమైంది కాబట్టి, ఉల్లంఘించిన వారిని శిక్షించరు. అదే విధంగా పోలీసుల ప్రతాపం ఎప్పుడూ బీదవారి మీద, శక్తిహీనుల మీద మాత్రమే చూపబడుతుంది కాని, బలవంతుల మీద చూపబడదు.

మార్క్సిస్టు దృక్పథం నుండి క్విన్నీ ఇదే విషయాన్ని పరిశీలించి, చట్టాలు, వాటి అమలు శిక్షలు వంటివి పాలక వర్గం, పాలితుల మీద ప్రయోగించే అస్త్రాలు అని వారించాడు. మనమిప్పటిదాకా చదివిన సిద్ధాంతాల కన్నా, ఈ "రాడికల్ దృక్పథం" పూర్తిగా భిన్నమైంది. ఈ దృక్పధం "విచలితత్వాన్ని" నియమ ఉల్లంఘనగా పరిగణించరు. వీరందరూ పెట్టుబడిదారీ సమాజం మీద తిరుగుబాటు చేసేవారే కాని, విచలితులు కారు అని ఈ సిద్ధాంతం వాదిస్తుంది.

ప్రస్తుతం విచలితత్వాన్ని నిర్ధారించటంలో గణనీయమయిన మార్పు వచ్చింది. కొద్దికాలం క్రితం వరకు సామాజిక శాస్త్రవేత్తలు, ప్రజలు ఎందుకు, ఎలా విచలితులు అవుతున్నారు? అన్న విషయం మీద శ్రద్ధ చూపితే, సమకాలీన సామాజిక శాస్త్రజ్ఞులు, అమలులో వున్న సామాజిక ఏర్పాట్లను తీవ్రంగా విమర్శిస్తూ, మారవలసింది వ్యక్తి గాని సమాజం కాదు అన్న భావనను వ్యక్తపరుస్తున్నారు.

**విచలితత్వంలోని రకాలు (Types of Deviance) :** ఏది విచలితత్వ ప్రవర్తన అన్న విషయాన్ని నిర్ధారించటం అంత తేలికయిన విషయం కాదు. గర్భపోనం నుండి పంది మాంస భక్షణ దాకా ఎన్నో విషయాలు కొందరిచేత విచలితత్వంగాను, మరికొందరి చేత విచలితత్వంకాని వాటి గాను, భావించబడుతున్నాయి. కాబట్టి ఏది విచలితత్వం అనే విషయం ప్రవర్తనపై కాక, పరిశీలకునిపై చాలా వరకు ఆధారపడి ఉంటుంది. అయినప్పటికీ మానభంగం, మాదకద్రవ్య వాడకం వంటివి అందరిచేత "విచలితత్వం"గా పరిగణింపబడుతున్నాయి.

రాబర్ట్ మెర్టాన్ చేసిన విచలితత్వ వర్గీకరణ చాలా మంది ఆమోదం పొందింది. ఇంతకు ముందే మనం తెలుసుకొన్నట్లు, మెర్టాన్ ప్రకారం విచలితత్వం అంటే, అనియత అంటే ఆమోదిత లక్ష్యాలు మరియు వాటిని సాధించేందుకు సమాజం ఆమోదించిన మార్గాల మధ్య వున్న వైరుధ్యం. ఒక వ్యక్తి లక్ష్యాలను ఆమోదిస్తున్నాడా? తిరస్కరిస్తున్నాడా? మార్గాన్ని ఆమోదిస్తున్నాడా? లేక లక్ష్యాన్ని మార్గాన్ని రెంటిని తిరస్కరిస్తున్నాడా అనే విషయాల ప్రాతిపదికగా విచలితత్వాన్ని వర్గీకరించాడు. పూర్తి అనుగుణ్యత అంటే లక్ష్యాన్ని, మార్గాన్ని ఆమోదించడం. రెండవ పద్ధతి లక్ష్యాన్ని ఆమోదించి, మార్గాన్ని నిరాకరించటం. ఈ క్రింది పట్టికలో చూపిన విధంగా మెర్టాన్ విచలితత్వాన్ని 5 రకాలుగా వర్గీకరించాడు.

మెర్టాన్ విచలితత్వ వర్గీకరణ

| అనుకరించే పద్ధతి (Modes of Adaptation) | సాంస్కృతిక లక్ష్యాలు (Cultural goals) | వ్యవస్థీకృత మార్గాలు లేదా ఆమోదిత మార్గాలు (institutionalised means) |
|---|---|---|
| అనుగుణ్యత | + | + |
| లక్ష్యాల ఆమోదం, మార్గ తిరస్కారం (Innovation) | + | - |
| లక్ష్యాల ఆమోదం, తిరస్కారం, మార్గాల ఆమోదం (Ritualism) | - | + |
| లక్ష్యాల మార్గాల తిరస్కారం (Retreatism) | - | - |
| లక్ష్యాల, మార్గాల తిరస్కారమే కాక, నూతన లక్ష్యాల, మార్గాల ప్రతిపాదన | ± | ± |

+ ఆమోదం, - = తిరస్కారం

**నవకల్పన - ఇన్నోవేషన్ (Innovation) :** సమాజం కొన్ని లక్ష్యాలను, వాటిని సాధించటానికి మార్గాలను నిర్ధారిస్తుంది. వాటిని సమాజ సభ్యులు ఆమోదిస్తే అది పూర్తి అనుగుణ్యత. కాని కొందరు వ్యక్తులు లక్ష్యాలను మాత్రం ఆమోదించి మార్గాలను ఆమోదించరు. లక్ష్యాలను సాధించటానికి, వారి స్వంత మార్గాలను అనుసరిస్తారు. ఆ మార్గాలు మంచివయి, లక్ష్యసాధనకు సకారాత్మకంగా (Positive) ఉపయోగపడేవయితే అందరూ మెచ్చుకుంటారు. లేకపోతే, వాటిని అందరూ తిరస్కరిస్తారు. నూతన మార్గాలు ఎప్పుడైతే, చెడు ఫలితాలనిస్తాయో (దొంగతనం చేసి డబ్బు సంపాదించటం, వ్యభిచరించటం ఉదాహరణలు), ఆ మార్గాలను పాటించిన వారిని విచలితులు అని పిలుస్తారు.

**రిట్యువలిజమ్ :** లక్ష్యాలను తిరస్కరించటం, మార్గాలను మాత్రమే గౌరవించటం దీని లక్షణం. లక్ష్యాలను తిరస్కరించినా, పైకి మాత్రం వాటి పట్ల గౌరవం ఉన్నట్లుగానే ప్రవర్తిస్తుంటారు. వీరు మార్గాలను నియమాలను, ఎక్కువ గౌరవిస్తూ ఉంటారు. వీరు ఎప్పుడూ విజయాన్ని కోరుకోరు, ఆకాంక్షలను కుదించుకొని జీవిస్తూ ఉంటారు.

**రిట్రీటిజమ్ :** లక్ష్యాలను, మార్గాలను రెండింటిని తిరస్కరించటం, మరోమాటలో చెప్పాలంటే సామాజిక జీవితం నుండి వెనక్కితగ్గటం, నిర్లిప్తతా భావన, మంచి మార్గం ద్వారా ఫలితాల కొరకు ప్రయత్నించరు, చెడు మార్గం ద్వారా ఫలితాన్ని ఆశించరు. కాబట్టి రిట్రీటిసమ్ అంటే లక్ష్యాన్ని (విజయాన్ని) గౌరవ ప్రదమయిన కార్యకలాపాలను తిరస్కరించటం, రాబర్ట్ మెర్టాన్ తిరుగుబోతులు, తాగుబోతులు, మాదకద్రవ్యాలకలవాటుపడినవారు ఈ తరహాకు చెందుతారని చెప్పాడు.

**రెబెలియన్ :** ఈ పద్ధతిలో ఆచరణలో వున్న లక్ష్యాలను, మార్గాలను ధిక్కరించటమే కాక, వాటి స్థానంలో నూతన లక్ష్యాలను, మార్గాలను స్థాపించే ప్రయత్నం జరుగుతుంది. ఈ ప్రయత్నం చేసే వారిని "తిరుగుబాటుదారులు" (Rebels) అని అంటారు. లక్ష్యాల నుండి వెనక్కు తగ్గబడుట, వీరు వేరే విలువలకు ప్రమాణాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తారు. ఆచరణలో ఉన్న ప్రమాణాలు పనికిరావని, చూచిన ప్రమాణాల సాయంతో సమాజాన్ని పునర్నిర్మించాలని వీరు కోరుకుంటారు. అవసరమయితే సామాజిక క్రమత (order)ను పూర్తిగా నాశనం చేసి నూతన క్రమతను కోరుకుంటారు. చేయవల్సిన గొప్ప పనులు చాలా ఉన్నాయని విద్యను విస్మరించే విద్యార్థి చిన్న తిరుగుబాటుకు ఉదాహరణయితే, సామాజిక మార్పుకు జరిగే రాజకీయ తిరుగుబాట్లు మతపరమైన తిరుగుబాట్లు దీనికి పెద్ద ఉదాహరణలు.

**విచలితత్వానికి దోహదపడే అంశాలు** (Factors Facilitating Deviance) : హెచ్. ఎమ్. జాన్సన్ హాడ్(H.M. Johnsonhad) ఈ క్రింది అంశాలను విచలితత్వానికి దోహదపడే అంశాలుగా గుర్తించాడు.

**1. లోపభరిత సామాజికీకరణ** (Faulty Socialisation) : వ్యక్తి సమూహము యొక్క ప్రమాణాలకు అనుగుణ్యతను కల్గిఉండటాన్ని సామాజికీకరణ అని అంటాము. ఒక వ్యక్తికి ఆ అనుగుణ్యత లేకపోతే దాన్ని విచలితత్వమని అంటాము. సామాజికీకరణకు బాధ్యులయిన సంస్థలు (agents) తమ విధిలో విఫలమవటం దీనికొక కారణము. కొన్ని సార్లు సామాజికీకరణ ఏజెంట్లు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, తెలిసో, తెలియకో, బహిరంగంగానో, రహస్యంగానో విచలితత్వాన్ని ప్రోత్సహిస్తుంటాయి. పార్సన్స్ అభిప్రాయంలో, సామాజికీకరణ వైఫల్యం వలన క్రింది తరగతుల ప్రజలలో విచలితత్వం ఎక్కువగా కన్పిస్తుంది.

**2. బలహీనమయిన బహుమతులు, శిక్షలు** (Weak Sanctions) : అనుగుణ్యతను ప్రోత్సహించే బహుమతులు (rewards) కాని, విచలితత్వానికి గాని లభించే శిక్షలు కాని ప్రభావవంతంగా లేనపుడు కూడా విచలితత్వం పెరుగుతుంది.

**3. బలహీన అమలు** (Poor Enforcement) : శిక్షలు అమలు జరుపబడుతున్నప్పటికి, అవి విచలితత్వాన్ని నిరోధించగల శక్తి లేనపుడు, భయపడవలసినంత స్థాయిలో శిక్షలు లేనపుడు, శిక్షలు అమలుపరచటానికి అవసరమయిన ఉద్యోగులు లేనపుడు కూడా విచలితత్వం పెరుగుతుంది. ఉదా॥ ట్రాఫిక్‌ను నియంత్రించటానికి అవసరమయినంత మంది పోలీసులు లేనపుడు చాలా మంది ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించటానికి సిద్ధపడతారు.

**సమర్థించుకోవటం** (Ease of Rationalisation) : ప్రమాణాలను ధిక్కరించేవారు వారి ఆత్మసంతృప్తి కోసం అనేక కారణాలను సృష్టించి వారి ధిక్కారాన్ని సమర్థించుకుంటూ ఉంటారు. ఈ సమర్ధననే "ego defence" (స్వయం సంతృప్తి) అంటాము. లంచాలు తీసుకునే ఉద్యోగులు, తమ న్యూనతా భావాన్ని పోగొట్టుకొనటానికి, జీతాలు చాలా తక్కువ కాబట్టి లంచాలు తప్పటం లేదని బుకాయించి, దాని నుండి ఆత్మసంతృప్తిని పొందుతారు.

**5. న్యాయవ్యతిరేక, అవినీతితో కూడిన నియమాల అమలు** (unjust and corrupt enforcement) : న్యాయవ్యవస్థ మీద నియమాలను అమలు చేసే వారిలో న్యాయబద్ధత లోపించినపుడు, అవినీతి పెరిగిపోయి కొందరికి మాత్రమే శిక్షలు పడుతున్నపుడు, సహజంగా ప్రజలకు "ప్రమాణాల"పై విశ్వాసం సన్నగిల్లుతుంది.

**6. సామాజిక నియంత్రణ ఏజెన్సీలలో స్పష్టత లోపించటం** (Amibiralence of the Agents of Social Control) : ఒకే వ్యక్తిలో పరస్పర విరుద్ధమయిన భావనలు, దృక్పథాలు ఉన్నపుడు విచలితత్వం పెరుగుతుంది. ఉదా॥ ఒక డాక్టరు స్త్రీలను గౌరవింపదగినవారుగా, ప్రేమించదగిన వారుగా, కామించదగినవారుగా భావిస్తున్నాడనుకుందాం. అపుడు అతను తన వద్దకు వైద్యానికి వచ్చే స్త్రీలను కామదృష్టితో చూస్తాడు. వారిపై లైంగిక అత్యాచారానికయినా సిద్ధపడతాడు. ఇటువంటి విరుద్ధ భావనల వలన వ్యక్తులలో తెలియకుండానే విచలితత్వానికి దారి తీసే లక్షణాలు పెరుగుతూ ఉంటాయి.

**7. ఉపసంస్కృతి - విచలితత్వము** (Subcultural support of Deviance) : మనం ఇంతకుముందే తెలుసుకున్నట్లు సమాజంలో అనేక సమూహాలుంటాయి. ప్రతి సమూహానికి దాని స్వంత విలువలు, విశ్వాసాలు, ప్రమాణాలు ఉంటాయి. అదే సమయంలో కొన్ని సమూహాల ప్రమాణాలు సామాజిక ప్రమాణాలుగా భావించబడుతున్న వాటితో ఏకీభవించకపోవచ్చు. వీటినే ఉపసంస్కృతులు అని అంటాము. ఈ ఉపసంస్కృతి గల ప్రజలు తమ విలువలకే అనుగుణ్యంగా ఉండి, మెజారిటి ప్రజల విలువలను ధిక్కరిస్తారు. ఎక్కడైతే ఉపసంస్కృతులు బలంగా కొనసాగుతూ ఉంటాయో అక్కడ విచలితత్వం తప్పదు.

**8. విచలిత సమూహానికి విధేయత** (Sentiment of Loyalty to the Deviant Group) : విచలిత సమూహంలో సభ్యుడయిన వ్యక్తి ఆ సమూహానికే విధేయతను ప్రకటిస్తాడు. ఆ సమూహంలో ఉంటూ, దానిని వ్యతిరేకించటం, ద్రోహంగా భావిస్తాడు. అంతేకాకుండా విచలిత సమూహానికి విధేయత చూపి పని సభ్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తారు. ఏ సభ్యుడు అవిధేయత చూపినా, సమూహాన్ని వీడి వెళ్ళినా, సమూహం ప్రమాదంలో పడుతుంది. కాబట్టి, విచలిత సమూహాలు ఆ విధేయతను సహించవు.

**అనిర్దిష్ట ప్రమాణాలు (Indefinite Range of Norms)** : అనిర్దిష్ట, అనిర్వచింపలేని, ప్రమాణాలున్న సమాజాలలో విచలితత్వం ఎక్కువ. రాజకీయ విలువలయిన స్వేచ్ఛ, దేశభక్తి, దీనికుదాహరణలు. ఫలితంగా విచలిత ప్రవర్తన కలవారు, తమ ఇష్టం వచ్చిన రీతిలో ప్రవర్తించి తమది విచలితత్వం కాదని, అనుగుణ్యాతే అని చెప్పటానికి అవకాశం కల్గుతుంది.

**10. రహస్యంగా ఉండటం (Secrecy of Violation)** : ప్రమాణాలను ధిక్కరించినా ఎవరికి తెలియదని, ధిక్కారం రహస్యంగానే ఉంటుందని భావించినాడు విచలితత్వం, నేరప్రవృత్తి పెరిగి పోతుంది. అబార్షన్లు దీనికి మంచి ఉదాహరణ. చట్ట వ్యతిరేకంగా చేయించుకున్న అబార్షన్, లోకం దృష్టికి రాదని తెలిసినప్పుడే వాటి సంఖ్య విపరీతంగా పెరుగుతుంది.

## సారాంశము :

అనుగుణ్యాత, విచలితత్వము ఒకే నాణానికున్న బొమ్మ, బొరుసు వంటివి. అనుగుణ్యాత అంటే ఆమోదించబడిన ప్రమాణాలకు లోబడి ప్రవర్తించటం. సామాజికీకరణ, ప్రమాణాల పరంపర, సామాజిక నియంత్రణ, భావజాలం, స్వలాభాపేక్ష, సిద్ధాంతీకరణ, ఆనవాయితీ, సమూహంతో ఏకీభావం మొదలయినవి అనుగుణ్యాతను పెంపొందిస్తాయి. ప్రమాణాలకు తల ఒగ్గకపోవటం వాటిని ధిక్కరించటం విచలితత్వానికి లక్షణాలు. నాల్గు సిద్ధాంతాలు విచలిత్వాన్ని వివరించటానికి ప్రయత్నించాయి. అవి, 1. జైవిక సిద్ధాంతాలు, 2. మానసిక సిద్ధాంతాలు 3. సామాజిక సిద్ధాంతాలు 4. సాంస్కృతిక సిద్ధాంతాలు. లింగ నిర్ధారణకు దారి తీసే క్రోమోజోముల మార్పువలన విచలితత్వం ఏర్పడుతుందని జైవిక సిద్ధాంతాలు, మానసికమయిన రుగ్మతలు విచలిత్వానికి దారితీస్తాయని మానసిక సిద్ధాంతాలు; సామాజిక స్పర్ధలు, బీదరికం, నేరసమూహాలతో సాంగత్యం విచలితత్వానికి దారితీస్తాయని సాంస్కృతిక సిద్ధాంతాలు ప్రతిపాదించినవి. విచలితత్వాన్ని నాల్గు రకాలుగా వర్గీకరించవచ్చును. అవి 1. ఇన్నోవేషన్ 2. రిట్యువలిజమ్, 3. రిట్రీటిసమ్ 4. రెబెలియన్.

## సాంకేతిక పదాలు :

1. Conformity : అనుగుణ్యాత ప్రమాణాలకనుగుణంగా ప్రవర్తించటం
2. Deviance : విచలితత్వము - ప్రమాణాలకు అనుగుణ్యాత చూడకుండా ధిక్కరించటం
3. Anomie : ప్రమాణాలు లేకపోవటం
4. Innovation : సామాజిక లక్ష్యాలను ఆమోదించి, మార్గాలను వ్యతిరేకించటం
5. Ralitualism : Rejecting the goals, but accepting the means
6. Retreatism : Rejecting both goals and means.
7. Rebellion : లక్ష్యాలను, మార్గాలను తిరస్కరించటం, వాటి స్థానంలో నూతన లక్ష్యాలను, మార్గాలను ప్రతిపాదించటం.

## ప్రశ్నలు :

1. అనుగుణ్యాత అనగా ఏమిటి ? అనుగుణ్యాతకు దారితీసే కారణాలను వివరింపుము.
2. విచలితత్వాన్ని నిర్వచించి, ఏ కారణాల వలన విచలితత్వం ఏర్పడుతుందో వివరించండి.
3. విచలితత్వంలోని రకాలను చర్చించండి.
4. విచలితత్వ సిద్ధాంతాలను క్లుప్తంగా చర్చించండి.

## సంప్రదించు గ్రంథాలు :


1. Neil. J. Smelser - Sociology
2. Alex Inkeles - What is Sociology ?
3. Harry M. Johnson - Sociology - A Systematic Introduction
4. Kimball Young and Raymond W. Mack - Systematic Sociology - Text and Readings
5. John Lewis Gillin and John Pjilli Gillin - Cultural Sociology
6. P.B. Horton and C.L. Hunt - Sociology
7. Samuel Koenig - Sociology- An Introduction to the Science of Society
8. Pascual Gisbert - Fundamentals of Sociology

యూనిట్ - 5 **సామాజిక స్తరీకరణం**

# పాఠం - 17 సామాజిక విభేధీకరణం మరియు సామాజిక స్తరీకరణం

విషయసూచిక


17.0 లక్ష్యాలు

17.1 పరిచయం

17.2 సామాజిక విభేధీకరణం - కారణాలు

17.3 సమాజంలో విభేదాలు - విస్తరణ

17.4 సామాజిక స్తరీకరణం - నిర్వచనం

17.5 సామాజిక స్తరీకరణం - లక్షణాలు

17.6 సామాజిక స్తరీకరణం - కొలవదగిన అంశాలు

17.7 సామాజిక స్తరీకరణం - ఉపగమాలు

17.8 సామాజిక స్తరీకరణం - రూపాలు

17.9 సారాంశం

17.10 ముఖ్యపదాలు

17.11 ప్రశ్నలు

17.12 చదువదగిన గ్రంథాలు


## 17.0 లక్ష్యాలు :

* సామాజిక విభేదీకరణ మరియు సామాజిక స్తరీకరణం అను భావనల గురించి అర్థం చేసుకోవడం.
* సామాజిక విభేదీకరణకు గల కారణాలను మరియు లింగము, వయస్సు మరియు వృత్తి ఆధారంగా సమాజంలో ఉన్నటువంటి విభేదాలను గురించి చర్చించడం.
* సామాజిక స్తరీకరణం యొక్క లక్షణాలను మరియు రూపాలను చర్చించుట.
* సామాజిక స్తరీకరణం యొక్క డైమెన్షన్స్‌ను గురించి చర్చించుట.
* సామాజిక స్తరీకరణ అవగాహనకై గల ఉపగమాలను (Approaches) తెలియజేయడం.
* సామాజిక స్తరీకరణ యొక్క ప్రకార్యాలను గురించి వివరించటం. ఈ పాఠ్యం ప్రధాన ఉద్దేశ్యాలు.

## 17.1 పరిచయం :

మానవ సమాజము అనేక రకాల సమూహాలతో కూడుకొని వుంటుంది. సమాజములోని వ్యక్తులు అనేక విధాల పరస్పర

సంబంధాలను కల్గి సామాజిక జీవనాన్ని గడుపుతుంటారు. సాంఘిక జీవనములో వ్యక్తులు వివిధ వర్గాలు గాను, సమూహాలు గాను ఏర్పడుతుంటారు. సమాజములోని సమూహాలు, వర్గాలు ఒక దానితో ఒకటి సంబంధాలు కల్గి వాటి వాటి ప్రత్యేక స్థానాలను, పాత్రలను, హోదాలను కలిగి ఉంటాయి. ఒక సమాజంలోని వ్యక్తులు సమూహాలు, సామాజిక గుణవిశేషాలను బట్టి వర్గాలుగాను, తరగతులుగాను ఏర్పడే ప్రక్రియను సాంఘిక విభేధీకరణమని చెప్పవచ్చును.

సమాజంలోని వ్యక్తులందరూ ఒకే విధంగా వుండరు, అంత మాత్రాన సభ్యులందరి మధ్య విభేదాలుంటాయని అనుకోకూడదు. కొందరి మధ్య భేదాలు ఉండవచ్చును. మరి కొందరి మధ్య పోలికలుండవచ్చును. ఈ తారతమ్యాలు, పోలికలే సాంఘిక విభేధీకరణమునకు కారణము. ఈ తేడాలు, పోలికలు, జైవికమైనవి గాని, సంస్కృతిపరమైనటువంటివి గాని కావచ్చును.

ఉదా : జైవికంగా పోలికలున్న వారంతా ఒక వర్గంగా ఏర్పడవచ్చును. స్త్రీలందరూ ఒక వర్గానికి, పురుషులందరూ ఒక వర్గానికి చెందుతారు. స్త్రీ, పురుష భేదాలు జైవికమైనవి. లింగము, వయస్సు, జాతి కూడా జైవిక భేదాలే. ఈ మూడు విభేదాలకు సమాజపరంగా ప్రాముఖ్యత ప్రాతినిధ్యము వున్నది. సిరిసంపదలు, భాష, మతము, వృత్తి మొదలయినవి సాంస్కృతికమైన విభేదాలు. ఇటువంటి విభేదాలను బట్టే సమాజంలో వర్గాలేర్పడతాయి. సాంఘిక సంబంధాలు, పరస్పర చర్యలు సాంఘిక విభేధీకరణను బట్టి వుంటాయి. ఒక్కొక్కసారి ఈ విభేదాలే సామాజిక స్తరీకరణానికి దారి తీస్తాయి.

సమాజంలో వ్యక్తులకు, వర్గాలకు, సమూహాలకు పాత్రలు స్థానాలను నిర్ణయించడానికి సాంఘిక విభేధీకరణము ఉపకరిస్తుంది. తమకు నిర్ణయించిన సాంఘిక విజ్ఞానాన్ని అనుసరించి వ్యక్తులు, వర్గాలు తమ పాత్రలను నిర్వహిస్తూ వుంటాయి. జైవిక, సాంస్కృతిక పరమైన విభేదాలను గుర్తించడంలో వాటికి ప్రాముఖ్యతనివ్వటంలోను ఒక సమాజానికి, మరొక సమాజానికి భేదముంటుంది. ఒక సమాజంలో ముఖ్యమైనదిగా భావించబడిన విభేదాన్ని మరొక సమాజంలో గుర్తించకపోవచ్చును. ఉదా : చైనా, జపాన్ దేశాలలో పెద్దకుమారునికే తల్లితండ్రుల ఆస్తిమీద హక్కు ఉండేది, తరువాత పిల్లలందరు పెద్ద కొడుకు ఆదరణమీద ఆధారపడియుండేవారు. అటువంటి ప్రాధాన్యత యితర సమాజాలలో వున్నట్లు కన్పించదు.

ఆదిమ సమాజంలో సాంఘిక విభేధీకరణమంతగా లేదు. ఆదిమ సమాజాల సంస్కృతి చాలా తక్కువ స్థాయిలో వుండేది. అటువంటి సమాజాలలో శ్రమ విభజన విశిష్టీకరణ కూడా అంతగా లేవు. ఆదిమ సమాజాలలో ఎక్కువగా వయస్సుకు లింగ విభేదానికి సంబంధించిన వర్గాలుండేవి. సాంస్కృతికమైన విభేదాలు తక్కువ సంస్కృతికత అభివృద్ధి చెందిన కొలది సాంఘిక విభేధీకరణము ఎక్కువవుతున్నది. ఆధునిక సమాజాలలో సంస్కృతికత వికాసము నొందుట వలన సాంస్కృతికమైన విభేదాలు ఎక్కువ. శ్రమవిభజన, విశిష్టీకరణ పెరుగుతున్న కొద్ది శ్రమవిభజన కూడా ఎక్కువవుతున్నది. శ్రమవిభజన ద్వారా నూతన వృత్తులేర్పడుతున్నాయి. ఫలితంగా నూతన వర్గాలు ఏర్పడుతున్నాయి. సాంఘిక విభేధీకరణము ఎక్కువయిన కొలది, సామాజిక, నిర్మిత, వ్యవస్థాపన, సాంఘిక నియంత్రణలోను పరివర్తన ఏర్పడుతుంది.

## 17.2 సామాజిక విభేధీకరణం - కారణాలు :

టాల్‌కాట్ పార్సన్స్ సామాజిక విభేధీకరణకు ప్రధానంగా మూడు కారణాలను పేర్కొన్నాడు. అవి 1. సముపార్జన 2. గుణాలు మరియు 3. నైపుణ్యత. ఈ మూడు కూడా పరస్పర ఆధారితమైనవి.

1. **సముపార్జన:** ముఖ్యంగా భౌతిక సముపార్జనలైన ఆస్తి, సంపద, డబ్బు, మరియు యితర విలువైన మరియు ప్రయోజనకరమైన భౌతిక విషయాలకు సంబంధించినది. అయితే ఈ సముపార్జనలో వ్యక్తులలో వైరుధ్యాలు ఉంటాయి. ఈ వైరుధ్యాల వలన సమాజంలో అసమానతలు ఏర్పడతాయి.

2. **గుణాలు:** వ్యక్తి ఒక కృత్యాన్ని నిర్వహించడానికి గల శక్తి సామర్ధ్యాలకు సంబంధించినది. ఈ గుణాలకు సంబంధించి కూడా వ్యక్తులలో వైరుధ్యాలుంటాయి. ఉదా : శారీరక శక్తి, ప్రజ్ఞ, అందము, ధైర్యం, శ్రమ, నిస్వార్ధం, త్యాగం మరియు ఇతర

అంతర్గత గుణాలకు సంబంధించి వ్యక్తులలో వైరుధ్యాలుండుట. ఈ గుణాల వల్లనే సమాజంలో అసమానతలేర్పడతాయి.

3. నైపుణ్యత: ఒక కార్యాన్ని తగిన సమయంలో మరియు సందర్భంలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించడానికి సంబంధించినది. నైపుణ్యత మొదట దాని యొక్క ఫలితాలను తర్వాత నిర్వహణావిధానాన్ని బట్టి నిర్ణయించబడుతుంది. నైపుణ్యాలు ఎప్పుడు ప్రమాణాలకు సంబంధించి ఉంటాయి. ప్రమాణాలను ధిక్కరించినప్పుడు నైపుణ్యాలు తమ విలువలను కోల్పోతాయి అని చెప్పవచ్చును.

సముపార్జన, గుణాలు, మరియు నైపుణ్యాలు అవినాభావ సంబంధం కలిగినవి. భౌతిక సముపార్జనలైన సంపద ఒక వ్యక్తి యొక్క గుణాలను అభివృద్ధి చేసుకోవడానికి దోహదం చేయవచ్చును. అదే విధంగా అతని యొక్క నైపుణ్యత పెంపొందించుకోవడానికి దోహదం చేయవచ్చును. అదే విధంగా గుణాలు ఒక వ్యక్తి యొక్క భౌతిక సముపార్జనలకు దోహదం చేయవచ్చును. అయితే వ్యక్తి యొక్క గుణాలు, సముపార్జనలు మరియు నైపుణ్యాలు ముఖ్యంగా అతని యొక్క వయస్సు మరియు సామాజిక పాత్ర మీద ఆధారపడి వుంటాయి.

## 17.3 సమాజంలో విభేదాలు - విస్తరణ :

**లింగపరమైన విభేదాలు** : సమాజంలోని వ్యక్తులను లింగభేదాన్ని బట్టి ముఖ్యముగా స్త్రీలు, పురుషులుగా విభజించవచ్చును. స్త్రీ పురుష భేదము సహజమైన జైవిక భేదమయినప్పటికి దానికి సాంఘిక ప్రాతినిధ్యమున్నది. ఏ సమాజములోను స్త్రీ, పురుషులకు ఒకే విధమైన ప్రమాణాలు గాని, స్థానాలు గాని, పాత్రలు గాని, హోదా గాని వుండవు. ముఖ్యముగా స్త్రీ, పురుషుల వ్యత్యాసము, వేషధారణ, అలంకరణకును స్పష్టమవుతున్నది. గర్భధారణ, ప్రసవము, శిశుపోషణ మొదలైన కార్యాలలో స్త్రీ కి బాధ్యత, ప్రాధాన్యత ఎక్కువ. కుటుంబానికి కావలసిన ఆర్థిక వనరులను సమకూర్చుట పురుషుని బాధ్యత. ఈ విధమైన శ్రమ విభజన వల్ల స్త్రీ, పురుషులకు సమాజంలో ప్రాతినిధ్యము, హోదా, స్థానము వేరువేరుగా లభిస్తున్నాయి.

మరికొంత మంది శాస్త్రజ్ఞులు, స్త్రీ, పురుషులు అర్హతలోను, శక్తి సామర్థ్యాలలోను సహజమైన వ్యత్యాసాలున్నాయని అభిప్రాయపడ్డారు. మార్గరెట్ మిడ్ అభిప్రాయంలో స్త్రీ, పురుషుల మధ్య కల్పించే తేడాలు కేవలము సాంస్కృతిక విలువలను బట్టి ఏర్పడినవే. మిస్ కాయారో నిస్కీ పురుషుని ఆధిక్యతకు గల కారణాలను వివరించినది. స్త్రీలకు మనోనిబ్బరము, ఆత్మవిశ్వాసము తక్కువ కారణంగా తమలో వున్న సృజనాత్మక శక్తిని వికసింపజేసుకోటానికి గాని, బహిర్గతము చేసుకోవడానికి గాని తగిన ప్రయత్నము చేయలేకపోతున్నారు. సమాజంలో ఉన్న సంస్కృతి, సంప్రదాయాల వల్ల స్త్రీ ఆత్మవిశ్వాసము పొందలేక పోతున్నది. స్త్రీ పురుష వ్యత్యాసాలకు, జైవిక సాంస్కృతిక కారణాలు కూడా ముఖ్యమైనవే. ఆచార నియమాలలోను, సంప్రదాయాల్లోను, హక్కుల్లోను, సాహిత్యంలో కూడా స్త్రీ యొక్క అంతస్తు వెల్లడవుతూనే వున్నది. నేడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన సమాజాలలో స్త్రీ పురుషుల మధ్య అసమానత్వము కొంతవరకు తగ్గిందని చెప్పవచ్చును.

**వయస్సుపరమైన విభేదాలు** : సామాజిక చర్య, సామాజిక సంబంధాలు, వయస్సును బట్టి మారుతుంటాయి. ఒక్కొక్క వయస్సును బట్టి స్థానము, హోదా, పాత్ర, విలువ వుంటాయి. సాధారణంగా చిన్న పిల్లలతోనూ, వృద్ధులతోనూ కాలక్షేపము చేస్తుంటారు. ఏ వయస్సులో వున్న వారు ఆ వయస్సు వాళ్ళతో స్నేహము చేస్తుంటారు.

వయస్సును బట్టే హక్కులు, ప్రమాణాలు, బాధ్యతలు కూడా మారుతుంటాయి. విద్యాభ్యాసానికి గాని, ఉద్యోగంలో చేరటానికి గాని, ఉద్యోగ విరమణకు గాని, వివాహానికి గాని, ఓటు హక్కు పొందడానికి గాని ముఖ్యముగా వయస్సును బట్టే నిర్ణయిస్తారు.

వ్యక్తులను వయోభేదాన్ని బట్టి పిల్లలు, వయోజనులు, వృద్ధులుగాను విభజింపవచ్చును. వయస్సును బట్టి సాంఘిక ప్రమాణాలు మారుతుంటాయి. వివాహాది విషయంలో సాధారణంగా స్త్రీ కంటే పురుషుడు పెద్దవాడయి ఉండాలన్నది నియమము. అంత మాత్రాన ఒక ముదుసలి ఒక చిన్న బాలికను పెండ్లాడితే అది అసభ్యంగా వుంటుంది. సమాజము దాన్ని గర్హిస్తుంది. మరికొన్ని సమాజాలలో ఒక

వయస్సు వచ్చిన తరువాత పెండ్లి చేసికోవడమే తప్పు. వీటికి ముసలివాళ్ళ నడవడికకు సంబంధించిన ప్రత్యేకమైన సాంఘిక ప్రమాణాలుండడమే. వయస్సును బట్టి ఒక్కొక్క వయోవర్గానికి ఒక్కొక్క రకమైన సంస్కృతి స్థాయి వుంటాయి. అందువల్లనే ఆయా తరాల మధ్య సంఘర్షణలేర్పడతాయి.

సాధారణంగా అన్ని సమాజాలలోను వయస్సు మళ్ళిన వారు సామాజిక నియంత్రణలో ముఖ్యపాత్ర వహిస్తారు. వయోజనులు సాంఘిక బాధ్యతలనెక్కువగా నిర్వహిస్తుంటారు.

**వృత్తిపరమైన విభేదాలు :** సాంస్కృతిక పరమైన సామాజిక విభేదాలలో వృత్తి ప్రధానాంశము. వృత్తి వల్ల సామాజిక వర్గాలేర్పడతాయి. ఆ వర్గాలకు సామాజిక అంతస్తు సంపాదించడం జరుగుతుంది. ఒక్కొక్క వృత్తికి ఒక్కొక్క రకమైన ప్రాతినిధ్యం ఉంటుంది. కొన్ని వృత్తులకు ఎక్కువ ప్రాముఖ్యత ఉంటుంది. సామాజిక విలువలు బట్టి వృత్తికి ఉండే ప్రాతినిధ్యము, సామాజిక అంతస్తు నిర్ణయించడం జరుగుతుంది.

సామాజిక విలువలు మారుతున్నందువల్ల వృత్తి ప్రాముఖ్యత విలువలలో మార్పు వస్తుంది. అన్ని సమాజాలలోను ఒకే వృత్తికి ఒకే విధమైన ప్రాధాన్యత ఉండదు. అమెరికాలో మన దేశంలో కన్నా వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు.

**సాంఘిక విభేధీకరణం - ఐశ్వర్యం :** సిరిసంపదనే ఐశ్వర్యమంటారు. సాంఘిక విభేదీకరణానికి, స్తరీకరణానికి ఐశ్వర్యము ముఖ్యమైన ప్రాతిపదిక. సిరిసంపదలుంటేనే మనిషికి జీవనావసరాలు సరిగా తీరతాయి. జీవన ప్రమాణాలు, జీవన విధానాలు ముఖ్యముగా ఐశ్వర్యం మీద ఆధారపడి యుంటాయి. ఐశ్వర్యాన్ని ఉపయోగించుకొనే పద్ధతిని బట్టి సిరిసంపదలను సాధించే విధానాన్ని బట్టి వ్యక్తి యొక్క అంతస్తును నిర్ణయించడం జరుగుతుంది.

ఆధునికీకరణము సాంఘిక విభేధీకరణము పరస్పర సంబంధము కలిగి యున్నవి. నేటి ఆధునిక సమాజాలలో విశిష్టీకరణము ఎక్కువగా ఉన్నది. విశిష్టీకరణము ఎక్కువ అయిన కొద్దీ నూతన వర్గాల సంఖ్యకూడా ఎక్కువవుతున్నందువల్ల విభేధీకరణము ఎక్కువవుచున్నది. సాంఘిక విభేధీకరణము కొంతవరకే అవసరము. మితిమీరితే సమాజంలోని ఐక్యత, సర్దుబాటు దెబ్బతిని సమాజ విచ్ఛిత్తికి కూడా దారితీయవచ్చును.

## 17.4 సామాజిక స్తరీకరణం - నిర్వచనం మరియు అర్థం

సమాజంలోని వ్యక్తులు తమ తమ మధ్య ఉన్న వ్యత్యాసాల వల్ల వివిధ వర్గాలుగా ఏర్పడటాన్ని సామాజిక విభేదీకరణమంటారు. ఈ విధముగా ఏర్పడిన వ్యక్తులకు, వర్గాలకు సమాజంలో వివిధ రకాలైన స్థానాలను నిర్ణయించడం జరుగుతుంది. ఈ సాంఘిక స్థానాలకు ఎక్కువ, తక్కువ అంతస్తులను ప్రతిపాదించటంతో సామాజిక స్తరీకరణ జరుగుతుంది. సాంఘిక విభేధీకరణములో ఒక వ్యక్తిని గాని, ఒక సమూహాన్ని గాని, ఒక దాని నుండి మరొక దానిని వేరుగా చూపించడం జరుగుచున్నది కాని సామాజిక స్తరీకరణతో ఒక వ్యక్తి లేదా ఒక వర్గం మరొక వ్యక్తి లేదా మరొక వర్గం కన్న పై స్థానంలో గాని వుంటారు. సమాజంలోని వివిధ వర్గాలు తమ మధ్య అంతస్తులో హెచ్చు తగ్గులున్నాయని భావించుట చేత సామాజిక స్తరీకరణ జరుగుతుంది. మన హిందూ సమాజంలో కుల వ్యవస్థ స్తరీకరణకు ఒక ఉదాహరణగా చెప్పవచ్చును. హిందూ సమాజము ముఖ్యముగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అని నాలుగు రకాలుగా విభజింపబడినది. ఈ నాలుగు కులాలకు సాంఘీక హోదా, అంతస్తు ఒకే విధముగా లేవు. బ్రాహ్మణులకు అందరికన్నా పై స్థానము, శూద్రులకు అందరికన్న దిగువ స్థానము యివ్వడం జరిగింది.

సామాజిక స్తరీకరణను వివిధ సామాజిక శాస్త్రవేత్తలు వివిధ రకాలుగా నిర్వచించారు. వాటిలో కొన్నింటిని ఈ క్రింది విధంగా పరిశీలించవచ్చును.

1. ఆగ్‌బర్న్ మరియు నిమ్‌కాఫ్ ప్రకారం "సమాజంలోని వ్యక్తులు మరియు సమూహాలు తమ అంతస్తుకు సంబంధించి ఎక్కువ

తక్కువలుగా విభజింపబడే ప్రక్రియే" సామాజిక స్తరీకరణ.

2. గిన్‌బర్ట్ ప్రకారం "సమాజము ప్రాబల్యత మరియు విధేయతకు సంబంధించి శాశ్వతమైన సమూహాలుగా విభజింపబడే ప్రక్రియే సామాజిక స్తరీకరణ.

3. మిల్‌విన్ మరియు ట్యుమిన్ ప్రకారం "అధికారం, ఆస్తి, అంతస్తు మొదలగు వాటికి సంబంధించిన సామాజిక సమూహాలు కలిగి వుండే ప్రక్రియే సామాజిక స్తరీకరణం".

4. లుండ్‌బర్గ్ ప్రకారం "స్తరీకరణ చెందిన సమాజంలో వ్యక్తులు ఎక్కువ తక్కువలుగా విభజింపబడి అసమానతలు కల్గి వుంటారు".

5. రేమాండ్ ముర్రే ప్రకారం "ఎక్కువ తక్కువ సామాజిక ఖండాలుగా సమాజాన్ని అడ్డంగా విభజించడమే స్తరీకరణ".

## 17.5 సామాజిక స్తరీకరణము - లక్షణాలు :

**సామాజికమైంది :** స్తరీకరణ సామాజిక స్వభావం కలది అని అంటున్నామంటే మనం జైవికమైన అసమానత్వాలను గూర్చి చర్చించడం లేదని అర్థం. సామాజిక ఉన్నత, న్యూనత భావాలలో జైవిక లక్షణాలకు ప్రాధాన్యత ఉండదు. ఒక పారిశ్రామిక సంస్థ మేనేజర్ పదవిని పొందిన వ్యక్తి తన విద్య, శిక్షణ, నైపుణ్యం, వ్యక్తిత్వం వల్ల ఆ ఉన్నత స్థానాన్ని పొందుతాడు. కాని అతని శారీరక సౌష్టవం, బలం వల్ల కాదు. స్తరీకరణ సామాజిక దృష్టితో పరిశీలిస్తే ఏ సమాజంలోనైనా వివిధ వ్యక్తులకు ప్రతిఫలాలు కొన్ని సంప్రదాయబద్ధమైన నిబంధనలను బట్టి లభిస్తాయని తెలుస్తుంది.

**పురాతనమైంది :** స్తరీకరణ గత అన్ని సమాజాలలో కన్పిస్తుంది. మానవజాతి ప్రారంభదశలో దిమ్మరి తెగలలో కూడా స్తరీకరణ ఉండేది. అటువంటి ఆదిమ సమాజాలలో స్తరీకరణం వయస్సు, లింగ భేదం, శారీరక బలాలపై ఆధారపడి ఏర్పడేది.

**సర్వవ్యాపకమైనది :** స్తరీకరణ సర్వవ్యాపకమై, అనాగరిక సమాజాలలో కూడా కన్పిస్తుంది. పురుషులు, స్త్రీల మధ్య, పెద్దలు, పిన్నల మధ్య సామాజికంగా నిర్ణయించిన అసమానత్వాలు వుంటాయి. ఈ అసమానత్వాలను అధికారం, అంతస్తు, గౌరవం విషయాలలో సమాజం ఏర్పరుస్తుంది.

**వివిధ రూపాలు కలది :** స్తరీకరణ ఒక్కో సమాజంలో ఒక్కొక్క విధంగా ఉంటుంది. పూర్వకాలపు సమాజాలతో పోలిస్తే నేటి సమాజాలలో కన్పించే స్తరీకరణ భిన్నంగాను, వేర్వేరు రూపాలలోను కన్పిస్తుంది. తరగతి లేక వర్గం, కులం, హోదా ఆధారంగా వివిధ శ్రేణులు ఏర్పాటు చేస్తారు.

**అనుషంగికమైంది :** అధికారం, ఆస్తి, మూల్యాంకనం (Education) మానసిక తృప్తి, ఆధారంగా ఏర్పడే అసమానత్వాల వల్ల లేక స్తరీకరణ వ్లల కలిగే ఫలితాలను రెండు రకాలుగా విభజించవచ్చును. అవి 1. జీవితావకాశాలు 2. జీవిత రీతులు.

## 17.6 సామాజిక స్తరీకరణము - కొలువదగిన అంశాలు :

సామాజిక స్తరీకరణం బహుముఖంగా ఉంటుంది. సాంప్రదాయ సమాజాలలోను మరియు ఆధునిక సమాజాలలోను కూడా సామాజిక స్తరీకరణం బహుముఖంగా ఉంటుంది.

**సంపద, ఆస్తి, ఆదాయము :** సంపద సమాజంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నది. ఒక వ్యక్తి జీవితావకాశాలను, ఇష్టా అయిష్టాలను, జీవన పోకడలను సంపద ప్రభావితం చేస్తుంది. ఒక వ్యక్తి యొక్క సంపద, ఆస్తి లేదా ఆదాయం అతను భౌతిక పరమైన విజయాలను సాధించుటకు దోహదం చేస్తుంది.

**కుటుంబము మరియు వర్గ అంతస్తు** : వర్గ అంతస్తు ఒక వ్యక్తికి వారసత్వంగా వస్తుంది. ఆ అంతస్తును వివిధ తరాల వారికి అందించడం జరుగుతుంది.

**నివాస ప్రాంతం** : ఒక వ్యక్తి యొక్క అంతస్తుకు మరియు అతని నివాస ప్రదేశానికి మధ్య అవినాభావ సంబంధముంటుందని చెప్పవచ్చు. ఉదా, అమెరికాలో నివాస ప్రాంతాలు ఎక్కువ తక్కువ అంతస్తులుగా విభజించబడతాయి. ఒక వ్యక్తి యొక్క అంతస్తు పెరిగినపుడు అతను నివశించే ప్రదేశమును వదలి పెరిగిన అంతస్తు వర్గం వారి మధ్య నివశించడం జరుగుతుంది. కాబట్టి ఒక వ్యక్తి యొక్క నివాస ప్రదేశాన్ని బట్టి ఆ వ్యక్తి యొక్క వర్గమును చెప్పవచ్చును.

**వృత్తి** : వృత్తిపరమైన అంతస్తులు సమాజానికి, సమాజానికి మరియు కాలానికి, కాలానికి మార్పు చెందుతూ ఉంటాయి.

**ఉదా:** భారతదేశంలో వైట్‌కాలర్ వృత్తులు చేసేవారు సాధారణంగా బ్లూకాలర్ వృత్తులు చేసేవారికంటే ఎక్కువ అంతస్తును కలిగి వుంటారు.

**విద్య మరియు పరిజ్ఞానము** : విద్య మరియు పరిజ్ఞానమునకు మరియు వ్యక్తి యొక్క అంతస్తుకు మధ్య అవినాభావ సంబంధముందని చెప్పవచ్చును. విద్య మరియు పరిజ్ఞానము ద్వారా వ్యక్తుల యొక్క ప్రవర్తన నియంత్రణలో ఉండి వ్యక్తుల లక్ష్యాల సాధనకై దోహదం చేస్తాయని చెప్పవచ్చు.

## 17.7 సామాజిక స్తరీకరణ - ఉపగమాలు (approaches) :

ప్రతి సమాజంలో సామాజిక అసమానత ఉంటుంది. సమాజంలో స్తరాలు ఎలా విభజితమైనాయో మనం ఈ అధ్యాయంలో గమనించాం. స్తరాలు ఏర్పడడానికి కారణాలు, ఆధారాలు ఏమైనప్పటికి, ప్రతి సమాజంలో తప్పక విభిన్న స్తరాలు ఉంటాయి.ఈ అభిప్రాయంతో సామాజిక శాస్త్రజ్ఞులు అందరూ ఏకీభవిస్తారు. కాని ఈ స్తరాలు ఎలా ఏర్పడ్డాయి, అన్న విషయంలో సామాజిక శాస్త్రజ్ఞులకు భేదాభిప్రాయాలు ఉన్నాయి. స్తరీకరణం గురించి వివరించే సిద్ధాంతాలలో ముఖ్యమైనవిగా రెండు సిద్ధాంతాలను పేర్కొనవచ్చు. వీటిలో మొదటిది ప్రకార్యవాద సిద్ధాంతం కాగా రెండోది సంఘర్షణ సిద్ధాంతం. ఈ సిద్ధాంతాల గురించి ఇప్పుడు క్లుప్తంగా తెలిసికొందాము.

**ప్రకార్యవాద ఉపగమం** : ప్రకార్యవాద సిద్ధాంతం బలపరచిన వారిలో టాల్కాట్ పార్సన్ (Talcot Parsons), రాబర్ట్ మెర్టన్ (Robert Merton), కింగ్స్లీ డేవిస్, విల్బర్ట్ మూర్ (Kingsley Davis, Wilbert Moore) ముఖ్యులు. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్తలు స్వయం పోషక, స్వయం నియంత్రణ వ్యవస్థగా సమాజాలను భావిస్తారు. ఈ సమాజాలలో వస్తుసేవల పంపిణీ, సాంఘిక నియంత్రణ, నిర్వహణ, పిల్లల పరిరక్షణ వంటి కనీస అవసరాలు ఉంటాయి. ఈ అవసరాలు తీరుతున్నంత వరకు, పరిరక్షించబడుతున్న వరకు సమాజంలో సమతుల్యం పరిరక్షించబడుతుంది. వీరి ప్రకారం సమాజం పరస్పర సంబంధాలు కలిగిన ప్రత్యేక వ్యవస్థ. సమాజంలోని వ్యక్తులు పరస్పర సహకారం కలిగి, వారికై నిర్దేశితమైన విధులను నిర్వహిస్తూ, ఒకే విధమైన విలువలు, ప్రమాణాలు కలిగి ఉంటారు. వ్యక్తులు బాధ్యతాయుతంగా తగిన రీతిలో నడచుకొంటున్నంత వరకు, సమాజంలో ఆంతరంగిక స్థిరత్వం ఉంటుంది.

ఈ సిద్ధాంతం ప్రకారం స్తరీకరణం, సామాజిక వ్యవస్థ నిర్వహణకు తోడ్పడుతుంది. స్తరీకరణం వల్ల వివిధ స్తరాలలోని వ్యక్తులు తమ పాత్రలు, హక్కులు అర్థం చేసుకొని వాటికి తగినట్లు నడుచుకొని తగిన ప్రతిఫలం ఆశిస్తారు. స్తరీకరణం ప్రతి పాత్ర ప్రవర్తనా నమూనా గురించి, ఆ సమాజంలోని వివిధ వ్యక్తుల అంతస్తు గురించి చెబుతుంది.

ఈ సిద్ధాంతం ప్రకారం స్తరీకరణం ప్రతి సమాజానికి అత్యంత ఆవశ్యకరమైనది. సమాజం మనుగడకు, వైద్యులు, శాస్త్రవేత్తలు, వ్యాపారులు, కళాకారులు, రైతులు మొదలైన వృత్తులలో ఉన్నవారు అవసరమవుతారు. కాబట్టి పైన చెప్పిన వృత్తులు, ఉద్యోగాలు మొదలైన వాటికి సమాజంలోని వ్యక్తులను పంపిణీ చేయవలసి వస్తుంది. కాని సమాజంలోని కొన్ని వృత్తులు, ఉద్యోగాలు మిగిలిన వాటికంటే ముఖ్యమైనవి, అత్యవసరమైనవి. ఈ వృత్తులు, ఉద్యోగాల నిర్వహణకు ప్రత్యేకమైన శిక్షణ నైపుణ్యం అవసరం.

ఈ ప్రత్యేకమైన వృత్తులు, ఉద్యోగాలు చేపట్టడానికి, బాధ్యతలను వహించడానికి, వ్యక్తులను ప్రేరేపించి ప్రోత్సహించడానికి అధిక ప్రతిఫలం తప్పక ఉండాలి. సాధారణంగా ప్రతిఫలం సమాజంలోని అందరికీ సమానంగా పంపిణీ చేయడానికి వీలులేని అరుదైనదిగా వుంటుంది. కాబట్టి తక్కువ బాధ్యతలు, తక్కువ ప్రతిఫలం, అధిక బాధ్యతలు, ప్రత్యేకమైన వృత్తులు చేపట్టిన వ్యక్తులు అధిక ప్రతిఫలం పొందుతారు. ప్రతిఫలం అన్నప్పుడు అది కేవలం ఆర్థికమైంది కాదు. హోదా, అధికారం వంటిది కూడా ప్రతిఫలంగా భావించబడుతుంది. సమాజంలోని అన్ని స్థానాలకు, బాధ్యతలకు ఒకే విధమైన ప్రతిఫలం ఉంటే బాధ్యత గల స్థానాలకు, వృత్తులకు వ్యక్తులను ఆకర్షించడం కష్టసాధ్యమవుతుంది. అందుకోసం వివిధ స్థానాలకు సమానమైన ప్రతిఫలం కాక, స్థానాన్ని బట్టి హక్కులు, అదనపు సౌకర్యాలు వేర్వేరుగా ఉండాలి. అందుకే కింగ్స్ లీ డేవిస్, మూర్‌లు స్తరీకరణాన్ని వివిధ స్థానాలకు అసమాన ప్రతిఫలాలు ఇచ్చే వ్యవస్థగా పేర్కొన్నారు. ఈ సిద్ధాంతం ముఖ్యాంశాలుగా క్రింది వాటిని పేర్కొనవచ్చు.

1. సమాజంలో విభిన్న స్థానాలు, బాధ్యతలు, వృత్తులు, ఉద్యోగాలు ఉంటాయి.
2. కొన్ని స్థానాలు మిగిలిన వాటి కంటే ముఖ్యమైనవి.
3. ఇటువంటి స్థానాల నిర్వహణకు ప్రత్యేకమైన శిక్షణ, నైపుణ్యం అవసరం కాబట్టి ఈ స్థానాలను భర్తీ చేయడం కష్టసాధ్యం.
4. ఈ ప్రత్యేక స్థానాలు తగిన అర్హత కలిగిన వ్యక్తులతో భర్తీ చేయాలంటే ఈ స్థానాల నిర్వహణకు తగిన నైపుణ్యం, సామర్థ్యం పొందాలంటే వీరికి అధిక ప్రతిఫలం ఉండాలి.

కాని ఈ సిద్ధాంతం అనేక విధాలుగా విమర్శకు గురైంది. ముఖ్యంగా ఈ సిద్ధాంతాన్ని విమర్శించేవారు, ఇది వాస్తవికతకు దూరంగా ఉందని అభిప్రాయపడ్డారు. కొన్ని స్థానాలు సమాజంలో తక్కువ అవసరం కలిగి ఉన్నప్పటికి, వీరికి లభించే ప్రతిఫలం అధికంగా ఉంటుందని చెప్తూ దీనికి సినిమా నటులను ఉదాహరణగా చూపించారు. అలాగే సాంఘిక వ్యవస్థలో అపరితమైన అంతస్తు ప్రాబల్యం వహిస్తున్నపుడు అర్హత ఉన్నా, లేకపోయినా కొంతమంది వ్యక్తులు తగిన ప్రతిఫలం పొందలేదు. దీనికి ఉదాహరణగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని నీగ్రోలు, భారతదేశంలో హరిజనులను పేర్కొనవచ్చు. సాంఘిక అంతస్తు వారసత్వంగా వస్తున్నప్పుడు ఈ సిద్ధాంతం పూర్తిగా బలహీనమవుతుంది. సాధించిన అంతస్తు ప్రాబల్యం గల సమాజాలలో సైతం, ప్రత్యేక స్థానాలకు, బాధ్యతలకు కావలసిన ప్రత్యేక శిక్షణ, నైపుణ్యం పొందడానికి అందరికి సమాన అవకాశాలు ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

**సంఘర్షణ వాద ఉపగమము:** ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి బలపరచిన వారిలో కార్ల్‌మార్క్స్ ప్రముఖుడు. ప్రకార్య వాద సిద్ధాంతానికి పూర్తి వ్యతిరేకమైనది సంఘర్షణ సిద్ధాంతం. అసమానమైన స్తరీకరణ సమాజానికి అవసరం అన్న వాదనను వీరు పూర్తిగా ఖండించారు. అంతేకాక ముఖ్యమైన స్థానాలు అన్ని విధాల అర్హత కలిగిన వారు ఆక్రమిస్తారు అన్న సంగతి అన్ని చోట్ల జరగకపోవచ్చునని వీరు భావించారు.

సంఘర్షణ సిద్ధాంతం ప్రకారం ప్రతిఫలం పరిమితమైంది. కాబట్టి వ్యక్తులు లేదా ఒక సమూహం ఇతర వ్యక్తులు లేదా సమూహాలకు వ్యతిరేకంగా ప్రతిఫలం పొందడానికి సంఘర్షణకు దిగడం వల్ల అసమానతలు ఏర్పడతాయి. సమాజంలో ప్రతి వ్యక్తి సమూహం, ప్రతిఫలం తమ మనుగడకు అత్యావశ్యకమైందని భావిస్తారు. సంఘర్షణ వాద సిద్ధాంతం ప్రతిఫలం సాధించడంలో కేవలం అర్హత మాత్రమే కాక బలం, పుట్టుక, వంచన, పరపీడన వంటివి కూడా కారణమవుతాయి.

ఈ సిద్ధాంతం మార్క్స్ రచనల నుండి రూపుదిద్దుకున్నప్పటికి అనేక సామాజిక శాస్త్రజ్ఞులు ఈ సిద్ధాంతాన్ని ఆమోదించారు. స్తరీకరణం గురించి వివరించడానికి మార్క్స్ సమాజ పరిణామ సిద్ధాంతం సహాయం తీసుకున్నాడు. ఇతని ప్రకారం ప్రతి సమాజం ఆర్థిక విభేదాలు అతి తక్కువగా ఉన్న దశ నుండి వృద్ధి చెందుతుంది. కాలక్రమేణా సమాజం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఆర్థిక వ్యవస్థ సంక్లిష్టమై అసమాన వనరులు, ప్రతిఫలానికి దారి తీస్తుంది. చివరకు పీడిత ప్రజలు, అణచివేతకు గురైన వర్గాలు తమకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మీద తిరుగుబాటు చేస్తారు. ఫలితంగా అసమానత లేని వర్గ రహిత సమాజం వస్తుందని మార్క్స్ భావించాడు.

సంఘర్షణ సిద్ధాంతం ప్రకారం ప్రతి సమాజంలో సంఘర్షణ విరోధం తప్పనిసరి. ప్రకార్య వాద సిద్ధాంతం సమాజంలోని వ్యక్తుల మధ్య పరస్పర సహకారాన్ని ఎత్తిచూపిస్తే, సంఘర్షణ సిద్ధాంతం ప్రకారం కలవారు, లేనివారు తమ సంఘర్షణకు సమాజాన్ని రంగంగా చేసుకుంటారు. అంతమాత్రాన సంఘర్షణ సంఘ వ్యతిరేకశక్తి కాదు. సంఘర్షణ సమాజంలో మార్పును ప్రోత్సహిస్తుంది. అంతేకాక సంఘర్షణలో పాల్గొంటున్న రెండు వర్గాలలో ఆయా వర్గాలలో పొందికకు సహకారానికి కారణమవుతుంది. స్తరీకరణం వల్ల సమాజంలో ప్రతి వ్యక్తి ముఖ్యమైన స్థానాలు చేరుకోవడానికి సమానమైన అవకాశం ఉండదని సంఘ వాద సిద్ధాంతం భావిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే స్తరీకరణం ఒక వ్యక్తి పూర్తి అర్హతలను వెలుగులోకి రాకుండా చేస్తుంది. ఉదాహరణకు ఒక బడుగు వర్గానికి చెందిన వ్యక్తి వైద్య విద్య అభ్యసించాలంటే అతనికి ఆర్థిక బలం లేకపోవచ్చు. ఈ ఆర్థిక అసమానత స్తరీకరణ వల్లే వచ్చింది. స్తరీకరణం నిజానికి ఒక వ్యక్తి అవకాశాలను మెరుగుపరచడానికి బదులు తగ్గిస్తుందని సంఘర్షణ సిద్ధాంతం నమ్ముతుంది. క్లుప్తంగా చెప్పాలంటే ప్రకార్య వాద సిద్ధాంతం స్తరీకరణం సమాజానికి ఉపయోగకరమైనది, అధిక ప్రతిఫలం అందించడం ద్వారా అర్హులైన వ్యక్తులు బాధ్యతాయుత స్థానాలు చేరుకోవడానికి సహాయపడుతుందని భావిస్తుంది. సంఘర్షణ సిద్ధాంతం దీనికి వ్యతిరేకంగా, స్తరీకరణం సమాజానికి కీడు కలిగించేదిగా వ్యక్తులకు అసమాన అవకాశాలు కల్పించి, అర్హత, ప్రతిభ కలిగిన వారిని కూడా అణచి వేస్తుందని భావిస్తుంది.

## 17.8 సామాజిక స్తరీకరణము - రూపాలు:

సమాజ శాస్త్రవేత్తలు సామాజిక స్తరీకరణ రూపాలను కులం, వర్గం మరియు సంస్థానం అను మూడు రకాలుగా గుర్తించారు. వీటిలో భారతదేశంలో కుల వ్యవస్థ ప్రత్యేకతను సంతరించుకున్నది. సంస్థానాల వ్యవస్థ మధ్య యుగంలో సామాజిక స్తరీకరణ రూపంలో నెలకొని ఉంది. అయితే సామాజిక వర్గాలు స్వభావరీత్యా విశ్వజనీనమైనవి. సామాజిక వర్గాలు నాగరిక, పారిశ్రామిక మరియు ఆధునిక సమాజాలలో కూడా ఉన్నాయి. ఈ స్తరీకరణ వ్యవస్థలు సమాజములో ఒక వ్యక్తి యొక్క స్థానాన్ని ఆక్రమిస్తాయి.

**సామాజిక స్తరీకరణము - ప్రకార్యాలు:**

**1. అధిక శ్రమను ప్రోత్సహించుట:** సమాజంలోని వ్యక్తులను విలువలు కలిగి ఉండే విధంగా మరియు వాటికి లోబడి అధికంగా శ్రమించే విధంగా వర్గస్తరీకరణం ప్రోత్సహిస్తుంది. విలువలను పాటించే వ్యక్తులు ఎక్కువగా గౌరవింపబడతూ అందరి ఆమోదాన్ని పొందుతారు. వృత్తులు కూడా వాటి ప్రకార్యాలను బట్టి ప్రాధాన్యతను సంతరించుకుంటాయి. అధికంగా శ్రమించే వ్యక్తులు ఎక్కువ ఆదాయం, గౌరవం, సౌకర్యాలు మొదలగు వాటివి కలిగి ఉంటారు.

**2. సామాజిక గతిశీలత:** సమాజంలో ఎక్కువ అంతస్తును, సౌకర్యాలను పొందడానికి అవకాశం ఉన్నప్పుడు వ్యక్తులలో పోటీ కూడా ఎక్కువ ఉంటుంది. వ్యక్తులు తమ శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకుని ఉన్నత స్థానాలను పొందటానికి ప్రయత్నిస్తారు.

**3. ఆర్థికపరమైన ప్రకార్యం:** వ్యక్తులు తమ ప్రజ్ఞా పాటవాలను ఉపయోగించుకొని తమ యొక్క ఆర్థిక అంతుస్తును పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు.

**4. వనరుల వృధా నివారణ:** స్తరీకరణ వ్యవస్థ కొరతగా ఉన్నటువంటి వనరుల వృధాని నివారిస్తుంది. శిష్టుల వర్గంలోని వ్యక్తులు వాస్తవానికి సాంఘికమైన విలువ కలిగిన సామర్థ్యాలను మరియు గుణాలను కలిగి ఉంటారు. అయితే ఇవి ఆపాదించబడినవి అయినా లేదా సాధించినవైనా కావచ్చు. వ్యక్తులలో ఉన్నటువంటి శక్తి సామర్థ్యాలను వృధా కానివ్వకుండా తగు రీతిలో స్తరీకరణ వ్యవస్థ ఉపయోగించుకుంటుంది.

**5. వైఖరుల మరియు నైపుణ్యాల ప్రేరణ:** ఒక సామాజిక వర్గమునకు చెందిన వ్యక్తులు ఆ వర్గములోని వ్యక్తులతోనే సంబంధము కలిగి ఉంటారు. వ్యక్తులు తమ వైఖరులను, నైపుణ్యాలను ప్రేరేపించుకుంటూ మరియు స్థిరంగా ఉంచుకుంటూ ఉన్నత వర్గ స్థానాన్ని పొందడానికి ప్రయత్నిస్తారు.

## 17.9 సారాంశం:

పైన పేర్కొన్న విధంగా ఏ సమాజంలో నైనా వ్యక్తులలో వైరుధ్యాలుంటాయి. సామాజిక విభేదీకరణం అనే సూత్రం మీద సమాజం ఆధారపడి ఉంటుంది. సమాజంలోని వైరుధ్యాలు స్వభావ రీత్యా వ్యాపార వారసత్వంగా వస్తాయి. టాల్కాట్ పార్సన్స్ సామాజిక విభేదీకరణకు మూడు రకాల కారకాలను పేర్కొన్నాడు. అవి 1. సంపద, 2. గుణాలు, 3. నైపుణ్యత. అన్ని సమాజాలలో విభేదీకరణము లింగపరంగాను, వయస్సు పరంగాను, వృత్తిపరంగాను ఉంటాయి. సామాజిక స్తరీకరణమును సమాజం యొక్క మరియొక ముఖ్యమైన అంశంగా పరిగణించవచ్చును. అన్ని సమాజాలలోని సభ్యులు ఎక్కువ, తక్కువలుగా విభజింపబడి ఉంటారు. ఈ వ్యవస్థనే సామాజిక స్తరీకరణం అంటారు. సమాజంలోని ఉన్నత స్తరములో ఉన్నవారు ఎక్కువ అంతస్తు, గౌరవం, అధికారం కలిగి ఉంటారు. ట్యుమిన్ ప్రకారం సామాజిక స్తరీకరణ యొక్క లక్షణాలను 1. సామాజిక పరమైనది, 2. పురాతనమైనది, 3. సర్వవ్యాపకమైనది, 4. వివిధ రూపాలు కలది, 5. అనుషంగికమైనదిగా పేర్కొనవచ్చును. సామాజిక స్తరీకరణం యొక్క డైమన్షన్స్‌ను 1. సంపద, ఆస్తి లేదా ఆదాయం, 2. వర్గ అంతస్తు, 3. నివాస ప్రాంతం, 4. నివాస కాలం, 5. వృత్తి, 6. విద్య మరియు పరిజ్ఞానములుగా పేర్కొనవచ్చును. సమాజ శాస్త్రవేత్తలు కులము, వర్గము, సంస్థానములను సామాజిక స్తరీకరణ యొక్క మూడు రూపాలుగా గుర్తించారు.

## 17.10 ముఖ్య పదాలు:

**సామాజిక స్తరీకరణం** : సమాజం ఎక్కువ తక్కువలుగా విభజింపబడి ప్రాబల్యత మరియు విధేయత కలిగి ఉండేటటువంటి ప్రక్రియ.

**అసమానత** : వ్యక్తులు సంపద, అధికారం మరియు ప్రతిష్టలకు సంబంధించి సమానత్వ స్థాయిలో లేని స్థితి.

**వర్గము** : సంపద, అధికారం మరియు ప్రతిష్టలకు సంబంధించి అసమానతలతో సామాజిక సమూహాల ఆవిర్భావనకు సంబంధించినది.

**కులం** : పుట్టుకతో వచ్చేటటువంటి ఆపాదించబడిన అంతస్తు. ఇది అంతర్వివాహాన్ని మరియు నిర్ణీతమైన వృత్తులను కలిగి ఉంటుంది.

## 17.11 ప్రశ్నలు:

1. విభేదీకరణను నిర్వచించి విభేదీకరణకు గల కారణాలను వివరింపుము.
2. సామాజిక స్తరీకరణమును నిర్వచించి దాని ముఖ్య లక్షణాలను చర్చించుము.
3. సామాజిక స్తరీకరణ యొక్క నిర్ణాయకాలను వివరింపుము.
4. సామాజిక స్తరీకరణ గురించి వివరించే సిద్ధాంతాలను చర్చించుము.

## 17.12 చదువవలసిన గ్రంథాలు:


1. Sociology - Neil J. Smelser
2. What is Sociology? - Alex Inkeles
3. Sociology - A Systematic Introduction - Harry M. Johnson
4. Systematic Sociology - Text and Cultural Sociology - Kimballyoung and Raymond W. Mack
5. Cultural Sociology - John Philip Gillin and John Lewis Gillin
6. Sociology - P.B. Horton and C.L. Hunt
7. Sociology - An Introduction to the Science of Society - Samuel Koenig
8. Fundamentals of Sociology - Pascual Gisbert

# వర్గ కోణం నుండి స్థరీకరణము
## (Class as a Dimension of Stratification)

### 18.0 లక్ష్యం:

వర్గ భావనను అర్థము చేసుకోవటము, వర్గ లక్షణాలను వివరించటము సామాజిక వర్గ భావనను సైద్ధాంతికంగా విశ్లేషించటం ఈ పాఠం యొక్క లక్ష్యం

### 18.1 పరిచయము:

ఆధునిక సమాజాలలో "సామాజిక వర్గం" ఒక ప్రధాన స్థరీకరణ పద్ధతిగా కన్పిస్తుంది. కాలము అనేది భారతదేశం లాంటి దేశాలలో స్థరీకరణ కన్పిస్తే, వర్గం స్థరీకరణం ప్రపంచమంతటా కన్పిస్తుంది. కొన్ని సార్లు ప్రొఫెసర్లు, డాక్టర్లు, లాయర్లు, విద్యార్థులు వంటి సమూహాలకు, వస్తువుల లక్షణాలకు మంచి, చాలా మంచి, అద్భుతము మొదలయినవి ఉదాహరణలు వర్గం అనే మాటను వాడుతుంటాము. కాని "సామాజిక వర్గము" అనే దానిని ఒక భావనగా, సామాజిక శాస్త్రంలో "సామాజిక స్థరీకరణ" అనే అర్థంలో మాత్రమే వాడుతాము.

### వర్గం - అర్థం, నిర్వచనం:

**మాక్స్ వెబర్:** వస్తువులను సంపాదించుకోవటానికి సమాన అవకాశం, సమాన జీవన ప్రమాణాలు గల వ్యక్తుల సమూహాలే సామాజిక వర్గాలు.

**మెకైవర్, పేజ్:** సామాజిక హోదా ప్రాతిపదికగా మిగిలిన సమాజం నుండి వేరు చేయబడిన సమూహము సామాజిక వర్గము.

**ఆగ్‌బర్న్, నిమ్‌కాఫ్:** ఒక నిర్ధిష్ట సమాజంలో ఒకే సామాజిక హోదా కల్గిన వ్యక్తుల సమూహమే సామాజిక వర్గం.

**పి. గిస్‌బర్ట్:** ఇతర సమూహాలతో వారి సంబంధాన్ని శాశ్వతంగా నిర్ణయించే సామాజిక హోదా కల వ్యక్తులు లేదా వ్యక్తుల సమూహమే సామాజిక వర్గం.

(A Social class is, "A category or group of persons having a definite status in society which permanently determines their relation to other groups").

పై నిర్వచనాల ప్రకారం ఒకే సామాజిక హోదా గల అన్ని వయో సమూహాల స్త్రీ, పురుషుల సమూహం వర్గం. సామాజిక అంతర్ సంబంధం సామాజిక హోదానే పరిగణనలోకి తీసుకొని నిర్ణయించబడినపుడు, అనేక సామాజిక వర్గాలు తప్పని సరిగా ఉంటాయి. అని మెకైవర్ చెప్పిన మాటలు యధార్థం.

### వర్గ కొలమానము (Criterion of Class):

సమాజంలో వివిధ కాలాలలో వివిధ వర్గాలుగా విభజించబడి ఉందనేది యదార్థము. సామాజిక వర్గాల వర్గీకరణ వ్యక్తిగత కొలమానంతో (Subjective Criterion), వస్తుగత కొలమానంతో (Objective Criterion) జరుపబడింది.

**వ్యక్తిగత కొలమానంతో** (Subjective Criterion): వర్గ స్పృహ (Consiousness), వర్గ సమైక్యత (Solidarity), వర్గ గుర్తింపు (Identification) దీనిలోని భాగాలు. ఈ కొలమానము మౌలికంగా మానసికమైనది. ఒకే ఆకాంక్ష, ఒకే లక్షణము గల వ్యక్తులు

సమూహ Solidarity ని కల్గి ఉంటారు. వారి సామాజిక, ఆర్థిక అవకాశాలు ఒకటేనని భావిస్తూ ఉంటారు. అమెరికాలోని వర్గాలను అధ్యయనం చేసిన వార్నర్, లంట్ (Warner and Lunt) అనే ఇరువురు శాస్త్రజ్ఞులు వర్గాన్ని నిర్ణయించటంలో ప్రమేయాన్ని కల్పించుకునే వ్యక్తిగత అంశాలను ఈ క్రింది విధంగా వివరించారు.

1. "సరియైన కుటుంబానికి" చెంది ఉండడం
2. "సరియైన పనులను" చేయటం
3. "మంచిగా ప్రవర్తించటం" ఎలాగో తెలిసి ఉండటం
4. "సరియైన మనుషులతో" కలసి ఉండటం
5. "సరియైన పట్టణ ప్రాంతం"లో నివసించటం
6. కొన్ని విషయాల పట్ల అభిప్రాయాలు - విశ్వాసాలు - ఈ ఆరు విషయాలు వర్గాన్ని నిర్ణయిస్తాయి కాని, కేవలం ధనం ఒక్కటే వర్గాన్ని నిర్ణయించదు.

**వస్తుగత కొలమానము** (Objective Criteria): ఒక వ్యక్తి హోదాను నిర్ణయించటానికి ఉపయోగించే అంశాలను వస్తుగత కొలమానము అని అంటాము. అవి:

1. ధనం, ఆస్థి, ఆదాయం
2. కుటుంబము, బంధుత్వము
3. నివశించే గృహం ఉన్న ప్రదేశం
4. వృత్తి
5. విద్యాస్థాయి
6. భౌతికమయిన లక్షణాలలో లేదా ఉదాహరణకు చర్మం యొక్క రంగు

చాలా మంది సామాజిక శాస్త్రజ్ఞులు వీటికే ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చారు.

వర్గాల నిర్ధారణ కాలానుగుణంగా, సమయాను గుణంగా మారిపోతూ ఉంటుంది. ఉదాహరణకు నాజీలకు ముందు కాలం నాటి జర్మనీలో కులీన కుటుంబాలలో పుట్టి, సైన్యంలో పని చేసే వారు పై స్థాయి వర్గంగా పరిగణింపబడేవారు. జార్ చక్రవర్తుల నాటి రష్యాలో ధనిక కుటుంబాలలో పుట్టి, సైన్యంలో పని చేసేవారు, సోవియట్ రష్యాలో కమ్యూనిస్ట్ పార్టీలో హోదా కలవారు పై స్థాయి వర్గంగా భావించబడేవారు. అమెరికాలో పెద్ద వ్యాపారం, రాజకీయ హోదా, ధనం, విద్య వంటి లక్షణాలలో కొన్ని లక్షణాలు కలవారు పై స్థాయి వర్గంగా గుర్తించబడుతున్నారు.

## సామాజిక వర్గం - లక్షణాలు:

**1. వర్గం - హోదా కలిగిన సమూహం:** వర్గం అనేది మౌలికంగా హోదాకు లేదా స్థితికి చెందినది. సమాజంలో ప్రజలు విభిన్నమయిన పనులు చేస్తూ ఉంటారు. కాబట్టి, విభిన్నమయిన వృత్తులను చేపడతారు. కాబట్టి విభిన్న వర్గాలు ఏర్పడతాయి. అనేక స్థాయిలు (strata) ఉన్న సమాచారాలన్నింటిలో వర్గాలుంటాయి. సామాజిక హోదా అన్న భావన మనుషులను భౌతికంగానే కాకుండా, మానసికంగా కూడా విడదీస్తుంది.

**2. సాధించిన హోదా - ఆరోపిత హోదా** (Achieved Status and Not Ascribed Status): వర్గ హోదా అనేది సాధించుకొనేది కాని, ఆరోపితం మాత్రం కాదు. హోదాకు జన్మ లేదా పుట్టుక ఆధారం కాదు, ఏం సాధించారన్నదే ఆధారం. వర్గ వ్యవస్థ వ్యక్తికి తన హోదాను పెంచుకోవటానికి అవకాశం ఇస్తుంది. ఆదాయం, వృత్తి, ధనం, విద్య వంటివి ఒక వ్యక్తి హోదాను నిర్ణయిస్తాయి.

**3. వర్గ వ్యవస్థ సార్వజనీనమైనది** (The Class System is Universal): వర్గ వ్యవస్థలేని ఆధునిక సమాజమంటూ ఏదీ లేదు. చాలా చిన్న, సామాన్య, ఆదిమ సమాజాలలో తప్ప, వర్గాలు ప్రతి ఆధునిక, సంక్లిష్ట సమాజాలలో కన్పిస్తూనే ఉంటాయి.

4. **వర్గ భావనలు** (Mode of Feeling): వర్గ సమాజాలలో సహజంగా మనం మూడు భావనలను గమనించవచ్చు. అవి:

(1) ఒకే వర్గానికి చెందిన ప్రజలందరూ, తాము సమానులమని భావిస్తూ ఉంటారు.

(2) సామాజిక - ఆర్థిక రంగాలలో పై స్థాయికి చెందిన వారితో పోల్చుకొని వారి స్థాయికి చేరని వాళ్ళు న్యూనతాభావాన్ని కల్గి ఉంటారు.

(3) తక్కువ స్థాయి ప్రజలతో పోల్చుకుని పై స్థాయి వారు తాము చాలా గొప్పవారమని భావిస్తూ ఉంటారు.

5. **మర్యాద, గౌరవం లేదా ప్రతిష్ట** (Prestige): ప్రతి వర్గానికి తనదంటూ ఒక హోదా ఉంటుంది. ఈ హోదా మర్యాదతో సంబంధాన్ని కల్గి ఉంటుంది. వర్గాల మధ్య ఉన్న సాపేక్షిక సంబంధం ఈ మర్యాద మీదనే ఆధారపడి ఉంటుంది. పాలక వర్గాలకు అతి పెద్ద మర్యాద, ఆ తరువాతి వారికి తక్కువ మర్యాద, క్రింది వర్గాల వారికి మర్యాద లేకపోవడం. ఈ విధంగా మర్యాద సాపేక్షికంగా ఉంటుంది. మనం దేనికి ప్రాధాన్యమిస్తున్నామన్న విషయం మీద ఆధారపడి ఈ గౌరవ మర్యాదలుంటాయి. చాలా సమాజాలలో విజ్ఞానం, జాతి స్వచ్ఛత, వంశానుక్రమం, మతం, ధనం, సాహసం వంటి వాటికి గౌరవ, మర్యాదలు లభిస్తుంటాయి. అయితే ఏ అంశం ఎక్కువ గౌరవాన్ని పొందుతుంది అన్న విషయం సమాజం, సమాజానికి కాలానుగుణంగా మారుతుంది.

6. **స్థిరత్వము** (Element of Stability): గుంపులాగా, వర్గం అస్థిరమయింది కాదు. వర్గం స్థిరత్వాన్ని కల్గి ఉంటుంది. వర్గాలకు లభించే హోదా మార్పులకు గురవుతూ ఉంటుంది. కాని వర్గాలు మాత్రం స్థిరంగానే ఉంటాయి. యుద్ధాలు, విప్లవాలు, సామాజిక, రాజకీయ సంక్షోభం వంటి అసాధారణ సమయాల్లో వర్గం యొక్క హోదా మార్పుకు గురవుతూ ఉంటుంది.

7. **జీవన శైలి** (Mode of Living): దీనినే "Life Style" అని కూడా పిలుస్తాము. మిగిలిన సమూహాలతో పోలిస్తే సామాజిక వర్గానికి ఒక ప్రత్యేకమైన జీవన శైలి ఉంటుంది. వస్త్రధారణలోనూ, నివసించే ఇళ్ళలోను, ఇంటి పరిసరాలలోను, ఆనందాన్ని పొందే పద్ధతిలోనూ, వారికి ఆనందాన్ని ఇచ్చే సాంస్కృతిక రూపాల్లోను, వారు చదివే పుస్తకాల విషయంలోను, స్నేహితులను పెంచుకునే విషయంలోను - ఇలా అనేక విషయాలలో వర్గాల జీవన శైలి ప్రత్యేకంగా ఉంటుంది. కోరికలు, విలువలు, ఇష్టాయిష్టాల విషయంలో కూడా జీవన శైలి ప్రత్యేకంగా ఉంటుంది.

8. **సామాజిక వర్గం - పరిమితులు లేని సమూహం** (Social Class - an Open Class): వర్గాలు ఎప్పుడు కొంత మందికే పరిమితమయినవి కావు. ఇతరులను ఆహ్వానించకపోవడం లేదా ఇతరులు సభ్యులు కాదలచుకుంటే తిరస్కరించటం వర్గ లక్షణం కాదు. (Class is Open). విషయ స్తరీయ (Vertical) సాంఘిక గతిశీలతకు (Social Mobility) అవకాశముంటుంది. ఎవరైనా వర్గాలలో సభ్యులు కావచ్చును. పరిమితులు ఉండవు. ఉన్నా చాలా మామూలు, విస్మరించ తగిన పరిమితులు మాత్రమే ఉంటాయి. వర్గ లక్షణాలను క్రొత్తగా పుణికి పుచ్చుకున్న ప్రజలు అల్ప వర్గాల నుండి ఉన్నత వర్గాల లోకి, ఉన్నత వర్గాల నుండి అల్ప వర్గాలలోకి స్వేచ్ఛగా మారవచ్చును.

9. **సామాజిక వర్గం - ఒక ఆర్థిక సమూహము** (Social Class - An Economic Group): చాలా వరకు సామాజిక వర్గాలు ఆర్థిక వర్గాలే. అయితే, వ్యక్తిగత కొలమానాలు (Subjective Criteria) అయిన వర్గస్పృహ (Class Consciousness), వర్గ సమైక్యత (Solidarity), వర్గంతో గుర్తింపు (Identification), వస్తుగత కొలమానాలయిన ధనం, ఆస్థి, ఆదాయం, వృత్తి, విద్య వంటిని కూడా వర్గాలను నిర్ధారించటంలో పెద్ద పాత్రనే పోషిస్తాయి.

కాబట్టి వర్గాలు కేవలం ఆర్థిక సమూహాలే కాకుండా, కొన్ని ఆర్థికేతర లక్షణాలను కూడా కల్గి ఉంటాయి.

## సామాజిక వర్గాల వర్గీకరణ (Classification of Social Class):

సామాజిక వర్గాన్ని మూడు రకాలుగా వర్గీకరించవచ్చును. అవి 1. ఉన్నత వర్గము, 2. మధ్య తరగతి (middle class), 3. నిమ్న వర్గము (lower class). వార్నర్, లంట్ అనే సామాజిక శాస్త్రజ్ఞులు న్యూ ఇంగ్లండ్ పట్టణాన్ని అధ్యయనం చేసి, వర్గాలను ఆరుగా వర్గీకరించారు. అవి:

1. ఉన్నతోన్నత వర్గము (Upper-Upper Class), 2. నిమ్న ఉన్నత వర్గము (Lower-Upper Class), 3. ఉన్నత మధ్య వర్గము (Upper-Middle Class), 4. నిమ్న మధ్య వర్గము (Lower-Middle Class), 5. ఉన్నత నిమ్న వర్గము (Upper-Lower Class), 6. నిమ్న, నిమ్న వర్గము (Lower-Lower Class). వర్గాల, వర్గ సంఘర్షణల సిద్ధాంత కర్త అయిన కార్ల్ మార్క్స్ మాత్రం ఉన్న వారు, లేని వారు (have asd have notn) లేదా ధనికులు, పేదలు లేదా పెట్టుబడిదారులు, కార్మికులు లేదా బూర్జువా వర్గం, శ్రామిక వర్గం అనే రెండు వర్గాలు మాత్రమే ఉంటాయని చెప్పాడు. సోరోకిన్ మూడు వర్గాలను ప్రస్తావించాడు. అవి: ఆర్థిక, రాజకీయ, వృత్తిపరమైన వర్గాలు.

**వర్గ స్పృహ లేదా వర్గ చైతన్యము (Class Consciousness):** "ప్రజలు తమ వారి మధ్య, ఇతర వర్గాల వారి మధ్య ఉండవలసిన సంబంధాన్ని తెలియచేసేదే" వర్గ స్పృహ. సారూప్యత కల్గిన సామాజిక స్థితి, జీవిత అవసరాలు ఉన్న ప్రజల మధ్య అనుబంధాన్ని పెంచి, ఆ అనుబంధాన్ని సమూహ కార్యాచరణగా మార్చేదే వర్గ స్పృహ.

**వర్గము - మార్క్స్ యొక్క విశ్లేషణ (Marxian Analysis of Class):** ఆర్థిక ఉత్పత్తి కారకాలతో (Means of Production) సమానమయిన సంబంధం ఉన్న వారందరూ వర్గము అని మార్క్స్ వర్గాన్ని నిర్వచించాడు. ఎవరైతే ఈ ఉత్పత్తి కారకాల (భూమి, పనిముట్లు) పై నియంత్రణను కల్గి ఉంటారో వారు పెత్తందారీ వర్గం, పారిశ్రామిక సమాజాలలో ఫ్యాక్టరీలు, యంత్రాలు, ముడిపదార్థాలు ఉత్పత్తి కారకాలు. మార్క్స్ ఈ వర్గాన్ని బూర్జువాలని లేదా పెట్టుబడిదారులని లేదా ఆస్తి యజమానులని పిలిచాడు.

పెత్తందారీ వర్గం క్రింద పని చేసే వారందరూ బానిసలు, రైతులు, పారిశ్రామిక కార్మికులు. వీరు పీడించబడే వర్గం. వీరికి వారి శ్రమ శక్తి ఆస్థి, దాన్ని అమ్ముకొని జీవనాన్ని సాగిస్తూ ఉంటారు. మార్క్స్ వీరిని ప్రొలిటేరియట్ లేదా శ్రామిక వర్గం లేదా బీద వర్గం అని పిలిచాడు.

ఈ రెండు వర్గాల మధ్య ఉండే సంబంధం "పెత్తందారీ లోబడి ఉండటం" మాత్రమే కాకుండా, "దోపిడి" కూడా. కార్మికులు అనేక వస్తువులను ఉత్పత్తి చేస్తారు. వారు వారి కనీస జీవితావసరాలకు సరిపోయే వస్తువుల కన్నా అధనంగా ఉత్పత్తి చేస్తారు. ఈ అదనపు ఉత్పత్తినే మార్క్స్ అదనపు విలువ అని అన్నాడు. అయితే ఏ కార్మికుడు తను ఉత్పత్తి చేసిన అదనపు విలువను అనుభవించలేడు. ఎవరైతే ఉత్పత్తి కారకాల పై ఆధిపత్యం లేదా నియంత్రణ కలిగి ఉంటారో వారు ఈ అదనపు విలువను "లాభం" పేరుతో అనుభవిస్తారు. పెట్టుబడిదారులు ఏమీ ఉత్పత్తి చేయరు. కార్మికులు ఉత్పత్తి చేసిన దానిని దోచుకుంటారు. ఈ దోపిడి కారణం గానే ఈ ఇరువర్గాల మధ్య నిరంతరం ఘర్షణ జరుగుతూ ఉంటుంది.

మార్క్స్ అభిప్రాయంలో ఆర్థిక అంశం పై ఆధారపడి సమాజంలోని మిగిలిన సామాజిక, సాంస్కృతిక సంస్థలు ఉంటాయి. పెత్తందారీ వర్గం ఈ సంస్థలన్నింటిని నియంత్రిస్తూ తన వర్గ ఆపేక్షలను రక్షించుకుంటూ ఉంటుంది. "చట్టాలు ధనికులను రక్షిస్తాయి. కాని, బీదవారిని రక్షించవు. అధికార వర్గం అమలులో ఉన్న సామాజిక స్థితిని సమర్థిస్తుంది. కాని ఎటువంటి స్థితి అభిలషణీయమో దానిని సమర్థించదు. విద్యావ్యవస్థ కొనసాగుతున్న వ్యవస్థ యొక్క సుగుణాలను బోధిస్తుంది కాని, దానిలోని లోపాలను బోధించదు. ప్రభుత్వం యధాస్థితిని రక్షిస్తుంది కాని, దాన్ని బలహీనపర్చదు".

మార్క్స్ అభిప్రాయంలో కార్మికుల పై సాగుతున్న దోపిడి వలన ఈ రెండు వర్గాల మధ్య తారతమ్యం పెరుగుతూ పోతుంది. ధనికులు ఇంకా ధనికులు అవుతారు. బీదవారింకా బీదవారవుతారు. దీనితో ఉత్పత్తి - వినిమయం మధ్య అసమతౌల్యం ఏర్పడుతుంది. వస్తువులు కుప్పలు తెప్పలుగా ఉత్పత్తి అయి మార్కెట్‌ను ముంచెత్తుతాయి. కార్మికులకు కొనుగోలు శక్తి ఉండదు. కాబట్టి, ఆ వస్తువులు అమ్ముడుపోవు. కొనుగోలు శక్తి ఉన్న కొద్దిమంది ఆ వస్తువులన్నింటిని కొనుగోలు చేయలేరు. మార్క్స్ ఈ స్థితిని "ఉత్పత్తి యొక్క అరాచక లక్షణం అని, ఫలితంగా పెట్టుబడిదారి వ్యవస్థ పతనం ఆరంభమవుతుందని" అంటాడు. పెట్టుబడిదారి విధానం విఫలం కాక తప్పదని, అది కుప్పకూలిపోవటం తథ్యమని అంటాడు.

కార్మికులు క్రమంగా తాము ఏ విధంగా దోపిడికి గురవుతున్నారో, అణగద్రొక్కబడుతున్నారో తెలుసుకుంటారు. సంఘటిత

పడతారు. ఆ సంఘటిత శక్తితో వీలయితే వారి ప్రతినిధులతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడం ద్వారా లేకపోతే, హింసతో కూడిన ఘర్షణ ద్వారా బూర్జువాలను అణచివేస్తారు. కార్మిక పక్షపాతిగా మార్క్స్ ప్రక్రియను వేగిరపర్చమని కార్మికులను కోరతాడు. మార్క్స్, ఏంజెల్స్‌లు వారి ప్రఖ్యాత కమ్యూనిస్ట్ మేనిఫెస్టోలో ఈ విధంగా చెప్పారు. "పాలక వర్గాలను కమ్యూనిస్ట్ విప్లవ ధాటికి కూలిపోనివ్వండి", "కార్మికులకు పోయేదేమీ లేదు, సంకెళ్ళు తప్ప. ప్రపంచాన్ని వారు గెలవగలగాలి. సకల దేశ కార్మికులారా ఏకంకండి". చారిత్రాత్మక విప్లవానంతరం కార్మిక వర్గం పెట్టుబడిదారి విధానానికి చరమగీతం పాడుతుందని, వర్గరహిత సమాజం స్థాపించబడుతుందని, నూతన సమాజంలో ఉత్పత్తి కారకాలన్ని సమాజ నియంత్రణలో ఉంటాయని, వాటిని సమాజాలలోని సభ్యులందరూ సమానంగా అనుభవిస్తారని మార్క్స్ భావించాడు. ఉత్పత్తి అయిన వస్తువులను అందరూ సమానంగా పంచుకుంటారని, ప్రతి ఒక్కరూ వారి సంక్షేమం కోసం, అదే సమయంలో సమాజ సంక్షేమం కోసం పని చేస్తారని చెప్పాడు.

**విమర్శ:** మార్క్స్ వర్గ సిద్ధాంతము, ఆయన ప్రతిపాదించిన చారిత్రక గతితార్కిక, భౌతిక వాద చరిత్రలో ఒక భాగం. కొంత మంది సామాజిక శాస్త్రవేత్తలు మార్క్స్ సిద్ధాంతము 19వ శతాబ్దికి ఉపయోగపడుతుంది. కాని 20వ శతాబ్దికి ఉపయోగపడదని భావించారు.

మార్క్స్ ప్రతిపాదించినట్లుగా ప్రస్తుతం పరిశ్రమల పై వ్యక్తిగత పెట్టుబడిదారులకు యాజమాన్యం లేదు. కార్పొరేషన్లు ఏర్పాటు అని పరిశ్రమలను నడుపుతున్నాయి. ఫలితంగా ఉత్పత్తి కారకాల పై యాజమాన్యం, నియంత్రణ వ్యక్తుల నుండి విడదీయబడింది. సాంకేతిక నిపుణులు, శాస్త్రవేత్తలు, ఇతర వృత్తి నిపుణులు ఉత్పత్తి కారకాలను నియంత్రిస్తూ ఉంటారు. కాని, వారికి వాటి పై యాజమాన్యం ఉండదు. మార్క్స్ ప్రతిపాదించిన సామాజిక వర్గంలో వీరు కార్మికుల హోదాలో ఇమడరు.

అంతేకాకుండా మార్క్స్ సిద్ధాంతంలో ఈ క్రింద ప్రశ్నలకు సమాధానం దొరకదు. అవి ఎవరైతే ఉత్పత్తి కారకాల పై యాజమాన్యాన్ని కల్గి ఉండరో, అదే సమయంలో ఏ పనిచేయరో వారి సామాజిక వర్గం ఏమిటి? ఒకప్పుడు కూలీన వర్గానికి చెంది ఉండి ఆ కారణం వలన గౌరవం పొందుతూ ఆ తర్వాత బీదవారుగా తయారయిన, ఏ ఉత్పత్తి కారకం మీద యాజమాన్యం లేని వారి సామాజిక వర్గం ఏమిటి? బాగా డబ్బు ఉన్న నల్లజాతి డాక్టరు ప్రతిరోజూ ఆ జాతిపరమైన అవమానానికి గురవుతూ ఉంటాడు. అతని పరిస్థితి ఏమిటి? పై ప్రశ్నకు మార్క్స్ సిద్ధాంతంలో సరి అయిన సమాధానాలు లేవు.

**వర్గము - వెబర్ విశ్లేషణ (Weberian Analysis of Class):** వెబర్ అభిప్రాయంలో ఒకే విధమైన ఆర్థిక ఆకాంక్షలు (Interests), ఒకే విధమైన ఆర్థిక శక్తి కలవారందరూ ఒకే వర్గానికి చెందుతారు. వెబర్ ప్రకారము కేవలం ఉత్పత్తి సంబంధాలే కాకుండా మార్కెట్ సంబంధాలు కూడా ఆర్థిక అంశంలో భాగంగా ఉంటాయి. మార్క్స్ ప్రతిపాదించిన రెండు వర్గాల సిద్ధాంతాన్ని వెబర్ ఆమోదించడు. వర్గ స్థరీకరణలో రెండుకు మించిన వర్గాల మధ్య వైరుధ్యం ఉంటుంది. వర్గాల మధ్య నెలకొని ఉన్న ఆర్థిక వైరుధ్యం ఒకే వర్గాన్ని నష్టపరుస్తుందన్న వాదనను వెబర్ అంగీకరించడు. ఆర్థిక శక్తిని సమకూర్చే అంశాలను వివరిస్తూ వెబర్, ఉత్పత్తి కారకాల పై యాజమాన్యం వస్తువుల అమ్మకం, వస్తువుల తయారీ పై గుత్తాధిపత్యానికి దారి తీస్తుందని, ఫలితంగా ఇది అధికార గుత్తాధిపత్యానికి దారి తీస్తుందని భావించాడు. ఆస్తుల పై యాజమాన్యం మంచి విద్యను పొందటానికి, తద్వారా ఆర్థిక, సామాజిక హోదాను పెంచుకోవటానికి దారి తీస్తుంది. పై అంశాలన్నీ కలసి ఒక సమాజంలోని వర్గ నిర్మితిని నిర్ధారిస్తాయని వెబర్ భావించాడు. సమాజంలో హోదా ఆధారంగా ఒక స్థాయికి చెందిన వారిని (Strata) గుర్తించవచ్చని వెబర్ భావన.

హోదా ఆధారంగా సమాజంలో సామాజిక స్థాయి (Steata) ఏర్పడుతుందని వెబర్ భావన. సమాజం దృష్టిలో ఒకే గౌరవం ప్రతిష్ట ఒకే విధమైన జీవన శైలి కలవారందరిని ఒకే హోదా గల సమూహము లేదా వర్గంగా గుర్తించవచ్చు. కాబట్టి హోదా అనేది సమాజం ఆమోదించిన అంశాల పై ఆధారపడి ఉంటుంది. వర్గమనేది అవ్యక్తిగతంగా వ్యక్తులను ఒక చోటికి చేరిస్తే, హోదా అనేది వ్యక్తిగత విశ్లేషణలకు సంబంధించినది.

**వార్నర్ యొక్క వర్గ సిద్ధాంతము (Warner's Theory of Class):** W.L. లాయడ్ వార్నర్ అనే సామాజిక శాస్త్రవేత్త

"రెప్యుటేషనల్ వర్గ సిద్ధాంతము" అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. (X అనే వ్యక్తి గురించి ఇతరులు ఏమని అనుకుంటున్నారో, అది X యొక్క రెప్యుడేషన్ అవుతుంది.) ఒక సమూహాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి వార్నర్ ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. తాను అధ్యయనం చేసిన సమూహానికి వార్నర్ "యాంకి సిటి" (Yankee City) అని పేరు పెట్టాడు. " ఒక సామాజిక వర్గం అంటే, ఆ సమూహంలో ప్రజలు దానిని గురించి ఏర్పరచుకున్న భావన లేదా ప్రజలు ఏమని అనుకుంటున్నారో అదే సామాజిక వర్గం" అని వార్నర్ ప్రతిపాదించాడు. ఒక చిన్న వ్యాపారస్థుడు, ఒక బ్యాంకర్ గురించి ప్రస్తావించి, అతను నాకన్నా పై వర్గం వాడు అని సమాధానం చెప్తే, వార్నర్ ఆ సమాధానాన్ని యథాతథంగా ఆమోదించాడు. ఈ విధంగా ఇతరుల పట్ల అందరి అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా వార్నర్ "యాంకి సిటీలో" ఆరు రకాలయిన వర్గాలున్నాయని చెప్పాడు. అవి:

1. **ఉన్నత వర్గం:** ధనిక వర్గం. కుటుంబ నేపధ్యం దీనిలో సభ్యత్వానికి ఆధారం.
2. **నిమ్న ఉన్నత వర్గం:** ధనిక వర్గం అయితే వీరు కులీన కుటుంబ నేపధ్యం నుండి వచ్చిన వారు కాదు. మధ్యలో డబ్బు సంపాదించిన వారు. ఆడంబరంగా ఉండటానికి ప్రయత్నిస్తారు.
3. **ఉన్నత మధ్య వర్గము:** బాగా చదువుకున్న వృత్తి నిపుణులు, ఎక్కువ ఆదాయం ఉన్న వ్యాపారస్తులు, డాక్టర్లు, లాయర్లు.
4. **నిమ్న మధ్య వర్గము:** క్లర్కులు, సెక్రటరీలు, బ్యాంక్ ఉద్యోగులు, ఆఫీసులో పని చేసేవాళ్ళు ఈ వర్గానికి చెందుతారు (వైట్ - కాలర్ ఉద్యోగులు).
5. **ఉన్నత నిమ్న వర్గము:** ఫ్యాక్టరీ కార్మికులు, శరీర కష్టం అవసరమయిన పనులలో ఉన్నవాళ్ళు (బ్లూ - కాలర్ కార్మికులు).
6. **నిమ్న వర్గము:** అతి బీదవారు, సమాజం చేత వెలివేయబడ్డవారు.

**వర్గము - సామాజిక గతిశీలత** (Class and Social Mobility): సామాజిక గతిశీలతకు వర్గ సమాజంలో అవకాశం ఉంటుంది. హోదా అనేది శక్తి, తెలివితేటలు, ఆదాయం, ధనం, సాధన వంటి వాటి మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి, ఈ లక్షణాలు ఉన్నవారు పై వర్గాలలోకి వెళితే, ఈ లక్షణాలు లోపించిన వారు క్రింది వర్గాలలోకి వస్తారు. హోదా అనేది ఆపాదించబడినది కాదు కాబట్టి, కేవలం సాధించుకునేదే కాబట్టి, ఈ గతిశీలత సాధ్యపడుతుంది. ఉదాహరణకు కష్టపడి పని చేసి ఒక కార్మికుడు ఫ్యాక్టరీ యజమాని కావచ్చు లేదా ఒక వ్యాపార సంస్థకు అధిపతి అవవచ్చు. ప్రతి వర్గ సమాజంలోను, వ్యక్తులకు పై స్థాయిలలో చేరటానికి అవకాశముంటుంది. అందుకనే వర్గ సమాజాలు అందరికి అవకాశం ఇచ్చే సమాజాలు (Open Systems).

సమాజాలల్లో సంక్లిష్టత పెరిగే కొద్దీ, ప్రజల జీవనావకాశాలు పెరుగుతూపోతాయి. వారి శక్తిని, తెలివితేటలను ప్రదర్శించటానికి అవకాశం ఏర్పడుతుంది. అయితే ఇది అన్ని సమాజాలలోను సాధ్యం కాదు. ఇది సాధ్యం కావాలంటే సోరోకిన్ చెప్పినట్లు, అవకాశాలు అందరికి సమానంగా ఉండే "ఆదర్శ సమాజాలు" కావాలి. శక్తి ఉన్న ప్రతి వారు ఏ అడ్డంకి లేకుండా శక్తిని ప్రదర్శించే అవకాశం ఉండాలి. ఉదాహరణకు భారతదేశం లాంటి "కాల వ్యవస్థలలో"నిమ్న కులాల వారికి శక్తి ఉన్నా, తెలివితేటలు ఉన్నా సమాన అవకాశం, సమాన హోదా లభించదు. కాబట్టి గతిశీలత (Mobility) అన్ని సమాజాలలో ఉంటుందని చెప్పలేము.

## సామాజిక గతిశీలత - అర్థము (Meaning of Social Mobility):

వ్యక్తులకు గుర్తింపు వారు ఏ హోదాలో ఉన్నారు, ఏ పాత్రలో (role) ఉన్నారు అన్న విషయం మీద ఆధారపడి ఉంటుంది. సమాజమే కాకుండా, వ్యక్తులు కూడా గతిశీలతకు లోనవుతారు. సహజంగా ప్రతి వ్యక్తి క్రింది స్థాయి లేదా హోదా నుండి పై స్థాయికి లేదా హోదాకు ఎదుగుదామని ప్రయత్నం చేస్తూ ఉంటాడు. శక్తి లేనివారు, తెలివి తేయటలు లేని వారు పై హోదా నుండి, క్రింది స్థాయి హోదాకు దిగజారవలసి వస్తుంది. ఈ విధంగా సమాజంలోని ప్రజలు హోదాల పరంపరలో (Hierarchy of States) క్రింది పైకి మారుతూ ఉంటారు. దీనినే సామాజిక గతిశీలత అని పిలుస్తాము.

సామాజిక గతిశీలత అంటే ప్రజలు లేదా సమూహాలు ఒక సామాజిక హోదా లేదా స్థాయి నుండి మరొక సామాజిక హోదా లేదా స్థాయికి మారటం.

## సామాజిక గతిశీలతలోని రకాలు (Types of Social Mobility):

ఇది రెండు రకాలు. 1. విషయ స్థరీయ గతిశీలత (Vertical Mobility), 2. సమ స్థరీయ గతిశీలత (Horizontal Mobility).

**1. విషయ స్థరీయ గతిశీలత:** క్రింది స్థాయి నుండి పై స్థాయికి కాని, పై స్థాయి నుండి క్రింది స్థాయికి కాని ప్రజలు లేదా సమూహాలు మారటాన్ని విషయ స్థరీయ గతిశీలత అని అంటారు. ఈ మార్పు వర్గంలోనయినా కావచ్చు, వృత్తిలోనయినా కావచ్చు లేదా అధికారంలోనైనా కావచ్చు. ఉదాహరణకు నిమ్న వర్గం నుండి, మధ్య వర్గానికి, కార్మిక స్థాయి నుండి యజమాని స్థాయికి, అధికార వర్గం నుండి ప్రతిపక్షానికి మొదలయినవి.

**2. సమ స్థరీయ గతిశీలత:** హోదాలో మార్పు లేకుండా కేవలం స్థితి (position) లోనే మార్పు రావటాన్ని సమస్థరీయ గతిశీలత అని అంటారు. హోదా అదే విధంగా ఉండి స్థితి మాత్రం మారుతుంది. ఉపాధ్యాయుడు ఒక స్కూలు నుండి మరో స్కూల్‌కి, ఇంజనీర్ ఒక యూనిట్ నుండి మరో యూనిట్‌కి బదిలీ కావటం.

## వర్గము - జీవన శైలి:

వర్గానికి, జీవించే శైలికి మధ్య దగ్గర సంబంధం ఉంది. జీవన శైలి అంటే గృహవసతి, నివసించే ప్రాంతం, విద్యార్హత, చదివే పుస్తకాలు మొదలయినవి. ఎవరు జీవన శైలి ఏమిటి అనేది వర్గానికి, వర్గానికి మారుతూ ఉంటుంది.

**జీవన కాలము** (Life Expectancy): చారిత్రకంగా మనిషి ఎంత కాలం జీవిస్తాడనేది వర్గంతో సంబంధం కల్గి ఉండేది కాదు. పారిశ్రామిక విప్లవానికి ముందు జీవించే కాలం అన్ని వర్గాలలోను ఇంచు మించు సమానంగానే ఉండేది. పారిశ్రామిక విప్లవం తరువాత జీవన కాలము - వర్గం మధ్య సంబంధం ఏర్పడినది. మంచి గృహవసతి, అపరిశుభ్రత, వైద్య సౌకర్యం లేకపోవడం వలన నిమ్న వర్గాలలో ప్రజలు చాలా తక్కువ కాలమే జీవిస్తున్నారు. ఉన్నత వర్గాల వారు ఎక్కువ సంవత్సరాలు జీవించగల్గుతున్నారు.

అయితే ప్రస్తుతం జీవిత కాలములో వర్గాల మధ్య ఉన్న తేడా తగ్గిపోతూ ఉన్నది. నిమ్న వర్గాలకు కూడా వైద్య సౌకర్యం అందుబాటులోకి రావటం, పౌష్టికాహారం తీసుకోగల్గటం వంటివి ఉదాహరణలు.

కుటుంబ జీవనము (Family Life): నిమ్న వర్గాలలో భార్య - భర్తలు ప్రతి విషయాన్ని కలసి ఆలోచించుకోవాలి అన్న పరిజ్ఞానం తక్కువ అన్న విషయం చాలా పరిశోధనలలో నిరూపించబడింది. ఈ కారణం వలన నిమ్న వర్గ కుటుంబాలలో ఘర్షణ ఎక్కువగా ఉంటుంది. పై వర్గాలతో పోల్చితే, నిమ్న వర్గాలలో విడాకుల సంఖ్య చాలా ఎక్కువ.

మధ్య తరగతి ప్రజలతో పోలిస్తే నిమ్న వర్గ ప్రజల జీవితం తమ కుటుంబాల చుట్టూ అల్లుకుని ఉంటుంది. హోదా, స్థాయి పెరిగే కొద్ది స్నేహితులకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వటం, చుట్టాలకు తక్కువ ప్రాధాన్యతనివ్వటం జరుగుతుందని కొన్ని పరిశోధనలు నిరూపించాయి. నిమ్న వర్గాల ప్రజలు చుట్టాలతో ఎక్కువ కాలం గడుపుతారు. నిమ్న వర్గాల పురుషులు పై స్థాయి పురుషులతో పోల్చి చూసుకున్నపుడు, భార్య పట్ల మాత్రమే నిబద్ధతను కల్గి ఉండటం అరుదుగా జరుగుతూ ఉంటుంది. నిమ్న వర్గాలకు చెందిన పురుషులతో వివాహేతర సంబంధాలు చాలా ఎక్కువగా ఉంటాయి.

**తీరిక సమయము** (Leisure): తీరిక సమయాలను గడిపే విషయంలో వర్గాల మధ్య తారతమ్యం ఎక్కువగా ఉంటుంది. లలిత కళలలో మధ్య తరగతి ప్రజలు, నిమ్న వర్గాల ప్రజలతో పోలిస్తే, ఎక్కువ సమయాన్ని గడుపుతారు. కళా ప్రదర్శనలకు వెళ్ళడం, పురా వస్తుశాలలకు వెళ్ళటం, నవలలు, కథలు, నాటికలు చదవటం, స్కీయింగ్, గోల్ఫ్ వంటి ఖరీదైన ఆటలు ఆడటం వంటివి చేస్తూ ఉంటారు. నిమ్న వర్గాల ప్రజలు లాటరీ, జూదం వంటి వాటిల్లో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిమ్న వర్గాల ప్రజలు వారి వర్గానికి దగ్గరగా ఉండే సంస్థలలో, సంక్షేమ సంస్థలలో చేరితే, పై వర్గాల వారు స్వచ్ఛంద సంస్థలు, సాంస్కృతిక సంస్థలలో చేరుతూ ఉంటారు.

ఈ విధమైన తేడాకు గల కారణం ఆదాయం, విద్య. ఎక్కువ ఆదాయం, విద్య కలవారు ఒక రకమైన కాలక్షేపాన్ని, బీదవారు, విద్య లేని వారు మరొక రకమైన కాలక్షేపాన్ని కోరుకుంటారు.

**వ్యక్తి హోదాను పరీక్షించటం (Judging a Person's Status):** మొదటిసారి కలిసినపుడు ఏర్పడే అభిప్రాయం చాలా బలంగా ఉంటుంది. మన మనస్సులో అప్పటికే ఏర్పడి ఉన్న ఉద్దేశాల సహాయంతో మనకు తారసపడిన వ్యక్తి పై ఒక అభిప్రాయాన్ని ఏర్పాటు చేసుకొంటాము. ఉదాహరణకు ఖరీదైన బట్టలు వేసుకొన్న వ్యక్తి కులీన వర్గానికి చెందిన వాడన్న భావం మన మనసులో ఉంటే, ఖరీదైన బట్టలు వేసుకుని మనకు తారసపడ్డ వ్యక్తులందరూ గొప్పవారే అన్న భావం కలుగుతుంది. అలాగే పి.హెచ్.డి. డిగ్రీ ఉన్నవారు ఏదో ఒక ఉద్యోగంలో ఉంటారని భావిస్తాము.

## సారాంశం:

ప్రపంచంలో సామాజిక వర్గం ఒక ప్రధాన స్థరీకరణ విధానము. ఒకే విధమైన ఆర్థికస్థాయి ఉన్న వ్యక్తుల సమూహాన్ని వర్గము అని అంటాము. ఆస్తి, ధనం, ఆదాయం, నివసించే ప్రదేశం, విద్యా స్థాయి వంటివి వర్గాన్ని నిర్ధారించే వస్తుగత (Objective) కొలమానాలు వర్గం హోదాతో కూడా సంబంధాన్ని కల్గి ఉంటుంది. అయితే వర్గంతో సంబంధం కలిగిన హోదా జన్మతః వచ్చేది కాదు. దాన్ని సాధించగల్గాలి. ప్రతి సామాజిక వర్గానికి తనదంటూ ఒక హోదా, జీవన శైలి ఉంటాయి. హోదా, ప్రతిష్టతో సంబంధాన్ని కల్గి ఉంటుంది. సామాజిక వర్గం చాలా వరకు స్థిరంగా ఉంటుంది. వర్గం, వర్గ స్పృహతో కూడా సంబంధాన్ని కల్గి ఉంటుంది. వర్గ సమాజంలో, సామాజిక గతిశీలతకు అవకాశం ఉంటుంది. ఈ గతిశీలత విషయ స్థరీయం గాను, సమస్థరీయంగాను కూడా ఉంటుంది. విషయస్థరీయ గతిశీలత అంటే పై హోదా నుండి క్రింద హోదాకు, క్రింద హోదా నుండి పై హోదాకు మారటం. సమస్థరీయ గతిశీలత అంటే ఒకే హోదాలో స్థానాన్ని లేదా స్థితిని మారటం. వర్గానికి, ఆ వర్గంలోని వారి జీవన పద్ధతులకు, జీవన కాలానికి, తీరిక సమయాలను గడిపే పద్ధతికి కూడా దగ్గరి సంబంధం ఉంది.

## సాంకేతిక పదాలు:

| | | |
|---|---|---|
| Class | : | ఒకే విధమైన సామాజిక, ఆర్థిక స్థాయి కల వ్యక్తుల సమూహము. |
| Achieved Status | : | ఒక వ్యక్తి తన శక్తి యుక్తులతో, కష్టపడి సంపాదించుకునే హోదా. |
| Mobility | : | వ్యక్తులు లేదా సమూహాలు ఒక సామాజిక స్థితి నుండి మరొక సామాజిక హోదాకు మారటం. |
| Vertical Mobility | : | పై హోదా నుండి క్రింద హోదాకు, క్రింది హోదా నుండి పై హోదాకు వ్యక్తులు మారటం. |

## ప్రశ్నలు:

1. వర్గాన్ని నిర్వచించి, సామాజిక వర్గ సిద్ధాంతాలను క్లుప్తంగా వివరించండి.
2. కార్ల్‌మార్క్స్ ప్రతిపాదించిన వర్గ సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా చర్చించండి.
3. సామాజిక వర్గం యొక్క లక్షణాలను వివరించండి.

## చదవదగిన గ్రంథములు:


1. Neil. J. Smelser - Sociology
2. Alex Inkeles - What is Sociology
3. Harry. M. Johnson - Sociology A Systematic Introuduction
4. Kimball Young and Raymond W. Mack - Systematic Sociology - Text and Readings
5. John Lewis Gillin and John Philip Gillin - Cultural Sociology
6. P.B. Horton and C.L. Hunt - Sociology
7. Samuel Koenig - Sociology - An Introduction to the Science of Society.
8. Pascual Gisbert - Fundamentals of Sociology

# Unit - V Social Stratification

## పాఠం - 19 సామాజిక స్తరీకరణం - కులం

విషయసూచిక


19.0 లక్ష్యాలు
19.1 పరిచయం
19.2 కులం - నిర్వచనాలు
19.3 కులం - లక్షణాలు
19.4 కులం - ప్రకార్యాలు
19.5 కులవ్యవస్థలో సుగుణాలు
19.6 కులవ్యవస్థలో అవగుణాలు
19.7 కులవ్యవస్థలో మార్పులు
19.8 కులం - భవిష్యత్తు
19.9 సారాంశం
19.10 ముఖ్యపదాలు
19.11 ప్రశ్నలు
19.12 చదవదగిన గ్రంథములు


### 19.0 లక్ష్యాలు:

* కుల భావనను అర్థం చేసుకోవడం
* కులవ్యవస్థ యొక్క లక్షణాలను మరియు ప్రకార్యాలను చర్చించుట
* కులవ్యవస్థ యొక్క లాభనష్టాలను చర్చించుట
* కులవ్యవస్థలో వస్తున్నటువంటి మార్పును గురించి చర్చించుట
* భవిష్యత్తు కుల వ్యవస్థ గురించి తెలియచేయడం ఈ పాఠ్య ముఖ్య ఉద్దేశ్యం

### 19.1 పరిచయము:

కులానికి ఆంగ్లపదమైన "కాస్ట్" (Caste), స్పానిష్ భాషలోని "కాస్టా" (Casta) అనే మాటల నుండి వచ్చింది. ఈ మాటకు జాతి, వ్యవస్థ లేక వారసత్వ లక్షణాల సముదాయమని అర్థం. పోర్చుగీసు వారు భారతదేశంలో "జాతి" అని పిలువబడే తరగతులకు ఈ పదాన్ని అన్వయించారు.

అసలు మానవుడితో పాటు ఈ కులాలు, వర్గాలు పుట్టలేదు. మానవ ఆవిర్భావం, చరిత్రకందనంత పురాతనమైంది. ఆదిమ మానవుడు క్రీస్తు పూర్వం 5 మిలియన్ల సంవత్సరాల నాటి వాడని శిలాజాలు చెపుతున్నాయి. అతడు పాత రాతి యుగం (Palaeolithic Old Stone Age), రాతి యుగం (The Mesolithic Transitional Stone Age), కొత్త రాతి యుగం (Neolithic The New Stone Age), రాతి - రాగి యుగం (Chalcolithic Stone - Copper Age) దాటి ఇంకా రాగి యుగం (Copper Age) నుండి

ఉక్కు యుగం (Iron Age) వరకు అనేక దశలు దాటి ఇప్పుడున్న అణు యుగం (Atomic & Nuclear Age)లో అడుగుపెట్టాడు.

కంప్యూటర్ యుగంలో అభివృద్ధి చెందుతున్నాడు. అతడి పయనం, అన్వేషణ నాగరిక సమాజంలోకి దక్షిణాది నుండే ప్రారంభమైందని పురాతత్వ శాస్త్రవేత్తలు, చరిత్రకారులు చెపుతున్నారు.

అయినప్పటికీ అతడు నాటి నుండి నేటి వరకు, రాగ ద్వేషాలు, వాంఛలు ఇంకా అనేక మానసిక రుగ్మతలు, అనేక గుణగణాలు మొదలైన వాటిని జయించలేకపోయాడు లేదా అధిగమించలేకపోయాడు. మన దేశంలో కుల వ్యవస్థ హిందూ సమాజంలో ఉండేది. అది ఋగ్వేద కాలం అంటే క్రీస్తు పూర్వం 1500 సంవత్సరాల నాటిది. అప్పుడు వర్ణ ధర్మం ఉండేది. అది బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనబడే నాలుగు వర్ణాల మిశ్రమం. ఒక క్రమపరచిన సామాజిక నిర్మాణ ప్రక్రియ. కులం అంటే జాతి. కులానికి, వర్ణానికి సంబంధం ఉన్నా దేనికవే వేర్వేరు. మతాన్ని ఎవరైనా ఆచరించవచ్చు. దానికి పుట్టుకతో సంబంధం లేదు. కాని కులం పుట్టుక ద్వారా మాత్రమే సంక్రమిస్తుంది. అంటే వారసత్వం, కులం గురించి ఏ ఒక్క మతంలోను చెప్పలేదు. ఇది హిందూ మతానికి ప్రత్యేకం. దాని మూల స్తంభాలలో ఒకటి. అసలు కుల వ్యవస్థ అంటే ఏమిటి? దాని ప్రాముఖ్యత, నిర్వచనాలు, లక్షణాలు, ప్రకార్యాలు, దానికి దోహదం చేసే పరిస్థితులు, బలహీనపరచే పరిస్థితులు పరిశీలిద్దాం. అలాగే నేడు మనం తరచూ వింటున్న వర్గం అంటే ఏమిటి? వర్గ వ్యవస్థ అంటే ఏమిటి? దాని ప్రారంభం, నిర్వచనాలు, అభిప్రాయాలు, కులానికి, వర్గానికి మధ్య గల భేదాలు మొదలైన అనేక విషయాలను పరిశీలిద్దాం, చర్చిద్దాం, తెలిసికొందాం.

## 19.2 కులం - నిర్వచనాలు:

సర్ హెర్బర్ట్ రిస్లీ ప్రకారం " ఒకే మూల పురుషుడు కలిగి, ఒకే అనువంశిక వృత్తిని పాటిస్తూ, అంతర్వివాహం మాత్రమే చేసుకొనే ఒకే పేరుతో చలామణి అయ్యే కొన్ని కుటుంబాలు లేదా బంధుత్వ సమూహాల సాధర్మ్య (Homo Geniety) సమూహాన్ని కులం" అంటారు. మదన్, మజుందార్‌ల ప్రకారం " కులం ఒక సంకుచిత సమూహం."

కూలీ " వర్గం కొంత వరకు ఖచ్చితంగా వాస్తవం అయినప్పుడు దానిని కులం అనవచ్చు " అని తెలిపారు.

మెకైవర్, పేజ్ " ముందుగా నిర్ణయించబడిన అంతస్థును, మానవుడు తన పుట్టుక తర్వాత మార్చుకోవడానికి వీలు లేనప్పుడు, వర్గం కుల రూపాన్ని సంతరించుకొంటుంది." అని తెలిపారు.

కెట్కర్ అభిప్రాయంలో " కులం అంటే రెండు లక్షణాలను పొంది ఉన్న ఒక సామాజిక సమూహం."

## 19.3 కులం - లక్షణాలు (Characteristics):

1. **పుట్టుక కులాన్ని నిర్ణయిస్తుంది:** ఒక వ్యక్తి ఏ కులానికి చెందుతాడు అనేది అతని పుట్టుకను బట్టి ఆధారపడుతుంది. కులాన్ని బట్టి అంతస్తు కూడా నిర్ణయింపబడుతుంది. వ్యక్తి, వృత్తి, విద్య, ఆస్తి, అంతస్తు విషయాలలో ఎన్ని పరివర్తనలు (మార్పులు) వచ్చినప్పటికి అతని కుల సభ్యత్వం మాత్రం మారదు.

2. **ఆహార అలవాట్లకు సంబంధించిన మార్పులు:** ప్రతి ఒక్క కులంలో ఎవరికి వారికి స్వతహాగా, ప్రత్యేకమైన ప్రమాణాలు, వారి సభ్యుల ఆహారపు అలవాట్లను నిర్దేశిస్తూ ఉంటాయి. బ్రాహ్మణులు, వైశ్యులు శాఖాహారాన్ని మాత్రమే భుజించాలి. క్షత్రియులు, శూద్రులు శాఖాహారాన్ని, మాంసాహారాన్ని కూడా భుజించవచ్చు. సామాన్యంగా పళ్ళు, పాలు, ఎండిన ఫలాలు మొదలైనవి వాడటానికి ఎటువంటి ఆంక్షలు లేవు. కాని వండిన పదార్థాలు, ఎవ్వరైనా వారి కులం నుండి లేదా వారి కంటే అగ్ర వర్ణాల వారి నుండి మాత్రమే అంగీకరించాలి.

అందుకే హట్టన్ "వ్యక్తి తన కంటే తక్కువ కులం వారి చేతి అన్నం తినడం అనేది ఆంక్ష. ఇదే కులం యొక్క పవిత్రతను కాపాడటానికి గీటురాయి" అని అభిప్రాయపడ్డారు.

3. **కుల వృత్తి (Occupation by Caste):** మనువు ప్రకారం బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రుల విధులన్నీ స్పష్టంగా నిర్దేశించబడ్డాయి. బ్రాహ్మణులు ఉపాధ్యాయులు గాను, మంత్రులు గాను, పూజారులు గాను ఉండేవారు. క్షత్రియులు రాజ్య పరిపాలనా యంత్రాంగాన్ని చేపట్టే వారు. వైశ్యులు వ్యాపారం, వ్యవసాయం చేసేవారు. శూద్రులు మాత్రం అగ్ర కులాల వారికి సేవ చేసే వారు. వర్ణ వ్యవస్థ ద్వారా అభివృద్ధి చెందిన కుల వ్యవస్థలో వృత్తులు నిర్ణయింపబడతాయి.

4. **కులం అంతర్వివాహ సమూహం (Caste as Endogamous Group):** కులం అంతర్వివాహ సమూహం. ఏ కులానికి చెందిన వ్యక్తి, ఆ కులానికి చెందిన వారిని మాత్రమే వివాహమాడాలి. " వెస్టర్ మార్క్" ఉద్దేశ్యంలో ఇది కులానికి అతి ముఖ్యమైన లక్షణం. హిందూ సమాజం ఈనాటికి కులాంతర వివాహాలను పవిత్రమైనవిగా గుర్తించలేదు.

5. **హెచ్చు, తగ్గుల అంతస్తు - సామాజిక సంబంధాల విషయంలో నిషేధం:** భారతీయ సమాజాన్ని కుల వ్యవస్థ వివిధ అంతస్థులుగా విభజించింది. కుల అంతస్థులో మొదటి స్థానాన్ని బ్రాహ్మణులు, తర్వాత స్థానాన్ని క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు, హరిజనులు లేదా నిమ్న వర్గాల వారు వరుసగా కలిగి ఉంటారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా అగ్రకుల వ్యక్తి నిమ్న (తక్కువ) కులానికి చెందిన వ్యక్తి వల్ల మైలపడే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని కులాల వారిని అంటరాని వారుగా, చూడకూడని వారుగా భావించడం జరిగింది.

6. **కుల పంచాయితీలు:** కుల సంబంధమైన నిబంధనలు పరిశీలించడానికి, కులస్థుల అవసరాలను, తగాదాలను తీర్చడానికి కుల పంచాయితీలు సహాయం చేస్తాయి.

## 19.4 కులం - ప్రకార్యాలు లేదా విధులు (Functions):

**వృత్తిని నిర్ణయిస్తుంది:** హిందూ కుల వ్యవస్థలో ఒక్కొక్క కులంలో పుట్టిన వారికి ఒక్కొక్క వృత్తిని నిర్ణయించడం వలన, చిన్నప్పటి నుండి వ్యక్తులు తమ కుల వృత్తిలో నిమ్నమై ఉండి, తమ నైపుణ్యాన్ని వృత్తిలో పెంపొందించుకో గల్గుతారు.

**సాంఘిక భద్రత - నియంత్రణ:** ఏ కుల సభ్యుడికైనా అన్యాయం జరిగినా, నిస్సహాయుడైనా అతనిని ఆ కులంలోని వారందరూ ఆదుకొని ఆదరిస్తారు. సభ్యులకు భద్రత కల్పించడంతోబాటు కులపరమైన నిబంధనల ద్వారా వ్యక్తుల ప్రవర్తనను కూడా కుల వ్యవస్థ అదుపులో పెడుతుంది.

**శ్రమ విభజన:** వివిధ కులాలకు, వివిధ రకాలైన వృత్తులను కేటాయించడం ద్వారా కుల వ్యవస్థ శ్రమ విభజనా యంత్రాంగంగా పని చేస్తుంది. కుల విధుల నిర్వహణలో ఒక కులం వారు వేరొక కులంతో సన్నిహిత, సామరస్య భావాలతో పరస్పరం సహకరించుకునే వారు.

**మత పరిరక్షణ:** కుల వ్యవస్థ అనేది హిందూ మతానికి మూలస్తంభం. మత విధుల్ని నిర్వహించడం, సదాచారాలను కాపాడటంతో పాటు, హిందూ మత ఆదర్శాలను హిందూ మత పవిత్రతను కుల వ్యవస్థ పరిరక్షిస్తుంది.

**సంస్కృతి పరిరక్షణ:** ప్రతి కులానికి ప్రత్యేకమైన ఆచారాలు, సాంప్రదాయాలు, విలువలు, నమ్మకాలు ఉండటం వల్ల ప్రతి కులం ఒక ప్రత్యేకమైన సాంస్కృతిక వర్గంగా రూపొంది, సంస్కృతిని స్థిరంగా ఉంచే విధిని కూడా నిర్వహిస్తుంది.

## 19.5 కుల వ్యవస్థలో సుగుణాలు:

1. కుల వ్యవస్థ ప్రతి వ్యక్తికీ ఒక నిర్ణీతమైన సాంఘిక స్థానాన్ని కలిగించింది. హట్టన్ మాటలలో ఒక వ్యక్తికి కుల వ్యవస్థ ద్వారా అతని ప్రవర్తనను, సంపర్కాలను నియమితం చేసే శాశ్వత సామాజిక సంబంధాలు ఏర్పడతాయి. అతని కులం వివాహం విషయంలో, వృత్తి విషయంలో అతనికి తోడ్పడుతుంది. అతని ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించి అవసరమైతే అతని అంత్యక్రియలకు ఏర్పాట్లు చేస్తుంది.

2. కుల వ్యవస్థ వలన ఒక కులానికి చెందిన వ్యక్తులలో సహకారం, సహోదరత్వం కలుగుతాయి. బీదలకు, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయటం ద్వారా కులం ఈ పనుల కోసం ప్రజలు ప్రభుత్వము పై ఆధారపడవలసిన అవసరాన్ని తొలగించింది.

3. కుల వ్యవస్థ వ్యక్తుల వృత్తులను నిర్వచిస్తుంది. ప్రతి కులం ఒక ప్రత్యేక వృత్తి కలిగి వుండటం వలన, బాల్యం నుండి దాని సభ్యులకు భవిష్యత్తు స్పష్టమౌతుంది. పురాతన భారతదేశంలో కుల వ్యవస్థ వల్లనే అతి నేర్పరులైన చేతి పనుల వారు, వ్యవసాయదారులు తరతరాలుగా పెంపొందారు.

4. కుల వ్యవస్థ ద్వారా జాతి సంబంధమైన స్వచ్ఛత, ముఖ్యంగా అగ్ర వర్ణాల వారి స్వచ్ఛత రక్షింపబడుతుంది. కులాంతర వివాహాలను నిషేధించుట ద్వారా శుచి, శుభ్రతలకు ప్రాధాన్యత యివ్వడం ద్వారా ఇది సాధింపబడుతుంది.

5. కుల వ్యవస్థ వ్యక్తులలో విజ్ఞానాన్ని ప్రోత్సహిస్తుంది. కులంలోని సభ్యులందరిలో సమానత్వం భావన ప్రోత్సహించబడుతుంది. వర్గ పోరాటానికి తావివ్వకుండా కులంలోని సభ్యులలో కులం పట్ల అభిమానాన్ని పెంచుతుంది. హిందూ సమాజంలో కుల వ్యవస్థ వలన వివిధ సాంస్కృతిక స్థాయిలకు చెందిన ప్రజలంతా సామరస్యంతో జీవించడానికి వీలు కలిగింది. దేశం జాతి సంబంధమైన ముక్కలుగా చీలి పోకుండా భారత సమాజం స్థిరమైన, క్రమబద్ధమైన పద్ధతిలో కొనసాగడానికి కుల వ్యవస్థ తోడ్పడింది.

6. కుల వ్యవస్థ ఒక సమూహంలోని సాంస్కృతిక విషయాల ప్రసరణానికి తోడ్పడుతుంది. కులం కట్టుబాట్లు, సాంప్రదాయాలు, నమ్మకాలు, ప్రవర్తనా నియమావళి, నైపుణ్యం, వ్యాపార రహస్యాలు మొదలైనవి ఒక తరం నుండి మరొక తరానికి అందచేయబడతాయి. ఈ విధంగా సంస్కృతి అవిచ్ఛిన్నంగా కొనసాగుతుంది.

7. ఒక వ్యక్తి జీవితంలో అవసరమైన వివిధ కార్య విధులను కుల వ్యవస్థ కలుగ చేస్తుంది. విద్య నుండి పారిశుధ్యం పని వరకు ప్రభుత్వం నుండి గృహాలలో సేవల వరకు వివిధ కార్య విధులు మత సంబంధమైన నమ్మకాల ద్వారా ఏర్పాటవుతాయి. కర్మ సిద్ధాంతంలో నమ్మకం వలన సమాజంలో వివిధ వ్యక్తులకు అసమానమైన కార్య విధులు నియమింపబడటం దైవాజ్ఞగా ప్రజలు భావిస్తారు.

## 19.6 కుల వ్యవస్థలో అవగుణాలు:

కుల వ్యవస్థలో కొన్ని అవగుణాలు కూడా ఉన్నాయి.

1. ఒక కులానికి చెందిన వ్యక్తి తన వృత్తిని తన ఇష్టానుసారం మార్చుకోలేడు. కాబట్టి సమాజంలో అభివృద్ధి ఆగిపోతుంది. అతనికిష్టమైన వృత్తిని చేపట్టడానికి అవకాశం ఉండదు. అతడు వంశపారంపర్యంగా వస్తున్న కుల వృత్తిని తనకు ఇష్టమైనా, లేకపోయినా చేపట్టవలసి వస్తుంది.

2. కుల వ్యవస్థ అంటరాని తనానికి దారి తీస్తుంది. గాంధీజీ కుల వ్యవస్థ అతి నీచమైన పరిణామంగా వర్ణించారు. అంటరాని తనం వలన సమాజంలోని చాలా మంది బానిసత్వానికి లోనవుతారు. అంటరాని వారుగా పరిగణింపబడేవారు ఊరికి దూరంగా నివశించవలసి వస్తుంది. వారికి జీవితవు కనీసావసరాలు కూడా లభించవు.

3. కుల వ్యవస్థ వలన హిందూ సమాజంలో వివిధ కులాల ప్రజలు ఒకరి నుండి ఒకరు వేరు చేయబడి సమాజంలో సామరస్యం పెరగడం అసాధ్యమౌతుంది.

4. కుల వ్యవస్థ తరచుగా ఒక వ్యక్తికి తగినటువంటి వృత్తిని నిర్దేశిస్తుంది. అతడు మరొక పనిలో నేర్పు కలిగి ఉన్నా, దాన్ని చేయాడనికి సిద్ధంగా ఉన్నా, కులం వలన ఆ విధంగా చేయలేకపోతాడు.

5. జాతీయ ఐక్యతకు కూడా కుల వ్యవస్థ అవరోధంగా వుంది. తక్కువ కులాలకు చెందిన ప్రజలు అసంతృప్తితో ఉంటారు. జి.ఎస్. ఘుర్యే (Gurye) అభిప్రాయంలో కులం పట్ల అభిమానం ఇతర కులాల పట్ల వ్యతిరేకతను పెంపొందించి జాతీయతా భావాన్ని పెరగకుండా నిరోధిస్తుంది.

6. కుల వ్యవస్థ వలన దేశ సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కుంటుపడుతుంది. ప్రజలు కర్మ సిద్ధాంతంలో నమ్మకం వలన తమ ఆలోచనా ధోరణిలో మార్పును సహించరు.

7. ప్రజలందరికీ సమాన హక్కులు లభించకుండా అడ్డుపడుతుంది. కాబట్టి కుల వ్యవస్థ ప్రజాస్వామ్య వ్యతిరేకమైంది. వివిధ కులాలు ప్రత్యేకంగా తక్కువ కులాల ప్రజలకు వారి సమగ్రాభివృద్ధికి తగిన అవకాశాలు లభించకుండా సామాజిక అడ్డుగోడలను కుల వ్యవస్థ నిర్మిస్తుంది. అందువలననే ఆధునిక ప్రజాస్వామ్యాలలో కులం కారణంగా జాతిలో విభేధాలను నిరుత్సాహ పరుస్తున్నారు.

జేమ్స్ బ్రైస్ (James Bryce) అభిప్రాయంలో సామాజిక వ్యవస్థలో ప్రజలు భాష లేదా కులం లేదా మతం తేడా వలన విభజింపబడుతున్నారు. అందువలన వారు పరస్పరం అనుమానాలతోటి శత్రుత్వంతోటి జీవిస్తూ, కలిసికట్టుగా పని చేయటం ఇతరులకు తమకు సమాన హక్కులున్నాయని గుర్తించడం చేయలేకపోతున్నారు.

## 19.7 కుల వ్యవస్థలో మార్పులు:

వివిధ వర్గాల వ్యక్తులు తమ కుల వ్యవస్థను విమర్శిస్తూ వచ్చారు. భారత సమాజంలోని చెడు గుణాలన్నింటికీ ఈ వ్యవస్థ మూల కారణమని అభిప్రాయం ప్రకటించారు. ఇన్ని విమర్శలకు గురి అయినప్పటికిని కుల వ్యవస్థలో అనేక ప్రముఖ లక్షణాలు నేటికీ కొనసాగుతున్నాయి. అయితే ఇంతకు ముందు చెప్పినట్లు గత నాలుగు దశాబ్దాల్లో ఈ వ్యవస్థలో పెద్ద మార్పులు జరిగాయి.

గత 40 సంవత్సరాలలో భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి కుల వ్యవస్థలో గొప్ప మార్పులు జరిగాయి. ఈ వ్యవస్థలో అతి అవాంఛనీయమైన అంటరాని తనం అంతం చేయటానికి మహాత్మగాంధి వంటి వ్యక్తులు గట్టిగా కృషి చేశారు. అంటరానితనం అమలు చేయటం చట్టరీత్యా నేరంగా పరిగణిస్తున్నారు. అయితే అంటరానితనం ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉంది. ఇప్పటి వరకు ప్రవేశార్హత లేని హరిజనులకు దేవాలయాలలో ప్రవేశం కల్పిస్తున్నారు. గ్రామాలలో బావులు అందరూ ఉపయోగించుకోవచ్చు. బహిరంగ స్థలాలలో, సంస్థలలో, కులం ప్రాతిపదికగా వివక్షణ చూపడం లేదు. ఈ ప్రయత్నాల వలన కొద్ది కాలంలో అంటరానితనం అంతం కావచ్చు.

నేరాలు వృత్తిగా కలిగిన కులాలు, తెగలు క్రమ క్రమంగా అదృశ్యమౌతున్నాయి. రాజ్యాంగములో నిర్దేశించినట్లుగా షెడ్యూల్డు కులాలకు, సామాజికంగా, ఆర్థికంగా విద్యా విషయంలో వెనుకబడిన కులాలకు ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలను కలిగిస్తున్నది.

వార్తా ప్రసారాల విస్తరణ వలన, వ్యక్తుల మధ్య పెరుగుతున్న సంపర్కాల వలన ప్రజల్లో కులం ఆధారంగా ఏర్పడిన విభేద భావాలు అంతమౌతున్నాయి. ప్రజలు ఒకరినొకరు తెలుసుకోగలుగుతున్నారు. దీని ఫలితంగా వారిలో ఒకరిపట్ల ఒకరికున్న అపనమ్మకాలు అదృశ్యమౌతున్నాయి.

పారిశ్రామికీకరణ వలన పాశ్చాత్య నాగరికతా ప్రభావం వలన పాత తరహా వృత్తులు అంతరిస్తున్నాయి. వాటి స్థానంలో బ్రాహ్మణులు, క్షత్రియులు, హరిజనులు కలిసిమెలిసి పని చేసే క్రొత్త వృత్తులు అమలులోకి వస్తున్నాయి.

ఆధునిక కాలంలో సంభవిస్తున్న పరిణామాల వలన పూర్వం కులం నిర్వహించే అనేక విధులను ఇప్పుడు వేరే సంస్థలు నిర్వహిస్తున్నాయి. కుల పంచాయితీలు తమ సభ్యుల పై పట్టునుకోల్పోతున్నాయి. బ్రాహ్మణులు అనేక పనులలో ఇంతకు ముందు కలిగి ఉన్న ఏకస్వామ్యాన్ని పోగొట్టుకున్నారు. ఇంతకు పూర్వం బ్రాహ్మణులు ఆధిపత్యం వహించిన అనేక విషయాలలో నేడు

వాణిజ్య మండలులు, కార్మిక సంఘాలు, యజమానుల సంఘాలు, ప్రభుత్వం మొదలైన సంస్థలు ఆధిపత్యం వహిస్తున్నాయి. వితంతువుల పునర్ వివాహాన్ని అనుమతిస్తూ బాల్య వివాహాల్ని నిషేధిస్తూ పరదా పద్ధతిని తొలగిస్తూ అనేక చట్టాలు చేశారు.

క్రమశ్రేణి స్తరీకరణంలో సమానాంతర స్థాయినికలిగి ఉన్న కుల వ్యవస్థ ఇప్పుడు సమాజంలోని విభజనలను అంతం చేస్తూ నూతన దిశలో రూపొందుతున్నది.

కులానికి సంబంధించిన కార్యకలాపాలన్నీ అంతమైనాయని చెప్పలేం. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా రంగాలలో కలుగుతున్న వివిధ మార్పులు కుల వ్యవస్థలో కూడా మార్పులు తెస్తున్నాయి. కొంత కాలం తరువాత సామాజిక వ్యవస్థకు ఎటువంటి భంగం వాటిల్లకుండానే కుల వ్యవస్థ అదృశ్యం కావచ్చు.

## 19.8 కులం - భవిష్యత్తు:

భవిష్యత్‌లో కులం కనుమరుగవుతుందని చెప్పలేం. కుల వ్యవస్థలో నిరంతరం అనేక మార్పులు చోటు చేసుకుంటున్నప్పటికీ నిజజీవితంలో అన్ని విషయాలలోను కులం తన ప్రభావాన్ని చూపుతూనే ఉంది. కులంలో వస్తున్న మార్పులు ఆ వ్యవస్థని నిర్మూలించే విధంగా లేవని చెప్పవచ్చు. వర్గ చైతన్యం పెరుగుట వలన కులంలో కొంత మార్పులు చోటు చేసుకుంటున్నాయి. నేడు కులం సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ ఉద్దేశాలతో వ్యవస్థీకృతమవుతూ ఉంది. ఎన్నికలు కూడా కుల ప్రాతిపదికనే జరుగుచున్నాయని చెప్పవచ్చు. ఆల్ ఇండియా క్షత్రియ మహాసభ, ఆల్ ఇండియా మాధూర్ సంఘ్, ఆల్ బ్రాహ్మిన్ కమ్యూనిటీ డవలప్‌మెంట్ అసోసియేషన్, ఆల్ ఇండియా యాదవ మహాసభ మొదలగు కుల సంఘాలు అనేకం ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో రెడ్డి సంఘం, కమ్మ సంఘం, కాపు సంఘం, వైశ్య సంఘం మరియు పద్మశాలి సంఘం వంటి అనే కుల సంఘాలున్నాయని చెప్పవచ్చు.

హిందూ సిద్ధాంత కర్తలు భవిష్యత్ కుల వ్యవస్థ గురించి మూడు విషయాలను పేర్కొన్నారు.

1. కుల వ్యవస్థ చెడు ఫలితాలనిస్తుందని దానిని నిర్మూలించాలని ప్రజలు కోరుకోవటం
2. కుల వ్యవస్థ కొనసాగాలని అయితే అది భారతీయ సమాజం యొక్క సాంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షిస్తూ ప్రజలకు మేలు చేసేదిగా ఉండాలని ప్రజలు కోరుకోవటం
3. కుల వ్యవస్థ కనుమరుగై సాంప్రదాయ సమాజంలో వలె నాలుగంచెల వ్యవస్థ వస్తుందని ప్రజలు కోరుకోవడం.

## 19.9 సారాంశం:

కులం అను పదం స్పానిష్ పదమైన 'కాస్టా' నుండి ఉద్భవించింది. కాస్ట అంటే వంశం, వారసత్వం అని అర్థం. కులం భారతీయ సమాజము యొక్క ప్రత్యేక లక్షణంగా చెప్పవచ్చును. కుల వ్యవస్థ యొక్క ప్రధాన లక్షణాలు 1. ఆపాదిత అంతస్తు, 2. అంతర్వివాహం 3. నిర్ణయించబడిన వృత్తులు, 4. ఎక్కువ, తక్కువలుగా విభజించబడుట, 5. నియమ నిబంధనలు, 6. వివాహ నిబంధనలు, 7. ఆహార పానీయాలకు సంబంధించిన నిబంధనలు, 8. సాంఘిక, మతపరమైన అసక్తతలు, 9. కుల పంచాయితీలు.

కులానికి కొన్ని సుగుణాలు, అవగుణాలున్నాయని చెప్పవచ్చును, పారిశ్రామికీకరణ, నగరీకరణ మరియు పాశ్చాత్యీకరణ సాంకేతిక ప్రగతికి దారి తీశాయి. తద్వారా ప్రయాణ సాధనాలు, ప్రసార సాధనాలు, విద్య, సామాజిక ఉద్యమ స్ఫూర్తి, హేతుతత్వం మొదలగు ధోరణులు అభివృద్ధి చెంది కుల వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి.

## 19.10 ముఖ్య పదాలు:

కులం : వారసత్వంగా సభ్యత్వం పొందే అంతర్వివాహం, నిర్ణయించబడిన వృత్తులను కలిగి ఉండే సమూహం.

**అంతర్వివాహం** : ఒక కులం లేదా సమూహంలోని వ్యక్తి అదే కులం లేదా సమూహంలోని వ్యక్తిని వివాహమాడే పద్ధతి.

**బహిర్వివాహం** : సమూహ సభ్యులు ఆ సమూహంలోని వారిని కాకుండా ఇతర సమూహ సభ్యులను వివాహమాడే పద్ధతి.

**ఆపాదిత అంతస్తు** : ఒక వ్యక్తి పుట్టుక ద్వారా నిర్ణయించబడే అంతస్తు. ఉదాహరణకు లింగము, వయస్సు, జాతి, కులం మొదలగున్నవి.

## 19.11 ప్రశ్నలు:

1. కులాన్ని నిర్వచించి, దాని లక్షణాలను చర్చించుము.
2. భారతదేశంలో కుల వ్యవస్థ ప్రకార్యాలను గురించి వివరింపుము.
3. కుల వ్యవస్థలోని సుగుణాలను గురించి చర్చింపుము.
4. సమకాలీన భారతీయ సమాజంలో కుల వ్యవస్థలో వస్తున్న మార్పుల గురించి తెల్పుము.

## 19.12 చదవదగిన గ్రంథములు:


1. Sociology - Neil. J. Smelser
2. What is Sociology? - Alex Inkeles
3. Sociology - A Systematic Introduction - Harry M. Johnson
4. Systematic Sociology - Text and Readings - Kimball Young And Raymond W. Mack
5. Cultural Sociology - John ewis Gillin and John Philip Gillin
6. Sociology - P.B. Horton and C.L. Hunt
7. Sociology - An Introduction to the Science of society - Samuel Koenig
8. Fundamentals of Sociology - Pascual Grishert


Translated By
**Dr. V. Venkateswarlu**

**Unit - V** **Social Stratification**

**పాఠం - 20** **5.4 సామాజిక స్తరీకరణం - సిద్ధాంతాలు**

***(Theories of Social Stratification)***

**విషయసూచిక**


20.0 లక్ష్యాలు

20.1 పరిచయం

20.2 సామాజిక స్తరీకరణం - లక్షణాలు

20.3 సామాజిక స్తరీకరణ ప్రక్రియ

20.4 సామాజిక స్తరీకరణం - సైద్ధాంతిక దృక్పథాలు

20.5 సారాంశం

20.6 చదవదగిన గ్రంథములు


## 20.0 లక్ష్యాలు:

సమాజాలలో సామాజిక స్తరీకరణం ఆవిర్భావాన్ని గురించి వివరించే సిద్ధాంతాలు అనేక రకాలుగా ఉన్నాయని చెప్పవచ్చును. అనేక మంది సమాజ శాస్త్రవేత్తలు సామాజిక స్తరీకరణం అన్ని సమాజాలలో ఉంటుందనే ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే సామాజిక స్తరీకరణం ఒక సమాజానికి, ఒక సమాజానికి మారుతూ ఉంటుంది. సామాజిక స్తరీకరణం యొక్క వివిధ రకాలుగా సైద్ధాంతిక దృక్పథాలను వివరించటం ఈ పాఠ్య ముఖ్య ఉద్దేశ్యం.

## 20.1 పరిచయము:

మానవ సమాజం జైవికం గాను, ప్రకార్యంగా గాను, సాంస్కృతికంగా గాను పలు రకాల వ్యక్తులు, సమూహాలతో కూడి ఉంటుంది. వ్యక్తుల యొక్క జైవిక, సామాజిక, ఆర్థిక మరియు సాంస్కృతికమైన లక్షణాలు మరియు సామాజిక నిర్మాణం వారందరూ కలిసి మెలిసి జీవించుట వలన పెంపొందిన మిశ్రమమైన లక్షణములుగా చెప్పవచ్చును. వీటికి సంబంధించి వ్యక్తులలో వైరుధ్యాలు ఉంటాయి. మానవ సమాజంలో ఈ విధమైన సామాజిక విభేదీకరణం సామాజిక స్తరీకరణకు దారి తీస్తుంది. మానవునిలో ఉన్న ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక తారతమ్యాలు సంఘంలో వారి వారి స్థితిగతులను నిర్ణయిస్తాయి. అవే సమాజంలో వ్యక్తులు నివసించే పాత్రను బట్టి వారిని వేర్వేరు తరగతులకు చెందే వారిగా వర్గీకరించటం జరుగుతుంది. సమూహాల లేదా వ్యక్తుల అంతస్తును క్రమబద్ధమైన శ్రేణిలో పొందుపరిచే విధానాన్ని సామాజిక స్తరీకరణం అంటారు. సామాజిక స్తరీకరణం సాంఘిక వర్గాలను, హెచ్చు తగ్గులుగా నిర్ణయించి సమాజంలో వివిధ రకాలైన అంతస్తులను సృష్టిస్తుంది. సామాజిక స్తరీకరణ ఉన్న సమాజంలో వివిధ వర్గాలు సమానత్వాన్ని కలిగి ఉండక సాంఘిక, ఆర్థిక అసమానత్వాలు ఏర్పడతాయి.

సామాజిక స్తరీకరణం శాశ్వతమైన, విశ్వజనీనమైన మరియు సార్వత్రికమైన ప్రక్రియగా చెప్పుకొనవచ్చును. మానవ జాతి చరిత్రలో స్తరీకరణ లేని సమాజాలు లేవని చెప్పవచ్చును. కాబట్టి సామాజిక స్తరీకరణను సామాజిక అసమానతలకు సంబంధించిన ప్రధాన అంశంగా చెప్పుకొనవచ్చును. సమాజంలో సామాజిక అసమానతలు ఏ విధంగా ఆవిర్భవిస్తాయో తెలుసుకోవడం సమాజ శాస్త్రవేత్తల ప్రధాన బాధ్యతగా చెప్పుకొనవచ్చును.

## 20.2 లక్షణాలు:

స్తరీకరణం సామాజిక స్వభావం గలది అని అంటున్నామంటే మనం జైవికమైన అసమానత్వాలను గూర్చి చర్చించడం లేదని అర్థం. సామాజిక ఉన్నత, న్యూనత భావాలతో జైవిక లక్షణాలకు ప్రాధాన్యత ఉండదు. ఒక పారిశ్రామిక సంస్థ మేనేజర్ పదవిని పొందిన వ్యక్తి తన విద్య, శిక్షణ, నైపుణ్యం, వ్యక్తిత్వం వల్ల ఆ ఉన్నత స్థానాన్ని పొందుతాడు. కాని శారీరక సౌష్టవం, బలం వల్ల కాదు. స్తరీకరణ సామాజిక దృష్టితో పరిశీలిస్తే ఏ సమాజంలోనైనా వివిధ వ్యక్తులకు ప్రతిఫలాలు కొన్ని సాంప్రదాయబద్ధమైన నిబంధనలను బట్టి లభిస్తాయని తెలుస్తుంది.

స్తరీకరణ గత అన్ని సమాజాలలో కన్పిస్తుంది. మానవజాతి ప్రారంభ దశలో దిమ్మరి తెగలలో కూడా స్తరీకరణ ఉండేది. అటువంటి ఆదిమ సమాజాలలో స్తరీకరణం వయస్సు, లింగ బేధం, శారీరక బలాల పై ఆధారపడి ఏర్పడేది.

స్తరీకరణ సర్వ వ్యాపకమై అనాగరిక సమాజాలలో కూడా కన్పిస్తుంది. పురుషులు, స్త్రీల మధ్య, పెద్దలు పిన్నల మధ్య, సామాజికంగా నిర్ణయించిన అసమానత్వాలు ఉంటాయి. ఈ అసమానత్వాలను అధికారం, అంతస్తు, గౌరవం విషయాలలో సమాజం ఏర్పరుస్తుంది.

స్తరీకరణ ఒక్కో సమాజంలో ఒక్కొక్క విధంగా ఉంటుంది. పూర్వ కాలపు సమాజాలతో పోలిస్తే నేటి సమాజాలలో కన్పించే స్తరీకరణ భిన్నంగాను, వేర్వేరు రూపాలలలోను కన్పిస్తుంది. తరగతి లేక వర్గం, కులం, హోదా ఆధారంగా వివిధ శ్రేణులు ఏర్పాటు చేస్తారు.

సామాజిక స్తరీకరణం యొక్క మరియొక ముఖ్యమైన లక్షణం దాని యొక్క సామాజిక ఫలితాలు. అధికారం, ఆస్తి, మూల్యాంకనం మరియు మానసిక సంతృప్తి మొదలగు వాటిలోని అసమానతల వలన కలిగే ఫలితాలను రెండు రకాలుగా విభజించవచ్చును. అవి 1. లైఫ్ ఛాన్సెస్, 2. లైఫ్ స్టైల్స్, లైఫ్ ఛాన్సెస్ అనునది మరణాల రేటు, అనారోగ్యం, జీవన ప్రమాణ స్థాయి, శారీరక లేక మానసిక అనారోగ్యం, విడాకులు మొదలగున్న వాటికి సంబంధించినది. వీటన్నింటికి సామాజిక స్తరీకరణతో అవినాభావ సంబంధం ఉన్నదని చెప్పవచ్చును.

లైఫ్‌స్టైల్స్ అనునది వ్యక్తులు ఎటువంటి గృహాలలో నివసిస్తున్నారు, పొరుగు వారి గురించి, వినోద కార్యక్రమాల గురించి మరియు సాంస్కృతికపరమైన విషయాలకు సంబందించినది. అయితే వీటికి సంబంధించి వ్యక్తుల అంతస్తులలో మార్పులు ఉంటాయి.

చివరగా సామాజిక స్తరీకరణం ప్రాభల్యత మరియు విధేయత లక్షణాలు కలిగి ఉంటుంది. వ్యక్తులలో ప్రాబల్యత, విధేయతలలో ఉన్నటువంటి అసమానతలు వారికి వచ్చే అవకాశాలలోను అసమానతకు దారి తీస్తుంది.

## 20.3 సామాజిక స్తరీకరణ ప్రక్రియ:

సామాజిక స్తరీకరణ ప్రక్రియకు ప్రధానంగా నాలుగు ప్రక్రియలతో అవినావ సంబంధం ఉన్నదని చెప్పవచ్చును. అవి:

1. **సామాజిక విభేధీకరణం:** విభేదీకరణం పాత్రలు, హక్కులు మరియు బాధ్యతల పంపిణీ గురించి వివరిస్తుంది. ఈ విభేదీకరణం ద్వారా వ్యక్తుల అంతస్తులలోని తేడాలను అర్థం చేసుకొనవచ్చును. వ్యక్తులు తమ పాత్రలను మరియు బాధ్యతలను సక్రమంగా నిర్వహించడానికి, ప్రేరణను మరియు బహుమతులను ప్రకటించడం జరుగుతుంది.
2. ర్యాంకింగ్ అనేది వ్యక్తుల యొక్క లక్షణాలు, నైపుణ్యాల మీద ఆధారపడి ఉంటుంది.
3. ర్యాంకుల మూల్యాంకనము సమాజంలో ఉండే విలువల మీద ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి యొక్క అంతస్తు మరియు ప్రతిష్టలకు సంబంధించి మూల్యాంకనం చేయడం జరుగుతుంది.

4. బహుమతి మరియు శిక్ష అనేది సమాజం యొక్క నైపుణ్యత మరియు సామాజిక మూల్యాంకన విషయాల మీద ఆధారపడి ఉంటుంది.

## 20.4 సైద్ధాంతిక ధృక్పథాలు:

సామాజిక స్తరీకరణ ప్రక్రియను మరియు దాని స్వభావాన్ని అనేక సైద్ధాంతిక ధృక్పథాల ద్వారా అధ్యయనం చేయవచ్చునని చెప్పవచ్చు. ఇప్పుడు కొన్ని సైద్ధాంతిక దృక్పధాలను పరిశీలిద్దాం.

1. **ప్రకార్యవాద సిద్ధాంతం (Functionalist Theory):** ప్రకార్యవాద సిద్ధాంతం బలపరచిన వారిలో టాల్కాట్ పార్సన్ (TalcotParsons), రాబర్ట్‌మెర్టన్ (ROBERTMERTON), కింగ్స్ లీ డేవిస్, విల్‌బర్ట్‌మూర్ (KINGSLEY DAVIS, WILBERT MOORE) ముఖ్యులు. ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్తలు స్వయంపోషక, స్వయం నియంత్రణ వ్యవస్థగా సమాజాలను భావిస్తారు. ఈ సమాజాలలో వస్తు సేవల పంపిణీ, సాంఘిక నియంత్రణ, నిర్వహణ, పిల్లల పరిరక్షణ వంటి కనీస అవసరాలు ఉంటాయి. ఈ అవసరాలు తీరుతున్నంత వరకు, పరిరక్షించబడుతున్న వరకు సమాజంలో సమతుల్యం పరిరక్షించబడుతుంది. వీరి ప్రకారం సమాజం పరస్పర సంబంధాలు కలిగిన ప్రత్యేక వ్యవస్థ. సమాజంలోని వ్యక్తులు పరస్పర సహకారం కలిగి, వారికై నిర్దేశితమైన విధులను నిర్వహిస్తూ, ఒకే విధమైన విలువలు, ప్రమాణాలు కలిగి ఉంటారు. వ్యక్తులు బాధ్యతాయుతంగా, తగినరీతిలో నడచుకొంటున్నంత వరకు, సమాజంలో ఆంతరంగిక స్థిరత్వం ఉంటుంది.

ఈ సిద్ధాంతం ప్రకారం స్తరీకరణం, సామాజిక వ్యవస్థ నిర్వహణకు తోడ్పడుతుంది. స్తరీకరణం వల్ల వివిధ స్తరాలలోని వ్యక్తులు తమ పాత్రలు, హక్కులు అర్థం చేసుకొని వాటికి తగినట్లు నడచుకొని తగిన ప్రతిఫలం ఆశిస్తారు. స్తరీకరణం ప్రతి పాత్ర ప్రవర్తనా నమూనా గురించి, ఆ సమాజంలోని వివిధ వ్యక్తుల అంతస్తు గురించి చెపుతుంది.

ఈ సిద్ధాంతం ప్రకారం స్తరీకరణం ప్రతి సమాజానికి అత్యంత ఆవశ్యకమైనది. సమాజం మనుగడకు, వైద్యులు, శాస్త్రవేత్తలు, వ్యాపారులు, కళాకారులు, రైతులు మొదలైన వృత్తులలో ఉన్నవారు అవసరమవుతారు. కాబట్టి పై చెప్పిన వృత్తులు, ఉద్యోగాలు మొదలైన వాటికి సమాజంలోని వ్యక్తులను పంపిణీ చేయవలసి వస్తుంది. కాని సమాజంలోని కొన్ని వృత్తులు, ఉద్యోగాలు మిగిలిన వాటి కంటే ముఖ్యమైనవి, అవసరమైనవి. ఈ వృత్తులు ఉద్యోగాల నిర్వహణకు ప్రత్యేకమైన శిక్షణ నైపుణ్యాం అవసరం.

ఈ ప్రత్యేకమైన వృత్తులు ఉద్యోగాలు చేపట్టడానికి, బాధ్యతలను వహించడానికి, వ్యక్తులను ప్రేరేపించి ప్రోత్సహించడానికి అధిక ప్రతిఫలం తప్పక ఉండాలి. సాధారణంగా ప్రతిఫలం సమాజంలోని అందరికీ సమానంగా పంపిణీ చేయడానికి వీలులేని అరుదైనదిగా వుంటుంది. కాబట్టి తక్కువ బాధ్యతలు, తక్కువ ప్రతిఫలం, ఎక్కువ బాధ్యతలు, ప్రత్యేకమైన వృత్తులు చేపట్టిన వ్యక్తులు అధిక ప్రతిఫలం పొందుతారు. ప్రతిఫలం అని అన్నప్పుడు అది కేవలం ఆర్థికమైనది కాదు. హోదా, అధికారం వంటిది కూడా ప్రతిఫలంగా భావించబడుతుంది. సమాజంలోని అన్ని స్థానాలకు, బాధ్యతలకు ఒకే విధమైన ప్రతిఫలం ఉంటే బాధ్యత గల స్థానాలకు, వృత్తులకు వ్యక్తులను ఆకర్షించడం కష్ట సాధ్యము అవుతుంది. అందుకోసం వివిధ స్థానాలకు, సమానమైన ప్రతిఫలం కాక, స్థానాన్ని బట్టి హక్కులు, అదనపు సౌకర్యాలు వేర్వేరుగా ఉండాలి. అందుకే కింగ్స్ లీ డేవిస్, మూర్‌లు స్తరీకరణాన్ని వివిధ స్థానాలకు అసమాన ప్రతి ఫలాలు యిచ్చే వ్యవస్థగా పేర్కొన్నారు. ఈ సిద్ధాంతం ముఖ్యాంశాలుగా క్రింది వాటిని పేర్కొనవచ్చు.

1. సమాజంలో విభిన్న స్థానాలు, బాధ్యతలు, వృత్తులు, ఉద్యోగాలు ఉంటాయి.
2. కొన్ని స్థానాలు మిగిలిన వాటి కంటే ముఖ్యమైనవి.
3. ఇటు వంటి స్థానాల నిర్వహణకు ప్రత్యేకమైన శిక్షణ, నైపుణ్యాం అవసరం కాబట్టి ఈ స్థానాలను భర్తీ చేయడం కష్ట సాధ్యం.
4. ఈ ప్రత్యేక స్థానాలు తగిన అర్హత కలిగిన వ్యక్తులతో భర్తీ చేయాలంటే ఈ స్థానాల నిర్వహణకు తగిన నైపుణ్యాం సామర్థ్యం పొందాలంటే వీరికి అధిక ప్రతిఫలం ఉండాలి.

కాని ఈ సిద్ధాంతం అనేక విధాలుగా విమర్శకు గురైంది. ముఖ్యంగా ఈ సిద్ధాంతాన్ని విమర్శించే వారు, ఇది వాస్తవికతకు

దూరంగా ఉందని అభిప్రాయపడ్డారు. కొన్ని స్థానాలు సమాజంలో తక్కువ అవసరం కలిగి ఉన్నప్పటికీ, వీరికి లభించే ప్రతిఫలం అధికంగా ఉంటుందని చెప్తూ దీనికి సినిమా నటులను ఉదాహరణగా చూపించారు. అలాగే సాంఘిక వ్యవస్థలో ఆపాదితమైన అంతస్తు ప్రాబల్యం వహిస్తున్నప్పుడు అర్హత ఉన్నా, లేకపోయినా కొంత మంది వ్యక్తులు తగిన ప్రతిఫలం పొందలేరు. దీనికి ఉదాహరణగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలో నీగ్రోలు, భారతదేశంలో హరిజనులను పేర్కొనవచ్చు. సాంఘిక అంతస్తు వారసత్వంగా వస్తున్నప్పుడు ఈ సిద్ధాంతం పూర్తిగా బలహీనమవుతుంది. సాధించిన అంతస్తు ప్రాబల్యం గల సమాజాలలో సైతం, ప్రత్యేక స్థానాలకు, బాధ్యతలకు కావలసిన ప్రత్యేక శిక్షణ, నైపుణ్యం పొందడానికి అందరికీ సమాన అవకాశాలు ఉండవచ్చు, ఉండకపోవచ్చు.

**2. సంఘర్షణ సిద్ధాంతం (Conflict Theory):** ఈ సిద్ధాంతాన్ని ప్రతిపాదించి బలపరచిన వారిలో కార్ల్‌మార్క్స్ ప్రముఖుడు. ప్రకార్యవాద సిద్ధాంతానికి పూర్తి వ్యతిరేకమైనది, సంఘర్షణ సిద్ధాంతం. అసమానమైన స్తరీకరణ సమాజానికి అవసరం అన్న వాదనను వీరు పూర్తిగా ఖండించారు. అంతేకాక ముఖ్యమైన స్థానాలు అన్ని విధాల అర్హత కలిగిన వారు ఆక్రమిస్తారు, అన్న సంగతి అన్నిచోట్ల జరగకపోవచ్చునని వీరు భావించారు.

సంఘర్షణ సిద్ధాంతం ప్రకారం ప్రతిఫలం పరిమితమైంది. కాబట్టి వ్యక్తులు లేదా ఒక సమూహం ఇతర వ్యక్తులు లేదా సమూహాలకు వ్యతిరేకంగా ప్రతిఫలం పొందడానికి సంఘర్షణకు దిగడం వల్ల అసమానతలు ఏర్పడతాయి. సమాజంలో ప్రతి వ్యక్తి సమూహం, ప్రతిఫలం తమ మనుగడకు అత్యావశ్యకమైందని భావిస్తారు. సంఘర్షణ వాద సిద్ధాంతం ప్రకారం ప్రతిఫలం సాధించడంలో కేవలం అర్హత మాత్రమే కాక బలం, పుట్టుక, వంచన, పరపీడన వంటివి కూడా కారణమవుతాయి.

ఈ సిద్ధాంతం మార్క్స్ రచనల నుండి రూపుదిద్దుకొన్నప్పటికీ అనేక సామాజిక శాస్త్రజ్ఞులు ఈ సిద్ధాంతాన్ని ఆమోదించారు. స్తరీకరణం గురించి వివరించడానికి మార్క్స్ సమాజ పరిణామ సిద్ధాంతం సహాయం తీసుకున్నాడు. ఇతని ప్రకారం ప్రతి సమాజం ఆర్థిక విభేదాలు అతి తక్కువగా ఉన్న దశ నుండి వృద్ధి చెందుతుంది. కాలక్రమేణా సమాజం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఆర్థిక వ్యవస్థ సంక్లిష్టమై అసమాన వనరులు, ప్రతిఫలానికి దారి తీస్తుంది. చివరకు పీడిత ప్రజలు, అణచివేతకు గురైన వర్గాలు తమకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మీద తిరుగుబాటు చేస్తారు. ఫలితంగా అసంతృప్తి లేని వర్గ రహిత సమాజం వస్తుందని మార్క్స్ భావించాడు.

సంఘర్షణ సిద్ధాంతం ప్రకారం ప్రతి సమాజంలో సంఘర్షణ విరోధం తప్పని సరి. ప్రకార్యవాద సిద్ధాంతం సమాజంలోని వ్యక్తుల మధ్య పరస్పర సహకారాన్ని ఎత్తి చూపిస్తే, సంఘర్షణ సిద్ధాంతం సమాజంలోని వ్యక్తుల, సమూహాల మధ్య సంఘర్షణను ఎత్తి చూపిస్తుంది. సంఘర్షణ సిద్ధాంతం ప్రకారం కలవారు, లేనివారు తమ సంఘర్షణకు సమాజాన్ని రంగంగా చేసుకుంటారు. అంత మాత్రాన సంఘర్షణ సంఘ వ్యతిరేక శక్తి కాదు. సంఘర్షణ సమాజంలో మార్పును ప్రోత్సహిస్తుంది. అంతేకాక సంఘర్షణలో పాల్గొంటున్న రెండు వర్గాలలో ఆయా వర్గాలలో పొందికకు, సహకారానికి కారణమవుతుంది. స్తరీకరణం వల్ల సమాజంలో ప్రతి వ్యక్తికి ముఖ్యమైన స్థానాలు చేరుకోవడానికి సమానమైన అవకాశం ఉండదని సంఘర్షణ వాద సిద్ధాంతం భావిస్తుంది. మరో విధంగా చెప్పాలంటే స్తరీకరణం ఒక వ్యక్తి పూర్తి అర్హతలను వెలుగులోకి రాకుండా చేస్తుంది. ఉదాహరణకు ఒక బడుగు వర్గానికి చెందిన వ్యక్తి వైద్య విద్య అభ్యసించాలంటే అతనికి ఆర్థిక బలం లేకపోవచ్చు. ఈ ఆర్థిక అసమానత స్తరీకరణం వల్లే వచ్చింది. స్తరీకరణం నిజానికి ఒక వ్యక్తి అవకాశాలను మెరుగుపరచడానికి బదులు తగ్గిస్తుందని సంఘర్షణ సిద్ధాంతం నమ్ముతుంది. క్లుప్తంగా చెప్పాలంటే ప్రకార్యవాద సిద్ధాంతం స్తరీకరణం సమాజానికి ఉపయోగకరమైనది, అధిక ప్రతిఫలం అందించడం ద్వారా అర్హులైన వ్యక్తులు బాధ్యతాయుత స్థానాలు చేరుకోవడానికి సహాయపడుతుందని భావిస్తుంది. సంఘర్షణ సిద్ధాంతం దీనికి వ్యతిరేకంగా, స్తరీకరణం సమాజానికి కీడు కలిగించేదిగా, అసమాన అవకాశాలు కల్పించి, అర్హత, ప్రతిభ కలిగిన వారిని కూడా అణచివేస్తుందని భావిస్తుంది.

**3. సిట్యుయేషనల్ ఉపగమనము:** ఈ ఉపగమనమును ప్రతిపాదించింది మాక్స్ వెబర్. వెబర్ దీనిని కారల్ మార్క్స్ సిద్ధాంతానికి ప్రతిస్పందించి ప్రతిపాదించినాడు. ఈ ఉపగమనము సామాజిక స్తరీకరణం గురించి వివరించే వస్త్రాశయ పద్ధతిగా పేర్కొనవచ్చును. వెబర్ ప్రకారం ఆర్థిక (వర్గం), సాంఘిక (కులం) మరియు రాజకీయ (పార్టీ) అసమానతలు సామాజిక స్తరీకరణకు దారి తీస్తాయని

పేర్కొన్నాడు. అధికారం లోని అసమానతల వల్ల సమాజంలో సంస్థీకృతమైన అధికారంలో అసమానతలు ఏర్పడతాయని పేర్కొన్నాడు. వెబర్ సంస్థీకృతమైన అధికారాన్ని మూడు రకాలుగా విభజించాడు. అవి ఆర్థిక, సాంఘిక మరియు రాజకీయమైనవి. ఈ విధంగా ఈ మూడు రూపాలలోనే అధికారం అనేది వర్గము, అంతస్తు మరియు పార్టీ మొదలగు రూపాలలో వెల్లడవుతూ ఉంటుంది. వెబర్ ఈ మూడు రూపాలలోనే అధికారం యొక్క లక్షణాలను గురించి తెలియచేస్తూ సామాజిక స్తరీకరణను వివరించినాడు.

వెబర్ యొక్క విశ్లేషణలో వర్గము ఆర్థికపరమైన అంశానికి సంబంధించినది కాగా, అంతస్తు సముదాయము మరియు కుల వ్యవస్థకు సంబంధించినది. అదే విధంగా అధికారము రాజకీయ అంశాలకు సంబంధించినది. మరొక విధంగా చెప్పాలంటే ఒక వ్యక్తి యొక్క వర్గం అనేది అతని యొక్క ఆదాయం, ఆస్తి, ఆర్థిక పరమైన విషయాలకు సంబంధించి ఉంటుంది. సామాజిక అంతస్తు అనేది వ్యక్తుల యొక్క ప్రతిష్ఠ, బాధ్యతలు, సాంప్రదాయం మరియు ఆర్థిక సదుపాయాలను బట్టి నిర్ణయించబడుతుంది. కాబట్టి వెబర్ సామాజిక స్తరీకరణకు వర్గము, కులం మరియు అధికారం అనేవి ప్రధానమైన ప్రతిపాదికలుగా పేర్కొన్నాడు.

## 20.5 సారాంశం:

పైన పేర్కొన్న సైద్ధాంతిక దృక్పధాలు మొదట సామాజిక అసమానతల గురించి వివరిస్తూ తరువాత స్తరీకరణ వివిధ రూపాల గురించి వివరించడం జరిగింది. కొంత మంది శాస్త్రవేత్తలు సామాజిక స్తరీకరణకు సంపద, అధికారం లేదా అంతస్తు అనేవి ప్రధానమైన అంశాలు కావని వాదిస్తారు. డేవిస్ మరియు మూర్ సామాజిక అసమానతలు హేతుబద్ధమైన సాంఘిక ప్రక్రియల ద్వారా ఉద్భవిస్తాయని వివరించగా సంఘర్షణ సిద్ధాంత కర్తలు స్వయం ఆసక్తి వ్యూహాలు కలిగిన వ్యక్తులు లేదా సమూహాలు తమ ఉన్నత అంతస్తును అదే రీతిలో కొనసాగించాలని కోరుకోవడం వలన సామాజిక అసమానతలు ఏర్పడతాయని పేర్కొన్నాడు. అయితే వెబర్ దృక్పధం ప్రాధాన్యతను సంతరించుకున్నదని చెప్పవచ్చును. సామాజిక స్తరీకరణను అనేక సామాజిక శక్తుల మిశ్రమముగా చెప్పుకొనవచ్చును.

## 20.6 చదవదగిన గ్రంథములు:


1. Sociology - A Systematic Introduction - Johnson, H.M.
2. Prinicples of Sociology - Goode, W.J.
3. Sociology - Themes and Perspectives - Haralambos, M.


***Translated By***

**Dr. V. Venkateswarlu**

పాఠం - 21 **సామాజిక పరివర్తన, అర్థం, స్వభావం, లక్షణాలు**

## 21.0 లక్ష్యం:

సామాజిక పరివర్తన లేదా సామాజిక మార్పు యొక్క అర్థాన్ని, స్వభావాన్ని, లక్షణాలను వివరించటం ఈ పాఠము యొక్క లక్ష్యం. సామాజిక పరివర్తన యొక్క ప్రక్రియను కూడా ఈ పాఠం వివరిస్తుంది.

## 21.1 పరిచయము:

ప్రాచీన గ్రీక్ తత్వవేత్త అయిన హెరాక్లిటస్ ఒకే నదిలోకి ఒకే మనిషి రెండు సార్లు దిగలేడని, ఎందుకంటే నదిలోని నీరు మారుతుంది, దిగే మనిషిలోనూ మార్పు వస్తుంది అని అంటాడు. ప్రతిదీ మార్పుకు లోను గాక తప్పదని చెప్పటం అతని ఉద్దేశ్యం. మానవ సమాజాలతో సహా మనకు తెలిసిన ప్రతి విషయానికి ఇదే సూత్రం వర్తిస్తుంది. మనం కోరుకున్నా, కోరుకోకపోయినా అన్ని సమాజాలు వాటంతట అవే పరివర్తనకు గురవుతూ ఉంటాయి. మార్పు యొక్క స్వభావంలోనూ, దిశలోనూ తేడా ఉండవచ్చును కాని, సమాజ మార్పు మాత్రం తథ్యం. మనందరి మనస్సులలోనూ ఈ మార్పుకు సంబంధించిన ఆలోచన ఉంటూ ఉంటుంది. కనుకనే సామాజిక శాస్త్ర అధ్యయనంలో ఇది కేంద్ర బిందువు. సమాజాలు ఎలా, ఎందుకు ఏ దిశలో మార్పుకు గురవుతాయి అనేది సామాజిక శాస్త్రంలో చాలా కష్టమైన అధ్యయన విషయం.

పైన చెప్పిన కారణాలే కాకుండా మరి రెండు కారణాల వలన కూడా సామాజిక పరివర్తనను అధ్యయనం చేయాలి. అవి:

1. సామాజిక మార్పును కొన్ని పరిమితులలో ఆపడం, 2. కోరుకున్న దిశ వైపు సామాజిక మార్పును మళ్ళించగల్గడం. దీనిలో మొదటి దానిని మార్పు వ్యతిరేక దృక్పథం (Conservative) గాను, రెండవ దానిని అభ్యుదయ రాడికల్ దృక్పథం గాను పరిగణించటం జరుగుతున్నది. పై రెంటిలో ఏ కోణం నుండి చూసినా సామాజిక మార్పు రెండు కారణాల వలన ఒక సవాలుగా నిలుస్తుందని బెర్జెర్ మరియు బెర్జెర్ (Berger and Berger) అనే వారు అభిప్రాయపడ్డారు. అవి:

1. మార్పును అర్థం చేసుకోవడం ఒక మేథాపరమైన సవాలు, 2. మార్పు రాజకీయమైన సవాలు ఎందుకంటే, మార్పు సంభవిస్తున్నప్పుడు దానిని సక్రమంగా అమలుపరచడానికి అనువైన చర్యలను చేపట్టగలగాలి.

## 21.2 సామాజిక మార్పు - అర్థము:

సామాజిక మార్పు అనేది విశాల పరిధి గల భావన. మార్పుకు గురయ్యే స్థలము, కాలము, సందర్భాలను బట్టి సమాజాలలో జరిగే చర్య, ప్రతి చర్యల ఆధారంగా సామాజిక నిర్మితిలో జనించె లక్షణాలే సామాజిక మార్పు అని ఇంటర్నేషనల్ ఎన్సైక్లోపిడియా ఆఫ్ సోషల్ సైన్సెస్ అభిప్రాయపడింది. ప్రమాణాలలోనూ, విలువలలోను, సాంస్కృతిక లక్షణాలలోనూ, ప్రతీకల (Symbols) లో మార్పులు రావచ్చు. సామాజిక శాస్త్రంలో సామాజిక నిర్మితి, సామాజిక సంబంధాలలో వచ్చే మార్పును సామాజిక మార్పు అని అంటాము. మరో మాటలో కాలక్రమేణా సామాజిక నిర్మితిలో, సంస్థలలో, ప్రవర్తనలో వచ్చే మార్పును సామాజిక మార్పు అని అనవచ్చు. సామాజిక మార్పు అంటే ఈ క్రింది విషయాలలో మార్పులు అని అర్థము. 1. సామాజిక నిర్మితిలో, విధులలో మార్పు, 2. సామాజిక సంస్థలలో మార్పు, 3. ప్రతి చర్యలలో మార్పు, 4. పని సమయంలో, విరామ సమయ చర్యలలో మార్పు, 5. ప్రమాణాలలో మార్పు. సాధారణ పరిస్థితికి భిన్నమైన పరిస్థితిని మార్పు అని అనవచ్చు. కాబట్టి సామాజిక మార్పును అధ్యయనం చేస్తూ ఉన్నప్పుడు ఒక వ్యక్తిలో వచ్చే మార్పును కాకుండా, సామాజిక నిర్మితి, సంస్థలు, సాంఘిక సంబంధాలలో మార్పును అధ్యయనం చేస్తాము.

సామాజిక మార్పు యొక్క నిర్వచనం, సామాజిక మార్పు యొక్క పరిధి ఏమిటి అన్న విషయం మీద ఆధారపడి ఉంటుంది. కొందరు సామాజిక శాస్త్రజ్ఞులు దీని పరిధిని సామాజిక సంబంధాలకు పరిమితం చేస్తే, మరికొందరు విశాల దృక్పథంతో సామాజిక, సాంస్కృతిక మార్పులను కూడా దీని పరిధిలోకి చేరుస్తారు. మెకైవర్, పేజ్ అనే శాస్త్రజ్ఞులు సామాజిక మార్పు అనేది సాంస్కృతిక మార్పు కన్నా భిన్నమైందని, సామాజిక సంబంధాలలో వచ్చే మార్పే సామాజిక మార్పు అని అభిప్రాయపడ్డారు. ఒక వ్యక్తికి, అతను నివసించే వాతావరణానికి మధ్య వచ్చే మార్పు, ఆ వ్యక్తి ఇతరులతో కలిగి ఉండే సంబంధాలలో మార్పు తెస్తుందని అభిప్రాయపడ్డారు.

మరి కొందరు సామాజిక శాస్త్రవేత్తలు సామాజిక నిర్మితిలోనూ, సామాజిక వ్యవస్థలోనూ వచ్చే మార్పు సామాజిక మార్పు అని నిర్వచించారు. హారి. ఎమ్. జాన్సన్ సామాజిక నిర్మితిలో వచ్చే మార్పు సామాజిక మార్పు అని నిర్వచించారు. సామాజిక నిర్మితిలో విలువలు, ప్రమాణాలు, హోదాలు, పాత్రలు, సమూహాలు మొత్తం సమూహం భాగాలు. కాబట్టి వీటిలో ఏ ఒక్క దానిలో మార్పు వచ్చినా అది సామాజిక మార్పే. ఏ సామాజిక వ్యవస్థ అయినా, సామాజిక నిర్మాణ పరిధిలోనే ప్రవర్తిస్తుంది. కాబట్టి సామాజిక మార్పు అంటే విధులలో కూడా మార్పే అని అర్థము. బాటమ్ మోర్ అనే సామాజిక శాస్త్రవేత్త సమాజ పరిమాణంలో లేదా నిర్దిష్ట సామాజిక సంస్థలలో లేదా సంస్థల మధ్య ఉండే సంబంధాలలో వచ్చే మార్పులతో సహా, సామాజిక నిర్మితిలో వచ్చే మార్పులన్నీ సామాజిక పరివర్తనలేనని నిర్వచించాడు. ఇయాన్ రాబర్ట్సన్ అనే శాస్త్రజ్ఞుడు సామాజిక పరివర్తనను, సామాజిక నిర్మితిలో వచ్చే మార్పులు, సామాజిక సంస్థలలో వచ్చే మార్పులు, సామాజిక ప్రవర్తనలో వచ్చే మార్పులు అని నిర్వచించాడు.

రోనాల్డ్ ఎస్, ఇడారి కూడా పరివర్తనను ప్రవర్తనలలో వచ్చే మార్పు గానే భావించాడు. అతని అభిప్రాయంలో కొద్ది మంది వ్యక్తుల మధ్య ఏర్పడే ప్రాథమిక సంబంధాల ప్రాతిపదికగా, సమూహాలు, సమాజాలు, నాగరికత వంటి విశాలమైన సంబంధాలు ఏర్పడతాయి. ఇవన్నీ కూడా మానవ ప్రవర్తన యొక్క సారాంశమే. వీటి యొక్క ఉనికి సమూహ సభ్యత్వం రూపంలో గుర్తించబడుతుంది. ఈ సమూహ సభ్యత్వం మానవ ప్రవర్తన మీద కొన్ని పరిమితులను విధిస్తుంది. కాబట్టి మనం సామాజిక పరివర్తనను గురించి చర్చిస్తూ ఉన్నప్పుడు మనకు రెండు విషయాలలో స్పష్టత ఉంటుంది. 1. కాలక్రమేణ సామాజిక అంశాలలో (Entities) పరివర్తన, 2. ఈ సామాజిక అంశాల మధ్య ఉండే సంబంధాలలో పరివర్తన. ఉదాహరణకు ఉమ్మడి కుటుంబం నుండి, చిన్న కుటుంబాలకు (భార్య, భర్త, పిల్లలు మాత్రమే ఉండే కుటుంబాలు) మారటము అంటే, రక్త సంబంధీకులకు దూరంగా బ్రతకటమే కాకుండా వారి పట్ల ఉన్న బాధ్యతను కూడా దూరంగా ఉంచటమే. ఈ మార్పు వలన కుటుంబ సభ్యుల పాత్రలను (Roles) పునర్నిర్వచించు కోవటమే కాకుండా, పాత్రోచితమైన ప్రవర్తనలో వచ్చిన మార్పును కూడా నిర్ధారించుకోవటం. కాబట్టి పరివర్తన అంటే కేవలం నిర్మితులలో వచ్చే మార్పు కాక, ప్రవర్తనలలో వచ్చే మార్పు కూడా.

పైన పేర్కొన్న నిర్వచనాలు పరివర్తన వ్యక్తుల మధ్య ఉన్న సంబంధాలకు ప్రాధాన్యం ఇస్తాయని తెలుసుకున్నాం. అయితే పరివర్తన పై సమగ్ర అధ్యయనం జరగాలంటే కేవలం వ్యక్తుల మధ్య సంబంధాలే కాకుండా వ్యక్తి - ప్రకృతి మధ్య, వ్యక్తి - మానవాతీత శక్తి మధ్య సంబంధం కూడా అర్థం కావాలి. ఎందుకంటే చాలా సందర్భాలలో ప్రవర్తన వ్యక్తుల మధ్య ఏర్పడిన సంబంధాల వలన కాకుండా ప్రాకృతిక వాతావరణం వలన కూడా పరివర్తన జరుగుతుంది. (వ్యక్తుల భౌతిక అవసరాలు కూడా దీనిలో భాగం). అదే విధంగా వ్యక్తులకు మానవాతీత శక్తుల పై ఉన్న విశ్వాసాల కారణంగా కూడా పరివర్తన జరుగుతుంది. ప్రొటెస్టెంట్ విశ్వాసాలలో పెట్టుబడిదారి వ్యవస్థ మూలాలున్నాయని నిరూపించటానికి మాక్స్‌వెబర్ చేసిన ప్రయత్నం దీనికొక ఉదాహరణ.

పరివర్తన స్వతంత్ర అంశం కాదు. అది ఆధీన (Dependent) అంశం. అంటే ఎక్కడో జరిగే మార్పు క్రమంగా సామాజిక పరివర్తనకి దారి తీస్తుంది. నీల్ జె. స్మెల్సర్ (Neil. J. Smelser) ఈ క్రింది పేర్కొన్న మార్పులు సామాజిక పరివర్తనకు దారి తీస్తాయని చెప్పాడు.

1. ఒక సామాజిక సమూహంలో నివసించే ప్రజల ఉమ్మడి లక్షణాలలో (attributes) వచ్చే మార్పు. ఉదాహరణకు అనేక రకాల వయో సమూహాల లక్షణాలు, అనేక వృత్తులలో ఉన్న వారి లక్షణాలు, అనేక మత విశ్వాసాలు కలవారి లక్షణాలు.

2. కాలక్రమేణా ప్రవర్తనలో వచ్చే మార్పు. ఉదాహరణకు ఓటింగ్ సరళి, నేరాల సంఖ్య, ఆత్మహత్యలు, ఉమ్మడి నిరసనా పద్ధతి.
3. సామాజిక నిర్మితి లోను, వ్యక్తుల మధ్య పరస్పర చర్యలలోను వచ్చే మార్పులు.
4. సాంస్కృతిక లక్షణాలలో వచ్చే మార్పులు. ఉదాహరణకు మత వారసత్వం, ప్రజాస్వామ్యం మొదలగునవి.

పై నాలుగు సామాజిక పరివర్తన పై ప్రభావం చూపిస్తాయి. అంటే పై నాల్గింటిలో వచ్చే మార్పు కాలక్రమేణా సమాజ సభ్యుల ఆలోచనలను, ప్రవృత్తిని, ప్రవర్తనను పరివర్తనకు గురి చేస్తుంది.

విద్యా విషయకంగా మాట్లాడినపుడు "పరివర్తన"ను దేనితో ప్రత్యేక సంబంధం లేని (neutral) ప్రక్రియగా భావిస్తారు. అంటే పరివర్తనకు ఒక చట్టంతోనో, సిద్ధాంతంతోనో, నిర్ధిష్టమైన దిశతోనో సంబంధం ఉండదు. ఈ విధంగానే పరివర్తన జరుగుతుంది అని ఎవరమూ నిర్ధారించలేము. కనీసం పరివర్తన ఒక సాతత్యము లేదా కొనసాగింపు (continuty) కూడా ఉండదు. ప్రక్రియను అధ్యయనం చేయాలంటే ఒక స్థితికి మరొక స్థితికి మధ్య మార్పును గమనించగలగాలి. ప్రక్రియలోని రెండు స్థితుల మధ్య ఒకే లక్షణం ఉండవలసిన అవసరం లేదు. మార్పు ఒకే దిశను అనుసరించవలసిన అవసరం లేదు. ప్రక్రియ ఊర్ధ్వముగా ఉండవచ్చు, అధోముఖంగా ఉండవచ్చు, అభివృద్ధికరమైనది కావచ్చు, తిరోగమనం కావచ్చు. ప్రక్రియ వ్యవస్థను యథాతథంగా ఉంచవచ్చు లేదా మార్పుకు గురి చేయవచ్చు. సామాజిక ప్రక్రియ వ్యవస్థ పునరుజ్జీవనానికి లేదా వినాశనానికి దారి తీయవచ్చు. సామాజిక ప్రక్రియలు సామాజిక నిర్మితిలో ఒక భాగం. సామాజిక పరివర్తనా ప్రక్రియ ఏ విధంగా ఉంటుందో క్రింద వివరించబడింది.

**సామాజిక పరివర్తనా ప్రక్రియ:** సామాజిక పరివర్తన అంటే ఒక సామాజిక నిర్మితిలో పాత్రల, సంబంధాల (Roles and Relationships) రూపాలు అంతర్గత విభజనకు దారి తీయటం లేదా వాటి సంఖ్య పెరిగిపోవటం. అంతే కాకుండా పాత నిర్మితుల స్థానంలో నూతన నిర్మితులు రావటం కూడా సామాజిక మార్పే. మొదటి మార్పును నిర్మితిలో మార్పు అని, రెండవ దానిని నిర్మితుల మార్పు అని పిలుస్తాము (Change in Structures and Structural Change).

నిర్మితులలో మార్పులు చిన్న తరహా పరివర్తనలు. అవి మొత్తం సామాజిక నిర్మితిని మార్చలేవు. అంతేకాకుండా అవి ఒక క్రమపద్ధతిలో జరుగుతాయి. చాలా మెల్లగా జరుగుతాయి. సామాజిక వ్యవస్థను అవ్యవస్థ పరచలేవు. నూతన పాత్రలు పుట్టుకొచ్చినా, నూతన పద్ధతిలో శ్రమ విభజన జరిగినా, అవి అప్పటికే సమాజంలో ఉన్న పాత్రలతో సహజీవనం చేస్తాయి. ఒక పాత్ర నశించి పోయి దాని స్థానంలో కొత్త పాత్ర రాదు. అప్పటికే సమాజంలో ఉన్న పాత్రల నుండి కొత్త పాత్రలు పుట్టుకు వస్తాయి. ఉదాహరణకు నగరీకరణ జరిగే కొద్దీ విద్యనందించే, ఆరోగ్యానందించే, పిల్లల సంరక్షణ చూసుకొనే ప్రత్యామ్నాయ సంస్థలు పుటుకు వస్తాయి. సంప్రదాయకంగా కుటుంబం నిర్వహించే బాధ్యతలను పాఠశాలలు, పిల్లల సంరక్షణ సంస్థలు, వృద్ధాశ్రమాల వంటి సంస్థలు చేపడతాయి. కాని కుటుంబ వ్యవస్థ మాత్రం అంతరించిపోదు. అంతే కాకుండా కుటుంబ వ్యవస్థ, కొత్తగా పుట్టుకు వచ్చిన వ్యవస్థలు సహజీవనం చేస్తూ ఉంటాయి.

నిర్మితులలో మార్పు వచ్చినపుడు దాని పర్యవసానం తీవ్రంగా ఉంటుంది. దీర్ఘకాలిక పరివర్తన మొదలవుతుంది. ఎప్పటి నుండో కొనసాగుతున్న నిర్మితుల స్థానంలో కొత్త నిర్మితులు వస్తాయి. సాంప్రదాయ సామాజిక నిర్మితులను పూర్తిగా మార్చివేయటమే నిర్మితుల మార్పు లక్ష్యము. సమాజంలో జరిగే విప్లవాత్మక మార్పులు వాటికి ఉదాహరణలు. ఆస్థి హక్కు, కుటుంబం, రాజకీయ వ్యవస్థ, మౌలిక సాంస్కృతిక భావనలు, విశ్వాసాలు కనుమరుగై పోయి వాటి స్థానంలో నూతన హక్కులు, సంస్థలు, విశ్వాసాలు పుట్టుకొస్తాయి. సోషలిస్ట్ విప్లవాల వలన, నూతన శాస్త్రీయ శిల్ప పద్ధతుల విజ్ఞానం వలన ఇటువంటి మార్పులు వస్తాయి.

**సామాజిక పరివర్తన యొక్క వివిధ కోణాలు (Dimensions of Social change):** సామాజిక పరివర్తనను అధ్యయనం చేస్తున్నప్పుడు అనేక అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వాటినే మనం సామాజిక పరివర్తన యొక్క వివిధ కోణాలు అని పిలుస్తూ ఉంటాము. వాటిలో ముఖ్యమయినవి:

1. **విశ్లేషణ కొరకు కొన్ని అంశాల (Units) ను వేరు చేయటం:** మనం ఏ అంశాన్ని అధ్యయనం చేసి, దాని ప్రాతిపదికగా సాధారణీకరణ చేయదలచుకున్నామో ఆ అంశాలను విశ్లేషణకు వేరు చేయబడిన అంశాలని పిలుస్తాము. అధ్యయనానికి మనం ఎంపిక చేసుకొనే అంశాలు నిర్దిష్టమైనవి కావచ్చు. దీనికి ఉదాహరణ కుటుంబాల అధ్యయనం, విశ్లేషణం మరి కొన్ని అంశాలు అమూర్త (abstract) మైనవి కావచ్చు. ఉదాహణ - సమాజాల అధ్యయనం నిర్దిష్ట సమూహాలను అధ్యయనం చేసి అయినా సాధారణీకరణ చేయవచ్చు. లేదా అమూర్తమైన సమాజాలను అధ్యయనం చేసి అయినా సాధారణీకరణ చేయవచ్చు. ఉదాహరణకు 19 వ శతాబ్దికి చెందిన "పరిణామ సిద్ధాంతకారులు" కొన్ని మానవ సమూహాలను అధ్యయనం చేసి మొత్తం మానవ జాతి పరిణామ క్రమం సాధారణ లక్షణాలను విశ్లేషించారు. మరికొందరు అనేక సమాజాలను అధ్యయనం చేసి నాగరికతా పరిణామం గురించిన సాధారణీకరణలను చేశారు. అయితే అమూర్తమయిన అంశాలను అధయ్యనం చేసినపుడు గణాంకాల లేదా వాస్తవాల (emperical) మీద ఆధారపడిన సాధారణీకరణను చేయడం చాలా కష్టం.

2. **సామాజిక సంబంధాల మార్పును నిర్ధారించడం** (Specification of Determinate Relationships): విశ్లేషణ కొరకు కొన్ని అంశాలను విడదీసిన తరువాత, ఆ అంశాలలో భాగమయిన వ్యక్తుల, సంఘటనల, ప్రదేశాల మధ్య ఉన్న సంబంధం ఏమిటి, అది ఏ విధంగా మార్పుకు గురవుతున్నది అన్న విషయాన్ని అధ్యయనం చేయాలి. కొన్ని సంబంధాలు యథాలాపంగా (casual relations) ఏర్పడవచ్చు, మారవచ్చు వీటి వెనుక ప్రత్యేక కారణం గాని, ఉద్దేశిత చర్యలు కాని ఉండవు. రెండవ రకం కారణాలు కేవలం ఆపాదితం అయినవి కావచ్చు. అంటే ఈ సంబంధాలు మారటానికి కొన్ని దృక్పథాలు మారుతున్న సాంఘిక సంబంధాలు ఆపాదించబడవచ్చు. అంటే మార్పును విశ్లేషించడానికి ఏదో ఒక అంశాన్ని కారణంగా చూపి, మార్పుకు ఆ కారణానికి సంబంధాన్ని కల్పించటం. ఈ రెండవరకమైన ప్రయత్నం "యథాలాపం" (casuality) గా ఏర్పడే మార్పుకు సంబంధించినదే కాని, అంతకన్నా భిన్నమైనది కాదు.

యథాలాపంగా జరిగే మార్పులను కాకుండా మార్పుకు దారి తీసే అంశాలను గుర్తించగలిగారు. ఉదాహరణకు భౌగోళిక అంశాలు, టెక్నాలజీ, మతం, పని విభజన వంటివి సామాజిక పరివర్తనకు ఏ విధంగా దోహదపడ్డాయో అధ్యయనం చేయగలిగారు. మరికొందరు మార్పులకు దారి తీసే కారణాలను గుర్తించి ప్రయత్నాన్ని విడచిపెట్టి పరివర్తన లేదా మార్పు అని వార్యమన్న భావనను వ్యక్తపరచారు. ప్రతిదీ మార్పుకు గురవక తప్పదని, సమాజం కూడా మార్పు చెందక తప్పదని చెప్పారు.

3. **మార్పు యొక్క పరిమాణము మరియు తీవ్రత** (The Magnitude and Intensity of Change): పరిమాణము అనే మాట మార్పు ఎంత పెద్దది, ఎన్ని సామాజిక సమూహాలు మార్పు చెందినవి అన్న ప్రశ్నలకు వర్తిస్తుంది. తీవ్రత అనే మాట గతంలో ఉన్న సామాజిక మార్పులు ఎటువంటి పరివర్తనకు గురయినవి అన్న ప్రశ్నకు సంబంధించింది. తక్కువ కాలంలో సామాజిక ఏర్పాట్లు తీవ్రంగా పరివర్తనకు గురయితే ఆ పరివర్తనను తీవ్ర (drastic) సామాజిక పరివర్తన అని అంటాము. ప్రకృతి వైపరిత్యాలు, విప్లవాలు సంభవించినపుడు ఇటువంటి పరివర్తనలను గుర్తించవచ్చు.

4. **కాలము** (Time): ఏదైనా పరివర్తన చెందిందా? లేదా? అన్న విషయాన్ని తేల్చాల్సివచ్చినపుడు "కాలాన్ని" కొలమానంగా తీసుకొనక తప్పదు. కాలాన్ని పరివర్తనకు దారి తీసే అంశాలలో ఒకటిగా గుర్తించి దాని ప్రమేయాన్ని గుర్తించవచ్చు. లేదా కాలాన్ని ఒక బహిరంగ కారకంగా గుర్తించి, ఒక నిర్దిష్టమైన కాలంలో (ఉదాహరణకు ఒక తరంలో లేదా రెండు తరాలలో)- సామాజిక సంబంధాలలో ఎంత మార్పు వచ్చింది అన్న అంశాన్ని అధ్యయనం చేయవచ్చు. సామాజిక పరివర్తనకు దారితీసే అంశాలలో కాలాన్ని కూడా ఒక అంశం గా గుర్తించి, కాలానుగుణ మార్పులను అధ్యయనం చేసే పద్ధతిని "డైక్రానిక్" (dichronic) అధ్యయనాలని, ఒక నిర్దిష్ట కాలంలో ఎటువంటి మార్పు జరిగిందో తెలుసుకోవటానికి జరిగే అధ్యయనాలను సింక్రానిక్ (Synchronic) అధ్యయనాలని పిలుస్తారు. పరివర్తనా దిశ, స్వల్ప కాలిక, దీర్ఘకాలిక మార్పుల

అధ్యయనంలో కూడా "కాలం" ఒక పరివర్తనా అంశంగా గుర్తించబడుతుంది.

**పరివర్తన అధ్యయనంలో కాలం (Time) యొక్క ఉపయోగాలు:**

1. రెండు నిర్దిష్ట కాలాలలో (ఉదాహరణకు 1947 - 1957 మధ్య) ఎటువంటి మార్పు జరిగింది అన్న విషయం తెలుసుకోవటానికి ఈ అవగాహన సహాయంతో, గతంలో ఏమి జరిగిందో ఊహించటానికి కాలం ఉపయోగపడుతుంది. (ఉదాహరణకు పారిశ్రామిక విప్లవ దశగా గుర్తించబడిన వంద సంవత్సరాలలో సమాజంలో వచ్చిన మార్పులను అధ్యయనం చేయగలిగితే పారిశ్రామిక విప్లవ కాలానికి ముందు సమాజం ఏ విధంగా ఉండేదో ఊహించవచ్చు).

2. సామాజిక సంబంధాలు ఏ దిశలో పరివర్తనకు గురవుతున్నాయి అన్న విషయం తెలుసుకోవటానికి కాలం ఉపయోగపడుతుంది. ఏ కాలంలో ఎటువంటి పరివర్తనకు ఎంత ప్రమాణంలో (Rate of Change) పరివర్తన జరుగుతుంది. అన్న విషయాన్ని అర్థం చేసుకోవచ్చు.

3. యథాలాప (Casual) పరివర్తనా అంశంగా కాలం యవ్వనం నుండి వృద్ధాప్యానికి పరివర్తనను ఉదాహరణగా తీసుకొంటే కాలం ఒక ప్రత్యేక అంశంగా ఏ పాత్రను పోషించదు. ప్రతి మనిషి జీవితంలో మామూలు గానే ఈ మార్పు జరుగుతూ ఉంటుంది.

5. **మార్పు యొక్క దిశ మరియు పరికల్పన (Direction and Trajectory of Change):** ఒక సామాజిక అంశం సుదీర్ఘ కాలంలో ఏ విధంగా మార్పుకు గురవుతున్నది అన్న విషయాన్ని గుర్తించగలిగితే, ఆ మార్పు ఏ పరిణామానికి దారి తీస్తుంది అన్న విషయాన్ని ఊహించవచ్చు. మార్పు యొక్క దిశ (direction) అంటే అనేక మార్పుల స్థూల పరిణామం అని అర్థం. ఈ మార్పులనీ కలసి సమాజం యొక్క పాదార్థిక, సామాజిక స్థితిలో సకారాత్మక మార్పును తెస్తాయి అన్న అవగాహన కూడా ఇందులో ఇమిడి ఉంటుంది. ఉదాహరణకు సాంప్రదాయ పరిణామాత్మకవాదుల అభిప్రాయంలో సమాజంలో జరిగే అనేక మార్పుల స్థూల (cumulative) ఫలితం సామాజిక జీవితంలో ఒక మంచి మార్పుకు దారి తీయటం. మార్పు దిశను నిర్ణయించేటప్పుడు వారు, ఆదిశ సూటిగా ఒడిదుడుకులు లేకుండా మంచి మార్పు వైపు ఉంటుందని, సామాజిక మార్పు సకారాత్మకంగా ఉంటుందని ఊహించారు. దీనికి భిన్నంగా "అభివృద్ధి, పతనం సిద్ధాంత కారులు" సామాజిక పరివర్తన తీవ్రమైన ఒడిదుడుకులతో కూడుకొని ఉంటుందని, సముద్రపు అలలాగా ఉత్థానం, పతనం దాని లక్షణమని ఊహించారు.

6. **ప్రణాళికాబద్ధమైన మరియు ప్రణాళికారహితమైన పరివర్తన (Planned and Unplanned Aspects of Social Change):**

పరివర్తన ప్రణాళికబద్ధమైనది కావచ్చు. ప్రణాళికారహితమైనది కావచ్చు. సమకాలీన పరివర్తన ప్రధానంగా ప్రణాళికాబద్ధము అంటే ఏ విధమైన పరివర్తన కావాలో ముందుగానే నిర్ణయించి, అదే విధమైన పరివర్తనను సాధించటం. ప్రపంచంలోని ప్రజలందరూ మంచి జీవితాన్ని ఆనందకరమయిన జీవితాన్ని పొందాటనికి ఇష్టపడతారు. కాబట్టి ప్రణాళికా బద్ధంగా వ్యవహరిస్తారు. విద్యార్జనలోను, ఉపాధిలోను, అవకాశాలను సమకూర్చుకోవడంలోను ఈ విధంగా ప్రతి విషయంలోను సమకాలీన మానవులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడం నేర్చుకొన్నారు.

ఈ ప్రణాళికాబద్ధమైన మార్పుకు ఏజంట్లు వ్యక్తులే. ప్రభుత్వాధిపతులు, సమూహనాయకులు, ప్రణాళికా సంఘాల ఛైర్మన్లు ఇందుకు ఉదాహరణ. అయితే విప్లవాలు, వాటి వలన వచ్చే మార్పులు మాత్రం ప్రణాళికాబద్ధంగా ఉండవు. అంతే కాకుండా సాంప్రదాయకంగా ఆమోదించబడుతున్న సంస్థలను, చర్యలను అవి ఆమోదించవు. అమలులో ఉన్న వాటిని తొలగించి, వాటి స్థానంలో నూతన సంస్థలను నియమాలను అవి ప్రవేశపెడతాయి.

## సారాంశం:

వేరే విధముగా మారటానికి జరిగే ప్రక్రియను సామాజిక పరివర్తన అని పిలుస్తాము. సామాజిక వ్యవస్థలోని నిర్మితిలోనూ, విధులలోనూ, మార్పు తీసుకరావడం దాని లక్ష్యం. పాత నిర్మితుల స్థానంలో క్రొత్త నిర్మితులను ఏర్పాటు చేయడం లేదా కొనసాగుతున్న నిర్మితులలో మార్పులు చేయడం ఈ రెండూ సామాజిక పరివర్తనలో భాగాలే. సామాజిక సంబంధాలను నిర్ణయించటం; మార్పు యొక్క దిశ, తీవ్రత; మార్పు పై కాలం యొక్క ప్రమేయం మొదలయినవన్నీ పరివర్తన యొక్క వివిధ కోణాలు (dimensions).

## ప్రశ్నలు:

1. సామాజిక పరివర్తన అంటే ఏమిటి? వివరించండి.
2. నిర్మితిలో మార్పు, నిర్మితుల మార్పు ఈ రెండు భావనలను సవివరంగా వివరించండి.
3. మార్పుకు దారి తీసే అంశాలను వివరించండి.

# సామాజిక మార్పు - కారకాలు

## విషయ సూచిక


22.0 లక్ష్యాలు
22.1 పరిచయం
22.2 సామాజిక మార్పు - మార్గాలు
22.3 సామాజిక మార్పు - కారకాలు
22.4 సారాంశం
22.5 ప్రశ్నలు
22.6 ముఖ్యపదాలు
22.7 చదువదగిన గ్రంథాలు


## 22.0 లక్ష్యాలు :

సామాజిక మార్పుకు గల కారణాలను, మార్గాలను మరియు కారకాలను గురించి తెలియజేయటం ఈ పాఠ్యం ముఖ్య ఉద్దేశ్యము.

## 22.1 పరిచయం :

సమాజం మానవ నిర్మితం. మానవుల పరస్పర చర్యలు, సంబంధ బాంధావ్యాల అల్లికల ప్రక్రియ ద్వారా సమాజ నిర్మితి ఆధారపడి వుంటుంది. ఈ కారణం వల్ల మానవ సమాజాలలో సామాజిక పరివర్తన సహజం, విశ్వవ్యాపితం. అందువల్ల సహజ స్వరూప, స్వభావం ఏమైనప్పటికిని, అవి పరివర్తనకు లోనుగాక తప్పదు. కాని వాటి పరివర్తన చలన దిశ, వేగం, పర్యవసానాలలో చాలా తేడాలు వుంటాయి. ఈ కారణం వల్లనే ఆదిమ లేదా సరళ, సంకీర్ణ మానవ సమాజాలు పరివర్తన చెందుతున్నప్పటికీ వాటి సహజ పరివర్తన చలన దిశ వేగం, పర్యవసానాలలో విభిన్న ధోరణులు కనిపిస్తుంటాయి.

సమాజంలో అంతర్గత మరియు బహిర్గత మార్గాల ద్వారా సామాజిక నిర్మితిలో మరియు సంస్కృతిలో సామాజిక మార్పు చోటు చేసుకుంటుంది. సాధారణ పరిజ్ఞానాభివృద్ధి మరియు సామాజిక సంఘర్షణలను రెండింటిని సామాజిక మార్పు యొక్క ప్రధాన కారణములుగా చెప్పుకొనవచ్చును. అయితే సామాజిక మార్పుకు దారితీసే కారకాలను ముఖ్యంగా ఉత్పత్తికి సంబంధించినవి (ఆర్ధిక వ్యవస్థ), ఉత్పాదక సాధనాలు (సాంకేతిక పరిజ్ఞానం), ఐడియాలజీ, ఉద్యమాలుగా చెప్పవచ్చును.

అయితే సామాజిక మార్పు అనునది ఏ ఒక్క కారకం వలన కాకుండా అనేక కారకాల పరస్పర చర్యల వలన జరుగుతుందని చెప్పవచ్చును. సామాజిక మార్పుకు దోహదం చేసే కారకాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చును.

* జైవికపరమైన లేదా జనాభా పరమైన కారకాలు
* సాంస్కృతిక కారకాలు

* సాంకేతిక పరమైన కారకాలు

## 22.2 సామాజిక మార్పు - మార్గాలు :

ప్రతి సమాజంలోను సామాజిక మార్పుకు సంబంధించి కొన్ని మార్గాలుంటాయి. ఈ మార్గాలు మరియు నిబంధనలు సమాజం యొక్క అంతర్గత నిర్మితిలో వుండవచ్చు. లేదా ఇవి బహిర్గత కారణాల ద్వారా విశ్లేషింపబడవచ్చు. సామాజిక మార్పుకు సంబంధించిన మార్గాలు మరియు నిబంధనలను **అంతర్గత (endogeneous)** మరియు **బహిర్గత (exogeneous)** కారణాలు అని రెండు రకాలుగా విభజించవచ్చును.

**అంతర్గత కారణాలు :** ప్రతి సామాజిక వ్యవస్థలో స్థిరత్వానికి దోహదం చేసే కారకాలుంటాయి. వీటితో పాటు వేగవంతమైన మార్పుకు దోహదం చేసే కారకాలుంటాయి. ఈ రెండింటి మధ్య తలెత్తే సంఘర్షణ వలన సామాజిక మార్పు జరుగుతుంది. ఈ విధంగా సొరోకిన్ సామాజిక మార్పుకు ఇన్‌హెరెంట్ కారణాలను పేర్కొన్నారు.

**సమాజంలో మార్పుకు దోహదం చేసే కారణాలను గూడా ఈ క్రింది విధంగా పేర్కొన్నాడు.**

* అంతర్గత ఒత్తిడి, స్ట్రైన్, సంఘర్షణ
* సమాజంలోని వాస్తవాలు మరియు ఐడియాల మధ్య సంఘర్షణ
* వ్యక్తులలో మార్పు
* ప్రణాళిక

**వీటితోపాటు సమాజం యొక్క సాంస్కృతిక లక్షణాలు కూడా ప్రధానమైనవి. వాటిలో ముఖ్యమైనవి.**

* సాంస్కృతికాధారం
* కనిపెట్టుట (Discovery and Invention)
* విలువలు
* మేధా సంపత్తి

**బహిర్గత కారణాలు :** బహిర్గత కారణాలలో సాంఘీక, సాంస్కృతిక మరియు శారీరక పరిస్థితులను కూడా చెప్పుకొనవచ్చును. ఒక సమూహం లేదా సమాజం లేదా దేశం ఇతర సమూహం లేదా సమాజం లేదా దేశం యొక్క ప్రభావం పడుటవలన మార్పులకు లోను కావచ్చు. దీనినే బహిర్గత సాంఘీక పరిస్థితుల ప్రభావంగా చెప్పుకొనవచ్చును. బహిర్గత సాంఘీక పరిస్థితులు లేదా ప్రభావాలలో ముఖ్యమైన వాటిని ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

* వలస
* నగరీకరణ
* పారిశ్రామికీకరణ
* వర్తకం
* యుద్ధం
* దాడి
* ప్రాబల్యత
* కమ్యూనికేషన్ సాధనాలు
* ఇతర సమాజాలలోని సాంఘీక, మత, రాజకీయ ఉద్యమాలు మరియు వాటి ప్రభావం

సాంఘిక, సాంస్కృతిక అంశాలే కాకుండా భౌతిక పరిసరాలు కూడా సామాజిక మార్పుకు దోహదం చేస్తాయి. ఈ క్రింద పేర్కొన్న భౌతిక పరిసరాల పరిస్థితులు సామాజిక మార్పును వేగవంతం చేస్తాయని చెప్పవచ్చును.

* కరువు కాటకాలు
* వరదలు
* భూకంపాలు
* అటవీ నిర్మూలన
* కాలుష్యం
* పరిసరాలలో మార్పు
* వన్యప్రాణుల క్షీణింపు

సాంఘిక పరిస్థితులు మరియు భౌతిక పరిసరాలు రెండు కూడా అవినాభావ సంబంధం కలిగి వుండి ప్రభావాన్ని చూపుకుంటూ సామాజిక మార్పుకు దోహదం చేస్తాయని చెప్పవచ్చును.

## 22.3 సామాజిక మార్పు - కారకాలు

వివిధ సమాజాలలో విభిన్న కాలాలలో సమాజ పరివర్తనకు దోహదం చేసే కారకాలు లేదా అంశాలు, సమాజ పరివర్తన చలన దిశ, వేగం భిన్న దేశాలలో విభిన్నంగా వుండడానికి గల కారణాలను సమాజ శాస్త్రవేత్తలు అతి కుతూహలంతో అన్వేషిస్తూ పరిశీలిస్తుంటారు. ఈ సందర్భంగా ఆధునిక సమాజశాస్త్రవేత్తలు ఏ ఒక్క కారణం లేదా అంశం వల్లనే సమాజ పరివర్తన జరుగుతుందని విశ్వసిస్తున్నారు. ఆధునిక సమాజ శాస్త్రవేత్తల ఉద్దేశ్యం ప్రకారం సమాజ పరివర్తన పలు రకాలుగా లేదా అంశాల పరస్పర చర్య వల్ల కలుగుతుంది.

సమాజ పరివర్తనని వివరించే ప్రతి సిద్ధాంతమూ పరివర్తనకు సంబంధించిన "ప్రధాన సంచలనంగా" ఒక ప్రత్యేక అంశం లేదా కారకాన్ని పేర్కొని వివరిస్తున్నాయి. కాని సమకాలీన మేధావులు ఒకే అంశం కారకంపై కేంద్రీకరించిన వివరణలను అర్ధవంతమైనవిగాను, ఉపయోగకరమైనవిగాను భావించడం లేదు. ఎందుకంటే సమకాలీన పరిశోధనల వల్ల అటువంటి వివరణ వల్ల పరివర్తనని నిర్ధారించడం, వివరించడం గాని సంభవం కాదని వెల్లడయింది. కాని ఇటువంటి వివరణల వల్ల సమాజ పరివర్తనకి దోహదం చేసే కొన్ని ముఖ్యమైన అంశాలు / కారకాలు గుర్తించబడ్డాయి.

వాటిని ఈ క్రింది వర్గాలుగా నిర్ధారించవచ్చు :

1. జీవశాస్త్ర అంశాలు
2. సాంస్కృతిక అంశాలు
3. సాంకేతిక అంశాలు

జీవశాస్త్ర అంశాలు : జీవశాస్త్ర పరమైన అంశాలు సమాజ పరివర్తన స్వభావాన్ని నిర్ణయిస్తాయనే అభిప్రాయాన్ని కొంతమంది శాస్త్రజ్ఞులు బలపరుస్తున్నారు. వీరి వాదన ప్రకారం సమాజ పరివర్తనకు సంబంధించినంతవరకు జనాభా పరిణామం, నిర్మాణం, తరతరాలుగా వస్తున్న వారసత్వ లక్షణాలు మొదలైనవి జీవశాస్త్ర పరమైన కారకాలు. గమనించ తగ్గ విషయం ఏమిటంటే వివాహం, వైవాహిక ఆచారాలు, కట్టుబాట్లు, లైంగిక సంబంధాలు, జాతిపరమైన మిశ్రమం, కుటుంబం దాని పరిణామం, సామాజిక జీవన సరళి మొదలైన వాటిని నియంత్రించే సామాజిక విలువలు ప్రమాణాలు, నైఖరులను జీవశాస్త్ర అంశాలు ప్రభావితం చేస్తాయి. భిన్న రీతుల సమాజ ప్రక్రియలు జీవశాస్త్రపరమైన మార్పులను ప్రేరేపిస్తాయి.

ఏ సమాజానికి చెందిన జనాభా అయినా దాని పరిణామంలోను, నిర్మాణంలోను నిరంతరం మార్పులు కలుగుతూనే వుంటాయి. ఈ విధమైన జానాభా మార్పులు మానవ చరిత్రలో వలసలు, యుద్ధాలు, దండయాత్రలు, అంటువ్యాధులు, కరువు కాటకాలు, సామాజిక విలువలలో మార్పు వల్ల జరుగుతాయి. జనాభా పరిణామంలో హెచ్చుదల కాని, తగ్గుదల కాని సామాజిక జీవన సరళి మార్పులకు దోహదం చేస్తుంది. వివాహానికి, పునర్వివాహానికి సంబంధించిన ఆచారాలు, ప్రమాణాలు, వివాహ వయస్సు,

సంతానం, మొదలైన విలువలు జనాభా పరిణామం, పెరుగుదలను బట్టి మారుతుంటాయి. అదేవిధంగా పై విలువలు జనాభాలో జీవశాస్త్రపరమయిన మార్పులకు దోహదం చేస్తుంటాయి. అవి జీవపరమైన గుణాన్ని తగ్గించటం కాని, హెచ్చించటం కాని చేయగలవు. జనాభా పెరుగుదల, తరుగుదల, వయఃపరిమాణం, వలసలు, లింగ నిష్పత్తి మొదలైన జీవశాస్త్ర పరమైన అంశాలు సామాజిక జీవన సరళిలో పరివర్తనని నిర్దేశిస్తాయి.

అధిక జనాభా కారణంగా అభివృద్ధి కుంటుబడిన దేశాలలో జీవనస్థాయి తక్కువగా ఉంటుంది. ఈ దేశాలు జీవన స్థాయిని మెరుగుపరచడానికి జనాభాను నియంత్రించడానికి ప్రయత్నిస్తున్నాయి. అందుకోసం ఈ సమాజాలలో సమాజపరంగా నూతన విలువలు, వైఖరులను అవలంబిస్తున్నాయి. ఈ విధంగా సామాజిక నిర్మితి / వ్యవస్థపరమైన అంశాలలో అధిక జనాభా కారణంగా పరివర్తనకు దోహదం జరుగుతుంది. ఉదాహరణకు భారతదేశం లాంటి సంప్రదాయపరమైన అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జీవనస్థాయిని మెరుగుపరచడానికి జనాభా నియంత్రణ అవసరమయింది. వివాహ వ్యవస్థలో మార్పులు వివాహ వయస్సు పెంచడం మొదలైన సంతాన సంఖ్యాపరమైన విలువలలో నూతన ప్రమాణాలను ప్రోత్సహించడం వంటి ధోరణులను గమనించవచ్చు. ఇటువంటి ధోరణులు సామాజిక సంబంధాలలో పరివర్తనని ప్రేరేపిస్తాయి. తద్వారా సమాజ పరివర్తనకు దోహదం జరుగుతుంది.

జీవశాస్త్ర పరంగా జనాభాలో జనన, మరణరేట్లు, శిశుమరణ రేట్లు సామాజిక మార్పులను నిర్ణయిస్తాయి. అదే విధంగా జనాభాలో వివాహస్థాయి అంటే వివాహ, అవివాహిత స్థితి, వైధవ్యస్థితి, విడాకులు మొదలయిన అంశాలు కూడా సామాజిక సంబంధాలలో పరివర్తనని ప్రభావితం చేస్తాయి.

**సాంస్కృతిక అంశాలు** : సాధారణ అర్థంలో సంస్కృతి అనేది నేర్చుకొన్న మానవ ప్రవర్తన, సంస్కృతి మానవులను భౌతిక పరిసరాలకు జీవ స్వభావానికి, సమాజజీవితానికి అనుగుణంగా మలచుతుంది. కాని సమాజాల్లో సాంస్కృతిక అంశాలు తక్కిన అంశాలకన్నా ఎక్కువగా మార్పుకు స్పందిస్తాయి. ఈ స్పందన సామాజిక పరివర్తనకు దోహదం చేస్తుంది. సంస్కృతికి సంబంధించిన రెండు కోణాలలో మార్పు చోటు చేసుకుంటుంది. ఒకటి భావనా పరమయింది (అభౌతికం) మరొకటి భౌతికపరమైంది. విలువలు, ప్రమాణాలు, కళలు, జానపదరీతులు మొదలైనవి సంస్కృతి పరమైన అంశాలు.

విలువలు సామాజికంగా అంగీకృతమైన ప్రవర్తనా విధానాలను సమీకరిస్తాయి. విలువలన్నీ సామాజిక సాంస్కృతిక నేపథ్యం మీద ఆధారపడి ఉంటాయి. ప్రాముఖ్యం, ప్రమాణం దృష్ట్యా అవి శ్రేణి క్రమంగా అమర్చి ఉంటాయి. కొన్ని విలువలు కీలకమైన ప్రాబల్యం వహిస్తుంటాయి. ఈ కీలక విలువలు సమాజ లక్ష్యాలను ప్రతిబింబిస్తూ వాటికి అర్థాన్ని కల్పించేవిగా వుంటాయి.

సామాజిక పరివర్తన సాంస్కృతిక అంశాల ప్రాబల్యాన్ని వివరించే అధ్యాయాన్ని మాక్స్ వెబర్ సమకూర్చాడు. ఆదర్శాలు, పనిపట్ల ధోరణులు, భావాలు, పొదుపు, జీవితం మొదలయిన అంశాలపై ప్రభావం గల సామాజిక విలువలు ఆర్థికాభివృద్ధిని / లేదా తిరోగమనాన్ని కలుగజేస్తాయని వెబర్ భావించాడు. పశ్చిమదేశాల్లో ఆర్థిక ఉన్నతికి, పెట్టుబడిదారీ వ్యవస్థ ఔన్నత్యానికి ప్రొటెస్టెంట్ నీతిపరమైన సామాజిక విలువలు కారణమని ఆయన భావించాడు. సాంస్కృతిక పరమైన ప్రాబల్యం ఎక్కువైన సమాజాల్లో సాంస్కృతిక పరమయిన కలహాలు, సంఘర్షణలు ఏర్పడతాయి. దాని పర్యవసానంగా సంప్రదాయ నియంత్రణ భగ్నం కావటమో లేదా ఎక్కువ కావటమో జరుగుతుంది. సంప్రదాయ అధికారం కొన్ని సార్లు తీవ్రంగా తిరస్కరించబడటం కూడా జరుగుతుంది. మరికొన్ని సందర్భాలలో ప్రజలలో నూతనభావాలు, విలువలతో ఘర్షణ పడతారు.

ఈ విధంగా సాంస్కృతిక అంశాలు లేదా విలువలలో మార్పు సామాజిక స్వరూపాల మీద వ్యక్తుల మధ్య, సమూహాల మధ్య వ్యవస్థీకృత సంబంధాల అల్లికలపైన ప్రభావాన్ని చూపిస్తూ సమాజ పరివర్తనకు దోహదం చేస్తాయి.

**సాంకేతిక అంశాలు** : పరికరాలు, శక్తి ఆధారాలు, పరికరాల, శక్తి ఆధారాల వినియోగానికి సంబంధించిన సాంకేతిక విజ్ఞానం మొదలైనవి సాంకేతిక అంశాలుగా చెప్పవచ్చు. సాంకేతిక అంశాలలో మార్పు లేదా వినూత్న పోకడలు వ్యక్తుల హోదా, పాత్ర నిర్వహణ, సంబంధాల అల్లిక సామాజిక విలువలు, వ్యవస్థా నిర్మాణం మొదలైన వాటిమీద ప్రాబల్యం వహిస్తాయి. అంతేకాకుండా సాంకేతిక

అంశాలలోని మార్పు ఉత్పత్తి శక్తుల, ఉత్పత్తి సంబంధాల పైన కూడా విపరీతమయిన ప్రభావం చూపిస్తాయి. సాంకేతిక అంశాల ప్రభావం వల్ల సామాజిక నిర్మితి అంశాలలో మార్పు అనివార్యమై సమాజ పరివర్తనకు దోహదం చేస్తుంది. ఉదాహరణకు వ్యవసాయ పరికరాల రూపకల్పన ద్వారా (ఇనుప పనిముట్లు మొ॥) ఆదిమానవుడు సంచార జీవితాన్ని విడనాడి స్థిరమైన వ్యవస్థీకృత జీవనానికి అలవాటు పడ్డాడు. అదే విధంగా సాంకేతికంగా విజ్ఞాన పరమయిన పారిశ్రామిక విప్లవం వల్ల ఉత్పత్తి సంబంధాలు, ఉత్పత్తి శక్తులలో అనూహ్యమైన మార్పులు వచ్చి సామాజిక పరివర్తనకు దోహదం చేసింది.

సాంకేతిక విజయాల వల్ల పారిశ్రామికీకరణ, నగరీకరణ విస్తృతంగా జరుగుతుంది. అదే విధంగా సాంకేతిక విజయం వల్ల వ్యవసాయిక, శ్రామిక సంబంధాలలో మార్పులు వచ్చి మార్కెట్టు సంబంధాలుగా నెలకొన్నాయి. ఈ కారణంగా కొందరు వ్యక్తులు, సమూహాల హోదా, పాత్ర నిర్వహణలో మార్పులు వచ్చాయి. సాంకేతిక అంశాలు భౌతికపరమయిన విలువలను ప్రోత్సహిస్తాయి. వారిది కాని ఇతర సంస్కృతులను పద్ధతులను పరిచయం చేయటం ద్వారా సంలీనతను ప్రోత్సహిస్తుంది. ఈ విధంగా సాంస్కృతిక అంశాలలో మార్పు సామాజిక సంబంధాలు, పాత్ర నిర్వహణ, పాత్ర హోదా, సామాజిక విలువలు, వ్యవస్థలలో మార్పుకు దోహదం చేస్తూ సమాజ పరివర్తనకు కారకమవుతాయి.

ఆర్థిక వ్యవస్థలో పోటీలు పెరిగి వైయక్తిక ధోరణులు పెరుగుతున్నాయి. జీవితంలో ఆర్థిక, లౌకిక విలువల ప్రాభల్యం అధికమై, ఆధ్యాత్మిక విలువలు సన్నగిల్లాయి. ఆర్థిక సంపదకున్న విలువ మానవునిలోని అంతర్గత గుణవిశేషాలకు, నైతిక విలువలకు లేదు. ప్రతి పని క్రియాత్మక, ప్రయోజనాత్మక దృష్టితోనే పరిశీలించడం జరుగుతుంది. అందువల్లే సామాజిక జీవితంలో చింతనాత్మక, ఆదర్శ దృక్పథాలు సన్నగిల్లి 'ప్రాగ్మాటిక్', వైవియక దృక్పథాల ప్రాభల్యం పెరిగిపోతుంది. కాబట్టి ఆర్థికాభివృద్ధి వల్ల సామాజిక పరివర్తన కలుగుతుంది.

## 22.4 సారాంశం :

సామాజిక మార్పుకు కారణాలలో పరిజ్ఞానాభివృద్ధి మరియు సాంఘీక సంఘర్షణలను ప్రధానమైనవిగా చెప్పవచ్చును. సామాజిక మార్పుకు కారణభూతమైన మార్గాలను అంతర్గతమైనవి మరియు బహిర్గతమైనవిగా విభజింపవచ్చును. సామాజిక మార్పుకు దోహదం చేసే కారకాలను ముఖ్యంగా జైవికరూపమైన, సాంస్కృతిక పరమైన మరియు సాంకేతికపరమైన కారకాలుగా చెప్పుకొనవచ్చును. అనేక కారకాల పరస్పర చర్యల ఫలితంగా సామాజిక మార్పు జరుగుతుందని చెప్పవచ్చు.

## 22.5 ప్రశ్నలు :

1. ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు వ్రాయుము.
   (ఎ). ప్రొటెస్టెంట్ ఎథిక్స్ స్పిరిట్ ఆఫ్ కాపిటలిజమ్
   (బి) సాంస్కృతిక విలంబనము
2. సామాజిక మార్పు యొక్క వివిధ మార్గాలను గురించి వ్రాయుము.
3. సామాజిక మార్పుకు దోహదం చేయటంలో సాంకేతిక కారకాల పాత్రను గురించి క్లుప్తంగా వ్రాయుము ?
4. సామాజిక మార్పుకు దోహదం చేయటంలో సాంస్కృతిక కారకాల పాత్రను గురించి క్లుప్తంగా వ్రాయుము ?

## 22.6 ముఖ్య పదాలు :

అంతర్గతమైన
బహిర్గతమైన
సాంస్కృతిక విలంభన
ప్రొటెస్టెంట్ ఎథిక్

వ్యాప్తి
కనుగొనుట
సాంస్కృతిక పురోగతి

## 22.7 చదువవలసిన గ్రంథాలు :



| | | |
|---|---|---|
| Robert Bierstedt | : | The Social Order |
| R.M. Maciver & C.H. Page | : | Society |
| Lan Robertson | : | Sociology |
| Neil J. Smelser (ed) | : | Sociology : An Introduction |
| T.B. Bottomore | : | Sociology : A guide to problem process and literature |



Translated By
Dr. V. Venkateswarlu

(కత్తిరించి పంపవలెను)

## అధ్యాపకుల, విద్యార్థుల సలహాలు, సూచనలు :

అధ్యాపకులు, విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్‌కు సంబంధించిన సలహాలు, సూచనలు, ముద్రణ దోషాలు తెలియపరచినచో, పునర్ముద్రణలో తగు చర్యలు తీసుకొనగలము. తెలియపరచవలసిన చిరునామా : డిప్యూటీ డైరెక్టర్, దూరవిద్యా కేంద్రం, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ - 522 510.

| Course | Year | Paper No. &Title |
|---|---|---|
| M.A. | 1st Year | Paper - I : Sociological Analysis |

(కత్తిరించి పంపవలెను)